*నీవూ బైబిలును అర్థం చేసుకోగలవు!*

# యెషయా గ్రంథము:

## యెహోవా యొక్క నిత్య, విశ్వవ్యాప్తక, విమోచన ప్రణాళికలకు

## పా.ని. లోని ఒక స్పష్టమైన సాక్ష్యము:

## ప్రవక్త మరియు భౌష్యత్తు

## 40-66 అధ్యాయాలు

బాబ్ అట్లే

వ్యాఖ్యానాల అధ్యాపకుడు

(బైబిలు వ్యాఖ్యానము)

అధ్యయన మార్గదృక వ్యాఖ్యన శీర్షికలు

పాతనిబంధన, వా. 11B

విశ్వవ్యాప్తక బైబిల పాఠాలు: మార్షల్, టెక్సాస్

2011

**చదవడానికి సుళువు:**

▣ పాత ఇంగ్లీషు లోని “దీ’లు” మరియు “దౌ’లు” మొ. ఆధునిక ఇంగ్లీషులోనికి సవరించబడ్డాయి.

▣ గడిచిన 20 సంవత్సరాలలో మార్పు చేయబడడం వలన అపార్ధానికి గురి అయిన పదములు మరియు వచనాలు ప్రస్తుత ఇంగ్లీషులులోనికి సవరించబడ్డాయి.

▣ ప్రాచీన ఇంగ్లీషు మరియు ఆధునిక ఇంగ్లీషు మధ్య ఉన్న శైలి తేడాల గుర్తించి “మరియు” అనే పదముతో ప్రారంభించబడే వాక్యాలు మంచి ఇంగ్లీషులోనికి తరిగి తర్జుమా చేయబడ్డాయి. ఇంగ్లీషులో పాఠక గుర్తులు ఉన్నట్లు ప్రాచీన గ్రీకు మరియు హెబ్రీ భాషలలో లేవు, మరియు అనేక సందర్భాలలో ఆధునిక ఇంగ్లీషు పాఠక గుర్తులే మొదల “మరియు” అనే దానికి ఒక ప్రత్యామ్నాయముగా ఉండినది. మరికొన్ని సందర్భాలలో “మరియు” అనేది “అప్పుడు” లేక “అయితే“ అనే వేరే పదాలతో తర్జుమా చేయబడింది. ప్రాచీన భాషలలో పదము ఇలాంటి తర్జుమాను సమ్మతించినప్పుడు సందర్భాన్ని బట్టి ఇలా తర్జుమా చేయబడింది.

**ఇంతకుమునుపు ఎన్నడూ లేనంద ఖచ్చితత్వము:**

▣ క్రొత్త నిబంధన యొక్క ప్రాచీన మరియు మంచి చేతివ్రాతల మీద ఇటీవలి పరిశోధన పునర్విచారణ చేయబడింది, ప్రాచీన చేతివ్రాతలకు ఇంతకు మునుపు ఎన్నడూ లేనంత గొప్ప ప్రమాణికతో కొన్న వాక్యభాగాలు సవరించబడ్డాయి.

▣ సమాంతర వాక్యభాగాలు పోల్చిచూడబడ్డాయి మరియు పునర్విచారణ చేయబడ్డాయి.

▣ విస్తృతార్ధాలు కలిగిన క్రియాపదాలు సందర్భానుసారంగా వాటి మెరుగైన అర్ధాలతో తిరిగి తర్జుమాచేయబడింది.

**మరియు ఇప్పటకి NASB**

▣ NASB సవరణ కేవలం-తర్జుమా మార్చడం-కొరకు-మార్చబడలేదు. మొదటి NASB సమయ పరీక్షకొరకు నిలిబడింది, మరియు New American Standard Bible ద్వారా స్థిరపరచబడిన ప్రమాణికము యొక్క కనీస గుర్తింపు కొరకు మార్పును అలాగే ఉంచింది.

▣ NASB సవరణ అసలు గ్రీకు మరియు హెబ్రీ భాషల ఉన్నది ఉన్నట్లు చేసిన తర్జుమా యొక్క NASB యొక్క పరంపరలను ఏ మాత్రము రాజీపడకుండా కొనసాగించింది. పాఠ్యాలలోని మార్పులు Lockman Foundation’s Fourfold Aim ద్వారా ఉంచబడిన ఖచ్చితమైన ప్రామాణికాల పరిధిలోనే ఉంచబడ్డాయి.

▣ NASB సవరణలో పాల్గొన్న అనువాదకులు మరియు సలహాదారులు బైబిలుకు సంబంధించిన బాషలు, సిద్ధాంతాలలో పండిత పట్టము లేక ఇతర ఉన్నత డిగ్రీలు కలవారు. వారు వివిధ మతశాఖల పూర్వపరాలు కలిగిన వారు.

**సాంప్రదాయాన్ని అలాగే కొనసాగించుట:**

ఆది NASB మంచి నిర్దుష్టమైన ఇంగ్లీషు బైబిలు తర్జుమా మంచి పేరు పొందింది. ఈ మధ్యకాలంలోని మరికొన్ని తర్జుమాలు కొన్నిసార్లు ఖండితత్వము మరియు సుళువుగా చదవేవీలున్నవిగా చెప్పబడ్డాయి కాని ఏ పాఠకుడైనా వివరణాత్మకంగా విషయాలను కనుగొన్నాలని చేస్తే, ఈ తర్జుమాలు ఎన్నటికీ అణుగుణ్యముగా ఉండవు. కొన్నిసార్లు ఖచ్చితంగా ఉన్నా అవి తరచూ అసలు వాక్యాలకు ఉపవాక్యాలుగా

ఉండి చదవడానికి కొంత అణుగుణ్యముగా ఉన్నా ప్రమాణిక విషయంలో అవి రాజీపడుతున్నాయి. స్వభావికంగా ఉప వాక్యాలు ఉంచడం తప్పుకాదు; ఇది తర్జుమాదారుడు అర్థము చేసికొని, విశ్లేషించుకొనడానికి వాక్యభాగము యొక్క అర్ధాన్ని విపులీకరిస్తున్నాయి. చివరికి, ఏది ఏమైనా, ఈ ఉపవాక్యాలు తర్జుమా కంటె ఎక్కువుగా బైబిలు వాఖ్యానాలుగా ఉన్నాయి. NASB సవరణ ఒక యధార్థ బైబిలు తర్జుమాగా ఉండడానికి NASB సాంప్రదాయాన్ని తీసికొని వస్తున్నది, ఇది అసలు చేతివ్రాత ప్రతులు నిజానికి ఏమి చెప్పాయో వాటిని బయలుపరుచుతున్నది-కేవలం తర్జుమాదారుడు వాటి అర్థము ఏమనుకొంటున్నాడో దానిని కాదు.

- The Lockman Foundation

# విషయసూచిక


| | |
|---|---|
| ఈ పాతనిబంధన వ్యాఖ్యాన శీర్షికనందు ఉపయోగించిన సాంకేతిక ఆధారాల క్లుప్త వివరాలు. . . . . . . . . . . . . . | 7 |
| వివరణను సంయోగము చేయు హెబ్రీ మౌఖిక రూపాల క్లుప్త నిర్వచనాలు . . . . . . . . . . . . . . . . . . . . . . | 9 |
| ఈ వ్యాఖ్యానములో ఉపయోగించిన సాంకేతాక్షరాలు (అబ్రివేషన్స్) . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 17 |
| రచియిత నుండి ఒక మాట: ఈ వ్యాఖ్యానము నీకు ఎలా సహాయపడగలదు?. . . . . . . . . . . . . . . . . . . . . . . | 18 |
| బైబిలును చదివి అర్థము చేసికోడానికి మార్గదర్శకాలు: సత్యాన్ని పరిశోధించడానికి ఒక వ్యక్తిగత పరిశోధన. . . . | 22 |
| వ్యాఖ్యానము | |
| యెషయా గ్రంథమునకు పరిచయము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 32 |
| యెషయా 40 . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 44 |
| యెషయా 41 . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 82 |
| యెషయా 42. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 101 |
| యెషయా 43. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 120 |
| యెషయా 44:1-23. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 131 |
| యెషయా 44:24-45:25. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 144 |
| యెషయా 46. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 168 |
| యెషయా 47. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 175 |
| యెషయా 48. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 185 |
| యెషయా 49. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 197 |
| యెషయా 50. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 209 |
| యెషయా 51. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 214 |
| యెషయా 52:1-12. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 225 |
| యెషయా 53 (52:13-53:12) . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 236 |
| యెషయా 54. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 250 |
| యెషయా 55. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 258 |
| యెషయా 56 . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 267 |
| యెషయా 57. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 273 |
| యెషయా 58. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 284 |
| యెషయా 59. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 293 |
| యెషయా 60. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 302 |
| యెషయా 61. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 311 |
| యెషయా 62. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 319 |
| యెషయా 63. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 327 |

| | |
|---|---|
| యెషయా 64. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 344 |
| యెషయా 65. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 350 |
| యెషయా 66 . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 368 |
| అనుబంధము ఒకటి: హెబ్రీ పద్యకావ్యానికి పరిచయము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 380 |
| అనుబంధం రెండు: పాత నిబంధన ప్రవచనమునకు పరిచయము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 384 |
| అనుబంధం మూడు: ఒక క్లుప్త చారిత్రాత్మక అవలోకనము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 390 |
| అనుబంధం నాలుగు: చార్టులు | |
| 1. పాతనిబంధన కాలక్రమరేఖ. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . <br>2. బబులోనీయుల, పారసీకుల, మరియు గ్రీకు సామ్రాజ్య రాజులు మరియు సంఘటనలు. . . . . . . . . . <br>3. విభజింపబడ్డ రాజ్యంలోని రాజులు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 296<br>407<br>303 |
| అనుబంధము ఐదు - సిద్ధాంతపరమైన వాఙ్మలము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 417 |

# ప్రత్యేక అంశముల విషయసూచిక


| | |
|---|---|
| ఒడంబడిక, 40:1. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .. | 48 |
| హస్తము, 40:2. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .. . | 51 |
| దైవానికి ఇవ్వబడిన పేర్లు,40:3. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 52 |
| బైబిలులోని ఆత్మ, 40:6 . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 58 |
| అంత్యకాల సంఘటనలు ఎందుకింత వివాదాస్పదమైనాయి?, 40:9. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 61 |
| మెస్సయ, 40:10. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 69 |
| త్రియేకత్వము, 40:13. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 71 |
| యెషయా గ్రంథములోని తీర్పు, తీర్పుతీర్చడము, న్యాయము, 40:14. . . . . . . . . . . . . . . . . . . . . . . . | 73 |
| ఏకదేవత్వము, 40:14. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 74 |
| బాబ్ యొక్క సువార్త పరిచర్య పక్షపాతాల, 40:15. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 76 |
| దేవుడు మానవునిగా చిత్రీకరించబడుట)మానవావతార భాష(, 41:2. . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 86 |
| క్రయధనము/విమోచన, 41:14. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 92 |
| ప్రాయశ్చిత్తము, 41:14. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 96 |
| హేయము, 41:24. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 98 |
| ఆత్మ యొక్క మానవీకరణము, 42:1. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 105 |
| పా.ని. లోని విశ్వాసము, నమ్మకము, ఆధారపడడము, విశ్వసనీయత (אמן), 42:3. . . . . . . . . . . . . . . . | 107 |
| పరలోకము, 42:5. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 112 |
| మహిమ, 42:8. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 114 |
| క్షమాపణ కొరకు ఉపయోగించిన పదాలు, 43:25. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 128 |
| ఎన్నిక/ముందుగా నిర్ణయించుట మరియు ఆధ్యాత్మిక సమతుల్యత అవసరము, 44:18. . . . . . . . . . . . . . . | 137 |
| పాతనిబంధనలోని పశ్చాత్తాపము, 44:22. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 139 |
| మరణించినవారు ఎక్కడున్నారు?, 44:23. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 142 |
| ఎరుగుట, 45:5. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 151 |
| దూతలు మరియు దెయ్యాలసమూహాలు, 45:12. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 154 |
| నిరంతరము, (*'Olam*), 45:17. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 158 |
| బయలుపాటుకు ముఖ్యమైన పరిచయ వ్యాసము, (ఉద్రిక్తతలు 1-4), 45:23. . . . . . . . . . . . . . . . . . . . . | 162 |
| శేషము, మూడు భావాలు, 46:3. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 170 |
| దుఃఖాన్ని ప్రదర్శించడానికి అవలంభించే ఆచారాలు, 47:1. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 177 |
| చంద్రుని పూజించుట, 47:5. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 179 |
| అగ్ని, 47:14. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 183 |
| నీతి, 48:1. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 189 |

| | |
|---|---|
| ఇశ్రాయేలు దేవుని యొక్క స్వభావలక్షణాలు, 49:7. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 202 |
| ఏదేను, 51:3. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 217 |
| మనుష్యకుమారుడు, 51:12. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 227 |
| యెహోవా ''నామము'', 52:6. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 236 |
| ఆ దినము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 237 |
| సమాధానము (షాలేము), 52:7. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 232 |
| నజరేయుడైన యేసు, 53:2. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 240 |
| ప్రతియుగములో స్వస్థపరచుచుట దేవుని యొక్క ప్రణాళికా?, 53:3. . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 242 |
| సైన్యములకధిపతియగు యెహోవా, 54:5. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 253 |
| క్రైస్తవుని అభయము, 55:11. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 264 |
| తూర్పుసమీపప్రాంతాలలోని పురాతన భూమిపూజలు, 57:5-6. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 276 |
| మోలేకు, 57:5-6. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 277 |
| ఇశ్రాయేలీయులచే ఉపయోగింపబడిన బూరలు, 58:1. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 286 |
| విశ్రాంతి దినము (పా.ని), 58:13. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 291 |
| వెయ్యి (*eleph*), 60:22. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 309 |
| బైబిలు నందు  అభిషేకించబడడము, 61:1. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 313 |
| రక్షణ (పా.ని. పదము), 62:1. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 320 |
| ఏదోము మరియు ఇశ్రాయేలు, 63:1. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 329 |
| త్రియేకత్వము, 63:9. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 334 |
| దేవుని యొక్క పితృత్వము, 63:16. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 336 |
| ముందుగా నిర్ణయించడము వర్సస్ మానవ స్వేచ్ఛ, 63:17. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 338 |
| ఆకాశాలు, 64:1. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 345 |
| ఆశ్చర్యకార్యాలు, 64:3. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 346 |
| ప్రభువు యొక్క నామము, 65:2. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 353 |
| దేవుని రెండు గ్రంధాలు, 65:6. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 356 |
| మద్యపానము పట్ల బైబిలు వైఖిరి, 65:8. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 359 |
| ఆమెన్, 65:16. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 363 |
| బైబిలు లోని స్త్రీలు, 66:12. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . | 373 |

# ఈ పాతనిబంధన వ్యాఖ్యాన శీర్షికనందు ఉపయోగించిన సాంకేతిక ఆధారాల క్లుప్త వివరాలు

I. నైఘంటుక

పురాతన హీబ్రూకు సంబంధించి అనేక అద్భుతమైన నిఘంటువులు అందుబాటులో ఉన్నాయి.

A. Francis Brown, S. R. Driver, and Charles A. Briggs ద్వారా వ్రాయబడిన *Hebrew and English Lexicon of the Old Testament* (హెబ్రీ అండ్ ఇంగ్లీష్ లెగ్జికాన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్). ఇది William Gesenius చేయబడిన జర్మన్ నిఘంటువును ఆధారము చేసికొని ఉంది. ఇది BDB అని పొడిఅక్షరాలతో తెలియపరచబడింది.

B. Ludwig Koehler and Walter Baumgartner చే వ్రాయబడిన M. E. J. Richardson చే తర్జుమా చేయబడిన The Hebrew and Aramaic Lexicon of the Old Testament (ది హీబ్రూ అండ్ అరామిక్ లెగ్జికన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్). ఇది పొడిఅక్షరాలలో KB అని తెలియపరచబడింది.

C. William L. Holladay చే వ్రాయబడిన *A Concise Hebrew and Aramaic Lexicon of the Old Testament,* మరియు ఇది జర్మన్ నిఘంటువును ఆధారము చేసికొనపి ఉంది.

D. Willem A. Van Gemeren చే కూర్పుచేయబడి, ఐదు క్రొత్త సిద్ధాంత పద అధ్యయనం గ్రంధాల హక్కు కలిగిన *The New International Dictionary of Old Testament Theology and Exegesis* (ది న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ టెస్టమెంట్ థియోలజీ అండ్ ఎక్జిజెసిస్). ఇది పొడి అక్షరాలలో NIDOTTE. గా తెలియజేయబడింది.

ఎక్కడైతే నిఘంటువుల అర్థాలు తేడాగా ఉన్నాయో అక్కడ అనేక ఇంగ్లీషు తర్జుమాలను ''పదానికి పదము'' మరియు ''డైనామిక్ ఈక్వలెంట్'' లుగా చూపించాను (NASB, NKJV, NRSV, TEV, NJB) (చూ. Gordon Fee & Douglas Stuart, *How to Read the Bible For All Its Worth* (*హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వోర్త్*), 28-44 పేజీలు.

II. వ్యాకరణయుక్తమైన

వ్యాకరణయుక్తమైన గుర్తింపు సహజముగా John Joseph Owens యొక్క నాలుగు సంపుటలుగా ఉన్న *Analytical Key to the Old Testament* (ఎనాలిటకల్ కీ టు ది ఓల్డ్ టెస్టమెంట్). ఇది Benjamin Davidson యొక్క *Analytical Hebrew and Chaldee Lexicon of the Old Testament* (యనటిటికల్ హీబ్రూ అండ్ చల్దీ లెగ్జిగన్ ఆఫ్ ది ఓల్డ్ టిస్టమెంట్).

''నీవూ బైబిలును అర్థము చేసికొన గలవు'' అనే పా.ని. శీర్షికలలో ఉపయోగించబడిన వ్యాకరణ మరియు వాక్య ప్రక్రియలు ఆధారమైన మరొక గ్రంధము యునైటెడ్ బైబిల్ సొసైటీ వారి ''ది హెల్ప్స్ ఫర్ ట్రాన్స్లేటర్స్ సిరీస్''. వారు దీనికి పెట్టిన పేరు ''ఎ హాండ్ బుక్ ఆన్ ________________."

III. మూలగ్రంధ సంబంధితము

హీబ్రూ పాఠ్యాంశ అక్షర అక్షర దైవావేశితానికి నేను కట్టుబడ్డాను (మాసోరెటిక్ హల్లులు, విశ్లేషణలను కాదు). అన్ని ఎత్తి వ్రాసిన, పురాతన పాఠ్యాలుగా ఉన్నందున ఇక్కడ కొన్ని సందేహాస్పద వాక్య భాగాలు ఉన్నాయి. సహజముగా దీనికి కారణము ఈ క్రింద ఇవ్వబడిన కారణాలు:

A. *hapax legomenon* (హీపాక్స్ లెగోమినాన్) (హీబ్రూ పా.ని. ఈ పదాలు ఒక్కసారి మాత్రమే ఉపయోగించబడ్డాయి)

B. భాషీయపదాలు (అసలు అర్థాలు లేని పదాలు, వచనాలు)

C. రూఢిలేని చరిత్రలు (మనకు సమాచారము లేని పురాతన ప్రపంచము)

D. హీబ్రూల యొక్క పరిమిత ఉచ్చారణ యొక్క బహు సెమిటిక్ సెమాన్టిక్ పరిధి

E. ఆ తరువాత వచ్చిన లేఖకుల ఎత్తివ్రాసిన పురాతన హీబ్రూ పాఠ్యభాగాలకు సంబంధించిన సమస్యలు

F. వారి కాలానికి పూర్తి మరియు అవగాహన కలిగించుటకు స్వేచ్ఛగా ఎత్తివ్రాయడానికి హీబ్రూలో లేఖకులకు శిక్షణ ఇవ్వబడింది (NIDOTTE 52-54 పేజీలు).

మెసొరెటిక్ మూలగ్రంధ పరంపరలకు బయట అనేక హీబ్రూ పదాలు మరియు వాక్యాలకు ఆధారాలు ఉన్నాయి.

1. సమరియ పెంటాటచ్
2. మృత సముద్రపు చుట్టలు
3. ఆ తరువాత దొరికిన కొన్ని నాణెములు, ఉత్తరాలు, ఓస్త్రాకా (వ్రాయడానికి ఉపయోగింపబడిన కాల్చని కుండ ముక్కలు).

అయితే గ్రీకు క్రొ.ని. చేతివ్రాతలలో లాగా ఎక్కువ భాగము పా.ని. కుటుంబ చేతివ్రాతలు లేవు. మెసోరెటిక్ పాఠ్యము యొక్క పాఠ్యాంశ విశ్వసనీయత కొరకు Bruce K. Waltke వ్రాసిన “The Reliability of the Old Testament Text (ది రెలియబిలిటి ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్ టెక్ట్) NIDOTTE, వా. 1, 51-67 పేజీలు చూడుము.

జర్మన్ బైబిల్ సొసైటీ, 1997 నుండి ఉపయోగించబడ్డ హీబ్రూ పాఠ్యము *Biblia Hebraica Stuttgartensia (బిబ్లికా హెబ్రాకా స్టట్గర్టెన్షియా)*, దీనికి Leningrad Codex (లెనినగ్రాండ్ కోడెక్స్) (క్రీ.శ. 1009) ఆధారము. అప్పుడప్పుడు ఒకవేళ గ్రీకు గజిబిజీగా లేక తారుమారుగా ఉంటే పురాతన భాషాంతరాల (Greek Septuagint, Aramaic Targums, Syriac Peshitta, and Latin Vulgate) సమాలోచింపతగినవి.

# వివరణను సంయోగము చేయు

# హెబ్రీ మౌఖిక రూపాల క్లుప్త నిర్వచనాలు

I. హెబ్రీ చారిత్రాత్మక అభివృద్ధి యొక్క క్లుప్తవివరణ

హీబ్రూ ఆసియా నైరుతి భాషలైన షెమిటిక్ (పదజాలము) లో ఒక భాగమై ఉంది. ఈ పేరు నోవహు కుమారుడు షేము ((చూ. ఆ.కా. 5:32; 6:10) నుండి వచ్చింది (ఆధునిక పండితుల విశ్లేషణ). ఆ.కా. 10:21-31లో షేము సంతానము ఒక అరాబ్బులు, హీబ్రీయులు, సిరియనులు, అరామియనులు, అష్షూరియనులు అని ఒక జాబితా ఇవ్వబడింది. నిజానికి కొన్ని సెమిటిక్ భాషలు హాము యొక్క సంతానములో కూడా, కనాను, ఫొయినీసియా, ఇతియోపియా లాగా ఉపయోగించబడ్డాయి (చూ. ఆ.కా. 10:6-14).

హీబ్రూ ఈ వాయువ్య పదజాల భాషలలో ఒక భాగము. ఆధునికి పండితులు ఈ పురాతన భాషల సమూహాలు బయలు వచ్చిన నమూనాలను కలిగి ఉన్నారు:

A. అమోరియ (అకాడియన్ లో క్రీ.పూ. 18వ. శతాబ్దమపు *Mari Tablet* నుండి)

B. కనానియ (యుగారిటిక్ లో క్రీ.పూ. 15వ. శతాబ్దపు (*Ras Shamra Tablets* నుండి)

C. కనానియ (కనానైట్ అకాడమీలో క్రీ.పూ. 14వ. శతాబ్దపు (*Amarna Letters* నుండి)

D. ఫొయోనిషియ (హీబ్రూ ఫొయోనిషియ అక్షరాలను వాడుతుంది)

E. మెయోబియ (మెషా శిలాఫలకము, క్రీ. పూ. 840)

F. అరామియ (ఆ.కా. 31:47 [రెండు పదాలు]; యిర్మీయా 10:11; దాని. 2:4బి-6; 7:28; ఎజ్రా 4:8-6; 7:12-26 లలో వాడబడిన పెర్షియ సాంమ్రాజ్య అధికారిక భాష మరియు పాలస్తీనాలో క్రీ.శ. మొదటి శతాబ్దములో యూదుల చేత వాడబడింది)

యెషయా 19:18లో హీబ్రూ భాష ''కనానీయుల నాలుక'' అని కూడా పిలువబడింది. దాదాపు క్రీ.పూ. 180లో ''హీబ్రూ'' జ్ఞానపరమైన (బెన్ సిరాచ్ యొక్క జ్ఞానము) ప్రస్తావనగా మొదటిలో పిలువబడింది (మరియు కొన్ని ఆదిమ స్థలాలలో కూడా, చూ. *Anchor Bible Dictionary* (యాంకర్ బైబిల్ డిక్షనరీ), వా. 4, 205 సగము పేజీలు). ఇది మెయాబి మరియు యుగ్రారిట్ వాడుకలో ఉన్న భాషలకు చాలా దగ్గర సంబంధము కలిగి ఉంది. పురాతన హీబ్రూ బైబిలేతరర ప్రాంతాలలో ఉపయోగింపబడినట్లు కొన్ని ఉదాహరణలు:

1. గెజర్ క్యాలెండర్, క్రీ.పూ. 925 (ఒక స్కూలు పిల్లాడి వ్రాతలలో)
2. సిలోయము శిలాశాసనము, క్రీ.పూ. 705 (సొరంగ వ్రాతలు)
3. సమరియ ఓస్ట్రక, క్రీ.పూ. 770 (పగిలిన కుండపైన పన్ను లెక్కలు)
4. లాచిష్ ఉత్తరాలు, క్రీ.పూ. 587 (యుద్ధ సంభాషణలు)
5. మెక్కాబీను నాణెములు, ముద్రలు
6. కొన్ని మృతసముద్ర చుట్టల పాఠ్యములు
7. అనేక శిలాశాసనాలు (చూ. భాషలు [హీబ్రూ],'' ఎబిడి 4:203 సగము)

ఇది, అన్నీ సెమిటిక్ భాషలలాగే, మూడు అచ్చులతో పొందింపబడింది (మూడు-అచ్చుల మూలకము). ఇది ఒక కఠినమైన భాష. ముందు, వెనుక లేక మధ్య చేరిక పదాలు వాక్య ప్రక్రియను నిర్వహిస్తుండగా, మూడు-మూల అచ్చులు పదము యొక్క ప్రధాన అర్థాన్ని ఇస్తుంది (హల్లులు తరువాత కలుపబడతాయి, చూ. Sue Green, *Linguistic Analysis of Biblical Hebrew* [లింగ్విస్టిక్ అనలైసిస్ ఆఫ్ బిబ్లికల్ హీబ్రూ], 46-49 పేజీలు).

హీబ్రూ పదజాలము గద్యభాగానికి మరియు పద్యభాగములకు మధ్య తేడాను తెలుపుతుంది. పద అర్థాలు జానపద శబ్దలక్షణాలకు జతచేయబడి ఉంటాయి (భాషా మూలాలు కావు). పదవిన్యాసాలు, శబ్దవిన్యాసాలు సర్వసాధారణము (*paronomasia*).

II. గుణాదుల దృష్టికోణము

A. క్రియవాచకాలు

మామూలుగా ఒక పద నిర్మాణము క్రియ, సర్వనామము, కర్త (విశేషకములతో), కర్మ (విశేషకములతో) అనే వరుసలో ఉంటుంది. ప్రధాన తళవరసవేయని క్రియ *Qal*, పెర్ఫెక్టు, మస్క్యులైన్, ఏకవచనము రూపకము. హీబ్రూ మరియు అరామియ పదకోశాలు పొందుపరచి ఉంటాయి. క్రియలు ఈ క్రింది వాటిని చూపుటకు విభక్తిలను కలిగి ఉంటాయి

1. సంఖ్య – ఏకవచనము, బహువచనము, రెండూ
2. లింగము – పుంలింగము మరియు స్త్రీ లింగము (నపుంసలింగము లేదు)
3. వృత్తులు – స్వార్థకవృత్తి, ఆనంతర్యాద్యర్థ క్రియాప్రవృత్తి, విధ్యాద్యర్థకప్రయోగము (సాదృశ్యము ద్వారా ఆధునిక ప్రాశ్చాత్య భాషలు, వాస్తవికతకు క్రియా సంబంధము)
4. కాలము (దృష్టికోణము)
   a. పెర్ఫెక్టు, ప్రారంభము, కొనసాగింపు, ముగింపు అనే భావాలలో ఒక క్రియ యొక్క పూర్ణత్వమును తెలియునది. సహజముగా ఈ నిర్మాణము జరగిపోయిన ఒక పనిని చెప్పడానికి ఉపయోగింపడుతుంది. J. Wash Watts, *A Survey of Syntax in the Hebrew Old Testament*,( ఎ సర్వే ఆఫ్ సింటాక్స్ ఇన్ ది హీబ్రూ ఓల్డ్ టెస్టమెంట్) అనే పుస్తకములో ఇలా అన్నాడు

   ''ఒక పెర్ఫెక్టు ద్వారా ఒక సర్వాన్ని వివరించడము కూడా ఒక ఖచ్చితత్వముగా పరిగణించబడుతుంది. ఒక ఇంపెర్ఫెక్టు ఒక వీలును లేక ఆశను లేక ఒక ఎదురుచూపు స్థితిలను చిత్రీకరిస్తుంది కానీ, పెర్ఫెక్టు ఒక యథార్థతను, ఒక నిజాన్ని, రూఢిని చూస్తుంది'' (పే. 36).

   S. R. Driver, *A Treatise on the Use of the Tenses in Hebrew* (ఎ ట్రీటైస్ ఆన్ ది యూజ్ ఆఫ్ ది టెన్సస్ ఇన్ హీబ్రూ) లో ఇలా వివరించాడు:

   ''పెర్ఫెక్టు భౌష్యత్తులో నెరవేర్చబడే క్రియలను తెలపడానికి నియమించబడింది, అయితే ఇది భౌష్యత్తు సరిచేయజాలని నిర్ణయాలపైన ఆధారపడింది. అంటే ఇది వాస్తవానికి జరిగినట్లు మాట్లాడుతుంది: ఒక శాసనము, వాగ్దానము లేక తీర్మానము, ప్రత్యేకించి ఒక దైవత్వముగా తరచూ పెర్ఫెక్టు కాలములో చెప్పబడుతుంది'' (17పే. ఉదా. ప్రవచన పెర్ఫెక్టు).

   Robert B. Chisholm, Jr. *From Exegesis to Exposition* (ఫ్రమ్ ఎక్జెజిస్ టు ఎక్స్పోజిషన్) లో ఈ క్రియా రూపకాన్ని ఈ విధముగా నిర్వచించింది:

   ''. . .బయటి పరిస్థితిని మొత్తముగా చూస్తుంది. ఒక కార్యమైనా లేక ఒక స్థితియైనా, ఒక వాస్తవముగా తెలుపుతుంది (ఒక వ్యక్తి లేక ఒక మనసుతోపాటు). ఒక కార్యముగా అయితే, వక్త లేక కథకుడు వాక్చాతుర్య కోణము నుండి పూర్తిగావింపబడిన క్రియవలె దృష్టించబడుతుంది (ఇది నిజమాగా పూర్తి అయిందా లేక యథార్థమా అన్నది ముఖ్యము కాదు). పెర్ఫెక్టు ఒక గతము, వర్తమానము లేక భౌష్యత్తు క్రియ/స్థితిలకు సంబంధము కాగలదు. పైన చెప్పిన విధముగా, ఒకడు పెర్ఫెక్టును ఒక ఇంగ్లీషు లాగా కాల-ఆధారితాలను ప్రభావితము చేసే కాల పరిధి సందర్భాన్ని బట్టి నిర్ణయించబడుతుంది'' (86 పే).

b. ఇంపెర్ఫెక్టు, తరచూ గమ్యము వైపుగా కదలుతున్న కొనసాగే క్రియను గురించి తెలుపుతుంది (అసంపూర్ణ, పునరుక్త, కొనసాగే, లేక అనిశ్చిత). సహజముగా ఈ నిర్మాణము వర్తమాన మరియు భౌష్యత్తు క్రియలకు ఉపయోగపడుతుంది. J. Wash Watts, *A Survey of Syntax in the Hebrew Old Testament,* (ఎ సర్వే ఆఫ్ సిన్టాక్స్ ఇన్ ది హీబ్రూ ఓల్డ్ టెస్టమెంట్) ఇలా చెప్పుతుంది

''ఇంపర్ఫెక్టులు అన్ని పూర్తికాని స్థితిని ప్రదర్శిస్తాయి. అవి పలుమార్లు వచ్చే వాటిని లేక పెంపొందుతున్న లేక అనిశ్చితమైనవిగా ఉంటాయి. ఇంకో విధముగా, పార్శికాభివృద్ధి, లేక పార్శికంగా నిశ్చితమైనవి. అన్ని విషయాలలో కూడా అవి ఒక విధముగా పార్శికాలే, అది., అసంపూర్ణము'' (55 పే).

Robert B. Chisholm, Jr. *From Exegesis to Exposition* (ఫ్రంమ్ ఎగ్జెజెసిస్ టు ఎక్సపోజిషన్), ఇలా చెపుతుంది

''ఇది విధానాన్ని మరియు భావము రెంటిని కలిగి ఉంటుంది కనుక అసంపూర్ణ సారాంశ ఒక్క భావానికి కుదించడము కష్టము. కొన్నిసార్లు ఇంపెర్ఫెక్టు ఒక ఇండికేటివ్ భావముగా వాడబడి, ఒక విశేషము అవుతుంది. మరి కొన్నిసార్లు క్రియను మరింత విశేషముగా దృష్టించి, అనుమానిత, అనిశ్చిత, సంభావితాలు లాగా సాగుతుంది'' (89 పే).

c. గతములో జరిగిన క్రియకు ఈ క్రియ (ల)ను కలపడానికి *waw* ను జతచేస్తుంది.

d. ఇంపరేటివ్, ఇది వక్త ఇచ్ఛ మరియు శ్రోత యొక్క తగిన ప్రతిస్పందనను ఆధారము చేసికొని ఉంటుంది.

e. పురాతన హీబ్రూలో కేవలము పెద్ద సందర్భము గ్రంధకర్త ఉద్దేశించిన కాల ధోరణిలను నిర్ణయించగలదు

B. ఏడు ప్రధాన విభక్తిని మార్చే నిర్మాణాలు మరియు వాటి ప్రాముఖ్య అర్థాలు. నిజానికి ఈ నిర్మాణాలు సందర్భములోని ఒకదానికతో మరొకటి సంయోగపరచుటకు పనిచేస్తాయి, ఇవి ఒంటరిగా ఉండవు.

1. *Qal (Kal),* అన్ని నిర్మాణాలలో కంటే అతి సహజము, ప్రధానము. సామాన్య పనిని లేక ఉన్న స్థితిని తెలుపుతుంది. ఇక్కడ కారణత్వము లేక నిర్దేశము భావింపబడదు.
2. *Niphal*, చాలా సహజమైన రెండవ నిర్మాణము. ఇది సహజముగా సానుకూలము, అయితే ఈ నిర్మాణము కూడా ఒక అన్యోన్యక్రియ మరియు ప్రతినివర్తకముగా కూడా పని చేస్తుంది. దీనికి కూడా కారణత్వము లేక నిర్దేశము భావింపబడదు.
3. *Piel*, ఈ నిర్మాణము ఒక పనిని ఒక స్థితికి తీసికొనిరావడాన్ని తెలియజేస్తుంది. *Qal* యొక్క ప్రధాన అర్థము యొక్క మూలము ఒక ఉన్న స్థితి లోనికి అభివృద్ధి లేక పొడిగింపబడుతుంది.
4. *Pual*, ఇది పియెల్ కు సానుకుల ప్రతిరూపము. ఇది తరచూ అసమాపక క్రియ ద్వారా వ్యక్తము చేయబడుతుంది.
5. *Hithpael*, ప్రతినివర్తక లేక విలోమరాశి వంశమూలము. ఇది పియల్ వంశమూలానికి పునరుక్తి లేక అవధిక క్రియను తెలియజేస్తుంది. అరుదైన సానుకూల నిర్మాళణము *Hothpael* గా పిలువబడింది.
6. *Hiphil*, కారణత్వము యొక్క సకర్మక నిర్మాణము *Piel* కు పరస్పర విరోధము. దీనికి అనుమతించే భావము కలదు, అయితే సహజముగా ఒక సంఘటనకు కారణాన్ని సూచిస్తుంది. ఒక జర్మన్ హీబ్రూ వ్యాకరణకర్త, Ernst Jenni, Piel ఏదైనా ఒకటి ఉన్న స్థితిలోనికి రాబోతున్నదానికి తెలుపుగా, *Hiphil* ఇది ఎలా జరిగిందో తెలుపుతుంది.
7. *Hophal, Hiphil* సకర్మ ప్రతిరూపము. ఈ చివరి రెండు వంశమూలాలు, ఏడు మూలాలలో తక్కువ వాడబడ్డాయి

ఇక్కడ ఇవ్వబడిన సమాచారములోని ఎక్కువ భాగము Bruce K. Walke మరియు M. O'Connor వ్రాసిన *An Introduction to Biblical Hebrew Syntax* (యన్ ఇంట్రొడక్షన్ టు బిబ్లికల్ హీబ్రూ సిన్టాక్స్) పే. 343-452 నుండి తీసికొనబడింది.

మంత్రాంగమ మరియు కారకత్వ చార్టు. హీబ్రూ క్రియావచనాన్ని అర్థము చేసికొనుటకు ఒక మార్గము ప్రయోగ (వాయిస్) సంబంధ విధానముగా చూడడము. కొన్ని వంశమూలాలు తక్కిన వంశమూలాలతో విబేధించుకొంటాయి (అది *Qal Niphal; Piel - Hiphil*)

క్రింద ఇవ్వబడిన పట్టిక కారణత్వముగా క్రియాపదము యొక్క ప్రధాన నిర్వహణను దృష్టించుటకు ప్రయత్నించుచున్నది.

| ప్రయోగము లేక కర్త | రెండవ కర్తృత్వము లేదు | ఒక సకర్మక రెండవ కర్తృత్వము | ఒక కర్మార్థక రెండవ కర్తృత్వము |
|---|---|---|---|
| సకర్మము | Qal | Hiphil | Piel |
| మధ్య కర్మార్థకము | Niphal | Hophal | Pual |
| ఆత్మనేపదార్థక క్రియ / అన్యోన్యక్రియ | Niphal | Hiphil | Histhpael |

ఈ పట్టిక క్రొత్త అకాడియన్ పరిశోధన వెలుగులో మౌలిక విధానను గురించిన అద్భుత తర్కణ నుండి తీసికొనబడింది (చూ. Bruce K. Waltke, M. O'Conner, *An Introduction to Biblical Hebrew Syntax* (యన్ ఇంట్రోడక్షన్ టు బిబ్లికల్ హీబ్రూ సిన్టాక్స్), 354-359 పేజీలు)

R. H. Kennett, *A Short Account of the Hebrew Tenses* (ఎ షార్ట్ అకౌంట్ ఆఫ్ ది హీబ్రూ టెన్సస్), అవసరమైన హెచ్చరికను ఇచ్చింది.

> ''ఉపదేశించేటప్పుడు సహజముగా ఉండే విషయమేమిటంటే, హెబ్రీయులైనా వారి మనస్సులలో ఉంచడానికి ప్రయత్నించినా కూడా ఒక విద్యార్థి హీబ్రూ క్రియవాచకాల అర్థాలను పొందడానికి ఉన్న ప్రధాన సమస్య; ప్రతి హీబ్రూ కాలాలతో సమానమైన లాటిన్ లేక ఇంగ్లీషు నిర్మాణాలను ఇవ్వడానికి ప్రయత్నించి, ఆ నిర్దిష్టమైన కాలమానము సహజముగా తర్జుమా చేయబడుట. ఫలితముగా పాతనిబంధన భాషకు జీవము మరియు బలము నిచ్చే ఈ అర్థాల నీడలను పొందలేక పోవడము.
>
> హీబ్రూ క్రియలను మనము ఉపయోగించడము ఉన్న సమస్య వాటిని మనము చూసేవిధానము, అవి మన సొంత ఆలోచనలకు వేరుగా ఉండడము, హెబ్రీయులు ఒక పనిని లక్ష్యపెట్టుతుండగా; కాలము మన మొదటి ప్రాముఖ్యము, 'కాలమానము' వారికి రెండవ ప్రధాన్యత. కాబట్టి, ఒక విద్యార్థి హీబ్రూలోని తర్జుమా చేయబడిన ప్రతి లాటిన్ లేక ఇంగ్లీషు గట్టిగా పట్టుకొనకుండా, హెబ్రీయుల భావాలలో ఉన్నట్లు క్రియ యొక్క విధానాన్ని తీసికోవాలి.
>
> ''కాలమానాలు'' అనే పేరు హీబ్రూ క్రియాపదాలను తప్పుదారి పట్టిస్తున్నది. పేరుకు మాత్రమే ఉన్న హీబ్రూ 'కాలమానాలు' కాలము ను తెలియజేకుండా, కేవలము క్రియను మాత్రమే తెలియజేస్తున్నాయి. నామవాచకాలు మరియు క్రియావాక్యాలు, 'స్థితి' అనే పదాన్ని అన్వర్తించుకొనుటలో తలెత్తే గజిబిజీ కొరకు కాదు కానీ, 'కాలమానము' అని పిలవడము కంటే 'స్థితి' అని పిలవడము మెరుగుగా ఉంటుంది. హీబ్రూలో పూర్తిగా లేని కాలపరిమితి (కాలమానాన్ని) అన్వర్తించకుండా హీబ్రూ పదాన్ని ఇంగ్లీషులోనికి తర్జుమా చేయడము అస్సలు వీలుకాని పని. పురాతన హెబ్రీయులు పరిపూర్ణము వలె ఒక పర్ఫెక్టు, లేక పెంపొందించే రంగము వలె ఒక ఇంపెర్ఫెక్టులనే తప్ప గతము, వర్తమానము లేక భౌష్యత్తులో జరిగే ఒక క్రియను గురించి వారు పూర్తిగా మరిచిపోయారు. ఒకవేళ మనము ఒక హీబ్రూలోని పెర్ఫెక్టు, ప్లూపర్ఫెక్టు లేక భౌష్యత్తు కాలానికి సంబంధించిన కాలమానాలను ఇంగ్లీషులోనికి తర్జుమా చేయ ప్రయత్నిస్తే, హీబ్రూలోని

అర్థాలు ఇంగ్లీషులోనికి రావు. హీబ్రూలోని పని యొక్క కాలాన్ని ఏ క్రియారూపకము చేతకానీ తెలియజేయలేము.''
(ముందమాట మరియు 1వ. పేజీ).

రెండవ మంచి హెచ్చరిక కొరకు Sue Groom, *Linguistic Analysis of Biblical Hebrew* (లింగ్విస్టిక్ అనలైసిస్ ఆఫ్ బిబ్లికల్ హీబ్రూ) మనకు ఇలా గుర్తుచేయగలదు,

> ''ఆధునికి పండితుల యొక్క పురాతన మృత భాషల యొక్క సెమాటిక్ పరిధులు మరియు సంబంధించిన భావాలు కేవలము వారి సొంత అంతర్దృష్టో, లేక వారి సొంత ప్రాంతీయ భాషో, లేక ఆ పరిధులు క్లాసికల్ హీబ్రూలో ఉండినవో తెలిసికోవడము వీలులేదు'' (128 పే).

C. ప్రాకారాలు (ఇవి కేవలము ఆధునికి ప్రాశ్చాత్య భాషలనుండి తీసికోబడిన సాదృశ్యాలు మాత్రమే)

1. ఇది జరిగింది, ఇది జరుగుతూవుంది (ఇండికేటివ్), సహజముగా పరోక్షభూతకాలముగా లేక అసమాపక క్రియగా ఉపయోగింపబడుతుంది (అపమాపక క్రియలన్ని నిర్చయార్థకాలే).
2. ఇది జరగబోతుంది, జరగవచ్చు (సంభావనార్థకము)
   a. గుర్తించతగిన ఒక తధర్మక్రియగా వాడబడుతుంది
      (1) ఉద్బోధకము (కలుపబడిన హెచ్), ఉత్తమపురుష అనద్యతన భూతకాల నిర్మాణము. ఇది సాధారణంగా ఒక కోరికను, ఒక అభ్యర్థతను లేక స్వ-ప్రోత్సాహమును తెలియజేస్తుంది (అది. శ్రోతచే ఆశింపబడిన చర్యలు)
      (2) జస్సివ్ (అంతర్గత మార్పులు), ప్రథమపురుష అనద్యతన భూతకాలము (ఖండించు వాక్యాలలో ఇది మధ్యమపురుషముగా ఉండచ్చు), ఇది సహజముగా ఒక అభ్యర్థన, ఒక అనుమతి, ఒక హెచ్చరిక లేక సలహాను వ్యక్తపరుస్తుంది.
   b. *u* లేక *lule* తో ఉపయోగించే పరోక్షభూతకాలము
      కొయినే గ్రీకులో ఈ నిర్మాణాలు రెండవ తరగతి నిబద్ధ వాక్యాలకు సరిసమానము. ఒక అబద్ధ వాఖ్య (ప్రోటాసిస్) ఒక అబద్ధ ముగింపునిస్తుంది (అపోడోసిస్).
   c. ఒక పరోక్షభూతకాలము మరియు *lu* యొక్క వినియోగము
      సందర్భము మరియు *lu*, అలాగే ఒక భౌష్యత్తు ధోరణి ఈ సంభావనార్థక ఉపయోగాన్ని గుర్తిస్తుంది. J. Wash Watts, వ్రాసిన *A Survey of Syntax in the Hebrew Old Testament* (ఎ సర్వే ఆఫ్ సిన్టాక్స్ ఇన్ ది హీబ్రూ ఓల్డ్ టెస్టమెంట్) నుండి కొన్ని ఉదాహరణలు: ఆ.కా. 13:16; ద్వితీ. 1:12; 2 రాజులు 13:8; కీర్త. 24:3; యెషయా 1:18 (చూ. 76-77 పేజీలు)

D. *Waw* – పరివర్తక/క్రమబద్ధక/సంబంధిత. ఈ హీబ్రూ ప్రత్యేకమైన వాక్యరచనాశైలి అనేక సంవత్సరాలు పెద్ద గజిబిజిని తెచ్చిపెట్టింది. ఇది తరచూ సాహిత్యము మీద ఆధారపడి విభిన్న రకాల విధానాలలో ఉపయోగింపబడింది. ఈ గజిబిజికి కారణము ఆదిమ పండితులు ఐగుప్తీయులు, వారి సొంత స్థానిక భాషల వెలుగులో తర్జుమా చేయడానికి ప్రయత్నించడము. ఈ ఇబ్బందిని తెలియజేసినప్పుడు వారు హీబ్రూ ఒక ''ఊహించబడ్డ'' పురాతన, పురాణ భాష కావడమే అని ఆరోపించారు. ఐగుప్తు భాషలు కాలమానము (కాలము) ఆధారిత క్రియాపదాలు. ఆరోపించబడ్డ కొన్ని విభిన్న, వ్యాకరణలు వోవ్ అనే అక్షరముతో పరోక్షభూతకాలము లేక అపద్యతన క్రియ భాషామూలకాలకు కలపబడింది. చర్యను దృష్టించడానికి ఇది ఒక ప్రత్యమ్నాయము.

1. చారిత్రాత్మక వృత్తాంతాలలో క్రియావాచకాలు ఒక స్థిర విధాన పద్ధతితో ఒక గొలుసులో ఒకటిగా కలపబడ్డాయి.
2. ముందు పెట్టే *waw* అక్షరము మునుపు ఉన్న క్రియావచనము(లు)తో ఒక ప్రత్యేక సంబంధాన్ని తెలుపుతుంది.

3. సందర్భము మొత్తము ఎప్పుడుగాని క్రియ గొలుసును అర్థము చేసికోవడానికి కీలకము. సెమిటిక్ క్రియవాచకాలు పేరు పేరుగా వివరించలేము.

J. Wash Watts, *A Survey of Syntax in the Hebrew Old Testament*, (ఎ సర్వే ఆఫ్ సిన్టాక్స్ఇన్ ది హీబ్రూ ఓల్డ్ టెస్టమెంట్), హీబ్రూ పరోక్ష భూతకాలము మరియు అపద్యతన పరోక్ష భూతకాలములకు ముందు వోవ్ వాడకములో తేడాలను గమనించింది (52-53 పేజీలు). పర్ఫెక్టు యొక్క ప్రధాన భావము గతము కాగా, *waw* జతచేయడాన్ని బట్టి భౌష్యత్తు కాలములోనికి వ్యవస్థీకరిస్తున్నది. ఇదే ఇంపెర్ఫెక్టు కూడా ఉంది. దీని ప్రధాన ఉద్దేశము వర్తమానము లేక భౌష్యత్తు కాలము కాగా, *waw* చేర్చడాన్ని బట్టి దీనిని గతములోనికి తీసికెళ్ళుతున్నది. *waw* యొక్క సంకలనము ఈ అసహజ కాల మార్పు యొక్క వివరణ కాలమానములో వచ్చే ప్రధాన మార్పు కాదు. పరోక్షభూతకాల *waw* సంకలనము ప్రవచనాలకు బాగా పనిచేస్తుంది, అపద్యతన పరోక్షభూతకాల *waw* వృత్తాంతాలకు బాగా పనిచేస్తుంది (54,68 పేజీలు). వాట్స్ తన నిర్వచనాన్ని కొనసాగించాడు,

> ‘‘*waw* సంయోగము మరియు *waw* క్రమానుగతముల ఒక ప్రధాన తేడాగా క్రింద ఇవ్వబడిన వ్యాఖ్యానాలు ఇవ్వబడినది:
>
> 1. Waw సంయోగము ఎప్పుడూ ఒక సమాంతరమును తెలియజేయడానికి కనిపిస్తుంది
> 2. *Waw* సంయోగము ఎప్పుడూ ఒక వరసను తెలియజేయడానికి కనిపిస్తుంది. ఇక్కడ మాత్రమే క్రమానుగత అపద్యతన పరోక్షగతము వాడబడే వోవ్ నిర్మాణము. దీనితో సంయోగము చేయబడిన అపద్యతన పరోక్షగతముల మధ్య కలపబడిన సంబంధము బహుశా ఐహిక క్రమము, తార్కిక పర్యవసానము, తార్కిక కారణము లేక తార్కిక వైరుధ్యము కావచ్చు. అన్నిటిలో కూడా ఒక క్రమము ఉంటుంది’’ (103 పే).

E. భావరూపము (ఇన్ఫినేటివ్) – రెండు రకాల భావరూపాలు ఉన్నాయి

1. భావరూప సంపూర్ణతలు, ‘‘ఒక విషయముగా. . .నాటకీయ పరిణామము కొరకు బలముగా, స్వతంత్ర్యముగా, గట్టిగా తెలియజేసే భావాల కొరకు ఉపయోగించేది ఇది. దీనికి సహజముగా వ్రాయబడిన క్రియాపదము ఉండదు, ‘టు బి’’ అనే క్రియ అర్థము చేసికొనవలసి ఉంటుంది, అయితే పదము నాటకీయముగా నిలచి ఉంటుంది’’ J. Wash Watts, *A Survey of Syntax in the Hebrew Old Testament*[ఎ సర్వే ఆఫ్ సిన్టాక్స్ ఇన్ ది హీబ్రూ ఓల్డ్ టెస్టమెంట్],’’ 92 పే).
2. భావరూపక నిర్మాణము, ఇవి విభక్తిప్రత్యయములు, సంబంధార్థక సర్వనామములు, నిర్మాణ సంబంధాల ద్వారా వ్యాకరణపరంగా ఒక వాక్యానికి సంబంధించినవి’’ (91పే).

   J. Weingreen, *A Practical Grammar for Classical Hebrew*, (ఎ ప్రాక్టికల్ గ్రామర్ ఫర్ క్లాసికల్ హీబ్రూ) నిర్మాణ స్థితిని వివరించింది:

   > ‘‘ఎప్పుడైతే రెండు (లేక ఎక్కువ) పదాలు ఒక మిశ్రమ భావాన్ని నిర్మించడానికి చాలా దగ్గరగా ఐక్యపరచబడుతాయో, అప్పడు ఆధారిత పదము (లేక పదాలు) నిర్మణాత్మక స్థితిలో ఉన్నది (ఉన్నాయి) అని చెప్పబడుతుంది’’ (44వ. పేజీ).

F. ప్రశ్నార్థకాలు

1. ఎప్పుడూ అవి వాక్యము మొదటిలో కనిపిస్తాయి.
2. ప్రశ్నార్థకాల ప్రాముఖ్యత
   a. *ha* – సమాధానాన్ని ఎదురుచూడదు
   b. *halo*‘ – గ్రంధకర్త ఒక ‘‘ఔను’’ అనే సమాధానాన్ని ఎదురుచూస్తాడు

వ్యతిరేకార్థాలు

1. అవి ఎప్పుడూ దేనినైతే వ్యతిరేకిస్తాయో వాటి ముందు కనిపిస్తాయి.

2. సర్వసాధారణముగా వచ్చే వ్యతిరేకార్థ పదము *'al*.

3. ''*al* అనే పదానికి ఒక అనిశ్చిత సహజార్థము ఉండి, ఉద్బోధక, జెస్సివ్ లతో ఉపయోగింపబడుతుంది.

4. *lebhilit*, అనే పదానికి అర్థము ''దాని ప్రకారము. . .కాదు'', ఇది భావరూపములతో కలిపి వాడబడుతుంది.

5. *'en* అనే పదము అసమాపక క్రియతో కలిపి వాడబడుతుంది.

G. నిబద్ధత వాక్యాలు

1. నాలుగు రకాల నిబద్ధత వాక్యాలు ఉన్నాయి, కొయినే గ్రీకులో ఇవి ప్రధానముగా సమాంతరాలు.

   a. జరిగిపోయినట్లు ఏదైన జరుగుతుందనే ఊహ లేక ఆలోచన (గ్రీకులో మొదటి తరగతి)

   b. నెరవేరడానికి ఏది అసాధ్యమో దాని సత్యదూరము (రెండవ తరగతి)

   c. ఏదైతే సాధ్యమో లేక కనీసము వీలుందో అది (మూడవ తరగతి)

   d. ఏదైతే కొంత వీలుండి, నెరవేర్పుకు సందేహాస్పదమో అది (నాల్గవ తరగతి)

2. వ్యాకరణ చిహ్నాలు

   a. నిజమని ఊహించబడింది లేక యదార్థ స్థితి ఎప్పుడూ ఒక ఇండికేటివ్ పెర్ఫెక్టు లేక పార్టిసిపుల్ ఉపయోగించి, సహజముగా ఈ క్రింది వాటి ద్వారా ప్రొటాసిస్ పరిచయము చేయబడుతుంది

      (1) *'im*

      (2) *ki* (లేక *'asher*)

      (3) *hin* లేక *hinneh*

   b. సత్యానికి విరుద్ధ స్థితి ఎప్పుడూ ఒక పెర్ఫెక్టు కోణ క్రియాపదము లేక ఒక పరిచయ పార్టిపిపుల్ *lu* లేక *lule* పార్టిసిఫుల్ తో కలిసి ప్రయోగింపబడుతుంది

   c. వీలుకు అతి సమీపములో ఉండే స్థితి ఎప్పుడూ ఇంపెర్ఫెక్టు క్రియాపదము లేక ప్రొటొసిస్ లో పార్టిసిఫుల్, సహజముగా *'im* లేక *ki* కి లు క పార్టిసిఫుల్ పరిచయాలు కలగి ఉపయోగింపబడుతాయి

   d. వీలుకాని స్థితి ప్రొటాసిస్ లో ఇంపెర్ఫెక్టు సబ్జెంక్టివ్స్ గా ఉపయోగింపబడి, ఎప్పుడూ ''*im* ను ఒక పరిచయ పార్టిసిఫుల్ గా ఉపయోగిస్తుంది

## ఈ వ్యాఖ్యానములో ఉపయోగించిన సాంకేతాక్షరాలు (అబ్రివేషన్స్)

| | |
|---|---|
| ఎ బి<br>AB | యాంకర్ బైబల్ కామెంటరీస్, ఎడ్, విలియమ్ ఫోక్స్ వెల్ ఆల్బ్రైట్ అండ్ డేవిడ్ నోయల్ ఫ్రీడ్మాన్<br>Anchor Bible Commentaries, ed. William Foxwell Albright and David Noel Freedman |
| ఎ బి డి<br>ABD | యాంకర్ బైబిల్ డిక్షనరీ (6 శీర్షికలు), ఎడ్ ,డేవిడ్ నోయల్ ఫ్రీడ్మాన్<br>Anchor Bible Dictionary (6 vols.), ed. David Noel Freedman |
| ఎ కె ఓ టి<br>AKOT | జాన్ జోసెఫ్ ఓవెన్స్ చే వ్రాయబడిన యనలిటకల్ కీ టు ది ఓల్డ్ టెస్టమెంట్<br>Analytical Key to the Old Testament by John Joseph Owens |
| ఎ ఎన్ ఇ టి<br>ANET | ఏన్షియంట్ నీయర్ ఈస్ట్రన్ టెక్ట్స్, జేమ్స్ బి. ప్రిచ్చార్డ్<br>Ancient Near Eastern Texts, James B. Pritchard |
| బి డి బి<br>BDB | ఎఫ్. బ్రౌన్. ఎస్ .ఆర్ .డ్రైవర్ అండ్ సి .ఎ .బ్రిగ్స్ చే వ్రాయబడిన ఎ హీబ్రూ అండ్ ఇంగ్లీష్ లెక్సికన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్<br>A Hebrew and English Lexicon of the Old Testament by F. Brown, S. R. Driver and C. A. Briggs |
| బి హెచ్ ఎస్<br>BHS | బిబ్లియా హెబ్రైకా స్టుగార్టేన్షియా, జి బి ఎస్, 1997<br>Biblia Hebraica Stuttgartensia, GBS, 1997 |
| డి ఎస్ ఎస్<br>DSS | డెడ్ సీ స్క్రోల్స్<br>Dead Sea Scrolls |
| ఐ డి బి<br>IDB | ది ఇంటర్ప్రెటార్స్ డిక్షనరీ ఆఫ్ ది బైబిల్ 4)శీర్షికలు ,(ఎడ్ .జార్జి ఎ .బట్రిక్<br>The Interpreter's Dictionary of the Bible (4 vols.), ed. George A. Buttrick |
| ఐ ఎస్ బి ఇ<br>ISBE | ఇంటర్నెషనల్ స్టాండర్డ్ బైబిల్ ఎన్సైక్లోపీడియా 5)శీర్షికలు ,(ఎడ్ .జేమ్స్ ఒర్<br>International Standard Bible Encyclopedia (5 vols.), ed. James Orr |
| జె బి<br>JB | జెరూషలేము బైబిల్<br>Jerusalem Bible |
| జె పి ఎస్ ఓ ఎ<br>JPSOA | ది హోలీ స్క్రిప్చర్స్ అకార్డింగ్ టు ది మెసోరెటిక్ టెక్ట్ :ఎ న్యూ ట్రాన్స్లేషన్ )ది జూయిష్ పబ్లికేషన్ సొసైటీ ఆఫ్ అమెరికా)<br>The Holy Scriptures According to the Masoretic Text: A New Translation (The Jewish Publication Society of America) |
| కె బి<br>KB | ది హీబ్రూ అండ్ యరామిక్ లెగ్జికన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్ ,లుడ్విఁగ్ కోహ్లెర్ అండ్ వాల్టర్ బాంగార్టెర్<br>The Hebrew and Aramaic Lexicon of the Old Testament by Ludwig Koehler and Walter Baumgartner |
| ఎల్ ఎ ఎమ్<br>LAM | ది హోలీ బైబిల్ ఫ్రమ్ ఏన్షియన్ట్ ఈస్ట్రన్ మాన్యుస్క్రిప్ట్స్ )ది పెషిట ,(జార్జి ఎమ్ .లంసా<br>The Holy Bible From Ancient Eastern Manuscripts (the Peshitta) by George M. Lamsa |
| ఎల్ ఎక్స్ ఎక్స్<br>LXX | సప్త్యూజింట్ )గ్రీక్-ఇంగ్లీష్ ,(జోన్డర్వాన్1970 ,<br>Septuagint (Greek-English) by Zondervan, 1970 |
| ఎమ్ ఓ ఎఫ్<br>MOF | ఎ న్యూ ట్రాన్స్లేషన్ ఆఫ్ ది బైబిల్ ,జేమ్స్ మోఫాట్<br>A New Translation of the Bible by James Moffatt |

| | |
|---|---|
| ఎమ్ టి<br>MT | మెసోరిటిక్ హీబ్రూ టెక్స్ట్<br>Masoretic Hebrew Text |
| ఎన్ ఎ బి<br>NAB | న్యూ అమెరికన్ బైబిల్ టెక్స్ట్<br>New American Bible Text |
| ఎన్ ఎ ఎస్ బి<br>NASB | న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిల్<br>New American Standard Bible |
| ఎన్ ఇ బి<br>NEB | న్యూ ఇంగ్లీష్ బైబిల్<br>New English Bible |
| ఎన్ ఇ టి<br>NET | ఎన్ ఇ టి బైబిల్ :న్యూ ఇంగ్లీష్ ట్రాన్స్లేషన్ ,రెండవ బేటా ముద్రణ<br>NET Bible: New English Translation, Second Beta Edition |
| ఎన్ ఐ డి ఓ టి టి ఇ<br>NIDOTTE | న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ టెస్టమెంట్ థియోలజీ అండ్ ఎగ్జెసిస్ 5)శీర్షికలు ,(ఎడ్ .విలియమ్ ఎ . వాన్ జెమెరన్<br>New International Dictionary of Old Testament Theology and Exegesis (5 vols.), ed. Willem VanGemeren |
| ఎన్ ఐ వి<br>NIV | న్యూ ఇంటర్నేషనల్ వెర్షన్<br>New International Version |
| ఎన్ జె బి<br>NJB | న్యూ జెరూషలేమ్ బైబిల్<br>New Jerusalem Bible |
| ఎన్ ఆర్ ఎస్ వి<br>NRSV | న్యూ రివైజ్డ్ స్టాండర్డ్ బైబిల్<br>New Revised Standard Bible |
| ఓ టి పి జి<br>OTPG | ఓల్డ్ టెస్టమెంట్ పాసింగ్ గైడ్ ,టాడ్ ఎస్ .బీల్ ,విలియం ఎ .బాంక్స్ మరియు కొలిన్ స్మిత్<br>Old Testament Passing Guide by Todd S. Beall, William A. Banks and Colin Smith |
| ఆర్ ఇ బి<br>REB | రివైజ్డ్ ఇంగ్లీష్ బైబిల్<br>Revised English Bible |
| ఆర్ ఎస్ వి<br>RSV | రివైజ్డ్ స్టాండర్డ్ వెర్షన్<br>Revised Standard Version |
| ఎస్ ఇ పి టి<br>SEPT | ది సప్త్యూజింట్ (గ్రీక్-ఇంగ్లీష్) జోర్డైవాన్, 1970<br>The Septuagint (Greek-English) by Zondervan, 1970 |
| టి ఇ వి<br>TEV | టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ ,యునైటెడ్ బైబిల్ సొసైటీస్ వారి నుండి<br>Today's English Version from United Bible Societies |
| వై ఎల్ టి<br>YLT | యంగ్ లిటరెల్ ట్రాన్స్లేషన్ ఆఫ్ ది హోలీ బైబిల్ ,రాబర్ట్ యంగ్<br>Young's Literal Translation of the Holy Bible by Robert Young |
| జెడ్ పి ఇ బి<br>ZPBE | జోర్డైర్వాన్ పెక్టోరియల్ బైబిల్ ఎన్సైక్లోపీడియా 5)శీర్షికలు ,(ఎడ్ .మెరిల్ సి .టెన్నే<br>Zondervan Pictorial Encyclopedia of the Bible (5 vols.), ed. Merrill C. Tenney |

## రచియిత నుండి ఒక మాట:

# ఈ వ్యాఖ్యానము నీకు ఎలా సహాయపడగలదు?

పూర్వకాలమందు ఎప్పుడో గ్రంధకర్త ఆత్మ పూర్ణుడై వ్రాసిన వాటిని సరిగా అర్ధం చేసుకోవాలంటే బైబిల్ని వ్యాఖ్యానించే ప్రక్రియలో యుక్తసిద్ధత మరియు ఆత్మసంబంధిత పద్ధతులను అనుసరించవలసి ఉంటుంది. అప్పుడు మాత్రమే దేవుడిచ్చిన సందేశాని సరిగా అర్ధం చేసుకొని మన కాలానికి తగినట్లుగా అన్వయించుకోగలము.

ఆత్మసంబంధిత విధానం ఎంతో ముఖ్యమై ఉన్నప్పటికీ దీనిని సరిగ్గా నిర్వచించడం ఎంతో కష్టము. దేవునికి మనలను మనము అప్పగించుకోవడము, యదార్జతతో ఉండడము అనే అంశాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. ఇక్కడ తప్పని సరిగా దేవుని (1) తెలుసుకోవాలి (2) పరిచర్య చేయాలనే (3) తపన కలిగి ఉండాలి. ఈ కొనసాగింపులో ప్రార్ధన, ఒప్పుకోలు, జీవన శైలిని మార్చుకోవాలనే ఆశ ఉండాలి. ఈ ప్రక్రియలో ఆత్మనడిపింపు ఎంతో ప్రధానమై ఉన్నప్పటికి, నిజాయితీ, దైవభీతి కలిగిన క్రైస్తవులు బైబిలును ఎందుకు తప్పుగా అర్ధం చేసికొంటున్నారనేది అంతుపట్టని రహస్యం.

యుక్తసిద్ధమైన విధానాన్ని వ్యాఖ్యానించడము చాల సులభం. నిలకడ, అంశము పట్ల నిజాయితీగా ఉండి, మనలను మనము వ్యక్తిగత లేక మతపరమైన పక్షపాతములో పడకుండా కాపాడుకోవాలి. గత అనుభవ సంఘటను బట్టి మనము అందరము కూడా వ్యవస్థీకరించబడ్డాము. ఎవరుగాని తటస్థంగా లేక మధ్యస్థంగా వ్యాఖ్యానించ లేరు. ఇలా పక్షపాత వైఖిరి లేకుండ ఉండాలంటే మూడు మూల వివిరణ సూత్రాలను ఈ వాఖ్యానము స్వాగతిస్తున్నది.

### మొదటి సూత్రము

బైబిలు లోని పుస్తకం ఎలాంటి ప్రత్యేక చారిత్రాత్మక సందర్భంలో వ్రాయబడినదో గుర్తించడమే మొదటి మూలసూత్రం. తెలియ చెప్పడానికి ఆది గ్రంథకర్తకు ఒక ప్రత్యేక ఉద్దేశము ఒకటి ఉంటుంది. ప్రాచీన, ఆదిమ, దైవావేశిత గ్రంధకర్త తెలియచేయ తలపెట్టిన భావము తప్ప మరొక ఆలోచన మనకు కలగకూడదు. తన భావమే గాని – మన సొంత చరిత్రకు సంబంధించిన, ఆవేశపూరితమైన, సాంస్కృతి పరమైన, వ్యక్తిగత లేక మత పరమైన భావమై ఉండకూడదు – ఇదే కీలకం. వ్యాఖ్యానంతో పాట, దానిని జీవితానికి వర్తింప చేసికోవడం అనేది అంతర్భాగమై ఉండాలి. కాబట్టి దీనిని తనకు తాను ముందు అన్వర్తించుకొని ఆ తరువాత వ్యాఖ్యానించడమే సరియైన పని. బైబిలు యొక్క మూల వాక్యానికి ఒకే ఒక అర్ధము ఉంటుందని నొక్కిచెప్పబడింది. ఆది గ్రంధకర్త ఆత్మ నడిపింపుతో ఆ రోజులలో ఏమి తెలియ చెప్పాలకోన్నాడో అదే అసలు ఉద్దేశము. ఈ ఉన్న ఒకే ఉద్దేశాన్ని విభిన్న సంస్కృతులకు, సందర్భాలకు తగినట్లు అన్వర్తింపచేసికొనే అవకాశము ఉంది. అయితే ఈ అన్వయింపు అసలు గ్రంధకర్త యొక్క ఉద్దేవశముతో ఆనుసంధానమై ఉండాలి. దీని కొరకే బైబిలులోని ప్రతి పుస్తకానికి ముందు పరిచయ మాటలతో ఈ వాఖ్యాన అభ్యాసశిక్షణ రూపించ బడినది.

### రెండవ సూత్రం

సాహిత్యానికి సంబంధించిన వాటిని గుర్తించడం రెండవ మూలసూత్రం. బైబిలు లోని ప్రతి పుస్తకం సమకూర్చ బడియున్నఒక సాధనము. ఒక సత్యాని ఎంచుకొని మరొక సత్యాని విడిచిపెట్టే అధికారము వ్యాఖ్యాతలకు లేదు. అందుచేత ఒక్కొక్క సాహిత్యాన్ని విడమర్చి చెప్పేముందు మొత్తము బైబిలు పూర్తి ఉద్దేశాన్ని మనము అవగాహన చేసికోవాలి. విడి భాగాలు - అధ్యాయాలు, పంక్తులు, వాక్యాలు - పూర్తి అర్ధాన్ని ఇవ్వలేవు. వ్యాఖ్యానములో ఉహించిన పూర్తి విషయమే విడి భాగాలకు ప్రేరకము కావాలి. అందుకొరకే విద్యార్ధి సులభముగా

విశ్లేషించు కొనుటకు వీలుగా సాహిత్య పద్దులు (పారాగ్రాఫ్లు)గా ఈ వాఖ్యన అభ్యాస శిక్షణ రూపొందించ బడింది. పద్దులు, అలాగే అధ్యాయాల విభజనలు దైవావేశముచే చేయబడినవి కదు కానీ అవి మనకున్న భావాలను విభజించుకోవడానికి సహాయ పడగలవు.

వాక్యాలు, ఉప వాక్యాలు, అసంపూర్ణ వాక్యాలు లేక పదముల వాటి వాటి స్థాయిలను బట్టి గాక – పద్దుల (పారాగ్రాఫ్ల) స్థాయిని బట్టి మాత్రమే వ్యాఖ్యానించడం ఎంతో కీలకం. అప్పుడు మాత్రమే బైబిలు గ్రంథకర్త ఉద్దేశించిన అర్థాన్ని చెప్పగలము. ఒక అంశాన్ని ఐక్య పరుచుటకు పేరాగ్రాఫ్లు ఒక ఆధారము. దీనినే ఇతివృతం లేక స్థానిక వాక్యం అని అంటారు. పేరాగ్రాఫ్ లోని ప్రతి పదము, అసంపుర్ణ వాక్యము, ఉప వాక్యము, ఏదో ఒక విధముగా ఐక్య సారాంశానికి సంబంధించి ఉంటుంది. అవి దీని యొక్క హద్దు, విస్తరణ, వివరణలను మరియు/లేక ప్రశ్నిస్తాయి. యుక్తమైన వ్యాఖ్యానానికి నిజమైన కీలకము ఏమిటంటే పేరాగ్రాఫ్ వెంబడి పేరాగ్రాఫ్ లలో గ్రంధకర్త ఎలా తన ఆలోచనను సాగించి బైబిలు గ్రంధాన్ని వ్రాసాడో అలాగే మనం కూడా అనుసరించడమే. అలా చేయడానికి విబిన్న ఆధునిక ఇంగ్లీషు తర్జుమాలను విద్యార్థి పోల్చు కోవడానికి వీలుగా ఈ పఠణ వ్యాఖ్యానం రూపొందించబడింది. ఈ తర్జుమాలు విభిన్న తర్జుమా సిద్ధాంతాలను కలిగి ఉన్నాయి గనుక ఈ క్రింది వాటిని ఎన్నుకోవడం జరిగింది.

A. The New King James Version (NKJV) (ది న్యూ కింగ్ జేమ్స్ వర్షన్) Textus Receptus (తెక్షుస్ రేసెప్తుస్) అని పిలువబడే గ్రీక్ పారంపర్య చేతివ్రాత ఆధారంగా పదానికి పదం ఉన్నదున్నట్లు తర్జుమా చేయబడింది.

B. The New Revised Standard Version (NRSV) (ది న్యూ రివైజ్డ్ స్టాండర్డ్ వెర్షన్) సరిదిద్దిన పదానికి పదముగా తర్జుమా చేయబడింది. ఇది రెండు ఆధునిక తర్జుమాలకు మద్యస్థంగా ఉంటుంది. దీని పేరాగ్రాఫ్ల విభజన కథా విషయాన్ని గుర్తించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

C. The Today's English Version (TEV) (ది టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ యునైటెడ్ బైబిలు సొసైటీ) వారిచే ముద్రింపబడిన చలన శీలతకు సరిసమానమైన తర్జుమా. ఇది బైబిలును ఎలా తర్జుమా చేసిందంటే ఒక ఆధునిక ఆంగ్ల భాష మాట్లాడే లేక చదివే వ్యక్తి గ్రీక్ అర్థాలను అవగాహన చేసికొనగలిగేటట్లు చేసింది. పలుమార్లు, ప్రత్యేకించి సువార్తలలో, ఇది విషయాన్ని బట్టి కాకుండా వక్తను బట్టి పేరాగ్రాఫ్ లను విభజించింది. NIV కూడా ఇలాగే చేసింది. వ్యాఖ్యాత ఉద్దేశాలకు ఇది ఉపయోగపడదు. గుర్తించవలసిన ఆసక్తికరమైన విషయము ఏమిటంటే $UBS^4$ మరియు TEV రెండు కూడా ఒకే వాస్తువికత నుండి ముద్రింపబడినప్పటికి, వాటి పేరాగ్రాఫ్ ల విధానం వేరు.

D. The Jerusalem Bible (JB) (ది జరుసలేము బైబిలు) ఫ్రెంచ్ కాతోలిక్ తర్జుమాను ఆధారం చేసుకొని చేయబడిన చలనశీలతకు సరిసమానమైన తర్జుమా. యూరోపు దేశస్థుల కోణంలో పేరాగ్రాఫ్ లను సరి పోల్చుకోవడానికి ఇది చాల సహాయపడుతుంది.

E. 1995 లో ఆధునీకరించి ముద్రించిన New American Standard Bible (NASB) (న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిలు), పదానికి పద వివరణ పేరాగ్రాఫ్ లను అనుసరించింది.

**మూడవ సూత్రం**

బైబిలు పదాలను లేక వాక్యాలను ఆకళింప చేసికొని, వీలైనంత విస్తృతంగా (సెమిటిక్ పరిధి) అర్థం చేసికోవడానికి విభిన్న బైబిలు తర్జుమాలను చదవడమే మూడవ మూలసూత్రం. చాలాసార్లు ఒకే గ్రీకు పదం లేక వాక్యము ఎన్నో రకాలుగా అర్థమవుతుంది. ఈ విభిన్న తర్జుమాలు గ్రీకు చేతివ్రాతలో ఉన్న తేడాలను గుర్తించి వివరించు కొనడానికి ఉపయోగపడుతాయి. ఇవి మత సిద్ధాంతాలను ప్రభావితం చేయవుగాని, దైవావేశంతో ఆసలు గ్రంథకర్త వ్రాసిన అసలు పాఠాన్ని ఉన్నది ఉన్నట్లుగా తిరిగి పొందడానికి సహాయ పడుతుంది.

**నాల్గవ మూల సూత్రము**

సాహిత్య రకాలను గర్తించడమే నాల్గవ సూత్రము. అసలు దైవావేశిత గ్రంధకర్తలు వారి సందేశాలను వ్రాయడానికి విభిన్న నిర్మాణాలను ఎన్నుకొన్నారు (ఉ.దా. చారిత్రిక వృత్తాంతాలు, చారిత్రిక డ్రామా, పద్యాలు, ప్రవచనాలు, సువార్త [ఉపమానాలు], పత్రికలు, అంత్యకాల గ్రంధాలు). వ్యాఖ్యానించడానికి ఈ విభిన్న నిర్మాణాలకు ప్రత్యేక ప్రాధాన్యతలు ఉంటాయి (Gordon Fee and Doug Stuart, *How to Read the Bible for All Its Worth*, D. Brent Sandy మరియు Ronald L. Giese, Jr., *Cracking Old Testament Codes*, లేక Robert Stein, *Playing by the Rules* (గోర్డన్ ఫీ మరియు డగ్ స్టువర్ట్, *హౌటు రీడ్ ది బైబిలు ఫర్ ఆల్ ఇట్స్ వొర్థ్* లేక రాబర్టు స్టయిన్, *ప్లేయింగ్ బై ది రూల్స్* చూడుము).

ఒక విద్యార్థి తన విశ్లేషణలను సులభముగా సరి చూసుకోవడానికి ఈ వ్యాఖ్యానము ఉపకరిస్తుంది. ఇది ఉన్నది ఉన్నట్లు చెప్పడానికి ఉద్దేశింపబడలేదు గాని సమాచారాన్ని అందించడానికి అలాగే ఆలోచనలను రేకెతించడానికి ఇవ్వబడింది. చాలాసార్లు ఇతర తర్జుమాలు మనలను మరీ సంకుచితగా, పిడివాదులుగా, మత వర్గీయులు కావడానికి దోహదపడుతుంటాయి, అలా కాకుండా ఉండటానికి ఇది సహాయపడుతుంది. ప్రాచీన పాఠము ఎంత సందిగ్ధమై ఉందో గుర్తించడానికి వాఖ్యత అనేక తర్జుమాలను పరిగణనలోకి తీసుకోవాలి. బైబిలు ఒక్కటే సత్యానికి మార్గము అని చెప్పుకొనే క్రైస్తవుల మధ్య కొంతైనా అంగీకారము లేకపోవడం ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది.

చరిత్రాత్మక బంధీనైన నన్ను ఆ స్థితి నుండి బయటకు తీసికొని వచ్చి, పూర్వ మూలఅంశాల కొరకు పోరాడుటకు ఈ సూత్రాలు నాలో ఒత్తిడి పెంచాయి. మీకు కూడా ఇది ఒక అశీర్వాదకరంగా ఉండగలదని నా ఆశ.

బాబ్ యుట్లీ
ఈస్ట్ టెక్సాస్ బాప్టిస్ట్ యునివర్సిటీ
జూన్ 27, 1996

# బైబిలును చదివి అర్థము చేసికోడానికి మార్గదర్శకాలు:

## సత్యాన్ని పరిశోధించడానికి ఒక వ్యక్తిగత పరిశోధన

మనము సత్యాని తెలిసికోగలమా? అది ఎక్కడ ఉంటుంది? తర్కానుసారముగా దీనిని మనము కనుగొనగలమా? దీనికి అంతిమ ప్రమాణం ఉందా? మన జీవితాలను, మన ప్రపంచాన్ని నడిపించగల సంపూర్ణతలు ఏవి? జీవితానికి అర్థం ఉందా? మనం ఎక్కడికి వెళ్ళుతున్నాము? ఈ ప్రశ్నలు – ఆలోచింపగల ప్రజలను వేధించే ప్రశ్నలు – ఆదికాలము నుండి ఇవి మనుష్యుల మేధస్సులను పట్టి పీడిస్తున్నాయి (ప్రసంగి 1:13-18; 3:9-11). నా జీవిత పరిపూర్ణ కేంద్రియత కొరకు నేను చేసిన నా సొంత పరిశోధన నాకింకా గుర్తుంది. యౌవ్వన వయస్సులోనే నేను క్రీస్తును అంగీకరించాను. ప్రధమంగా దీనికి కారణం మా కుటుంబనకు సంబంధించిన ప్రముఖుల ఇచ్చిన సాక్షాలు. అయితే నేను పెరిగి పెద్దయ్యే కొద్ది నా గురించిన, నా ప్రపంచాన్ని గురించిన నాకున్న ప్రశ్నలు కూడా నాతో పాటు పెద్ద వైనాయి. కేవలం స్వల్పమైన సాంస్కృతిక మతసాంప్రదాయాల కట్టుబాట్లు నేను చదివిన అనుభవాలకు లేక సంఘర్షణలకు పూర్తి అర్థాన్ని ఇవ్వలేక పోయాయి. నేను గందరగోళంతో, పరిశోధనలతో, ఆత్రుతో ఉన్న రోజులు అవి. నేను నివసించే కఠిన ప్రపంచము, మృదువైన నాకు చాలాసార్లు నిరాశనే మిగిల్చింది.

ఈ ముగింపు ప్రశ్నలకు సమాధానాలు ఉన్నాయని చాలమంది చెప్పుకొన్నారు కానీ పరిశోధించిన తరువాత నేను కనుగొన్నది ఏమిటంటే వీరిచ్చిన సమాధానాలు అన్నీ కేవలము (1) సొంత వేదాంతాలు (2) పురాతన నమ్మకాలు (3)సొంత అనుభవాలు (4) మానసిక ప్రక్రియలను ఆధారం చేసుకొన్నాయి అని. నాకు పరిశీలన, కొంత ఆధారము, కొంత విచక్షణ లాంటి ఆధారాలు నాకున్న ప్రపంచ దృక్పధానికి, సంపూర్ణ కేంద్రియతకు, నా జీవిత ఉద్దేశానికి కొంత మేరకు అవసరము.

ఇవన్ని నేను నా సొంత బైబిలు అధ్యయనంలో కనుగొన్నాను. అటు తరువాత నా నమ్మకాన్ని దృఢపరచుకోనేందుకు ఋజువుల కొరకు వెదకటం ప్రారంభించాను. అందులో భాగంగా నేను కనుగొన్నవి: (1) బైబిలుకు ఉన్న పురావస్తు శాస్త్రముచే నిర్ధారింపబడి నమ్మదగిన చరిత్ర (2) పాత నిబంధనలోని ప్రవచనాల ఖచ్చితత్వం, (3) పదహారు వందల సంవత్సరాల ఉత్పాదన అయిన ఐక్యత గలిగిన బైబిలు సందేశము, మరియు (4) బైబిలుతో నిత్యము ఉన్న సంబంధాన్ని బట్టి జీవితాలు మార్చబడ్డాయి అని చాలామంది నాకు చెప్పిన వారి సొంత సాక్షాలు. క్రైస్తవత్వము ఒక విశ్వాసము మరియు నమ్మకాల ఐక్య పద్ధతి కలిగిఉన్నట్లు ఇది మానవ జీవితం లోని అతి క్లిష్టమైన ప్రశ్నలతో వ్యవహరించగల సామర్థ్యంము ఇది కలిగి ఉంది. ఇది నాకు విచక్షణ గల చట్రాన్ని మాత్రమేకాదు, బైబిలు విశ్వసంచడానికి నాకు కలిగిన అనుభవ ఉద్రిక్తానందాన్ని, నిలకడను కూడా ఇచ్చింది.

నేను లేఖనాల ద్వారా క్రీస్తును అర్థము చేసికొన్న ప్రకారము నా జీవితానికి పరిపూర్ణత దొరికిందనుకొన్నాను. ఇది ఒక ఉత్తేజక అనుభవము, వ్యాకులము నుండి విడుదల మాత్రమే అయింది. అయినా, ఈ గ్రంధానికి ఇన్ని విభిన్న అర్థాలున్నాయన్న వాదన, మరి ముఖ్యముగా కొన్నిసమయాలలో ఒకే రకమైన సంఘాలు, వివేకాన్ని బోధించే పాఠశాలల లోపలనే ఇవి ఉన్నాయని తెలుసికొన్న మొదట్లో నేనెంత విభ్రాంతికి, బాధకు గురైయ్యానో, నాకింకా గుర్తుంది. బైబిలు యొక్క దైవావేశాన్ని, విశ్వాస్యతను ఉద్ఘాటించుట అనేది కేవలం ప్రారంభమే గాని, ముగింపు కాదు. లేఖనము లోని అనేక కష్టమైన భాగాలను చాలామంది భిన్నముగా మరియు ఒకదానితో ఒకటి సంబంధము లేనట్లు వ్యాఖ్యానించి, మాదే న్యాయమైనదని ఆరోపించు కొనుచుండగా వీటిని నేను ఎలా పరీక్షించాలి లేక ఎలా త్రోసిపుచ్చాలి?

ఈ కార్య భారమే నా జీవితానికి ఉన్న గురి, విశ్వాస యాత్రగా మారింది. క్రీస్తులో నాకున్న విశ్వాసము నాకు తెలిసి ఈ క్రింది వాటిని నాకు కలుగజేశాయి (1) ఇది నాకు గొప్ప సమాధానము మరియు సంతోషము కలిగించింది. నా సాంస్కృతిక తారతమ్యాల మధ్య నా మనస్సు సత్యాల కోసం ఆరాట పడుతూ ఉండేది (ఆధునికతకు ముందు); (2) మత విబేధ వితండవాద పద్ధతులు (ప్రాపంచిక మతాలు); (3)

మత శాఖల అహంకారము. పురాతన సాహిత్యాని వ్యాఖ్యానించడానికి న్యాయమైన అందుబాటు కొరకు నేను వెతుకుతున్నపుడు, చరితాత్మక, సాంస్కృతి పరమైన, మతపరమైన, అనుభవపరమైన పక్షపాతం నాలోనే ఉందని తెలిసికొని ఆశ్చర్యపడ్డాను. చాలాసార్లు కేవలము నా సొంత కోణాలను దృఢపరచుకొనేందుకు బైబిలును చదివేవాడ్ని. నా సొంత అభద్రతలను అసమగ్రత పిడివాదంతో బలపరచుకోవడానికి మాత్రమే ఇది ఉపయోగపడేది. ఇలా చేశానని నాకు తలంపుకొచ్చినప్పుడు ఎంత బాధపడ్డానో!

నేను ఎన్నటికీ నా సంపూర్ణ లక్ష్యాన్ని నెరవేర్చకోలేకపోయినా, నన్ను పక్షిపాతిని చేసే విషయాలు ఎక్కడ ఉన్నాయో వాటిని కనుగొని గుర్తించుట వలన, బైబిల్ని చదువుటలో కొంత ప్రావీణ్య తను పొందగలిగాను. నేను ఏవి చెప్పాలనుకొన్నానో వాటిని చెప్పనీయకుండా నన్ను అడ్డుకోనేవేవో గుర్తించినప్పుడు నాలోని పక్షపాత ధోరణిని తగ్గించుకోగలిగాను. వాటినుండి పూర్తిగా విడుదల పొందలేదు గాని కొంత సొంత బలహీనతలను ఎదుర్కొన గలిగాను. చాలాసార్లు వ్యాఖ్యాతే అర్థవంతంగా బైబిలు చదవడానికి అతి పెద్ద విరోధి!

నేను బైబిలు చదివేటప్పుడు నాకున్నకొన్ని పూర్వోహాలు వ్రాస్తాను, వాటిని బట్టి నీవుకూడా,ఒక పాఠకునిగా నాతో పాటు పరిశీలించి, తెలుసు కోవచ్చు.

## I. పూర్వోహాలు

A. ఒక సత్య దేవుడు స్వయంగా తన్నుతాను తెలియజేసికొన్న ఒకే ఒక దైవావేశ గ్రంథం బైబిలు అన్నది నా నమ్మకము. కాబట్టి ఒక ప్రత్యేక చారిత్రాత్మక నేపధ్యములో, ఒక మానవ గ్రంథకర్త ద్వారా చెప్పబడిన అసలు దైవ గ్రంధకర్త (ఆత్మ) యొక్క ఉద్దేశ వెలుగులో ఇది వ్యాఖ్యానించబడాలి.

B. బైబిలు ఒక సామాన్యమైన వ్యక్తికి – ప్రజలందరి కొరకు వ్రాయబడినది నా నమ్మకం. ఒక చారిత్రాత్మక మరియు సాంస్కృతిక సందర్భంలో దేవుడు తనను తానే అనుగుణ్యపరచుకొని మనతో స్పష్టంగా మాట్లాడాడు. దేవుడు సత్యాన్ని దాచుకోలేదు – మనకు విపులంగా అర్థం కావాలని ఆశించాడు. కనుక తన కాలపు కాంతిలో తప్ప మన రోజులకు తగినట్టుగా దీనిని వ్యాఖ్యానించ కూడదు. బైబిలును మొట్టమొదట వినిన లేక చదివిన వారికి కలగని భావము మనకు కలగకూడదు. మామూలు మనుష్యులు మాట్లాడుకొనే ధోరణిలో అర్థం చేసుకోనేటట్లు ఇది ఉండాలి.

C. బైబిలు మొత్తానికి ఒకే సమాచారము, ఒకే ఉద్దేశము ఉందని నా నమ్మకము. ఇందులో కష్టమైన లేక ప్రతికూలమైన వాక్యాలున్నప్పటికి, దీనిని ఇదే సంధించుకొనదు. కాబట్టే బైబిలుకు మంచి వ్యాఖ్యత ఎవరని అడిగితే అది - బైబిలే.

D. అసలైన మరియు ధైవావేశిత గ్రంధకర్త ఇచ్చ ప్రకారం బైబిలు వాక్యాలన్నిటికీ ఒకే అర్థము ఉందని నా నమ్మకము. అసలు గ్రంథకర్త ఉద్దేశము ఖచ్చితంగా ఏంటో మనకు ఎప్పటికి అర్థం కానప్పటికీ, చాలా సూచికలు మనలను ఈ దశలో నడిపిస్తాయి:

1. సందేశాన్ని వ్యక్తము చేయడానికి ఎన్నుకొనిన పద్ధతి (సాహిత్యానికి సంబంధించిన పద్ధతి)
2. లేఖనాలను సేకరించిన చారిత్రాత్మక విధానం లేక/మరియు ప్రత్యేక సందర్భము
3. గ్రంధము మొత్తములో ఉన్న సాహిత్య సందర్భముతో పాటు ఒక్కొక్క సాహిత్య భాగము
4. ప్రతి వాచిక భాగము, సందేశమంతటితో ఏకీభవించునట్లుగా మూలగ్రంథ రూపకల్పన
5. సందేశాన్ని చెప్పడానికి ఉపయోగించిన ప్రత్యేక వ్యాకరణ నిర్మాణము
6. సందేశాన్ని తెలియపరుచుటకు ఉపయోగించిన పదజాలము
7. గ్రంధములోని సమాంతర భాగాలు

గ్రంధంలోని భాగాలను చదివేటప్పుడు పైన చదివిన విషయాలు మన గురిగా ఉండాలి.  బైబిలును అర్థవంతముగా చదవడానికి నేను అనుసరించిన పద్ధతిని వివరించడానికి మునుపు, విభిన్నరకాల వ్యాఖ్యానాలకు కారణమైన యుక్తముకాని కొన్ని పద్ధతుల ఉపయోగాన్ని గురించి వివరిస్తాను. ఆ హేతుకలను కచ్చితంగా వదిలిపెట్టాలి:

## II. యుక్తముకాని పద్ధతులు

A. బైబిలు లోని సాహిత్య సందర్భానుచిత గ్రంధాలను పట్టించుకోకుండా, ప్రతి వాక్యాన్ని, అసంపూర్ణ వాక్యాలను, ఇంకాచెప్పాలంటే విడి విడి పదాలను సయితం గ్రంథకర్త తలంపులతో లేక విశాల ఉద్దేశాలతో సంబంధము లేని వివరణలను కూడా సత్యాలనే చెప్పడము. దీనినే మామూలాగా "ప్రూఫ్-టెక్స్టింగ్" అని పిలుస్తారు.


B. గ్రంధాల చారిత్రాత్మక సందర్భాలను త్రోసిపుచ్చి, వాటికి బదులు ఏవైతే మూల గ్రంధానికి కొద్దో గొప్పో లేక అసలు పూర్తిగా బలపరచకుండా ఉంటాయో వాటిని పొందుపరచడం.

C. గ్రంధాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను త్రోసిపుచ్చి, ఇదేదో ఈ దినపు ఆధునిక క్రైస్తవుల కొరకు వ్రాయబడిన పట్టణ ప్రాతఃకాల వార్తాపత్రిక లాగా చదవడం.


D. పుస్తకాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను, దృష్టాంతాల ద్వార త్రోసిపుచ్చి, ఆది గ్రంధకర్త ఉద్దేశముతోగాని, అసలు ఆదిమ శ్రోతలతో గాని సంబంధం లేని తత్వ/వేదాంత జ్ఞానముతో సందేశాన్ని ఇవ్వడము.

E. ఒకని సొంత మతపద్ధతులను, చిన్న సిద్ధాంతాలను, సమకాలీన అంశాలు ఏవైతే అసలు గ్రంథకర్త ఉద్దేశాలకు సంభందించి ఉండవో వాటిని ఉంచి, అసలు సందేశాన్ని త్రోసిపుచ్చి, మార్చి వేయడము. తరచుగా ఈ విపరీతము ఎప్పుడు జరుగుతుందంటే ఉపన్యాసకుడు బైబిలును తనకు అనుకూలముగా మార్చుకొని చదివినప్పుడు.  దీనినే మామూలుగా "రీడర్ రెస్పాన్స్" ("గ్రంధం-నాకు -తోచినట్లు" వ్యాఖ్యానము) అని సూచిస్తారు.

మానవ వ్రాతమూలకాన్నిటిలో, సమాచారాలలో సంబంధమున్న కనీసపు అంతర్భాగాలను మూడు కనుగొనవచ్చు:




గతంలో ఈ మూడింట్లో ఏదో ఒక అంశాన్ని పలురకాల చదివే పద్ధతుల కొరకు వాడేవారు.  అయితే దైవావేశిమైన బైబిలును ఉన్నది ఉన్నట్లు చెప్పాలంటే,  సవరించిన క్రింది రేఖాచిత్రం ఎక్కువ అనుగుణమైనది:



వాస్తవానికి వివరణ ప్రక్రియలో అంతర్భాగాలైన ఈ మూడింటిని పొందు పరచాలి. అయితే పరిశీలన చేసికోవడానికి మొదటి రెండు అంతర్భాగాల పైన నా వ్యాఖ్యానము కేంద్రికరింప బడింది: మూల గ్రంథకర్త మరియు మూల వాక్యము. నాకు వచ్చిన నిందలకు నా ప్రతిస్పందన (1) మూలపాఠాన్ని దృష్టాంతముగా లేక ఆధ్యాత్మికంగా చేయడం మరియు (2) “రీడర్ రెస్పాన్స్ “ వ్యాఖ్యానము (ఏమి నాకు అర్ధమైనదో అది). నిందలు ప్రతి రంగంలో వస్తాయి. మనము ఎప్పుడూ మన హేతువులను, పక్షపాత ధోరణలను, సాంకేతిక పరిజ్ఞానాలను అన్వయాలను తనిఖి చేసుకొంటూ ఉండాలి. అయితే మన వ్యాఖ్యానాలకు కొలబద్దలు, హద్దులు, సూచనలు లేనట్లయితే తనిఖీ చేసుకోవడం ఎలా? ఇక్కడే నేను వీలైనంత విలువైన వ్యాఖ్యనాన్ని ఇవ్వడానికి, గ్రంథకర్త యొక్క ఉద్దేశము మరియు మూలగ్రంధ విధానము నాకు సూచనలను అందించాయి.

చదవడానికి తగని సాంకేతిక పరిజ్ఞానం వెలుగులో స్థిరంగా కొనసాగడానికి, పరిశీలించుకోవడానికి, అర్ధవంతముగా బైబిలు చదవడానికి, వ్యాఖ్యానించడానికి ఎన్నుకోవలసిన విధానాలు ఏవి?

## III. అర్ధవంతముగా బైబిలు చదవడానికి వీలైన పద్ధతులు

ఈ సందర్భములో ఒకే రకమైన వాటిని వ్యాఖ్యానించడానికి అవసరమయ్యే ప్రత్యేక మెళుకువలు గురించి నేను వివరించడం లేదు గాని బైబిలులోని అన్ని వ్యాక్యాలకు ఉపయోగపడే ధృడమైన గూడార్ధం నిచ్చే సహజ సూత్రాలను చెపుతాను. ప్రత్యేకమైన పుస్తకాలను అర్ధం చేసికోవడానికి చదవవలసిన మంచి పుస్తకం ఏదంటే How To Read The Bible For All Its Worth, by Gordon Fee and Douglas Stuart, published by Zondervan (*హౌటు రీడ్ ది బైబిలు ఫర్ ఆల్ ఇట్స్ వర్త్* రచయితలు: గోర్డాన్ ఫీ మరియు డగ్లాస్ స్టువర్ట్, ముద్రణ: జొన్డెర్వాన్).

మొదట నా విధానము పాఠకుడు పరిశుద్ధాత్మచే వెలిగింపబడుట పైన కేంద్రీకరించాను. ఇలా వెలిగింపబడుట నాలుగు వ్యక్తిగత పఠన వృత్తాల ద్వారా జరుగుతుంది. ఇది ఆత్మను, గ్రంధ అంశాన్ని, పాఠకుని ప్రముఖులుగా ఉంచుతుందే గాని, అధమముగా కాదు. ఇది పాఠకుని అనుచిత వ్యాఖ్యాతల ప్రేరణ నుండి కూడా రక్షిస్తుంది. నేనిలా చెప్పడం విన్నాను: “బైబిలు వ్యాఖ్యానాలకే పరిమితమైపోయింది” అని. ఇది వ్యాఖ్యానాలను తక్కువ చేయడం కాదు గాని ఉపయోగించడానికి సరియైన సందర్భము ఉండాలన్నదే నా విన్నపము.

మనము గ్రంధములోని వాక్యాల ద్వారానే మన వ్యాఖ్యానాలను బలపరచుకోవాలి. కనీస పరిశీలకు ఐదు విధానాలు ఉన్నాయి:

1. అసలు గ్రంధకర్త యొక్క
    a. చారిత్రాత్మక నేపధ్యము
    b. సాహిత్య సందర్భము
2. అసలు గ్రంధకర్త యొక్క ఎన్నిక యొక్క
    a. వ్యాకరణ నిర్మాణములు (శబ్దప్రయోగము)
    b. సమకాలీన పద ప్రయోగం
    c. సాహిత్యప్రక్రియ
3. అనుగుణమును గురించిన మన అవగాహన
    a. తగిన సమాంతర వాక్యభాగాలు
    b. సిద్ధాంతాల మధ్య సంబంధము (వైరుధ్యము)

మన వ్యాఖ్యానాలకు తగిన కారణాలు మరియు తార్కాణాలు మనమే అందించకలిగి ఉండాలి. మన విశ్వాసానికి, కార్యాలకు బైబిలు ఒకటే మనకున్న మూలాధారము. విచారకర విషయమేమిటంటే ఇది ఏమైతే బోధిస్తున్నదో లేక నొక్కిచెప్పుతున్నదో దానిసే తరచుగా క్రైస్తవులు అంగీకరించరు. బైబిలు దైవావేశిత గ్రంధమని ఆరోపించుటకొనుట చేత స్వాపజయము, తరువాత ఇది ఏమైతే బోధిస్తుందో లేక ఏదైతే దీనికి అవసరమై ఉందో అది విశ్వాసులు అంగీకరింపకపోవడము!

వ్యాఖ్యాన ప్రావీణ్యత కొరకు రూపించబడిన నాలుగు పఠనా వలయాలు:

A. మొదటి పఠనావలయం

1. పుస్తకాన్ని ఒక్కసారిగా చదివి పూర్తి చేయి. మరొక విభిన్నతర్జుమాతో మళ్ళీ చదువు, ఈసారి వీలైతే విభిన్న సిద్ధాంతము ఉన్న తర్జుమాలో చదువు
   a. పద పదానికి (NKJV, NASB, NRSV)
   b. చలనశీలతతో సరిసమానమైన (TEV, JV)
   c. వ్యాఖ్యానువాదం (లివింగ్ బైబిలు, యాంప్లిఫైడ్ బైబిలు)
2. పుస్తకమంతటిలో ఉన్న మూల ఉద్దేశము కొరకు చూడండి. ఇతివృత్తం గుర్తించండి.
3. (వీలైతే) ఇతివృత్తాన్నిలేదా మూల ఉద్దేశాన్ని సూచించే ఒక సాహిత్య భాగాన్ని, ఒక అధ్యాయాన్ని, ఒక పేరాగ్రాఫ్ ను లేక ఒక వాక్యాన్ని వేరుచేయండి.
4. ప్రధానమైన సాహిత్యాన్ని గుర్తించు
   a. పాతనిబంధన గ్రంధం
      (1) హీబ్రూ వివరణాత్మకము
      (2) హీబ్రూ కావ్యము (జ్ఞాన సాహిత్యము, కీర్తనలు)
      (3) హీబ్రూ ప్రవచనాలు (గధ్యము, పధ్యము)
      (4) ధర్మశాస్త్ర సాంకేతికాలు
   b. క్రొత్త నిబంధన
      (1) వృత్తాంతాలు (సువార్తలు, అపోస్తులుల కార్యాలు)
      (2) ఉపమానాలు (సువార్తలు)
      (3) ఉత్తరాలు/పత్రికలు
      (4) అంత్యకాల సాహిత్యాలు

B. రెండవ పఠన వలయం

1. మరొకసారి పుస్తక మొత్తాన్ని చదవండి, ప్రాముఖ్యమైన అంశాలు లేక సంగతుల కొరకు వెతకండి.
2. ప్రధానమైన అంశాలను గుర్తించి, వాటిలో ఉన్న ముఖ్య విషయాలను సంగ్రహముగా వ్రాసుకోండి.
3. మీ ఉద్దేశానికి సంబంధించిన వాక్యాలను పరిశీలించి విశద పరచుకోండి.

C. మూడవ పఠన వలయం

1. మళ్ళీ మరొకసారి పుస్తక మొత్తాన్ని చదవండి, వ్రాయబడిన బైబిలు గ్రంధములో నుండే చారిత్రాత్మక పరిస్థితులను, ప్రత్యేక సందర్భాలను గుర్తించండి.
2. బైబిలు గ్రంధములో ప్రస్తావించిన చారిత్రాత్మక సమాచారాల పట్టిక తయారు చేయండి.
   a. గ్రంధకర్త
   b. కాలము

c. పొందినవారు

d. వ్రాయడానికి గల ప్రత్యేక కారణం

e. వ్రాయడానికి గల ఉద్దేశానికి సంబంధించిన సంస్కృతిక కోణాలు

f. చారిత్రాత్మక ప్రజలు మరియు సంఘటనల సూచనలు

3. బైబిలులో ఏ  భాగానైతే వ్యాఖ్యానిస్తున్నావో దాని రూపురేఖను పేరాగ్రాఫ్ స్థాయిలో విస్తరించుకో. సాహిత్య భాగాన్ని ఎప్పుడూ గుర్తించి రూపొందించుకో.  ఇవి చాలా అధ్యాయాలు కావచ్చు లేక పేరాగ్రాఫ్ లు కావచ్చు.  ఇది అసలు గ్రంథకర్త యొక్క తర్కాన్ని మరియు విషయము యొక్క నిర్మాణాన్ని అనుసరింపచేస్తుంది.

4. నీవు అధ్యయన ఉపకరణాలను ఉపయోగించుకొని చారిత్రాత్మక పరిస్థితులను పరిశీలించుకో.

D. నాల్గవ పఠన వలయం

1. ప్రత్యేకమైన సాహిత్య భాగాన్ని విభిన్న తర్జుమాలో మరొకసారి చదవండి

   a. పదానికి పదం (NKJV, NASB, NRSV)

   b. చలనశీలతకు సరిసమానమైన (TEV, JV)

   c. భావానువాదం (లివింగ్ బైబిలు, యాంప్లిఫైడ్ బైబిలు)

2. సాహిత్యము లేక వ్యాకరణ నిర్మాణాల కొరకు చూడండి

   a. మళ్ళీ మళ్ళీ వచ్చిన వచనాలు, ఎఫెసి1:6,12,13

   b. మళ్ళీ మళ్ళీ వచ్చిన వ్యాకరణ నిర్మాణాలు, రోమా 8:31

   c. విభేదించు కొనే అంశాలు

3. క్రింద ఇవ్వబడిన అంశాలను గుర్తించండి

   a. ప్రాముఖ్యమైన షరతులు

   b. అసాదారణ షరతులు

   c. ముఖ్యమైన వ్యాకరణ నిర్మాణాలు

   d. విశేషించి కష్టమైన పదాలు, ఉప వాక్యాలు, మరియు వాక్యాలు

4. పొంతన ఉన్న సమాంతర విషయాలు కొరకు చూడండి

   a. వీటిని ఉపయోగించి నీ అంశము మీద స్పష్టంగా బోధించగలిగిన విషయాలు చూడండి

      (1) “సిస్టమాటిక్ ధియాలజీ” పుస్తకాలు

      (2) అన్వయింప బడిన బైబిళ్ళు

      (3) పదాల పట్టికలు

   b. నీవు వ్రాసిన దానిలో ప్రతికూలమైన జతలు ఉన్నాయోమో చూడు.  బైబిలు సత్యాలు చాలా తార్కిక పరమైన జతలుగా ఉంటాయి.  బైబిలు యొక్క బిగువును పూర్తిగా అర్థం చేసికొనక పోవడంవలననే మత శాఖలు ఏర్పడ్డాయి. మన వ్యాఖ్యానంలో శాస్త్ర సిద్ధమైన సమతౌల్యం ఉంచుటకు బైబిలు మొత్తం దైవావేశం కనుక సందేశం యొక్క పూర్తి అర్థం కొరకు వెతకాలి.

   c. ఒకే పుస్తకం, ఒకే గ్రంథకర్త, ఒకే రకములో ఉన్న సమంతరాల కొరకు చూడంది.  బైబిలు తనకుతానే మంచి వ్యాఖ్యత ఎందుకంటే దీనికి ఉన్నది ఒకే గ్రంథకర్త,  ఒకే ఆత్మ.

5. చారిత్రాత్మక పరిస్థితులను మరియు సందర్భాలను గమనించడానికి మీ అధ్యయన ఉపకరణాలను ఉపయోగించండి.

a. అధ్యయన బైబిళ్ళు
b. బైబిలు యొక్క  సర్వ విద్యాసంగ్రహమనే గ్రందాలు, చిన్ని పుస్తకాలు మరియు నిగ్గంటువులు.
c. బైబిలు ఉపోద్ఘాతాలు
d. బైబిలు వ్యాఖ్యానాలు (నీవు అధ్యయనం చేసే ఈ సమయంలో నీ వ్యక్తిగత అధ్యయనం సరిచేసికోనుటకు గతము మరియు వర్తమాన విశ్వసించిన సమాజాన్ని ఆహ్వానించు).

## IV. బైబిలు వ్యాఖ్యానాన్ని అన్వయించుకోవడం

ఈ సమయంలో అన్వయింపు వైపు తిరుగుదాము. ఇప్పటివరకు విషయాన్ని ఉన్నది ఉన్నట్లు ఎలా అర్థం చేసికోవాలో చూసాము. ఇప్పుడు దానిని మీ  జీవితానికి, సంస్కృతికి అన్వయించుకోవాలి.  నేను బైబిలు యొక్క ఆధిపత్యాన్ని ఇలా నిర్వచిస్తాను. "బైబిలు అసలు గ్రంథకర్త ఆ రోజులలో ఏమి చెప్పాడో ఆ సత్యాన్ని ఈ రోజులకు అన్వర్తించుకోవడమే"

ఆసలు గ్రంథకర్త కాలము మరియు తర్కము ప్రకారం ఏమి ఆశించాడో దాన్ని ముందు అనుసరించి తరువాత వ్యాఖ్యానించాలి.  దాని కాలములో బైబిలు ఏమి చెప్పిందో తెలుసుకొనక పోతే దానిని మన రోజులకు అన్వర్తించుకోలేము. బైబిలు వాక్యాలు అర్థం కాకపోతే అవి ఎప్పటికి అర్థం కావు.

పేరాగ్రాఫ్ స్థాయిలో నీవు విశ్లేషించిన క్లుప్త అంశాలు (చదివే క్రమం #3) నీ నడిపింపు.  దరఖాస్తు పేరాగ్రాఫ్ స్థాయిలో ఉండాలి గాని పదాల స్థాయిలో ఉండకూడదు.  సందర్భాలను బట్టి పదాలకు అర్థం ఉంటుంది;  అసంపూర్ణ వాక్యాలు సందర్భాని బట్టి అర్థము యిస్తాయి. సందర్భాన్ని బట్టి వాక్యాలు అర్థాన్నిస్తాయి. వాఖ్యాన ప్రక్రియలో సమకూడిన దైవావేశిత వ్యక్తి ఎవరంటే ఒక్క అసలు గ్రంథకర్త మాత్రమే. పరిశుద్ధాత్మ వెలుగు నడిపింపును కేవలము మనము అనుసరించే వారు మాత్రమే. అయితే వెలిగింపబడడమంటే దైవావేశితము పొందడమని <u>కాదు</u>. "ప్రభువు ఇలా చెప్పుతున్నాడు" అని చెప్పడానికి అసలు గ్రంథకర్త ఉద్దేశానికి మనలను మనము అప్పచెప్పుకోవాలి. ప్రాముఖ్యంగా మొత్తము రచన యొక్క సహజ ఉద్దేశానికి సంబంధించి దరఖాస్తు ఉండాలి.  ప్రత్యేక సాహిత్య భాగాలు మరియు పేరాగ్రాఫ్ స్థాయిలు, ఆలోచనల యొక్క ఉత్పత్తి.

మన దైనందిక వ్యవహారములు మన బైబిలు వ్యాఖ్యానము కాకూడదు,  బైబిలునే మాట్లాడనివ్వాలి.  ఇలా చేయాలంటే మనము అంశము యొక్క సూత్రాల వైపునకు లాగబడాలి.  అంశము సిద్ధాంతాన్ని బలపరిచినప్పుడే దీనికి విలువ.  దురదృష్టవశాత్తు చాలాసార్లు మన సిద్ధంతాలు కేవలం "మన" సిద్ధాంతాలే -  పాఠ్యము యొక్క సిద్ధంతాలు కావడము లేదు.

బైబిలుని అన్వయించు కొనేటప్పుడు గుర్తించుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే (ప్రవచనాలలో తప్ప) ఒక ప్రత్యేక బైబిలు వాచనానికి ఒకే ఒక భావమే అర్థవంతమైనది.  అసలు గ్రంథకర్త తన రోజులలో ఏ విపత్తు అవసరాన్ని ఉద్దేశించి వ్రాసాడో ఆదే భావమై ఉండాలి. ఈ ఒక్క భావము నుండే అవసరమైన అనేక అర్థాలు ఉత్పతి అవుతాయి. అన్యయించుకొనే వారి అవసరాలను ఆధారం చేసికొని అర్థాలు ఉన్నా అవి అసలు గ్రంథకర్త అర్థానికి సంబంధించి ఉండాలి.

## V. ఆత్మ వైపుగా వ్యాఖ్యానము

ఇప్పటివరకు నేను వాఖ్యనము మరియు అన్వర్తింపులలో చేరిక ఉండే తర్కము మరియు పాఠ్య అనుసరణలను గురించి తర్కించాను. ఇప్పుడు ఆత్మ వైపుగా ఉన్న వ్యాఖ్యానమును గురించి క్లుప్తంగా వివరిస్తాను.

A. ఆత్మ సహాయము కొరకు ప్రార్థించండి (1 కొరింథి. 1:26-2:16).

B. వ్యక్తిగత క్షమాపణ మరియు తెలిసి మరింత ఆశ కలగాలని ప్రార్థించండి (చూ. కీర్త. 19:7-14; 42:1; 119:1 సగము).చేసిన పాపముల పరిహారము కొరకు ప్రార్థించండి (చూ. 1 యోహాను 1:9)

C. దేవుని గురించి తెలిసుకోవడానికి

D. వెంటనే మీ సొంత జీవితానికి ఏ నూతన దృక్పధాన్నైనా అన్వయింపజేసికోండి .

E. వినయముగా ఉండి నేర్చుకోవాలనే తపన కలిగి ఉండండి.

తర్క విధానాన్ని మరియు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు విధానాన్ని రెంటిని సమతుల్యము చేయడము చాల కష్టం. ఈ రెంటిని సమతౌల్యము చేయడానికి క్రింద ఇవ్వబడిన ఉదాహరణలు నాకు సహాయపడ్డాయి:

A. James W. Sire, Scripture Twisting (జేమ్స్ డబ్ల్యు. సైర్, *స్క్రిప్చర్ ట్విస్టింగ్*), పేజీలు.17-18 నుంచి:

"దేవుని ప్రజల మనసులకు వెలిగింపు వస్తుంది – కేవలము ఒక ఆత్మ కార్యమే కాదు. బైబిలుపరమైన క్రైస్తవ్యములో గురు తరగతులు ఉండవు, వెలిగించము గాని ఉండదు, సరియైన వ్యాఖ్యానము తీసికొని వచ్చే ప్రజలు ఉండరు. కాబట్టి ఎవరికైనా పరిశుద్ధాత్మ వ్యాఖ్యానము చేయుటకు ప్రత్యేక జ్ఞానం, తెలివి, ఆత్మ నడిపింపు కలిగి ఉంటే వారు దానిని ఒక హోదాగా ఎంచకూడదు. ప్రత్యేక సామర్థ్యాలు ఉన్నా, వ్యాఖ్యానించడానికి బైబిలే అధికారి. దాని ద్వారానే ఒకరు నేర్చుకోవాలి, తీర్మానించాలి ప్రతిపాదించాలి. సంగ్రహించి చెప్పాలంటే బైబిలంతటి మీద నాకు కలిగిన ఊహ ఏమిటంటే ఇది మానవ జాతికి దేవుడు బయలు పరచిన సత్యము. అది మాట్లాడే విషయాలకు అదే చివరి అధికారి. ఇదేమి అర్థము కాని ఒక అద్భుతము కాదు. ప్రతి సంస్కృతి లోని సామాన్య మానవునికి చాలినంతగా అర్థమవుతుంది."

B. Kierkegaard, found in Bernard Ramm, Protestant Biblical Interpretation (బెర్నార్డ్ రామ్ లో కనుగొన్న కిర్కేగార్డ్, *ప్రొటెస్టంట్ బిబ్లికల్ ఇంటర్ప్రెటేషన్*) పే. 75:

కిర్కేగార్డ్ ప్రకారం నిజంగా బైబిలు చదవాలంటే అందులోని వ్యాకరణము, చరిత్ర అర్థం చేసికోవడం చాలా అవసరము. "బైబిలును ఒక దేవుని పలుకులా చదవాలంటే తన హృదయంలో, తన నోటితో, తన బొటని వేలిపైన లేచి – ఆతృతతో, దేవునితో మాట్లాడుతూ చదవాలి. బైబిలును ఆలోచన లేకుండా లేక నిర్లక్ష్యంగా లేక ఒక పాఠ్య పుస్తకంలాగా, లేక ఒక ఆచారముగా చదివితే దేవుని వాక్యాని చదివినట్లు కాదు. ఒకడు దీనిని ప్రేమ లేఖ చదివినట్లు చదివితే దేవుని వాక్యాన్ని చదివినట్లు."

C. H. H. Rowley in The Relevance of the Bible (హెచ్. హెచ్. రోలె *ది రెలెవెన్సె ఆఫ్ ది బైబిల్*) పే. 19 లో చెప్పినట్లు:

"కేవలం జ్ఞానంతో బైబిలుని అర్థం చేసికొన్నంత మాత్రాన అందులోని సంపదనంతా పొందినట్లు కాదు. అవి ఉపయోగపడవని కాదు గాని పూర్తి అర్థానికి అవి మాత్రమే సరిపోవు. ఆ ఆత్మ సంబంధ అవగాహనకు మేధస్సుకు మించిన మరికొంత ఏదో అవసరమై ఉంది. ఆత్మ విషయాలను గ్రహించడానికి ఆత్మే అవసరమై ఉంది. బైబిలు విద్యార్థులు ఆత్మ విషయాలను అంగీకరించే ప్రవర్తన కలిగి ఉండాలి. అలాగే దేవుని తెలుసుకొనే ఆతృత కలిగి వాళ్ళను వారు దేవునికి అప్ప చెప్పుకోవాలి. శాస్త్రీయమైన నేర్పుకు మించి. గ్రంధాలన్నిటిలోని అత్యున్నత సంపదను స్వాధీనపరచుకోవాలి."

## VI. ఈ వ్యాఖ్యానము యొక్క పద్ధతి

*అధ్యయన వ్యాఖ్యాన శిక్షకుడు* ఈ క్రింది పద్ధతుల ద్వారా మీ వ్యాఖ్యాన విధానాలకు సహాయ పడుటకు వీలైన విధంగా రూపొందించ బడినది:

A. ప్రతి పుస్తకానికి ముందు పరిచయ పలుకులు క్లుప్తంగా ఇవ్వబడ్డాయి. "చదివే ప్రక్రియ #3" చదివిన తరువాత ఈ సమాచారాన్ని పరిశీలించండి.

B. ప్రతి అధ్యాయ ప్రారంభంలో సందర్భ ప్రవీణతలు ఇవ్వబడ్డాయి. విద్యా విభాగాలు ఎలా నిర్మించబడ్డాయో చూడడానికి ఇవి మీకు సహాయం చేస్తాయి.

C. ప్రతి అధ్యాయం లేక విద్యా విభాగాల ప్రారంభంలో పెద్ద పేరాగ్రాఫ్ విభజనలు మరియు అనేక అధునిక తర్జుమాల నుండి వాటి వివరణ ఇవ్వబడింది:

1. ది యునైటెడ్ బైబిలు సొసైటీ గ్రీక్ టెక్స్ట్, సవరించిన నాల్గవ ముద్రణ (UBS4)
2. ది న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిలు, 1995 అధునిక (NASB)
3. ది న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ (NKJV)
4. ది న్యూ రివైస్డ్ స్టాండర్డ్ వెర్షన్ (NRSV)
5. టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ (TEV)
6. ది న్యూ జెరూసలెం బైబిలు (NJB)

పేరాగ్రాఫ్ విభజనలు దైవపేశంతో జరిగినవి కావు. అవి సందర్భాన్ని బట్టి నిర్ధారించబడినవి. విభిన్న తర్జుమా సిద్ధాంతాల నుండి అనేక అధునిక తర్జుమాలను పోల్చి, అసలు గ్రంథకర్త ఉద్దేశాన్ని విశ్లేషించగలిగాము. ఒకొక్క పేరాగ్రాఫ్ ఒకొక్క పెద్ద సత్యాన్ని కలిగి ఉంది. దీనిని “విషయ వాక్యము” లేక “మూల వాక్యము యొక్క కేంద్రము” అని పిలుస్తారు. ఈ సమాలోచనే సరైన చారిత్రాత్మక, వ్యాకరణ వ్యాఖ్యానానికి కీలకము. ఎవరైన వ్యాఖ్యానించినా, బోధించినా, ఉపన్యసించినా ఒక పేరాగ్రాఫ్ కంటే తక్కువ చేయకూడదు! ఇంకా గుర్తించుకోవలసిన విషయం ఏమిటంటే ఒక పేరాగ్రాఫ్, దాని చుట్టూ ఉన్న పేరాగ్రాఫ్ లతో సంబధం కలిగి ఉంటుంది. అందుకనే మొత్తం పుస్తకం లోని పేరాగ్రాఫ్ స్థాయి రూపురేఖలు చాల ముఖ్యము. దైవాపేశుడైన అసలు గ్రంథకర్త అంశము యొక్క న్యాయ పరంపరము ఏమైతే ఉందో దానిని మనం అనుసరించ వలసి ఉంది.

D. బాబ్ యొక్క వ్యాఖ్యాన నోట్స్ వాక్యము వెంబడి వాక్యాన్ని అనుసరిస్తాయి. ఇవి అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేశాలను అనుసరించుటకు మనలను బలవంతం చేస్తాయి. అనేక విషయాల నుండి సమాచారాన్ని ఈ నోట్స్ అందిస్తాయి:

1. సాహిత్య విషయాలు
2. చారిత్రాత్మక, సాంస్కృతిక దృక్పధాలు
3. వ్యాకరణ సమాచారము
4. పదముల ధ్యానము
5. సంభందించిన సమాంతర వాక్యాలు

E. కొన్ని ముఖ్య వ్యాఖ్యాన సందర్భాలలో, అనేక ఆధునిక తర్జుమాల ద్వారా న్యూ అమెరికన్ స్టాండర్డ్ వెర్షన్ (ఆధునిక1995) ముద్రణ ఇవ్వబడినది:

1. The New King James Version (NKJV) (ది న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ (NKJV), ఇవి “టెక్సుస్ రేసెప్తుస్” చేతివ్రాత విషయాలను అనుసరించింది.
2. The New Revised Standard Version (NRSV) (ది న్యూ రివైస్డ్స్టాండర్డ్ వెర్షన్ (ఎన్ ఆర్ఎస్ వి), ఇది నేషనల్ కౌన్సిల్ అఫ్ చర్చెస్ వారి రేవైస్డ్ స్టాండర్డ్ వెర్షన్ నుంచి వాక్యానికి వాక్యం పునర్విమర్శ
3. The Today’s English Version (TEV) (ది టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ (TEV), ఇది అమెరికన్ బైబిలు సొసైటి నుంచి క్రియాశీలక సరియైన తర్జుమ.

4. The New Jerusalem Bible (NJB) (ది న్యూ జెరూసలెం బైబిలు (NJB), ఇది ఫ్రెంచ్ కాతోలిక్ డైనమిక్ సరియైన తర్జుమా ను ఆధారము చేసికొన్న ఇంగ్లీష్ తర్జుమా.

F. ఎవరైతే గ్రీకు భాషను చదవలేరో, ఇంగ్లీష్ తర్జుమాలను పోల్చుకోవడం వలన సమస్యలను గుర్తించడానికి ఇది సహాయ పడుతుంది.

1. చేతివ్రాతల తేడాలు
2. పదాల అర్థాలకు ప్రత్యామ్నాయాలు
3. మరియు కట్టడాలు మరియు వ్యాకరణ సమస్యలు
4. సంధిగ్ధమైన విషయాలు

ఈ సమస్యలను ఇంగ్లీష్ తర్జుమాలు పరిష్కరించనప్పటికీ, అవి మరింత ఎక్కువుగా మరియు లోతుగా చదవడానికి ఉంచబడ్డాయి.

G. ప్రతి అధ్యాయ ముగింపులో చర్చించడానికి తగిన ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి ఆ యా అధ్యాయాలలో ఉన్న విషయాల ముఖ్య వ్యాఖ్యానాన్ని ఎదుర్కొనడానికి ఇవ్వబడ్డాయి.

# యెషయా గ్రంథమునకు పరిచయము

I. ప్రారంభ వ్యాఖ్యలు

A. క్రొ.ని. లో మిగిలిన పా.ని. ప్రవక్తల అన్నిటికంటె కంటె యెషయా గ్రంథము ఎక్కువ సార్లు (411 సార్లు కంటె ఎక్కువ) ఉదహరించబడింది. విప్లవాత్మక విశ్వజనీన ఏకదేవతారాధన మరియు సృష్టియంతటికి కొరకు విమోచన అనేవి తన ప్రణాళిక సందేశాలలో ఒకటి.

1. ఒక దేవుడు
2. ఒక లోకము
3. ఒక విశ్వాసము

B. యెషయా అద్భుతమైన మెస్సయపరమై విషయాలు చెప్పాడు.

1. క్రొత్త యుగము యొక్క ప్రత్యేకమైన పిల్లలు, యెషయా 7-14 అధ్యాయాలు
2. సేవక కీర్తనలు, యెషయా 41:1-4; 42:1-9; 49:1-7; 50:4-11; 52:13-53: 12 (యెషయా 61:1-3 ను కూడా సూచించవచ్చు)
3. రాబోవు మెస్సయకు సంబంధించిన రాజ్యము (క్రొత్త యుగము), యెషయా 56-66 అధ్యాయాలు. ఆదికాండము 3 లో పతనమైన లోకమే చివరి లోకము కాదు!

C. E. J. Young, తన *An Introduction to the OT* (యన్ ఇంట్రోడక్షన్ టు ది ఒటి) లో ఇలా అన్నాడు:

1. "యెషయా గ్రంథము పా.ని. ప్రవచనాలలో అన్నిటికంటె గొప్పదని భేషరతుగా చెప్పబడింది," పే. 168.
2. "ఇశ్రాయేలీ ప్రవచనాలన్నిటిలో కన్నా, దేవుని మనస్సును మరియు యుగాల కొరకు తన ప్రణాళికలను యెషయా గ్రంథములోలో పూర్తిగా అర్థం చేసికోగలము", పే. 171.
3. "ఆత్మ సంబంధిత అంతర్దృష్టిలలో ఆయన పా.ని. మొత్తాన్ని అసమానమైనదిగా చేశాడు," పే. 172.

II. గ్రంథము యొక్క పేరు

A. ఈ గ్రంథము దీని ప్రవచన ప్రతినిధి పేరుతో ప్రసిద్ధమై ఉంది.

B. దీని పేరుకు అర్థము "యెహోవా యొక్క రక్షణ" లేక "యెహోవా కాపాడును". హెబ్రీ పేరులు ఏవైతే "iah" తో ముగించబడతాయో, అవి యెహోవాకు ప్రస్వపేర్లు, ఇంగ్లీషులో కూడా చాలా పేర్లు "j" మరియు ఒక అచ్చులతో ప్రారంభమైతే, అది యెహోషువా మరియు యావేలుకు ఉదాహరణలుగా ఉన్నాయి.

III. కాననైజేషన్

A. వెనుకటి ప్రవక్తల యొక్క నాలుగు గ్రంథపు చుట్టలలో ఇది మొదటిది.

1. యెషయా
2. యిర్మియా
3. యెహెజ్కేలు
4. పండ్రెండుగురు (చిన్న ప్రవక్తలు)

B. ఇది ఇశ్రాయేలీయుల పవిత్ర రచనలన్నిటిలో మొదటిగా మరియు పూర్తిగా ఆమోదింపబడింది.

## IV. సాహిత్య ప్రక్రియ

A. యెషయా యొక్క సాహిత్య నైపుణ్యాలు పా.ని. ప్రవక్తలందరిని మించిపోయాయి. ఆయన పదవిన్యాసాలు మరియు పద్యకావ్యాలు మహనీయము మరియు నిస్పక్షపాతముగా ఉంది. ఈ గ్రంధమంతా ఎక్కువుగా హెబ్రీ సాహిత్యము ఉంది (అనుబంధం ఒకటి చూడుము)

B. ఒక్కసారిగా యెషయా గ్రంధానంతా చదవడం కష్టం. గ్రంధానంతటిని సంగ్రహించడం కూడా కష్టమే. దీనికి కారణం యెషయా కేవలం గ్రంధకర్త లేక సంపాదకుడు మాత్రమే కాదు, ఆయన ఒక బోధకుడు కూడా. ఈ గ్రంధములో ఆయన చాలా కాలంగా చెప్తున్న సందేశాలు కూడా నమోదు చేయబడ్డాయి. ఇవన్ని కలగలిపి వ్రాయబడ్డాయి, కొన్నిసార్లు

1. సిద్ధాంతాల ద్వారా
2. కాలవృత్తాంతాల ద్వారా
3. ఇశ్రాయేలీయులకు సంభవించిన సంఘటనల ద్వారా
4. మన సంస్కృతికి చాలా భిన్నంగా ఉన్న ప్రాచీన తూర్పు సమీప సంస్కృతి విధానాల ద్వారా
5. కీలకమైన పదాలు మరియు పదవిన్యాసాలు (ఎక్కువసార్లు) ద్వారా

## V. గ్రంధకర్తృత్వము

A. గ్రంధకర్తృత్వమును గురించిన యూదుల దృక్పధాలు

1. తల్మాడు యొక్క *Baba Bathra* 15a యెషయా, సామెతలు, ప్రసంగి, పరమగీతాలును హెజ్కియా మరియు ఆయన పరివారము వ్రాసినారు (అది., సవరింపు లేక కూర్పు) అని చెపుతున్నది.
2. దాదాపు క్రీ. పూ. 185 లో Ben Sirah ద్వారా వ్రాయబడిన *Ecclesiasticus* 48:17-25 "ఆమోజు కుమారుడైన యెషయా" ఈ గ్రంధాన్ని వ్రాసాడు అని చెపున్నది (యెషయా 1:1; 12:1; 13:1).
3. రాజులకు వచ్చిన విధంగానే 2 దిన. 32:32 (2 రాజులు 18:19-20:19 ఈ వ్యక్తిని గురించి చెపుతున్నది) దీనిని యెషయా యొక్క దర్శనానికి జతచేసింది.
    a. ఈయన యెరూషలేములోని ఒక సంపన్న గౌరవప్రదమైన కుటుంబము నుండి వచ్చాడు, ఒకవేళ ఈయన ఉజ్జియా రాజుకు దాయాదు అయ్యే అవకాశము కూడా ఉంది.
        (1) కొంతమంది "iah" (పేర్లకు చివరిగా) దీనికి ఒక ఆధారంగా చెపుతున్నారు, ఇది యెహోవాకు ఒక హ్రస్వనామము, ప్రత్యేకించి యూదా రాజవంశములో దాదాపు అందరికి దీనిని ఉపయోగించేవారు
        (2) రాజైన ఉజ్జియాతో యెషయాకు ఉన్న ప్రవేశసౌలభ్యం కూడా తనతో ఆయనకున్న కుటుంబ సంబంధాన్ని బలపరుస్తున్నది
        (3) తల్మాడు, "Meg." 10b చూడుము
    b. ఈయన ఒక ప్రవక్తిని వివాహము చేసికొన్నాడు (యెషయా 8:3).
        (1) మొదటి కుమారుడు, "షీర్ జాషుబ్," అర్ధము "శేషించినవారు తిరిగి వచ్చెదరు"
        (2) రెండవ కుమారుడు, "మహేరు షాలాల్ హాష్ బజ్" (యెషయా 8:3), అర్ధము "నాశనము చేయుటకు త్వరపడుము, కొల్లగొట్టుటకు వేగిరపడుము".

c. పా.ని. లోని మిగిలిన పెద్ద ప్రవచన పరిచర్యల కంటె యెషయాలో ఎక్కవ ప్రవచన పరిచర్య ఉంది. ఆయన యూదాలో యోనాతాను (క్రీ. శ. 742-735) నుండి హెజ్కియా (క్రీ. పూ. 715-687) పరిపాలన నుండి వచ్చిన దేవుని ప్రతినిధిగా ఉండినాడు, ఇంకా బహుశా మనేష్షే (క్రీ. పూ. 687-642) పరిపాలన వలరకు కూడా ఉండిన అవకాశముంది; బహుశా మనష్షే క్రీ. పూ. 696 నుండి సహ రాజప్రతినిధిగా ఉండి ఉండచ్చు.

d. ఒకవేళ 2 దిన.26:22 యెషయాను సూచిస్తున్నట్లైతే, అప్పుడు ఆయన ఒక అధికారిక లేఖకుడుగా మరియు రాజు యొక్క రాచరిక వృత్తాంతాల సంరక్షకుడుగా ఉండేవాడు.

e. పరంపరలు మనెష్షే పరిపాలనలో (చూ. హెబ్రీ. 11:37) ఆయన ఒక దూలము లోపల రెండుగా కోయబడ్డాడు (చూ. *Assumption of Isaiah* (అజమ్షన్ ఆఫ్ ఐజియా) అని చెపుతున్నాయి.

4. దాదాపు క్రీ. శ. 110 లో Moses ben Samuel Ibn Gekatilla, యెషయా 1-39 యెషయాదే కాని యెషయా 40-66 అధ్యాయాలు రెండవ దేవాలయ కాలములో వ్రాయబడింది (పర్షియా కాలము, క్రీ. పూ. 538-430) అని చెపుతున్నాడు.

5. Gekatilla నాయకత్వాన్ని అనుసరించి మరియు నిరాకరించిన, లేక కనీసం ప్రశ్నించిన Ibn Ezra (క్రీ.శ. 1092-1167) 40-66 అధ్యాయాలు ఎనిమిదవ శతాబ్దపు యెషయాకుసంబంధించినవి అంటున్నాడు.

B. ఆధునిక పాండిత్య గ్రంధకర్తృత్వము యొక్క దృక్పధాలు

1. ఒక మంచి చారిత్రాత్మక సంగ్రహము R. K. Harrison యొక్క *Introduction to the OT* (ఇంట్రోడక్షన్ టు ది ఒ. టి), Eerdmans, 1969 లో చూడగలము.

2. ఇద్దరు గ్రంధకర్తలను ఉద్ఘాటించడానికి గల సాంకేతిక కారణాలు . R. Driver యొక్క *Introduction to the Literature of the OT* (ఇంట్రోడక్షన్ టు ది లిటరేచర్ ఆఫ్ ది ఒ. టి), పునర్ముద్రణ 1972 లో చూడగలము.

3. ఏ గ్రీకు లేక హెబ్రీ (LXX) చేతిప్రతులు ఎప్పుడు గాని యెషయా 1-39 మరియు 40-66 ల మధ్య విభజన చూపుతున్నట్లు కనుగొనబడలేదు.

   a. Dead Sea Scrolls (డెడ్ సీ స్క్రోల్స్) లో యెషయా 33 చివరిలో రెండు వరుసల ఖాళీ ఉంది. ఇది ఇక్కడ విభజన ఉన్నట్లు తెలిపింది కాని యెషయా 39 లో ఉన్నట్లు తెలుపలేదు.

   b. యెషయా 1-33 మరియు 34-66 చూడడానికి సమాంతర నిర్మాణాలుగా ఉన్నాయి. హెబ్రీ ప్రవక్తలలో గ్రంధకర్త యొక్క కాలము మరియు తరువాత రాబోవు కాలాలను ఆధారము చేసికొని ఈ ద్వంద్వ నిర్మాణము ఉండడము సర్వసహజము (చూ. యెహెజ్కేలు, దానియేలు, మరియు జకర్యా).

4. ఆధునిక పాండిత్యానికి దీనికి ఎంతమంది గ్రంధకర్తలు లేక ఈ గ్రంధాన్ని ఎక్కడ విభజించాలి అన్న విషయంలో ఏకాభిప్రాయం లేదు.

C. యెషయా యొక్క ఏకత్వానికిగల కొన్ని కారణాలు

1. పా.ని. లో ఎక్కడ కనిపించని ఇరవై ఐదు పదాలు యెషయా రెండు భాగాలలో కనుగొనగలము (NIV, యెషయాకు పరిచయము, పే. 1014).

2. "ఇశ్రాయేలీయుల పరిశుద్ధుడు" అనే బిరుదు యెషయా 1-39 లో 13 సార్లు, యెషయా 40:66 లో 14 సార్లు మరియు ఇతర పా.ని. గ్రంధాలలో కేవలము ఆరు సార్లు మాత్రమే ఉంది.

3. యేసు, యెహాను 12:38,40 లో యెషయా 53:1 మరియు 6:10 నుండి సూచించి, ఈ రెండు యెషయాకు ఆపాదించాడు.
4. యెషయా 40-66 లోని వాక్యభాగాలు మత్తయి 3:3; 8:17; 12:17; లూకా 3:4; 4:17; యోహాను 1:23; అ.కా. 8:28; మరియు రోమా 10:16-20 లు యెషయాకు అపాదింపబడ్డాయి.
5. గ్రంధములోని 39వ. అధ్యాయం దగ్గర విభజన ఉన్నట్లు చేతివ్రాత ప్రతుల ఆధారాలు లేవు (MT, DSS, లేక LXX).
6. క్రీ. పూ. 6వ. శతాబ్దంలో చారిత్రాత్మకంగా ఏ గొప్ప ప్రవక్తగాని (ద్వితీ-యెషయా) ప్రస్తావించబడలేదు

*Introduction to the OT* (ఇంట్రోడక్షన్ టు ది ఒ.టి) లో R. K. Harrison ఈ విషయం మీద ఇలా వ్యాఖ్యానించాడు:

> "పంతొమ్మిదవ శతాబ్ద ఆఖరులో సాహిత్యశైలులు నుండి అనేక వాగ్విదాలు విరివిగా వాడుకలో ఉండేవి, అయితే ప్రాచీన తూర్పుసమీప భాషల అధిక విస్తృత జ్ఞాన వెలుగులో ఇప్పుడు తక్కువ ప్రాముఖ్యతను సంతరించుకొన్నట్లు భావింపబడుతున్నది. ఇదే విషయాత్మకము యొక్క శైలుల పరిగణలు Graf-Wellhausen సాహిత్య పరిశీలక సిద్ధాంత అనుచరులకు గొప్ప అపీలు అయింది, ఈయన బైబిలుపరమైన గ్రంధకర్తను ఆరోపించుటకు ఏదైతే చెప్పబడిందో అదంతా కూడా అసంబధితాలుగా ఉన్నట్లు చూశాడు మరియు సరిగ్గా ఆ రచనాసామగ్రి యొక్క భాగాలు నిరాకరించాయి ఎందుకంటే ప్రతి అధ్యాయంలోని సాహిత్య భాగాలు మరియు భాషాపదజాలము పోలికలు కలిగి లేవు. చూడడానికి ఆది పరిశోధకులకు ఇలా జరగలేదు, ఆయనకు ఆరోపించిన విషయాలన్నిటిని జాగ్రత్తగా అధ్యయనం యొక్క ఫలితంగా పురాతన గ్రంధకర్తల శైలి యొక్క కొన్ని అంశాలకు రావడానికి మాత్రమే వీలుకలిగింది, మరియు ఆ తరువాత నిరాకరింపబడిన భాగము లేక రచనా సామగ్రి అంతా కేవలము కొంత నిర్ధుష్ట బాహ్య నియంత్రణ ఆధారంగా సక్రమమైనవని ప్రకటింపబడ్డాయి" (పే. 776).

D. యెషయా గ్రంధానికి అనేకమంది గ్రంధకర్తలున్నారని చెప్పడానికి కొన్ని కారణాలు

1. యెషయా 40-66లో "యెషయా" పేరు ప్రస్తావించబడలేదు.
2. యెషయా 40-66, యెషయా యొక్క చారిత్రాత్మక పరిస్థితికి సరైన అమరిక లేదు
3. యెషయా ఉదాహరణలు ఈ కింది వాటి యొక్క మిశ్రమాలుగా ఉన్నట్లున్నాయి:
   a. అష్షూరు యొక్క దాడి, బహిర్కరణ మరియు తీర్పు
   b. బబులోను యొక్క దాడి, బహిష్కరణ మరియు తీర్పు
4. వివిధ గ్రందకర్తృత్వాలను సిద్ధాంతీకరణ చేయడానికి గల కొన్ని కారణాలు.
   a. చారిత్రాత్మక పరిస్థితి యొక్క మార్పు
      (1) యూదా పూర్వ దాడి, యెషయా 1-39
      (2) ప్రవాసితము, యెషయా 40-55
      (3) యూదా అనంతర ప్రవాసితము, యెషయా 56-66
      (4) యెషయా 1-39 లో దేవాలయము ఎన్నడూ పడద్రోయబడలేదు అయితే యెషయా 40-66లో ఇది అప్పటికే పడద్రోయబడినట్లు కనిపిస్తుంది. గ్రంధకర్త ప్రవాసితుడూ ఉన్నట్లనిపిస్తున్నది.
   b. దేవుని యొక్క ఎన్నికను తెలియజేయడానికి మారిన పదములు
      (1) మెస్సయకు సంబంధించిన శిశువు
      (2) శ్రమనొందే సేవకుడు

(3) ఇశ్రాయేలీయులు ఈ కింది వలె చెప్పబడ్డారు

i. భార్య, యెషయా 50:1

ii. యెహోవా పరిచారకులు, యెషయా 54:17

5. ఆధునిక సాంప్రదాయక పండితులు

a. యెషయా 56-66 ను గురించిన E. J. Young యొక్క వ్యాఖ్య సహాయపడుతుంది, “మరొక అవకాశము ఏమిటంటే, ఈ భాగమునకు సంబంధించిన ప్రధాన సిద్ధాంతాలు యెషయా శిష్యబృందము నుండి వివిధ ప్రవక్తల ఆత్మనడిపింపు, సవరణ-సేకరణ ప్రవచనాలు” (పే. 188).

b. R. K. Harrison యొక్క వ్యాఖ్య, “ప్రస్తుతం దృష్టికరించబడిన గ్రంధకర్త యెషయా, ఇప్పటికీ ఉన్న ఇతర ప్రధాన ప్రవచనల రచనల వలె, అప్పుడప్పుడు చెప్పబడిన నీతికావ్య సంకలనాలను ప్రదర్శిస్తున్నాయి, మరియు ఇలాంటి కార్యము పా.ని. ఇతర ప్రధాన ప్రవచనాల నుండి వేరైన ఆధరణ యోగ్యతను పొందవు. ఇలా చూచినప్పుడు, వివిధ శైలిలు లేక సాహిత్య వ్యక్తీకరణలు ఈ సమీకరణల ద్వారా వెంటనే నిష్ఫలము చేయబడుతాయి, ఎందుకంటే నీతిసంకలనలు గ్రంధకర్త యొక్క వివిధ కాలాలలో తన సృజనాత్మక క్రియల మొత్తము ప్రదర్శనలను బేషరతుగా తీసికొనబడ్డాయి. ఈ పనిని ఈ పదము యొక్క మంచి భావము ఒక నీతిసంకలనము వలె విమోచనను వివరించుటకు ప్రవచనము యొక్క ప్రారంభ వచనము ద్వారా అమర్చినబడింది. ఇది పని కొరకు సిద్ధం చేస్తున్నది, మరియు ప్రత్యేకించి ఆమోజు కుమారుడైన యెషయా ఉజ్జియా, యోనాతాను, ఆహాజు, యెహిజ్కియా కాలములోని యూదా మరియు యెరూషలేమును గురించిన దర్శనాలు పొందిన బలయుపాటు విషయాలను గురించి మాట్లాడుతున్నాయి. అన్ని నీతిసంకలనాల వలె గ్రంధము కేవలము లభ్యమై ఉన్న చెప్పబడిన ప్రవచనాలు మరియు ప్రసంగాలు కలిగి ఉందని తేటగా రూఢి అవుతున్నది, మరియు ఈ గ్రంధములో ఉన్న దానికంటె ఎక్కువ విషయం యెషయా ఇచ్చి ఉండే అవకాశముంది. ఒక నీతిసంకలనము వలె ఉన్న ప్రవచన లక్షణాలు యెషయా 2:1 మరియు 13:1 లో పైవిలాసముల ద్వారా చూపించబడ్డాయి, ఇవి పూర్వము చెప్పబడి, సేకరించబడ్డ ప్రవచనాల ప్రదర్శనద్వారా ప్రదర్శించబడ్డాయి లేక చూపించబడ్డాయి,” (పే. 780).

6. యెషయా 40:66 యొక్క సాహిత్యశైలి యెషయా 1-39 కంటె భిన్నముగా ఉంది.

E. గ్రంధకర్తృత్వమును గురించిన ముగింపు వ్యాఖ్యలు

1. పా.ని. గ్రంధమైన యెషయా ఎలా ప్రస్తుత నిర్మాణము (చూ. DSS మరియు MT) రూపుదాల్చుకొందో అన్న దాని మీద దైవ పండితులలో ఇప్పటికీ అభిప్రాయభేదాలు ఉన్నాయి. దీని ముఖ్య ఉద్ఘాటన యెహోవా యొక్క లక్షణాలు మరియు ఉద్దేశ్యాల బయలుపాట్లలో ఆత్మప్రేరణ మరియు విశ్వసనీయతల మీద ఉంచాలి.

2. యెషయా ద్వారా దేవుని యొక్క విశ్వసనీయ బయలుపాట్లను నిరాకరించే ఏలాంటి పూర్వ ఊహలు ఉన్నా వాటిని మనము త్రోసిపుచ్చాలి. ఇందులో ముందుగానే తెలియజెప్పే ప్రవచనము యొక్క పూర్వఊహాజనిత నిరాకరణ మరియు పా.ని.నను ప్రత్యేకించి మానవుల, సమకాలీనాల, చారిత్రిక సంఘటనలకు తగ్గించము అనే విషయాలు కూడా కలసి ఉన్నాయి.

## VI. కాలము

A. యెషయా ఎనిమిదవ శతాబ్ద ప్రవక్తలలో ఒక భాగమై ఉన్నాడు

1. జరోబాము II పరిపాలనా కాలములో (క్రీ. పూ. 786-640) ఉత్తర రాజ్యము (ఇశ్రాయేలు) లో ఉండిన యోనా, ఆమోసు, హోషియా.
2. దక్షణ రాజ్యము (యూదా) లో ఉండిన యెషయా మరియు మీకా

B. ఆయన క్రీ. పూ. 760 లలో జన్మించాడు, మరియు ఉజ్జియ మరణించిన (6:1) క్రీ. పూ. 742 ప్రాంతంలో ఆయన ప్రవచనకార్యాలయానికి పిలువబడ్డాడు. అజారియా అని కూడా ఉజ్జియా పిలువబడ్డాడు (క్రీ. పూ. 783-742).

C. ఉజ్జియా పరిపాలన ముగింపు కాలము (క్రీ. పూ. 783-742) నుండి యోతాను (క్రీ. పూ. 742-735), ఆహాజు (735-715), యెహెజ్కియా (క్రీ. పూ. 715-687) పరిపాలన కాలాలలో మరియు మనేష్షా (క్రీ. పూ. 687-642) పరిపాలన కాలములో యెషయాకు దీర్ఘకాల పరిచర్య ఉండేది ఎందుకంటే ఆయన యెషయా 37:38 లోని సన్హెరీబు యొక్క మరణాన్ని ప్రవచించాడు / నమోదుచేశాడు (అది., క్రీ. పూ. 681)

D. R. K. Harrison అనేక యూదా రాజులు పరిపాలన కాలాలలో అనేక సంవత్సరాలుగా చేసిన ప్రవక్త యొక్క నీతిసంకలనల యొక్క రచనలు మరియు ప్రసంగాల కలయికు ఈ గ్రంథము అని చెప్పాడు. ఇది చివరికి ప్రవక్త మరణించిన తరువాత దాదాపు క్రీ. పూ. 630 లో కూర్చబడి, సవరించబడింది అని చెప్పాడు.

## VII. ఎనిమిదవ శతాబ్ద ప్రవక్తల చారిత్రాత్మక పరిస్థితులు

A. బైబిలుకు సంబంధించిన విషయాలు ఈ క్రింది వాటిలో కనుగొనగలము
1. 2 రాజులు 14:3-17:6
2. 2 దిన. 25-28
3. ఆమోసు
4. యోనా
5. హోషియా
6. యెషయా
7. మీకా

B. హోషియాలో దేవుని ప్రజల మధ్య ఉండిన విగ్రహారాధన పరిస్థితి యొక్క సామాన్య సంక్షిప్తము కనుగొలగము.
1. యెషయా 2:16, "ఇక ఏమాత్రము నన్ను బాలి అని పిలువరు"
2. యెషయా 4:12-16, ". . .కుమార్తెలు వేశ్యతో ఆడుకొందురు"
3. యెషయా 4:17, "ఎఫ్రాయీము విగ్రహాలతో కలిశాడు; ఆయనను ఒంటరిగా ఉంచండి"
4. యెషయా 13:2 "మానవుడు ఈనడాన్ని ముద్దుపెట్టుకొన్నాడు!" (ఆచార సంస్కరణ)

C. సాంఘిక పరిస్థితి
1. ఇది ఇశ్రాయేలు మరియు యూదా రెండింటి ఆర్థికాభివృద్ధి మరియు సైనిక విస్తరణ కాలము. ఏది ఏమైనా, ఈ ఈ అభివృద్ధి కేవలము సంపన్న వర్గాలకు మాత్రమే ప్రయోజనకరంగా ఉండినది. పేదలు నిరాకరింపబడి, అవమానింపబడ్డారు. ఇది దాదాపు చూడడానికి కేవలము "ధనము మరియు అధికారము" మాత్రమే వారి దేవుళ్ళుగా మారాయి!
2. ఇశ్రాయేలీయుల మరియు యూదా ఇద్దరి సాంఘిక స్థిరత్వము మరియు సంపన్నత అనేక కారణాలకు సంబంధించి ఉన్నాయి.

a. ఉత్తరాన యెరొబాము II (క్రీ. పూ. 783-742) మరియు దక్షణాన ఉజ్జియా (క్రీ. పూ. 783-742) దీర్ఘకాల మరియు సంమృద్ధియైన పరిపాలనలు

b. క్రీ. పూ. 802 లో అదాద్ నిరారి III చేత సిరియా యొక్క అష్షూరుల అపజయము.

c. ఇశ్రాయేలీయులు మరియు యూదాల మధ్య ఘర్షణలు లేకపోవడం

d. పాలస్తీన యొక్క ఉత్తరము నుండి దక్షణాన్ని కలుపు భూభాగము మీద ఉన్న వాణిజ్య రహదారి మీద వేసిన పన్ను మరియు స్వలాభార్జనలు, సంపన్న వర్గాల దుబార వ్యయాలు ఉన్నప్పటికి, శీఘ్ర ఆర్థికాభివృద్ధికి కారణమైంది

3. యెరొబాము II పరిపాలనాకాలములోని "Ostraca of Samaria," సొలేమోను వలె ఒక కార్యనిర్వాహక సంస్థవలె గుర్తించబడింది. ఇది "కలిగి ఉండడము" మరియు "కలిగి ఉండకపోవడం" మధ్య ఉన్న నిడివిలను నిర్ధారించినట్లు అనిపిస్తున్నది.

4. "సాంఘిక న్యాయము యొక్క ప్రవక్త" అని పిలువబడిన ఆమోసు నందు సంపన్న అవినీతి స్పష్టంగా వర్ణింపబడింది. ధర్మాసనానికి లంచము మరియు వాణిజ్య అబద్ధ తూకాలు రెండూ ఇశ్రాయేలు మరియు యూదా ఇద్దరిలో దుర్వినియోగానికి కనిపించే సర్వసాధారణ ఉదాహరణలు.

D. మతపరమైన పరిస్థితులు

1. ఈ కాలములో బయటికి కనిపించే మత కార్యకాలాపాలు ఎక్కువుగా ఉండి, నిజమైన అసలైన విశ్వాసం తక్కువగా ఉండేది. కనానీయుల సంతాన సాఫల్య సంస్కృతులు ఇశ్రాయేలీయలు మతములోనికి చొచ్చుకొనిపోయి ఉండేది. ప్రజలు విగ్రహారాధికులగా ఉండి దానిని వారు యెహోవావాదం అని పిలిచేవారు. దేవుని ప్రజల రాజకీయ మైత్రి వారిని అన్యమత ఆరాధన మరియు కార్యాలలో పాల్గొనేటట్టు చేసింది.

2. ఇశ్రాయేలీయులు విగ్రహారాధన 2 రాజులు 17:7-18 లో చెప్పబడింది.

a. 2 రాజులు 17:8 లో వారు కనానీయుల ఆరాధన కార్యాలను పాటించారు.

(1) సంతానసాఫల్య ఆరాధన (చూ. లేవీ. 18:22-23)

a) ఉన్నత స్థానాలు, 2 రాజులు 17:9,10,11

b) పవిత్ర స్థంభాలు (బాల్), 2 రాజులు 17:10,16

c) Asherim, 2 రాజులు 17:16, ఇవి బాల్ యొక్క స్త్రీ సహవాసికి ఒక కొయ్య చిహ్నాలు. అవి చెక్కినవి అయినా లేక బ్రతికున్న చెట్లుగాని కావచ్చు.

(2) సోదె చెప్పుట, 2 రాజులు 17:17. ఇది లేవీకాండము మరియు ద్వితీయోపదేశ కాండము 18 లలో ఖండింపబడింది.

b. 2 రాజులు 17:16 లో వారు యెహోవాకు గుర్తుగా రెండు బంగారు దూడలను ఆరాధిస్తూనే ఉన్నారు, ఇది యెరొబాము I చేత దాను మరియు బేతేలు నందు పెట్టించాడు (1 రాజులు 12:28-29).

c. 2 రాజులు 17:16 లో వారు బబులోను యొక్క నక్షత్రసంబంధ దేవతలు: సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు మరియు తోకచుక్కలను ఆరాధించారు.

d. 2 రాజులు 17:18 లో వారు ఫోనేషియా సాఫల్య అగ్ని దేవుడు, *Molech* ను వారి పిల్లలను బలి ఇచ్చి ఆరాధించారు (చూ. లేవీ. 18:21; 20:2-5). ఈ ఆచరణ *molech* అని పిలువబడింది; ఇది దేవుని పేరు కాదు.

3. బా'ల్ వాదము (చూ. W. F. Albright యొక్క *Archaeology and the Religion of Israel* [ఆర్కియాలజీ అండ్ ది రెలిజియన్ ఆఫ్ ఇశ్రాయేల్], పే. 82సగం)

a. మనకున్న మంచి పురావస్తుశాస్త్ర సంబంధిత ఆధారము "Ba'al Epic from Ugarit."

(1) ఇది బా'ల్ ఒక సమాయానుగుణ మరణించే మరియు లేచే దేవతగా వర్ణించింది. ఆయన *Mot* చేత ఓడింపబడి, పాతాళములోనికి మాత్రమే పరిమితము చేయబడ్డాడు. భూమిమీది జీవితము ఆపివేయబడింది. అయితే స్త్రీ దేవత (*Anat*) చేత సహాయము చేయబడి, ఆయన లేచి ప్రతి వసంతములో ఓడించాడు. ఆయన సంతానసాఫల్య దేవుడు, ఇంద్రజాల అనుకరణ ద్వారా ఆరాధింపబడేవాడు.

(2) ఆయన హదాదు అని కూడా తెలియబడ్డాడు.

b. కనానీయుల దేవతాగణాలలో *El* ఒక ప్రధాన దేవత, అయితే బా'ల్ యొక్క ప్రసిద్ధిత వాని స్థానాన్ని కైవశం చేసికొంది.

c. ఇశ్రాయేలీయులు తైరు యొక్క కుమార్తె యొక్క రాజు అయిన జెజెబేలు ద్వారా తైరియనుల బా'ల్ వాదము చేత ఎక్కువగా ప్రభావితము చేయబడ్డారు. ఆమె ఆయన కుమారుడు, ఆహేబు కొరకు ఓమ్రి ద్వారా ఎన్నుకొనబడింది.

d. ఇశ్రాయేలు బా'ల్ దేవత స్థానిక ఉన్నత స్థలాలలో ఆరాధింపబడేవాడు. ఆయన ఒక ఎత్తబడిన రాయి ద్వారా గుర్తింపబడ్డాడు. ఆయన సహవాసి, అషేరా ఒక చెక్కబడిన కొయ్యద్వారా గుర్తింపబడింది, అది ఒక చెట్టు జీవితానికి చిహ్నము.

4. విగ్రహారాధనకు అనేక ఆధారాలు మరియు రకాలు ప్రస్తావించబడ్డాయి.

a. దాను మరియు బేతేలు లోని బంగారు దూడలు యెహోవాను ఆరాధించడానికి యెరొబాము I ద్వారా పెట్టబడ్డాయి.

b. స్థానిక ఉన్నత స్థలాలలో ఉన్న తైరియను సాఫల్య దేవుడు మరియు దేవత ఆరాధింపబడ్డాయి

c. ఆ రోజులలో రాజకీయ మైత్రిలో విగ్రహారాధన మిళితమై ఉండవలసిన అవసరము ఉండేది.

E. పాలస్తీనాను ప్రభావితము చేసిన ఎనిమిదవ శతాబ్ద కాలములోని అష్షూరు మరియ బబులోను దాడుల యొక్క సంక్షిప్త సంగ్రహము.

1. అష్షూరు యొక్క టిగ్రీస్-యూఫ్రాటీస్ సాంమ్రాజ్య ఆరంభ సమయంలో ఐదుగురు ఎనిమిదవ శతాబ్ద ప్రవక్తలు చురుకుగా ఉండినారు. దేవుడు ఈ క్యూరమైన రాజ్యాన్ని తన ప్రజలకు, ప్రత్యేకించి ఇశ్రాయేలీయులకు తీర్పు తీర్చడానికి ఉపయోగించుకొన్నాడు.

a. ఈ ప్రత్యేక సంఘటన "Syro-Ephramatic League" (క్రీ. పూ. 735) వలె తెలియబడిన యొర్దాను రాజకీయ మరియు మిలటరీ పొత్తు నిర్మాణము యొక్క ఒక సంధి. అష్షూరుకు విరోధంగా తమతో చేరమని యూదాను సిరియా మరియు ఇశ్రాయేలు బలవంతము చేశాయి. బదులుగా ఆహాజు అష్షూరు సహాయము కొరకు ఒక ఉత్తరము పంపాడు. మొదటి సాంమ్రాజ్య తలంపు ఉన్న అష్షూరు రాజు, Tiglath-Pileser III (క్రీ. పూ. 745-727) మిలటరీ సవాలుకు స్పంధించి, సిరియాను ఆక్రమించాడు.

b. ఆ తరువాత, అష్షూరు యొక్క కీలుబొమ్మ రాజు, హోషయా (క్రీ.పూ. 732-722), ఐగుప్తుకు సానుభూతితో ఇశ్రాయేలులో కూడా తిరుగుబాటు చేశారు. షాల్మానేజరు V (క్రీ. పూ. 727-72) ఇశ్రాయేలు మీద మళ్ళీ దాడి చేశాడు. ఆయన ఇశ్రాయేలు జయించబడక పూర్వమే మరణించాడు కాని ఆయన వారసుడు, సర్గోను II (క్రీ.పూ. 722-705) ఇశ్రాయేలు ముఖ్యపట్టణము సమారియాను క్రీ.పూ. 722 లో లోబరచుకొన్నాడు. అష్షూరు 27,000 మందికి పైగా ఇశ్రాయేలీయులను ఈ సందర్భములో, మునుసు క్రీ.పూ. 732 లో Tiglath-Pileser వెళ్ళగొట్టినట్లు, వెళ్ళగొట్టింది.

2. ఆహాజు మరిణము (క్రీ. పూ. 735-715) తరువాత యొర్దాను దేశాలు మరియు ఐగుప్తు అష్షూరుకు విరోధంగా సంధికలిపాయి (క్రీ.పూ. 714-711). ఇది "Ashdod Rebellion." గా పిలువబడింది. అష్షూరు మళ్ళీ దాడి

చేసినప్పుడు అనేక యోర్దాను పట్టణాలు నాశనము చేయబడ్డాయి. ఈ పొత్తులను ప్రారంభంలో యెహిజ్కియా బలపరచినాడు కాని తరువాత తన మద్దతును ఉపసంహరించుకొన్నాడు.

3. ఏదిఏమైనా, అష్షూరు శక్తివంతమైన రాజు, సర్గోను II క్రీ. పూ. 705 లో మరణాన్ని అనుకూలపరచుకొని, అష్షూరు సాంమ్రాజ్యమంతటా ఉన్న అనేక తిరుగుబాటుదారులంతా కలసి మరొక పొత్తు చేసికొన్నారు.
   a. ఈ తిరుగుబాటులో హిజ్కియా పూర్తిగా పాల్గొన్నాడు. ఈ సవాలు వెలుగులో సన్హెరీబు (క్రీ.పూ. 705-681) పాలస్తీనాను ఆక్రమించి (క్రీ. పూ. 701) యెరూషలేము పట్టణము సమీపంలో బస ఏర్పాటు చేసుకొన్నాడు (2 రాజులు 18-19; యెషయా 36-39), అయితే తన సైన్యము ఆశ్చర్యరీతిగా దేవుని చేత నాశనము చేయబడింది.
   b. పాలస్తీనాను సన్హెరీబు ఎన్ని సార్లు ముట్టడి చేశాడు అనే దాని మీద పండిత వర్గాలలో కొన్ని ప్రశ్నలు మిగిలిపోయి ఉన్నాయి (ఉదా. క్రీ.శ. 701 లో ఒక దాడి అనేది John Bright యొక్క అభిప్రాయము కాగా, మరొక దాడి క్రీ. శ. 688లో జరిగి ఉండచ్చు, చూ. *The History of Israel*, పే. 270).
   c. అష్షూరు స్వాధీనములో హిజ్కియా తప్పింపబడ్డాడు అయితే బబులోను ప్రాతినిధ్యానికి తన యూదా యొక్క నిధుల ప్రతిష్ఠకరమైన ప్రదర్శన కారణాన, యెషయా బబులోనుకు యూదా పతనాన్ని ప్రవచించాడు (యెషయా 39:1-8). క్రీ. పూ. 587-586 లో నెబుకద్నెజరుకు లోపడిపోయింది.
4. యెషయా ప్రత్యేకంగా మెదో-పెర్షియన్ పరిపాలకుడు, Cyrus II క్రింద దేవుని ప్రజలు పునర్నిర్మింపబడుతారని ప్రవచించాడు (యెషయా 41:2-4; 44:28; 45:1; 56:11). నెనెవే (అష్షూరు ముఖ్యపట్టణము) బబులోనుకు క్రీ. పూ. 612లో లోపడిపోయింది కాని క్రీ.పూ. 539 లో బబులోను పట్టణము కైసరు సైన్యానికి లోబడిపోయింది. కైసరు బహిష్కరణలో ఉన్న ప్రజలంతా, యూదులతో సహా, వారి స్వస్థలానికి తిరిగా రావాలని ఆదేశాన్ని జారీ చేశారు. ఆయన ఇంకా చివరికి తన ఖజానా నుండి జాతుల దేవాలయాలను పునర్నిర్మించుకోడానికి నిధులను కూడా ఇచ్చాడు. ఆయన ఒక మూఢనమ్మకాలు గల వ్యక్తి మరియు అన్ని దేవుళ్ళు తనకు మేలు చేయాలని ఆశించేవాడు.

VIII. సాహిత్య భాగాలు

A. క్లుప్త రూపురేఖ
   1. యెషయా 1-39 అధ్యాయాలు, ప్రవక్త మరియు ఆయన కాలము
   2. యెషయా 40-66 అధ్యాయాలు, (లేక బహుశా యెషయా 40-55 మరియు యెషయా 56-66 కావచ్చు), క్రొత్త యుగము

B. యెషయా 1-39 అధ్యాయాలు, యెషయా కాలములోని చారిత్రాత్మక పరిస్థితి (పూర్వ-సంచారము)
   1. యెషయా 1-6 అధ్యాయాలు, ఉజ్జియా మరియు యోతాము క్రింద
   2. యెషయా 7-14 అధ్యాయాలు, ఆహాజు రాజు క్రింద
   3. యెషయా 15:39 అధ్యాయాలు, హిజ్కియా రాజు క్రింద (యెషయా 36-39 అధ్యాయాలు 2 రాజులు 18:13-20:19 కి సమాంతరాలు)

C. యెషయా 40-66, ప్రవాసిత మరియు పూర్వ-ప్రవాసిత కాలము రాబోవు రాజ్యము యొక్క రకాలుగా ఉన్నాయి

1. యెషయా 1-39 అధ్యాయాల వలె, యెషయా యొక్క బోధలు మరియు స్పష్టంగా మౌఖిక వివరణలు కాగా, యెషయా 40-55 ఒక క్రొత్త పరిస్థితిని ప్రతిబింబిస్తున్నది. దేవుని తీర్పు వచ్చింది మరియు పునరుద్ధీకరణ ఇక్కడ ప్రధాన సిద్ధాంతము. ఇక్కడ ఈ అధ్యాయాలు వ్రాసిన దానికంటె చెప్పబడింది తక్కువే అనే శైలీశాస్త్ర సంజ్ఞ కూడా ఉంది.
2. యెషయా 1-39 అధ్యాయలు స్పష్టంగా ఒక రకంగా అష్షూరు బెదిరింపు మరియు బబులోను బెదిరింపులను, ప్రత్యేకించి యెషయా 13:14,21 మరియు 39 తెలుపుతున్నాయి. యెషయా 40-55 పారసీకుల కాలము మరియు వాగ్దానభూమికి దేవుని ప్రజల పునరుద్ధరణలతో వ్యవహరిస్తున్నది.
3. ఆ తరువాత వస్తున్న, యెషయా 56:66, అంత్యకాల అధ్యాయాలు, యెహోవా యొక్క విశ్వజనీనత ఏకదేవతారాధన ప్రాపంచిక ఆరాధనకు ఛాయగా ప్రాచీన తూర్పు సమీపాల చారిత్రిక సాదృశ్యాలుగా ఇవి ఉపయోగించబడ్డాయి.

D. యెషయాను సంగ్రహించి చెప్పడానికి ఉన్న సమస్య

ఆధునిక పండితులు చాలామంది ఈ గ్రంధాన్ని కనీసం రెండు భాగాలుగా విభజించారు: యెషయా 1-39 అధ్యాయాలు మరియు 40:66 అధ్యాయాలు. DDS పాఠ్యభాగంలో ఉన్న మధ్య నిడివిని బట్టి Harrison: 1-33 మరియు 34-66 గా విభజించాడు. యెషయా 33 మరియు 34 అధ్యాయాల మధ్య ఉన్న DDS స్పష్టమైన విభజన యెషయా తన అనుచరులను బట్టి రెండు పుస్తకాలుగా విభజింపబడిందనే ప్రతిపాదనకు బలాన్ని చేకూర్చింది. W. H. Brownlee ఈ రెండు పుస్తక భాగాలు నిర్మాణములో ఒకదానికి ఒకటి అద్దంవలె ఉన్నాయని ప్రతిపాదిస్తున్నాడు.

| **సంపుటము 1** | | **సంపుటము 2** |
|---|---|---|
| యెషయా 1-5 | నాశనము మరియు పునరుద్ధరణ | 34-35 అధ్యాయాలు |
| యెషయా 6-8 | భౌగోళిక విషయాలు | 36-40 అధ్యాయాలు |
| యెషయా 9-12 | దైవ ప్రతినిధుల ఆశీర్వాదము మరియు తీర్పు | 41-45 అధ్యాయాలు |
| యెషయా 13-23 | అన్య శక్తులకు విరోధంగా దైవవాణి | 46-48 అధ్యాయాలు |
| యెషయా 24-27 | విశ్వవ్యాప్త విమోచన మరియు ఇశ్రాయేలీయుల విడుదల | 49-55 అధ్యాయాలు |
| యెషయా 28-31 | నీతితో కూడిన ప్రసంగాలు | 56-59 అధ్యాయాలు |
| యెషయా 32-33 | జాతి యొక్క పునరుద్ధరణ | 60-66 అధ్యాయాలు |

కొన్ని రూపరేఖలు చారిత్రిక పరిస్థితుల మీద గురి ఉంచాయి, మిగిలినవి మెస్సయకు సంబంధించిన విషయాల మీద గురి ఉంచాయి

| **NIV** | | **Leupold** |
|---|---|---|
| యెషయా 7-12 | యూదాకు విరోధంగా అరేమియను మరియు ఇశ్రాయేలీ ద్వారా సందర్భ ప్రవచనాలు | "ఇమ్మానుయేలు గ్రంధము" "Immanuel Book" |
| యెషయా 28-33 | "ఆరు విపత్తులు: ఐదు ఇశ్రాయేలీయుల అవిశ్వాసము మీద; ఒకటి అష్షూరు మీద" | "సీయోను యొక్క గ్రంధము" "The Book of Zion" (మూలరాయి) |

సాహిత్య భాగాల అనిశ్చిత యొక్క కొన్ని ఉదాహరణలు (యెషయా 1-12)

a. E. J. Young, పేజీలు. 211-214 ద్వారా యెషయా 1-12 యొక్క రూపురేఖ

(1) యెషయా 1:1-12:6 యూదా మరియు యెరూషలేమును గురించిన ప్రవచనాలు

a) యెషయా 1:1-31 గొప్ప నిందారోపణ

b) యెషయా 2:1-4:6 ప్రజల మీద మెష్షయ యొక్క పరిపాలన మరియు తీర్పు

c) యెషయా 5:1-30 యూదా యొక్క దోషాల ప్రాభల్యత

d) యెషయా 6:1-13 యెషయా యొక్క ప్రభువు దర్శనము

e) యెషయా 7:1-12:6 ఆహాజు పరిపాలనలో చెప్పబడిన ప్రవచనాలు

b. R. K. Harrison, పే. 764 ద్వారా చేయబడిన రూపురేఖ

(1) యూదా నాశనము మరియు పునరుద్ధరణను గురించిన ప్రవచనాలు, యెషయా 1-5

(2) యెషయా పిలుపు; భౌగోళికానికి సంబంధించిన విషయాలు, యెషయా 6-8

(3) ప్రస్తుత లోక సాంమ్రాజ్యాలు మరియు వారి పాత్రలు, యెషయా 9-12

c. NIV Study Bible, పే. 1016 చే చేయబడిన 1-12 అధ్యాయాల యొక్క రూపురేఖ

(1) యెషయా 1-6

a) పరిచయము: నిబంధనను త్రోసిపుచ్చినందుకు యూదాకు విరోధంగా ఆరోపణలు, యెషయా 1

b) యూదా మరియు యెరూషలేము యొక్క భౌష్యత్తు శిక్షణ మరియు మహిమ, యెషయా 2-4

i. యెరూషలేము యొక్క భౌష్యత్తు ఆశీర్వాదము (యెషయా 2:1-5)

ii. ప్రభువు యొక్క యూదా శిక్షణ (యెషయా 2:6-4:1)

iii. సీయోను యొక్క పునరుద్ధరణ (యెషయా 4:2-6)

c) జాతి యొక్క తీర్పు మరియు ప్రవాసము (యెషయా 5)

d) యెషయా యొక్క ప్రత్యేక కార్యావర్గము (యెషయా 6)

(2) యెషయా 7-12

a) అరేమియనుల మరియు ఇశ్రాయేలీయుల పొత్తు విషయమై బయపడకుడి అని ఆహాజు హెచ్చరిక (యెషయా 7)

b) యెషయా కుమారుడు మరియు దావీదు కుమారుడు (యెషయా 8:1-9:7)

c) ఇశ్రాయేలీయులకు విరోధంగా తీర్పు (యెషయా 9:8-10:4)

d) అష్షూరు సాంమ్రాజ్యము మరియు దావీదు సంబంధిత రాజ్యము (యెషయా 10:5-12:6)

i. అష్షూరు నాశనము (యెషయా 10:5-34)

ii. దావీదుసంబంధిత రాజు మరియు ఆయన రాజ్యము యొక్క నిర్మాణము (యెషయా 11)

iii. విడుదల కొరకు ఆనంద గీతాలు (యెషయా 12)

## IX. ప్రధాన సత్యాలు

A. యెషయా దావీదుసంబంధ నిబంధనకు యూదాను ప్రవాహితము చేశాడు (2 సమూయేలు 7), అయితే ఆయన అబ్రహాము నిబంధన యొక్క అసలు ఉద్దేశ్య వైపుకు కూడా తిరిగి వెళ్ళాడు (ఆది. 12:1-3), ఇది దేవుడు లోకాన్ని ఎన్నుకొనుటకు

ఇశ్రాయేలీయులను ఎన్నుకోవడం (అది., నిర్గ. 19:5-6). యెహోవా యొక్క విశ్వజనీన పరిపాల ఉండే విధానము చూస్తే ఎంత ఆశ్చర్యము. దేవుడు కేవలము ఇశ్రాయేలీయులను మాత్రమే పునరుద్ధరించలేదు కాని లోకమంతటికీ దేవుడు తన విమోచన ప్రణాళికను విస్తరింపజేస్తాడు!

B. యెషయా ప్రత్యేకించి తన కాలములోని మరియు భౌష్యత్తు కాలములోని సంఘటనల కదలికలను ప్రత్యేకించాడు, ఇవి దేవుని యొక్క మెస్సయ ద్వారా (అలాగే మీకా ద్వారా) దావీదు యొక్క రాజ్య పునరుద్ధరణకు దారి తీసే అంశాలను ప్రవచించాడు. ఈ రాజ్యము పరశుద్ధమైనది మరియు విశ్వవ్యాప్తమైనది (మీకా ద్వారా కూడా). ఇవి రెండు యెషయా యొక్క ఏకదేవత్వము, పరిశుద్ధము, విమోచన దేవుని అంశాలు.

C. యెషయా స్పష్టంగా దేవుని ప్రజలు లోకసంబంధ, పతన, మానవ సాధనముల నిరుపయోగాన్ని స్పష్టంగా చూపాడు. విడుదల కేవలము యెహోవానుండి మాత్రమే కలుగుతుంది!

D. యెషయా దేవుని విమోచన ప్రణాళిక యొక్క మూడు శక్తివంతమైన లక్షణాలను బయలుపరచాడు.

1. రాబోవు మెస్సయ
2. శ్రమనొందే సేవకుడుగా ఉన్న మెస్సయ
3. మెస్సయ యొక్క విశ్వవ్యాప్త పరిపాలన

# యెషయా 40

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు*

(బ్రాకెట్లలో ఇవ్వబడినవి పద్యభాగాన్ని సూచిస్తున్నవి)

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దేవుని గొప్పతనము | దేవుని ప్రజలు ఓదార్చబడిరి | దేవుని రాకడను గురించి ప్రకటించుటకు ప్రవక్తకు పిలుపు | ఆశాజనకమైన వాక్యాలు | విడుదలను గురించిన ప్రవచనము |
| 40:1-2 | 40:1-2 | 40:1-2 | 40:1-2 | 40:1-2 |
| (1-2) | (1-2) | (1-2) | (1-2) | (1-2) |
| 40:3-8 | 40:3-5 | 40:3-5 | 40:3-5 | 40:3-5 |
| (3-8) | (3-5) | (3-5) | (3-5) | (3-5) |
| | 40:6-8 | 40:6-11 | 40:6-8 | 40:6-8 |
| | (6-8) | (6-11) | (6-8) | (6-8) |
| 40:9-11 | 40:9-11 | | 40:9 | 40:9 |
| (9-11) | (9-11) | | (9) | (9) |
| | | | 40:10-11 | 40:10-11 |
| | | | (10-11) | (10-11) |
| | | విశ్వము యొక్క సృష్టికర్త | ఇశ్రాయేలీయుల అసమానమైన దేవుడు | దేవుని మహనీయత |
| 40:12-17 | 40:12-17 | 40:12-17 | 40:12-14 | 40:12 |
| (12-17) | (12-14) | (12-17) | (12-14) | (12) |
| | | | | 40:13-18 |
| | | | | (13-18) |
| | | | 40:15-17 | |
| | (15-17) | | (15-17) | |
| 40:18-20 | 40:18-20 | 40:18-20 | 40:18-20 | |
| (18-20) | (18-20) | (18-20) | (18-20) | |
| | | | | 40:19-24 |
| | | | | (19-24) |
| 40:21-26 | 40:21-24 | 40:21-24 | 40:21-22 | |
| (21-26) | (21-23) | (21-23) | (21-22) | |
| | | | 40:23-26 | |
| | | | (23-26) | |
| | | 40:24 | | |
| | (24) | (24) | | |
| | 40:25-26 | 40:25-26 | | 40:25-31 |

| | | | | |
|---|---|---|---|---|
| | (25-26) | (25-26) | | (25-31) |
| 40:27-31 | 40:27-31 | 40:27-31 | 40:27-31 | |
| (27-31) | (27-31) | (27-31) | (27-31) | |

*దైవవేశాలు కానప్పటికి, అసలు గ్రంధకర్త యొక్క భావాన్ని అర్థంచేసుకొని అనుసరించడానికి పేరాగ్రాఫ్లు కీలకము.  అధునిక తర్జుమాలు అన్నీ పేరాగ్రాఫ్లుగా విభజించి సంక్షిప్తపరచ బడ్డాయి. ప్రతి పేరాగ్రాఫుకు ఒక కేంద్ర భావము, సత్యము, ఆలోచన ఉంటాయి.  ప్రతి భాషాంతరము అంశాలను వాటి వాటి సొంత విధానాలలో సంపూటి కరించుకొన్నాయి.  అంశాన్ని నీవు చదివేటప్పుడు,  తర్జుమలాలలో ఏది నీ ఉద్దేశ అర్థానికి సరిపోగలదో ప్రశ్నించుకో.

ప్రతి అధ్యాయములోని అంశాలను (పేరాగ్రాఫ్లు) గుర్తించడానికి మొదట బైబిలును తప్పనిసరిగా చదివాలి.  తరువాత మన అవగాహనను ఇతర ఆధునిక తర్జుమాలతో పోల్చుకొని చూడాలి.  ఎప్పుడైతే అసలు గ్రంథకర్త యొక్క తలంపును తన తార్కిక మరియు ప్రదర్శనను అనుసరించుట వలన అర్థము చేసికొంటామో అప్పుడే బైబిల్నిమనము నిజంగా అర్థము చేసికొన్నట్లు.  అసలు గ్రంథకర్త ఒకడు మాత్రమే దైవావేశితుడైనాడు కనుక – మార్చడానికి గాని లేక సవరించడానికి గాని పాఠకులకు అధికారము లేదు. దైవావేశితాలైన సత్యాలను వారి అనుదిన జీవితాలకు ఆపాదించు కోవలసిన బాధ్యత బైబిలు పాఠకులకు ఉంది.

**సాంకేతిక పదాల, అబ్రివేషన్స్ (పొట్టి పదాలు) అన్నీ పూర్తిగా కింద ఇవ్వబడిన పత్రాలలో ఇవ్వబడ్డాయి, గమనించండి.**

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు.  మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి.  వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు.  విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు.  అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు.  *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు.  అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో  కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము.  ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్,

4. మొదలుగున్నవి.

### సందర్భానుచిత అంత్రుష్టి

A. యెషయా క్రీ. పూ. 8వ. శతాబ్దములో నివసించాడు, అయినప్పటికి యెషయా 40-66 అధ్యాయాలు ఎజ్రా 1-6 లోని జెరుబ్బాబెలు మరియు యేషూవ పాలనలో క్రీ. పూ. 538 లో కోరేషు శాసనమును అనుసరించి (క్రీ. పూ. 6వ. శతాబ్దము) బబులోనీయులు బహిష్కరణ నుండి తిరిగి వచ్చిన చారిత్రికాత్మక వాతావరణానికి సరిగ్గా సరిపోతున్నాయి.

B. యెషయా గ్రంధము ఒక సంయోగము (పరిచయ భాగము చూడుము). దేవుడు తన భౌష్యత్తు ప్రణాళికలు తన నమ్మకమైన సందేశకులకు తెలియజేశాడు. నేను ఇద్దరి,ముగ్గరి సిద్ధాంతాలను ఖండిస్తాను. నేనైతే యెషయా గ్రంధము సవరించబడి, కూర్చబడిందని నమ్ముతున్నాను.

C. దేవుడు తన ఒడంబడిక వాగ్ధానాలను మరచిపోలేదు, బహిష్కరణ ఉద్దేశమును బట్టి ఆయన క్రొత్త ఒడంబడికను నిర్మించాడు (చూ. 31:31-34). ఈ క్రొత్త నిబంధన భేషరతుగా యేసు యొక్క జీవితము, పరిచర్య, మరణము మరియు పునరుత్థానానికి నిర్వచింబడింది.

D. బబులోను బహిష్కణ నుండి తిరిగి రావడం ఈ ప్రవచనాన్ని పూర్తిచేయలేదు. 40-66 అధ్యాయాల అంతిమ గురి మెస్సయ యొక్క మొదటి మరియు రెండవ రాకడలుగా ఉంది. 40వ. అధ్యాయం "సేవక కీర్తనలు" అని తెలియబడిన మెస్సకు సంబంధించిన ప్రత్యేక పరిచయాన్ని నిర్మిస్తున్నది (చూ. యెషయా. 42:1-9; 49:1-7; 50:4-11; 52:14-53:13).

E. యెషయా 1-39 అధ్యాయాలు అష్షూరీయులు మరియు బబులోనీయుల బహిష్కరణలతో వ్యవహరిస్తుండగా, 40-66 అధ్యాయాలు యూదా మరియు యెరూషలేమునకు తిరిగి వచ్చిన వారిని గురించి మాట్లాడుతున్నది. శ్రోతల యొక్క భౌగోళిక స్వరూపము మారింది!

F. మొత్తము భాగానికి ఒక పరిచయముగా యెషయా 1:1-11 ఉంది. ఒక క్రొత దినము వచ్చింది!

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: యెషయా 40:1-2**

**[1]మీ దేవుడు సెలవిచ్చిన మాట ఏదనగా, [2]నా జనులను ఓదార్చుడి ఓదార్చుడి**
**యెరూషలేముతో ప్రేమగా మాటలాడుడి**
**ఆమె యుద్ధకాలము సమాప్తమయ్యెను**
**ఆమె దోషరుణము తీర్చబడెను యెహోవా చేతివలన ఆమె తన సమస్త పాపముల నిమిత్తము**
**రెండింతలు పొందెనను సమాచారము ఆమెకు ప్రకటించుడి.**

**40:1 "ఓదార్చుడి ఓదార్చుడి"** ఈ పదము (BDB 636, KB 688, *Piel* ప్రార్థనార్థకము, బహువచనము) 1-39 అధ్యాయాలలో కేవలం మూడు సార్లు మాత్రమే ఉపయోగింపబడగా, 40-66 అధ్యాయాలలో పదునాలుగు సార్లు ఉపయోగింపబడింది (ఎక్కువుగా *Piel*). బహుశా ఈ భాగము యొక్క యెషయాకు ఈ పేరే ఉండచ్చు. ఇది యెహోవా యొక్క దయగల జాగురత మరియు అక్కరలను తెలియజేస్తున్నది (చూ. యెషయా 12:1). ఈ పదము బహుశా ఎక్కువుగా ఉన్న గుట్టాల ఎగశ్వాస నుండి వచ్చి ఉండచ్చు. తన ప్రజలను శిక్షించవలసి వస్తున్నందుకు యెహోవా దుఃఖిస్తున్నాడు. శిక్ష అయిపోయింది. ఇలా ఆపడం ఈ కింది వాటిలో ఎందు కోసమో తెలియదు

1. వారు పశ్చాత్తాపపడ్డారు (అది., యెహెజ్కేలు 18).

2. వారు యధార్థమైన పశ్చాత్తాపానికి కూడా నోచుకోలేక పోయినా యెహోవా వారి తరుపున పనిచేయడానికి యెహోవా నిర్ణయించుకొన్నాడు (చూ. యెహె. 36:22-38).

ఒక క్రొత్త దినము (అది., క్రొత్త ఒడంబడిక, చూ. యిర్మీయా 31:31-34) ఉదయించింది! ఇది యెహోవా స్వభావలక్షణాలనే తప్ప మానవుల కార్యసిద్ధిని ఆధారము చేసికొనలేదు (చూ. రోమా 3:21-31; గలతీయులకు 3); ఆయన సామర్థ్యము మీదే కాని వారి సామర్థ్యాల మీద కాదు; ఆయన నిత్య విమోచన ప్రణాళికలో వారు అంతర్గత భాగమై ఉన్నారు.

ఈ ప్రారంభ పేరాగ్రాఫు మీద మరొక మాట. క్రియలు బహువచనములో ఉన్నాయి. కాబట్టి యెహోవా తన ప్రతినిధులు ఎవరికి చెపుతున్నాడు?

1. అనేకమంది ప్రవక్తలు (చూ. యెషయా 52:8)
   a. ఒక్కొక్క ప్రవక్త
   b. యెషయా యొక్క ఒక "పాఠశాల" (అది., అనుచరులు)
2. పరలోక ప్రాంగణములోని దూతలు (అది., యెషయా 6:8 మరియు 41:22-23 లోని "మనము")
3. LXX నందు "యాజకులారా, యెరూషలేము హృదయంతో మాట్లాడండి" అని ఉంది.

ఏకవచనము (యెషయా 40:3 మరియు 8 లోని "ఒక స్వరము") మరియు బహువచనాల క్రియల మధ్య ఉన్న విన్యాసాలను గమనించండి.

1-11 వచనాలు యందు పండ్రెండు ప్రార్థనార్థకాలు ఉన్నాయి. 1-11 వచనాలు ప్రార్థనార్థకాలకు పెట్టింది పేరై ఉండగా యెషయా 12-17 "కాదు" అనే సమాధానాన్ని ఎదురుచూసే వరుస ప్రశ్నలకు పెట్టింది పేరుగా ఉంది.

ప్రార్థనార్థకాల ద్వంద్వపదాలు క్రియలకు మరింత విశేషణాన్ని కూర్చాయి. యెషయా భాగములో ఇది ఒక సహజ సాహిత్య సాంకేతికమై ఉంది (చూ. యెషయా 51:9,17; 52:1,11; 57:14; 62:10).

▣ **"నా జనులు. . .మీ దేవుడు"** ఇవి ఒడంబడిక పదాలు (చూ. ఆదికాండము 12, 15, మొ.). యెహోవా వారికి ఇంకా నిబంధన దేవుడుగా ఉన్నాడా అని బహిష్కరణ తరువాత యూదులు ఆశ్చర్యపోతున్నారు.

ఇక్కడ దేవుడికి ఇవ్వబడిన పేరు *Elohim* (40:3 లోని ప్రత్యేక అంశము చూడుము) మరియు ఇది సహజంగా దేవుడు ఒక సృష్టికర్త, అనుగ్రహించువాడు, మరియు ఈ భూమిమీద ఉన్న ప్రాణులకన్నిటిని కర్తగా ఉపయోగించబడుతుంది. యెహోవా అనే పేరు (చూ. 2a వచనము) సహజంగా దేవుడు ఒకక నిబంధన కర్త (52:6 లోని ప్రత్యేక అంశము చూడుము), రక్షకుడు మరియు విమోచకుడు అనే వాటితో జతచేయబడి ఉంటుంది.

[ప్రత్యేక అంశము :నిబంధన (SPECIAL TOPIC: COVENANT)]

### ప్రత్యేక అంశము: ఒడంబడిక

ఒడంబడిక అనే ఈ పా.ని. పదమైన *berith* (BDB 136, KB 157) ను నిర్వచించడము అంత సులభమేమి కాదు. హీబ్రూలో దీనికి సరిపోయిన క్రియాపదము లేదు. శబ్దానికి సంబంధించిన నిర్వచనానికి చేసిన ప్రయత్నాలన్ని సరిగా లేవని నిరూపిండబడ్డాయి. మంచి అంచనా ఏమెటంటే "కత్తిరించుటకు" (BDB 144), ఇది నిబంధనలతో చేరికై ఉన్న జంతు బలిని తెలియజేస్తున్నది (చూ. ఆది. 15:10,17). ఏది ఏమైనా దీనికున్న కీలకమైన స్థానాన్ని బట్టి పండితులు దీని ప్రయోజనాత్మక అర్థాన్ని నిర్ణయించుటకు పరిశోధించవలసి వచ్చింది.

తన మానవ సృష్టితో ఉన్న ఒకే ఒక సత్య దేవుని యొక్క (ప్రత్యేక అంశము: ఏకదేవత్వము) వ్యవహారానికి సాధనముగా ఈ ఒడంబడిక ఉంది. ఒడంబడిక, సంధి, లేక అంగీకారము యొక్క సంకల్పము బైబిలు ఆవిష్కరణను అర్థము చేసికొనడానికి ఎంతో కీలకము. ఒడంబడిక

సంకల్పములో దేవుని సౌరభౌమత్వము మరియు మానవ స్వేచ్ఛా ఇష్టాల మధ్య ఉన్న ఉద్రిక్తను స్పష్టముగా చూడవచ్చు. కొన్ని ఒడంబడికలు మాత్రము ప్రత్యేకించి దేవుని లక్షణాలను, కార్యాలను అధారము చేసికొని ఉన్నాయి.

1. సృష్టి (చూ. ఆదికాండము 1-2)
2. నోవాహు పరి రక్షణ మరియు వాగ్దానము (చూ. ఆదికాండము 6-9)
3. అబ్రహాము పిలుపు (చూ. ఆదికాండము 12)
4. అబ్రహాముతో నిబంధన (చూ. ఆదికాండము 15)

ఏది ఎట్లున్నా, ప్రతి స్పందనను అడగడమే ఒడంబడిక యొక్క సహజలక్షణము.

1. విశ్వాసముచే ఏదేను వన మధ్యలో ఉన్న పండు తినకుండా ఆదాము దేవునికి విధేయించాలి
2. విశ్వాసము చేత అబ్రహాము కుటుంబాన్ని విడిచి, దేవుని అనుసరించి, రాబోవు తరాలమీద నమ్మిక ఉంచాలి
3. విశ్వాసము చేత నోవాహు నీళ్ళులేని చోట బ్రహ్మాండమైన నౌక నిర్మించి జంతువులనన్నింటిని సమీకరించాలి
4. విశ్వాసము చేత మోషే ఇశ్రాయేలీయులనందరిని ఐగుప్తు నుండి సీనాయి పర్వతానికి తీసుకొచ్చి ఆశీర్వాదాలు మరియు శాపాలతో కూడిన సాంఘిక, మత ప్రత్యక మార్గదర్శకాలను తీసికోవాలి (చూ. ద్వితీయోపదేశకాండము 27-28)

ఇదే ఉద్రిక్తత మానవాళితో దేవునికున్న సంబంధాల విషయమై "క్రొత్త ఒడంబడిక" (చూ. యిర్మియా 31:31-34; హెబ్రీ. 7:22; 8:6,8,13; 9:15; 12:24). ను సంబోధించులో చోటు చేసికొంది. యెహెజ్కేలు 36:27-37 తో యెహిజ్కేలు 18 (యెహోవా యొక్క కార్యము) ను పోల్చిచూచినప్పుడు ఈ ఉద్రిక్తత స్పష్టముగా కనిపిస్తుంది. ఒడంబడిక దేవుని కృపాకార్యము మీద ఆధారపడినదా లేక మానవ పరిపాలిత ప్రతిస్పందన పైన ఆధారపడినదా? క్రొత్త పాత నిబంధనలలో ఉన్న దహించే సమస్య ఇది. రెండింటి గురి ఒకటే:

1. ఆదికాండము 3లో పతనమైన దేవుని సహవాసాన్ని పునరుద్ధరణ
2. దేవుని లక్షణాలను కలిగి ఉన్న నీతి మంతులైన ప్రజలను నిర్మించడము.

అంగీకారము అనే మానవ క్రియను సాధనముగా చేసి యిర్మయా 31:31-31లో ఉన్న క్రొత్త ఒడంబడికర ఈ ఉద్రిక్తతను తీసేసింది. బాహ్య ధర్మశాస్త్రానికి బదులు ఆంతర్య ఆశ దేవుని ధర్మశాస్త్రముగా మారింది. దైవిక, నీతిమంతులైన ప్రజలయొక్క గురి ఎప్పటిలాగే ఉంది కాని పద్ధతి మారింది. పతనమైన మానవాళి దేవుని స్వరూపాన్ని ప్రతిబింబించుటకు వారంతట వారు సరిపోరని నిరూపింపబడింది. సమస్య దేవుని ఒడంబడిక కాదు కాని మానవుని పాప స్వభావము, బలహీనత (చూ. ఆదికాండము 3; రోమా 7; గలతీ. 3).

పా.నిలోని నిబద్ధత మరియు నిబద్ధత లేని ఒడంబడికల మధ్య ఉన్న ఉద్రిక్తతలు క్రొ.ని.లోనూ అలాగే ఉన్నాయి .యేసు క్రీస్తు పూర్తిగావించిన పనిని బట్టి రక్షణ పూర్తిగా ఉచితము అయితే మానవునికి పశ్చాత్తాపము ,విశ్వాసము అవసరమై ఉన్నాయి )ప్రధమంగానూ , కొనసాగింపులోనూ ,ప్రత్యేక అంశము :క్రొ.ని .లోని విశ్వాసము చూడుము .(విశ్వాసులతో ఉన్న ఈ క్రొత్త సంబంధాన్ని యేసే "ఒక క్రొత్తనిబంధన "అని పిలుస్తున్నాడు )చూ .మత్తయి ;26:28మార్కు ;14:24లూకా 1 ;22:20కొరింథీ .(11:25 .ఇది రెండు విధాలైన తప్పని సరైన పరిశుద్ధతను )ప్రక్షాళన (మరియు ఆమోదాన్నిసూచించే వ్యాఖ్యలు గాను చట్టబద్ధమైన ప్రకటన మరియు క్రీస్తు సారూప్యములోనికి పిలుపుగాను ఉంది )చూ .మత్తయి ;5:48రోమా 2 ;30-8:29కొరింథీ ;7:1 ;3:18 .గలతీ ;4:19 .ఎఫెసీ 1 ;4:13 ;1:4 .థెస్స ;4:3,7 ;3:13 . 1 ;5:23పేతురు ,(1:15స్వీకరణకు ఒక నిశ్చిత్తార్ధ వ్యాఖ్య )రోమీకులకు (4మరియు పరిశుద్ధతకు ఒక ప్రార్ధనార్ధక పిలుపుగా ఉంది )మత్తయి (5:48! విశ్వాసులు వారి సొంత పనులను ద్వారా రక్షింపబడరు ,అయితే విధేయించడమును బట్టి రక్షంపబడుదురు )ఎఫెసీ-2:8 . 2 ;10కొరింథీ .(6-3:5 .దైవిక జీవితము రక్షింపబడినందులకు ఋజువు, రక్షణకు సాధనము కాదు )అది ,.యాకోబు మరియు 1 యోహాను .(ఏది ఎట్లున్న ,నిత్యజీవితానికి గమనింపదగ్గ లక్షణాలు ఉంటాయి! హీబ్రూలో ఈ ఉద్రిక్తతను స్పష్టముగా చూడవచ్చు )ప్రత్యేక అంశము :అపోస్తసీ చూడుము(( Special Topic: Apostasy) .

Copyright © 2014 Bible Lessons International

▣ **"సెలవిచ్చిన మాట"** దేవుని సందేశాన్ని ప్రకటించుటకు సంబంధించి ఈ అధ్యాయంలో అనేక పదాలు ఉపయోగింపబడ్డాయి.1

1. మాటలాడుడి - BDB 180, *Piel* ప్రార్థనార్థకము, వ. 2
2. ప్రకటించుడి - BDB 894, *Qal* ప్రార్థనార్థకము, 2,6 వచనాలు
3. పిలుచుట - BDB 894, *Qal* సకర్మక ప్రార్థనార్థకము
4. బలముగా ప్రకటించుము - BDB 926, *Hiphil* ప్రార్థనార్థకము, వ. 9
5. చెప్పుము - BDB 55, *Qal* ప్రార్థనార్థకము, వ. 9

ఇది యెషయాకు ఇచ్చిన రెండవ పిలుపు వలె ఉంది (చూ. 6వ. అధ్యాయం). ". . .వారు వినరు" అనే ఇప్పుడు "వారతో మాట్లాడుము" వలె మారింది.

**40:2 "ప్రేమతో"** ఇది לבב "హృదయము అనే మూలపదము నుండి వచ్చిన ఒక "ప్రేమ మాట" (לב, BDB 523, KB 516, చూ. ఆది. 34:3; 50:21; న్యాయ. 19:3; రూతు 2:13; హోషి. 2:14). దేవుని ప్రేమ మరియు మానవాళితో దేవుని సంబంధాలను తెలియజేయడానికి బైబిలు సన్నిహిత, దగ్గర మానవ సంబంధాలను ఉపయోగించింది. ఇది మానవ భాషకు సరియైన నిర్మాణమై ఉంది.

▣

| | |
|---|---|
| **NASB, NKJV** | **"పోరాటము"** |
| **NRSV** | **"దాని పదాలు ఇవ్వబడ్డాయి"** |
| **TEV** | **"చాలాకాలము శ్రమనొందెను"** |
| **NJB** | **"సేవాకాలము"** |
| **JPSOA** | **"సేవా సమయము"** |
| **REB** | **"బానిసత్వములో సేవచేసిన కాలము"** |

నామవాచకము (BDB 838, ఇక్కడ స్త్రీలింగము అయితే సహజంగా ఇది పుంలింగము) నకు అర్థము

1. యుద్ధము
2. పోరాటము (దాని. 10:1)
3. లేవీయుల పరిచర్య (అది., సంఖ్యా. 4:3,23,30,35,39,43)
4. కఠినమైన పరిచర్య (చూ. యోబు 7:1; 14:14; యెషయా. 40:2)

ఇశ్రాయేలీయులు "యాజక రాజ్యము" గా ఉండి ఉండాలి (చూ. నిర్గ. 19:5-6), అయితే వారు తిరుగుబాటు దేవుని "సేవ" ను దేవుని యొక్క నిత్య తీర్పు కఠినమైన సేవగా మార్చింది (అష్షూరు మరియు బబులోను బహిష్కరణలు)

▣ **"దోషరుణము తీర్చబడెను"** దీని అర్థము "చెల్లించవేయబడినట్లు అపరాధ ఋణము అంగీకరించబడెను" (BDB 953, *Niphal* సకర్మము, చూ. లేవీ. 1:4; NASB మార్జినల్ నోట్; TEV).

▣ **"యెహోవా చేతివలన"** యెహోవా ఇశ్రాయేలీయులకు పూర్తి మరియు ముగింపు తీర్పును ఇచ్చాడు. దండెత్తడము మరియు బహిష్కరణలు యెహోవావే తప్ప అష్షూరు (అది., 8:7; 10:5) కాని లేక బబులోనుల బలాలు కావు. ప్రాచీన తూర్పుప్రాంతీయులు దేశాలు యుద్ధం చేసినప్పుడు వారి తరుపున వారి దేవుళ్ళు యుద్ధం చేస్తారని, ఎక్కువ బలం ఉన్న దేవుడు గెలుస్తాడనే ఒక ప్రాపంచిక కోణము

ఉండేది, అది వాస్తవము కాదు. ఇశ్రాయేలీయులు యెహోవాకు విరోధంగా వారు చేసి పాపమును బట్టి ఓడింపబడి, బహిష్కరంచబడ్డారు. ఆయన వారి మీదకు తీర్పును తెచ్చాడు.

"చేయి" అనే పదము కారకత్వానికి ఒక భాషాంతర జాతీయము.

ప్రత్యేక అంశము: హస్తము (యెహిజ్కేలు నుండి తీసికొనబడిన ఉదాహరణ) SPECIAL TOPIC: HAND (ILLUSTRATED FROM EZEKIEL)

**ప్రత్యేక అంశము: హస్తము (యెహిజ్కేలు నుండి తీసికొనబడిన ఉదాహరణ)**

"హస్తము" (BDB 388, KB 386) అనే ఈ పదానికి అనేక సహజార్థాలు, ప్రయోజనాలు ఉన్నాయి.

1. అసలు అర్థము (అది., మానవుని యొక్క చేయి)
    a. పూర్తి మనిషికి గుర్తు, 3:18; 18:8,17; 33:6,8
    b. మానవుని బలహీనతకు గుర్తు, 7: 17,27; 21:7; 22:14
    c. పరదేశ శత్రువులకు గుర్తు, 7:21; 11:9; 16:39; 21:31; 23:9,28; 29:10; 30:12; 34:27; 38:12; 39:23
    d. అసలైన చేయి, 8:11; 12:7; 16:11; 37:17,19,20
    e. అబద్ధ నాయకుల అధికారానికి గుర్తు, 13:21,22,23; 34:10
    f. ఒక జాతికి గుర్తు, 23:31,37,42,45: 25:14; 27:15; 28:9; 30:10,22,24,25; 31:11; 39:3
2. దైవత్వము యొక్క సుగుణవాది
    a. బయలుపాటు స్వీకరణ, 1:3; 3:14,22; 8:1; 33:22; 37:1; 40:1 (2:9 హస్తము మీద ఉన్న మరో సాదృశ్య చుట్ట)
    b. తీర్పునందు యెహోవా యొక్క అధికారము, 6:14; 13:9; 14:9,13; 16:27; 20:33; 25:7,13,16; 35:3; 39:21
    c. స్వయాన యెహోవాయే (తన వ్యక్తిగత ప్రత్యక్షత), 20:22
    d. విమోచించుటకు యెహోవా అధికారము, 20:34 (నిర్గకాండము నుండి ముఖ్య వాడక, చూ. 3:20; 4:17; 6:1; 7:19; 13:3)
3. *Cherubim* యొక్కసుగుణవాది, యెహె. 1:8; 8:3; 10:7,8,12,21
4. దేవుదూతల నాశనానికి సుగుణవాది, యెహె. 9:1-2; 21:11
5. ప్రమాణము లేక మొక్కుబడికి గుర్తు, యెహె. 17:18; 20:5 (రెండుసార్లు), 6,15,23,28; 36:7; 44:12; 4714
6. ఆనందానికి గుర్తు, యెహె. 25:6
7. ఒక దూతకు సగుణవాది, యెహె. 40:3,5; 47:3

Copyright © 2014 Bible Lessons International

▣ **"సమస్త పాపముల నిమిత్తము రెండింతలు పొందును"** ఇది గణితానికి సంబంధించిన సంఖ్య కాదు కాని పూర్తి మరియు ముగింపు మొత్తానికి ఉపయోగించిన ఒక పదము (చూ. యిర్మియా. 16:18; ప్రకటన. 18:6; సానుకూలమైన భావానికి యెషయా. 61:7; జకర్యా 9:12 చూడుము). కృప పూర్తి తీర్పు తరువాతనే వస్తుంది (అది., లేవీ. 26:40-45).

**NASB (సవరించబడిన) వాక్యము: 40:3-8**

**3 ఆలకించుడి,**

**అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు**

**ఎట్లనగా అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధ పరచుడి**
**ఎడారిలో మా దేవుని రాజమార్గము సరాళము చేయుడి.**
**4ప్రతి లోయను ఎత్తు చేయవలెను**
**ప్రతి పర్వతమును ప్రతి కొండను అణచవలెను**
**వంకరవి చక్కగాను కరుకైనవి సమముగాను ఉండ వలెను.**
**5యెహోవా మహిమ బయలుపరచబడును**
**ఒకడును తప్పకుండ సర్వశరీరులు దాని చూచెదరు**
**ఈలాగున జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు.**
**6ఆలకించుడి, ప్రకటించుమని యొకడు ఆజ్ఞ ఇచ్చు చున్నాడు**
**నేనేమి ప్రకటింతునని మరి యొకడడుగుచున్నాడు.**
**సర్వశరీరులు గడ్డియై యున్నారు**
**వారి అందమంతయు అడవిపువ్వువలె ఉన్నది**
**7యెహోవా తన శ్వాసము దానిమీద ఊదగా గడ్డి యెండును**
**పువ్వు వాడును నిశ్చయముగా జనులు గడ్డివంటివారే.**
**8గడ్డి యెండిపోవును దాని పువ్వు వాడిపోవును**
**మన దేవుని వాక్యము నిత్యము నిలుచును.**

**40:3 "మార్గము సిద్ధపరచుడి"** ఈ క్రియ (BDB 815, *Piel* ప్రార్థనార్థకము) ప్రధానంగా దీని అర్థము "తిరుగుట", అయితే ఇక్కడ ఇది ఒక ప్రత్యేక భావము "మార్గములోని ఆటంకాలన్నిటిని తీసివేయుట అనే భావముతో ఉపయోగింపబడింది (చూ. 40:3; 42:16; 49:11; 57:14; 62:10; మలాకీ. 3:1).

దేవుని ప్రజలు (బహిష్కరణ నుండి తిరిగి వచ్చుట) తన కడకు (తన దేవాలయమునకు) వచ్చే "నీతిమంతుల రాజమార్గము" అనే భావము యెషయాలో పలుమార్లు వస్తున్న సారాంశము (చూ. 11:16; 26:7; 35:8; 42:13).

ఈ సందర్భములో ఇది యెహోవాయే స్వయాన తన ప్రజల దగ్గరకు వస్తున్నాడు. వారు మార్గాన్ని సిద్ధపరచాలి, ఇది ఒక ఆత్మసంబంధ/భౌతిక సంబంధమైన సిద్ధపాటును తెలియజేస్తున్నది.

ఈ వచనము బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క స్వ-హోదాగా ఉంది (చూ. మత్తయి 3:3; మార్కు 1:3; లూకా 3:4-6). ఈ భాగము జకర్యా 14:10 వచనాన్ని ప్రతిబింబిస్తున్నది, ఇక్కడ అక్కడ ఇది యెరూషలేము యొక్క భౌతిక మైదానాన్ని చదునుచేయుటను దేవుని దగ్గరకు చేరే దానికి సాదృశ్యముగా ఉంది (చూ. మలాకీ 3:1; 4:5,6). ఇదే "మార్గము సిద్ధపరచడము" కు ఒక సూచనగా ఉండచ్చు (సమాంతర వాక్యాన్ని గమనించండి).

▣ **"యెహోవా"** ఇది యెహోవాకు ఒక సూచనగా ఉంది. కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశాన్ని చూడండి.

[ప్రత్యేక అంశము: దైవానికి ఉన్న పేర్లు (SPECIAL TOPIC: THE NAMES FOR DEITY)]

**ప్రత్యేక అంశము :దైవానికి ఇవ్వబడిన పేర్లు**

A. *El* (BDB 42, KB 48)

1. దైవానికి జాతీయ పురాతన పదము యొక్క అసలు అర్థము ఏంటో తెలియదు. అయితే చాలా మంది పండితులు ఇది "స్థిరంగా ఉన్న" లేక అకాడియన్ "శక్తిమంతమైన" అనే అర్థానిచ్చే అకాడియన్ మూలము నుండి వచ్చిందని నమ్ముతారు (చూ. ఆ.కా. 17:1; సంఖ్యా. 23:19; ద్వితీ. 7:21; కీర్త. 50:1).
2. కనానీయుల దేవతాగణములో ఉన్నత దేవుని పేరు *El* (రాస్ శమ్రా పాఠ్యాలు) (Ras Shamra texts)
3. బైబిల్లో *El* అనే పదం ఇతర పదాలతో కలిపబడలేదు. ఈ కలయికలు దేవుని లక్షణాలను చెప్పుటకు విధానాలుగా మారాయి.
    a. *El-Elyon* (ఉన్నతమైన దేవుడు, BDB 42& 751 II), ఆ.కా. 14:18-22; ద్వితీ. 32:8; యెషయా 14:14
    b. *El-Roi* ("చూస్తున్న దేవుడు" లేక తన్నుతాను బయలుపరచుకొనే దేవుడు," BDB 42 & 909), ఆ.కా. 16:13
    c. *El-Shaddai* ("సర్వశక్తిగల దేవుడు" లేక "సర్వకనికరముగల దేవుడు" లేక "పర్వతాల దేవుడు" BDB 42 & 994), ఆ.కా. 17:1; 35:11; 43:14; 49:25; నిర్గ. 6:3
    d. *El-Olam* (నిత్యుడైన దేవుడు, BDB 42 &761), ఆ.కా. 21:33. ఈ పదము వేదాంత పరంగా దేవుడు దావీదుకు చేసిన వాగ్దానముతో జతచేయబడింది, II సమూ. 7:13,16
    e. *El-Berit* (ఒడంబడిక దేవుడు," BDB 42 & 136), న్యాయా. 9:46
4. *El* క్రింది వాటితో సమము చేయబడినది
    a. కీర్త. 85:8; యెషయా 42:5 లోని యెహోవా
    b. ఆ.కా. 46:3; యోబు 5:8,లోని ఎలోహిమ్, "నేను ఏల్, నీ తండ్రియైన *Elohim* ని"
    c. ఆ.కా. 49:25 లోని *Shaddai*
    d. నిర్గ. 34:14; ద్వితీ. 4:24; 5:9; 6:15 లోని "అసూయ"
    e. ద్వితీ. 4:31; నెహెమ్యా 9:31 లోని "కనికరము"
    f. ద్వితీ. 7:21; 10:17; నెహెమ్యా 1:5; 9:32; దానియేలు 9:4 లోని "భయంకరుడైన మహాదేవుడు"
    g. I సమూ. 2:3 లోని "జ్ఞానము"
    h. II సమూ. 22:48 లోని "నాకు బలమైన కోట"
    i. II సమూ. 22:48లోని "నా నిమిత్తము పగ తీర్చు దేవుడు"
    j. యెషయా 5:16 లోని "పరిశుద్ధుడు"
    k. యెషయా 10:21 లోని "బలము"
    l. యెషయా 12:2 లోని "నా రక్షణ"
    m. యిర్మీయా 32:18 లోని "గొప్ప మరియు అధిక బలము"
    n. యిర్మీయా 51:56 లోని "ప్రతీకారము"
5. పైన చెప్పబడినవన్నీ పా.ని. పేర్ల కలయికలోని దేవుడు యెహోషువా 22:22లో కనుగొనగలము (*El, Elohim, YHWH* మళ్ళీ చెప్పబడిన)

B. *Elyon* (BDB 751, KB 832)

1. దీని మూలార్థము "గొప్ప," "ఘనమైన" లేక "ఎత్తబడిన" (చూ. ఆ.కా. 40:17; I రాజులు 9:8; II రాజులు 18:17;

నెహెమ్యా 3:25; యిర్మీయా 20:2; 36:10; కీర్త. 18:13).

2. ఇది అనేక ఇతర దేవుళ్ళ పేర్లకు సమాంతరముగా వాడబడినది.
    a. *Elohim* – కీర్త. 47:1-2; 73:11; 107:11
    b. *YHWH* – ఆ.కా. 14:22; II సమూ. 22:14
    c. *El-Shaddai* – కీర్త. 91:1,9
    d. *El* – సంఖ్యా. 24:16
    e. *Elah* – తరచుగా దానియేలు 2-6 మరియు ఎజ్రా 4:7లో వాడబడినది, దానియేలు 3:26; 4:2; 5:18,21 లో *Illair* తో కలపబడినది (అరామియలో "ఉన్నత దేవుడు")
3. ఇశ్రాయేలీయులు కాని వారు తరుచుగా దీనిని వాడేవారు.
    a. మెల్కీసెదెకు, ఆ.కా. 14:18-22
    b. బాలాము, సంఖ్యా 24:16
    c. మోషే, ద్వితీ. 32:8లో దేశాలతో మాట్లాడుచుండిన
    d. క్రొ.ని.లోని లూకా సువార్త, అన్యుల కొరకు వ్రాయబడింది, గ్రీకుకు సమానమైన *Hupsistos* ను వాడింది (చూ. 1:32,35,76; 6:35; 8:28; అ.కా. 7:48; 16:17)

C. *Elohim* (బహువచనము), *Eloah* (ఏక వచనము), ప్రధమముగా పద్యాలలో వాడబడింది (BDB 43, KB 52)

1. ఈ పదము పాత నిబంధన కాని గ్రంధాలలో కనుగొనగలము
2. ఈ పదము ఇశ్రాయేలీయుల దేవుడు లేక జాతుల యొక్క దేవుళ్ళు (చూ. నిర్గ. 3:6; 20:3). అబ్రహాము కుటుంబము అనేక దేవతలను కొలిచేవారు (చూ. యెహోషువా 24:2).
3. ఇది ఇశ్రాయేలీ న్యాయాధిపతులను కూడా సూచించగలదు (చూ. నిర్గ. 21:6; కీర్త. 82:6).
4. ద్వితీ. 32:8(LXX); కీర్త. 8:5; యోబు 1:6; 38:7లో ఉన్నట్లు *elohim* అనే పదము వేరే ఆత్మ జీవులకు (దూతలు, దెయ్యాలు)కూడా ఉపయోగించారు.
5. బైబిలులో ఇది దైవానికి ఇవ్వబడిన మొదటి ప్రశస్తి/పేరు (ఆ.కా. 1:1). ఆ.కా. 2:4 వరకు ఇది ప్రత్యేకముగా వాడబడినది. అక్కడ ఇది యెహోవాతో కలిపి వాడబడినది. ఇది ప్రాధమికంగా (మతపరంగా) దేవునిని ఒక సృష్టికర్తగా, నిర్వాహకునిగా, గ్రహము మీద ఉన్న అన్ని ప్రాణులకు అనుగ్రహించువానిగా సూచిస్తున్నది (చూ. కీర్త. 104). ఇది *El* కు సమాంతర పదము (చూ. ద్వితీ. 32:15-19). కీర్తనలు 14లో ఉన్న యెహోవాకు కూడా సమానము (*Elohim*, 1,2,5: YHWH , 2,6 వచనాలు; *Adon* 4 వ. కూడా).
6. ఇది బహువచనముగా ఉంది ఇతర దేవతలకు వాడబడినప్పటికి, ఈ పదము ఇశ్రాయేలీ దేవునికి సంతరించబడింది, అయితే సహజముగా ఇది ఏకవచన క్రియగా ఉంది ఏకదేవత్వానికి ఉపయోగానికి నిర్దేశింపబడింది.
7. ఇశ్రాయేలీ ఏకదేవత్వ మామూలు పేరు బహువచనములో ఉండటము వింతగా ఉంది! మరీ ఖచ్చితమని చెప్పలేక పోయినా, ఇక్కడ కొన్ని సిద్ధాంతాలు ఇవ్వబడినవి:
    a. హీబ్రూలో విశేషించి చెప్పడానికి మామూలుగా ఎన్నో బహువచనాలున్నాయి. దీనికి స్పష్టమైన సంబంధము కలిగి ఉన్న హీబ్రూ వ్యాకరణ పదము "బహువచన న్యాయాధిపతి". ఇక్కడ విషయాన్ని హెచ్చించి చెప్పడానికి బహువచనము వాడబడింది.
    b. దేవుడు పరలోకములో ఎవరితో అయితే కలసి ఉంటాడో, ఎవరైతే ఆయనకు లోబడి ఉంటారో ఆ

దూతగణాలకు కూడా సూచించగలదు (చూ. 1 రాజులు 22:19-23; యోబు 1:6; కీర్త. 82:1; 89:5,7).

c. ఇది ఇంకా క్రొ.ని. బయలు పరచిన మూడు వ్యక్తులలోని ఒక దేవుడును కూడా ప్రతిబింబిస్తున్నది. ఆ.కా. 1:1లో దేవుడు సృష్టించాడు; ఆ.కా. 1:2 ఆత్మ అల్లాడుచుండినది, క్రొ.ని. నుండి యేసు దేవుడు, సృష్టి క్రియలో దేవుని ప్రతినిధి (చూ. యోహాను 1:3,10; రోమా 11:36; 1 కొరింథీ. 8:6; కొలస్సీ. 1:15; హీబ్రూ. 1:2, 2:10).

D. YHWH (BDB 217, KB 394)

1. దేవుడిని ఒడంబడిక చేసే దైవత్వ్యముగా ప్రతిబింబించే పేరు ఇది; దేవుడు ఒక రక్షకునిగా, విమోచకుడుగా! మానవులు ఒడంబడికలను పగులకొట్టుతారు, అయితే దేవుడు తన మాటకు, వాగ్దానాలకు, ఒడంబడికలకు కట్టుబడి ఉంటాడు (చూ. కీర్తనలు 103).

ఈ పేరు మొదట ఆ.కా. 2:4లో *Elohim* తో కలిపి ప్రస్తావించబడింది ఆదికాండము 1-2లో సృజించిన వాటికి సంబంధించి రెండు సంఘటనలు లేవు, అయితే రెండు ఉద్ఘాటనలు ఉన్నాయి:

a. దేవుడు ఈ విశ్వానికి సృష్టికర్తగా (భౌతికమైన)

b. మానవుని సృష్టికి దేవుడు ఒక ప్రతేక సృష్టికర్త

ఆదికాండము 2:4-3;24 మానవాళి ఔనత్య స్థానము, ఉద్దేశాన్ని ప్రత్యేకంగా బయలు పరచడానికి ప్రారంభించింది. అలాగే దానితో సంబంధించి ఉన్న పాపము సమస్య, తిరుగుబాటులను కూడా బయలుపరచింది.

2. ఆ.కా. 4:26లో "అప్పుడు యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది" (YHWH) అని ఉంది. ఏదిఏట్లైనా, నిర్గ. 6:3 తొలి ఒడంబడిక ప్రజలకు దేవుడు *El Shaddai* లాగ మాత్రమే తెలుసు. YHWH అనే పేరు నిర్గ. 3:13-16, ప్రత్యేకించి 14వ. ఒక్క సారి మాత్రమే తెలియపరచబడింది. ఏదిఏట్లున్న, మోషే తరచూ తన రచనలలో పదాలను ప్రఖ్యాత భాషా చతురతలను బట్టి వివరించాడు కాని శబ్దలక్షణాలను బట్టి కాదు (చూ. ఆ.కా. 17:5; 27:36; 29:13-35). పేరు అర్థాన్ని బట్టి అనేక సిద్ధాంతాలు వచ్చాయి (IDB, 2 వా. 409-11 పేజీలు నుండి తీసికొనబడినది).

a. అరాబిక మూలములో, "మనఃపూర్వక ప్రేమ చూపడానికి"

b. అరాబిక మూలములో "దెబ్బకొట్టడానికి" (యెహ్వా ఒక తుఫాను దేవుడు వలె)

c. యుగార్టీ (కనానీయులు) మూలములో "మాట్లాడుటకు"

d. ఒక ఫోనిషియన్ శిలాఫలకాలను అనుసరించి, ఒక కాజేటివ్ పార్టిసిపుల్ అర్థము "ఎవరైతే స్థిరపరుచతాడో" లేక "ఎవరైతే నిర్మించుతాడో"

e. హీబ్రూ *Qal* రూపకము నుండి "ఎవరైతే" లేక "ఎవరైతే ఉన్నాడో" (భౌష్యత్తు అర్థములో "ఎవరైతే ఉండబోతాడో")

f. హీబ్రూ *Hiphil* రూపకములో " ఎవరైతే ఉన్నవాటికి కారణమైనాడో"

g. హీబ్రూ మూలకములో "బ్రతకడానికి" (ఉదా: ఆ.కా. 3:21), అర్థము "ఎప్పటికి నివసించే, నివసించే ఒకేఒకడు"

h. నిర్గ. 3:13-16 ఉన్న ఇంఫెర్ఫెక్టు రూపకము ఫెర్ఫెక్ట్ విధానములో వాడబడిన సందర్భములో, "నేనెవరిగా ఉండినానో, వానిలాగే కొనసాగుతాను" లేక "నాకు ఏమి ఉందో అలాగే ఎప్పటికి ఉండిపోతాను" (చూ. J. Wash Watts, *A Survey of Syntax in the Old Testament* [జె వాష్ వాట్స్, ఎ సర్వే ఆఫ్ సిన్టాక్స్ ఇన్ ది

ఒల్డ్ టెస్టమెంట్] పే. 67). యెహోవ పూర్తి పేరు తరచూ సంక్షేపముగా లేక అసలు రూపకములో తెలియపరచబడింది.

(1) *Yah* (ఉదా. హల్లేలు-యాహ్, BDB 219, చూ. నిర్గ. 15:2; 17:16; కీర్త. 89:8; 104:35)

(2) *Yahu* ("యాహ్" పేరులో చివర పలికేది ఉదా. యెషయా)

(3) *Yo* ("*Jo*" పేరులో మొదట పలికేది, ఉదా. యెహోషువా లేక యావేలు)

3. యూదాతత్వ చివరిరోజులలో ఈ ఒడంబడిక పేరు చాలా పరిశుద్ధముగా (టెట్రాగ్రమేషన్) మారింది. ఎంత పరిశుద్ధముగా మారిందంటే నిర్గ. 20:7; ద్వితీ. 5:11; 6:13 లో ఇవ్వబడిన ఆజ్ఞను మీరతామేమో అని యూదులు ఈ పేరును పలకడానికైనా భయపడేవారు. అందుకని ఈ హీబ్రూ పదాన్నికి ప్రత్యామ్నాయముగా "యజమాని", "మాస్టర్", "భర్త", "ప్రభువు" – *adon* లేక *adonai* (నా ప్రభువా) అని మార్చుకొన్నారు. పా.ని. చదివేటప్పుడు వారి పాఠ్యభాగములో ఎప్పుడైనా యెహోవ పదము పలకవలసి వస్తే, దానికి బదులు "ప్రభువు" అని పలికేవారు. అందుకనే ఇంగ్లీషు తర్జుమాలలో యెహోవ పదాన్ని ప్రభువుగా తర్జుమా చేశారు.

4. *El* లాగా, ఒడంబడిక దేవుడైన యెహోవకు తరచూ మరికొన్న ప్రత్యేక లక్షణాలు జతచేయబడ్డాయి. ఎన్నో కలపబడి ఉన్నా, ఇక్కడ కొన్ని ఇవ్వబడ్డాయి.

a. *YHWH – Yireh* (యెహోవ అనుగ్రహిస్తాడు, BDB 217 & 906), ఆ.కా. 22:14

b. *YHWH – Rophekha* (యెహోవ నిన్ను స్వస్థపరచేవాడు, BDB 217 & 950, *Qal* పార్టిసిపుల్), నిర్గ. 15:26

c. *YHWH – Nissi* (యెహోవ నా ధ్వజము, BDB 217 & 651), నిర్గ. 17:15

d. *YHWH – Meqaddishkem* (యెహోవ ఎవరైతే పాప విమోచకుడో, BDB 217 & 872, *Piel* పార్టిసిపుల్), నిర్గ. 31:13

e. *YHWH – Shalom* షాలోము (యెహోవ సమాధానముగా ఉన్నాడు, BDB 217 & 1022), న్యాయా. 6:24

f. *YHWH – Sabbaoth* (యెహోవ అధిధి, BDB 217 & 878), 1 సమూ. 1:3,11; 4:4; 15:2; తరచూ ప్రవక్తలలో

g. *YHWH – Ro'I* (యెహోవ నా కాపరి, BDB 217 & 944, *Qal* పార్టిసిపుల్), కీర్త. 23:1

h. *YHWH – Sidqenu* (యెహోవ మన నీతి, BDB 217 & 841), యిర్మియా 23:6

i. *YHWH – Shammah* షమ్మాయి (యెహోవ అక్కడ ఉన్నాడు, BDB 217 & 1027), యెహెజ్కేలు 48:35

Copyright © 2014 Bible Lessons International

▣ **"అరణ్యములో"** దేవుని మహిమ యెరూషలేమును విడచి, తూర్పుదిశగా వెళ్ళడాన్ని యెహెజ్కేలు చూశాడు (చూ. యెహె. 10:18-19; 11:22-23; 43:1-3). దేవుడు బహిస్కృతులతో పాటు బయటికి వెళ్ళాడు మరియు ఈ వచనము తాను యూదా మరియు యెరూషలేముకు తిరిగి రావడాన్ని సూచిస్తున్నది.

**40:4** ఈ సందర్భము ఆయన యెరూషలేములోనికి తిరిగి రావడానికి తన ప్రజల యొక్క సిద్ధపాటును ఇది సూచిస్తున్నది. ఆయన తిరగి వస్తున్న ప్రవాసులతో కలిసి వస్తున్నాడు. ఆయన వారిని కాపాడుతాడు, అనుగ్రహిస్తాడు మరియు వారిని గురించి శ్రద్ధవహిస్తాడు (చూ. 9-11 వచనాలు చూడుము). ఇది అరణ్యములో మార్గమును సిద్ధపరచడానికి ఒక పొడిగింపు మరియు వివరణగా ఉంది. ప్రజలు దేవుని యొద్దకు

సుళువుగా మరియు నిరాటంగా రావడానికి ఒక సాదృశ్యము. దేవుడు ఒక క్రొత్త మార్గాన్ని అనుగ్రహించాడు (అది., క్రొత్త నిబంధన, చూ. యిర్మియా 31:31-34). ఈ క్రొత్త మార్గము ఒక క్రొత్త నిర్గమము వలె చిత్రీకరించబడింది

1. ఇక్కడ శారీరక బహిష్కరణ నుండి
2. సాదృశ్యముగా అంత్యమకాలము కొరకు

**40:5 "దేవుని మహిమ"** దేవుని యొక్క మహిమ యెషయా 6 కు మరొక జోడింపు (అది., 3వ. వచనము). 40వ. అధ్యాయం యెషయాకు రెండవ పిలుపుగా ఉంది. 25వ. వచనము లోని నోట్ చూడుము.

ఇది "మహిమామేఘానికి" ఒక సూచనవలె ఉంది, ఈ మేఘము దేవుని యొక్క వ్యక్తిగత తోడుకు గుర్తుగా నిర్గమము మరియు అరణ్యసంచారములో కనిపించింది. రబ్బీలు దీనిని హెబ్రీ పదము "నివసించుటకు" అనే పదము నుండి *Shekinah* అని పిలిచారు. తిరిగి వస్తున్న యూదులకు దేవుని వ్యక్తిగత సన్నిధి యొక్క కొనసాగింపుకు తిరిగి భరోసా అవసరం (చూ. నిర్గ. 13:21-22; 14:19). క్రొత్త నిర్గమము వచ్చింది!

"మహిమ" కొరకు 42:8 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"ఒకడును తప్పకుండ సర్వశరీరులు దాని చూచెదరు"** "శరీరము" (BDB 142) నకు అర్థము మానవ వ్యక్తులు (చూ. 7వ. వచనము). ఇది ఒక విశ్వజనీన అంశము (అది., 49:6; 51:4-5; 52:10) ఇది యెషయా గ్రంధము యొక్క ప్రత్యేకతగా ఉంది.

▣ **"యెహోవా సెలవిచ్చియున్నాడు"** యెహోవా యొక్క నోటి మాట యొక్క శక్తికి ఉపయోగించే హెబ్రీ బాషీయ పదము ఇది (చూ. వ. 8; ఆది. 1:3, 6, 9, 11, 14, 20, 26 మరియు యెషయా. 55:11).

**40:6 "ప్రకటించుము"** 40:1 లోని నోట్ చూడుము.

▣

**NASB** **"ఆయన సమాధానమిచ్చాడు"**
**NKJV** **"ఆయన చెప్పెను"**
**NRSV, NJB** **"నేను చెప్పితిని"**
**TEV** **"నేను అడిగితిని"**
**REB, LXX**
**DSS** **"నేను అడిగి ఉంటిని"**

రెండు స్వరాలు మాట్లాడడాన్ని గమనించండి. DSS, LXX లను అనుసరించి ఇది యెషయాతో దూత/ఆత్మ మాట్లాడుతున్నట్లుంది.

▣ **"జనులందరూ గడ్డివంటి వారు"** అనేకసార్లు వస్తున్న ఈ సాదృశ్యము దేవుని యొక్క నిత్యత్వముతో పోల్చినప్పుడు మానవులందరి ఉనికి బహుతాత్కాలికము మరియు అస్థిరత్వమును సూచిస్తున్నది (చూ. ఆది. 6:3; యోబు 10:4; 14:1-2; కీర్త. 78:39; 90:5-6; 103:15-18; 1 పేతురు 4:24-25).

ఈ స్వరము ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నది?

1. మానవులందరని

2. లోక శక్తులను

ఇది మానవ ప్రభుత్వాలకు దేవుని సందేశమైనట్లుంది. అవి కేవలం తాత్కాలికంగా శక్తికలిగి ఉండవచ్చు, అయితే వాస్తవానికి (దేవుని యొక్క అధికారపు వెలుగులో) అవి శక్తివంతమైనది కావు!!

▣ **"అంతమంతయు"** ఇది హెబ్రీ పదము hesed (చూ. BDB 338, I, #4) నుండి తర్జుమా చేయబడింది. ఈ పదము తరచూ దేవుని యొక్క నిబంధన ప్రేమ మరియు విశ్వసనీయతకు ఉపయోగింపబడింది.

### ప్రత్యేక అంశము: అనుగ్రహము (HESED) (SPECIAL TOPIC: LOVINGKINDNESS (HESED)

**ప్రత్యేక అంశము: అనుగ్రహము** (***HESED***)

ఈ పదానికి (BDB 338 I, KB 336 II) విస్తృత సెమెటిక్ అవకాశముంది.

A. మానవులకు సంబంధించిన వాడకము
   1. తోటి మనుష్యులమీద దయ (ఉదా., 1 సమూ. 20:14; 2 సమూ. 16:17; 2 దిన. 24:22; యోబు 6:14; కీర్త. 141:5; సామె. 19:22; 20:6)
   2. పేదలు మరియు అవసరములో ఉన్నవారి పట్ల దయ (ఉదా., మలాకీ 6:8)
   3. యెహోవా యెడల ఇశ్రాయేలీయుల వాత్సల్యము (చూ. యిర్మీయా 2:2; హోషియా 6:4)
   4. అడవి పుష్పము యొక్క తాత్కాలిక అందము (చూ. యెషయా 40:6)

B. దేవునికి సంబంధించిన వాడకము
   1. నిబంధన విధేయత మరియు ప్రేమ
      a. "శత్రువుల మరియు సమస్యలను నుండి విమోచనము" (ఉదా., ఆది. 19:19; 39:21; నిర్గ. 15:13; కీర్త. 31:16; 32:10; 33:18,22; 36:7,10; 42:8; 44:26; 66:20; 85:7; 90:14; 94:18; 107:8,15,21,31; 109:21-22; 143:8,12;యిర్మీయా 31:3; ఎజ్రా 27:28; 9:9)
      b. "ప్రాణము మరియు మరణము నుండి సంరక్షణ" (ఉదా., యోబు 10:12; కీర్త. 6:4-5; 86:13)
      c. "ఆధ్యాత్మిక జీవితము యొక్క తొలి కదలిక" (ఉదా., కీర్త. 119:41,76,88,124,149,150)
      d. "పాపము నుండి విమోచన" (ఉదా., కీర్త. 25:7; 51:1; 130:7-8)
      e. "నిబంధనలను అనుసరించుటలో" (ఉదా., ద్వితీ. 7:9,12; 2 దిన. 6:14; నెహె. 1:5; 9:32; దాని. 9:4; మీకా 7:20))
   2. ఒక దైవ స్వభావమును వివరిస్తున్నది (ఉదా., నిర్గ. 34:6; కీర్త. 86:15; 103:8; నెహె. 9:17; యోవేలు 2:13; యోనా 4:2; మీకా 7:20)
   3. దేవుని దయ
      a. "విస్తారము" (ఉదా., సంఖ్యా. 14:18; నెహెమ్యా 9:17; కీర్త. 86:15; 103:8; 145:8; యోవేలు 2:13; యిర్మీయా 4:2)
      b. "విస్తారతలో గొప్పది" (ఉదా., నిర్గ. 20:6; ద్వితీ. 5:10; 7:9)
      c. "నిరంతరము" (ఉదా., 1 దిన. 16:34,41; 2 ద్వి. 5:13; 7:3,6; 20:21; ఎజ్రా 3:11; కీర్త. 100:5;

106:1; 107:1; 118:1,2,3,4,29; 136:1-26; 138:8; యిర్మీయా. 33:11)

d. ఒక బలమైన దుర్గము వలె (ఉదా. కీర్త. 59:17)

e. దేవుని శక్తి సంబంధించి (ఉదా. కీర్త. 62:11c-12a)

4. దయాకార్యములు (ఉదా., 2 దిన. 6:42; కీర్త. 89:2; యెషయా 55:3; 63:7; విలా. 3:22)

ఈ పదము ఇంగ్లీషు తర్జుమాలలో అనేక విధాలుగా తర్జుమాచేయబడింది. మంచి సంగ్రహ నిర్వచనము "దేవుని యొక్క తీగలు కలపని నిబంధన విధేయత" గా నిర్వచించవచ్చు. ఇది క్రొ.ని. "ప్రేమ" (*agapaō*) పదమునకు సమానముగా ఉంది. దేవుడు ఆయన ఏమై ఉన్నాడో దానిని బట్టి విశ్వసనీయత మరియు ప్రేమ కలిగి ఉన్నాడు!

Copyright © 2014 Bible Lessons International

**40:7-8** ఒక చివరి "మన దేవుని వాక్యము నిత్యము నిలుచును" (అసంపూర్ణ క్రియ) అనే మాట తప్ప, మిగిలిని క్రియాపదాలన్ని సంపూర్ణ క్రియలై ఉన్నాయి (అది., పూర్తిచేయబడిన కార్యము).

తిరిగి వచ్చిన బహిష్కృతులకు కావసిన సత్యము ఇదే. చూడడానికి దేవుని యొక్క శ్రద్ధ మరియు కాపుదల మాటలు తప్పపోయినట్లు ఉంది! ఏది ఏమైనా, సమస్య దేవుని మాటతో కాదు, దేవుని యొక్క పాపులైన ప్రజలతో!

**40:7 "ఊపిరి"** ఈ హెబ్రీ పదము *ruah* (BDB 924) నకు అర్థము "గాలి," "ఊపిరి", లేక "ఆత్మ."

**ప్రత్యేక అంశము: బైబిలులోని ఆత్మ** SPECIAL TOPIC: SPIRIT IN THE BIBLE

**ప్రత్యేక అంశము: బైబిలులోని ఆత్మ**

I. పాతనిబంధన (*ruah*, BDB 924, KB 1197, ప్రత్యేక అంశము: శ్వాస, గాని, ఆత్మ [పా.ని])
   A. ఏకదేవుని యొక్క కార్యాలు (అది., ఆత్మ, పా.ని. లో 90 సార్లు ఉపయోగింపబడింది)
      1. సానుకూలము, ఆదికాండము 1:2
      2. వ్యతిరేకము, 1 సమూ. 16:14-16,23; 1 రాజులు 22:21-22; యెషయా 29:10
   B. మానవాళిలో దేవుడు ఉంచిన ప్రాణము (అది., దేవుని ఊపిరి, చూ. ఆ.కా. 2:7)
   C. ప్రాచీన భాషాంతరము *pneuma* ద్వారా *ruah* ను తర్జుమా చేసింది (LXX లో దాదాపు 100 సార్లు ఉపయోగించింది)
   D. ఆ తరువాత వ్రాయబడిన రబ్బీల రచనలలో, అపోకలిప్టిక్ వ్రాతలు మరియు Dead Sea Scrolls, జోరాష్ట్రియానిజమ్ చేత ప్రభావితము చేయబడి, *pneuma* దూతలు మరియు దయ్యాలకు ఉపయోగించబడింది

II. గ్రీకు పదాలు
   A. *pneō*, కొట్టుటకు
   B. *pnoē*, గాలి, ఊపిరి
   C. *pneuma*, ఆత్మ, గాలి
   D. *pneumatikos,* ఆత్మకు సంబంధించి
   E. *pneumatikōs*, ఆత్మీయముగా

III. గ్రీకు వేదాంతాలకు సంబంధించిన పూర్వపరము (*pneuma*)

A. అరిస్టాటిల్ ఈ పదాన్ని పుట్టుకనుండి పెంపొందించబడి స్వయం శిక్షణ వరకు వచ్చే ఒక ప్రాణాధారముగా ఉపయోగించాడు

B. స్టోయికు ఈ పదాన్ని *psuchē* (ఆత్మ) కు సమాంతరము, ఇంకా చెప్పాలంటే *nous* (మనస్సు) శారీరక ఐదు ఇంద్రియాలు మరియు మానవ జ్ఞానము అనే భావముతో ఉంది

C. గ్రీకు భావము – ఈ పదము దైవిక కార్యముకు సమానముగా మారింది (అది., దైవావేశము, ఇంద్రజాలము, ఆచారము, ప్రవచనము, మొ.).

IV. క్రొత్త నిబంధన (*pneuma*, ప్రత్యేక అంశము: క్రొ.ని. లోని ఆత్మ చూడుము)

A. దేవుని యొక్క ప్రత్యేక ప్రత్యక్షత, శక్తి, అనుగ్రహము

B. సంఘములో ఆత్మ దేవుని కార్యాలకు జతచేయబడింది

1. ప్రవచనాలు
2. సూచక క్రియలు
3. సువార్తను ప్రకటించడానికి ధైర్యము
4. జ్ఞానము (అది., సువార్త)
5. ఆనందము
6. క్రొత్తనిబంధనలో తీసికొనిరాబడేది
7. మార్పేది (అది., ఆవరించుట మరియు అంతర్గిత నివాసము)
8. క్రీస్తుసారూప్యత
9. పరచర్య యొక్క ప్రత్యేక తలాంతు
10. విశ్వాసుల కొరకు ప్రార్థించునది

దేవునితో సహవాసము చేయాలనే కోరికను మానవునిలో రేకెత్తిస్తుంది, అందుకొరకే వారు సృష్టించబడ్డారు. ఈ సహవాసము దేవుని యొక్క మెస్సయ అయిన యేసు యొక్క వ్యక్తి మరియు కార్యాన్ని బట్టి వీలు అయింది. క్రొత్త ఆత్మసంబంధ మేల్కొలుపు క్రీస్తులాంటి జీవితము, సేవ, నమ్మకములోనికి నడిపిస్తుంది.

C. పరిశుద్ధాత్మతో ఒక ఆత్మసంబంధ అవిచ్ఛిన్నతన మరియు భూమిమీద మానవుడు ఒక శారీరక ప్రాణిగా ఒకవైపు అలాగే దేవుని పోలికలోని ఆత్మసంబంధిత ప్రాణిగా మరొకవైపున అర్థము కోడానికి

D. ఆత్మ / ప్రాణం యొక్క సిద్ధాంతాన్ని పెంపొందిన వాడు క్రొ.ని. గ్రంధకర్త అయిన పౌలు

1. ఆత్మ శరీరాన్నికి వైరుధ్యముగా పౌలు ఉపయోగించాడు
2. పౌలు భౌతికాన్నికి విరోధంగా ఆత్మను ఉపయోగించాడు
3. పౌలు ఆత్మ / ప్రాణాలను మానవ ఆలోచన, తెలుసుకొనుట, మరియు కలిగి ఉండడటకు విరోధంగా ఉపయోగించాడు

E. 1 కొరింథీయులకు వ్రాసిన పత్రిక నుండి కొన్ని ఉదాహరణలు

1. పరిశుద్ధాత్మ, 1 కొరింథీ. 12:3
2. దేవుని యొక్క శక్తి మరియు జ్ఞానము పరిశుద్ధాత్మ ద్వారా ఇవ్వబడుతుంది, 1 కొరింథీ. 2:4-5
3. విశ్వాసిలో దేవుని కార్యాలు
    a. క్రొత్త మనస్సు, 1 కొరింథీ. 2:12; 14:14,32

b. క్రొత్త దేవాలయము, 1 కొరింథీ. 3:16; 6:19-20

c. క్రొత్త జీవితము (అది., నీతి), 1 కొరింథీ. 6:9-11

d. క్రొత్త జీవితమునకు బాప్తిస్మము ఒక చిహ్నము, 1 కొరింథీ. 12:13

e. దేవునితో ఏకమవుట (అది., మార్చబడుట), 1 కొరింథీ. 6:17

f. దేవుని జ్ఞానము, లోక జ్ఞానము కాదు, 1 కొరింథీ. 2:12-15; 14:14,32,37

g. సువార్త పరిచర్య కొరకు ప్రతి విశ్వాసికి ఆత్మసంబంధ వరాలు, 12 మరియు 14 అధ్యాయాలు

4. శరీరానికి విరోధంగా ఆత్మ, 1 కొరింథీ. 9:11; 10:3; 15:44

5. ఆత్మసంబంధ రాజ్యము శరీర సంబంధిత రాజ్యముతో వ్యతిరేకము, 1 కొరింథీ. 2:11; 5:5; 7:34; 15:45; 16:18

6. మానవుని యొక్క ఆత్మసంబంధ/అంతర్గిత జీవితము ఒకని శరీరముతో వ్యతిరేకమువలె సూచించుటకు ఒక విధానము, 1 కొరింథీ. 7:34

F. సృష్టిద్వారా మానవ జీవితము రెండు రాజ్యాలు (అది.,, శారీరకము మరియు ఆత్మసంబంధితము). దేవునితో సానిహిత్యమునుండి మానవుడు పడిపోయాడు (ఆదికాండము 3). క్రీస్తు జీవితము, బోధలు, మరణము, పునరుత్థానము, తిరిగి వస్తానసే వాగ్దానము, సువార్తలో పతనమైన మానవులు జీవించునట్లు ఆత్మప్రోక్షణము వలన వారు దేవునితో సహవాసాన్ని పునర్నించుకొంటారు. ఆత్మ త్రియేకత్వములో ఒక వ్యక్తి భాగము, ఇది క్రొత్త నీతి యుగానికి ఒక సూచనము. ఆత్మ తండ్రియైన దేవుని ఆత్మ మరియు ఈ "యుగము" లో కుమారుని యొక్క ప్రతినిధిగా ఉంది. సమస్య ఎక్కడ వచ్చిందంటే, పాత యుగము యొక్క పాపపు తిరుగుబాటు ఇంకా ఉండగనే క్రొత్త యుగము వచ్చేసింది. ఆత్మ పాతను క్రొత్తగా, అవి రెండూ ఇంకా ఉండగనే రూపాంతరము చేస్తుంది.

Copyright © 2014 Bible Lessons International

**40:8 "మన దేవుని వాక్యము నిత్యము నిలుచును"** దేవుని వాగ్దానాలు దేవుడిచ్చే శిక్షల మధ్యనైనా సరే నెరవేరుతాయి (చూ. కీర్త. 103:17-18; యెషయా 55:8-11; 59:21; యిర్మియా 29:10; మత్తయి 5:17-20; 24:35). ఈ మాట ప్రతి విశ్వాసి యొక్క నమ్మకమైన నిరీక్షణ/బరోసాగా ఉంది.

**NASB (సవరించబడిన) వాక్యము: 40:9-11**

**9సీయోనూ, సువార్త ప్రటించుచున్నదానా,**
**ఉన్నతపర్వతము ఎక్కుము యెరూషలేమూ,**
**సువార్త ప్రకటించుచున్నదానా,**
**బలముగా ప్రకటించుము**
**భయపడక ప్రకటింపుమి**
**ఇదిగో మీ దేవుడు అని యూదా పట్టణములకు ప్రకటించుము.**
**10ఇదిగో తన బాహువే తన పక్షమున ఏలుచుండగా**
**ప్రభువగు యెహోవా తానే శక్తిసంపన్నుడై వచ్చును**
**ఆయన ఇచ్చు బహుమానము ఆయనయొద్దనున్నది**

**ఆయన చేయు ప్రతికారము ఆయనకు ముందుగానడచుచున్నది.**

**[11]గొఱ్ఱలకాపరివలె ఆయన తన మందను మేపును**

**తన బాహువుతో గొఱ్ఱపిల్లలను కూర్చి**

**రొమ్మున ఆనించుకొని మోయును**

**పాలిచ్చువాటిని ఆయన మెల్లగా నడిపించును.**

**40:9 "సీయోనూ. . .యెరూషలేమూ"** ఈ రెండు పదాలు కూడా యెరూషలేమును సూచిస్తున్నాయి. దేవాలయము మోరేబు పర్వతము మీద కట్టబడింది అయితే "సీయోను" (దావీదు తన అంతఃపురాన్ని నిర్మించుకొన్న మరొక కొండ) పట్టణము మొత్తాన్ని కలిపి చెప్పడానికి ఒక భాషీయపదమైంది.

ఈ వ్యక్తిగత అంశాలు ఎవరిని సూచిస్తున్నాయి?

1. దేవుని ప్రవక్తలు
2. దేవుని యొక్క లేవీయ బోధకులు
3. క్రొత్త యుగాన్ని గురించు ప్రకటించువాడు (అది., బాప్తిస్మమిచ్చు యోహాను)

ఇది ఈ కింది వాటిని సూచిస్తున్నదా

1. బబులోనీయుల బహిష్కరణ నుండి తిరిగి వచ్చుట (అది., 52:7-9; 62:10-12)
2. మక్కాబీయునల విజయాలు
3. యేసు యొక్క మొదటి రాకడ (యెషయా 62:11 ఇది మత్తయి 21:50 లో ఉదహరించబడింది
4. యేసు యొక్క రెండవరాకడ (యెషయా 40:10; 62:11, ప్రకటన 22:12కు సూచించబడింది)

వీటి మధ్య ధారావాహిత్వము ఉంది (1) ఇశ్రాయేలీయులు పునరుద్ధరణకు దేవుడిచ్చిన వాగ్దానము మరియు (2) క్రీస్తునందు క్రొత్త యుగము. ఇక్కడ క్రొ.ని. నను చేరికచేసే పెద్ద వివరణ ఉంది. యేసు ఈ నిరీక్షణలను నెరవేర్చుతాడు అయితే క్రీస్తు యొక్క రెండు రాకడలు (రక్షకుడు, ఆ తరువాత రాజు) రెండువైపుల నెరవేర్పులకు కారణమైంది. ఈ ప్రవచనాల యొక్క అంత్యము ఇప్పటికీ భౌష్యత్తుగానే ఉంది. ఇది ఖచ్చితంగా జరూబబేలు మరియు క్రీ.పూ. 539 లోని యెహోషువా తిరుగురాకడతో నెరవేర్చబడవు, అలాగే యేసు జీవితకాలములో కూడా నెరవేర్చబడవు.

మరొక ఆలోచన, పేరాగ్రాపు, 9-11 వచనాలు పట్టణాన్ని సమీపిస్తున్న ఒక సమూహాము/వ్యక్తి/సైన్యమును గురించి ఒక "కాపలావాడు" ప్రకటిస్తున్న విషయాలు. ఏదిఏమైనా, శక్తివంతుడు రాబోవుటను (అది., దేవుడు) గమనించండి, ఒక దండెత్తువాడుగా కాదు కాని ఒక కనికరముగల గొఱ్ఱెల కాపరిగా వస్తున్నాడు. ఆయన రక్షించడానికి, కాపాడడానికి మరియు అనుగ్రహించడానికి వస్తున్నాడు. ఇశ్రాయేలీయుల కాపరి (కీర్తన 23) యెహెజ్కేలు 8:10లో వదిలిపేసిన తన దేశానికి/ప్రజల దగ్గరకు తిరిగి వస్తున్నాడు!

**ప్రత్యేక అంశము: అంత్యకాల సంఘటనలు ఎందుకింత వివాదాస్పదమైనాయి? (SPECIAL TOPIC: WHY ARE THE END-TIME EVENTS SO CONTROVERSIAL?)**

### ప్రత్యేక అంశము: అంత్యకాల సంఘటనలు ఎందుకింత వివాదాస్పదమైనాయి?

అనేక సంవత్సరాల నా పరలోక శాస్త్రము యొక్క అధ్యయనం తరువాత నేను తెలిసికొన్నదేమిటంటే, చాలా మంది క్రైస్తవులుకు ఒక పద్ధతి ప్రకారమైన, అభివృద్ధి చెందిన అంత్యకాలవృత్తాంతాలు లేవు, లేదా పెంపొందించుకోవాలనే ఆశ లేదు. కొంతమంది ఎవరైతే దీనిమీద మనసు ఉంచారో లేక ఈ క్రైస్తవత్వములో పండిపోయి ఉన్నారో వారు సిద్ధాంతపరమైన, మేధస్సుపరమైన, లేక మతశాఖల కారణాల వలన దీనిపైన

మనస్సు ఉంచారు. ఈ క్రైస్తవులు ఇది ఎలా సమాప్తమవుతుందో అనే విషయాల మీద నలుగగొట్టబడి, ఏదో రకంగా సువార్త యొక్క అత్యవసరత కోల్పోయారు! విశ్వాసులు దేవుని యొక్క మరణాంతరపరమైన (అంత్యకాల) ప్రక్రియకు గురికారు, అయితే వారు సువార్త ఆదేశాలలో పాల్గొనలేదు (చూ. మత్తయి 28:19-20; లూకా 24:46-47; అ.కా. 1:8). చాలామంది విశ్వాసులు క్రీస్తు రెండవరాకడను మరియు దేవుని అంత్యకాల పరిసమాప్తి యొక్క వాగ్దానాలను నొక్కిచెపుతారు. అనేక బైబిలుపరమైన విరుద్ధ వైపరీత్యాల నుండి వచ్చిన ఈ ఐహిక పరిసమాప్తి ఎలా అర్థము చేసికోవాలన్న దానిపై విశ్లేషణాత్మక సమస్యలు తలెత్తాయి (ప్రత్యేక అంశము: లేఖనాలలోని పరస్పర వైరుధ్యాలు చూడుము.

1. పాత ఒడంబడిక ప్రవచన నమూలు మరియు క్రొత్త ఒడంబడిక అపోస్తుల నమూనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత
2. బైబిలు యొక్క ఏకదేవాతారధన (అందరికి ఒకే దేవుడు) మరియు ఇశ్రాయేలీయులను ఎన్నుకోవడం (ఒక ప్రత్యేక జనాగం) ల మధ్య ఉన్న ఉద్రిక్తత
3. బైబిలుపరమైన షరతులు కోణములోని ఒడంబడికలు మరియు వాగ్ధానాలు ("ఇలా అయితే. . .అప్పుడు") మరియు పతనమైన మానవాళి విమోచనకు దేవుని షరతులు లేని విశ్వసనీయతల మధ్యనున్న ఉద్రిక్తత
4. తూర్పసమీప సాహిత్యప్రక్రియలు మరియు ఆధునిక ప్రాశ్చాత్య సాహిత్య నమూనాల మధ్య ఉన్న ఉద్రిక్తత
5. దేవుని యొక్క రాజ్యము వచ్చింది, ఇంకా రాబోతున్న అనే విషయాల మధ్య ఉన్న ఉద్రిక్తత
6. క్రీస్తు త్వరగా రానున్నాడు మరియు మొదట కొన్ని సంఘటనలు జరగాలి అనే విశ్వాసాల మధ్య ఉద్రిక్తత.

ఒక్కొక్కటిగా ఈ ఉద్రక్తలను గురించి చర్చిద్దాము.

**మొదటి ఉద్రిక్తత** (పా.ని. జాతి, దేశ, మరియు భౌగోళిక తరగతులు వర్సెస్ ప్రపంచమంతా ఉన్న విశ్వాసులు)

పా.ని. ప్రవక్తలు పాలస్తీన కేంద్రాయముగా యెరూషలేములోని యూదా రాజ్యము పునర్నించబడి, భూజనులందరూ అక్కడ సమకూడి దావీదు వంశ పరిపాలకుని స్తుతించి, సేవచేస్తారు అని ప్రవచించారు కానీ యేసు గానీ లేక మరే ఇతర అపోస్తలులు గానీ ఈ అజెండా మీద గురి పెట్టలేదు. పా.ని. దైవావేశిత గ్రంధము కాదా (చూ. మత్తయి 5:17-10)? క్రొ.ని. గ్రంధకర్తలు కీలకమైన అంత్యాకాల సంఘటనలను వదిలేశారా?

ప్రపంచ అంతము గురించిన సమాచారము పొందడానికి కొరకు అనేక ఆధారాలు ఉన్నాయి.

1. పా.ని. ప్రవక్తలు (యెషయా, మీకా, మలాకీ)
2. పా.ని. అంత్యకాల గ్రంధకర్తలు (చూ. యెహెజ్కేలు 37-39; దానియేలు 7-12; జకర్యా)
3. నిబంధనల మధ్యాకాల, ప్రసిద్ధికాని యూదా అంత్యకాల గ్రంధకర్తలు (I ఈనోకు వలె, ఇది యూదాలో సూచించబడింది)
4. స్వయాన యేసే (చూ. మత్తయి 24; మార్కు 13; లూకా 21)
5. పౌలు రచనలు (చూ. 1 కొరింథీయులకు 15; 2 కొరింథీయులకు 5; 1 థెస్సలోనీయకులకు 4-5; 2 థెస్సలోనీయకులకు 2)
6. యోహాను రచనలు (1 యోహాను మరియు ప్రకటన గ్రంధము)

ఇవన్నీ స్పష్టంగా అంత్యకాల ప్రక్రియను బోధిస్తున్నాయా (సంఘటనలు, కాలక్రమము, వ్యక్తులు)? ఒకవేళ బోధించకపోతే, ఎందుకు? అవన్నీ దైవావేశితాలు కావా (యూదాతత్వ నిబంధనమధ్యకా రచనలు తప్ప)?

ఆత్మ పా.ని. గ్రంధకర్తలకు వారు అర్థము చేసికోగలిగిన పదాలతో మరియు వర్గాలతో సత్యాలను బయలుపరచింది. ఏదిఏమైనా, వృద్ధిక్రమానుసార బయలుపాటుల ద్వారా పరిశుద్ధాత్మ ఈ పా.ని. పరలోకశాస్త్ర అంశాలను ఒక అంతర్జాతీయ అవకాశంగా విస్తురపరచింది ("క్రీస్తు యొక్క మర్మము," చూ. ఎఫెసీ. 2:11-3:13). ఇక్కడ కొన్ని సంబంధిత ఉదాహరణలు ఇవ్వబడ్డాయి:

1. పా.ని.లో యెరూషలేము పట్టణము దేవుని ప్రజలకు సాదృశ్యముగా చెప్పబడింది (సీయోను), అయితే క్రొ.ని. లోనికి ఇది ఒక

మారుమనస్సు పొందినవారు, విశ్వసించే మానవులందకి దేవుని అంగీకారాన్ని తెలియపరచే పదము వలె ప్రదర్శించబడింది (ప్రకటన 21-22 లోని "కొత్త యెరూషలేము"). దేవుని నూతన ప్రజల (విశ్వసించే యూదులు మరియు అన్యులు) లోనికి శాబ్దిక, భౌతిక పట్టణము సిద్ధాంతపరమైన విస్తరణ, ఆ.కా. 3:15 లోని పతనమైన మానవాళి విమోచనకు దేవుని వాగ్దానము ఒక నీలినీడగా ఉంది. అబ్రహాము ఇచ్చిన పిలుపులో కూడా అన్యులు ఇమిడి ఉన్నారు (చూ. ఆ.కా. 12:3; నిర్గ. 19:5). ప్రత్యేక అంశము: యెహోవా నిత్యవిమోచన ప్రణాళిక చూడుము.

2. పా.ని.లో చుట్టుప్రక్కలున్న పురాతన తూర్పుసమీక జనములు దేవుని ప్రజల శత్రువులుగా ఉన్నారు, అయితే క్రొ.ని. వారు అవిశ్వాస, దేవునివిరోధ, సాతానుతరుపున ప్రేరేపింపబడిన వారందరూ విరోధులుగా విస్తరింపబడ్డారు. యుద్ధము ఒక భౌగోళిక, ప్రాంతీయ ఘర్షణ నుండి విశ్వవ్యాప్త, జగత్సంబంధానికి కదలిపోయింది (చూ. కొలస్సీయులకు వ్రాసిన పత్రిక).
3. పా.ని.లో ఎంతో ప్రాముఖ్యమైన వాగ్దాన దేశము (ఆదికాండము యొక్క పితృక్రమానుగత వాగ్దానాలు, చూ. ఆ.కా. 12:7; 13:15; 15:7,15,16; 7:8) ఇప్పుడు భూమి అంతటికి మారింది. కొత్త యెరూషలేము తిరిగి సృష్టించబడ్డ భూమికి దిగి వచ్చింది, కానీ ప్రత్యేకించి కేవలము తూర్పు సమీపానికి మాత్రమే కాదు (చూ. ప్రకటన 21-22).
4. విస్తరించబడినవిగా ఉన్న మరికొన్ని పా.ని. అంశాలకు కొన్ని ఉదాహరణలు ఏవంటే
    a. అబ్రహాము సంతానము ఇప్పుడు ఆత్మీయ సున్నతి పొందినవారు (చూ. రోమా 2:28-29)
    b. నిబంధన ప్రజలలో ఇప్పుడు అన్యులు కూడా కలిశారు (చూ. హోషేయా 1:10; 2:23 వచనాలు రోమా. 9:24-26లో, అలాగే లేవీ. 26:12; నిర్గ. 29:45 వచనాలు 2 కొరింథీ. 6:16-18లో మరియు నిర్గ. 19:5; ద్వితీ. 14:2 వచనాలు తీతు 2:14లో సూచించబడ్డాయి)
    c. దేవాలయము ఇప్పుడు యేసు (చూ. మత్తయి 26:61; 27:40; యోహాను 2:19-21) మరియు తన ద్వారా స్థానిక సంఘాలు (చూ. 1 కొరింథీ. 3:16) లేక వ్యక్తిగత విశ్వాసి (చూ. 1 కొరింథీ. 6:19)
    d. చివరికి ఇశ్రాయేలు మరియు దాని లక్షణాలుగా చెప్పబడిన పా.ని. పదాలు కూడా ఇప్పుడు దేవుని ప్రజలందరినీ సూచిస్తున్నాయి (అది., "ఇశ్రాయేలు," చూ. రోమా 9:6; గలతీ. 6:16, అది., "యాజకరాజ్యము," చూ. 1 పేతురు 2:5, 9-10; ప్రక. 1:6)

ప్రవచనాత్మక నమూనాలు నెరవేర్చబడ్డాయి, విస్తరించబడ్డాయి మరియు ఇప్పుడు మరింత చేరిక అయ్యాయి. యేసు మరియు అపోస్తుల గ్రంధకర్తలు అంత్యకాలాన్ని పా.ని. ప్రవక్తలు ప్రదర్శించిన విధానములో ప్రదర్శించలేదు (చూ. Martin Wyngaarden, *The Future of The Kingdom in Prophecy and Fulfillment*, ది ఫ్యూచర్ ఆఫ్ ది కింగ్డమ్ ఇన్ ప్రొఫెసీ అండ్ ఫెల్ఫిల్మెంట్). ఆధునిక విశ్లేషకులు ఎవరైతే పా.ని. నమూలాను అక్షరాక్షరము లేక నిర్ణాయకంగా చేస్తున్నారో వారు ప్రకటన గ్రంధాన్ని సరిగ్గా యూదుల గ్రంధముగా త్రిప్పి, పరమాణూకరించబడిన, స్పష్టతలేని యేసు మరియు పౌలు వచనాలను దానికి సరిపడే అర్థానికి బలవంతపెట్టుతున్నారు! క్రొ.ని. గ్రంధకర్తలు పా.ని. ప్రవక్తలను ఖండించకూడదు, కానీ వారి అంతిమ అంతర్జాతీయ భావాలను చూపించగలగాలి. యేసు లేక పౌలు యొక్క మరణానంతర జీవశాస్త్రానికి క్రమబద్ధమైన, తాత్విత పద్ధతులు లేవు. వారి ఉద్దేశ్యాలు ప్రాధమికంగా విమోచన లేక గురుసంబంధితాలు.

ఏది ఏమైనా, క్రొ.ని. లోకూడా ఉద్రిక్తత చోటుచేసికొని ఉంది. మరణానంతర జీవితచరిత్రకు సంబంధించిన సంఘటనలలో స్పష్టమైన ద్వైహికాలు లేవు. అనేక విధాలుగా ప్రకటన గ్రంధము యేసు భోదలకు బదులు పా.ని.ఊహాభావాలను ఆశ్చర్యరీతిగా ఉపయోగించుకొంది (చూ. మత్తయి 24; మార్కు 13)! ఇది యెహెజ్కేలు, దానియేలు, జకర్యా ప్రారంభించిన సాహిత్యప్రక్రియలు అనుసరించింది, అయితే ఇవి బాగా నిబంధనమధ్యకాలములో ఎక్కువగా అభవృద్ధి చెందాయి (యూదా అంత్యకాల సాహిత్యము). ఇది బహుశా పాత మరియు కొత్త ఒడంబడికలను కలపడానికి యోహాను విధానము కావచ్చు. ఇది తరతరాలు మానవుని తిరుగుబాటు విధానము మరియు విమోచించుటకు దేవుని అంకితభావమును తెలియజేస్తున్నది! కానీ ఇది పా.ని. భాష, వ్యక్తులు, సంఘటనలను ఉపయోగించుకొన్నప్పటికి,

ఇది వాటిని మొదటి శతాబ్ధ రోము వెలుగులో తిరిగి విశ్లేషించింది (చూ. ప్రకటన 17).

**రెండవ ఉద్రిక్తత** (ఏకదేవాతారాధన వర్సెస్ ప్రజలను ఎన్నుకొనుట)

బైబిలుపరమైన ఉద్ఘాటన ఒక వ్యక్తి, ఒక ఆత్మ, ఒక సృష్టికర్త-విమోచకుడైన దేవుని మీద ఉంది (చూ. నిర్గ. 8:10; యెషయా 44:24; 45:5-7,14,18,21-22; 46:9; యిర్మియా 10:6-7). దేవుని ఏకత్వము (ప్రత్యేక అంశము: ఏకదేవత్వము చూడుము) పా.ని. బయలుపాటు యొక్క గుండె (చూ. ద్వితీ. 6:4). సృష్టి తన పోలిక మరియు స్వరూపమలో చేయబడిన మానవాళి మరియు దేవుని సహవాసమునకు ఒక వేదికగా ఉద్దేశింపబడింది (చూ. ఆ.కా. 1:26-27). ఏదిఏమైనా, మానవాళి తిరగబడింది, దేవుని ప్రేమకు, నాయకత్వానికి, ఉద్దేశ్యానికి విరోధంగా పాపము చేసింది (చూ. ఆదికాండము 3). దేవుని ప్రేమ మరియు ఉద్దేశ్యాలు స్థిరమైనవి మరియు యదార్థమైనవి కాబట్టి ఆయన పతనమైన మానవాళిని విమోచించడానికి వాగ్ధానము చేశాడు (చూ. ఆ.కా. 3:15)!

ఎప్పుడైతే దేవుడు మానవాళిని చేరడానికి ఒక వ్యక్తి, ఒక కుటుంబము, ఒక జాతిని ఎన్నుకొన్నాడో అప్పుడే ఉద్రిక్తత బయలుదేరింది. దేవుడు అబ్రహామును మరియు యూదులను యాజకరాజ్యముగా (చూ. నిర్గ. 19:4-6) ఎన్నుకోవడమును బట్టి సేవకు బదులు గర్వము, చేరికకు బదులు మినహాయింపులకు కారణమైంది. అబ్రహాముకు దేవుడిచ్చిన పిలుపులో మానవాళి అందరి ఆశీర్వాదము ఉద్దేశింపబడి ఉంది (చూ. ఆ.కా. 12:3). పా.ని.లోని ఎన్నికలు పరిచర్యకే గాని రక్షణకు కాదు అనే విషయం గుర్తుంచుకోవాలి, ఉద్ఘాటించాలి. ఇశ్రాయేలీయులందరూ దేవునితో సరిగా లేదు, కేవలము వారి జన్మహక్కును బట్టి ఎప్పుడూ నిత్యపరమైన రక్షణ పొందలేదు (చూ. యోహాను 8:31-59; మత్తయి 3:9), అయితే వ్యక్తిగత విశ్వాసము మరియు విధేయతను బట్టి మాత్రమే రక్షింపబడ్డారు (చూ. ఆ.కా. 15:6 వచనాలు రోమా 4:3,9,22; గలతీ. 3:6లో సూచించబడ్డాయి. ఇశ్రాయేలీయులు వారి కర్తవ్యాన్ని పోగొట్టుకొన్నారు (ఇప్పుడు సంఘము యాజకసమూహముగా ఉంది, చూ. ప్రక. 1:6; 1 పేతురు 2:5,9) ఇంకా ఆదేశము ఆధిక్యతగా, పరిచర్య ప్రత్యేకతగా మారిపోయాయి! దేవుడు అందరినీ ఎన్నుకోవడానికి ఒకనిని ఎన్నుకొన్నాడు!

**మూడవ ఉద్రిక్తత** (షరతులున్న ఒడంబడికలు వర్సెస్ షరతులులేని ఒడంబడికలు)

షరతులు మరియు షరతులు లేని ఒడంబడికల మధ్య సిద్ధాంతపరమైన ఉద్రిక్తత లేక వైరుధ్యము ఉంది. దేవుని విమోచన ఉద్దేశ్యము/ప్రణాళిక నిస్సందేహంగా షరతులు లేనిది (చూ. ఆ.కా. 15:12-21). అయినా ఆదేశించిన మానవ స్పందన ఎప్పుడూ షరతులుతో కూడినదే (చూ. ఆ.కా. 15:12-21). ఏదిఏమైనా, తప్పనిసరియైన మానవ స్పందన ఎప్పటికి షరతులతో కూడినదే!

"అయితే. . .అప్పుడు" అనే విధానము పా.ని. మరియు క్రొ.ని. రెంటిలోనూ కనిపిస్తుంది. దేవుడు నమ్మకమైన వాడు; మానవుడు కాదు. ఈ ఉద్రిక్తత ఎక్కువ ఆందోళనకు గురి చేసంది. విశ్లేషకులు ఒకే ఒక "సందిగ్ధత శృంగం" మీద గురి ఉంచాలను కొన్నారు, దేవుని విశ్వసనీయత లేక మానవ ప్రయత్నము, దేవుని సర్వాధిపత్యము లేక మానవుని స్వతంత్ర చిత్తము. రెండుకూడా బైబిలుపరమైనవే మరియు అవసరమైనవే. ప్రత్యేక అంశము: ఎన్నిక/ముందుగా నిర్ణయించుట మరియు సిద్ధాంతపరమైన సమతౌల్యత అవశ్యకత చూడుము.

ఇది మరణానంతర జీవన శాస్త్రానికి, ఇశ్రాయేలీయులకు దేవుని పా.ని. వాగ్ధానాలకు సంబంధించి ఉంది. దేవుడు వాగ్ధానమిస్తే, అది నెరవేర్చబడుతుంది! దేవుడు తన వాగ్ధానాలకు కట్టుబడి ఉన్నాడు; తన పేరుప్రతిష్టలు ఇందులో ఇమిడి ఉన్నాయి (చూ. యెహె. 36:22-38). దేవుని షరతులు లేని మరియు షరతులు ఉన్న ఒడంబడికలు క్రీస్తులో నెరవేరాయి (చూ. యెషయా 53), ఇశ్రాయేలీయులలో కాదు! దేవుని అత్యున్నతమైన విశ్వాస్యత మారుమనస్సు పొంది, విశ్వసించే వారందరిని విమోచిస్తుంది, అంతేకానీ నీ తండ్రి/తల్లి ఎవరు అనే దానిని బట్టి కాదు! దేవుని ఒడంబడికలకు, వాగ్ధానాలకు యేసే కీలకము, ఇశ్రాయేలీయులు కాదు. ఒకవేళ బైబిలులో ఏదైనా సిద్ధాంతపరమైన బ్రాకెట్టు ఉంటే సంఘానికి కాదు, ఇశ్రాయేలీయులకే ఉంటుంది (చూ. అపోస్తులుల కార్యములు 7 మరియు గలతీయులకు 3).

ప్రపంచానికి సువార్త ప్రకటించే కర్తవ్యము సంఘానికి ఇవ్వబడింది (చూ. మత్తయి 28:19-20; లూకా 24:47; అ.కా. 1:8). ఇది ఇప్పటికి షరతులు కలిగిన ఒడంబడికే! దీని అర్థము దేవుడు పూర్తిగా యూదులను తృణీకరించాడని కాదు (చూ. రోమా 9-11). విశ్వసించిన ఇశ్రాయేలీయులకు అంత్యకాలములో స్థానము మరియు ఉద్దేశ్యము ఉండచ్చు (చూ. జకర్యా 12:10).

**నాల్గవ ఉద్రిక్తత** (తూర్పు సమీప సాహిత్య నమూనాలు వర్సెస్ ప్రాశ్చాత్య సమూనాలు)

బైబిలును సరిగ్గా విశ్లేషించడానికి సాహిత్యప్రక్రిక చాలా క్లిష్టమైన విషయము. సంఘాలు ప్రాశ్చాత్య (గ్రీకు) సంస్కృతి వాతావరణంలో అభివృద్ధి చెందాయి. తూర్పు ప్రాంత సాహిత్యాలు, ఆధునిక ప్రాశ్యాత్య సంస్కృతి యొక్క సాహిత్య నమూనాల కంటె మరింత ఉపమాన విశిష్టతమై, అలంకారికమై, సంకలితసంఖ్యాపరంగా ఉంటాయి. ఇది సంక్షిప్త ప్రతిపాదన సత్యాల మీద కంటె ప్రజలు, సంఘర్షణలు, సంఘటనల మీద ఎక్కువ గురి ఉంచుతుంది. క్రైస్తవులు బైబిలుపరమైన ప్రవచనాలను (పా.ని. మరియు క్రొ.ని. రెండు) విశ్లేషించడానికి వారి చరిత్ర మరియు సాహిత్య నమూనాలను ఉపయోగించడానికి అపరాధభావం కలిగి ఉంటారు. ప్రతి తరము మరియు భౌగోళికపరమైన తత్వము ప్రకటన గ్రంధాన్ని విశ్లేసించడానికి దాని సంస్కృతి, చరిత్ర, కల్పనకథలను ఉపయోగించుకొంటాయి. వాటిలో ప్రతి ఒక్కటి తప్పే! బైబిలుపరమైన ప్రవచనాలు ఆధునిక ప్రాశ్చాత్య సంస్కృతి గురి కలిగి ఉన్నాయని ఆలోచించడము అహంకారమవుతుంది!

అసలు, దైవావేశిత గ్రంధకర్త రచించడానికి ఎన్నుకొన్న సాహిత్యప్రక్రియ పాఠకుని సాహిత్య ఒప్పందముతో కూడినదై ఉంది (బ్రూస్ కోర్లే). ప్రకటన గ్రంధము చారిత్రాత్మక కథనం కాదు. ఇది ఉత్తరము (1-3 అధ్యాయాలు), ప్రవచనము, మరెక్కువగా అంత్యకాల సాహిత్యాల మిశ్రమమై ఉంది. అసలు గ్రంధకర్త ఉద్దేశించిన దానికంటె బైబిలును తక్కువచేసి చెప్పడం ఎంత తప్పో ఎక్కువ చేసి చెప్పడము కూడా అంతే తప్పు అవుతుంది! విశ్లేషకుల అహంకారము మరియు పిడివాదము ప్రకటన గ్రంధములాంటి దానికి మరింత అక్రమమై ఉంది.

ప్రకటన విశ్లేషణల మీద సంఘాలు ఎన్నటికీ సమ్మతింపవు. కొన్ని ప్రత్యేక భాగము/లు మాత్రమే కాకుండా బైబిల మొత్తాన్ని విని, వ్యవహరించాలసేది నా ఆలోచన. బైబిలు యొక్క తూర్పుప్రాంత మనస్తత్వము సత్యాన్ని ఉద్రిక్తపూరత ద్వందపదాలతో ప్రదర్శిస్తుంది. ప్రతిపాదిక సత్యము పట్ల ప్రాశ్చాత్య వైఖిరి పనికిరానదని కాదు, అయితే అసమతౌల్యము! రాబోవు తరముల విశ్వాసులకు వీలుగా దీని మార్పులను దృష్టించి, ప్రకటన గ్రంధాన్ని విశ్లేషించునపుడు దాని జఠిలత్వ అంశాలను కొన్ని తొలగించగించుటకు వీలవుతుందని నా ఆలోచన. ప్రకటన గ్రంధము తన సొంత కాలము మరియు తన సొంత సాహిత్యప్రక్రియలలో విశ్లేషంపబడాలని చాలామంది వ్యాఖ్యనాకులకు స్పష్టమే. ప్రకటన గ్రంధానికి చారత్రాత్మక సమీకరణ మొదటి పాఠకుడు ఏమి పొందాడో, ఏమి కలిగి ఉండినాడో, అర్థమై ఉండినదో వాటితో తప్పని సరిగా వ్యవహరించాలి. చాలా విధాల అధునిక విశ్లేషకులు ఈ గ్రంధములోని అనేక చిహ్నాల అర్థాలను పోగొట్టుకొన్నారు. ప్రకటన గ్రంధము యొక్క పాధమిక ఉద్దేశ్యము హింసకు గురి అవుతున్న విశ్వాసులను ఓదార్చడమే. ఇది పరిస్థితుల మీద దేవునికున్న ఆధీనతను (పా.ని. ప్రవక్తలకు చూపినట్లు) తెలియజేస్తున్నది; ఇది చరిత్ర దాని నియమిత గమ్యస్థానము, తీర్పు లేక ధన్యతల వైపునకు కదులుతూ ఉందని తెలియజేస్తున్నది (పా.ని. ప్రవక్తలకు చేసినదానివలె). ఇది మొదటి శతాబ్ధ యూదా అంత్యకాల పదాలైన దేవుని ప్రేమ, ప్రత్యక్షత, శక్తి మరియు సర్వోన్నతలను ఉద్ఘాటించి చెప్పుతున్నది!

ఇదే సిద్ధాంతపరమైన విధానాలలో ప్రతి యుగ విశ్వాసులకు ఇది పనిచేస్తున్నది. మంచి చెడుల మధ్యన జరిగే విశ్వజనీన పోరాటాన్ని వర్ణిస్తున్నది. మొదటి శతాబ్ధ వివరాలు మనకు కొన్ని అందకపోయి ఉండచ్చు, కానీ శక్తివంతమైన, ఆధరణ కలిగించే సత్యాలను మనము పోగొట్టుకోలేదు. ఆధునిక ప్చాశ్చాత్య విశ్లేషకులు ప్రకటన గ్రంధ వివరాలను వారి సమాకాలీక చరిత్రకు, పద్ధతులలోనికి బలవంతంగా లాగున్నంత వరకు తప్పుడు విశ్లేషణలు కొనాగుతూనే ఉంటాయి!

చివరి తరములోని విశ్వాసలు కొరకు గ్రంధము యొక్క వివరాలు కొట్టొచ్చినట్లు అక్షరాక్షరంగా మారే అవకాశము ఎంతైనా ఉంది (క్రీస్తు యొక్క జన్మము, జీవితము మరియు మరణమునకు సంబంధించి పా.ని. ఇలానే చేసింది) వారు దేవుని విరోద నాయకుని (చూ. 2 థెస్సలోనీకయులకు 2) మరియు సంస్కృతుల దాడులను ఎదుర్కోవలసి వస్తుంది. యేసు (చూ. మత్తయి 24; మార్కు 13; మరియు

లూకా 21) మరియు పౌలు (చూ. 1 కొరింథీయులకు 15; 1 థెస్సలోనీకయులకు 4-5; మరియు 2 థెస్సలోనీకయులకు 2) మాటలాడే వరకు ఈ అక్షరాక్షర నెరవేర్పులు ఎవరికి గాని తెలియవు. అవి చారిత్రాత్మక ఆధారాలుగా కూడా మారాయి. ఊహించడము, కల్పించడము, పిడివాదము లాంటివన్ని సరైనవి కావు. అంత్యకాల సాహిత్యాలు ఇలాంటి వాటికి తెరతీస్తాయి. చారిత్రాత్మక వృత్తాంతాలను సయితము దాటిపోగల ఊహాగానాలు మరియు చిహ్నాలను వాడినందకు దేవుని ధన్యవాదాలు! దేవుడు ఆధీనముచేసికొని ఉన్నాడు; ఆయన పరిపాలిస్తాడు; ఆయన వస్తాడు!

చాలామంది ఆధునిక విశ్లేషకలు సాహిత్య ప్రక్రియను వదిలేస్తుంటారు! ఆధునికి ప్రాశ్చాత్య విశ్లేషకులు తరచూ స్పష్టమైన, తర్కబద్ధమైన సిద్ధాంతాల కొరకు వెతుకుతుంటారు, వారు అస్పష్టమైన, సాంకేతికమైన, నాటకీయ ప్రక్రియలతో ఉన్న యూదా అంత్యకాల సాహిత్యాలతో ఇమడలేరు. ఈ సత్యము Ralph P. Martin తన *New Testament* Interpretation (న్యూ *టెస్టమెంట్ ఇంటర్ప్రెటేషన్*) గ్రంధములోని "Approaches to New Testament Exegesis అప్రోచ్చస్ టు న్యూ టెస్టమెంట్ ఎక్జెజెసిస్," శీర్షికలో వివరించాడు, ఈ గ్రంధము I. Howard Marshall చేత ఈ కింది విధంగా సంపాదకీయం చేయబడింది:

> "ఈ రచన యొక్క నాటకీయ నాణ్యతను మరియు మత సత్యాన్ని తెలియజేయడానికి ఒక వాహనం వలె ఉపయోగింపబడిన భాషా విధానాన్ని మనము గుర్తించేతప్ప, అంత్యకాల సాహిత్యాన్ని మనము అర్థం చేసికోవడంటో సరిదిద్దుకోలేని తప్పును చేసినవారమవుతాము మరియు అనుభవాత్మక సంఘటనలు మరియు చరిత్ర దాచివుంచిన సమాచారాలను వివరాలను చెప్పే అక్షరాక్షర పాఠ్యపుస్తకమైనట్లు వాటి దర్శనాలను తప్పుగా విశ్లేషించువారవుతాము. అలా చేయడానికి ప్రయత్నములో విశ్లేషణలో ఏర్పడే అనేక సమస్యలకు లోనవుతాము. మరింత తీవ్రంగా ఇది వక్రీకరణ యొక్క అంత్యకాల అగత్య అర్థానికి దారి తీసి, ఒక క్రీస్తు యందు దేవుని సర్వాదిపత్యము యొక్క పురాణీకణ భాషలోని నాటకీయ ఉద్ఘాటన వలె ఉన్న క్రొత్త నిబంధన యొక్క గొప్ప విలువను పోగొట్టుతుంది, మరియు బలము మరియు ప్రేమ మిశ్రమముగా ఉన్న వైరుధ్యమైన తన పాలనను పోగొట్టుతుంది (చూ. 5:5,6; సింహమే గొఱ్ఱపిల్ల)" (పే. 235).

W. Randolph తన గ్రంధమైన *Biblical Interpretations*(బిబ్లికల్ ఇంటర్ప్రెటేషన్) ఇలా చెపుతున్నది:

> "బైబిలులోని ఏ ఇతర సాహిత్యప్రక్రియ ఇంత ఉద్రేకపూర్వకంగా చదవబడలేదు, ముఖ్యంగా దానియేలు మరియు ప్రకటన గ్రంధము. దీని ప్రాధమిక సాహిత్య నిర్మాణాలు, రూపకల్పన, ఉద్దశ్యాలను అపార్థము చేసికొనుట ద్వారా దీని సాహిత్యము తప్పుడు విశ్లేషణలకు గురి అయింది. త్వరలో జరుగుబోతుంది అనే దీని బయలుపాటు ఆరోపణను బట్టి, అంత్యకాల సాహిత్యము భౌష్యత్తుకు ఒక రోడ్డు మాప్ మరియు బ్లూప్రింట్ వలె చూడబడింది. దీనివలన దీనిని గ్రంధకర్త యొక్క కోణముకంటె పాఠకుని సమకాలీన కోణములో చూస్తున్నాడు. అంత్యకాల సాహిత్య (ముఖ్యముగా ప్రకటన గ్రంధము) తప్పు సమీకరణాలు ఈ పనిని సమీకాలీన సంఘటనలు కూడా పాఠ్యము యొక్క చిహ్నాలుగా ఉన్నాయని గుర్తిస్తున్నారు. . .మొదట, విశ్లేషకుడు అంత్యకాల సాహిత్యము తన సందేశాన్ని ప్రతీకవాదంతో తెలియజెప్పుతున్నదని గుర్తించాలి. ఒక చిహ్నము సాదృశ్యమైనప్పుడు దానిని అక్షరాక్షరంగా విశ్లేషించడము తప్పు విశ్లేషణ అవుతుంది. సంఘటనలు అంత్యకాలసాహిత్యాలా లేక చారిత్రాత్మకాలా అనేది విషయము కాదు. సంఘటనలు చారిత్రాత్మకాలు కావచ్చు; అవి యాధార్థంగా జరిగి ఉండచ్చు కూడా, జరగబోవచ్చు కూడా, అయితే గ్రంధకర్త ఊహాభావాలు మరియు ఆదిమూలాల ద్వారా సంఘటనలు మరియు అర్థాలను ప్రదర్శిస్తున్నాడు" (పే. 137).

Wilhost మరియు Longman III, *Dictionary of Biblical Imagery* (డిక్షనరీ ఆఫ్ బిబ్లికల్ ఇమేజరీ), Ryken ద్వారా సంపాదకీయం చేయబడింది:

> "ఈ సాహిత్యం ద్వారా ఈ కాలములోని పాఠకులు తరచూ అయోమయానికి గురి అవుతున్నారు. ఊహించని ఊహాభావం మరియు ఈ ప్రపంచములో ఉండబోము అనే అనుభవాలు కలవరపరచి, మిగిలిన లేఖనాలతో ఇమడలేకపోతున్నాయి. ఈ

సాహిత్యాన్ని ఉన్నది ఉన్నట్లుగా తీసికొన్న అనేక మంది పాఠకులు దిక్కుతోచక 'ఏది ఎప్పుడైనా జరగని" అని నిర్ణయించుకొన్నారు, అందుచేత అంత్యకాల సాహిత్య సందేశము యొక్క ఉద్దేశము తప్పిపోతున్నది" (పే. 35)

**ఐదవ ఉద్రిక్తత** (దేవుని రాజ్యము వచ్చింది అయినా రాబోతుంది)

దేవుని రాజ్యము వచ్చే ఉన్నది, భౌష్యత్తులో రాబోతుంది. ఈ సిద్ధాంతపరమైన వైరుధ్యము మరణాంతర జీవనశాస్త్రం వైపు గురిపెట్టేట్టు చేస్తున్నది. ఒకవేళ ఒకడు పా.ని. లోని ఇశ్రాయేలీయుల ప్రవచనాలన్నీ అక్షరాక్షర నెరవేర్పులుగా ఎదురుచూచినట్లైతే, అప్పుడు రాజ్యము పునరుద్దరింబడిన ఇశ్రాయేలీయుల రాజ్యముగా మారేది. ఇది భౌగోళిక ప్రాంతము మరియు ఒక సిద్ధాంతపరమైన ప్రాముఖ్యతను పొందేది! 5వ. అధ్యాయంలోని సంఘము యొక్క రహస్య పారవశ్య అవసరతకు ఇది ఆవశ్యకం అయ్యేది, మిగిలిన అధ్యాయాలన్ని ఇశ్రాయేలీయులకు సంబంధించి ఉండేవి (అయితే ప్రక. 22:16 నోట్స్).

ఏదిఏమైనా, ఒకవేళ గురి వాగ్ధానము చేయబడ్డ పా.ని. మెస్సయ ప్రారంభించిన రాజ్యము మీద అయితే, అప్పుడు ఇది క్రీస్తు మొదటి రాకడను ప్రదర్శిస్తుంది, మరియు అప్పుడు ఈ గురి క్రీస్తు యొక్క మానవావతారము, జీవితము, బోదలు, మరణము పునరుత్థానముల మీద ఉంటుంది. ప్రస్తుత రక్షణ మీదనే సిద్ధాంత ఉద్ఘాటన. దేవుని రాజ్యము వచ్చింది, పా.ని. క్రీస్తులో నెరవేరింది, అయన కేవలము తన వెయ్యేండ్ల పరపాలన లోని కొంతమందికే గాక అందరికీ తన రక్షణ అందిస్తున్నాడు!

బైబిలు రెండు రాకడలను గురించి మాట్లాడుతున్నది వాస్తవమే, అయితే దేన్నిపైన ఉద్ఘాటన ఎక్కువగా ఉంది? నాకైతే ఎక్కవ పా.ని. ప్రవచనాలు మొదటి రాకడ, మెస్సయకు సంబంధించిన రాజ్యము (చూ. దానియేలు 2) మీద గురిపెట్టాయి. అనేక విధాలుగా ఇది దేవుని నిత్యపరిపాలకు సాదృశ్యమై ఉంది (చూ. దానియేలు 7). పా.ని.లో దేవుని నిత్యపరిపాలన మీద గురి ఉండినది, అయితే ఈ పరిపాలన యొక్క ప్రత్యక్షత యొక్క సాంకేతికత మెస్సయ యొక్క పరిచర్యగా ఉంది (చూ. 1 కొరింథీ. 15:25-27). ఏది సత్యము అనేది ప్రశ్న కాదు; రెండు సత్యాలే, అయితే ఉద్ఘాటన ఎక్కడుంది? కొంతమంది విశ్లేషకులు ఎక్కువగా మెస్సయ్య యొక్క వెయ్యేండ్ల పరిపాలన మీద గురి ఉంచారు అంటారు (చూ. ప్రకటన గ్రంథము 20 కు ఇవ్వబడిన సందర్భానుచిత అంత్దృష్టి), కాబట్టి వారు తండ్రి నిత్య పరిపాలన మీద ఉన్న బైబిలు పరమైన గురిని కోల్పోతున్నారు. క్రీస్తు పరిపాలన ప్రాధమిక సంఘటన. క్రీస్తు రెండు రాకడలు పా.ని. లో స్పష్టముగా లేవు గనుక, రెండుకూడా మెస్సయ యొక్క తాత్కాలిక పరిపాలనుగా ఉన్నాయి!

యేసు యొక్క బోధలకు మరియు ఉపదేశాలకు కేంద్రము దేవుని రాజ్యము. ఇది ఇప్పుడు (రక్షణ మరియు పరిచర్య), మరియు భౌష్యత్తు (పారవశ్యములో మరియు శక్తిలో). ఒకవేళ ప్రకటన గ్రంథము మెస్సయ యొక్క వెయ్యేండ్ల పరిపాలన మీద గురి ఉంచి ఉండినట్లైతే (చూ. ప్రకటన 20) ఇది ప్రాధమికమే తప్ప, అంతిమము కాదు (చూ. ప్రకటన 21-22). పా.ని. నుండి చూస్తే, తాత్కాలిక పరిపాలన అవసరమైనట్లు స్పష్టముగా లేదు, అయితే వాస్తవానికి, దానియేలు 7వ. అధ్యాయంలోని మెస్సయ పరిపాలన నిత్యపరిపాలన, వెయ్యేండ్ల పాలన కాదు.

**ఆరవ ఉద్రిక్తత** (క్రీస్తు త్వరగా వచ్చుట వర్సెస్ అలస్య *Parousia*)

చాలామంది విశ్వసులు యేసు త్వరగా వస్తున్నాడు, అకస్మాత్తుగా, అనుకోని విధంగా వస్తున్నాడు అని బోధింపబడ్డారు (చూ. మత్తయి 10:23; 24:27,34,44; మార్కు 9:1; 13:30; ప్రక. 1:1,3; 2:16; 3:11; 22:7,10,12,20; ప్రత్యేక అంశము: త్వరగా తిరిగివచ్చుట చూడుము). అయితే ప్రతి తరములోని విశ్వాసుల ఎదురుచూపు ఇప్పటివరకు తప్పు! యేసు యొక్క త్వరిత (వెంటనే) తిరిగి వచ్చుట ప్రతి తరానికి ఒక బలమైన నిరీక్షణ వాగ్ధానము, అయితే వాస్తవమైంది ఒక్కరికే (మరియు ఆ ఒక్కరు హింసబడుతున్న ఒకరు). ఒకవేళ ఆయన ఆలస్యము చేస్తే, విశ్వాసులు ఆయన రేపు వస్తున్నట్లు జీవించాలి, అయితే ప్రధాన ఆజ్ఞ (చూ. మత్తయి 28:19-20) కొరకు ప్రణాళిలు వేసికొని, పనిచేయాలి.

సువార్తలలోని కొన్ని వాక్యభాగాలు మరియు 1 మరియు 2 థెస్సలోనీకయులకు ఆలస్యమైయ్యే రెండవరాకడ (*Parousia*)ను ఆధారము చేసికొని ఉన్నాయి. దానికి ముందు కొన్ని చారిత్మాక సంఘటనలు జరగాలి:

1. విశ్వవ్యాప్త సువార్త పరిచర్య (చూ. మత్తయి 24:14; మార్కు 13:10)
2. "పాపమనుష్యుడు" బయలుపాటు (చూ. మత్తయి 24:15; 2 థెస్సలోనీకయులకు 2; ప్రకటన 13)
3. గొప్ప శ్రమలు (చూ. మత్తయి 24:21,24; ప్రకటన 13)

ఇక్కడ తీవ్రమైన అస్పష్టత నెలకొని ఉంది (చూ. మత్తయి 24:42-51; మార్కు 13:32-36)! ప్రతిరోజు నీ చివరి రోజుగా జీవించు అయితే ముందు ముందు సువార్త పరిచర్యకు ప్రణాళిక వేసికొని సిద్ధపడు!

**నిలకడ మరియు సమతౌల్యత**

వివిధ పాఠశాలల యొక్క ఆధునిక పరలోకశాస్త్రము యొక్క విశ్లేషణలలో అర్ధసత్యాలు ఉన్నాయి. కొన్ని పాఠ్యభాగాలను వారు బాగా వివరించి, విశ్లేస్తున్నారు. అయితే సమస్య అంతా నిలకడ మరియు సమతౌల్యతలో ఉంది. తరచూ పూర్వోహాల నిశ్చాతాలు ఉంటాయి, అవి బైబిలు పరమైన పాఠ్యభాగాలను ఇప్పటికే నిర్ధారించుకొన్న సిద్ధాంత చట్రాలతో నింపుతాయి. ఇది ఒక కుటుంబ ఆల్బమ్ లాంటిది. ఫోటోలు వాస్తవమే కానీ క్రమంగా ఉండవు, ఇప్పటి సందర్భానికి తార్కిక క్రమము అని చెప్పచ్చు. కొన్ని ఫోటోలు ఆల్బమ్ లోనుండి ఊచి వచ్చేసి ఉంటాయి, ఆ తరువాత వచ్చిన కుంటుబ సభ్యులకు వాటిని ఏ వరుసలో ఉంచాలో అర్థము కాదు. ప్రకటన గ్రంథ విశ్లేషణకు ప్రధానమైంది అసలు గ్రంధకర్త తన ఎన్నుకొన్న సాహిత్య ప్రక్రియలో బయలుపరచిన ఉద్దేశ్యము. చాలామంది విశ్లేషకులు క్రొ.ని. ఇతర సాహిత్య ప్రక్రియల నుండి వారి వాఖ్యాన పరికరాలను మరియు పద్ధతులను తీసికొని ప్రకటన వ్యాఖ్యానం లోనికి వెళ్ళుతుంటారు. వారు సిద్ధాంతపరమైన నిర్మాణలను మరియు ప్రకటన కార్యాలను ఒక ఉదాహరణగా చేయడానికి యేసు మరియు పౌలు బోధలను తీసికొనడానికి బదులు పా.ని. మీద దృష్టి ఉంచుతారు.

ప్రకటన గ్రంధము మీద నా వ్యాఖ్యానాన్ని కొంత భయముతోను, వణకుతోను ప్రారంభిస్తున్నానని ఒప్పుకొంటున్నాను, ప్రక. 22:18-19 లోన ఉన్న శాపాన్ని బట్టి కాదు కానీ, ఈ గ్రంధము యొక్క విశ్లేషణలు దేవుని ప్రజల మధ్యలో ఏర్పరచిన మరియు ఏర్పరస్తూ ఉన్న వివాదాలు దీనికి కారణం. దేవుని బయలుపాటు నా కెంతో ఇష్టము. మనుష్యులందరూ అబద్ధికులైప్పుడు ఇది సత్యమై ఉంది (చూ. రోమా 3:4)! దయయుంచి ఈ వ్యాఖ్యానాన్ని మేధస్సుకు మేతగా తీసికోండి గాని నిర్ణయాత్మకంగా పరిగణించవచ్చు, ఒక దారి గుర్తులగా తీసికొండి గానీ దారి సూచకులగా తీసికోకండి, "ఒకవేళ అయితే"గా తీసికోండిగాని, "ప్రభువు ఇలా అన్నాడు" అని కాదు. నా సొంత బలహీనతలను, పక్షపాతవైఖిరిని, సిద్ధాంత ప్రక్రియలను ముఖాముఖిగా ఎదర్కొన్నాను. ఇతర విశ్లేషకులను కూడా చూశాను. ప్రజలందరూ వారికి ఏమి కావాలనుకొంటున్నారో దానినే వారు ప్రకటన గ్రంధములో చూస్తున్నారు. సాహిత్యము తనకు తానే నిందించుకొంటున్నది! అయినా, ఇది బైబిలులో ఉద్దేశపూర్వకంగానే ఉంచబడింది. ముగింపు "మాట"గా ఉంచబడిన దీని స్థానము యాదృచ్ఛికం కాదు. ప్రతి తరములోని తన పిల్లలకు దేవుడిచ్చిన సందేశము ఇందులో ఉంది. మనము అర్థము చేసికోవాలని దేవుడు కోరుకొంటున్నాడు! మనమందరమూ చేతులు కలుపుదాము, క్యాంపులు చేయడానికి కాదు; సత్యాలుగా అనిపించేవి, బహుశా అనేవి, ఉండచ్చు అనే వాటిమీద కాకుండా స్పష్టమైన మరియు ముఖ్యమైన వాటిని ఉద్ఘాటించుదాము. దేవుడు మనకందరికి సహాయము చేస్తాడు!

Copyright © 2014 Bible Lessons International

▣ **"సువార్త"** ఇది క్రియ בשׂר (BDB 142, *Piel* అసమాపక క్రియ) దీని అర్థము "మంచి వార్తలను పొందడము". ఇక్కడ ఇది యెహోవా యొక్క విమోచన మరియు అంగీకారాన్ని గురించిన కనికరమైన సందేశాన్ని తెలియజేస్తున్నది (చూ. 40:9 [రెండుసార్లు]; 41:27; 52:7 [రెండుసార్లు]; నెహూము 1:15). పౌలు యెషయా 52:7 వచనాన్ని రోమా 10:15లో సూచించాడు మరియు ఆయన దీనిని క్రీస్తు

సంబంధింపజేశాడు (రోమా 10:16 వచనము యెషయా 53:1 కి ఉదాహరణగా ఉంది. యేసు క్రీస్తు యొక్క సువార్త క్రొ.ని. లో "సువార్తలు"గా సూచించబడ్డాయి.

▣ **"భయపడకండి"** ఈ క్రియ (BDB 431, KB 432, *Qal* అసంపూర్ణము) అర్థములో ఒక జస్సీవు వలె ఉంది, యెరూషలేమును సూచిస్తున్నది (అది., దేవుని యొక్క ప్రజలు). పాపము భయాన్ని పుట్టిస్తుంది! ఎన్నిసార్లు దేవుడు దీనిని తన ప్రజలకు చెప్పాడు! (చూ. 41:10,13.14; 43:1,5; 44:2,8 [వివిధపదాలు]; 51:7,12; 54:4,14).

▣ **"యూదా పట్టణములకు ప్రకటించుము"** ఎవరైతే యెషయా గ్రంథాన్ని కాక, ఆ తరువాత నిష్క్రమణ గ్రంథకర్తను అనుసరిస్తున్నారో వారికి ఈ వాక్యాన్ని వివరించడం కష్టము ఎందుకంటే, క్రీ. పూ. 586 లో ఈ పట్టణాలు అన్ని నెబుకద్నేజరు II చేత ధ్వంశము చేయబడ్డాయి.

▣ **"ఇదిగో మీ దేవుడు"** దేవుడు తన ప్రజలతో ఉన్నాడు! ఎదురుచూసే అవసతరత లేదు (చూ. **25:9; 26:8; 33:2; 40:31; 49:23; 51:5; 60:9)!**

**40:10 "ప్రభువైన దేవుడు"** దీని అసలు అర్థము "*Adonai* YHWH," అది అక్షరాక్షరంగా "ప్రభువగు యెహోవా" అని తర్జుమా చేయబడింది (చూ. కీర్త. 110:1). "ప్రభువు" అనేది ఒక హీబ్రీ పదము *adon*, ఇది యజమాని, సొంతదారుడు, భర్త, ప్రభువులను సూచిస్తున్నది.

▣ **"తన బాహువే తన పక్షమున ఏలుచుండగ"** ఇది దేవుని కార్యము మరియు శక్తికి ఒక భాషాంతర మానవీకరణ భాషీయపదం (41:2 లోని ప్రత్యేక అంశము చూడుము). యెషయా 9:6-7; 11:1-5; మరియు మీకా 5:2-5a నుండి మనము ఇది మెస్సయా యొక్క ప్రాతినిధ్యాన్ని సూచిస్తున్నట్లు తెలుసుకొన్నాము (చూ. కీర్తనలు 110).

[**ప్రత్యేక అంశము :మెస్సయ (SPECIAL TOPIC: MESSIAH)**(from Dan. 9:26)]

**ప్రత్యేక అంశము: మెస్సయ (దాని. 9:26 నుండి)**

ఈ వచనాన్ని వ్యాఖ్యానించడము కష్టము ఎందుకంటే "మెస్సయ" లేక "అభిషిక్తుడు" అనే పదాలకు సంబంధించి అనేక అర్థాలు ఉన్నాయి (BDB 603, KB 645). దేవుని పిలుపు మరియు ఒక నాయకత్వపు కార్యభారానికి సిద్ధపాటును తెలియజేయడానికి ఒక వ్యక్తిమీద ప్రత్యేక నూనెను ఉంచడానికి ఈ పదాన్ని ఉపయోగించారు.

1. యూదా రాజుల కొరకు వాడబడింది (ఉదా. 1 సమూ. 2:10; 12:3; 24:6,10; 2 సమూ. 19:21; 23:1; కీర్త. 89:51; 132:10,17; విలా. 4:20; హబ. 3:13; దాని. 9:25 లోని "అభిషిక్తుడైన రాజు")
2. యూదా యాజకుల కొరకు వాడబడింది (అది., "అభిషిక్తులైన యాజకులు", నిర్గ. 29:7; ఉదా. లేవీ. 4:3,5,16; 6:15; 7:36; 8:12; సాధ్యమైతే కీర్త. 84:9-10 మరియు 133:2)
3. పితరులు మరియు ప్రవక్తల కొరకు ఉపయోగింపబడింది (చూ. ఆది. 26:7; 1 దిన. 16:22; కీర్త. 105:15, ఇవి సమూహికంగా నిబంధన ప్రజలను సూచించాయి, బహుశా హబ. 3:13 కూడా)
4. ప్రవక్తల కొరకు ఉపయోగింపబడింది (చూ. 1 రాజులు 19:16; బహుశా 1 దిన. 29:22)
5. కోరెషు కొరకు వాడబడింది (చూ. యెషయా 45:1)

6. #1 మరియు #2లు కీర్తనలు 110 మరియు జకర్యా 4 లలో కలపబడి ఉన్నాయి
7. దేవుని ప్రత్యేక రాకడ కొరకు వాడబడింది, క్రొత్త నీతియుగమును దావీదు వంశములోని రాజు తీసికొని వస్తాడు
    a. యూదా వంశము నుండి (చూ. ఆ.కా. 49:10)
    b. యెష్షయి యక్క కుటుంబము (చూ. 2 సమూ. 7)
    c. విశ్వపరిపాలన (చూ. కీర్తనలు 2: యెషయా 9:6; 11:1-5; మీకా 5:1-4 సగం)
    d. పేదలకు పరిచర్య (చూ. యెషయా 61:1-3)

వ్యక్తిగతంగా నజరేయుడైన యేసును “ఒక అభిషిక్తుని”గా గుర్తించడానికి నేను ఎక్కువ ఇష్టపడుతాను (చూ. యోహాను 1:41; 4:24), ఎందుకంటే

1. నాల్గవ సామ్రాజ్య కాలములో దానియేలు 2 లోని నిత్యరాజ్య పరిచయాన్ని బట్టి
2. దాని. 7:13లో నిత్యరాజ్యము ఇవ్వబడిన “ఒక మనుష్యకుమారుని” పరిచయాన్ని బట్టి
3. పడిపోయిన లోక చరిత్ర చరమావస్థ వైపు చూపించే దాని. 9:24 లోని విమోచన విషయాలను బట్టి
4. యేసు క్రొ.ని.లో దానియేలు గ్రంథమును వాడడాన్ని బట్టి (చూ. మత్తయి 24:15; మార్కు 13:14)

కేవలము దాని. 9:25లో తప్ప, ఈ పదము పా.ని.లో చాలా అరుదైన ప్రయోగముగా సమ్మతింపక తప్పదు. అలాగే పా.ని. లోని సాధారణ మెస్సయ యొక్క వివరణకు యేసుకు అన్వయింపబడదని కూడా గుర్తించుకోవాలి.

1. ఆయన ఇశ్రాయేలీయుల నాయకుడు కాడు
2. ఒక యాజకుని చేత అధికారికంగా అభిషిక్తుడు కాలేదు
3. కేవలము ఇశ్రాయేలీయులకు మాత్రమే రక్షకుడు కాడు
4. కేవలము “మనుష్యకుమారుడు” మాత్రమే కాక ఆశ్చర్యరీతిగా “దేవుని కుమారుడు” కూడా

Copyright © 2014 Bible Lessons International

▣ **“ఆయన ఇచ్చు బహుమానము ఆయనయొద్దనున్నది**
**ఆయన చేయు ప్రతికారము ఆయనకు ముందుగానడచుచున్నది”** సరిగ్గా ఇదే వచనాన్ని యెషయా 62:11 కూడా కనుగొనగలము మరియు ఇది ప్రక. 22:12లో కూడా ఉదహరించబడింది.

10వ. వచనము దేవుని వ్యక్తిగత ప్రత్యక్షతను గురించి మాట్లాడుతున్నది (41:10a). ఇమ్మానుయేలు వస్తున్నాడు (చూ. 7:14)!

**40:11 “గొఱ్ఱలకాపరివలె”** సర్వశక్తిమంతుడైన యెహోవా (చూ. 10వ. వచనము) ఒక గొఱ్ఱలకాపరి కూడా (చూ. కీర్తన 23; 80:1; యిర్మీయా 31:10; యెహె. 34:11-16). అలాగే యెహెజ్కేలు 34:23 ని కూడా గమనించండి, యెహోవా తన మెస్సయను తనకు ప్రతినిధిగా ఉంచాడు. యేసు “మంచి గొఱ్ఱల కాపరి” (చూ. యోహాను 10). జకర్యా 11:12 మరియు యెషయా 52:13-53 లలో ఆయన “గాయపడిన” గొఱ్ఱలకాపరిగా ఉన్నాడు.

**NASB (సవరించబడిన) వాక్యము: 40:12-17**

**12 తన పుడిసిటిలో జలములు కొలిచినవాడెవడు?**
**జేనతో ఆకాశముల కొల చూచినవాడెవడు?**

**భూమిలోని మన్ను కొలపాత్రలో ఉంచినవాడెవడు?**
**త్రాసుతో పర్వతములను తూచినవాడెవడు?**
**తూనికచేత కొండలను తూచినవాడెవడు?**
**[13]యెహోవా ఆత్మకు నేర్పినవాడెవడు?**
**ఆయనకు  మంత్రియై  ఆయనకు  బోధపరచినవాడెవడు?**
**ఎవనియొద్ద ఆయన ఆలోచన అడిగెను?**
**[14]ఆయనకు వివేకము కలుగజేసినవాడెవడు?**
**న్యాయమార్గమును గూర్చి ఆయనకు నేర్పినవాడెవడు?**
**ఆయనకు జ్ఞానమును అభ్యసింపజేసినవాడెవడు?**
**ఆయనకు బుద్ధిమార్గము బోధించినవాడెవడు?**
**[15]జనములు చేదనుండి జారు బిందువులవంటివి**
**జనులు త్రాసుమీది ధూళివంటివారు**
**ద్వీపములు గాలికి ఎగురు సూక్ష్మ రేణువులవలె నున్నవి.**
**[16]సమిధలకు లెబానోను చాలకపోవును**
**దహనబలికి దాని పశువులు చాలవు**
**[17]ఆయన దృష్టికి సమస్త జనములు లేనట్టుగానే యుండును**
**ఆయన దృష్టికి అవి అభావముగాను**
**శూన్యముగాను  ఎంచబడును.**

**40:12-17** 9-11 వచనాలు ఒక రక్షకుని వలె యెహోవా యొక్క వ్యక్తిగత ప్రత్యక్షతను తెలియజేస్తున్నట్లు, 12-17 వచనాలు ఆయనను ఒక సృష్టికర్తగా తెలియజేస్తున్నాయి.

1. జలములను కొలచువాడు (అది., జలముల అస్తవ్యస్థతను నియంత్రించి, నిర్వహించువాడు), 12వ. వచనము
2. ఈ భూమి యొక్క వాతావరణాన్ని రూపొందించువాడు, 12వ. వచనము
3. ఎండిన నేలను ఆదేశించువాడు ("మన్నును లెక్కించువాడు" మరియు "పర్వతాలను తూచువాడు" [హెబ్రీసమాంతరత్వము]), 12వ. వచనము
4. ఆత్మను ఒక ప్రతినిధివలె, ఎవని ఆలోచన తీసికొనకుండా, 13-14 వచనాలు
5. దేవుని సృజనాత్మక శక్తి మరియు జ్ఞానముతో పోల్చితే మానవులు ఏమీకారు (చూ. 6-8 వచనాలు, ఇది యోబు 38:41 లాగే ఉంది), 15-17 వచనాలు

**40:12 "జలములను కొలిచినవాడెవడు"** 12వ. వచనములోని క్రియలన్ని సంపూర్ణక్రియలే (అది., పూర్తిచేయబడిన కార్యము).  ఇవన్ని "ఔను" అనే సమాధానాన్ని ఆశించే వరుస ప్రశ్నలు.  ఇది యోబు గ్రంధములోని 38-41 వచనాలవలె ఉంది, అక్కడ దేవుడు తన సర్వశక్తిమంతాన్ని మరియు అధికారాన్ని నొక్కిచెపుతూ యోబును ప్రశ్నించాడు.  12వ. వచనము 41:26 లకు సమానముగా ఉంది.

సమానత్వాలను గమనించండి.

1. కొలవబడ్డ - BDB 551, KB 547

2. గర్తువేయబడిన - BDB 1067, KB 1733

3. లెక్కించబడిన - BDB 465, KB 463

4. తూచబడిన - BDB 1053, KB 1642

ఇవన్నీ కూడా సృష్టికర్త యొక్క కార్యాలను సాదృశ్యాలుగా ఉన్నాయి. ఆదికాండము 1 లోని సృష్టి వృత్తాంతము కూడా విశ్వాన్ని దేవుడు ఆధీనపరచుకొని, ఆదేశించి, నిర్వహించుటకు ఒక ఊహాభావంగా ఉంది. John H. Walton, *The Lost World of Genesis One* (ది లాస్ట్ వోర్ల్ద్ ఆఫ్ జనసిస్) ఒక మంచి పుస్తకమై ఉంది.

**40:13-14** "ఎవరు" అనే ఈ పదాలు 1-3 వచనాలలోని బహువాచనాలకు తిరగి సంబంధాన్ని కలుపుతున్నాయి. అదే అయితే, అవి పరలోక సమూహాలకు సంబంధించినవి. ఈ దూతగణాల సేవకులు ఈ కింది విధంగా చూడగలము

1. ఆదికాండము 1 మరియు 6 అధ్యాయాలలోని "మనం" అనే వాక్యభాగాలు
2. 1 రాజులు 22:19-23
3. యోబు 1:6-12; 2:1-6,7
4. దానియేలు 7:10,26

**40:13 "యెహోవా ఆత్మకు నేర్పినవాడెవడు"** 13 మరియు 14 వచనాలు సమాంతరాలు. ఇది త్రియేకత్వమునకు సంబంధించిన వాక్యము కాదు కాని చాలా వరకు ఆదికాండము 1:2 వలె పా.ని. వాక్యభాగమై ఉంది, ఇది దేవుని ప్రత్యక్షత వలె "ఆత్మ"ను గురించి మాట్లాడుతున్నది (7వ. వచనములోని ప్రత్యేక అంశము చూడుము).

[ప్రత్యేక అంశము :త్రియేకత్వము (SPECIAL TOPIC: THE TRINITY)]

**ప్రత్యేక అంశము: త్రియేకత్వము**

ఒక్క సందర్భములోనే త్రిత్వములోని ముగ్గురు వ్యక్తులు నిర్వహిస్తున్న పనులను గమనింపుము. "త్రిత్వము" అనే పదము ప్రధమంగా టెర్ట్యూలియన్ ద్వారా కల్పించబడింది. ఇది బైబిలు పదము కాదు కాని ఈ భావము మాత్రము అంతటా వ్యాప్తిచెందింది.

A. సువార్తలు
   1. మత్తయి 3: 16-17; 28:19
   2. యోహాను 14:26

B. అపోస్తుల కార్యాలు – అ.కా. 2:32-33, 38-39

C. పౌలు
   1. రోమా 1:4-5; 5:1,5; 8:1-4,8-10
   2. 1 కొరింధీ. 2:8-10; 12:4-6
   3. 2 కొరింధీ. 1:21; 13:14
   4. గలతీ. 4:4-6
   5. ఎఫెసీ. 1:3-14,17;2:18; 3:14-17; 4:4-6
   6. I థెస్స. 1:2-5
   7. 2 థెస్స. 2:13

8. తీతు 3:4-6

D. పేతురు – I పేతురు 1:2

E. యూదా – 20-21 వచనాలు

పా.ని. లో దేవుని యొక్క బహువచనము సూచాయగా చెప్పబడింది.

A. దేవుని కొరకు బహువచనాల వాడకం

1. *Elohim* పేరు బహువచనము (ప్రత్యేక అంశము: దేవునికి ఉన్న పేర్లు చూడుము), అయితే ఇది దేవుని కొరకు వాడనప్పుడు ఏకవచన క్రియగా వాడబడినది

2. ఆ.కా. 1:26-27; 3:22; 11:7 లో "మనము"

B. ప్రభువు యొక్క దూత దైవానికి ప్రతీకగా ఉండినది

1. ఆ.కా. 16:7-13; 22:11-15; 31:11, 13; 48:15-16

2. నిర్గ. 3:2,4; 13:21; 14:19

3. న్యాయాధిపతులు 2:1; 6:22-23; 13:3-22

4. జకర్యా 3:1-2

C. దేవుడు మరియు ఆయన ఆత్మ పేరు, ఆ.కా. 1:1-2; కీర్త. 104:30; యెషయా 63:9-11; యెహె. 37:13-14

D. దేవుడు (యెహోవా) మరియు మెస్సయ (యాడోన్) పేరు, కీర్త. 45:6-7; 110:1; జకర్యా 2:8-11; 10:9-12

E. మెస్సయ మరియు ఆత్మ పేరు, జకర్యా 12:10

F. యెషయా 48:16; 61:1లో ముగ్గురిని ప్రస్తావించారు

యేసుని దైవత్వము మరియు ఆత్మ యొక్క వ్యక్తిత్వము నిబద్ధత కలిగిన, ఏకేశ్వరవాదులైన ఆది విశ్వాసులను సమస్యలకు గురిచేసింది.

1. Tertullian (టెర్టూల్యియన్) – తండ్రి కంటె కుమారుని తక్కువ చేశాడు

2. Origen (ఒరిజన్) – కుమారుని మరియు ఆత్మయొక్క దైవత్వ లక్షణాలను క్రింది వారిగా చేశాడు

3. Arius (ఏరియస్) – కుమారునికి మరియు ఆత్మకు దైవత్వాన్ని ఆపాదించలేదు

4. Monarchianism (రాజరికము) – ఏక దేవునిగా తండ్రి, కుమారుడు తరువాత పరిశుద్ధాత్మ వారత్వం నందు నమ్మిక ఉంచాడు.

బైబిలు అంశాలు ఇచ్చిన సమాచారాన్ని బట్టి ఈ త్రిత్వము చారిత్రాత్మకంగా పెంపొందించబడింది

1. యేసు యొక్క సంపూర్ణ దైవత్వము తండ్రికి ఉన్నదానితో సమానమైనదని క్రీ.శ. 325లో కౌన్సిల్ ఆఫ్ నైసియాచే నిర్ధారించబడింది

2. ఆత్మ యొక్క దైవత్వము మరియు వ్యక్తిత్వము తండ్రి మరియు కుమారునికున్న దానితో సమానమని క్రీ.శ. 381 లో కౌన్సిల్ ఆఫ్ కాంస్టంటినోబుల్ ద్వారా నిర్ధారించబడింది

3. Augustine (అగస్టస్) వ్రాసిన *De Trinitate* (*ద ట్రినిటేట్*) నందు త్రిత్వమును గూర్చిన పూర్తి సిద్ధాంతము ఇవ్వబడినది.

ఇక్కడ నిజముగా మర్మముంది. అయితే క్రొ.ని. లో చూడడానికి ఒక్క దైవ లక్షణములో ముగ్గురి వ్యక్తిత్వ ప్రత్యక్షతలు ఉన్నట్లుంది.

Copyright © 2014 Bible Lessons International

**40:14 "న్యాయమార్గమును గూర్చి ఆయనకు నేర్పినవాడెవడు"** సమాంతరత్వాన్ని గమనించండి. "మార్గము" అనేది క్రొ.ని. లోని "ఒక మార్గము" అనేదానికి పూర్వపరమై ఉంది, ఇదే అపోస్తులుల కార్యాలలో ఆది సంఘాలకు ఉపయోగించబడింది. ఇది దేవునితో సహవాస జీవనశైలి వలె బైబిలు విశ్వాసాన్ని గురించి మాట్లాడుతున్నది.

"న్యాయము" కొరకు కింది ప్రత్యేక అంశాన్ని చూడుము. ఏకదేవత్వాన్ని నొక్కి చెప్పడానికి ఈ వచనము చాలా ప్రాముఖ్యమై ఉంది.

**[ప్రత్యేక అంశము: యెషయా గ్రంధములోని తీర్పు, తీర్పుతీర్చడము, న్యాయము (SPECIAL TOPIC: JUDGE, JUDGMENT, AND JUSTICE IN ISAIAH)]**

**ప్రత్యేక అంశము: యెషయా గ్రంధములోని తీర్పు, తీర్పుతీర్చడము, న్యాయము**

పా.ని.లో విస్తృతముగా ఉపయోగించబడిన పదము ఇది (BDB 1047) NIDOTTE, వా. 4, పే. 214, దీని వ్యాప్తిని, ప్రాముఖ్యతను చిత్రీకరించింది.

1. పెంటాటెచ్, 13%, మానవ న్యాయాధిపతులు
2. చారిత్రిక గ్రంధాలు, 34%, మానవ నాయకులు
3. జ్ఞాన సాహిత్యము, 22%, దైవ కార్యము
4. ప్రవక్తలు, 31%, ఎక్కువ దైవ కార్యము

క్రింద ఇవ్వబడిన పట్టికను గమనించండి

| **యెహోవా ఒక న్యాయాధిపతిగా** | **మెస్సయ ఒక న్యాయాధిపతిగా** | **ఇశ్రాయేలీయుల యొక్క ఆదర్శ న్యాయాధిపతులు** | **ఇశ్రాయేలీయుల యొక్క వాస్తవ నాయాధిపతులు** |
|---|---|---|---|
| 2:4 | 9:7 | 1:17,21,23 | 3:2 |
| 3:14 | 11:3,4 | 26:8 | 5:7 |
| 4:4 | 1 :5 | 56:1 | 10:2 |
| 5:16 | 32:1 | 58:2,8 | 59:4,9,11,14,15 |
| 28:6,17,26 | 40:14 | | |
| 30:18 | 42:1,3,4 | | |
| 33:5,22 | 51:4,5 | | |
| 61:8 | 53:8 | | |
| 66 :16 | | | |

యెహోవా లక్షణాలను ఇశ్రాయేలీయులు తమ జాతికి ప్రతిబింబించుకొనవలసి ఉండినది. అది చేయలేకపోయింది కనుక, యెహోవా తనను తాను ప్రపంచానికి బయలుపరచుకొనేందుకు "మాదిరి" ఇశ్రాయేలీని తీసికొనిరావలిసి వచ్చింది (అది., ఆ మెస్సయ, నజరేయుడైన యేసు, క్రీస్తు, చూ. యెషయా 52:11-53:12)!

Copyright © 2014 Bible Lessons International

▣ ఈ వచనము ఏకదేవత్వాన్ని నొక్కి చెప్పడానికి ప్రాముఖ్యమై ఉంది. కింది ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: ఏకదేవత్వము (SPECIAL TOPIC: MONOTHEISM**

## ప్రత్యేక అంశము: ఏకదేవత్వము

మానవాళి ఎప్పుడూ భౌతికానికి మించినది ఏదో ఉందనే భావాన్ని కలిగి ఉంటారు (అది. వారి నియంత్రణలో లేని విషయాలు జరుగుతుంటాయి, తుఫానులు, గ్రహణాలు, తోకచుక్కలు, వాతావరణము, సంఘటనలు, మరణము మొ.). మానవశాస్త్రజ్ఞులు సమాధులలో మానవుల లాంటి వారిని కనుగొన్నారని, కాబట్టి జీవితమునకు విస్తరణ ఉందని భావించారు.

మొదటి వ్రాయబడిన సంస్కృతి Sumer (పశ్చిమ తైరు, ఎఫ్రా నదులు), ఇది క్రీ.పూ. 10,000-8,000 ప్రాంతములో వ్రాయబడింది. వారి దేవుళ్ళను చూసే కోణాలు మరియు వారితో ఉన్న సంబంధాలను తెలియజేయడానికి వారు పద్యాలు వ్రాసారు. మళ్ళీ, వారి బలహీలతలో తో పాటు మానవుల వలె ఉండినారు. వారి సాంప్రదాయాలు నోటిమాటలరూపంలో ఉందేవి, వాటిని వ్రాతరూపంలో ఉంచడానికి చాలా కాలము పట్టింది.

ఇక్కడ ఈ క్రింది వాటి నుండి సిద్ధాంతాలు అభవృద్ధి చెందాయి

1. జీవవాదంనకు
2. ఏకదేవత్వముకు
3. అత్యున్నత దేవుడు (లేక ద్వంద్వవాదం)

"ఏకదేవత్వము" (ఒకే ఒక దేవుడు, స్త్రీ సంబంధము లేని నీతిగల దేవుడు) యొక్క భావము అనేక దేవుళ్ళలో "ఉన్నత దేవుడు" లేక ఇరాయిన్ల ద్వివాద (జోరోస్ట్రియునిజమ్)లోని మంచి దేవుడు, ఇశ్రాయేలీయులకు మాత్రమే దేవుడు (అబ్రహాము క్రీ.పూ.2000) అని కాదు. ఐగుప్తులో ఒక ఒకే అరుదైన మినహాయింపు ఉంది (Amenhotep IV, ఈయన Akhenaten అని కూడా పిలువబడ్డాడు, క్రీ.పూ.1367-1350 లేక 1386-1361, వీరు సూర్యదేవుడు, ఒకే ఒక దేవుడు అయిన *Aten* ఆరాధించారు). J. Assmann, *The Mind of Egypt* (ది మైండ్ ఆఫ్ ఈజిప్ట్), పేజీలు. 216-217 చూడుము.

పా.ని.లొ ఈ అంశము అనేక వాక్యాలలో చెప్పబడింది.

1. "మా Elohim లాంటి YHWH మరొకరు లేరు," నిర్గ. 8:10; 9:14; ద్వితీ. 33:26; 1 రాజులు 8:23
2. ఆయనకు పోటీపడగలిగిన వారెవ్వరు లేరు", ద్వితీ. 4:35,39; 32:39; 1 సమూ. 2:2; 2 సమూ. 22:32; యెషయా 45:21; 44:6,8; 45:6,21
3. 'YHWH ఒక్కడే" ద్వితీ. 6:4; రోమా 3:39; 1 కొరింథీ. 8:4,6; 1 తిమోతి 2:5; యాకోబు 2:19
4. "తనలాంటి వారు ఎవ్వరూ లేరు" 2 సమూ. 7:22; యిర్మియా 10:6
5. "దేవతలలో నీవంటివాడు లేడు" కీర్త. 86:10; యెషయా 37:16
6. "నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు నా తరువాత ఏ దేవుడు నుండడు", యెషయా 43:10
7. "మరి ఏ దేవుడును లేడు నేను తప్ప ఏ దేవుడును లేడు" యెషయా 45:5,6,22
8. "ఆయనే అన్నిటికి ఆధారము" యెషయా 45:7 (చూ. ఆమోసు 3:6)
9. "ఏ దేవుడును లేడు ఆయన తప్ప ఏ దేవుడును లేడు" యెషయా 45:14,18
10. "నేనే నేను తప్ప మరి ఏ దేవుడును లేడు" యెషయా 45:21
11. "దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు" యెషయా 46:9

ఈ కీలకమైన సిద్ధాంతము కాలానుగుణ విధానాలలో బయలుపరచబడిందని ఒప్పుకోక తప్పదు. మొదటిలో ఉన్న వ్యాఖ్యలను "henotheism" లేక క్రియాశీలక ఏకదైవత్యము వలె అర్థము చేసికొనవచ్చును (ఇతర దేవుళ్ళు ఉన్నారు, అది., యెహో. 24:15; 2 రాజులు 18:21), మనకైతే ఒకే దేవుడు ఉన్నాడు, చూ. నిర్గ. 15:11; 20:2-5; ద్వితీ. 3:28; 5:7; 6:4,14; 10:17; 32:12; 1 రాజులు 8:23, కీర్త. 83:18; 86:8; 136:1-9).

ఒక ఏకవచనాన్ని (సిద్ధాంతపరమైన ఏకదైవత్యము) తెలియ జేసిన మొదటి పాఠ్యభాగాలు చాలా పురాతనమైనవి (చూ. నిర్గ. 8:19; 9:14; ద్వితీ. 4:35,39; 33:26). పూర్తి మరియు సంపూర్ణ ఆరోపణలు యెషయా 43-46వచనాలలో కనుగొనగలము (చూ. 43:11; 44:6,8; 45:7,14,18,22; 46:5,9).

అన్యదేవుళ్ళను పా.ని. ఈ కింది విధంగా తగ్గించి చూసింది

1. మానవ సృష్టి – ద్వితీ. 4:28; 2 రాజులు 19:18; కీర్త. 115:4-8; 135:15-18; యెషయా 2:8; 17:8; 37:19; 40:19; 41:7,24,29; 44:10,12; 46:6-7; యిర్మియా 10:3-5; ప్రక. 9:10
2. దయ్యాలు – ద్వితీ. 32:21; కీర్త. 106:37; యెషయా 8:19; 19:3c; 1 కొరింథీ. 10:20; ప్రక. 9:20
3. వృధా, సూన్యము – ద్వితీ. 32:21; 2 రాజులు 17:15; కీర్త. 31:6; యెషయా 2:18; 41:29; యిర్మియా 2:5; 10:8; 14:22; యిర్మియా 2:5; 8:19
4. దేవుళ్లు లేరు – ద్వితీ. 32:21; 2 దిన. 13:9; యెషయా 37:19; యిర్మియా 2:11; 5:7; 1 కొరింథీ. 8:4-5; 10:20; ప్రక. 9:20

క్రొ.ని.లోని రోమా. 3:30; 1 కొరింథీ. 8:4,6; ఎఫెసీ. 4:6; 1 తిమోతి 2:5; ఇంకా యాకోబు 2:19 వచనాలు ద్వితీ. 6:4నకు జాడగా ఉన్నాయి. మత్తయి 22:36-37; మార్కు 12:29-30; లూకా 10:27 యేసు దీనిని మొదటి ఆజ్ఞగా సూచించాడు. పా.ని. అలాగే క్రొ.ని.లు కూడా ఇతర ఆత్మలు ఉన్నాయి అని నొక్కిచెప్పుచున్నాయి (దయ్యాలు, దేవదూతలు), అయితే ఒకేఒక సృష్టికర్త/విమోచకుడైన దేవుడు (YHWH, ఆ.కా. 1:1).

బైబిలు పరమైన ఏకదేవత్యము క్రింద ఇవ్వబడిన వాటిచేత చిత్రీకరించబడింది

1. దేవుడు ఒక్కడే మరియు అసమానుడు (తర్కబేధము ఊహించబడింది, నిర్ధేశింపబడింది కాదు)
2. దేవుడు స్వకీయుడు (చూ. ఆ.కా. 1:26-27; 3:8)
3. దేవుడు నీతిమంతుడు (చూ. నిర్గ. 34:6; నెహెమ్యా 9:17; కీర్త. 103:8-10)
4. దేవుడు సహవాసము చేయుటకు (అది., #2) మానవులను తన స్వరూపములో సృజించుకొన్నాడు (ఆ.కా. 1:26-27). ఆయన రోషము కలిగిన దేవుడు (చూ. నిర్గ. 20:2-3)

క్రొ.ని. నుండి

1. దేవుని మూడు నిత్యత్వ, వ్యక్తిగత సాక్షత్కారాలు ఉన్నాయి (చూ. 8:11లోని ప్రత్యేక అంశము: త్రియేకత్వము)
2. దేవుడు యేసులో పరిపూర్ణముగా, సంపూర్తిగా బయలుపరచబడ్డాడు (చూ. యోహాను 1:1-14; కొలస్సీ. 1:15-19; హెబ్రీ. 1:2-3)
3. పతనమైన మానవాళిని విమోచించుటకు తన ఏకైక కుమారుని బలియాగము కావించుట దేవుని నిత్య ప్రణాళిగా ఉండినది (యెషయా 53; మార్కు 10:45; 2 కొరింథీ. 5:21; ఫిలిప్పీ. 2:6-11; హెబ్రీయులకు వ్రాసిన పత్రిక)

Copyright © 2014 Bible Lessons International

**40:15-17 "జనములు చేదనుండి జారు బిందువులవంటివి. . .త్రాసుమీది ధూళివంటివారు. . .దృష్టికి సమస్త జనములు లేనట్టుగానే యుండును"** ఇది దేవుని యొక్క శక్తికి (చూ.యిర్మియా. 10:10) ఒక ఉద్ఘాటనగా ఉంది, అంతేగాని జనముల పట్ల ఆయనకు శ్రద్ధాసక్తులు

లేవని కాదు. మానవ జాతినంతటిని విమోచించడానికి యెహోవా యేసును పంపాడు. అయినా, తిరుగుబాటు చేసే జనములకు ఆయన తీర్పుతీర్చుతాడు (చూ. 17:13; 29:5,7).

**బైబిలు (బాబ్ యొక్క పూర్వోహాలు)** SPECIAL TOPIC: THE BIBLE (Bob's Presuppositions)

## ప్రత్యేక అంశము: బైబిలు (బాబ్ యొక్క పూర్వోహాలు)

ఈ విషయంలో నేనెంత సూటిటా ఉండగలనో అంత సూటిగా ఉండి, నా సొంత కార్యశీల పూర్వోహాలను చెప్పడానికి ప్రయత్నిస్తాను. మనమందరము కూడా బైబిలేతర కారకాలతో ప్రభావితమై ఉంటాము. నాతో మీరు ఏకీభవించేటట్లు నేను ప్రయత్నించడం లేదు కాని వ్యక్తిగత, సాంకేతరాహిత్య బైబిలు అధ్యయనం కొరకు మరింత స్థిరమైన, పరిశీలనాత్మక పద్ధతిని ఇవ్వాలనుకొంటున్నాను. ఈ పరిశోధన పద్ధతి ఆత్మప్రేరితం కాదు కాని ఇది అభివృద్ధిచెందిన ఒక ప్రాచీన క్రైస్తవ నమూనా. ప్రాధమిక పూర్వోహాలు ఏవంటే

A. బైబిలు, పాతనిబంధన మరియు క్రొత్తనిబంధన రెండూను, ఒకే ఒక సృష్టికర్త, విమోకుడైన దేవుని నుండి వచ్చాయి (ప్రత్యేక అంశము: ఏకదేవత్వము చూడుము). వాటిని ఆయన మనకు, తన చిత్తాన్ని మనజీవితాల కొరకు మనము ఆయనను తెలిసికొని, అర్థం చేసికొనునట్లు మానవ యంత్రాంగము ద్వారా ఇచ్చాడు (చూ. 2 తిమోతి 3:15-17). ఇది ఖచ్చితంగా ఒక అధికారపూర్వకమై ఉంది.

B. బైబిలు, వ్యాఖ్యానాల వలె, తనకు తానే ముగింపు పలికేదికాదు కాని దేవునితో ఒక వ్యక్తిగత కలియిక కొరకు ఉద్దేశింపబడింది. దేవుడు స్పష్టంగా బైబిలు ద్వారా, ఇంకా మరింత స్పష్టంగా తన కుమారుడైన యేసు క్రీస్తు ద్వారా మాట్లాడాడు (హెబ్రీ. 1:1-3). లేఖనాల గురి మొత్తము క్రీస్తే. ఆయనే వాటి శిఖరాగ్ర నెరవేర్పు మరియు గురి. ఆయనే లేఖనాల యొక్క ప్రభువు (చూ. మత్తయి 5:17-48). ఆయన యందే బయలుపాటు పూర్తి మరియు ముగింపు (యోహాను 1:1-18; 1 కొరింథీ. 8:6; కొలస్సీ. 1:13-20).

C. బైబిలు ఒక సహజరీతిలో, సాంకేతేతర మానవ భాషలో వ్రాయబడింది. స్పష్టమైన, సహజార్థాలుగల పదాలు, పదబంధాలు మరియు వాక్యాలే దాని గురి. పరిశుద్ధాత్మ సత్యము యొక్క సామాన్య వాఖ్యలను ఇచ్చింది. బైబిలు గజిబజిగా ఉందని చెప్పడానికి ఇలా చెప్పడం లేదు కాని ఇందులో సంస్కృతికి సంబంధించిన భాషీయపదాలు, లేక కష్టమైన వాక్యభాగాలు, ఈ సమయానికి లేఖకుల తప్పులు తప్పులు లేవు. ఏది ఏమైనా, దాచిపెట్టబడిన లేక రహస్య అర్థాలు ఇందులో లేవు. సత్యాల మధ్యలో పరస్పర వ్యత్యాసాలు మరియు తార్కిక ఉద్రిక్తతలు ఇందులో ఉన్నప్పటికి, ఇందులో ఒకదానితో ఒకటి వ్యతిరేకించుకోనే ధోరణి (విశ్వాసము యొక్క పోలికలు) లేదు.

D. ప్రాధమికంగా బైబిలు యొక్క సందేశము విమోచనకు సంబంధించినది, ఇది మానవులందరికి ఉద్దేశింపబడింది (యోహాను 1:12; 3:16; 4:42; 1 తిమోతి 2:4; 4:10; తీతు 2:11; 2 పేతురు 3:9; 1 యోహాను 2:2; 4:10,14). ఇది ప్రత్యేకించి ఇశ్రాయేలీయులకు మాత్రము కాక లోకానికంతటికి ఇవ్వబడింది (ఆది. 3:15; 12:3; నిర్గ. 19:5-6, ప్రత్యక అంశము: యెహోవా యొక్క నిత్యవిమోచన ప్రణాళిక చూడుము). సంఘానికి మాత్రమే కాకుండా "పోగొట్టుకొనబడిన" (పతనమైన) లోకానికంతటికి ఇవ్వబడింది. ఇది కేవలం ఆత్మసంబంధమైన లేక బహూకరించబడిన మేధావులకు మాత్రమే కాక, సామాన్య, సగటు మానవాళికి ఇవ్వబడింది.

E. సరిగా అర్థం చేసికోడానికి పరిశుద్ధాత్మ ఆవశ్యకమైన మార్గదర్శి.

1. మానవ ప్రయత్నము, భక్తివిశ్వాసాలు (2 తిమోతి 2:15) మరియు ఆత్మ నడిపింపుల మధ్య సమతౌల్యత ఉండాలి (యోహాను 14:26; 16:13-14; 1 యోహాను 2:20-21,27).
2. బైబిలును వ్యాఖ్యానించడం ఒక ఆత్మవరము కావచ్చేమో (సువార్త పరిచర్య, ఇవ్వడం, లేక ప్రార్థనాల వంటివి), అయినప్పటికి ఇది ప్రతి విశ్వాసికి ఇవ్వబడిన కార్యాభారము. ఇది ఒక తలాంతు అయినప్పటికి, ఈ తలాంతును ఒకరికొకరు పంచుకొనుట చేత బైబిలు అధ్యయనంలో మనమందరము మరింత మెరుగైన పనిని చేయగలము.

3. ఇక్కడ మానవ మేధస్సుకు అందని ఆత్మసంబంధ పరిమాణము ఉంది. అసలు గ్రంధకర్తలు తరచూ వారి అవగాహనకు మించినవి ఇందులో పొందుపరచారు (భౌష్యత్తు సంఘటనలు, క్రమేపీజరగబోయే బయపాటు అంశాలు, ప్రవచనాల బహుళ నెరవేర్పులు). అసలు శ్రోతలు తరచూ దైవప్రేరిత సందేశాలు మరియు దాని సూచనలను అర్థముచేసికోలేక పోయారు. బైబిలు గ్రంధకర్తల యొక్క ప్రాధమిక సందేశాన్ని అర్థం చేసికోడానికి ఆత్మ మనలను వెలిగించాడు. ప్రతి విషయాన్ని మనం వివరంగా అర్థం చేసికోలేక పోవచ్చు, అయితే అప్పుడు ఎవరు అర్థం చేసికొంటారు? దైవలేఖనాలన్నిటికి ఆత్మ అసలైన గ్రంధకర్త.

F. ప్రతి ఆధునిక ప్రశ్నకి బైబిలు నేరు సమాధానము ఇవ్వదు. చాలా సంవత్సరాలు ఇది అస్పష్టముగా ఉండేది. అసలు చారిత్రాత్మక స్థితిగతులకు వాటినిలో కొన్ని తాళం వేయబడి ఉండేవి (ఉదా. 1 కొరింథీ. 15:29), మరి కొన్ని భాగాలు చరిత్రలో "అప్పుడే కాదు" అనేట్లు దాచిపెట్టబడి ఉండేవి (ఉదా. దాని. 12:4). బైబిలు ఒక సాదృశ్యపరమైన సత్యము, సమగ్రతగల సత్యము కాదు. ఇది విశ్వాసానికి మరియు జీవితానికి తగినంతగా సరిపోతుంది. దేవుని గురించి కాని లేక ఒక లేఖనము యొక్క ప్రత్యేక సిద్ధాంతాన్ని గురించికాని మనకు అన్నీ తెలియవు, అయితే అవసరమైనవేవో అవి మనము తెలిసికోగలము.

Copyright © 2014 Bible Lessons International

**40:16** ఈ వచనములోని విషయమేమిటంటే, చిక్కటి అరణ్యము మరియు క్రూరమృగములు నిండుగా ఉన్న ప్రదేశము కూడా (అది., లెబనాను) ఇశ్రాయేలీ నిబంధన దేవునికి బలియర్పణలు చెల్లించడానికి చాలక పోవడమే. ఇదేలాంటి విపరీతమైన చాలకపోయిన బలియర్పణలను 1 రాజులు 8:63 లో కూడా చూడవచ్చు.

**40:17**

**NASB** **"అర్థరహితము"**

**NKJV** **"నిష్ప్రయోజనము"**

**NRSV, NJB** **"సూన్యము"**

ఈ పదము, תהו (BDB 1062), ఆదికాండము 1:2 లో భూమినిరాకరంగా ఉండినది అని చెప్పినప్పుడు ఉపయోగించబడింది (చూ. యెషయా 34:11; 45:18; యిర్మీయా. 4:23). ఇది ఇంకా విగ్రహాలు లేని ఉనికికి కూడా ఉపయోగించబడింది (1 సమూ. 12:21; యెషయా 41:29; 44:9).

యెషయా ఇదే అధ్యాయంలో మానవ పరిపాలకుల నిష్ప్రయోజత కొరకు ఈ పదాన్ని ఉపయోగించాడు (అది., ఐగుప్తు, అష్షూరీయ,బబులోను, పర్షియా మరియు దేవుని ప్రజల యొక్క శత్రువులందరు). యెహోవా యొక్క శక్తి మరియు ప్రణాళిక ముందు మానవ సంస్థలు మరియు అధికారాలు పోల్చతగినవి కావు.

**NASB (సవరించబడిన) వాక్యము: 40:18-20**

**18కావున మీరు ఎవనితో దేవుని పోల్చుదురు?**
**ఏ రూపమును ఆయనకు సాటిచేయగలరు?**
**19విగ్రహమును చూడగా శిల్పి దానిని పోతపోయును**
**కంసాలి దానిని బంగారు రేకులతో పొదుగును**
**దానికి వెండి గొలుసులు చేయును**

**[20]విలువగలదానిని అర్పింపజాలని**
**నీరసుడు పుచ్చని మ్రాను ఏర్పరచుకొనును**
**కదలని విగ్రహమును స్థాపించుటకు**
**నేర్పుగల పని వాని వెదకి పిలుచుకొనును.**

**40:18-20** ఈ భాగము యెషయా 44:9-20 మరియు 46:1-7 వాక్యభాగాల వలె విగ్రహాల యొక్క నిష్ప్రయోజతో వ్యవహరిస్తున్నది.

▣ **"మీరు ఎవనితో దేవుని పోల్చుదురు"** మనము ఏకదేవత్వము (చూ. ద్వితీ. 6:4-5) అని పిలుస్తున్న యూదుల యొక్క ప్రధాన సిద్ధాంతపరమైన ఉద్ఘాటనకు ఇది ఒక వివరణగా ఉంది (చూ. చూ. 25; 46:5; నిర్గ. 8:10; 15:11; 1 సమూ. 2:2; మీకా. 7:18). 14వ. వచనములోని ప్రత్యేక అంశము చూడుము.

**40:19**

**NASB** ***"వైఖరిలు"***
**NKJV, NRSV,**
**NJB** **"పేయుట"**
**TEV** **"ఉంచుట"**
**REB** **"అమర్చుట"**
**JPSOA** **"లోహముల పనితో"**

ఈ క్రియ (BDB 864, KB 1057) రెండుసార్లు ఉపయోగింపబడి మరియు లోహాన్ని ఒక ప్రత్యేక రూపానికి మలచుటను సూచిస్తున్నది (చూ. 41:7; 46:6). NIDOTTE, వా. 2, పే. 1000 "లోహములతో చేయుట" అనేదానికి బదులు "చేయుట" అనే సహజ తర్జుమాను ప్రతిపాదిస్తున్నాయి ఎందుకంటే హెబ్రీ పర్యాయపద సమాంతరత్వము ఇలా ఉంది (అనుబంధము ఒకటి: హెబ్రీ పద్యకావ్యానికి పరిచయము చూడుము).

**40:20 "ఒక మ్రాను"** ఈ పదము (BDB 781) విగ్రహాలు తయారుచేసే ఒక రకమైన కొయ్యకు ఉపయోగింపబడింది (చూ. 44:19; 45:20; హోషయా 4:12). ప్రత్యేకించి ఇది ఒక దృఢమైన కొయ్యగా ఉంది లేనిచో త్వరగా పాడైపోతుంది!

## NASB (సవరించబడిన) వాక్యము: 40:21-26

**[21]మీకు తెలియదా? మీరు వినలేదా?**
**మొదటినుండి ఎవరును మీతో చెప్పలేదా?**
**భూమిని స్థాపించుటనుబట్టి మీరుదాని గ్రహింపలేదా?**
**[22]ఆయన భూమండలముమీద ఆసీనుడై యున్నాడు**
**దాని నివాసులు మిడతలవలె కనబడుచున్నారు**
**ఒకడు తెరను విప్పినట్లు ఆయన ఆకాశవైశాల్యమును వ్యాపింపజేసెను**
**ఒకడు గుడారము వేసినట్లు ఆయన దానిని నివాస స్థలముగా ఏర్పరచెను.**

**[23]రాజులను ఆయన లేకుండచేయును**

**భూమియొక్క న్యాయాధిపతులను మాయాస్వరూపులుగా చేయును.**

**[24]వారు నాటబడగనే విత్తబడగనే**

**వారి మొదలు భూమిలో వేరు తన్నకమునుపే**

**ఆయన వారిమీద ఊదగా వారు వాడిపోవుదురు**

**సుడిగాలి పొట్టును ఎగరగొట్టునట్లు**

**ఆయన వారిని ఎగరగొట్టును.**

**[25]నీవు ఇతనితో సమానుడవని**

**మీరు నన్నెవనికి సాటి చేయుదురు? అని పరిశుద్ధుడు అడుగుచున్నాడు.**

**[26]మీకన్నులు పైకెత్తి చూడుడి**

**వీటిని ఎవడు సృజించెను?**

**వీటి లెక్కచొప్పున వీటి సమూహములను బయలు దేరజేసి**

**వీటన్నిటికిని పేరులు పెట్టి పిలుచువాడే గదా.**

**తన అధికశక్తిచేతను తనకు కలిగియున్న బలాతిశయము చేతను**

**ఆయన యొక్కటియైనను విడిచిపెట్టడు.**

**41:21-26** ఈ చరణము సిద్ధాంతపరగా 12-17 వచనాలకు సంబంధించి ఉంది. అవి రెండూ కూడా దేవుణ్ని ఒక సృష్టికర్తగా వివరిస్తున్నాయి, తేడా అంతా పోల్చడంలో చిన్న మరియు ప్రధాన్యతలలో తేడా అంతే. ఆయనే సత్యము, అయనే నిజం, కేవలం ఆయన ఒక్కడే సజీవుడైన దేవుడు! విగ్రహాలకు ఉనికి లేదు కాని కేవలం దేవుని చిత్తాన్ని బట్టి ఉనికి ఉంది! అయితే ఆశ్చర్యమేమిటంటే, ఆయన మనలను తెలుసుకోవలనుకొంటున్నాడు, క్షమించాలనుకొంటున్నాడు, మనతో సహవాసం చేయాలనుకొంటున్నాడు! ఎంత అద్భుతమైన దేవుడు, ఎవరైనా అయనకు సమానమైనవారున్నారా?

**40:21 "మీకు తెలియదా"** 28వ. వచనములో వలె ఈ వరుస ప్రశ్నలు, యూదుల దేవుడు వారికి చేసిన పూర్వపు కార్యాలను గుర్తుచేయడానికి ఉద్దేశింపబడి ఉన్నాయి.

▣ **"భూమిని స్థాపించుటనుబట్టి"** ఈ వాక్యములో ఇది సృష్టికి మరొక సూచనగా ఉంది. ఆసక్తికరమైనదేమిటంటే, ఇదే వచనము క్రొ.ని.లో సృష్టికి పూర్వము యెహోవా కార్యాలను సూచించడానికి ఐదుసార్లు మళ్ళీ మళ్ళీ చెప్పబడింది.

1. మత్తయి 25:34 – "అప్పుడు సమస్త జనములు ఆయనయెదుట పోగు చేయబడుదురు"
2. యోహాను 17:24 – "జగత్తు పునాది వేయబడక మునుపే నీవు నన్ను ప్రేమించితివి"
3. ఎఫెసీ. 1:4 – "మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని"
4. 1 పేతురు 1:19-20 – "జగత్తు పునాది వేయబడకముందే ఆయన ముందుగా ఎరిగెను"
5. ప్రక. 13:8 (వీలుగు అంశము)
    a. "జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదు"
    b. "జగదుత్పత్తి మొదలుకొని వధింప బడియున్న గొఱ్ఱపిల్ల"

దేవుడు భౌతిక సృష్టికి పూర్వము, తరువాత కూడా పనిచేస్తూ ఉండినాడు. ఆయన మానవులందిరి విమోచన కొరకు ఆదాము, నోవహు, అబ్రహాము, యాకోబు, ఇశ్రాయేలు, మరియు క్రీస్తుల యందు చురుకుగా పనిచేశాడు (40:15 లోని ప్రత్యేక అంశము చూడుము)!

**40:22 "ఆయన భూమండలముమీద ఆసీనుడై యున్నాడు. . .తెరను. . .గుడారము"** ఇది ప్రాచీన మధ్య తూర్పుప్రాంతములోని సహజమైన అంశము (చూ. 42:5; యోబు 9:8; కీర్త. 104:2; యిర్మీయా 10:12; 51:15; జకర్యా 12:1). ఐగుప్తీయుల *Book of the Dead* (బుక్ ఆఫ్ ది డెడ్) పుస్తకంలో పరలోకము ఒక "చర్మము" వలె చెప్పబడింది. ఋగ్వేదములో ఆకాశము ఒక "సాగదీసిన జంతుచర్మము" వలె ఉంది. ఇది కేవలం భూమి మీద ఉన్న ఆకాశము యొక్క రహస్యాన్ని గురించి చెప్పడానికి ఒక సాదృశ్య విధానము (అది., ఈ భూమి యొక్క వాతావరణము). ఇది అలంకారిక భాష.

"తెర" (BDB 201) అనే పదము ఈ భావముతో ఇక్కడ మాత్రమే ఉపయోగింపబడింది. ఈ పదానికి అర్థము "నలుగగొట్టుటకు" (చూ. 40:15, "మెత్తని ధూళి"). స్పష్టంగా ఇది ఏదేని "పలుచటి" అనే దాన్ని కూడా సూచించగలదు (KB 229, అది., భూమిని కప్పుతున్న ఒక కలశము). గుర్తుంచుకోండి, వ్యాఖ్యాతలు ఈ క్రింది వాటిని చూస్తారు

1. సందర్భము
2. ప్రాచీనభాషాంతరము
3. సంబంధిత భాషలు

అయితే #1 కి ప్రాధాన్యత!

**40:25 "పరిశుద్ధుడు"** పూర్తి నోట్స్ 6:3 లో చూడుము (వా. 11A). ఈ బిరుదు యెషయాకు నాశనము వరకు ఇశ్రాయేలీయులు వినరు అని చెప్పబడిన (చూ. 6:9-11) మొదటి పిలుపుకు మరియు వారితో "కనికరముగా మాట్లాడుము" అని చెప్పబడిన రెండవ పిలుపుకు మరొక ఉద్దేశపూర్వక సంబంధముగా ఉంది. అది ఇప్పుడు వింటుంది!

**40:26 "**మీకన్నులు పైకెత్తి చూడుడి" ఇవి రెండూ కూడా *Qal* ప్రార్థనార్థకాలు. 26 a,b, వచనాల యొక్క సమాంతర వరుసలను గమనింపుము.

▣ **"వీటిని ఎవడు సృజించెను. . . పేరులు పెట్టి పిలుచువాడే గదా. . . యొక్కటియైనను విడిచిపెట్టడు"** ఇది బబులోను నక్షత్రమండల పూజలలో ఇది చాలా ముఖ్యమై ఉంది, ఇక్కడ దేవుడు ఒక ఒకే సృష్టికర్తగా, నిర్వాహకునికగా మరియు పరలోక సమూహాల యొక్క సంచాలకుడుగా వర్ణించబడ్డాడు (చూ. ఆది. 1:16; కీర్త. 8:3; యిర్మీయా. 31:35).

26వ. వచనములోని "సృష్టించబడిన" అనే పదము ఒక *Bara* అనే హెబ్రీ పదము. ఇది ఆదికాండము 1 లో దేవుని సృష్టించుటకు ఉపయోగింపబడింది. ఇది దేవుని సృష్టించడానికి తప్ప ఎప్పుడూ దేనికి కాని, ఎవరికి కాని ఉపయోగింపబడలేదు. యెషయా 40-66 లో ఇది 20 సార్లు ఉపయోగింపబడింది (చూ. 40:26,28; 41:20; 42:5; 43:1,7,15; 45:7[రెండుసార్లు],8,12,18[రెండుసార్లు]; 48:7; 54:16[రెండుసార్లు]; 57:19; 65:17,18[రెండుసార్లు]).

▣ **"వాటిలో ఒకటైనను తప్పిపోలేదు"** ఇది ఒక హెబ్రీభాషీయము, అర్థము "వాటిలో ఒకటైనను హాజరు వేసుకొనడానికి రాకుండా తప్పిపోలేదు". దేవుడు నక్షత్రాలను మరియు గ్రహాలను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు. అవి దేవుళ్ళు కావు.

**NASB (సవరించబడిన) వాక్యము: 40:27-31**

**27యాకోబూ నా మార్గము యెహోవాకు మరుగై యున్నది**
**నా న్యాయము నా దేవుని దృష్టికి కనబడలేదు అని నీవేల అనుచున్నావు?**
**ఇశ్రాయేలూ, నీవేల ఈలాగు చెప్పుచున్నావు?**
**28నీకు తెలియలేదా? నీవు వినలేదా?**
**భూదిగంతములను సృజించిన యెహోవా నిత్యుడగు దేవుడు**
**ఆయన సొమ్మసిల్లడు అలయడు**
**ఆయన జ్ఞానమును శోధించుట అసాధ్యము.**
**29సొమ్మసిల్లినవారికి బలమిచ్చువాడు ఆయనే**
**శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు ఆయనే.**
**30బాలురు సొమ్మసిల్లుదురు అలయుదురు**
**యౌవ్వనస్థులు తప్పక తొట్రిల్లుదురు**
**31యెహోవాకొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు**
**వారు పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు**
**అలయక పరుగెత్తుదురు**
**సొమ్మసిల్లక నడిచిపోవుదురు.**

**40:27 "నా మార్గము యెహోవాకు మరుగై యున్నది**
**నా న్యాయము నా దేవుని దృష్టికి కనబడలేదు"** యూదులు (అది., ఓ యాకోబూ. . .ఓ ఇశ్రాయేలూ") యెహోవా వారిని విడిచిపెట్టేసినట్లు భావించారు (చూ. 49:14). కొంతకాలము యెహోవా తన ముఖమును వారివైపు నుండి త్రిప్పుకొన్నాడు (చూ. 1:15; 8:17; 54:8; రోమీయులకు 9-11).

**40:28** దేవునికి ఇవ్వబడిన పేర్లు చూడుము.

1. నిత్యుడైన దేవుడు - ఆది. 21:33 మరియు నిర్గ. 15:18; ద్వితీ. 32:40; కీర్త. 90:2; యిర్మియా 10:10 గమనించండి.
2. ప్రభువు – యెహోవా (40:3 లోని ప్రత్యేక అంశము చూడుము)
3. సృష్టికర్త – (40వ. అధ్యాయం యొక్క ప్రధాన అంశము ఇది)
4. అలాగే 25వ. వచనములో "పరిశుద్ధుడు" అనికూడా పిలువబడ్డాడు

వాగ్దాన దేవుడు ఇప్పుడు మళ్ళీ ప్రత్యక్షమైన దేవుడుగా ఉన్నాడు!

▣ **"సొమ్మసిల్లడు అలయడు"** ఇది "ఆయన తన ఓరిమిని కోల్పోడు" అనే అర్థాన్నిచ్చే ఒక హెబ్రీ భాషీయపదము.

ఇది 28-31 వచనాలలోని "అలసట," "సొమ్మసిల్లుట" అనే పదాలకు సంబంధించిన పదవిన్యాసమై ఉంది.

1. 28వ. వ – సొమ్మసిల్లుట, BDB 419, KB 421
   అలయుట, BDB 388, KB 386
2. 30వ. వ – సొమ్మసిల్లుట, BDB 419, KB 421

అలయుట, BDB 388, KB 386

3. 30వ. వ – తడబడుట, ద్వార్థత్వపదము మరియు అసంపూర్ణమైన క్రియ (BDB 505, KB 502)
4. 31వ. వ – అలయుట, BDB 388, KB 386

సొమ్మసిల్లుట, BDB 419, KB 421

ఆయన కొరకు కనిపెట్టుకొని, ఆయన మీద నమ్మకము ఉంచువారికి యెహోవా శక్తి మరియు స్థిరత్వాన్ని ఇస్తాడు! యెహోవా యొక్క గొప్పతనము ఏమిటంటే తన ప్రజలను ఆయన మార్చుతాడు (చూ. 29-31 వ. వచనము). వాళ్ళు సమర్థులు ఎందుకంటే ఆయన సమర్థుడు!

▣

**NASB** **"అతిగూఢమైన"**
**NKJV** **"ఆయన అవగాహనను అర్థము చేసికొనలేము"**
**NRSV** **"కనుగొనలేనిది"**
**NJB** **"అంతుచిక్కనిది"**

హెబ్రీ పదము (BDB 350) నకు ప్రధాన అర్థము వెతుకుటకు. ఇక్కడ ఇది వ్యతిరేకముగా ఉంది (చూ. యోబు 5:9; 9:10; 36:26; కీర్త. 145:3). రోమా 11:33 లో పౌలు ఇదే సత్యాన్ని తెలుపుతున్నాడు మరియు ఆయన యెషయా 40:13-14 ను ఉదహరించాడు.

దేవుడు ఆధీనపరచుకొని ఉన్నాడు! ఆయన మార్గములు యధార్థములు మరియు ఆలోచింపతగినవి. ఇక్కడ ఆశ్చర్యాలకు తావులేదు, తప్పులు లేవు! ఆయన మనలను ప్రేమిస్తున్నాడు, ఆయన మన కొరకు ఉన్నాడు (చూ. 29-31 వచనాలు)!

**40:29 "సొమ్మసిల్లినవారికి బలమిచ్చువాడు"** ఆయన శిక్షించినవారియ యెహోవా ఓదార్పునిస్తాడు (చూ. 41:10; కీర్త. 107:9; యిర్మియా 31:25). ఇది మత్తయి 11:28-30 లో యేసు చెప్పిన మాట "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జను లారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగ జేతును" అనేదానికి సమానముగా ఉంది.

**40:30 "బాలురు సొమ్మసిల్లుదురు"** ఇది మిలటరీకి ఎన్నుకొనబడిన యౌవ్వనస్తులను సూచిస్తున్నది.

▣ **"తప్పక తొట్రిల్లుదురు"** ఇది ఒక *Qal* ధ్వార్థక సంపూర్ణము మరియు ఒక *Niphal* అసంపూర్ణముగా ఉంది, ఒకే మూలపదము నుండి వచ్చింది (BDB 505, KB 502), ఇది విషయాన్ని తీవ్రతరము చేస్తున్నది.

**40:31 "ఎదురుచూచు వారు"** ఇది ఆపేక్షగా ఎదురుచూసే దానిని గురించి మాట్లాడుతున్న ఒక హెబ్రీ పదము (BDB 875, KB 1082). ఇది పంట కొరకు వ్యవసాయదారుడు ఎదురుచూచుటకు ఉపయోగింపబడేది (చూ. యెషయా 5:4,7). దొంగదెబ్బ కొట్టడానికి దొంగలు వేచి ఉండడానికి ఇది ఉపయోగింపబడింది (చూ. కీర్త. 56:6; 119:95). దేవుని ప్రజలు ఆయన కొరకు ఎదురుచూస్తుంటారు (చూ. 8:17; 25:9; 30:18; 33:2).

▣ **"నూతన బలమును పొందుదురు"** ఈ క్రియ (BDB 322, KB 321, *Hiphil* అసంపూర్ణము) కు అర్థము

1. మార్పిడిచేసి కొనుటకు – లేవీ. 27:10
2. మార్చుకొనుటకు – ఆది. 31:7,41; 35:2

3. జయించుటకు కారణమైన – యెషయా 40:31

▣ **"పక్షిరాజువలె"** Jewish Study Bible (పే. 864) గ్రద్దలు క్షీణించినప్పుడు అవి మళ్ళీ క్రొత్త బాలాన్ని పుంజుకొంటాయి అనే నమ్మకము ఉండేదని తెలియజేస్తున్నది (చూ. కీర్త. 103:5).

# యెషయా 41

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఇశ్రాయేలు ప్రోత్సహింపబడిరి | ఇశ్రాయేలు దేవుని సహాయానికి హామీ ఇవ్వబడిరి | అన్యులకు పరీక్ష | ఇశ్రాయేలుకు దేవుని భరోసా | కోరషు, యెహోవా యొక్క పనిముట్టు |
| 41:1-4<br>(1-4) | 41:1<br>(1) | 41:4<br>(1) | 41:1<br>(1) | 41:1-7<br>(1-7) |
| | 41:2-4<br>(2-4) | 41:2-10<br>(2-10) | 41:2-4<br>(2-4) | |
| 41:5-16<br>(5-16) | 41:5-7<br>(5-7) | | 41:5-7<br>(5-7) | ఇశ్రాయేలు, యెహోవా చేత ఎన్నుకొనబడి, కాపాడబడిన వారు |
| | 41:8-10<br>(8-10) | | 41:8-10<br>(8-10) | 41:8-20<br>(8-20) |
| | 41:11-13<br>(11-13) | 41:11-13<br>(11-13) | 41:11-13<br>(11-13) | |
| | 41:14-16<br>(14-16) | 41:14-16<br>(14-16) | 41:14-16<br>(14-16) | |
| 41:17-20<br>(17-20) | 41:17-20<br>(17-20) | 41:17-20<br>(17-20) | 41:17-20<br>(17-20) | |
| | విగ్రహాల నిష్ప్రయోజత | | అబద్ధదేవుళ్ళకు ప్రభువు యొక్క సవాలు | విగ్రహాల నిష్ప్రయోజత |
| 41:21-24<br>(21-24) | 41:21-24<br>(21-24) | 41:21-24<br>(21-24) | 41:21-24<br>(21-24) | 41:21-29<br>(21-29) |
| 41:25-29<br>(25-29) | 41:25-29<br>(25-29) | 41:25-29<br>(25-29) | 41:25-29<br>(25-29) | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని  అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు.  మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి.  వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు.  విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చి చూడు. *పేరాగ్రాఫ్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్,

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఈ అధ్యాయంలో యెహోవా బబులోను నుండి సారవంతమైన మైదానాన్ని స్వాధీనము చేసికొనమని కోరేషు II ను పిలచుట ద్వారా తన శక్తి మరియు సర్వశక్తిమంతాన్ని వెల్లడి చేస్తున్నాడు (పర్షియా, చూ. 2,25). ఈ పరిపాలన పరిపాలనాపద్ధతి ఈ కింది వాటిని తెలియజేస్తున్నది
   1. తన ప్రజల విమోచన కొరకు యెహోవా యొక్క ప్రణాళికలు (అది., నిర్గమము నుండి తిరిగి వచ్చుట)
   2. వినని, చూడని, మరియు పనిచేయని ప్రజల విగ్రహముల మీదికి యెహోవా యొక్క శిక్షావిధి

B. 41వ. అధ్యాయానికి అనేక విస్తృతమైన ఆదేశాలు ఉన్నాయి, అవి సాహిత్య అలంకారములుగా ఉపయోగించబడ్డాయి.
   1. అవి "ద్వీపముల" కు ఉద్దేశించబడ్డాయి, 1వ. వచనము
      a. "నా మాట వినుడి" - BDB 361, KB 357, *Hiphil* ప్రార్థనార్థకము
      b. ప్రజలు నూతన బలము పొందుదురు గాక" - BDB 322, KB 321, *Hiphil* ప్రార్థనార్థకము ఒక జస్సివు భావముతో ఉపయోగింపబడింది.
      c. "వారు ముందురావాలి - BDB 620, KB 670, *Qal* అసంపూర్ణము ఒక జస్సివు వలె ఉపయోగింపబడింది
      d. "వారు మాటలాడవలెను" - BDB 180, KB 210, *Piel* అసంపూర్ణము ఒక జస్సివు వలె ఉపయోగింపబడింది
      e. "వ్యాజ్యెము తీర్చుకొనుటకు మనము కూడుకొందము రండి" - BDB 897, KB 1132, *Qal* ఉద్బోదకము
   2. "తూర్పు నుండి ఒకనిని" ఉద్దేశింపబడింది (అది., కూరషు II), 2వ. వచనము - BDB 921, KB 1190, *Hiphil* జస్సివు
   3. ద్వీపములు ఒకదానితో ఒకటి మాట్లాడుతాయి, "బలంగా ఉండుడి" - BDB 304, KB 302, *Qal* ప్రార్థానార్థకము
   4. యెహోవా తన ప్రజలతో మాట్లాడుతున్నాడు
      a. "భయపడకుడి" - BDB 431, KB 432, *Qal* అసంపూర్ణము ఒక జస్సివు భావంతో ఉపయోగింపబడింది (అలాగే 13, 14 వచనాలలోని నోట్ గమనించండి)
      b. మీ గురించి ఆతృతగా చూడకండి" - BDB 1043, KB 1609, *Hithpael* జస్సివు

5. యెహోవా మరియు పరలోక పరివారలు) ఒక న్యాయాధిపతివలె విగ్రహాలను న్యాయస్థానమునకు పిలుచుచున్నాడు (21-24 వచనాలు)
    a. మీ వివాదములను తీసికొని రండి" - BDB 897, KB 1132, *Piel* ప్రార్థనార్థకము
    b. మీ బలమైన వ్యాజ్యెములను తీసికొని రండి" - BDB 620, KB 670, *Hiphil* ప్రార్థనార్థకము
    c. వారు ముందుకు తీసికొనిరావాలి" - BDB 620, KB 670, *Hipil* అసంపూర్ణ క్రియ ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
    d. "వారు మనకు తెలియజేయవలెను" BDB 616, KB 665, *Hiphil* అసంపూర్ణ క్రియ ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
    e. "మునుపటి సంగతలను గురించి అవి ఏవో ప్రకటించు" BDB 616, KB 665, *Hiphil* ప్రార్థనార్థకము
    f. "వాటిని మనము పరగణించునట్లు" BDB 962, KB 1321, *Qal* ఉద్బోధకము
    g. "వారు ఏమి చెపుతారో మనము తెలుసుకోవాలి" - BDB 393, KB 390, *Qal* ఉద్బోధకము
    h. "ఏమి వస్తుందో మాకు తెలియజేయండి" - BDB 1033, KB 1570, *Hiphil* ప్రార్థనార్థకము
    i. "రాబోవు విషయాలను ప్రకటించుము" - BDB 616, KB 665, *Hiphil* ప్రార్థనార్థకము
    j. "మీరు దేవుళ్ళని మేము తెలుసుకొనునట్లు" - BDB 393, KB 390, *Qal* ఉద్బోధకము
    k. "మంచి చేయుము" - BDB 405, KB 408, *Hiphil* అసంపూర్ణము ఒక జస్సీవు వలె ఉపయోగింపబడింది
    l. "చెడు చేయుము" - BDB 949, KB 1269, *Hiphil* అసంపూర్ణము ఒక జస్సీవు వలె ఉపయోగింపబడింది
    m. "మన గురించి మనము ఆత్రుతగా చూచుకొనునట్లు" - BDB 1043, KB 1609, *Hithpael* ఉద్బోధకము
    n. "మరియు ఒకటిగా భయపడుదము" - BDB 431, KB 432 (లేక BDB 906, KB 1157, *Qal* ఉద్బోధకము), *Qal* జస్సీవు
6. 25-29 వచనాలలో యెహోవా విగ్రహాల మీద తన తీర్పును ఇస్తున్నాడు
    a. "దీనిని ఎవరు ప్రకటించాడు" - BDB 393, KB 390, *Qal* ఉద్బోధకము
    b. "ఆయన మంచివాడు' అని మనము చెప్పునట్లు?" BDB 55, KB 65, *Qal* అసంపూర్ణము కాని ఒక ఉద్బోధక భావముతో ఉంది.
    c. "నేను చూసినప్పుడు, ఎవరురూ లేరు" - BDB 906, KB 1157, *Qal* జస్సీవు

C. ఇక్కడ అన్యుజనులు లెక్కఅప్పచెప్పడానికి పిలువబడిన ఒక సాదృశ్యపరమైన తీర్పు ఉంది (1,21 వచనము) ఎందుకంటే వారు యెహోవా యొక్క సన్నిధి, శక్తి మరియు కాపుదల ఎదుట పశ్చాత్తాపానికి బదులు క్రొత్త విగ్రహాలను చేసికొన్నారు.

D. "నేను" అనే పదము ఎన్నిసార్లు ఉపయోగింపబడిందో గమనించండి. యెహోవా కార్యము చేయడానికి సిద్ధపడ్డాడు. ఇది యెహె. 36:27-28 కి సమానముగా ఉంది.

E. ప్రవాసము నుండి ఒక క్రొత్త నిర్గమము యెషయా 35 లో ఉన్నట్లు, వ్యవసాయమునకు సంబంధించిన పదజాలాలతో వివరించబడింది. ద్వితీయోపదేశ కాండము 27-29 లోని వాగ్దానాలు ఇప్పుడు నిజమైనాయి.

F. యెహోవా యొక్క కనకరము మరియు శక్తిని ద్వారా ఇశ్రాయేలీయులు నిబంధన హోదాకు మళ్ళీ పునరుద్ధరించబడ్డారు.

**NASB (సవరించబడిన) వాక్యము: 41:1-4**

**1దీ్వపములారా, నాయెదుట మౌనముగా నుండుడి**
**జనములారా, నూతనబలము పొందుడి.**
**వారు నా సన్నిధికి వచ్చి మాటలాడవలెను**
**వ్యాజ్యెము తీర్చుకొనుటకు మనము కూడుకొందము రండి.**
**2తన ప్రవర్తన అంతటిలో నీతిని జరిగించువానిని**
**తూర్పు నుండి రేపి పిలిచినవాడెవడు?**
**ఆయన అతనికి జనములను అప్పగించుచున్నాడు**
**రాజులను లోపరచుచున్నాడు**
**ధూళివలెవారిని అతని ఖడ్గమునకు అప్పగించుచున్నాడు**
**ఎగిరిపోవు పొట్టువలె అతని వింటికి వారిని అప్పగించు చున్నాడు.**
**3అతడు వారిని తరుముచున్నాడు**
**తాను ఇంతకుముందు వెళ్ళనిత్రోవనే సురక్షితముగ దాటిపోవుచున్నాడు.**
**4ఎవడు దీని నాలోచించి జరిగించెను?**
**ఆదినుండి మానవ వంశములను పిలిచినవాడనైన యెహోవానగు నేనే**
**నేను మొదటివాడను కడవరివారితోను ఉండువాడను.**

41:1 1వ. వచనము పా.ని. యందు పలుమార్లు ఉపయోగింపబడుతున్న ఒక సాహిత్య సాంకేతికము (అది., న్యాయస్థాన దృశ్యము, చూ. 1:18-20; 43:26; 50:8; హోషియా 4; మీకా 6; అనుబంధము రెండు చూడుము). యెహోవా అన్యజనులను తీసికొని వస్తాడు, 21వ. వచనములో తన న్యాయపీఠము యెదుటకు వారి విగ్రహాలను తీసికొని వస్తాడు.

▣

**NASB, NKJV,**

**NRSV** **"ద్వీపములు"**

**TEV** **"సుదూర ప్రాంతాలు"**

**NJB, REB** **"కోస్తా మరియు దీవులు"**

ఈ పదానికి (BDB 15) అర్థము "కోస్తా" లేక "ప్రాంతము". యెషయా దీనిని తరచూ మధ్యధరా ప్రాంతములోని అన్యదేశాలను ఉద్దేశించడానికి ఉపయోగించాడు (చూ. 11:11; 24:15; 40:1,5; 41:1; 42:4,10,12; 49:1; 51:5; 59:18; 60:9; 66:19).

ఇది "జనులు" కు సమాంతరము (BDB 522, చూ. 49:1). చూడడానికి ఏదోము దేశము "తిరుగుబాటుచేయు దేశాలు" కు సాదృశ్యముగా ఉపయోగింపబడినట్లుంది (అది., 34:5-17; 63:1-6; యిర్మియా 49:7-22; విలా. 4:21-22; యెహె. 25:12-14; 35:1-15;

ఓబద్యా, మలాకీ. 1:2-4). యెషయాలో ఈ పదము తరచూ ఫిలిష్తియా మరయు ఫొలేషియా వలె, అన్యదేశాలకు చెప్పబడింది (చూ. 23:2-6).

▣ **"మౌనముగా ఉండుడి"** ఇది కోర్టు దృశ్యానికి సంబంధించిన మరొక పదము (చూ. హబ. 2:20; జకర్యా 2:13). యెహోవా యెదుట మరియు ఆయన శక్తి ముందర చెప్పడానికి ఏమీ ఉండుదు.

▣ "నూతన బలము పొందుడి" ఇదే క్రియ (BDB 322, KB 321, *Hiphil* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది. 40:31లో దేవుని యొక్క ప్రజల కొరకు ఉపయోగింపబడి ఇప్పుడు "అన్యజనుల" (అది., అన్యజనులు) కొరకు ఉపయోగింపబడడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.

▣ **"కూడుకొందము రండి"** ఈ క్రియ, "సన్నిధికి వచ్చి" (BDB 620, KB 670, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది) బలియర్పణ మరియు ఆరాదనా సమయంలో యాజకులు యెహోవా యొద్దకు పోవడము కొరకు ఉపయోగింపబడింది, కాని ఇక్కడ ఇది ప్రతివాదము కొరకు న్యాయాధిపతిని కలవడాన్ని కొరకు ఉపయోగింపబడుతున్నది (చూ. 34:1; 48:16).

41:2 **"తూర్పు నుండి"** ఇది కోరేషు II ను సూచిస్తున్నది (చూ. "ఉత్తరము నుండి ఒకడు," 25వ. వచనము). ఆయన యెషయా 44:28; 45:1 వచనాలలో ప్రత్యేకించి పేరుపెట్టి పిలువబడ్డాడు. కోరేషు II

1. క్రీ. పూ. 558 లో ఆన్షానుకు రాజు అయ్యాడు
2. క్రీ. పూ. 550 లో మిద్యానును స్వాధీనము చేసికొన్నాడు
3. క్రీ. పూ. 546 లో లిదియాను ఆధీనపరచుకొన్నాడు
4. క్రీ. 539 లో బబులోనును ఆధీనపరచుకొన్నాడు
5. క్రీ. పూ. 538 లో అష్షూరు మరియు బబులోను చేత బహిష్కరణకు గురియైన ప్రజలందరూ, యూదులతో సహా వారి వారి సొంత ప్రదేశాలకు వెళ్ళవచ్చునని శాసనము జారీ చేశాడు.

▣ **"నీతిని జరిగించువానిని. . . పిలిచినవాడెవడు"** JPSOA దీనిని 1 మరియు 2 వచనాల ఆలోచనను ఒక్కటిచేసి తర్జుమా చేసింది, "తూర్పు నుండి జయించువానిని రప్పించినవాడు".

Jewish Study Bible (864) చల్దీయుల యొక్క ఉర్ నుండి అబ్రహామును యెహోవా పిలిచినట్లు తర్గమ్ తర్జుమాచేసందని ప్రస్తావించుచున్నది. 2వ. వచనములోని సైనికుల భాగము అపుడైతే ఆదికాండము 14 లోని అబ్రహాము రాజులలను ఓడించినదానినిన సూచించవచ్చు.

▣ **"తన పాదముల వద్దకు"** నిబంధన యొక్క మందసము యెహోవా యొక్క పాదపీఠముగా చూడబడుతున్నదనే విషయాన్ని గుర్తించుకోవాలి కాబట్టి, ఆయనే సన్నిధి ఉంది. ఇది ఒక మానవీకరణము యొక్క పదజాలము.

## ప్రత్యేక అంశము :దేవుడు మానవునిగా చిత్రీకరించబడుట )మానవావతార భాష( GOD DESCRIBED AS A HUMAN (ANTHROPOMORPHIC LANGUAGE)

**ప్రత్యేక అంశము :దేవుడు మానవునిగా చిత్రీకరించబడుట )మానవావతార భాష(**

I. పా.ని.లో ఈ రకమైన భాష అతి సహజము )కొన్ని ఉదాహరణలు(

A. భౌతిక శరీర భాగాలు

1. కళ్ళు – 1:4,31; 6:8; నిర్గ. 33:17; సంఖ్యా. 14:14; ద్వితీ. 11:12; జకర్యా 4:10
2. చేతులు – నిర్గ. 15:17; సంఖ్యా. 11:23; ద్వితీ. 2:15
3. బాహువు – నిర్గ. 6:6; 15:16; సంఖ్యా. 11:23; ద్వితీ. 4:34; 5:15
4. చెవులు – సంఖ్యా. 11:18; 1 సమూ. 8:21; 2 రాజులు 19:16; కీర్త. 5:1; 10:17; 18:6
5. ముఖము – నిర్గ. 32:30; 33:11; సంఖ్యా. 6:25; ద్వితీ. 34:10; కీర్త. 114:7
6. వేళ్లు – నిర్త. 819; 31:18; ద్వితీ. 9:10; కీర్త. 8:3
7. స్వరము – ఆది. 3:8,10; నిర్త. 15:26; 19:19; ద్వితీ. 26:17; 27:10
8. పాదములు – నిర్గ. 24:10; యెహెజ్కేలు 43:7
9. మానవ రూపము – నిర్గ. 24: 9-11; కీర్త. 47; యెషయా 6:1; యెహెజ్కేలు 1:26
10. ప్రభువు యొక్క దేవదూత – ఆది. 16:7-13; 22:11-15; 31:11,13; 48:15-16; నిర్గ. 3:4,13-21; 14:19; న్యాయా. 2:1; 6:22-23; 13:3-22

B. భౌతిక కార్యాలు

1. సృష్టి యొక్క యాంత్రీకరణ కొరకు మాట్లాడుట – ఆ.కా. 1:3,6,9,11,14,20,24,26
2. ఏదేను వనములో నడుచుట (నడినట్లు అనిపించుట) – ఆ.కా. 3:8; 18:33; హబ. 3:15
3. నోవాహు ఓడ తలుపు మూయుట – ఆ.కా. 7:16
4. బలుల వాసన చూచుట – ఆ.కా. 8:21; లేవీ. 26:31; ఆమోసు 5:21
5. క్రిందకు దిగి వచ్చుట – ఆ.కా. 11:5; 18:21; నిర్గ. 3:8; 19:11,18,20)
6. మోషేను పాతిపెట్టుట – ద్వితీ. 34:6

C. మానవ ఉద్రేకాలు )కొన్ని ఉదాహరణలు(

1. బాధపడుట/పశ్చాత్తాపపడుట – ఆ.కా. 6:6,7; నిర్గ. 32:14; న్యాయా. 2:18; 1 సమూ. 15:29,35; ఆమోసు 7:3,6
2. కోపము – నిర్గ. 4:14; 15:7; సంఖ్యా. 11:10; 12:9; 22:22; 25:3,4; 32:10,13,14; ద్వితీ. 6:5; 7:4; 29:20
3. అసూయ – నిర్గ. 20:5; 34:14; ద్వితీ. 4:24; 5:9; 6:15; 32:16,21; యెహోషువా 24:19
4. అసహ్యించుకొనుట/ఏవగించుకొనుట – లేవీ. 20:23; 26:30; ద్వితీ. 32:19

D. కుటుంబ పదజాలము )కొన్ని ఉదాహరణలు(

1. తండ్రి

a. ఇశ్రాయేలీయుల యొక్క – నిర్గ. 4:22; ద్వితీ. 14:1; యెషయా 1:2; 63:16; 64:8; యిర్మయా

31:9; హోషియా 11:1

b. రాజుల యొక్క – 2 సమూ. 7:11-16; కీర్త. 2:7

c. తండ్రిలా వ్యవహరించి సాదృశ్యాలు – ద్వితీ. 1:31; 8:5; 32:6-14; కీర్త. 27:10; సామె. 3:12; యిర్మియా 3:4,22; 31:20; హోషియా 11:1-4; మలాకీ. 3:17

2. తల్లితండ్రి – హోషియా 11:1-4
3. తల్లి – కీర్త. 27:10; యెషయా 49:15; 66:9-13 (పాలిచ్చు తల్లి వలె)
4. నమ్మకమైన యువ ప్రేమికుడు – హోషియా 1-3

II. ఈ విధమైన భాషను వాడడానికి కారణాలు

A. మానవాళికి తనను తాను బయలుపరుచుకోవడము దేవునికి అవసరమై ఉంది. సర్వవ్యాప్తముగా దేవుడు ఒక మానవ రూపమెత్తిన పురుషుడు అని చెప్పడానికి కారణము దేవుడు ఆత్మయై ఉన్నాడు!

B. పతనమైన మానవాళికి తనను తాను బయలుపరుచుకోవడానికి మానవ జీవితములోని ముఖ్యముగా ఉన్న అర్థవంతమైన దృక్పధాలను తీసికొంటాడు (తండ్రి, తల్లి, ప్రేమికుడు)

C. అవసరమైన సమయాలలో (ఆ.కా. 3:8), దేవుడు కేవలము భౌతిక శరీరానికి పరిమితమవ్వడానికి ఇష్టపడడు (చూ. నిర్గమకాండము 20; ద్వితీయోపదేశకాండము 5)

D. ఉన్నతమైన మానవావతారము యేసు అవతారము! దేవుడు బౌతికంగా, తాకడానికి వీలుగా మారాడు (చూ. 1 యోహాను 1:1-3). డేవుని సందేశము దేవుని వాక్యముగా మారింది (చూ. యోహాను 1:1-18).

III. మంచి క్లుప్త తర్కణ కొరకు G. B. Caird, *The Language and Imagery of the Bible* (ది లాంగ్వేజ్ అండ్ ఇమాజరీ ఆఫ్ ది బైబిల్), 10వ. అధ్యాయం, *The International Standard Bible Encyclopaedia* (ది ఇంటర్నేషనల్ స్టాండర్డ్ బైబిల్ ఎన్సైక్లోపీడియా), పేజీలు. 152-154 చూడుము.

Copyright © 2014 Bible Lessons International

▣ **"ఆయన"** కోరేషు II కు యెహోవా చేసిన అన్ని కార్యాలను గమనించండి.

1. తూర్పునుండి రేపాడు
2. నీతియందు పిలిచాడు
3. ఆయనకు జనములను అప్పగించాడు
4. రాజులను ఈ కింది వలె లోబరిచాడు
   a. దూళివలె
   b. పొట్టువలె

3వ. వచనము ఆయన విజయాల యొక్క పరంపరలను వివరిస్తున్నది. 4వ. వచనము తన ప్రజల విమోచన మరియు పునరుద్ధరణైన తన సొంత ఉద్దేశము కొరకు విజయాలను చూకూర్చిన ప్రభువు గురించి వివరిస్తున్నది.

▣

**NASB** **"లోబరుచుకొను"**

| | |
|---|---|
| **NKJV** | **"పైన పరిపాలించు"** |
| **NRSV, JPSOA** | **"అణగద్రొక్కు"** |
| **TEV** | **"విజయము"** |
| **NJB** | **"ఆధీనత"** |
| **REB** | **"పైకి విసరివేయు"** |

ఇది అరుదైన క్రియాపదము (BDB 921, KB 1190, *Hiphil* జస్సీవు) కావడమే వచ్చిన సమస్య. ఇది సందర్భానికి సరిపోవడం లేదు, కాబట్టి అనేక ఎన్నికలు ఉన్నాయి. క్రియ సరిగ్గా కోరేషును సూచిస్తున్నది.

**41:3**

| | |
|---|---|
| **NASB** | **"తన కాళ్ళతో దాటిపోతున్నాడు"** |
| **NJV** | **"ఆయన తన కాళ్ళతో వెళ్ళలేదు"** |
| **NRSV, NJB** | **"తన కాళ్ళతో ఆయన దారిని బహుఅరుదుగా తాకుతున్నాడు"** |
| **REB** | **"బాటసారులందరికంటె ఎక్కువ వేగముగా"** |
| **JPSOA** | **"ఆయన కాళ్ళమీద ఎలాంటి బేడీలు లేవు"** |

హెబ్రీ స్పష్టంగా లేదు. ప్రాచీన భాషాంతరాలు దీనిని అర్థం చేసికొనలేదు.

1. LXX – "తన పాదముల దారి సమాధానముగా సాగాలి"
2. Peshitta – "ఆయన ఆ మార్గమును నడకతో దాటిపోలేదు"
3. DSS – "వారు తన పాదముల దారిని వారు వివేచించలేదు"

అనేక ఆధునిక ఇంగ్లీషు తర్జుమాలు దీనిని వేగానికి ఒక సాదృశ్యము వలె చూస్తున్నాయి. ఏది ఏమైనా, JPSOA "దారి" అనే పదాన్ని ఒక పాత అరామియ మూలము నుండి తీసికొని "బేడీ" గా తర్జుమా చేసింది. ఇది ఒక క్రొత్త సరిహద్దును సూచించవచ్చు (NET Bible).

**41:4 "ఆదినుండి మానవ వంశములను పిలిచినవాడనైన"** దేవుని ఆధీనములో చరిత్ర మరియు కాలము ఉందని చెపుతున్న భాషీయపదం ఇది (చూ. 40:21; 41:26; 44:7; 45:21). యెహోవా అబ్రహాము పిలుపును, తన వంశాన్ని, సృష్టిని ఆయన ఉద్దేశ దిశగా నడిపించుచున్నాడు. బైబిలు యొక్క ఆత్మప్రేరణకు పా.ని. లోని ముందుగా తెలియజేస్తున్న ప్రవచనము ఒక బలమైన ఋజువు!

▣ **"యెహోవానగు నేనే నేను మొదటివాడను కడవరివారితోను ఉండువాడను"** ఇక్కడ దేవుని గురించి వర్ణించడానికి అనేక హెబ్రీ పదాలు మరియు వాటి రూపకాలు ఉపయోగింపబడ్డాయి.

1. "యెహోవా" అనేది హెబ్రీ క్రియ "ఉన్నవాడను" అనే దాని నుండి వచ్చింది (చూ. నిర్గ. 3:14; 40:3 లోని ప్రత్యేక అంశము చూడుము
2. "మొదటి వాడను కడపటి వాడను" (చూ. యెషయా 44:6)
3. "నేనే నేను" అనేది "యెహోవా" ను ప్రతిబింబిస్తున్నది (చూ. యెషయా 43:10; 46:4; యోహాను 8:57-58; 13:9)

సామూహికంగా, ఈ పదాలు చూడడానికి కేవలం దేవుడు మాత్రమే సజీవుడు, నిత్యము జీవిస్తున్న దేవుడుగా ఉన్నాడని ప్రతిబింబిస్తున్నది (40:14 లోని ప్రత్యేక అంశము: ఏకదేవత్వము చూడుము). ఇవి ప్రక. 1:8,17; 22:13 లోని యెహోవా యొక్క మెస్సయ యేసు కొరకు ఉపయోగింపబడినది.

**NASB (సవరించబడిన) వాక్యము: 41:5-16**

5ద్వీపములు చూచి దిగులుపడుచున్నవి
భూదిగంతములు వణకుచున్నవి
జనులు వచ్చి చేరుచున్నారు
6వారు ఒకనికొకడు సహాయము చేసికొందురు
ధైర్యము వహించుమని యొకనితో ఒకడు చెప్పు కొందురు.
7అతుకుటనుగూర్చి అది బాగుగా ఉన్నదని చెప్పి
శిల్పి కంసాలిని ప్రోత్సాహపరచును సుత్తెతో నునుపుచేయువాడు
దాగలి మీద కొట్టు వానిని ప్రోత్సాహపరచును
విగ్రహము కదలకుండ పనివాడు మేకులతో దాని బిగించును.
8నా సేవకుడవైన ఇశ్రాయేలూ,
నేనేర్పరచుకొనిన యాకోబూ,
నా స్నేహితుడైన అబ్రాహాము సంతానమా,
9భూదిగంతములనుండి నేను పట్టుకొని
దాని కొనల నుండి పిలుచుకొనినవాడా,
10నీవు నా దాసుడవనియు నేను నిన్ను ఉపేక్షింపక
యేర్పరచుకొంటిననియు నేను నీతో చెప్పియున్నాను
నీకు తోడైయున్నాను భయపడకుము
నేను నీ దేవుడనై యున్నాను దిగులుపడకుము
నేను నిన్ను బలపరతును నీకు సహాయము చేయువాడను నేనే
నీతియను నా దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొం దును.
11నీమీద కోపపడినవారందరు సిగ్గుపడి విస్మయ మొందె దరు
నీతో వాదించువారు మాయమై నశించిపోవుదురు
12నీతో కలహించువారిని నీవు వెదకుదువు
గాని వారిని కనుగొనలేకపోవుదువు
నీతో యుద్ధము చేయువారు మాయమై పోవుదురు అభావులగుదురు.
13నీ దేవుడనైన యెహోవానగు నేనుభయపడకుము
నేను నీకు సహాయము చేసెదనని చెప్పుచు నీ కుడిచేతిని పట్టుకొనుచున్నాను.
14పురుగువంటి యాకోబూ, స్వల్పజనమగు ఇశ్రాయేలూ, భయపడకుడి
నేను నీకు సహాయము చేయుచున్నాను అని యెహోవా సెలవిచ్చుచున్నాడు నీ విమోచకుడు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడే.
15కక్కులు పెట్టబడి పదునుగల క్రొత్తదైన నురిపిడి మ్రానుగా నిన్ను నియమించియున్నాను
నీవు పర్వతములను నూర్చుదువు
వాటిని పొడి చేయు దువు కొండలను పొట్టువలె చేయుదువు
16నీవు వాటిని గాలించగా గాలి వాటిని కొని పోవును సుడిగాలి వాటిని చెదరగొట్టును.

**నీవు యెహోవానుబట్టి సంతోషించుదువు**
**ఇశ్రాయేలు పరిశుద్ధదేవునిబట్టి అతిశయపడుదువు.**

**41:5 "భూదిగంతములు"** రెండవ వరుస "ద్వీపములు" కూ సమాంతరముగా ఉంది, 1 వ. వచనములోని నోట్ చూడుము. ఇవి రెండూ "పరిచయము" ఉన్న మొత్తం మధ్యధరా మరియు సమీప తూర్పు ప్రాంతాలను సూచిస్తున్నది.

**41:6-7** హెబ్రీ క్రియ "ధైర్యమువహించు" (BDB 304, KB 302) అది ఈ వచనాలలో మూడుసార్లు ఉపయోగింపబడింది.

1. *Qal* ప్రార్థనార్థకము – ధైర్యముగా ఉండుము, వ. 6
2. *Piel* అసంపూర్ణము – ప్రోత్సాపరచుకొనుట, వ. 7
3. *Piel* అసంపూర్ణము – దీనిని వేగిరపరచుట, వ. 7

అన్యజనులు సహాయము కొరకు ఒకని దేవుళ్ళను మరొకరు వెతకుతారు కాని వారి దేవుళ్ళ చూడలేవు, వినలేవు, లేక పనిచేయలేవు కనుక వారి ప్రయాస వ్యర్థమే అవుతుంది!

**41:8 "నా సేవకుడవైన ఇశ్రాయేలూ"** "నా సేవకుడు" అనే పదము మీద చాలా తర్కణ ఏర్పడింది. పా.ని. లో ఈ పదము మూడు వేర్వేరు భావాలతో ఉపయోగింపబడినట్లుంది.

1. రాజు లేక ఒక ప్రవక్త వలె ఒక వ్యక్తి కొరకు (చూ. సంఖ్యా. 12:7)
2. ఇశ్రాయేలీయుల రాజ్యము కొరకు (చూ. యెషయా 42:19; 44:21)
3. అంత్యంతముగా ఇశ్రాయేలీయుల మాదిరి, మెస్సయ కొరకు (చూ. యెషయా 52:13-53:13)

యెషయా గ్రంధములో రెండు మరియు మూడు ఎన్నికలు తరచూ ఒకదానితో మరొకటి కలిపి చెప్పబడ్డాయి.

▣ **"నేనేర్పరచుకొనిన"** ఈ క్రియ (BDB 103, KB 119, *Qal* సంపూర్ణ క్రియ) దేవుని ఎన్నిక మీద ఉన్న ఉద్ఘాటన (చూ. వ. 9; 43:10; 44:1,2; 49:7; ద్వితీ. 7:6; 14:2). పా.ని. లోని ఎన్నిక ఒక సేవ కొరకు కాగా (చూ. ఆది. 12:3; నిర్గ. 19:5-6), క్రొ.ని. లో ఇది సేవకు నడిపించే రక్షణ కొరకు వలె ఉంది.

▣ **"నా స్నేహితుడైన అబ్రాహాము సంతానమా"** ఆదికాండము 12,15,22 లోని యెహోవా యొక్క పిలుపు మరియు వాగ్దానాలను గమనించండి. ఈ పితృపారంపర్య నిబంధన మూలము పౌలు ద్వారా రోమీయులకు 4 మరియు గలతీయులకు 3 లో ఉద్ఘాటించబడింది. అబ్రహాము కూడా యెహోవా యొక్క స్నేహితుడు అని 2 దిన. 20:7; యాకోబు 2:23 లలో కూడా చెప్పబడింది. ఆదికాండము 18వ. అధ్యాయంలో వారు ముఖాముఖిగా మాట్లాడుకొన్నారు.

**41:9 "నేను పట్టుకొని. . .పిలుచుకొనినవాడా"** రెండు క్రియాపదాలు కూడా సకర్మక క్రియలే (అది., పూర్తిచేయబడిన కార్యము).

1. పట్టుకొని - BDB 304, KB 302, *Hiphil* సంపూర్ణ క్రియ
2. పిలుచుట - BDB 894, KB 1128, *Qal* సంపూర్ణ క్రియ

అలాగే వీటి మధ్యనున్న పర్యాయాల సమాంతరత్వాలను కూడా గమనించండి

1. భూదిగంతముల నుండి

2. కొనల నుండి

ఈ సందర్భములో ఇది అష్షూరు ఇశ్రాయేలీయులను పునర్నివాసితులుగా (అది., నిర్గమము) మరియు బబులోను యూదావారిని పునర్నివాసులుగా చేసిన స్థలాలను సూచిస్తున్నది (క్రీ. పూ. 605, 597, 586, 582)

▣ **"నేను నిన్ను ఉపేక్షింపక యేర్పరచుకొంటిననియు"** బహిష్కరణ మరియు యెరూషలేము మరియు దేవాలయుల నాశనమును బట్టి దేవుడు తమను తృణీకరించాడని యూదా భావించింది.

"ఉపేక్షించుట" (BDB 549, KB 540, *Qal* సంపూర్ణము, వ్యతిరేకార్థము) అనే క్రియ వారి పాపము మరియు నిబంధన ఉల్లంఘునను బట్టి యెహోవా వారిని పూర్తిగా విడిచిపెట్టను అనే వాగ్దానము ఉన్న లేవీ. 26:44 లో ఉపయోగింపబడింది. ప్రశ్న ఏమిటంటే, ఈ వాగ్దానము క్రొ. ని. ఎలా ప్రభావితమైంది? నాకైతే ఇక్కడ రెండు ముఖ్య ఎంపికలు ఉన్నాయి.

1. ఇప్పటికీ అంత్యకాల సంఘటనలలో ఇశ్రాయేలీయులకు కీలక స్థానము ఉంది (అది., రోమీయులకు 9-11).
2. దేవుని ప్రజలు ఎప్పటికి ఆయనను నమ్మేవారుగా మరియు ఆయన కొరకు జీవించువారిగా ఉంటారు. పా.ని. లో ఇది అబ్రహాము సంతానము, ఇంకా మెల్కెసెదకు (ఆదికాండము 14); యోబు (యోబు 1); ఎత్రో (నిర్గమకాండము); కాలేబు (యెహోషువా); ఉరియా (2 సమూయేలు 11); మరియు ఇశ్రాయేలీయుల కాని ఇతరులను కూడా సూచించింది. క్రొ. ని. లో అయితే ఇది నమ్మే ప్రతి అన్యులకందరికి కూడా విస్తరించబడింది (అది., రోమా 2:28-29; గలతీయులకు 3).

**41:10 "భయపడకుము"** ఇది యెహోవానుండి తన ప్రజలకు చెప్పబడే అతి సహజమైన పదము (చూ. 13,14 వచనాలు; 43:1,5; 44:2,8; 51:7,12; 55:4,14).

వారు ఎందుకని భయపడకూడదో గమనించండి

1. యెహోవా నేరు ప్రత్యక్షత వారికుంది
2. యెహోవా వారి యొక్క నిబంధన దేవుడై ఉన్నాడు
3. ఆయన వారిని ధైర్యపరచుతాడు
4. ఆయన వారికి సహాయము చేస్తాడు (10,14 వచవనాలు)
5. ఆయన వారిని పైకి లేపుతాడు (10,13 వచనాలు)
6. వారికి వ్యతిరేకమైన వారిని
    a. సిగ్గుపర్చుతాడు
    b. అవమానపర్చుతాడు
    c. నిష్ఫలముగా చేస్తాడు (11-12 వచనాలు)
    d. నాశనము చేస్తాడు

▣ **"నీకు తోడై ఉన్నాను"** ఈ వచనములో చెప్పబడిన క్రియ లేదు (NKJV చూడుము). అవసరమైన క్రియ యొక్క అర్థము (నేను) మరియు దేవుని నామమైన యెహోవాకు (నేనే నేను, చూ. నిర్గ. 3:14) మధ్యన బుద్ధిపూర్వక పద విన్యాసము ఇవ్వడింది (చూ. 13వ. వచనము). 40:3 లోని ప్రత్యేక అంశము: దేవుని యొక్క పేర్లు చూడుము. బైబిలు మొత్తానికి ఇంతకంటె మించిన వాగ్దనాము మరొకటి లేదు (చూ. మత్తయి 28:20; అ.కా. 18:20).

▣

**NASB** **"నీ గురించి తీవ్రముగా చూడను"**

**NKJV, Peshitta** **"నిరుత్సాహపడకుము"**

**NRSV, REB** **"భయపడకుము"**

**TEV** **"ఏదిగాని నిన్ను భయపెట్టదు"**

**NJB** **"కలవరపడకుము"**

**LXX** **"చలించకుము"**

హెబ్రీ క్రియాపదము (BDB 1043, KB 1609) *Hithpael* యందు దీని అర్థము "గురించి అదేపనిగా చూడకు (ఆతృతగా)."

క్రియ మరొక మూలపదము (*ṯʿ*) నుండి వచ్చిన వీలుంది, ఇది "భయము" అనే అర్థానిచ్చే యుగారిటిక్ నందు కనుగొనబడింది (NET Bible, పే. 1250, #21).

**41:11 "ఎవరైతే తృప్తిపడ్డారో. . . వారందరూ"** గుర్తుంచుకోండి, తన ప్రజలను ఆశీర్వదించేవారిని దేవుడు ఆశీర్వదిస్తాడు, తన ప్రజలను శపించేవారిని దేవుడు శపిస్తాడు (చూ. ఆకా. 12:3). ఇశ్రాయేలీయుల బలము, నమ్మకము మరియు ఆవ యెహోవా మీదే, వారి మీద వారికి కాదు, ఇది గుర్తించుకోవలసిన విషయం.

తిరిగివచ్చిన ఇశ్రాయేలీయుల యొక్క విరోధులు ఎలా చెప్పబడ్డారో గమనించండి.

1. నీ మీద కోపబడినవారందరు, 11వ. వచనము
2. నీతో కలహించువారందరు, 11వ. వచనము
3. నీతో వాదించువారు, 12వ. వచనము
4. నీతో యుద్ధముచేయువారు, 12వ. వచనము

అలాగే వారి దౌర్బల్యమును కూడా గమనించండి

1. సిగ్గుపరచబడుతారు, 11వ. వచనము
2. అవమానపరచుబడుతారు, 11వ. వచనము
3. వారు ఏమీ కారు, 11వ. వచనము
4. పాడైపోవుదురు, 11వ. వచనము
5. కనుగొనబడరు, 12వ. వచనము
6. వారు ఏమీకారు, 12వ. వచనము
7. వారు నిర్జీవులవుతారు, 12వ. వచనము

**41:14 "పురుగువంటి యాకోబూ, స్వల్పజనమగు ఇశ్రాయేలూ"** యాకోబు ఒక పురుగువంటివాడు అనే ఈ సూచన ఒక అవమానకరమైన పదము కాదు కాని దేవుని సహాయము లేకుండా తన నిస్సహాయతకు ఒకక సాదృశ్యము వలె ఉన్నట్లుంది (చూ. యోబు 25:6; కీర్త. 22:6), ఇది యెషె. 16:6 లోని ఊహాభావాన్నికి సమానముగా ఉంది.

▣ **"నీ విమోచకుడు"** ఇది (అసమాపక క్రియ బిరుదు, చూ. 43:14) హెబ్రీ పదము *Go'el* ను ప్రతిబింబిస్తున్నది (BDB 145, KB 169). ఈ హెబ్రీ పదము "బంధువు యొక్క విమోచకుడు" లేక "శాస్తిచేసేవాడు." యుద్ధములో ఖైదీ లేక బానిసను ఖరీదు చెల్లించి దగ్గర బంధువును విడిపంచే ఒకని కొరకు ఉపయోగింపబడింది (చూ. రూతు 4:1సగం లోని బోయజు ఉదాహరణ).

## **ప్రత్యేక అంశము: క్రయధనము/విమోచన** SPECIAL TOPIC: RANSOM/REDEEM

**ప్రత్యేక అంశము: క్రయధనము/విమోచన**

I. పాత నిబంధన

A. ఇక్కడ ప్రాముఖ్యముగా ఈ విషయాన్ని తెలియజేయడానికి రెండు చట్టపరమైన హీబ్రూ పదాలు ఉన్నాయి.

1. *Ga'al* (BDB 145 I, KB 169 I), దీని అసలు అర్థము "ఖరీదు చెల్లించడం వలన స్వేచ్ఛ". ఈ పదానికి *గోయెల్* అనేది చేర్చడం వలన ఒక కుటుంబ సభ్యుడు మధ్యవర్తిగా (బంధు విమోచకుడు) ఉండటం అనే అర్థాన్ని ఇచ్చింది. ఈ తిరిగి కొనుక్కొనే హక్కు, వస్తువులను, జంతువులను, భూమిని (చూ. లేవీ. 25,27), లేక బంధువులను (చూ. రూతు 4:15; యెషయా 29:22), ఆత్మీయముగా యెహోవా ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయులను విడిపించడానికి బదిలీ చేయబడింది (చూ. నిర్గ. 6:6; 15:13; కీర్త. 74:2; 77;15; యిర్మీయా 31:11). ఆయన "విమోచకుడు"అయ్యాడు (యోబు 19:25; కీర్త. 19:14; 78:35; సామెతలు 23:11; యెషయా 41:14; 43:14; 44:6,24; 47:4; 48:17; 49:7,26; 54:5,8; 59:20; 60:16; 63:16; యిర్మీయా 50:34).

2. *Padah* (BDB 804, KB 911), దీని సహజార్థము "విడిపించుటకు" లేక "కాపాడుటకు"
   a. మొదటి సంతానము యొక్క విమోచన (నిర్గ. 13:13-15 మరియు సంఖ్యా. 18:15-17)
   b. భౌతిక విడుదల, ఆత్మీయ విడుదలకు భిన్నము (కీర్త. 49:7,8,15)
   c. యెహోవా ఇశ్రాయేలీయులను వారి పాపము, తిరుగుబాటు నుండి విడుదల చేస్తాడు (కీర్త. 130:7-8).

B. దీనికి సంబంధించిన చాలా విషయాలలో ఆత్మీయ అంశాలు చోటు చేసుకొన్నాయి.

1. ఇందులో అవసరత, దాస్యత, వదలుకొనుట, చెరసాలలో ఉంచబడుట ఉన్నాయి
   a. భౌతికంగా
   b. సామాజికంగా
   c. ఆధ్యాత్మికంగా (చూ. కీర్త. 130:8)
2. స్వేచ్ఛకు, విడుదలకు, తిరిగి పొందడానికి మూల్యము చెల్లించవలసి ఉంది.
   a. ఇశ్రాయేలీయుల రాజ్యము కొరకు (చూ. ద్వితీ. 7:8)
   b. ఒక్కొక్క వ్యక్తి కొరకు (చూ. యోబు 19:25-27; 33:28; యెషయా 53)
3. ఎవరో ఒకరు మధ్యవర్తిగాను, ఉపకారిగాను వ్యవహరించవలసి ఉంది. *గాల్* లో ఈ వ్యక్తి సహజంగా కుటుంబంలో ఉన్న వ్యక్తి లేక బంధువుగాను ఉంటాదని ఉంది *go'el*, BDB 145).
4. యెహోవా ఎప్పుడూ తనను గురించి తాను ఒక కుటుంబ సభ్యునిగా వర్ణించుకొన్నాడు.
   a. తండ్రి
   b. భర్త
   c. సమీప బంధు విమోచకుడు / మన తరుపున పగ తీర్చుకొనే వాడు యెహోవా వ్యక్తిగత మంత్రాంగము ద్వారా విమోచన బధ్ర పరచబడినది; మూల్యము చెల్లించబడినది, విడుదల

సాధించబడినది!

II. క్రొత్త నిబంధన

A. ఆధ్యాత్మక అంశాలను తెలియజెప్పుటకు ఇక్కడ చాలా వాక్యాలు వాడబడినవి.

1. *Agoraō* (చూ. 1 కొరింధీ. 6:20; 7:23; 2 పేతురు 2:1; ప్రకటన 5:9; 14:3-4). దేనికైనా ఖరీదు చెల్లించే విషయాన్ని తెలిపే ఒక వర్తక, వ్యాపారానికి ఉపయోగించే పదము ఇది. మనము రక్తముతో కొనబడిన ప్రజలము, మన జీవితాలు మన చేతులలో లేవు. మనము క్రీస్తు వారము.

2. *Exagorazō* (చూ. గలతీ. 3:13; 4:5; ఎఫెసీ. 5:16; కొలస్సీ. 4:5). ఇది కూడా వ్యాపారానికి సంబంధించిన పదము. మనకు మారుగా యేసు మన కొరకు చనిపోవడాన్ని ఇది తెలియజేస్తున్నది. ధర్మశ్రాస్తాను సారముగా యేసు "శాపం"ను భరించాడు (మోషే ధర్మశాస్త్రము. చూ. 2:14-16; కొలస్సీ. 2:14). దీనిని పాపులైన మానవులు పూర్తిచేయలేరు. మనందరి కొరకు (చూ. మార్కు 10:45; II కొరింధీ. 5:21) ఆయన శాపాన్ని భరించాడు (చూ. ద్వితీ. 21:23)! దేవుని ప్రేమ, న్యాయాలు యేసులో, పరిపూర్ణ క్షమాపణ, అంగీకారము, అందుబాటుగా మిళితమై పోయాయి!

3. *Luō*, "స్వతంత్రులను చేయుటకు"

   a. *Lutron*, "ఖరీదు చెల్లించుట" (చూ. మత్తయి 20:28; మార్కు 10:45). తాను ఋణపడని పాపపు-అప్పును తీర్చి, లోకానికి రక్షకుడై, ఇక్కడికి రావడానికి తన ఉద్దేశ్యాన్ని తెలిపడానికి యేసు స్వయాన తన నోటనుండి పలికిన శక్తిగలిగిన మాటలివి (చూ. యోహాను 1:29).

   b. *Lutroō*, "విడుదల చేయుటకు"

      (1) ఇశ్రాయేలీయులను విమోచించుటకు (లూకా 24:21)

      (2) ప్రజలను విడిపించి, పవిత్రపరచుటకు తన్నుతానే అర్పించుకొనుట (తీతు 2:14)

      (3) పాపరహిత ప్రత్యామ్నాయముగా ఉండటానికి (I పేతురు 1:18-19)

   c. *Lutr ōsis*, "విమోచన," "విడుదల," లేక "విముక్తి"

      (1) యేసును గురించి జకర్యా చెప్పిన ప్రవచనము, లూకా 1:68

      (2) యేసు కొరకు అన్నా దేవుని స్తుతించడము, లూకా 2:38

      (3) మరోసారి అవసరము లేని, ఉన్నతమైన యేసు బలియాగము, హెబ్రీ. 9:12

4. *Apolytrōsis*

   a. రెండవ రాకడలోని విమోచన (చూ. అ.కా. 3:19-21)

      (1) లూకా 21:28

      (2) రోమా 8:23

      (3) ఎఫెసీయులకు 1:14; 4:30

      (4) హెబ్రీయులకు 9:15

   b. క్రీస్తు మరణములోని విడుదల

      (1) రోమా 3:24

(2) I కొరింథీయులకు 1:30

(3) ఎఫెసీయులకు 1:7

(4) కొలస్సీయులకు 1:14

5. *Antilytron* (చూ. I తిమోతి 2:6). ఇది యేసు సిలువలో క్రయధనముగా మరణము ద్వారా వచ్చిన విడుదలకు సంబంధమున్న ప్రధాన వాక్యము (తీతు 2:14లో ఉన్నట్లు). "అందరి కొరకు" మృతి నొందిన ఆయన అంగీకరింప బడిన ఒకే ఒక బలియాగము (చూ. యోహాను 1:29; 3:16-17; 4:42; 1 తిమోతి 2:4; 4:10; తీతు 2:11; 2 పేతురు 3:9; 1 యోహాను 2:2; 4:14).

B. క్రొ.ని.లో ఉన్న ఆధ్యాత్మిక భావము.

1. మానవులు పాపానికి బానిసలు (చూ. యోహాను 8:34; రోమా 3:10-18; 6:23).
2. మానవుని పాప చెరను గురించి పా.ని. లోని మోషే ధర్మశాస్త్రములో (చూ. గలతీ. 3), యేసుని కొండమీది ప్రసంగములోను (చూ. మత్తయి 5-7) చెప్పబడినది. మానవుని క్రియలు మరణ శిక్షగా మారాయి (చూ. 2:14).
3. పాపము లేని దేవుని గొఱ్ఱె పిల్ల అయిన యేసు, ఇక్కడకు వచ్చి మన స్థానములో మరణించాడు (చూ. 1:29; 2 కొరింథీ. 5:21). దేవునిని మనము సేవించాలి కనుక పాపములో నుండి మనము కొనబడ్డాము (చూ. రోమీయులకు. 6).
4. యెహోవా మరియు యేసు ఇద్దరి కలయికతో వారు మన తరుపున వాదించే "సమీప బంధు సహోదరుడు, సమీప బంధువు). ఇది కుటుంబ సాదృశ్యాలను కొనసాగిస్తున్నది (అది., తండ్రి, భర్త, కుమారుడు, సహోదరుడు, దగ్గర బంధువు).
5. విమోచన అంటే సాతానుకు ఖరీదు చెల్లించడము కాదు (మేదీవల్ సిద్ధాంతము), అయితే క్రీస్తులో లభించే దేవుని పూర్తి ప్రేమను బట్టి దేవుని వాక్యముతో, దేవుని న్యాయముతో సమన్వయము కావడమే. శిలువలో సమాధానము స్థాపించబడింది, మానవ తిరుగుబాటు క్షమించబడింది, తిరుగులేని సహవాసముతో మానవునిలోని దేవుని స్వరూపము తిరిగి పని చేయడం ప్రారంభించ బడింది!
6. అయితే ఇంకా భౌష్యత్తు విమోచ విధానము ఉంది (చూ. రోమా 8:23; ఎఫెసీ. 1:14; 4:30). ఇది మన శరీరాలు లేపబడినప్పుడు త్రియేక దేవునితో మనకుండబోయే వ్యక్తిగత సన్నిహత్వముతో ముడిబడివుంది ప్రత్యేక అంశము: త్రియేకత్వము చూడుము). మన పునరుత్థానపు శరీరాలు ఆయనలాగా ఉండబోతాయి (చూ. I యోహాను 3:2). ఆయనకు భౌతిక శరీరము ఉండినది, అయితే అది అధిక కోణాలను కలిగి ఉండినది. I కొరింథీ. 15:12-19 వచనాలను I కొరింథీ. 15:35-58 వచనాలతో కలిపి నిర్వచించడం కష్టము. మనకు తెలిసినట్లు అక్కడ భౌతిక, ఇహసంబంధ శరీరాలు, అలాగే పరలోక, ఆత్మీయ శరీరాలు ఉన్నాయి. యేసుకు రెండు ఉండినవి!

Copyright © 2014 Bible Lessons International

▣ **"ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడే"** యెషయా గ్రంధములో దేవునికి ఇవ్వబడిన ఇష్టమైన బిరుదు ఇది (చూ. 1:4; 5:19; 10:17,20; 12:6; 17:7; 29:19,23; 30:11,12,15; 31:1; 37:23; అలాగే యెషయాలోని రెండవ భాగము**,** 40:25; 41:14,16,20; 43:3,14, 15; 45:11;

47:4; 48:17; 49:7; 54:5; 55:5; 60:9,14). ఆయన "పరిశుద్ధుడు" కనుక తన ప్రజలు కూడా పరిశుద్ధులుగా ఉండాలి (చూ. లేవీ. 19:2; మత్తయి 5:48; 1 పేతరు 1:18).

ఈ బిరుదు, ఒక విధంగా, పాపులు, పతనమైన మానవులు పరిశుద్ధత స్థితిని నిర్ధారించడానికి ఒక అసాధ్యమైన ఒత్తిడిని తెలియజేస్తున్నది. మోషే నిబంధనను అనుసరించడం అసాధ్యమైన విషయంగా ఉండేది (చూ. అపోస్తులుల కార్యాలు 15; గలతీయులు 3; హెబ్రీయులకు వ్రాసిన పత్రిక). దేవుని స్థాయికి మానవులు చేరుకోలేని అసాధ్యతను చూపడానికి పా.ని. ఒక విధానమై ఉంది, అయినప్పటికి ఆయన వారితో ఉన్నాడు, వారి కొరకు ఉన్నాడు, వారి పతన స్థితికి ఆయన సమాధానమివ్వడానికి వారిని సిద్ధపరస్తున్నాడు. ఆయన తన స్థితిని తగ్గించుకొనుట లేదు కాని దానిని వారికి తన మెస్సయ ద్వారా అందిస్తున్నాడు. క్రొత్త ఒడంబడిక (చూ. యిర్మీయా 31:31-34; యెహె. 36:22-38) ఒక విశ్వాసము మరియు పశ్చాత్తాము యొక్క నిబంధనగా ఉంది, ఇది క్రీస్తు సారూప్యత విషయమైనప్పటికి, మానవుల యొక్క కార్యశీలత కాదు (చూ. యాకోబు 2:14-26). తన లక్షణాలను అన్యులకు ప్రతిబింబించే ప్రజలను ఆయన కోరుకొంటున్నాడు (చూ. మత్తయి 5:48).

**ప్రత్యేక అంశము: క్రొ.ని. శుద్ధీకరణ (ప్రాయశ్చిత్తము)** SPECIAL TOPIC: SANCTIFICATION

**ప్రత్యేక అంశము: క్రొ.ని. శుద్ధీకరణ (ప్రాయశ్చిత్తము)**

పాపులు మనస్సు మార్చుకొని విశ్వాస్యతలోనికి తిరిగితే తక్షణమే వారు పాపవిముక్తి పొంది, శుద్ధీకరింపబడుతారు (చూ. మార్కు 1:15; అ.కా. 3:16,19; 20:21) అని క్రొ.ని. దృఢపరుస్తున్నది. ఇది క్రీస్తులో వారికున్న క్రొత్త స్థితి. తన నీతి వారికి ఆరోపింపబడింది (చూ. రోమా 4). వారు యోగ్యులు గాను, పరిశుద్ధులు గాను నిర్ధారించబడ్డారు (ఇది దేవుని న్యాయ కార్యము).

అయితే క్రొ.ని. విశ్వాసుల పరిశుద్ధత, ప్రాయశ్చిత్తముల కొరకు ఎదురుచూస్తున్నది. ఇది యేసు క్రీస్తు ముగించిన ఆధ్యాత్మిక కార్యముగాను మరియు అనుదిన ప్రవర్తనలో, క్రియలలో క్రీస్తువలె ఉండడానికి పిలువబడిన పిలుపుగాను,ఈ రెండును ఇది కలిగి ఉన్నది. రక్షణ ఎలాగైతే ఉచిత బహుమానము మరియు జీవిత శైలి అర్పణగా ఉన్నదో, అలాగే ప్రాయశ్చిత్తము కూడా ఉన్నది.

| ప్రాధమిక స్పందన | క్రీస్తు సారూప్యతలోనికి పెరుగుదల |
|---|---|
| అపోస్తులుల కార్యాలు 20:23; 26:18 | రోమీయులకు 6:19 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక 15:16 | 2 కొరింథీయులు 7:1 |
| 1 కొరింథీయులు 1:2-3; 6:11 | ఎఫెసీయులకు 1:4; 2:10 |
| 2 థెస్సలోనీయులకు 2:13 | 1 థెస్సలోనీయులకు 3:13; 4:3-4,7; 5:23 |
| హెబ్రీయులకు 2:11; 10:10,14; 13:12 | 1 తిమోతి 2:15 |
| 1 పేతురు 1:12 | 2 తిమోతి 2:21 |
| | హెబ్రీయులకు 12:14 |
| | 1 పేతురు 1:15-16 |

Copyright © 2012 Bible Lessons International

**41:15-16** ఇశ్రాయేలీయుల యొక్క శత్రువులు "పర్వతాలు" (BDB 249) మరియు "కొండలు" (BDB 148) వలె వివరించబడ్డాయి, అవి "పిండిచేయబడుతాయి," ఇది కోతకాలము కొరకు ఉపయోగించే ఒక వ్యవసాయిక పదమై ఉంది (చూ. మీకా 4:13; హబ. 3:12). ఇది హెబ్రీ పద్యకావ్యము, ఉన్నది ఉన్నట్లు తీసికొనే అంశమైన జాగ్రత్త వహించండి!

**NASB (సవరించబడిన) వాక్యము: 41:17-20**

**17దీనదరిద్రులు నీళ్లు వెదకుచున్నారు, నీళ్లు దొరకక**
**వారి నాలుక దప్పిచేత ఎండిపోవుచున్నది,**
**యెహోవా అను నేను వారికి ఉత్తరమిచ్చెదను**
**ఇశ్రాయేలు దేవుడనైన నేను వారిని విడనాడను.**
**18జనులు చూచి యెహోవా హస్తము ఈ కార్యము చేసెననియు**
**ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు దీని కలుగజేసెననియు**
**తెలిసికొని మనస్కరించి స్పష్టముగా గ్రహించు నట్లు**
**19చెట్లులేని మెట్టలమీద నేను నదులను పారజేసెదను**
**లోయలమధ్యను ఊటలను ఉబుకజేసెదను**
**అరణ్యమును నీటిమడుగుగాను ఎండిన నేలను నీటిబుగ్గలుగాను చేసెదను.**
**20నేను అరణ్యములో దేవదారు వృక్షమును**
**తుమ్మ చెట్లను గొంజిచెట్లను తైలవృక్షమును నాటిం చెదను**
**అడవిలో తమాలవృక్షములను సరళవృక్షములను**
**నేరెడి వృక్షములను నాటెదను.**

**41:17-20** ఈ వచనాలు ప్రకృతికి సమృద్ధిని ఇచ్చే దేవుని యొక్క ప్రత్యక్షత మరియు ఆశీర్వాదాలను ప్రతిబింబిస్తున్నాయి (చూ. ద్వితీయోపదేశకాండము 27).

**41:19** ప్రాచీన చెట్టు మరియు జంతువులను గుర్తించడానికి మంచి ఆధారమైన UBS *Fauna and Flora of the Bible* (ఫానా అండ్ ఫ్లోరా ఆఫ్ ది బైబిల్) చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యము: 41:21-24**

**21వ్యాజ్యెమాడుడని యెహోవా అనుచున్నాడు**
**మీ రుజువు చూపించుడని యాకోబురాజు చెప్పు చున్నాడు.**
**22జరుగబోవువాటిని విశదపరచి మాయెదుట తెలియ జెప్పుడి**
**పూర్వమైనవాటిని విశదపరచుడి**
**మేమాలోచించి వాటి ఫలమును తెలిసికొనునట్లు వాటిని మాకు తెలియజెప్పుడి**
**లేనియెడల రాగలవాటిని మాకు తెలియజెప్పుడి.**
**23ఇకమీదట రాబోవు సంగతులను తెలియజెప్పుడి**

**అప్పుడు మీరు దేవతలని మేము ఒప్పుకొందుము**
**మేము ఒకరినొకరము సాటిచేసికొని కనుగొనునట్లు మేలైనను కీడైనను చేయుడి.**
**[24]మీరు మాయాసంతానము**
**మీ కార్యము శూన్యము**
**మిమ్మును కోరుకొనువారు హేయులు.**

**41:21** ఇది ఒక న్యాయస్థాన దృశ్యము (చూ. 1వ. వచనము)

▣ **"యాకోబురాజు చెప్పు చున్నాడు"** ఈ బిరుదు ఇక్కడ మాత్రమే కనిపిస్తున్నది. యెహోవా నిబంధన ప్రజలకు మార్గదర్శియైన రాజు (చూ. 44:6; 1 సమూ. 8:7). యాకోబు యొక్క పేరు (అది., ఇశ్రాయేలు) నిబంధన ప్రజలందరిని, మొత్తం పదమూడు తెగలను (చూ. 45:4) సూచిస్తున్నది.

**41:22-24** ఇది అన్యజనుల దేవుళ్ళను సూచిస్తున్నది. దేవుడు వాటిని పనిచేయమని, ప్రవచించమని, ఏదైనా చేయమని పిలుస్తున్నాడు కాని అవి చేయలేవు ఎందుకంటె అవి నిష్ఫలమైనవి, సూన్యమైనవి (24,28-29 వచనాలు).

**41:23** MT సంగ్రాహకులు ఒక హెబ్రీ తేడాను కనుగొని, మార్పును ప్రతిపాదించిన అనేక స్థలాలలో ఈ వచనము ఒకటి.

MT లో "చూడుము" (*qere*, ונראה, BDB 906, *Qal* అసంపూర్ణము, NKJV, Leupold) అని ఉంది, కాని వారు "భయము" (*ketiv*, ונרא, BDB 431, *Qal* అసంపూర్ణము, NASB) ను ప్రతిపాదిస్తున్నారు. UBS Text Project "చూడుము" అనే దానికి ఒక B రేటింగ్ (కొంత సందేహము) ఇచ్చింది.

**41:24 "హేయములు"** క్రింది ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: హేయములు** SPECIAL TOPIC: ABOMINATIONS

**ప్రత్యేక అంశము: హేయములు**

"హేయతలు" (BDB 1072) అనేక విషయాలను సూచించగలదు:

1. ఐగుప్తీయులకు సంబంధించిన విషయాలు:
    a. హెబ్రీయులతో భోంచేయడానికి వారు అసహ్యించుకొంటారు, ఆది. 43:32
    b. గొఱ్ఱెల కాపరులను వారు అసహ్యించుకొంటారు, ఆది. 46:34
    c. హెబ్రీయుల బలి అర్పణలను వారు అసహ్యించుకొంటారు, నిర్గ. 8:26

2. ఇశ్రాయేలీయుల కార్యాల పట్ల యెహోవాకు ఆలోచనలకు సంబంధించిన విషయాలు:
    a. అపరిశుభ్రమైన ఆహారము, ద్వితీ. 14:2
    b. విగ్రహములు, ద్వితీ. 7:25; 18:9,12; 27:15

c. అన్య ఆత్మలు, ద్వితీ. 18:9,12

d. *Molech* కు శిశువలును దహించడం, లేవీ. 18:21-22; 20:2-5; ద్వితీ. 12:31; 18:9,12; 2 రాజులు 16:3; 17:17-18; 21:6; యిర్మియా 32:35

e. కనానీయులు విగ్రహారాధన, ద్వితీ. 13:14; 17:4; 20:17-18; 32:16; యెషయా 44:19; యిర్మియా 16:18; యెహె. 5:11; 6:9; 11:18,21; 14:6; 16:50; 18:12

f. మచ్చగలిగిన జంతువులను బలియర్పించుట, ద్వితీ. 17:1 (చూ. 15:19-23; మలాకీ 1:12-13)

g. విగ్రహాలకు బలియర్పించడం, యిర్మియా 44:4-5

h. మునుపు నీవు విడాకులు ఇచ్చిన స్త్రీని మళ్ళీ వివాహము చేసికొనుట, ద్వితీ. 24:2

i. పురుషుని దుస్తులను ధరించిన స్త్రీలను (బహుశా కానాను ఆరాధన కావచ్చు), ద్వితీ. 22:5

j. మతవ్యభిచారి దగ్గర నుండి డబ్బు తీసికోవడం (కనానీయులు ఆరాధన), ద్వితీ. 23:18

k. ఇశ్రాయేలీయుల విగ్రహారాధన, యిర్మియా 2:7

l. స్వజాతిసంపర్కము (బహుశా కనానీయుల ఆరాధన కావచ్చు), లేవీ. 18:22; 20:13

m. అబద్ధ తూకాలను ఉపయోగించడం, ద్వితీ. 25:16; సామె. 11:1; 20:23

n. ఆహార నియమాలను ఉల్లఘించడం (బహుశా కానానీయుల ఆరాదన కావచ్చు), ద్వితీ. 14:3

3. జ్ఞాన సాహిత్యములోని ఉదాహరణలు:

a. సామెతలు 3:32; 6:16-19; 11:1,20; 12:22; 15:8,9,26; 16:5; 17:15; 20:10,23; 21:27; 28:9

b. కీర్తనలు 88:8

c. యోబు 30:10

(1) సామె. 3:32 – కుటిలపరుడు

(2) సామె. 6:16-19

a) అహంకారముగల కళ్ళు, సామె. 6:17a

b) అబద్ధాలాడే నాలుక, సామె. 6:17a

c) హంతకుడు, సామె. 6.17b

d) దుర్యోచనలు యోచించువాడు, సామె. 6:18a; 15:26

e) కీడుచేయుట, సామె. 6:18b

f) అబద్ధసాక్షి, సామె. 6:19a

g) అన్నదమ్ములలో జగడము పుట్టించువాడు, సామె. 6:19b

(3) సామె. 11:1; 20:10,23 – మోసము చేసే వ్యాపారులు

(4) సామె. 11:20 – మూర్ఖచిత్తులు

(5) సామె. 12:22 – అబద్ధములాడు పెదవులు

(6) సామె. 15:8; 21:27 – భక్తిహీనుల బలియర్పణలు

(7) సామె. 15:9 – భక్తిహీనుల మార్గములు

(8) సామె. 16:5 – గర్వహృదయులు

(9) సామె. 17:15

a) భక్తిహీనులను ప్రోత్సహించువాడు

b) నీతిమంతులను తిరస్కరించువాడు

(10) సామె. 28:9 – ధర్మశాస్త్రమును ఉల్లఘించువాడు

4. ఇక్కడ అనేక పర్యాయాలు వస్తున్న అంత్యాకాల వచనము "దిక్కులేని వారిని అసహ్యించుకొనుట" ఒకటి ఉన్నది, ఇది దానియేలులో ఉపయోగింపబడింది (చూ. 9:27; 11:31; 12:11). ఇది మూడు వేర్వేరు సందర్భాలను సూచిస్తున్నట్లుంది (ప్రవచనన బహుళ నెరవేర్పు):

   a. బైబిళ్ళ మధ్యకాల మెకాబీయను కాలము యొక్క అంతియోకసు II ఎఫిఫేనెసు (చూ. 1 మెకా. 1:54,59; II మెకా. 6:1-2)

   b. రోమా అధికారి (ఆ తరువాత చక్రవర్తి), తీతు, ఈయన క్రీ. శ. 70లో యెరూషలేమును ముట్టడించి, నాశనము చేశాడు (చూ. మత్తయి 24:15; మార్కు 13:14; లూకా 21:20)

   c. "పాప పురుషుడు" అని పిలువబడిన అంత్యకాల లోకనాయకుడు (చూ. 2 థెస్స. 2:3-4) లేక "క్రీస్తువిరోధి" (చూ. 1 యోహాను 2:18; 4:3; ప్రకటన 13)

**NASB (సవరించబడిన) వాక్యము: 41:25-29**

**25ఉత్తరదిక్కునుండి నేనొకని రేపుచున్నాను**
**నా నామమున ప్రార్థించువాడొకడు సూర్యోదయ దిక్కునుండి వచ్చుచున్నాడు**
**ఒకడు బురద త్రొక్కునట్లు కుమ్మరి మన్ను త్రొక్కు నట్లు**
**అతడు సైన్యాధిపతులను నలగద్రొక్కును.**
**26మేము ఒప్పుకొనునట్లు జరిగినదానిని ఆదినుండియు తెలియజెప్పినవాడెవడు?**
**ఆ వాదము న్యాయమని మేము అనునట్లు పూర్వ కాలమున దానిని తెలియజెప్పినవాడెవడు?**
**దాని తెలియజెప్పువాడెవడును లేడు**
**వినుపించు వా డెవడును లేడు**
**మీ మాటలు వినువాడెవడును లేడు.**
**27ఆలకించుడి, అవియే అని మొదట సీయోనుతో చెప్పిన వాడను నేనే**
**యెరూషలేమునకు వర్తమానము ప్రకటింపు నొకని నేనే పంపితిని.**
**28నేను చూడగా ఎవడును లేకపోయెను**
**నేను వారిని ప్రశ్నవేయగా**
**ప్రత్యుత్తరమియ్యగల ఆలోచనకర్త యెవడును లేకపోయెను.**
**29వారందరు మాయాస్వరూపులు**
**వారి క్రియలు మాయ**
**వారి పోతవిగ్రహములు శూన్యములు అవి వట్టిగాలియై యున్నవి.**

**41:25 "ఉత్తరదిక్కునుండి నేనొకని రేపుచున్నాను"** ఇది మళ్ళీ కోరేషు II ను సూచిస్తున్నది (చూ. 2వ. వచనము; 44:28; 45:1). సారవంతమైన ద్వీపము నుండి పాలస్తీనాకు రావడానికి ఉన్న ఒకే ఒక దారి ఉత్తరము ఎందుకంటే తూర్పున ఎడారి ఉంది (అది., "సూర్యుడు ఉదయించు దగ్గర నుండి").

▣ **"నా నామమున ప్రార్థించువాడొకడు"** ఇది బహుశా 2 దిన. 36:22-23 లేక ఎజ్రా 1:1-2 లను సూచించవచ్చు.

▣

**NASB** **"ఆయన పరిపాలకుల మీదుగా వచ్చును"**

**NKJV** **"ఆయన రాజులకు విరోధంగా వచ్చును"**

**NRSV, TEV,**

**NJB** **"ఆయన పాలకులను అణగద్రొక్కును"**

**REB** **"ఆయన పాలకుల మీదుగా నడచును"**

**JPSOA** **"ఆయన పాలకులను త్రొక్కివేసెను"**

MT లో సహజ క్రియ "రమ్ము" (BDB 97, KB 112, *Qal* అసంపూర్ణము) అని ఉంది, దీనినే అనువాదకులు సందర్భానుసారంగా "మీద కాలు పెట్టుట" గా భావించారు. UBS Textual Project దీనికి మరొక మూలమును ప్రతిపాదించింది.

1. ויבא - ఆయన వచ్చును/అడుగుపెట్టును
2. ויבס - ఆయన మీదుగా త్రొక్కును

ఏదిఏమైనా, ఇది #1 ని వాక్యములో ఉంచుతున్నది కాని దీనికి "C" రేటింగ్ ఇచ్చింది (పరిగణించతగ్గ సందేహము). NET Bible కు #2 వ. ఎన్నిక నచ్చింది (పే. 1251 #18).

**41:26** యెహోవా చరిత్రలో ప్రవచించబడిన తన కార్యాల ద్వారా తన ఉనికి మరియు శక్తిని తెలియజేస్తున్నాడు (చూ. 43:9; 45:21).

**41:27 "అవియే"** ఇది చూడడానికి సత్య ప్రవక్తలను సూచిస్తున్నట్లుంది, 28 మరియు 29 వచనాలు అబద్ధ ప్రవక్తలను మరియు ప్రజలు సహాయము చేయలేని విగ్రహాల వైపుకు తిరిగుతున్న విచారకరమైన దానిని సూచిస్తున్నది.

# యెషయా 42

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| తన సేవకుని గురించి దేవుని యొక్క వాగ్దానము | ప్రభువు యొక్క సేవకుడు | మొదటి సేవకుని పాట | ప్రభువు యొక్క సేవకుడు | సేవకుని యొక్క మొదటి పాట |
| 42:1-4<br>(1-4) | 42:1-4<br>(1-4) | 42:1-4<br>(1-4) | 42:1-4<br>(1-4) | 42:1-9<br>(1-9) |
| | | దేవుని మహిమాన్విత విజయము | | |
| 42:5-9<br>(5-9) | 42:5-9<br>(5-9) | 42:5-9<br>(5-9) | 42:5-7<br>(5-7) | |
| | ప్రభువుకు స్తోత్రములు | | 42:8-9<br>(8-9) | |
| | | | స్తుతి కీర్తన | విజయకీర్తన |
| 42:10-13<br>(10-13) | 42:10-13<br>(10-13) | 42:10-13<br>(10-13) | 42:10-13<br>(10-13) | 42:10-17<br>(10-17) |
| ప్రజల యొక్క గ్రుడ్డితనము | ప్రభువు సహాయమును గురించిన వాగ్దానము | | తన ప్రజలకు దేవుని వాగ్దానము | |
| 42:14-17<br>(14-17) | 42:14-17<br>(14-17) | 42:14-17<br>(14-17) | 42:14-15<br>(14-15) | |
| | | ఇశ్రాయేలు, గ్రుడ్డి మరియు చెవిటి సేవకుడు<br>(42:18-43:7) | 42:16-17<br>(16-17) | |
| | | | ఇశ్రాయేలు నేర్చుకోలేక పోవడం | ఇశ్రాయేలు యొక్క గ్రుడ్డితనము |
| 42:18-22<br>(18-22) | 42:18-20<br>(18-20) | 42:18-25<br>(18-25) | 42:18-20<br>(18-20) | 42:18-25<br>(18-25) |
| | ఇశ్రాయేలు యొక్క మూర్ఖమైన అవిధేయిత | | | |
| | 42:21-22<br>(21-22) | | 42:21-22<br>(21-22) | |
| 42:23-25<br>(23-25) | 42:23-25<br>(23-25) | | 42:23-25<br>(23-25) | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చి చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్,

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. యెహోవా యొక్క సేవకుని గురించి చెప్పబడిన ప్రత్యేక పద్యకావ్యాలలో ఇది మొదటిది.
   1. 42:1-4 or 42:1-7 లేక 42:1-9
   2. 49:1-6 or 49:1-7 లేక 49:1-13
   3. 50:4-9 లేక 50:4-11
   4. 52:13-53:12

   సరిగ్గా పై మూడు ఎక్కడ నిలిపివేయబడ్డాయో వివాదాస్పదము.

B. సేవకునికి ఒక సామూహిక (అది., ఇశ్రాయేలీయులు) మరియు వ్యక్తిగత (అది., మెస్సయ) రెండు నేపథ్యాలు ఉన్నాయి. కేవలము సందర్భము మరియు/లేక సేవకుని కార్యాలు ఈ రెండింటి మధ్య తేడాను చూపించగలవు. ఒక సిద్ధాంతపరమైన భావంలో మెస్సయ "ఆదర్శ ఇశ్రాయేలు" లేక యాజకరాజ్యంలో "యాజకుడు"గా ఉన్నాడు (క్రొ. ని. లోని హెబ్రీయులకు వ్రాసిన పత్రికను చూడుము).

C. తర్గమ్స్ అని పిలువబడే అరామికు తర్జుమాలు మరియు వ్యాఖ్యానాలు ఈ సేవకుడు మెస్సయ అని పిలుస్తున్నాయి. ఆయన అన్యులకు మరియు లోకానికి యెహోవా యొక్క చిత్తాన్ని పూర్తిచేసిన ఒక వ్యక్తిగత ఇశ్రాయేలీయుడు. ఒక క్రొత్త నిర్గమము/విడుదల (అది. బహిష్కరణ నుండి తిరిగా రావడం) కు యెహోవా చేతిలో కోరేషు II ఒక పనిముట్టుగా ఉండినట్లు, ఆత్మసంబంధమైన నిర్గమము లేక పతనము వలన దూరపరచబడిన మానవాళిని తిరిగి తీసికొని రావడానికి మెస్సయ ఉండినాడు (ఆదికాండము 3). ఆయన మానవాళిలో పతనమైన దేవుని యొక్క స్వరూపాన్ని పునరుద్ధరించి, ఏదేను యొక్క సన్నిహిత సహవాసాన్ని పునరుద్ధరించబడుటకు సమ్మతింపజేశాడు!

కోరేషు లోకానికి ఖడ్గమైనాడు (చూ. 41:6) అయితే మెస్స లోకానికి వెలుగైయ్యాడు (చూ. 42:6). ఆత్మసంబంధ విడుదలకు వెలుగు ఒక సాదృశ్యముగా ఉంది (చూ. 49:6).

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 42:1-4**

**1 ఇదిగో నేను ఆదుకొను నా సేవకుడు నేను ఏర్పరచుకొనినవాడు**
**నా ప్రాణమునకు ప్రియుడు**
**అతనియందు నా ఆత్మను ఉంచియున్నాను**
**అతడు అన్యజనులకు న్యాయము కనుపరచును.**
**2 అతడు కేకలు వేయడు అరువడు**
**తన కంఠస్వరము వీధిలో వినబడనియ్యడు**
**3 నలిగిన రెల్లును అతడు విరువడు**
**మకమకలాడుచున్న జనుపనార వత్తిని ఆర్పడు**
**అతడు సత్యము ననుసరించి న్యాయము కనుపరచును.**
**4 భూలోకమున న్యాయము స్థాపించువరకు**
**అతడు మందగిలడు నలుగుడుపడడు**
**ద్వీపములు అతని బోధకొరకు కనిపెట్టును.**

**42:1 "ఇదిగో"** ఈ రెండు "ఇదిగోలులు" (BDB 243, చూ. 41:29 మరియు 42:1) అన్యజనుల జీవములేని విగ్రహాలు యెహోవా యొక్క కార్యానికి వైరుధ్యముగా ఉన్నాయి, దేవుని ఎంపిక వర్సెస్ అన్యుల యొక్క ఎంపిక (చూ. 41:29).

40వ. అధ్యాయంలో "యెహోవా ఎవరితో మాట్లాడుతున్నాడు?" అని అడిగిన ప్రశ్నకు, ఇది బహుశా ఈ క్రింది వారితో కావచ్చు

1. ప్రవక్త
2. పరలోక సమూహాలు
3. తన నిబంధన ప్రజల యెడల తన ఆలోచనను తెలియజేయడానికి కేవలము యెహోవా కొరకు ఉన్న ఒక సాహిత్య సాంకేతికము కావచ్చు

▣ **"నా సేవకుడు"** ఇది గౌరవప్రదమైన మరియు పిలుపు యొక్క బిరుదుగా ఉండేది (BDB 713).

1. ఇది సమూహికంగా ఉపయోగింపబడేది
   a. పితరుల ఒక గుంపువలె – ద్వితీ. 9:27
   b. ప్రవక్తలు – 2 రాజులు 9:7; 17:13; ఎజ్రా 9:11; యిర్మియా 7:25; 26:5; 29:19; 35:15; 44:4
   c. ఇశ్రాయేలీయులు – కీర్త. 105:6; 136:22; యెషయా 41:8-9; 42:18-19; 44:1,2,21; 45:4; 48:20; 49:3; యిర్మియా 30:10; 46:27,28
   d. 1వ. వచనానికి ప్రాచీనభాషాంతరము ఒక వచనాన్ని కలిపింది, ఇది స్థానిక ఇశ్రాయేలీయులకు సూచించునట్లు చేసింది ("యాకోబు నా సేవకుడు, ఆయనకు సహాయము చేసెదను, ఇశ్రాయేలీయుల నేను ఎన్నుకొన్న ప్రజలు")

2. ఇది ఒక వ్యక్తిగత భావంతో ఉపయోగింపబడింది

   a. అబ్రహాము – ఆది. 26:24; కీర్త. 105:6

   b. యోబు – యోబు 1:8; 2:3; 42:7:8

   c. ఇస్సాకు – ఆది. 24:14

   d. యాకోబు – 1 దిన. 16:13; కీర్త. 105:6; యెహె. 28:25

   e. మోషే – నిర్గ. 14:31; సంఖ్యా 12:7-8; ద్వితీ. 34:5; యెహో. 1:1-2,7,13,15

   f. యెహోషువా – యెహో. 24:29; న్యాయా. 2:8

   g. కాలేబు – సంఖ్యా. 14:24

   h. దావీదు – యెహె. 37:25

   i. జరూబబేలు – హగ్గయి 2:23

   j. సొలోమోను – 1 రాజులు 3:8

   k. యెషయా – యెషయా 20:3; 44:26

   l. యేసు – మత్తయి 12:15-21 దీనిని యెషయా 42:1-4 నుండి తీసికొనబడింది.

▣ **"ఎవరినైతే. . .నేను"** యెహోవా ఏమి చేశాడో మరియు తన ప్రత్యేక సేవకుని కొరకు ఏమి చేయబోతున్నాడో గమనించండి.

1. నేను ఆదుకొను, 1 వ. వచనము
2. నా ప్రాణమునకు ప్రియుడు, 1వ. వచనము
3. నా ఆత్మను ఉంచి ఉన్నాను, 1వ. వచనము

▣ **"ఆయన. . .చేస్తాడు"** సేవకుడు చేయబోతున్న కార్యాలను చూడండి (వరుస అసంపూర్ణ క్రియాపదాలు)

1. అతడు అన్యజనులకు న్యాయము కనపరచును (అది., విశ్వవ్యాప్తక సూచనము, చూ. 1; 4b,c వచనాలు)
2. ఆయన కేకలు వేయడు, 2వ. వచనము
3. ఆయన అరువడు, 2వ. వచనము
4. ఆయన తన కంఠస్వరము వీధిలో వినబడనియ్యడు, 2వ. వచనము
5. ఆయన నలిగిన రెల్లును విరువడు, 3వ. వచనము
6. మకమకలాడుచున్న జనుపనార వత్తిని ఆర్పడు, 3వ. వచనము
7. అతడు సత్యము ననుసరించి న్యాయము కనుపరచును, 3వ. వచనము
8. అతడు మందగిలడు, 4వ. వచనము
9. ఆతడు నలుగుడువడడు, 4వ. వచనము
10. భూలోకమున న్యాయము స్థాపించును, 4వ. వచనము

▣ **"నేను ఏర్పరచుకొన్నవాడు"** ఈ పదము (BDB 103, KB 119) యెహోవా తనకు సేవచేయడానికి ఎన్నుకొన్న ప్రజలు, స్థలాలు, గుంపులను తెలియజేస్తున్నది.

1. సామూహిత ఎంపికలు

   a. పితరుల యొక్క వంశము – ద్వితీ. 4:37; 10:15

b. ఇశ్రాయేలీయులు – ద్వితీ. 7:7; కీర్త. 135:4; యెషయా 44:1; యెహె. 20:5

c. ప్రజలు – 1 రాజులు 3:8

d. యూదా యొక్క తెగ – 1 దిన. 28:4; కీర్త. 78:68

e. లేవీయులు – 1 దిన. 15:2; 2 దిన. 29:11

2. వ్యక్తులు

a. అబ్రహాము – నెహ. 9:7

b. యాకోబు – కీర్త. 135:4

c. అహరోను – సంఖ్యా. 16:5; 17:5; Ps. 105:26

d. దావీదు – 1 సమూ. 10:24; 16:8,9,10; కీర్త. 78:70

e. సొలొమోను – 1 దిన. 29:1

f. జెరూబబేలు – హగ్గయి 2:23

3. స్థలాలు (అది., దేవాలయము) – ద్వితీ. 12:5,11,14,18,21,26; 14:23,24,25

▣ **"నా ప్రాణ ప్రియుడు"** ఇది యేసు కొరకు తండ్రి ఉపయోగించిన బిరుద లాంటిదే, "నా ప్రియుడు" (చూ. మత్తయి 3:17; 17:5).

▣ **"అతనియందు నా ఆత్మను ఉంచి ఉన్నాను"** ఇది కార్యభారము కొరకు అభిషేకించబడి, సన్నద్ధునిగా ఉన్న సేవకుని సూచిస్తున్నది (చూ. 11:2; 59:21; 61:1). 40:7 లోని ప్రత్యేక అంశము: బైబిలు యందలి "ఆత్మ" (*pneuma*) చూడుము.

## ప్రత్యేక విషయము: ఆత్మ యొక్క మానవీకరణ THE PERSONHOOD OF THE SPIRIT

### ప్రత్యేక విషయము: ఆత్మ యొక్క మానవీకరణ

పా.ని.లో "దేవుని యొక్క ఆత్మ" (అంటే., *ruach*) యెహోవా ఉద్దేశ్యాన్ని నెరవేర్చే ఒక శక్తియై యుంది. అది ఒక వ్యక్తి అని చెప్పడానికి ఆధారము లేదు (అది., పా.ని. ఏక దేవత్వము, ప్రత్యేక అంశము: ఏకదేవతారాధన చూడుము). అయితే, క్రొ.ని.లో ఆత్మ యొక్క పూర్తి వ్యక్తిత్వము మరియు లక్షణాలు వ్రాయబడి ఉన్నాయి:

1. ఆయన దూషణకు గురి కాగలడు (చూ. మత్తయి 12:31; మార్కు 3:29)
2. ఆయన బోధిస్తాడు (చూ. లూకా 12:12; యోహాను 14:26)
3. ఆయన సాక్ష్యమై ఉంటాడు (చూ. యోహాను 15:26)
4. ఆయన ఒప్పుకొనేటట్లు చేస్తాడు, నడిపిస్తాడు (చూ. 16:7-15)
5. ఆయన "ఎవరు" అని పిలువ బడ్డాడు (*hos*) (చూ. ఎఫెసీ. 1:14)
6. ఆయన దుఃఖపరచ బడుతాడు (చూ. ఎఫెసీ. 4:30)
7. ఆయన ఆర్పబడుతాడు (చూ. I థెస్స. 5:19)
8. ఆయన అటంకపరచబడుతాడు (చూ. అ.కా. 7:51)
9. ఆయన విశ్వాసుల తరుపున వాదిస్తాడు (చూ. యోహాను 14:26; 15:26;16:7)
10. ఆయన కుమారుని మహిమపర్చుతాడు (చూ. యోమాను 16:14)

త్రియేకత్వ వాక్యాలు (ఇక్కడ అనేకమైన వాటిలో మూడు, ప్రత్యేక అంశము: త్రియేకత్వము చూడుము) కూడా ముగ్గురు వ్యక్తులను గురించి మాట్లాడుతున్నాయి.

1. మత్తయి 28:19
2. కొరింథీ. 13:14
3. పేతురు 1:2

గ్రీకు పదము "ఆత్మ" (*pneuma*) నపుంసక లింగములో ఉన్నప్పటికి, ఆత్మను సూచించనప్పుడు, క్రొ.ని. తరచూ పుంలింగ ప్రదర్శక విశేషణముగా ఉపయోగింపబడింది (చూ. యోహాను 16:8,13-14).

మానవ చర్యలకు ఆత్మ జత చేయబడింది.

1. అ.కా. 15:28
2. రోమా 8:26
3. 1 కొరింథీ. 12:11
4. ఎఫెసీ. 4:30

అ.కా. ఆరంభములో ఆత్మయొక్క పాత్ర తెలియపరచబడింది (యోహాను సువార్తలో వలె). పెంతుకోస్తు పండుగ దినాన్నే ఆత్మ పని ప్రారంభము కాలేదు కాని ఇది ఒక క్రొత్త అధ్యాయానికి ప్రారంభము. యేసుకు పరిశుద్ధాత్మ ఎప్పుడూ ఉండేది. ఆయన బాప్తిస్మము పరిశుద్ధాత్మ పనికి ప్రారంభము కాదు కాని, ఇది ఒక క్రొత్త అధ్యాయము. ప్రభావము గలిగిన సువార్త పరిచర్యచేయడానికి లూకా సంఘాలను సిద్ధపరిచాడు. ఇప్పటికి యేసే గురి. ఆత్మ ప్రభావంతంగా ఉన్నదంటే, అది తండ్రి ప్రేమ, క్షమాపణ మరియు మనుష్యులను తన స్వరూపానికి సమన్వయ పరచుకోవడమే గురి (ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నిత్య విమోచన ప్రణాళిక చూడుము)!

Copyright © 2014 Bible Lessons International

▣ **"ఆయన న్యాయమును స్థాపించును"** 40:14 లోని ప్రత్యేక అంశమును చూడుము.

▣ **"అన్యజనులకు"** ఈ వచనము మరియు 4b మరియు c, 6c మరియు d, 10-12 లలోని విశ్వవ్యాప్తిక సూచనలను గమనించండి! ఇశ్రాయేలు యొక్క ప్రవక్తలందరిలో యెహోవా యొక్క భౌష్యత్తు రాజ్యములో అన్యుల యొక్క చేరికను మరింత స్పష్టంగా యెషయా చూడగలిగాడు!

**42:2 "అతడు కేకలు వేయడు అరువడు"** ఇది బహుశా వీటిలో ఒకటి కావచ్చు

1. 53:7 తో కలపబడింది, ఇది యేసు యొక్క విచారణను సూచిస్తున్నది
2. తన పరిచర్య యొక్క మౌన శైలి యొక్క వివరణ
3. సేవకునికి అవసరము లేని సహాయము కొరకైన ఒక ప్రార్ధనకు ఒక సూచన (చూ. 65:14)

ఈ పదము యొక్క శబ్దార్థము బలంగా #3 ను ప్రతిపాదిస్తున్నది.

**43:3 "నలిగిన రెల్లును. . .మకమకలాడుచున్న జనుపనార వత్తిని"** ఇది ఎలాగో గాయపడిన మరియు ఒత్తిడికి గురియైన వారికి కనికరము, అవగాహన మరియు సహనమును గురించిన పరచర్యను తెలియజేస్తున్నది (చూ. 57:15).

▣

**NASB, NRSV,**

**NJB** **"విశ్వసనీయంగా"**

**NKJV, LXX** **"సత్యము"**

**JPSOA** **"సత్యమైన మార్గము"**

హెబ్రీ మూలము אמת (BDB 52) గా ఉంది మరియు ఇక్కడ మాత్రమే ఉంది. UBS Text Project gives "సత్యము" నకు "A" రేటింగు ఇచ్చింది, "అన్యజనులకు" కాదు (చూ. NEB). "సత్యము" మరియు "విశ్వసనీయత" మూలపదము యొక్క అర్థానికి భాషాంతర పరిధిలోనివి.

**ప్రత్యేక అంశము: పాతనిబంధన యందలి విశ్వాసము, నమ్మకము, ఆధారితము మరియు విశ్వసనీయత** SPECIAL TOPIC: Believe, Trust, Faith, and Faithfulness in the Old Testment

**ప్రత్యేక అంశము: పాతనిబంధన యందలి విశ్వాసము, నమ్మకము, ఆధారితము మరియు విశ్వసనీయత**

I. ప్రారంభపలుకులు

క్రొ.ని.లో ఈ సిద్ధాంతపరమైన ఈ అంశము యొక్క వాడకము చాలా ప్రాముఖ్యము అని చెప్పక తప్పదు. పా.ని. నిర్వచించనంత స్పష్టముగా ఇక్కడ చెప్పబడలేదు. ఇది అక్కడ ఉంది, కానీ కొన్ని ప్రత్యేకించబడిన కీలక వాక్యభాగాలు మరియు వ్యక్తులను గురించి చెప్పునప్పుడు మాత్రమే ప్రదర్శింపబడింది.

పా.ని. మిశ్రమాలు

A. వ్యక్తులు మరియు సమాజము

B. వ్యక్తిగత పోరాటము మరియు ఒడంబడిక విధేయత

విశ్వాసము వ్యక్తిగా పోరాటము మరియు అనుదిన జీవనశైలి నిఘంటు రీతులలో (అది., పదముల అధ్యయనము) దీనిని వివరించుటకంటే ఒక వ్యక్తిగా దీనిని వివరించడము సులభము. ఈ వ్యక్తిగత కోణాలను ఈ క్రింది వారలో ఉదహరించవచ్చును.

A. అబ్రహాము మరియు ఆయన వంశము

B. దావీదు మరియు ఇశ్రాయేలీయులు

ఈ మనుష్యులు దేవుని కలిసికొని ఎదుర్కొని నందున వారి జీవితాలు శాశ్వతముగా మార్చబడ్డాయి (పరిపూర్ణ జీవితాలుగా కాదు కాని విశ్వాసములో కొనసాగారు). పరీక్ష బలహీనతలను తెలియజేసి, దేవుని కలవడమును బట్టి వారి విశ్వాసము బలపడింది, అయితే నమ్మకమైన సన్నిహిత సంబంధాలు పోను పోను కొనసాగుతూనే ఉండినవి. ఇది పరీక్ష మరియు శుభ్రత, అయితే వారి దైవభక్తి, జీవన శైలికి ఇది ఒక నిరంతర ఋజువు.

II. ప్రధాన మూల పదము యొక్క ఉపయోగము

A. אמן (BDB 52, KB 63)

1. క్రియాపదము

a. *Qal* కాండము – నిలబెట్టుటయు, పోషించుటకు (అది., 2 రాజులు 10:1,5; ఎస్తేరు 2:7, మతేతర సిద్ధాంత ఉపయోగము)

b. *Niphal* కాండము – రూఢి పరచుటకు లేక స్థిరపరచుటకు, స్థాపించుటకు, నిర్ధారించుటకు, విశ్వాసముగా ఉండుటకు లేక విశ్వసనీయత

(1) మానవుని యొక్క, యెషయా 8:2; 53:1; యిర్మయా 40:14

(2) వస్తువు యొక్క, యెషయా 22:23

(3) దేవుని యొక్క, ద్వితీ. 7:9; యెషయా 49:7; యిర్మియా 42:5

c. *Hiphil* కాండము – స్థిరముగా నిలుచుటకు, విశ్వసించుటకు, నమ్ముటకు

(1) అబ్రహాము దేవునిని విశ్వసించాడు, ఆ.కా. 15:6

(2) ఐగుప్తులోని ఇశ్రాయేలీయులు విశ్వసించారు, నిర్గ. 4:31; 14:31 (ద్వితీ. 1:32లో తిరస్కరించబడింది)

(3) ఇశ్రాయేలీయులు దేవుడు మోషే ద్వారా మట్లాడిన దానిని నమ్మారు, నిర్గ. 19:9; కీర్త. 106; 12,24

(4) ఆహాజు దేవుని యందు నమ్మిక ఉంచలేదు, యెషయా 7:9

(5) ఎవరైతే దాని ఆయన యందు విశ్వసించారో, యెషయా 28:16

(6) దేవుని గురించిన సత్యాల విశ్వాసము, యెషయా 43:10-12

2. నామవాచకము (పుంలింగము) – విశ్వసనీయత (అడి., ద్వితీ. 32:20; యెషయా 25:1; 26:2)

3. క్రియావిశేషణము – నిజంగా, వాస్తవంగా, నేను సమ్మతిస్తున్నాను, అలాగే (చూ. ద్వితీ. 27:15-26; 1 రాజు. 1:36; 1 కొరింథీ. 16:36; యెషయా 65:16; యిర్మియా 11:5; 28:6). ఇది పా.ని.లో మరియు క్రొ.ని.లో వాడే "ఆమెన్" అనే సాహిత్య సంబంధి.

B. אמת (BDB 54, KB 68) స్త్రీలింగ నామవాచకము, దృఢత్వము, విశ్వసనీయత, సత్యము

1. మానవుని యొక్క, యెషయా 10:20; 42:3; 48:1

2. దేవుని యొక్క, నిర్గ. 34:6; కీర్త. 117:2; యెషయా 38:18,19; 61:8

3. సత్యము యొక్క, ద్వితీ. 32:4; 1 రాజు. 22:16; కీర్త. 33:4; 98:3; 100:5; 119:30; యిర్మియా 9:5; జకర్యా 8:16

C. אמונה (BDB 53), దృఢత్వము, నిలకడ, విశ్వసనీయత

1. చేతులు యొక్క, నిర్గ. 17:12

2. కాలము యొక్క, యెషయా 33:6

3. మానవుల యొక్క, యిర్మియా 5:3; 7:28; 9:2

4. దేవుని యొక్క, కీర్త. 40:11; 88:12; 89:1,2,5,8; 119:138

III. ఈ పా.ని. భావము యొక్క పౌలు ఉపయోగము

A. పౌలు దమస్కు దారిలో యేసుతో కలయిక, యెహోవా అంటే తన క్రొత్త అర్థానికి మరియు పా.ని. అర్థానికి ఆధారమైంది (చూ. అ.కా. 9:1-9; 22:3-16; 26:9-18.).

B. తన క్రొత్త అవగాహనకు బలము నిచ్చే మూలపదము – ను ఉపయోగించిన రెండు కీలక పా.ని. పాఠ్య భాగాలను ఆయన పా.ని. నుండి కనుగొన్నాడు (אמן).

1. ఆ.కా. 15:6 - దేవుని ద్వారా ప్రారంభించిన అబ్రాము యొక్క దేవుని కలయిక (ఆదికాండము 12). ఇది ఒక విశ్వాసానికి విధేయతపూర్వక జీవితాన్ని కలుగ జేసింది (ఆదికాండము 12-22). పౌలు దీనిని రోమా 4 మరియు గలతీ. 3లలో ఒక జాడగా చెప్పాడు.

2. యెషయా 28:16 - ఎవరైతే దీని యందు నమ్మిక ఉంచుతారో (అది., దేవుడు పరీక్ష చేసి, స్థిరముగా ఉంచిన మూలరాయి) ఎన్నటికీ

   a. రోమా 9:33, "అవమానించబడదు" లేక "నిరాశపరచబడదు"

   b. రోమా 10:11, పైన ఇవ్వబడిన దానివలె

3. హెబ్రీ. 2:4 – ఎవరైతే విశ్వాసము గల దేవుని తెలిసికొన్నారో వారు విశ్వాసముగా జీవితాలను జీవించాలి (చూ. యిర్మీయా 7:28). పౌలు ఈ పాఠ్యమును రోమా 1:17 మరియు గలతీ. 3:11 లో ఉపయోగించాడు (హెబ్రీ. 10:38ని కూడా గమనించుము).

IV. పా.ని. భావము యొక్క పేతురు ఉపయోగము

A. పేతురు చేర్పులు

1. యెషయా 8:14 – 1 పేతురు 2:8 (అవరోధము)
2. యెషయా 28:16 – 1 పేతురు 2:6 (మూలరాయి)
3. కీర్త. 118:22 – 1 పేతురు 2:7 (త్యణీకరించబడిన రాయి)

B. ఆయన ఇశ్రాయేలీయులను గురించి వివరించిన ప్రత్యేక భాష "ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తైన ప్రజలునై" ఈ క్రింది వాటినుండి తీసికొన్నాడు:

1. ద్వితీ. 10:15; యెషయా 43:21
2. యెషయా 61:6; 66:21
3. నిర్గ. 19:6; ద్వితీ. 7:6

దీనిని ఇప్పుడు క్రీస్తులో విశ్వాసముంచిన సంఘముల కొరకు ఉపయోగింపబడుతుంది. (చూ. 1 పేతురు 2:5,9)

V. భావము యొక్క యోహాను ఉపయోగము

A. దీని క్రొ.ని. ఉపయోగము

"విశ్వాసించడము" అనే ఈ పదము గ్రీకు (పిస్టియియో) పదము, ఇది "విశ్వాసము," "నమ్మకము", లేక "విశ్వసనీయత"గా కూడా తర్జుమా చేయబడింది. ఉదాహరణకు నామవాచకము యోహాను సువార్తలో కనిపించలేదు, అయితే క్రియ తరచూ ఉపయోగించబడింది. యోహాను 2:23-25లో నజరేయుడైన యేసును ఒక మెస్సయగా జనసమూహము నిజంగా నమ్మిందని చెప్పలేము. కేవలము బాహ్యానికే "విశ్వాసము"ను ఉపయోగించిన ఇతర ఉదాహరణలు యోహాను

8:31-59 మరియు అ.కా. 8:13, 18:24. నిజమైన బైబిలు విశ్వాసము ప్రారంభ ప్రతిస్పందన కంటే ఎక్కువైనది. ఇది శిష్యరిక విధానమును అనుసరించాలి (చూ. మత్తయి 13:20-22,31-32).

B. విభక్తులతో దీని ఉపయోగము

1. *eis* అంటే "లోపలికి" అని అర్థము. ఈ ప్రత్యేక నిర్మాణము విశ్వాసులను యేసులో నమ్మకము/విశ్వాసము ఉంచడానికి ఉద్ఘాటిస్తున్నది.
    a. ఆయన నామములోనికి (యోహాను 1:12; 2:23; 3:18; 1 యోహాను 5:13)
    b. ఆయన లోనికి (యోహాను 2:11; 3:15,18; 4:39; 6:40; 7:5,31,39,48; 8:30; 9:36; 10:42; 11:45,48; 12:37,42; మత్తయి 18:6; అ.కా. 10:43; ఫిలిప్పీ. 1:29; 1 పేతురు 1:8).
    c. నా లోనికి (యోహాను 6:35; 7:38; 11:25,26; 12:44,46; 14:1,12; 16:9; 17:20)
    d. కుమారుని లోనికి (యోహాను 3:36; 9:35; 1 యోహాను 5:10)
    e. యేసు లోనికి (యోహాను 12:11; అ.కా. 19:4; గలతీ. 2:16)
    f. కాంతి లోనికి (యోహాను 12:36)
    g. దేవుని లోనికి (యోహాను 14:1)
2. *ev* యోహాను 3:15; మార్కు 1:15; అ.కా. 5:14లో వలె "లోపల" అని అర్థము
3. *epi* మత్తయి 27:42; అ.కా. 9:42; 11:17; 16:31; 22:19; రోమా 4:5,24; 9:33; 10:11; 1 తిమోతి 1:16; 1 పేతురు 2:6లో వలె "లోపల" లేక "మీద" అని అర్థము.
4. గలతీ. 3:6; అ.కా. 18:8; 27:25; 1 యోహాను 3:23; 5:10 లో వలె విభక్తి లేని ఒక చతుర్థీ విభక్తి
5. *hoti*, దేనిని నమ్మాలి అనే విషయాన్ని తెలియజేసే "దానిని నమ్ము" అనే అర్థాన్ని ఇస్తున్నది
    a. యేసు దేవుని పరిశుద్ధుడు (యోహాను 6:69)
    b. యేసు ఉన్నవాడు అయిఉన్నాడు (యోహాను 8:24
    c. యేసు తండ్రిలో ఉన్నాడు, తండ్రి యేసులో ఉన్నాడు (యోహాను 10:38)
    d. యేసు ఒక మెస్సయ (యోహాను 11:27; 20:31)
    e. యేసు దేవుని కుమారుడు (యోహాను 11:27; 20:31)
    f. యేసు తండ్రి చేత పంపబడ్డాడు (యోహాను 11:42; 17:8,21)
    g. యేసు తండ్రితో ఉన్నవాడు (యోహాను 14:10-11)
    h. యేసు తండ్రి దగ్గరనుండి వచ్చాడు (యోహాను 16:27,30)
    i. యేసు తండ్రి ఒడంబడిక పేరైన "నేనై ఉన్నాను" అన్న పేరుతో గుర్తించబడ్డాడు (యోహాను 8:24; 13:19)
    j. మనము ఆయనతో నివసిస్తాము (రోమా 6:8)
    k. యేసు మరణించి, తిరిగి లేచాడు (1 థెస్స. 4:14)

VI. ముగింపు

A. దైవ మాటలకు/వాగ్దానాలకు మానవుని ప్రతిస్పంధనే బైబిలు పరమైన విశ్వాసము. ఎప్పుడు దేవుడే ప్రారంభిస్తాడు (అది., యోహానున 6:44,65) అయితే ఈ దైవ సంభాషణలో ఒక భాగముగా మానవులకు ప్రతిస్పంధించ వలసిన

అవశ్యకత ఉంది (అది., ప్రత్యేక అంశము: నిబంధన చూడుము)

1. పశ్చాత్తాపము (ప్రత్యేక అంశము: పశ్చాత్తాపము చూడుము)
2. విశ్వాసము/నమ్మకము (ప్రత్యేక అంశము: విశ్వాసము, నమ్మకము లేక ఆధారపడడం చూడుము)
3. విధేయత
4. ఓర్పు (ప్రత్యేక అంశము: ఓర్పు చూడుము)

B. బైబిలు సంబంధిత విశ్వాసము ఈ కింది విధంగా ఉంది

1. ఒక వ్యక్తిగత సంబంధము (ప్రారంభ విశ్వాసము)
2. బైబిలు సత్యము యొక్క ఒక ప్రమాణము (దేవుని బయలుపాటులో విశ్వాసము, అది., దేవుని వాక్యము)
3. ఆ విశ్వాసానికి ఒక క్రమమైన విధేయత కలిగిన ప్రత్యుత్తరము (అనుదిన విశ్వాసము)

బైబిలుపరమైన విశ్వాసము అనేది పరలోకానికి ఒక టిక్కట్టు కాదు కాని ఒక జీవితభీమా కాదు. ఇది ఒక వ్యక్తిగత సంబంధము. సృజించడానికి, దేవుని స్వరూపములో మానవుని చేయడానికి గల కారణము ఇదే (చూ. ఆ.కా. 1:26-27). "సన్నిహిత సంబంధము" సారాంశమై ఉంది. దేవుడు సహవాసమును కోరుకొంటున్నాడు గాని ఒక నిర్దేశితమైన మత సిద్ధాంత నిలకడను కాదు! అయితే పరిశుద్ధ దేవునితో సహవాసము కలిగి ఉండడానికి అది పిల్లలు ఒక కుటుంబ లక్షణాలను ప్రదర్శించాలని కోరుకొంటున్నది (పరిశుద్ధత, చూ. లేవీ. 19:2; మత్తయి 5:48; 1 పేతురు 1:15-16). పతనము (చూ. ఆదికాండము 3) సక్రమముగా ప్రతిస్పందించే మన సామర్థ్యాన్ని పోగొట్టింది. కాబట్టి, దేవుడు మన తరుపున (చూ. యెహెజ్కేలు 36:27-38) "క్రొత్త హృదయము" మరియు "క్రొత్త ఆత్మ" కలుగజేశాడు. అవి మనలను విశ్వాసము మరియు పశ్చాత్తాపము ద్వారా తనతో సహవాసము మరియు విధేయించునట్లు చేస్తాయి!

ఇవ్వన్ని కూడా ప్రాముఖ్యము. ఈ మూడింటిని పాటించవలసి ఉంది. దేవుని యెరుగుట (హీబ్రూ మరియు గ్రీకు, రెండింటి భావాలు కూడా) మరియు మన జీవితాలలో ఆయన స్వభావలక్షణాలను ప్రతిబింబించుకొనుటే గురి. ఒకనాటికి పరలోకానికి వెళ్ళడము కాదు, ప్రతిరోజు క్రీస్తులాంటి స్వభావ లక్షణాలు కలిగి ఉండడమే గురి!

C. ఫలితము మానవ విశ్వసనీయత (క్రొ.ని.), ఇది దేవునితో సహవాసము కలిగి ఉండడానికి పునాది కాదు (పా.ని.): ఆయన విశ్వసనీయతతో మానవ విశ్వాసము: ఆయన నమ్మకత్వములో మానవుని నమ్మకము. క్రొ.ని. లోని రక్షణ కోణము యొక్క హృదయము మానవులు ప్రాధమికంగా స్పందించి, ఈ స్పందనను దేవుడు క్రీస్తులో ప్రదర్శించి ప్రారంభించిన కృప, కనికరాలలో నిత్యము కొనసాగించుటే. ఆయన ప్రేమించాడు, అయన పంపాడు, ఆయన అనుగ్రహించాడు; మనము విశ్వాసములో, విశ్వసనీయతలో ప్రత్యుత్తరము ఇవ్వాలి (చూ. ఎఫెసీ. 2:8-9 మరియు 10!

అవిశ్వాస ప్రపంచానికి విశ్వాసులైన ప్రజలు నమ్మకమైన దేవుని బయలు పరచి, వారిని ఆయన యందు వ్యక్తిగత విశ్వాసము లోనికి నడిపించాలనేదే ఆయన కోరిక.

Copyright © 2014 Bible Lessons International

**42:4 ". . .వరకు. . ."** చూడడానికి ఇది "నలుగగ్రొక్కబడుట" (అది., 52:13-53:12) జరుగుతుంది కాని నిర్ణయింపబడిన సమయంలో జరుగుతుంది.

▣ **"భూలోకమున. . .ద్వీపములు"** ఇవి సమాంతరత్వ సంబంధాన్ని కలిగి ఉన్నాయి మరియు, కాబట్టి అవి పర్యాయపదాలు. అన్యజనులకు ఇది మళ్ళీ సూచనగా ఉంది. 41:4 లోని నోట్ చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యము: 42:5-9**

**5ఆకాశములను సృజించి వాటిని విశాలపరచి**
**భూమిని అందులో పుట్టిన సమస్తమును పరచి**
**దానిమీదనున్న జనులకు ప్రాణమును దానిలో నడచు వారికి జీవాత్మను ఇచ్చుచున్న**
**దేవుడైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.**
**6గ్రుడ్డివారి కన్నులు తెరచుటకును**
**బంధింపబడినవారిని చెరసాలలోనుండి వెలుపలికి తెచ్చుటకును**
**చీకటిలో నివసించువారిని బందీగృహములోనుండి వెలుపలికి తెచ్చుటకును**
**7యెహోవానగు నేనే నీతివిషయములలో నిన్ను పిలిచి**
**నీ చేయి పట్టుకొనియున్నాను**
**నిన్ను కాపాడి ప్రజలకొరకు నిబంధనగాను అన్య జనులకు వెలుగుగాను నిన్ను నియమించి యున్నాను.**
**8యెహోవాను నేనే; ఇదే నా నామము**
**మరి ఎవనికిని నా మహిమను నేనిచ్చువాడను కాను**
**నాకు రావలసిన స్తోత్రమును విగ్రహములకు చెంద నియ్యను.**
**9మునుపటి సంగతులు సంభవించెను గదా**
**క్రొత్త సంగతులు తెలియజేయుచున్నాను**
**పుట్టకమునుపే వాటిని మీకు తెలుపుచున్నాను.**

**42:5-9** ఈ వాక్యభాగము సరిగ్గా 40:12-17 వచనాల వలె ఉంది, ఇది యెహోవాను ఒక సృష్టికర్త మరియు భౌతికసంబంధ సృష్టి యొక్క సర్వశక్తిమంతుడుగా ఉద్ఘాటిస్తున్నది.

**42:5 "దేవుడైన యెహోవా"** ఇవి దేవునికి ఉన్న రెండు పేర్లు (40:3 లోని ప్రత్యేక అంశము చూడుము).

1. *El* – ప్రాచీన తూర్పు సమీపాలలో ఇది దేవుని యొక్క సర్వసాధారణ పేరు (BDB 42). ఇక్కడ దీనికి ఒక నిర్ణయాత్మక ఉపపదము ఉంది
2. యెహోవా – "ఉన్నవాడు" అనే క్రియ నుండి దేవునికి ఇవ్వబడిన ఒక నిబంధన పేరు (BDB 217)

▣ **"సృష్టింపబడెను"** ఈ క్రియ BDB 135, KB 153, *Qal* సకర్మక అసమాపక క్రియ) దేవుని సృజనాత్మకతకు ప్రత్యేకంగా ఉపయోగించబడింది (చూ. ఆది. 1:1).

▣ **"ఆకాశములు"** క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

▣

**ప్రత్యేక అంశము: ఆకాశము** SPECIAL TOPIC: HEAVEN

**ప్రత్యేక అంశము: ఆకాశము**

హీబ్రూ పదము (BDB 1029, KB 1559 "పరలోకము", "ఆకాశము", ఖగోళము," "గాలి" అని తర్జుమా చేసింది) అనేకమైన వాటిని సూచించగలదు (అది., సృష్టిలోని విశాలాలు లేక గోళాలు):

1. ఆ.కా. 1:8-20లో ఇది మేఘాలు కదిలి, పక్షులు ఎగురుతున్న భూమిపైనున్న వాతావరణాలని సూచిస్తున్నది.
2. భూమి పైనున్న ఈ విశాలము (చూ. ఆ.కా. 1:6,20; యెషయా 40:22; 42:5) నుండి దేవుడు వర్షమును పంపుతున్నాడు (అది., "పరలోకము కిటికీలు," చూ. కీర్త. 78:23-29; మలాకీ 3:10 లేక "పరలోకము నీళ్ళ జడీలు," చూ. యోబు 38:37).
3. ఈ విశాలములోనే నక్షత్రాలు, గ్రహాలు కదులుతున్నాయి (రెండు పరిమాణాలు). ఇది సృష్టింపబడిన అన్ని విశ్వవ్యవస్థలను సూచించవచ్చు (కోట్లాది నక్షత్రమండలాలు).
4. ఈ విశాలము పైన దేవుని నివాసస్థానము ఉంది (అది., మూడవ లేక ఏడవ ఆకాశము; ప్రత్యేక అంశము: ఆకాశాలు మరియు మూడవ ఆకాశము). ఇది అన్నిటికంటె ఎత్తైన ఆకాశము (ఉదా., ద్వితీ. 10:14; 1 రాజులు 8:27,30,32; కీర్త. 2:4; 148:4; యెషయా 66:1).
5. ఆధ్యాత్మిక ఉద్ఘాటనలు
    a. దేవుడు సర్వ సృష్టికర్త.
    b. ఆయన సృష్టిని తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు (అది., వెలుగు మరియు చీకటి, వర్షము మరియు కరవు)
    c. ఆయన పరలోక జ్యోతులను సృష్టించి, వాటిని వాటి వాటి స్థానములో ఉంచాడు (సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, గ్రహాలు, తోకచుక్కలు).
    d. ఇక్కడ వాస్తవిక గోళాలు, మండలాలు ఉన్నాయి:
        1) భూమి
        2) భూమి పైభాగములో
        3) కనిపించనవి/దూత గళము (చూ. కొలస్సీ. 1:16)
        4) దేవుని సన్నిధి మరియు ఆయన నివాసస్థలము
    e. అవన్నీ ఒకదానితో ఒకటి కలిసి, ఆయన చిత్తాన్ని బట్టి నియంత్రించబడుచున్నాయి

Copyright © 2014 Bible Lessons International

▣

**NASB** **"వంశము"**

**NKJV, NRSV** **"ఏదైతే దాని నుండి వచ్చిందో"**

**TEV** **"అక్కడ నివసించేదంతా"**

**NJB** **"దాని నుండి ఏది వచ్చిందో"**

**JPSOA** **"అది దేనినైతే ముందుకు తెచ్చిందో"**

ఈ పదానికి (KB 993) రెండు పునశ్చరణలు ఉన్నాయి.

1. మొక్కలు – యోబు 31:8; యెషయా 34:1; 42:5
2. మానవులు (వంశాలకు సాదృశ్యము) - యోబు 5:25; 21:8; 27:14; యెషయా 22:24; 44:3; 48:19; 61:9; 65:23

"ఎవరైతే" అనే వరుసలను గమనించండి

1. ఆకాశములను సృష్టించిన
2. వాటిని విశాలపరచి
3. భూమిని పరచి
4. అందులోని సమస్తాన్ని పరచి
5. "జీవము"ను (*nephesh*, BDB 675) అందులోని ప్రజలకు ఇచ్చెను
6. అందులో నడిచేవాటికి "ఆత్మ" ను ఇచ్చెను (*ruah*, BDB 924)

అవి ఒకవేళ ఆదికాండము 1 ని కలిపే నిర్మాణాలు అయితే, అప్పుడు మొక్కలు అనేది సరైన అర్థముగా ఉంది. ఒకవేళ అవి ఒక రకమైన పర్యాయపద సమాతరత్వాలు అయితే అపుడు ప్రజలు అనేదే గురిగా ఉంది. జీవము, భౌతికము కాదు, యెహోవా దగ్గర నుండి వచ్చింది. ఆయనే నిత్యనివాసి, జీవమున్న ఒకేఒక దేవుడు!

**42:6-7** ఈ వచనాలు తన నిబంధన ప్రజల కొరకు యెహోవా ఏమి చేయబోతున్నాడో వివరిస్తున్నాయి. ఆయన వారిని ఒక ఉద్దేశానికి ఎన్నుకొన్నాడు (40:15 లోని ప్రత్యేక అంశాన్ని చూడుము).

1. నీతి కొరకు వారిని పిలచెను (BDB 894, KB 1128, *Qal* సంపూర్ణము)
2. వారిని చేయి పట్టుకొని ఉన్నాడు (BDB 304, KB 302, *Hiphil* జస్సీవు)
3. వారిని కాపాడును (BDB 665, KB 718, *Qal* అసంపూర్ణము)
4. వారిని నిబంధన ప్రజలవలె నియమించెను (BDB 678, KB 733, *Qal* అసంపూర్ణము)
    a. అన్యజనులకు వెలుగు వలె
    b. గ్రుడ్డివారి కండ్లు తెరిపించుటకు
    c. ఖైదీలను విడిపించుటకు

అబ్రహాము యొక్క సంతానము ఇవి రెండు కూడా

1. ఒక యాజక రాజ్యము
2. ఒక రాజు/యాజకుడు (మెస్సయ, చూ. కీర్తన 110)

లోకమును అంధకారము మరియు పాపపు బంధీనుండి విడిపించుటకు వచ్చినవాడు (ఆదికాండము 3).

#3 యొక్క హెబ్రీ మూలపదమును గురించిన కొన్ని సందేహాలు ఉన్నాయి

1. కాపాడుట (נצר) - NASB, NKJV, NRSV
2. నిర్మించుట (יצר) - NJB, JPSOA, REB

మెస్సయ/సేవకుడు ఏమి పూర్తిచేయబోతున్నాడో గమనించండి.

1. నీతియందు ప్రభుత్వము (చూ. 9:6-7; 11:3-4)
2. విశ్వవ్యాప్తక పరిపాలన (చూ. 45:22; 49:6; 52:10; మీకా 5:4)
3. గ్రుడ్డివాళ్ళకు కళ్లు తెరుచుట (చూ. 29:18; 32:3; 35:5)
4. బంధీగృహముల నుండి విడుదల (చూ. 61:1)

**42:8 "యెహోవాను నేనే; ఇదే నా నామము"** ఇది దేవుని యొక్క నిబంధన పేరు. 40:3 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"నా మహిమ"** ఇది నిర్వచించడానికి చాలా కష్టమైన పదము (BDB 458). 6:3 లో ఇది పూర్తి భూమినంతా నింపింది. 40:5 లో ఇది భూమియంతటికి బయలుపరచబడుతుంది. మరో విధంగా ఇది యెహోవా యొక్క వ్యక్తిగత ప్రత్యక్షతను తెలియజేస్తున్నది.

క్రొ.ని. లో యెహోవా యొక్క మహిమ మెస్సయ, యేసు అనే వ్యక్తిలో పూర్తిగా బయలుపరచబడింది (చూ. యోహాను 1:14; 11:4,40; 17:4).

## ప్రత్యేక అంశము: మహిమ (*doxa*) SPECIAL TOPIC: GLORY (DOXA)

### ప్రత్యేక అంశము: మహిమ (*doxa*)

బైబిలు విధానాలలో "మహిమ"ను నిర్వచించడం కష్టము. LXX దాదాపు ఇరవై హెబ్రీ పదాలను తర్జుమా చేయుటకు *doxa* ను ఉపయోగించుకొంది. క్రొ.ని. అంతటా ఇది అనేక విధాలనుగా అనేక సార్లు ఉపయోగింపబడింది. ఇది దేవుడు, యేసు మానవులు మరియు మెస్సకు సంబంధించిన రాజ్యముకు అన్వర్తించబడింది.

పా.ని. లో "మహిమ" (*kabod*, BDB 458, KB 455-458) కు మామూలుగా వాడబడే హీబ్రూ పదం రెండు తూనికలకు ("బరువుగా ఉన్న" KB 455) సంబంధించిన వాణిజ్య పదము. బరువుగా ఉన్నది విలువైనది లేక నికరమైనది. తరుచుగా దేవుని మహత్యమును తెలిపే పదానికి ఇది మరింత వెలుగునిస్తుంది (చూ. నిర్గ. 19:16-18; 24:17; 33:18; యెషయా 60:1-2). ఆయన ఒక్కడే యోగ్యుడు, గౌరవార్హుడు (చూ. కీర్త. 24:7-10; 66:2; 79:9) . పతనమైన మానవజాతి నమ్ముకొనదగిన మెరుగైన వాడు, ఆయన తనను తాను మేఘము, చేయి, లేక పొగతో ధరించుకొని ఉంటాడు (చూ. నిర్గ. 16:7,10; 33:17-23; యెషయా 6:5). యెహోవా కేవలము క్రీస్తుద్వారానే నిజముగా తెలియపరచ బడుతాడు (చూ. యోహాను 1:18; 6:46; 12:45; 14:8-11; కొలస్సీ. 1:15; 1 తిమోతి 6:16; హెబ్రీ. 1:3; 1 యోహాను 4:12).

*Kabod* యొక్క పూర్తి వివరణకు ప్రత్యేక అంశము: మహిమ (పా.ని.) చూడుము. విశ్వాసుల యొక్క మహిమ వారు సువార్తను అర్థము చేసికొని దేవుని మహిమ పరచాలి, వారిని వారు కాదు (చూ. 1 కొరింథీ. 1:29-31; యిర్మీయా 9:23-24). పూర్తి వివరణాత్మక తర్కము కొరకు NIDOTTE, వా. 2, పే. 577-587 చూడుము.

Copyright © 2014 Bible Lessons International

▣ **"మరి ఎవనికిని నా మహిమను నేనిచ్చువాడను కాను"** యెషయా 40:18:26 చూడుము, ఇది యెహోవా యొక్క వాస్తవికతను మరియు విగ్రహాల అవాస్తకతను తెలుపుతున్నది.

**42:9 "క్రొత్త సంగతులు. . .క్రొత్త కీర్తన"** "క్రొత్త" (BDB 294) అనే పదము యెషయా 43:19; 48:6; 62:2; 65:17; 66:33 మరియు ఇంకా క్రొ.ని. లోని ప్రకటన గ్రంథము ఇది అనేక సార్లు వస్తున్నది.

▣ **"మునుపటి సంగతులు. . .పుట్టకమునుపే వాటిని మీకు తెలుపుచున్నాను"** ఇది కూడా తిరగి 40:18-26 వచనాలకు తిరిగి వెళ్ళుతుంది, ఇక్కడ యెహోవా విగ్రహాలను వాటి యాథార్థను చూపించడానికి ప్రవచించమని అడుగుతున్నాడు అయితే అవి చేయలేవు, కాని యెహోవా చేయగలడు!

**NASB (సవరించబడిన) వాక్యము: 42:10-13**

**10సముద్రప్రయాణము చేయువారలారా, సముద్రము లోని సమస్తమా,**

**ద్వీపములారా, ద్వీప నివాసులారా,**

**యెహోవాకు క్రొత్త గీతము పాడుడి**

**భూదిగంతములనుండి ఆయనను స్తుతించుడి.**

**[11]అరణ్యమును దాని పురములును**

**కేదారు నివాస గ్రామములును బిగ్గరగా పాడవలెను**

**సెల నివాసులు సంతోషించుదురు గాక**

**పర్వతముల శిఖరములనుండి వారు కేకలు వేయుదురు గాక.**

**[12]ప్రభావముగలవాడని మనుష్యులు యెహోవాను కొనియాడుదురు గాక**

**ద్వీపములలో ఆయన స్తోత్రము ప్రచురము చేయు దురు గాక**

**[13]యెహోవా శూరునివలె బయలుదేరును**

**యోధునివలె ఆయన తన ఆసక్తి రేపుకొనును**

**ఆయన హుంకరించుచు తన శత్రువులను ఎదిరించును**

**వారియెదుట తన పరాక్రమము కనుపరచుకొనును.**

**42:10-13** ఈ వచనాలు 41:1 లోని "ద్వీపములు" యొక్క విశ్వవ్యాప్తక ఉద్ఘాటన విషయానికి సమాంతరముగా ఉంది. అన్యలు వెలుగు కొరకు ఆశగా ఎదురుచూస్తున్నారు (అది., 2:2-4; 40:4,5,6; 49:6).

ఎవరైతే వెలుగు కొరకు వెదకుతున్నారో వారికి యెహోవా ఆశ్రయము మరియు సహాయకుడుగా ఉన్నాడు (6-7 వచనాలు), అయితే ఎవరైతే విగ్రహాలను అంటిపెట్టికొని ఉన్నారో వారికి ఆయన సైనిక యోధుడు (13వ, వచనము)!

▣ ఈ వచనములో అనేక ఆదేశాలు ఉన్నాయి.

1. "పాడుడి" - BDB 1010, KB 1479, *Qal* ప్రార్ధనార్ధకము, వ. 10
2. "*వారి స్వరములు* ఎత్తుడి" - BDB 669, KB 724, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగించబడింది, వ. 11
3. "బిగ్గరగా పాడుది" - BDB 943, KB 1247, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది, వ. 11
4. "సంతోషముతో కేకలు వేయుదురు" - BDB 846, KB 1011, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది, వ. 11
5. "కొనియాడుదురు" - BDB 962, KB 1321, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది, వ. 12
6. "ప్రచురము చేయుదురు" - BDB 619, KB 665, *Hiphil* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది, వ. 12

**42:10** 10వ. వచనములోని చివరి రెండు వరుసలు 41:1 లోని "ద్వీపములు" అనే ఒకటే గుంపును సూచిస్తున్నవి (చూ. 42:12b).

1. సముద్రములో ప్రయాణము చేయువారలారా
2. ద్వీపములారా

**42:11 "కేదారు"** ఇది (BDB 871) బహుశా అరబ్బు దేశాలను సూచించవచ్చు. హెబ్రీ మూలపదము ఈ కింది వాటిని సూచించగలదు

1. దేశసంచారం చేసే అరబ్బీయుల లాంటివారు - యెషయా 21:16; 42:11; 60:7; యిర్మియా 2:10; 49:28; యెహె. 27:21

2. ఇష్మాయేలు యొక్క పూర్వీకులు – ఆది. 25:13; 1 దిన. 1:29

▣ **"సెల"** దీని అర్థము "బండ" (BDB 709). బహుశా ఇది ఏదోము ముఖ్యపట్టణమైన పెట్రాను సూచించవచ్చు (BDB 701, చూ. 16:1).

▣ **"బిగ్గరగా పాడుడి. . .సంతోషముతో కేకలు వేయుడి"** వారు దేని గురించి సంతోషించాలి? యెహోవా యొక్క మహిమ వారకి వచ్చింది (వ. 12a). అన్యజనులకు వెలుగు వచ్చింది (వ. 6d). ఆ వెలుగు నిబంధన ప్రజలు మరియు యెహోవాను గురించి వారి జ్ఞానమై ఉంది!

**42:13** తన చిత్తాన్ని మరియు తన ప్రజల తిరిగారావడాన్ని అడ్డుకొంటున్న విగ్రహారాధక అన్యజనుల మీద యెహోవా దాడిని ఇది మిలటరీ పదజాలముతో వివరిస్తున్నది.

1. ఆయన శూరుని వలె బయలుదేరును
2. యోధునివలె ఆయన తన ఆసక్తి రేపుకొనును
3. ఆయన హుంకరించును
4. ఆయన యుద్ధ అరుపును అరచును
5. ఆయన తన శత్రువుల మీద గెలుస్తాడు (అది., విగ్రహారాధకులు, చూ. వ. 17)

"ఆతురత" (BDB 888) అనే పదము యెహోవా యొక్క విజయం తధ్యమైన బుద్ధిపూర్వకమైన కార్యాలను చూపించుటకు కూడా 9:7; 26:11; 37:32; 59:17 వచనాలలో ఉపయోగించబడింది!

**NASB (సవరించబడిన) వాక్యము: 42:14-17**

**14చిరకాలమునుండి నేను మౌనముగా ఉంటిని**
**ఊరకొని నన్ను అణచుకొంటిని**
**ప్రసవవేదనపడు స్త్రీవలె విడువకుండ**
**నేను బలవంత ముగా ఊపిరితీయుచు ఒగర్చుచు రోజుచు నున్నాను.**
**15పర్వతములను కొండలను పాడుచేయుదును**
**వాటిమీది చెట్టుచేమలన్నిటిని ఎండిపోచేయుదును**
**నదులను ద్వీపములుగా చేయుదును**
**మడుగులను ఆరిపోచేయుదును.**
**16వారెరుగనిమార్గమున గ్రుడ్డివారిని తీసికొని వచ్చెదను**
**వారెరుగని త్రోవలలో వారిని నడిపింతును**
**వారి యెదుట చీకటిని వెలుగుగాను**
**వంకర త్రోవలను చక్కగాను చేయుదును**
**నేను వారిని విడువక యీ కార్యములు చేయుదును**
**17చెక్కినవిగ్రహములను ఆశ్రయించి పోతవిగ్రహ ములను చూచి**
**మీరే మాకు దేవతలని చెప్పువారు వెనుకకు తొలగి**
**కేవలము సిగ్గుపడుచున్నారు.**

**42:14** ఇది బహుశా నిర్గమ కాలాన్ని సూచించే అవకాశముంది. యెహోవా తన నిబంధన ప్రజల యొక్క నిర్గమాన్ని లోతైన ఉద్వేగాలతో సహించాడు.

1. చిరకాలము నుండి నేను మౌనముగా ఉంటిని
2. ఊరకొని నన్ను అణచుకొంటిని
3. ప్రసవవేదనపడు స్త్రీవలె రోజుచున్నాను
   a. వగర్చుచు (BDB 821, KB 949)
   b. ఎగశ్వాస (BDB 983, KB 1375)
   c. రోజుచు (BDB 675, KB 730)

**42:15-16** తిరిగి వస్తున్న తన నిబంధన ప్రజలకు యెహోవా తన సహాయాన్ని తెలుపుతున్నాడు.

1. 15వ. వచనము తిరిగా రావడానికి రహదారిని చదునుచేసి సిద్ధపరస్తున్న ఒక సాదృశ్యముగా ఉంది (ఇంకా 16d వచనము కూడా)
2. 16a-c తిరిగి వస్తున్న వారి పట్ల తన శ్రద్ధను తెలియజేస్తున్నది
3. 16e-f కార్యము చేయడానికి యెహోవా యొక్క కచ్చితమైన నిర్ణయాన్ని తెలియజేస్తున్నది (రెండు *Qal* సంపూర్ణ క్రియలు)

**42:17** ఇది విగ్రహారాధన మీద యెహోవా యొక్క ఉల్లంఘున మరియు నాశనాన్ని కొనసాగిస్తున్నది (అది., 1:28-31; 44:9-11; 45:16).

**NASB (సవరించబడిన) వాక్యము: 42:18-22**

**18చెవిటివారలారా, వినుడి గ్రుడ్డివారలారా,**
**మీరు గ్రహించునట్లు ఆలోచించుడి.**
**19నా సేవకుడు తప్ప మరి ఎవడు గ్రుడ్డివాడు?**
**నేను పంపు నా దూత తప్ప మరి ఎవడు చెవిటివాడు?**
**నా భక్తుడు తప్ప మరి ఎవడు గ్రుడ్డివాడు?**
**యెహోవా సేవకుడు తప్ప మరి ఎవడు గ్రుడ్డివాడు?**
**20నీవు అనేక సంగతులను చూచుచున్నావు గాని గ్రహింపకున్నావు**
**వారు చెవి యొగ్గిరిగాని వినకున్నారు.**
**21యెహోవా తన నీతినిబట్టి సంతోషముగలవాడై**
**ఉపదేశక్రమమొకటి ఘనపరచి గొప్పచేసెను.**
**22అయినను ఈ జనము అపహరింపబడి దోపుడు సొమ్మాయెను.**
**ఎవరును తప్పించుకొనకుండ వారందరు గుహలలో చిక్కుపడియున్నారు**
**వారు బందీగృహములలో దాచబడియున్నారు**
**దోపుడుపాలైరి విడిపించువాడెవడును లేడు**
**అపహరింపబడిరి తిరిగి రప్పించుమని చెప్పువాడెవడును లేడు.**

**42:18-22** ఈ చరణము నిబంధన ప్రజలను గురించి చెపుతున్నది. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, వారు కూడా విగ్రహారాధకులుగా మారిపోయారు! అయినప్పటికి వారు వారి ఆత్మసంబంధ స్థితికి మరింత బాధ్యతగా ఉండాలి ఎందుకంటే వారు ఈ కిందివి కలిగి ఉన్నారు

1. పితృపారంపర్యము
2. నిబంధనలు
3. వాగ్దానాలు (చూ. రోమా 9:4-5)

ఎవరైతే అన్యజనులకు వెలుగు ఇవ్వవలసి ఉందో వారే తమకు తాము అంధకారంగా మారిపోయారు! వారు యెషయా 6:9-10 యొక్క శాసమును కొనితెచ్చుకొన్నారు, అయితే యెషయా 35:5లో ఆశ ఒకటి ఉంది!

**42:18** రెండు ప్రార్థనార్థకాలను గమనించండి

1. వినుము - BDB 1033, KB 1570, *Qal* ప్రార్థనార్థము
2. చూడుము - BDB 613, KB 661, *Hiphil* ప్రార్థనార్థకము

▣ **"చెవిటివారు. . .గ్రుడ్డివారు"** ఈ పదాలు ఈ సందర్భములో అనేక సార్లు వచ్చాయి మరియు యెషయా 6:9-10 కి ఒక సూచనముగా ఉన్నాయి.

**42:19** బిరుదులు (1) "నా సేవకుడు," 1వ. వరుస; (2) "నా సందేశకుడు," 2వ. వరుస; మరియు (3) "యెహోవా యొక్క సేవకుడు" 4వ. వరుసలలో మధ్యలోని సమాంతరాలను గమనించండి. అలాగే "గ్రుడ్డి" (BDB 734) అనేది మూడుసార్లు రావడాన్ని గమనించండి. వక్రోక్తి ఏమటంటే "గ్రుడ్డివారు" ఈ కింది విధంగా చెప్పబడ్డారు

NASB "నాతో సమాధానముగా ఉన్నవాడు"
NKJV "ఎవరైతే సంపూర్ణుడో"
NRSV "నాకు సమర్పించుకొన్నవాడు"
JPSOA "ఎన్నకొనబడినవాడు"
REB "ఎవరికైతే నమ్మకం ఉందో వాడు"

హెబ్రీ పదము םלשמ (BDB 1023) రూఢిగా లేదు. అనేక సిద్ధాంతాలు ఇక్కడ ఉన్నాయి. చూడడానికి ఇది

1. ఇశ్రాయేలీయుల మరొక బిరుదుకు సమానముగా ఉంది (పైన ఇవ్వబడిన దానిని చూడుము)
2. తన పిలుపుకు మరియు సత్యానికి ఇశ్రాయేలీయులు ఎందరూరంగా ఉన్నారో అనేదానిని తెలుపుతున్న ఒక బిరుదు

**42:20** 1వ. వరుస (చూపుకు సంబంధించి) మరియు 2వ. వరుస (వినికిడికి సంబంధించి)లలోని రెండు భాగాల మధ్యలో స్పష్టమైన సమాతరత్వము ఉంది.

మొదటి జంట MT సంగ్రాహకులు ఒక తేడావలె గురించిన వాటిలో ఒకటి.

1. MT లో "చూచుటకు" *Qal* భావరూపక సంపూర్ణము (*qere*) అని ఉంది
2. యూదా పండితులు "నీవు చూచితివి" *Qal* సంపూర్ణము (*ketiv*, ఇంకా Dead Sea Scrolls లో కూడా ఉంది) అని ప్రతిపాదించారు

**42:21** ఇశ్రాయేలీయులతో ఉన్న సమస్య దేవుని యొక్క ఆజ్ఞలు కాదు, వారు దానిని పాటించలేకపోబడానికి వారిలోని అసమర్థత! పతనము మానవులందరికి ప్రభావితమైంది (చూ. 22వ. వచనము; అది., యెహె. 36:22-38). ఇశ్రాయేలు పాపమునకు పర్యవసానము ఉండినది! యిర్మీయా 31:31-34 యొక్క క్రొత్త నిబంధన ఈ మానవ అసమర్థతకు ఒక పరిష్కారమై ఉంది (చూ. 23-25 వచనాలు)

▣

**NASB, NJB** **"గుహలలో"**

**NKJV, JRSV,**

**JPSOA** **"బొరియలలో"**

MT లో "యౌవ్వనస్థులు" (BDB 104) అని ఉంది కాని సందర్భము ఇదే రూపకము "బొరియలలో" అని తెలుపుతున్నది ((BDB 359).

1. בחורים – యౌవ్వనస్థులు
2. בהורים – బొరియలు

సందర్భము, సందర్భము, సందర్భము కీలకము! పద్యభాగములోని హెబ్రీ సమానత్వము వ్యాఖ్యానించడానికి కీలకమై ఉంది!

**NASB (సవరించబడిన) వాక్యము: 42:23-25**

**23మీలో ఎవడు దానికి చెవి యొగ్గును?**
**రాబోవుకాలమునకై ఎవడు ఆలకించి వినును?**
**24యెహోవాకు విరోధముగా మనము పాపము చేసితివి**
**వారు ఆయన మార్గములలో నడవనొల్లకపోయిరి**
**ఆయన ఉపదేశమును వారంగీకరింపకపోయిరి**
**యాకోబును దోపుసొమ్ముగా అప్పగించినవాడు,**
**దోచుకొనువారికి ఇశ్రాయేలును అప్పగించినవాడు యెహోవాయే గదా?**
**25కావున ఆయన వానిమీద తన కోపాగ్నియు యుద్ధ బలమును కుమ్మరించెను**
**అది వానిచుట్టు అగ్ని రాజచేసెను**
**అయినను వాడు దాని గ్రహింపలేదు**
**అది వానికి అంటుకొనెను గాని వాడు మనస్సున పెట్టలేదు.**

**42:24 "నడుచుట"** ఇది బైబిలులో బైబిలకు సంబంధించిన విశ్వాసము ఒక జీవనశైలి యొక్క సమర్పణ అని చూపించుటకు ఉపయోగింపబడింది, కేవలం ఒక సిద్ధాంతపరమైన అంశము మాత్రమే కాదు. బహుశా ఇదే అపోస్తులుల కార్యాలలోని " ఒక మార్గము" (చూ. 9:2; 19:9,23; 22:4; 24:14,22; మరియు యోహాను 14:6) అని ఆది సంఘము పిలువబడుటకు ఒక ఆధారము కావచ్చు.

## చర్చించుకోడానికి ప్రశ్నలు

ఇది ఒక అధ్యయనం చేయడానికి మార్గదర్శకంగా ఉంచబడిన వాఖ్యానం, అనగా దీని అర్ధము బైబిలును విశ్లేషించుకోడానికి నీవే సొంత బాధ్యను వహించవలసి ఉంటుంది. మనలో ప్రతి ఒక్కరు వారి వారికి ఇవ్వబడిన వెలుగులో నడవాలి. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ ఈ వ్యాఖ్యానంలో ప్రధానమైనవి. దీనిని నీవు ఒక వ్యాఖ్యానకుని కొరకు వదులుకొన కూడదు.

ఈ తర్కణకొరకు ఇవ్వబడిన ప్రశ్నలు ఈ గ్రంధములోని భాగము యొక్క ప్రధాన అంశాలను ద్వారా నీవు ఆలోచించుకొనడానికి సహాయపడడానికి ఇవ్వబడ్డాయి. అవి నిర్ధారకాలు కావు, అవి ఆలోచనను రేకెత్తించడానికి ఉద్దేశింపబడి ఉన్నాయి.

1. ఇశ్రాయేలీయులకు మరియు యూదావారికి ఈ సందేశము ఎందుకింత అవసరమై ఉంది?
2. దేవుని శక్తి ఎందుకు నొక్కిచెప్పబడింది?
3. “నా సేవకుడు” అనే బిరుదు యూదులకు సూచించబడిందా లేక మెస్సయాకు సూచించబడిందా?
4. ఈ వాక్యభాగంలో అన్యుల యొక్క చేరికకు ఇవ్వబడిన అనేక ఉదాహరణలు ఎందుకంత ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి?
5. దేవుడు ఎందుకు యూదులను ఎంపికచేసికొన్నాడు?

# యెషయా 43

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఇశ్రాయేలీయులు విడిపించబడ్డారు | ఇశ్రాయేలీయులు విడిపించబడ్డారు | గ్రుడ్డి మరియు చెవిటి వారైన ఇశ్రాయేలు (42:18-43:7) | తన ప్రజలను కాపాడుతానని దేవుని వాగ్ధానము | ఇశ్రాయేలీయులను కాపాడువాడు మరియు విడుదలచేయు వాడు |
| 43:1-7 | 43:1-7 | 43:1-7 | 43:1-5a | 43:1-7 |
| (1-7) | (1-7) | (1-7) | (1-5a) | (1-7) |
| | | | 43:5b-7 | |
| | | | (5b-7) | |
| ఇశ్రయేలీయులు దేవుని సాక్ష్యము | | సేవక ఇశ్రాయేలు యెహోవాకు సాక్ష్యముగా ఉంది | ఇశ్రాయేలు యెహోవా యొక్క సాక్ష్యము | యెహోవా ఒక్కడే దేవుడు |
| 43:8-13 | 43:8-13 | 43:8-13 | 43:8-9 | 43:8-12a |
| (8-13) | (8-13) | (8-13) | (8-9) | (8-12a) |
| | | | 43:10 | |
| | | | (10) | |
| | | | 43:11-13 | |
| | | | (11-13) | |
| | | | | 43:12b-13 |
| | | | | (12b-13) |
| బబులోను నాశనము చేయబడవలెను | | ఇశ్రాయేలు యొక్క విమోచన మరియు పునరుద్ధరణ (43:14-44:5) | బబులోను నుండి తప్పించుకొనుట | బబులోనుకు విరోధంగా |
| 43:14-21 | 43:14-15 | 43:14-21 | 43:14-15 | 43:14-15 |
| (14-21) | (14-15) | (14-21) | (14-15) | (14-15) |
| | | | | క్రొత్త నిర్గమము యొక్క అద్భుతకార్యము |
| | 43:16-21 | | 43:16-17 | 43:16-21 |
| | (16-21) | | (16-17) | (16-21) |
| | | | 43:18-21 | |
| | | | (18-21) | |

| | | | | |
|---|---|---|---|---|
| ఇశ్రాయేలు యొక్క అపరాధములు | అవిశ్వాసులైన ఇశ్రాయేలుతో విన్నవించుకొనుట | | ఇశ్రాయేలు యొక్క పాపము | ఇశ్రాయేలు కృతఘ్నత |
| 43:22-24 | 43:22-24 | 43:22-24 | 43:22-25 | 43:22-28 |
| (22-24) | (22-24) | (22-24) | (22-25) | (22-28) |
| 43:25-28 | 43:25-28 | 43:25-28 | 43:26-28 | |
| (25-28) | (25-28) | (25-28) | (26-28) | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్,

4. మొదలుగున్నవి.

### సందర్భానుచిత అంతర్దృష్టి

A. 1-7 వచనాలలో యెహోవా యొక్క ఒడంబడిక ప్రజలు స్పష్టంగా బయలుపరచబడగా ఇశ్రాయేలీయుల యొక్క ప్రత్యేక స్థానము.
   1. ఆయన వారిని నిర్మించాడు, 1,7 వచనాలు
   2. ఆయన వారిని విడిపించాడు, 1వ. వచనము
   3. ఆయన వారిని పేరుపెట్టి పిలిచాడు, 1,7 వచనాలు
   4. ఆయన వారిని కాపాడాడు, 2వ. వచనము
   5. ఆయన వారి ఒడంబడిక దేవుడుగా ఉన్నాడు, 3వ. వచనము
   6. ఆయన దృష్టికి వారు విలువైన వారు, 4వ. వచనము

7. ఆయన వారిని ఘనపరచాడు, 4వ. వచనము
8. ఆయన వారిని ప్రేమించాడు, 4వ. వచనము
9. ఆయన వారితో ఉన్నాడు, 5వ. వచనము

B. అన్యజనులకు తనను బయలుపరచాలని వారు ఉపయోగింపబడాలని యెహోవా ఆశించాడు, 8-10 వచనాలు (ప్రత్యేకించి 10c వచనము).

C. 10d-f – 13 వచనాలు యెహోవా యొక్క ప్రత్యేకత యొక్క సిద్ధాంతపరమైన ఉద్ఘాటన. 40:14 లోని ప్రత్యేక అంశము: ఏకదేవత్వము చూడుము.

D. యెహోవా తన ప్రజలను బహిష్కరణ నుండి తిరిగి వెనుకకు రప్పిస్తాడు (5-6,14,16,19-20 వచనాలు)
1. కోరేషు II ద్వారా
2. చివరికి మెస్సయ ద్వారా

E. వారు అర్హులు కానప్పటికి ఇశ్రాయేలీయులను దేవుడు విమోచిస్తాడు (చూ. 22-24 వచనాలు)

F. ఇశ్రాయేలీయుల విమోచకుని వలె యెహోవా ఉండడం ఈ అధ్యాయం యొక్క గురి (చూ. 1,3,11,14,25-26). యెహోవా తాను ఏమై ఉన్నాడో మరియు తన సంకల్పము చొప్పున పనిచేస్తున్నాడు. లోక విమోచన కొరకు ఇశ్రాయేలు దేవుని చేతిలో ఉన్న విలువైన పరికరము.

G. ఈ అధ్యాయంలో ఉపయోగింపబడిన దేవుని యొక్క పేర్లు (40:3 లోని ప్రత్యేక అంశము: దేవునికి ఉన్న పేర్లు చూడుము)
1. **"ప్రభువు"** (1,3,11,14 వచనాలు) యెహోవా – దేవునికి ఉన్న ఒడంబడిక పేరు (చూ. నిర్గ. 3:14), "నేను," అనేది హెబ్రీ క్రియ "ఉన్నవాడను" నుండి వచ్చింది.
2. **"దేవుడు"** (3వ. వచనము; 13వ. వచనములోని "*El*") Elohim – ఇది బహువచన పదము. రబ్బీలు యెహోవా అనే దేవుని పేరు కనకరము కొరకు ఉందని, *Elohim* అనే పేరు సహజ ప్రపంచముతో వ్యవహరిస్తున్నది (అది., సృష్టికర్త, నిర్వాహకుడు) అంటారు. పా.ని. లో ఈ రెండు పేర్లు చాలా సహజంగా ఉపయోగింపబడ్డాయి.
3. **"ఇశ్రాయేలు పరిశుద్ధుడు"** (3,15 వచనాలు) – ఈ బిరుదు దేవుని యొక్క స్వచ్ఛత మరియు ప్రకాశితను తెలియజేస్తున్నది (పరిచయము V, C మరియు 40:25 లోని నోట్ ను చూడండి).
4. **"రక్షకుడు"** (3,11,12 వచనాలు) *Yasha* – ఇది యెహోషువా మరియు యేసు అనే పేర్ల యొక్క ఒకే మూలపదము నుండి వచ్చింది. దీని ప్రధాన అర్థము "వెడల్పుగా ఉండుటకు" లేక "విశాలము" (చూ. 19:20; 45:15,21; 49:26; 60:16; 63:8).
5. **"విమోచకుడు"** (14వ. వచనము) – ఇది *Go'el* వలె ఒకే మూల పదము నుండి వచ్చింది, దగ్గర బంధువు యొక్క విమోచకుడు లేక విడుదల చేయువాడు (చూ. రూతు 4:4,6). ఈ పదము దేవుడు మన దగ్గర బంధువుగా వర్ణిస్తున్నది (చూ. 41:14; 44:6,24; 47:4; 48:17; 49:7,26; 54:5,8; 59:20; 60:16; 63:16). మనతో దేవుని యొక్క వ్యక్తిగత సంబంధానికి ఇది మరొక ఉదాహరణ. దేవుడు మన తల్లితండ్రి లేక భర్త అనేవి మరికొన్ని ఉదాహరణలు.

6. **"సృష్టికర్త"** (15వ. వచనము) – యెహోవా ఒక సృష్టికర్త (చూ. 40:28) అనేది కూడా ఇశ్రాయేలీయుల యొక్క ప్రత్యేక నిబంధన దేవుడు. ఇది (క్రియ *bara*, చూ. 1వ. వచనము) ఒక సహజ సిద్ధాంతము (చూ. యెషయా 40-66).
7. **"రాజు"** (15వ. వచనము) – దేవుడు ఇశ్రాయేలీయుల నిజమైన రాజు. భూసంబంధ రాజు కేవలం ఆయన ప్రతినిధి మాత్రమే (చూ. 1 సమూయేలు. 8)

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 43:1-7**

**1అయితే యాకోబూ, నిన్ను సృజించినవాడగు యెహోవా ఇశ్రాయేలూ,**
**నిన్ను నిర్మించినవాడు ఈలాగు సెల విచ్చుచున్నాడు**
**నేను నిన్ను విమోచించియున్నాను భయపడకుము,**
**పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను నీవు నా సొత్తు.**
**2నీవు జలములలో బడి దాటునప్పుడు నేను నీకు తోడై యుందును**
**నదులలో బడి వెళ్లునప్పుడు అవి నీమీద పొర్లిపారవు.**
**నీవు అగ్ని మధ్యను నడచునప్పుడు కాలిపోవు,**
**జ్వాలలు నిన్ను కాల్చవు**
**3యెహోవానగు నేను నీకు దేవుడను,**
**ఇశ్రాయేలు పరిశుద్ధదేవుడనైన నేనే నిన్ను రక్షించువాడను**
**నీప్రాణరక్షణ క్రయముగా ఐగుప్తును ఇచ్చియున్నాను**
**నీకు బదులుగా కూషును సెబాను ఇచ్చియున్నాను.**
**4నీవు నా దృష్టికి ప్రియుడవైనందున ఘనుడవైతివి**
**నేను నిన్ను ప్రేమించుచున్నాను**
**గనుక నీకు ప్రతిగా మనుష్యులను అప్పగించుచున్నాను**
**నీ ప్రాణమునకు ప్రతిగా జనములను అప్పగించు చున్నాను.**
**5భయపడకుము, నేను నీకు తోడైయున్నాను**
**తూర్పునుండి నీ సంతానమును తెప్పించెదను**
**పడమటినుండి నిన్ను సమకూర్చి రప్పించెదను.**
**6అప్పగింపుమని ఉత్తరదిక్కునకు ఆజ్ఞ ఇచ్చెదను**
**బిగబట్టవద్దని దక్షిణదిక్కునకు ఆజ్ఞ ఇచ్చెదను**
**దూరమునుండి నా కుమారులను భూదిగంతమునుండి నా కుమార్తెలను తెప్పించుము.**
**7నా మహిమ నిమిత్తము నేను సృజించినవారిని**
**నా నామము పెట్టబడిన వారినందరిని తెప్పించుము**
**నేనే వారిని కలుగజేసితిని వారిని పుట్టించినవాడను నేనే.**

**43:1 "ప్రభువు"** ఇది యెహోవా అనే పదము నుండి వచ్చింది. నిర్గ. 3:14 లో ఇది "నేనే" అని తర్జుమా చేయబడింది. ఈ నిర్మాణము హెబ్రీ క్రియ "ఉన్నవాడు" నుండి వచ్చింది. 40:1 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"నిన్ను నిర్మించినవాడు"** ఇది ఒక *Qal* అసమాపక క్రియ (BDB 135, KB 153). సేవక కీర్తనలన్నిటిలో ఇది ఒక సహజ సిద్ధాంతమై ఉంది. ఇక్కడ ఇది అన్యజనుల యొక్క స్థాపనమును సూచిస్తున్నది (చూ. ఆదికాండము 12,15,22).

43వ. అధ్యాయం యొక్కక రెండవ వరుసకు సమాంతర క్రియ "నిర్మించుట" అనేది ఉంది (BDB 427, KB 428, *Qal* అసమాపక క్రియ, చూ. వ. 21; 44:2,21,24). యెహోవా కేవలం భౌతిక లోకము యొక్క సృష్టికర్త మాత్రమే కాడు కాని నిబంధ ప్రజల యొక్క నిర్మాణకుడు కూడా (చూ. 12,15,18,22).

▣ **"యాకోబూ. . .ఇశ్రాయేలూ"** ఈ రెండు నుడివులు కూడా అబ్రహాము వంశమైన, సమూహిక నిబంధన ప్రజలను సూచిస్తున్నాయి.

▣ **"భయపడకుము"** ఇది ఒక ఆజ్ఞ (BDB 431, KB 432, *Qal* అసంపూర్ణ క్రియ ఒక జస్సీవు భావంతో ఉపయోగించబడింది) . కాబట్టి తరచూ ఇది తన ప్రజలకు, ప్రత్యేకించి బహిష్కరణ మరియు యెరూషలేము, దేవాలయము పడద్రోయబడిన తరువాత దేవుని యొక్క వాక్యమై ఉంది (చూ. 40:9; 41:10,13,14; 44:2; 54:4).

▣ **"విమోచించి ఉన్నాను"** 41:14 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"పేరు పెట్టి నేను పిలిచి ఉన్నాను"** ఇది ("విమోచించడం" మరియు "పిలవడం" రెండూ కూడా *Qal* సంపూర్ణాలు) ఇశ్రాయేలీయుల దేవుని ఎంపికను సూచిస్తున్నది (చూ. 7; 45:3-4). ఇది అబ్రహాము ద్వారా పిలువబడిన ప్రత్యేక పిలుపు అయి ఉంది (చూ. ఆదికాండము 12,15,18,22).

▣ **"నీవు నా సొత్తు"** 21వ. వచనము మరియు నిర్గ. 19:5-6 చూడుము. ఇశ్రాయేలు యెహోవా యొక్క ప్రత్యకమైన ప్రజలు.

**43:2 "జలములు. . .అగ్ని. . .జ్వాలలు"** ఇది ఒక అద్భుతమైన వాక్యము! ఇవి సమస్యలకు, భయాలకు మరియు శత్రువులకు ఒక సాదృశ్యాల వలె ఉపయోగింపబడ్డాయి!

▣ **"నేను నీకు తోడై యుందును"** ఇది దేవుని ఉన్నతమైన వాగ్దానం (అది., తన వ్యక్తిగత సన్నిధి, చూ. 5వ. వచనము; ద్వితీ. 31:6,18; కీర్త. 23:4; మత్తయి 28:20).

▣ **"జ్వాలలు నిన్ను కాల్చవు"** మరొక ఉదాహరణ కొరకు దానియేలు 3 చూడుము.

**43:3 "రక్షకుడు"** ఈ మూలపదము యొక్క అర్థము "వెడల్పుగా ఉండుటకు" అని తర్జుమాచేయబడగలదు (BDB 446, KB 448). యెహోషువా మరియు యేసు పేర్లు ఈ మూలపదమ నుండి వచ్చాయి.

▣ **"క్రయముగా"** ఇది విడుదల యొక్క అతిపెద్ద ఖరీదును గురించి మాట్లాడుతున్నది (41:14 లోని ప్రత్యేక అంశాన్ని చూడుము). ఈ వచనము యొక్క ఉద్దేశము చూడడానికి కోరేషు II యొక్క విజయాలుగా ఉన్నట్లుంది.

**43:4** ఈ కింది వాటి మధ్య స్పష్టమైన సమాంతరము ఉంది

1. 3వ. వచనము – ఇశ్రాయేలుకు బదులు ఐగుప్తు, కూషు, మరియు సెబా ఇవ్వడం
2. 4వ. వచనము – ఒక క్రయముగా ఇవ్వడం
    a. ఇతర వ్యక్తులు
    b. ఇతర ప్రజలు

UBS Text Project (111 పే) మరొక ప్రతిపాదనను ఇస్తున్నది (అది., అష్షూరు. . .ఏదోము), వీటిని REB లో కనుగొనగలము. అచ్చులను మార్చకుండా ఈ మార్పు వీలవుతుంది. ఏది ఏమైనా, UBS Text Project #1 ఎన్నికకు A రేటు ఇచ్చింది (ఎక్కువ అవకాశముంది).

3 మరియు 4 వచనాలు ఇశ్రాయేలు పట్ల యెహోవా యొక్క గొప్ప ప్రేమ మరియు ఇశ్రాయేలీయులు పాలస్తీనాకు తిరిగి రావడానికి కోరేషు యొక్క సైనిక విజయాలకు తన సమ్మతిని సాహిత్య విధానంలో చూపుతున్నాయి.

**43:5-7** ఇది కోరేషు II యొక్క శాసనము ద్వారా బబులోను చెర నుండి తిరిగి రావడాన్ని ప్రతిబింబిస్తున్నది.

**43:7 "తెప్పించుము. . .సృష్టించితిని. . .కలుగజేసితిని. . .పుట్టించితిని"** ఇశ్రాయేలీయుల పట్ల దేవునికి ఒక ఉద్దేశము ఉన్నది (చూ. 10వ. వచనము; ఆది. 12:1-3; నిర్గ. 19:5-6). 40:15 లోని ప్రత్యేక అంశము చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యము: 43:8-13**

**[8]కన్నులుండి అంధులైనవారిని**
**చెవులుండి బధిరులైన వారిని తీసికొని రండి**
**[9]సర్వజనులారా, గుంపుకూడి రండి**
**జనములు కూర్చబడవలెను**
**వారిలో ఎవరు ఇట్టి సంగతులు తెలియజేయుదురు?**
**పూర్వకాలమున జరిగినవాటిని ఎవరు మాకు వినిపించుదురు?**
**తాము నిర్దోషులమని తీర్పుపొందునట్లు తమ సాక్షు లను తేవలెను లేదా,**
**విని సత్యమే యని యొప్పుకొనవలెను.**
**[10]మీరు తెలిసికొని నన్ను నమ్మి నేనే ఆయనని గ్రహించునట్లు**
**మీరును నేను ఏర్పరచుకొనిన నా సేవకుడును**
**నాకు సాక్షులు నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు**
**నా తరువాత ఏ దేవుడు నుండడు.**
**[11]నేను నేనే యెహోవాను,**
**నేను తప్ప వేరొక రక్ష కుడు లేడు.**
**[12]ప్రకటించినవాడను నేనే రక్షించినవాడను నేనే**

**దాని గ్రహింపజేసినవాడను నేనే;**
**యే అన్యదేవ తయు మీలో నుండియుండలేదు**
**నేనే దేవుడను మీరే నాకు సాక్షులు;**
**ఇదే యెహోవా వాక్కు.**
**[13]ఈ దినము మొదలుకొని నేనే ఆయనను**
**నా చేతిలోనుండి విడిపించగలవాడెవడును లేడు**
**నేను కార్యము చేయగా త్రిప్పివేయువాడెవడు?**

**43:8 "అంధులైన వారు"** దీనికి కారణం వారి నిరంతర అవిశ్వాసము మరియు నిబంధన ఉల్లంఘన (చూ. 6:9-10 మరియు 42:18-22).

**43:9** ఇక్కడ వరుస *Qal* ప్రార్ధనార్ధకాలు (చూ. NRSV మరియు NJB, ". . .వలెను").

1. సాక్షులను తేవలసెను (BDB 678, KB 733)
2. సత్యమునే వారు తేవలెను (BDB 842, KB 1003)
3. వారు వినవలెను (BDB 1033, KB 1570)
4. వారు చెప్పవలెను (BDB 55, KB 65)

40వ. అధ్యాయంలోని విగ్రహాలకు వలె అన్యులకు కూడా భౌష్యత్తు తెలియదు. కేవలం యెహోవా మాత్రమే కాలాన్ని మరియు చరిత్రను తన చేతిలో ఉంచుకొని ఉన్నాడు. తనను తాను బయలుపరచుకొనుటకు ఇశ్రాయేలును ఉపయోగించుకొంటాడు, అంత్యమంగా తన ప్రత్యేక సేవకుడైన మెస్సయను ఉపయోగించుకొంటాడు.

**43:10-13** యెహోవా యొక్క ప్రత్యేకతను, శక్తిని, మరియు నిత్యత్వాన్ని తెలియచేసిన అనేక విధానాలను గమనించండి.

1. తన పోలికచొప్పును చేయబడిన మానవులు ఈ కిందివి చేయాలని ఆయన ఆశిస్తున్నాడు
   a. తెలుసుకొనుట (BDB 393, KB 390, *Qal* అసంపూర్ణము)
   b. విశ్వసించుట (BDB 52, KB 63, *Hiphil* అసంపూర్ణము)
   c. అర్ధము చేసికొనుట (BDB 106, KB 122, *Qal* అసంపూర్ణము)
2. ఆయన మాత్రమే ఉన్న దేవుడు
   a. నేనే ఆయనను, 10,11,12,13 వచనాలు
   b. నాకంటె ముందు ఏ దేవుడును నిర్మింపబడలేదు, 10వ. వచనము
   c. నా తరువాత ఏ దేవుడును ఉండడు, 10వ. వచనము
   d. నేను తప్ప ఏ రక్షకుడును లేడు, 11 వ. వచనము
3. ఆయన కార్యాలు (అన్ని *Hiphil* సంపూర్ణాలే)
   a. ఆయన మాట్లాడాడు (BDB 616, KB 665)
   b. ఆయన రక్షించాడు (BDB 446, KB 448)
   c. ఆయన ప్రకటించాడు (BDB 1033, KB 1570)
4. ఆయన నిత్యత్వమునుండి ఉన్నాడు, 13a వచనము

5. తన శక్తి, 13b,c వచనము

ఈ సత్యాలనే అన్యజనులు తెలిసికొని, రూఢిచేసికోవాలి, 9వ. వచనము.

**43:10 "మీరు నా సాక్షులు"** ఇది ఒక న్యాయస్థాన దృశ్యానికి ఒక సాదృశ్యము (చూ. 12వ. వచనము; :18; 41:21; 44:8; రోమా 8:31-38), ఇక్కడే అన్యజనులందరూ చేర్చబడుతారు (చూ. 9వ. వచనము).

▣ **"నా కంటె ముందు ఏ దేవుడును లేడు"** ఇది ఒక ఏకదేవత్వాన్ని సూచిస్తున్నది (చూ. 10-13 వచనాలు, 40:14 లోని ప్రత్యేక అంశాన్ని చూడుము. ఇది నిర్గ., 20:5 లో ప్రతిబింబించింది.

**43:13 "నిత్యత్వము"** ఇధి ప్రాచీన భాషాంతరాన్ని అనుసరిస్తున్నది. MT లో "ఆ దినము నుండి" అని ఉంది.

**NASB (సవరించబడిన) వాక్యము: 43:14-21**

**14ఇశ్రాయేలు పరిశుద్ధదేవుడును మీ విమోచకుడునైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**మీ నిమిత్తము నేను బబులోను పంపితిని**
**నేను వారినందరిని పారిపోవునట్లు చేసెదను**
**వారికి అతిశయాస్పదములగు ఓడలతో కల్దీయులను పడవేసెదను.**
**15యెహోవానగు నేనే మీకు పరిశుద్ధ దేవుడను**
**ఇశ్రాయేలు సృష్టికర్తనగు నేనే మీకు రాజును.**
**16సముద్రములో త్రోవ కలుగజేయువాడును**
**వడిగల జలములలో మార్గము కలుగజేయువాడును.**
**17రథమును గుఱ్ఱమును సేనను శూరులను నడిపించువాడు నగు**
**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.**
**వారందరు ఏకముగా పండుకొని లేవకయుందురు**
**వారు లయమై జనుపనారవలె ఆరిపోయిరి.**
**18మునుపటివాటిని జ్ఞాపకము చేసికొనకుడి**
**పూర్వకాలపు సంగతులను తలంచుకొనకుడి.**
**19ఇదిగో నేనొక నూతనక్రియ చేయుచున్నాను**
**ఇప్పుడే అది మొలుచును మీరు దాని నాలోచింపరా?**
**నేను అరణ్యములో త్రోవ కలుగజేయుచున్నాను**
**ఎడారిలో నదులు పారజేయుచున్నాను.**
**20నేను ఏర్పరచుకొనిన ప్రజలు త్రాగుటకు అరణ్య ములో నీళ్ళు పుట్టించుచున్నాను**
**ఎడారిలో నదులు కలుగజేయుచున్నాను**
**అడవి జంతువులును అడవి కుక్కలును నిప్పుకోళ్లును నన్ను ఘనపరచును**
**21నా నిమిత్తము నేను నిర్మించిన జనులు**

| |
|---|
| **నా స్తోత్రమును ప్రచురము చేయుదురు.** |

**43:14 "నేను వారినందరిని పారిపోవునట్లు చేసెదను"** ఇది కోరేషు II ద్వారా బబులోను పతనాన్ని సూచిస్తున్నది. క్రొత్త బబులోనును ఓడించడానికి కోరేషు బలము కాదు కాని యెహోవా యొక్క బలము మరియు ఉద్దేశమునై ఉన్నది (అది., "నీ కొరకు").

ఇక్కడ హెబ్రీ అక్షరాల యొక్క ఉపసంహారణకు వీలుంది

1. "పారిపోయిన వారు" (NASB, NKJV, NET Bible)
2. "నిరోధించబడిన వారు" (JPSOA, NRSV, NJB, TEV)

▣ **"కల్దీయులు"** హెరోదీయులు (క్రీ. పూ. 450), *Hist*. నేను, ఈ పదాన్ని జాతి సమూహాన్ని సూచించడానికి ఉపయోగింపబడింది (చూ. 2 రాజులు 24:1-4; దాని. 5:30) అలాగే ఒక యాజక తరగతిని కూడా సూచిస్తున్నది (చూ. దాని. 2:2; 3:8; 4:7; 5:7,11), దీని ఉపయోగము తిరగి కోరేషే II కు వెళ్ళుతున్నది. ఈ కాలము కంటె ముందు అష్టూరీయులు ఈ పదాన్ని (BDB 505) ఒక జాతి సమూహ భావంలో ఉపయోగించింది (చూ. R. K. Harrison, *Introduction to the Old Testament* [ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్], p. 1113). అలాగే ఈ రెండు ఒకేలాంటి పదాల మీద ఉన్న వీలగు గజిబిజి మీద ఒక మంచి తర్కణ కొరకు (అది., Kal-du వర్సెస్. Kasdu) *The Expositors Bible Commentary* (ది ఎక్స్పోజిటర్స్ బైబిల్ కామెంటరీ), వా. 7, 14-15 పేజీలు లేక Robert Dick Wilson, *Studies in the Book of Daniel, series 1* (స్టడీస్ ఇన్ ది బుక్ ఆఫ్ దానియేల్ సెరీస్ 1) చదువుము.

ఆది. 11:28 కల్దీయులు యొక్క ఉర్ తెరహు మరియు తన వంశము యొక్క స్వస్థలము అని చెప్పింది గనుక, కల్దీయులు బహుశా జాతి యూదా సమూహము కాగల అవకాశముంది (అది., హెబ్రీయుల లాంటి ఒకే జాతి సమూహము).

▣ ఇక్కడ హెబ్రీ అక్షరాలలో మరొక స్వరీకరణ సవరింపుకు వీలుంది.

1. ఓడలలోనికి (NASB, NKJV)
2. విచారములో (JPSOA, NRSV, NJB, TEV, REB, NET Bible)
3. LXX నందు "ఓడలలోని అస్వతంత్రత"

బబులోనీయ ప్రజలు పర్షియా సైన్యాన్ని వారి ఓడలలో నది (అది., యూఫ్రటీస్)లో క్రిందకు వెళ్ళుటద్వారా తప్పించుకోవచ్చని వారు భావిస్తున్నారనే విధంగా 14వ. వచనమును తీసికోవచ్చనే వీలుంది.

**43:15 "మీకు రాజును"** ఇది 2 సమూయేలు 7వ. అధ్యాయానికి లింకు అయ్యే వీలుంది.

**43:16** ఇది బబులోను నుండి తిరిగి వచ్చే ఉదాహరణ వలె ఐగుప్తు నుండి నిర్గమము (చూ. 17వ. వచనము; నిర్గమకాండము 14-15) లేక (2) యెహోవా జలముల ఘోషను నియంత్రిస్తాడు అనే వాటికి ఉపయోగింపబడుతున్నది.

**43:19 "నేను అరణ్యములో త్రోవ కలుగజేయుచున్నాను"** ఇది సర్వసాధారణమైన బైబిలు సూత్రము (చూ. 40:1-4).

▣ **"నదులు"** Dead Sea Scrolls లో "దారులు" అని ఉంది (REB).

**43:20** శాపాలకు బదులు (చూ. ద్వితీయోపదేశకాండము 27-29) మృగాలు సాధుజంతువులుగా మారాయి. ప్రకృతి వికసించింది మరియు యెహోవా సన్నిధి మరియు ఆశీర్వాదాల వెలుగులో ఫలించాయి.

**NASB (సవరించబడిన) వాక్యము: 43:22-24**

**22యాకోబూ, నీవు నాకు మొఱ్ఱపెట్టుటలేదు**
**ఇశ్రాయేలూ, నన్నుగూర్చి నీవు విసికితివి గదా.**
**23దహనబలులుగా గొఱ్ఱమేకల పిల్లలను నాయొద్దకు తేలేదు**
**నీ బలులచేత నన్ను ఘనపరచలేదు**
**నైవేద్యములు చేయవలెనని నేను నిన్ను బలవంత పెట్టలేదు**
**ధూపము వేయవలెనని నేను నిన్ను విసికింపలేదు.**
**24నా నిమిత్తము సువాసనగల లవంగపు చెక్కను**
**నీవు రూకలిచ్చి కొనలేదు**
**నీ బలి పశువుల క్రొవ్వుచేత నన్ను తృప్తిపరచలేదు సరే గదా.**
**నీ పాపములచేత నీవు నన్ను విసికించితివి**
**నీ దోషములచేత నన్ను ఆయాసపెట్టితివి.**

**24:22-24** ఇది సహజంగా అర్పణ యొక్క నియమము కాదు కాని అబద్ధ ఉద్దేశాలై ఉంది (చూ. యిర్మియా 7). క్రియలు అన్న సంపూర్ణాలు, ఇవి తిరుగుబాటును అణిచివేసే ప్రవర్తనను తెలియజేస్తున్నది.

**43:24 "లవంగపు చెక్క"** ఇది ఒక పరిశుద్ధ అభిషేకించే నూనెను సూచిస్తున్నది (చూ. నిర్గ. 30:23; యిర్మియా 6:20).

**NASB (సవరించబడిన) వాక్యము: 43:25-28**

**25నేను నేనే నా చిత్తానుసారముగా నీ యతిక్రమము లను తుడిచివేయుచున్నాను**
**నేను నీ పాపములను జ్ఞాపకము చేసికొనను.**
**26నాకు జ్ఞాపకము చేయుము**
**మనము కూడి వాదింతము**
**నీవు నీతిమంతుడవుగా తీర్చబడునట్లు నీ వ్యాజ్యెమును వివరించుము.**
**27నీ మూలపితరుడు పాపముచేసినవాడే,**
**నీ మధ్యవర్తులు నామీద తిరుగుబాటు చేసినవారే.**
**28కావున నేను ప్రతిష్ఠితులగు నీ ప్రధానులను అపవిత్ర పరచితిని**
**యాకోబును శపించితిని ఇశ్రాయేలును దూషణ పాలు చేసితిని.**

**43:25** "నేను నేనే నా చిత్తానుసారముగా నీ యతిక్రమము లను తుడిచివేయుచున్నాను" దేవుని యొక్క క్షమాపణ ఒక స్వచ్ఛమైన కృపకు సంబంధించిన కార్యము, యోగ్యత కాదు (చూ. 37:35; 48:9,11; నిర్గ. 36:22-38).

▣ **"నేను నీ పాపములను జ్ఞాపకము చేసికొనను"** దేవుడు క్షమిస్తే, ఆయన వాటిని జ్ఞాపకముంచుకొనడు (చూ. 1:18; 38:17; 44:22; కీర్త. 103:12; మీకా 7:19). సాతాను నిర్విరామంగా నాశనము చేయ చూస్తున్నప్పుడు ఎంత అవసరమైన సత్యము! ఆహా, దేవుని కృప మరియు కనికరము!

SPECIAL TOPIC: WORDS FOR FORGIVENESS

**ప్రత్యేక అంశము: క్షమాపణ కొరకు ఉపయోగించిన పదాలు**

మానవుని పాపము మరియు తిరుగుబాటును క్షమించడానికి దేవుని క్షమాపణ కొరకు ఉపయోగింపబడిన హెబ్రీ పదాలు మరియు జాతీయాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి.

1. "క్షమాపణ", "మన్నింపు", חלס - BDB 699, KB 757, అది., నిర్గ. 34:9; లేవీ. 4:20, 26, 31, 35; 5:10, 13, 16, 18; 6:7; 19:22; న్యాయా. 14:20; 15:25-28; 30:5,8,12; 1 రాజులు 8:30, 34, 36, 39, 50; కీర్త. 25:11; 103:3; యెషయా 55:7; దాని. 9:19; ఆమోసు 7:2 (ఈ పదము ఎప్పుడూ దేవుని కొరకు మాత్రమే ఉపయోగింపబడింది, మానవుల కొరకు కాదు)
2. "తుడిచిపేయుట," "కడిగిపేయుట," אשׂנ (అనేక అర్థాలతో ఉండి సహజంగా వాడుకలో ఉన్న పదము) - BDB 669, KB 724, అది., నిర్గ. 23:21; 32:32; 34:7; సంఖ్యా. 14:18; యెహోషువా 24:19; కీర్త. 25:18; 32:1,5; 85:2; 99:8; మీకా 7:18
3. "కప్పుట," "ప్రాయశ్చిత్తము," רפכ - BDB 497, KB 493, అది., లేవీకాండములో చాలాసార్లు వచ్చిన పదము; కీర్త. 65:3; 78:38; 79:9; యెషయా 6:7; 22:14; యిర్మియా 18:23; యెహె. 16:63; దాని. 9:24
4. "తుడిచేపారవేయుట," "కడిగిపారేయుట," החמ - BDB 562, KB 567, అది., నెహమ్యా 4:5; కీర్త. 51:1,9; యెషయా 43:25; 44:22; యిర్మియా 18:23
5. "స్వస్థపరచుట," אפר - BDB 950, KB 1272, అది., 2 దిన. 7:14; కీర్త. 41:4; 103:3; యెషయా 6:10; 57:18; యిర్మియా 3:22; 17:14; 30:17; హోషియా 5:13; 14:4
6. "చూడకుండి వెళ్ళిపోవుట," עבר - BDB 372, KB 369, అది., లేవీ. 16:30; కీర్త. 51:7; సామె. 20:9; యెహె. 24:13; 36:25
7. "కడుగుట," סבכ – BDB 460, KB 459, అది., కీర్త. 51:2,7; యిర్మియా. 2:22; 4:14
8. "శుభ్రముచేయుట," רהט – BDB 372, KB 369, అది., లేవీ. 16:30; కీర్త. 51:7; Pro. 20:9; యెహె. 24:13; 36:25
9. "వెనుకకు నెట్టివేయుట," ךלשׁ – BDB 1020, KB 1527, అది., యెషయా. 38:17; మీకా 7:19
10. "కల్మషాన్ని తొలిగించడం," אטח – BDB 306, KB 305, అది., కీర్త. 51:7 (ఈ దేవుని శుభ్రత అనే ఈ శబ్దార్థము ఒక సహజమైన క్రియ, ఇక్కడమాత్రమే కనిపిస్తుంది)
11. "నీ ముఖమును దాచుకొనుట," רתס – BDB 711, KB 771, అది., కీర్త. 51:9
12. "జ్ఞాపకము" (వ్యతిరేకము), רכז – BDB 269, KB 269, అది., యెషయా. 43:25
13. "త్రొక్కివేయుట" (అ.అర్థము "స్వాధీనపరచుకొనుట"), שׁבכ – BDB 461, KB 460, అది., మీకా 7:19

Copyright © 2014 Bible Lessons International

**43:26 "మనము కూడి వాదింతము"** ఇది ఒక న్యాయస్థాన గది యొక్క చట్టపరమైన సాదృశ్యాన్ని ప్రతిబింబిస్తున్నది (చూ. 1:18; 41:21; రోమా. 8:31-38). ఈ వచనములో న్యాయాధిపతినుండి వరుస ఆదేశాలు ఉన్నాయి.

1. నాకు జ్ఞాపకము చేయుము - BDB 269, KB 269, *Hiphil* ప్రార్ధనార్ధకము
2. మనము కూడి వాదింతుము - BDB 1047, KB 1627, *Niphal* ఉద్బోధకము
3. నీ వ్యాజ్యెమును వివరించుము - BDB 707, KB 765, *Piel* ప్రార్ధనార్ధకము

**43:27 "నీ మూలపితరుడు పాపముచేసినవాడే"** వాస్తవానికి ఇది "తండ్రి". ఇది ఆదామును కాని లేక యాకోబును కాని లేక ఏ ఇతర యూదా పూర్వికుని గాని సూచిస్తున్నది. ఇది దేవుని ప్రేమకు అనర్హతను చూపుతున్నది. పా.ని. పాపము యొక్క మూలము మీద వ్యవహరించుట లేదు కాని దాని ప్రత్యక్షత మరియు వ్యాప్తకాన్ని గుర్తించింది. కొంతమంది రబ్బీలు, పౌలు వలె, ఆదికాండము 3 ను ఉద్ఘాటించి చెప్పారు కాని మరి కొంత మంది ఆదికాండము 6 ను ఉద్ఘాటించారు.

▣ **"మధ్యవర్తులు"** ఇది బహుశా ఈ క్రింది వారిలో ఎవరినైనా సూచించవచ్చు

1. ప్రవక్తలు
2. యాజకులు
3. రాజకీయనాయకులు

**43:28 "నేను ప్రతిష్ఠితులగు నీ ప్రధానులను అపవిత్ర పరచితిని"** "అపవిత్రపరచితిని" (BDB 320 III, KB 319, *Piel* అసంపూర్ణము) అనే క్రియ "పొడవబడుట" కు సమానముగా ఉంది (BDB 318, చూ. 2 రాజులు 25:18-27). NEB మరియు REB హెబ్రీ అక్షరాలను మార్చి "నీ ప్రధానులు నా ఆశ్రయమును అపవిత్రపరచిరి" అని చేశారు, ఇది LXX ను అనుసరించింది.

28వ. వచనము యొక్క రెండు క్రియలు గతాన్ని సూచిస్తున్నాయో లేక భౌష్యత్తును సూచిస్తున్నాయో తెలియదు. హెబ్రీ వాక్యము 27 మరియు 28 వచనాలకు సంబంధింప బడ్డాయి. 28వ. వచనము స్పష్టంగా గతాన్ని సూచిస్తున్నది. 43 అధ్యాయం లోని ఎక్కువ భాగం ఇశ్రాయేలు ప్రస్తుత చెర నుండి యెహోవా విడుదలతో వ్యవహరిస్తున్నది. హెబ్రీ కాలమానాలు కాలాన్ని తెలియజచేయక, కేవలం కార్యాన్ని మాత్రమే చెపుతాయి; కాలాన్ని సందర్భాన్ని బట్టి ఊహించుకోవాలి.

▣ **"దూషణము"** ఇది *herem* (BDB 356) అనే పదము నుండి వచ్చింది. ఏదైనా "పరిశుద్ధ" మైనదైతే దానిని పతన మానవులు ఉపయోగించుకొన లేరు కనుక అది నాశనము చేయబడవలెను. దీనికి ఉదాహరణ యెరికో (చూ. యెహోషువా 6).

# యెషయా 44:1-23

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఇశ్రాయేలు యొక్క ఆశీర్వాదాలు | ఇశ్రాయేలుకు దేవుని ఆశీర్వాదాలు | యెషూరూనూ | యెహోవా ఒక్కడే దేవుడు | ఇశ్రాయేలు కొరకు ఉంచబడిన ఆశీర్వాదము |
| 44:1-5 | 44:1-5 | 44:1-5 | 44:1-5 | 44:1-5 |
| (2-5) | (2-5) | (1-5) | (1-5) | (1-5) |
| | మరొక దేవుడు లేడు | దేవుని యొక్క ప్రత్యేకత | | ఒక దేవుడే ఉన్నాడు |
| 44:6-8 | 44:6-8 | 44:6-8 | 44:6-8 | 44:6-8 |
| (6-8) | (6-8) | (6-8) | (6-8) | (6-8) |
| విగ్రహారాధన యొక్క నిష్ఫలత | విగ్రహారాధన మూర్ఖత్వము | విగ్రహారాధనకు మీద వ్యంగ్యము | విగ్రహారాధన ఒక పరిహాసము | విగ్రహాలు వెర్రితనము |
| 44:9-17 | 44:9-11 | 44:9-11 | 44:9-11 | 44:9-11 |
| | (9-11) | | | |
| | 44:12 | 44:12-17 | 44:12 | 44:12 |
| | (12) | | | |
| | 44:13-14 | | 44:13-17 | 44:13-17 |
| | (13-14) | | | |
| | 44:15-17 | | | |
| | (15-17) | | | |
| 44:18-20 | 44:18-20 | 44:18-20 | 44:18-19 | 44:18-20 |
| | (18-20) | | | |
| | | | 44:20 | 44:20 |
| దేవుడు క్షమిస్తాడు, విడిపిస్తాడు | ఇశ్రాయేలు మరచిపోబడలేదు | ఇశ్రాయేలు క్షమింపబడి, విడిపింపబడ్డారు | ప్రభువు, సృష్టికర్త మరియు రక్షకుడు | యెహోవాకు సద్భక్తి |
| 44:21-23 | 44:21-22 | 44:21-22 | 44:21-22 | 44:21-23 |
| (21-23) | (21-22) | (21-22) | (21-22) | (21-13) |
| | 44:23 | 44:23 | 44:23 | |
| | (23) | (23) | (23) | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్,

4. మొదలుగున్నవి.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 44:1-5**

**1అయినను నా సేవకుడవగు యాకోబూ,**
**నేను ఏర్పరచుకొనిన ఇశ్రాయేలూ, వినుము**
**2నిన్ను సృష్టించి గర్భములో నిన్ను నిర్మించి**
**నీకు సహాయము చేయువాడైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**నా సేవకుడవగు యాకోబూ, నేను ఏర్పరచుకొనిన యెషూరూనూ, భయపడకుము.**
**3నేను దప్పిగలవానిమీద నీళ్లను**
**ఎండిన భూమిమీద ప్రవాహజలములను కుమ్మరించెదను**
**నీ సంతతిమీద నా ఆత్మను కుమ్మరించెదను**
**నీకు పుట్టినవారిని నేనాశీర్వదించెదను.**
**4నీటికాలువలయొద్ద నాటబడిన నిరవంజిచెట్లు**
**గడ్డిలో ఎదుగునట్లు వారు ఎదుగుదురు.**
**5ఒకడునేను యెహోవావాడనినును,**
**మరియొకడు యాకోబు పేరు చెప్పుకొనును,**
**మరియొకడు యెహోవావాడనని తన చేతితో వ్రాసి**
**ఇశ్రాయేలను మారుపేరు పెట్టుకొనును.**

**44:1 "వినుము"** ఇది ఒక ప్రార్ధనార్ధకము (BDB 1033, KB 1570) యెషయాలోని అనేక దివ్యవాక్యాలను కలిగి ఉంది (చూ. 1:2,10; 6:8,9,10; 7:13; 28:14; 32:9; 33:13; 34:1; 36:13; 39:5; 42:18; 46:3,12; 47:8; 48:1,12,14, 16; 51:1,7,21; 55:2,3; 59:1; 66:5).

ఈ పదానికి "ప్రదర్శించడానికి వినడము" అనే అర్ధము ఉంది. ఇది ద్వితీ. 6:4-5 లోని ప్రసిద్ధిచెందిన యూదా ప్రార్ధన (*Shema*) గా మారింది.

▣ **"నా సేవకుడవగు యాకోబూ"** 1 మరియు 2 వచనాల మధ్యనున్న సమాంతరతను గమనించండి. యెహోవా ఒక సామూహిక ఇశ్రాయేలుతో మాట్లాడుతున్నాడు.

▣ **"నేను ఏర్పరచుకొనిన"** యెహోవా

1. ఇశ్రాయేలును ఏర్పరచుకొన్నాడు, 1,2 వచనాలు
2. ఇశ్రాయేలును సృష్టించుకొన్నాడు, 2వ. వచనము
3. ఇశ్రాయేలును నిర్మించుకొన్నాడు, 2వ. వచనము
4. ఇశ్రాయేలుకు సహాయము చేశాడు, 2వ. వచనము

**44:2** 1 మరియు 2 వరుసల మధ్యన ఉన్న సమాంతరతలను గమనించుము.

1. "నిన్ను సృష్టించితిని" - BDB 793, KB 889, *Qal* అసమాపక క్రియ, 1వ. వరుస
2. "నిన్ను నిర్మించుయున్నాను" - BDB 427, KB 428, *Qal* అసమాపక క్రియ, 2వ. వరస

ఇక్కడ యెహోవా యొక్క సృజనాత్మక కార్యాలను వివరించే అనేక హెబ్రీ పదాలు ఉన్నాయి.

▣ **"భయపడకుము"** ఈ వచనము (BDB 431, KB 432, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది) 40-66 అధ్యాయాలలో తరచూ ఉపయోగించబడింది (చూ. 40:9; 41:10,13,14; 43:1,5; 44:2; 51:7; 54:4,14; 57:11). వారు భయపడుటలేదు ఎందుకంటే

1. వారు దేవుని ప్రజలు
2. ఆయన వారితో ఉన్నాడు
3. వారికి ఇవ్వబడిన శిక్ష ముగించబడింది
4. వారికి అవసరమైనదంతా ఆయన వారికి అనుగ్రహిస్తాడు

▣ **"యెషూరూనూ"** ఇది (BDB 449) ఇది ఇశ్రాయేలుకు ఇవ్వబడిన అరుదైన పేరు, అర్ధము "యధార్ధవంతుడు" (చూ. ద్వితీ. 32:15; 33:5,26). ఇది "నా సేవకుడవైన యాకోబూ" కు సమానమైన పదము.

▣ **"కుమ్మరించెదను"** ఈ క్రియ BDB 427, KB 428, *Qal* అసంపూర్ణము) సహజంగా అభిషేకాలు మరియు బలియర్పణలతో కలిపి ఉపయోగింపబడింది. ఈ వచనములో ఇది రెండుసార్లు చెప్పబడింది.

1. ప్రవాహజలముల కొరకు ఒకసారి
2. ఆత్మ కొరకు మరొకసారి (చూ. [1] 32:15, వేరొక పదము [BDB 788]; [2] యోవేలు 2:28, వేరొక పదము [BDB 1049])

యెహోవా ఆశీర్వాదాలకు ఆధారము మరియు అరణ్య ప్రజలకు జలము ప్రాణము మరియు సంపన్నతకు చిహ్నము (చూ. 4వ. వచనము).

▣ **"నీ సంతతి మీద"** ఆశీర్వాదాలు, శాపాల వలె, తరతరాలకు సంక్రమిస్తుంటాయి (చూ. ద్వితీ. 5:9-10; 7:9).
ఈ భొష్యత్తు తరాలు యెహోవాలో వారు ఎవరో తెలుసుకొని అందులో ఆనందిస్తారు (5వ. వచనము).

**44:5** పాఠ్యభాగ ప్రశ్న ఏమిటంటే, ఈ వచనము ఎవరిని సూచిస్తున్నది.

1. గర్విస్తున్న అబ్రహాము సంతానము
2. ఇశ్రాయేలు దేవుని ఆరోపించుకొని, ప్రశంసిస్తున్న పరదేశీయులు (చూ, 56:3-6)

"పిలుచుట" (BDB 894, KB 1128, *Qal* అసంపూర్ణము) అనే క్రియ ఈ కింది విధంగా తర్జుమా చేయబడింది

1. Aramaic Targums నందు సకర్మకము, "పిలువబడును"
2. LXX మరియు Peshitta లలో ఆత్మార్థకము(*Niphal*), "తానే పిలుచుట"
3. హెబ్రీలో సంపూర్ణము, "పిలుచుటకు" (అది., ఆరాధించే క్రియ)

2 మరియు 3 వరుసల సమాంతరత్వ సందర్భములో నాకు ఇది పరదేశులను గురించి మాట్లాడుతున్నది అని అనిపిస్తున్నది. అదే అయితే, అప్పుడు ఇది ఉన్న ఒకే దేవుని దగ్గరకు యూదేతరలకు కూడా అభయమున్న వాక్యభాగాలలో ఒకటిగా ఉది! సేవకుడు అన్యులకు కేవలం వెలుగు మాత్రమే కాకుండా, అన్యజనుల రక్షకుడు కూడా! 12:3 తో పాటు ఆదికాండము 3:15 కూడా నెరవేర్చబడింది!

**NASB (సవరించబడిన) వాక్యము: 44:6-8**

**6 ఇశ్రాయేలీయుల రాజైన యెహోవా వారి విమోచకుడైన సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**నేను మొదటివాడను కడపటివాడను**
**నేను తప్ప ఏ దేవుడును లేడు.**
**7 ఆదిలోనున్న జనమును నియమించినది మొదలుకొని**
**నేను తెలియజేయుచు వచ్చినట్లు తెలియజేయగల వాడెవడు?**
**అట్టివాడెక్కడైన నుండినయెడల నాకు తెలియజెప్పవలెను**
**ఆ సంగతి నాకు ప్రచురింపవలెను**
**అట్టివారు భవిష్యద్విషయమును రాబోవు సంగతులను తెలియజెప్పువారై యుండవలెను.**
**8 మీరు వెరవకుడి భయపడకుడి**
**పూర్వకాలమునుండి నేను నీకు ఆ సంగతి వినిపించి తెలియజేయలేదా?**
**మీరే నాకు సాక్షులు, నేను తప్ప వేరొక దేవు డున్నాడా?**
**నేను తప్ప ఆశ్రయ దుర్గమేదియు లేదు, ఉన్నట్టు నేనెరుగను.**

**44:6** ఈ సందర్భములో ఇవ్వబడిన దేవుని యొక్క పేర్లను గమనించండి (43:3,15 లకు సమానము)

1. ప్రభువు (యెహోవా)
2. ఇశ్రాయేలు రాజు
3. విమోచకుడు (BDB 145 I, చూ. 41:14)

4. సైన్యములకధిపతియగు యెహోవా
5. నేను మొదటివాడను కడపటివాడను (చూ. 41:4; 43:10; 48:12; ప్రక. 1:8,17; 22:13)
6. దేవుడు (*Elohim*)
7. దుర్గము, 8వ.వ (చూ. 17:10; 26:4; 30:29; కీర్త. 18:2)

40:3 లోని ప్రత్యేక అంశము: దేవుని పేర్లు చూడుము.

ఈ బిరుదులు ఇశ్రాయేలు దేవుని యొక్క ప్రత్యేకత, నిత్యత్వము, విశ్వసనీయత, శక్తిలను ఉద్ఘాటిస్తున్నాయి.

▣ **"నేను తప్ప ఏ దేవుడును లేడు"** ఇది ఒక ప్రత్యేకత మరియు ఏకదేవత్వము యొక్క ఉద్ఘాటన. 40:14 లోని ప్రత్యేక అంశము చూడుము. యెషయా గ్రంథములో పలుమార్లు వస్తున్న సారాంశము.

**44:7 "అతను ప్రకటించి మరియు నిర్ధారించవలెను"** ఇది ఒక న్యాయస్థాన దృశ్యానికి మళ్ళీ ఒక సాదృశ్యమై ఉంది. యెహోవా విగ్రహాల ఉనికి మరియు వాటి శక్తిల మీద సవాలు విసరుతున్నాడు, అయితే అవి నిలబడలేవు (చూ. యెషయా 41:21-24; 43:8-9). అవి భౌష్యత్తును చెప్పలేవు.

అబద్ధదేవుళ్ళకు ఎన్ని ఆదేశాలు ఇవ్వబడ్డాయో గమనించండి (అన్యజనుల విగ్రహాలు)

1. చెప్పవలెను - BDB 894, KB 1128, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
2. ప్రకటించు - BDB 616, KB 615, *Hiphil* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
3. తిరిగి చెప్పవలెను - BDB 789, KB 884, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
4. ప్రకటించు - #2 లాగానే

**44:8** అబద్ధ దేవుళ్ళ యొక్క అసమర్థతను బట్టి ఇశ్రాయేలు ఇలా ఉండకూడదు

1. వెరవడము - BDB 808, KB 922, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
2. భయము - BDB 923 (ההר), KB 437 (הרי), *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది (2వ. వచనము నుండి వేరే మూలపదము)

▣ **"మీరే నాకు సాక్షులు"** తన సేవకులు/సేవకుడు కొరకు యెహోవాకు ఒక ప్రత్యేకమైన బయలుపాటు ఉద్దేశ్యము ఉంది.

▣ **"ఉన్నట్లు నేనెరుగను"** తన ప్రశ్నకు యెహోవాయే సమాధానమిచ్చుకొంటున్నాడు. క్రియ *Qal* సంపూర్ణమై ఉంది; ఆయన ఒక్కడు మాత్రమే, ఇక్కడ మరొక దేవుడు లేక దేవుళ్ళుగాని లేరు (40:14 లోని ప్రత్యేక అంశము చూడుము).

**NASB (సవరించబడిన) వాక్యము: 44:9-11**

**[9]విగ్రహమును నిర్మించువారందరు మాయవంటివారు వారికిష్టమైన విగ్రహములు నిష్ప్రయోజనములు తామే అందుకు సాక్షులు, వారు గ్రహించువారు కారు ఎరుగువారు కారు గనుక వారు సిగ్గుపడరు. [10]ఎందుకును పనికిరాని విగ్రహమును పోతపోసి దాని నొక దేవునిగా నిరూపించువాడెవడు? [11]ఇదిగో దాని పూజించువారందరు సిగ్గుపడుదురు ఆ శిల్పకారులు నరమాత్రులేగదా? వారందరు పోగు చేయబడి నిలువబడవలెను నిశ్చయముగా వారు భయపడి సిగ్గుపడుదురు.**

**44:9-20** ఇది విగ్రహారాధన నిష్ఫలతో వ్యవహరిస్తున్న ఒక గద్యభాగము (చూ. యిర్మియా 10:2-16).

**44:9**

| | |
|---|---|
| **NASB** | **"వ్యర్థము"** |
| **NKJV** | **"నిష్ప్రయోజనము"** |
| **NRSV** | **"సూన్యము"** |
| **TEV** | **"విలువలేనిది"** |
| **NJB** | **"వట్టిమాయ"** |

ఇది ఆది. 1:2 లోని "నిరాకారము" అని తర్జుమా చేయబడిన హెబ్రీ పదము (BDB 1062); యెషయా 34:11 లో "దిక్కుమాలిన స్థితి; మరియు 41:29 లో "శూన్యము". ఇక్కడ ఇది అవాస్తవమును సూచిస్తున్నది.

**44:11** ఇక్కడ జస్సీవు భావంతో ఉపయోగింపబడిన వరుస అసంపూర్ణ క్రియలు ఉన్నాయి, అవి విగ్రహాల శిల్పకారులను మరియు వాటిని మ్రొక్కేవాడిని తెలియజేస్తున్నది.

1. వారు కూడుకొనవలెను - BDB 867, KB 1062, *Hithpael* అసంపూర్ణ క్రియ ఒక జస్సీవు భావంతో ఉపయోగించబడింది
2. వారు నిలువబడవలెను - BDB 763, KB 840, *Qal* అసంపూర్ణ క్రియ ఒక జస్సీవు భావంతో ఉపయోగించబడింది
3. వారు తొట్రిల్లవలెను - BDB 808, KB 922, *Qal* అసంపూర్ణ క్రియ ఒక జస్సీవు భావంతో ఉపయోగించబడింది
4. వారు సిగ్గుపరచబడ వలెను - BDB 101, KB 116, *Qal* అసంపూర్ణ క్రియ ఒక జస్సీవు భావంతో ఉపయోగించబడింది

### NASB (సవరించబడిన) వాక్యము: 44:12-17

**[12]కమ్మరి గొడ్డలి పదును చేయుచు నిప్పులతో పని చేయును సుత్తెతో దానిని రూపించి తన బాహుబలముచేత దాని చేయును. అతడు ఆకలిగొనగా అతని బలము క్షీణించిపోవును నీళ్లు త్రాగక సొమ్మసిల్లును [13]వడ్లవాడు నూలు వేసి చీర్ణముతో గీత గీచి చిత్రిక లతో దాని చక్కచేయును కర్కాటకములతో గురుతుపెట్టి దాని రూపించును మందిరములో దాని స్థాపింపవలెనని నరరూపముగల దానిగాను నరసౌందర్యముగలదానిగాను చేయును. [14]ఒకడు దేవదారుచెట్లను నరుకవలెనని పూనుకొనును శ్మశానావృక్షమును గాని సరళవృక్షమును గాని సింధూరవృక్షములనుగాని అడవి వృక్షములలో ఏదో ఒకదానిని తీసికొనును ఒకడు చెట్టు నాటగా వర్షము దాని పెంచును [15]ఒకడు పొయ్యికట్టెలకు వాటి నుపయోగించును వాటిలో కొంతతీసికొని చలి కాచుకొనును నిప్పు రాజబెట్టి రొట్టె కాల్చుకొనును ఒక తుండు తీసికొని దానితో ఒక దేవతను చేసికొనును దానికి నమస్కారము చేయును దానితో ఒక విగ్రహముచేసి దానికి సాగిలపడును. [16]అగ్నితో సగము కాల్చియున్నాడు, కొదువ సగ ముతో మాంసము వండి భక్షించియున్నాడు తిని తృప్తిపొందగా చలి కాచుకొనుచు ఆహా, చలికాచుకొంటిని వెచ్చగా ఉన్నది అని అను కొనుచున్నాడు [17]దానిలో మిగిలిన భాగముతో తనకు దేవతగానున్న విగ్రహమును చేయించుకొనును దానియెదుట సాగిలపడుచు నమస్కారము చేయుచు నీవే నా దేవుడవు నన్ను రక్షింపుమని ప్రార్థించును.**

**44:14-20** ఇది విగ్రహారాధన యొక్క బుద్ధిహీనతను తెలియజేస్తున్నది (చూ. యిర్మియా 10:2-16).

1. చెట్టునాటవలెను
2. దానిని ఈ కింది వాటికొరకు నరకవలెను

a. చలికాచుకొనుటకు

b. వంట చేసికొనుటకు

c. దేవుణ్ని చేసికొనుటకు

3. నిస్సహాయ దేవుని ముందు ఆరాధన కొరకు సాగిలపడుట, మొద్దును నరకడం యొక్క జ్ఞాపకము. ఆయన ఒక కొయ్యమొద్దును సహాయము చేయమని, రక్షింపమని అడుగుతున్నాడు!

4. శిల్పకారుడు ఈ పనితనాన్ని అంతో మరచిపోతాడు ఎందుకంటే వాడు తనను తాను మోసం చేసికొంటున్నాడు (20వ. వచనము)

**NASB (సవరించబడిన) వాక్యము: 44:18-20**

**[18]వారు వివేచింపరు గ్రహింపరు చూడకుండునట్లు వారి కన్నులు కప్పబడెను గ్రహింపకుండునట్లు వారి హృదయములు మూయ బడెను. [19]ఎవడును ఆలోచనచేయడు, నేను అగ్నిలో సగము కాల్చితిని నిప్పులమీద వేసి రొట్టె కాల్చితిని దానితో మాంసము వండుకొని భోజనము చేసితిని మిగిలినదానిని తీసికొని దానితో హేయమైనదాని చేయుదునా? చెట్టు మొద్దుకు సాష్టాంగపడుదునా? అని యెవడును ఆలోచింపడు యోచించుటకు ఎవనికిని తెలివిలేదు వివేచనలేదు. [20]వాడు బూడిదె తినుచున్నాడు, వాని మనస్సు మోసపోయినదై తప్పుదారిని వాని తీసికొనిపోవు చున్నది వాడు తన ఆత్మను రక్షించుకొనజాలడనియు నా కుడిచేతిలో అబద్ధమున్నది గదా అనియు అను కొనుటకు వానికి బుద్ధి చాలదు.**

**44:18** అవిశ్వాసము మరియు మూఢనమ్మకాలు ఈ కింది వాటిని బట్టి వచ్చాయా

1. పతనము

2. యెహోవా యొక్క హస్తమా?

పా.ని. దేవుని యొక్క కారణత్వమును ప్రతిపాదిస్తున్నది (అది., ఫరో, ఇంకా 6:9-10; 29:10 లలోని నోట్ చూడుము), అయితే ఇప్పటికి మానవులు వారి కార్యాలకు బాధ్యవహించాలి. ఇదే దేవుని యొక్క సర్వశక్తిమంతము మరియు మానవుల యొక్క ఐచ్చిక స్వేచ్చల యొక్క మర్మము (అది., దేవుని క్షమాపణ కొరకు అవసరమైన మానవుల కార్యములు, చూ. 55:7). బహుశా కీర్త. 81:12 వీటినన్నిటిని భేషరతుగా క్రోడీకరించగలిగింది (చూ. రోమా 1:24,26,28).

**ప్రత్యేక అంశము: ఎన్నిక/ముందుగా నిర్ణయించుట మరియు ఆధ్యాత్మిక సమతుల్యత అవసరము** SPECIAL TOPIC: ELECTION / PREDESTINATION AND THE NEED FOR A THEOLOGICAL BALANCE

**ప్రత్యేక అంశము: ఎన్నిక/ముందుగా నిర్ణయించుట మరియు ఆధ్యాత్మిక సమతుల్యత అవసరము**

ఎన్నుకోవడమనేది ఒక అద్భుతమైన సిద్ధాంతము. ఇది ఒక పక్షపాతము కాదు, కాని ఇది ఇతరుల విమోచన పిలుపుకు ఒక ద్వారము లేక ఒక పరికరము! పాత నిబంధనలో ఈ పదము మొదటిగా సేవ కొరకు వాడబడినది; క్రొ.ని.లో ప్రాముఖ్యముగా ఇది సేవకు కారణమైన రక్షణకొరకు వాడబడినది. బైబిలు ఎప్పుడు బయటికి కనిపించేటట్లు దేవుని సార్వభౌమత్వమునకు మానవ స్వేచ్చా చిత్తానికి మద్య ఉన్న భేదాలను గురించి సమన్వయ పరచలేదు. అయితే రెండింటి గురించి గట్టిగా చెప్పింది! బైబిలు లోని ఉద్రిక్తతకు రోమా 9లోని దేవుని సర్వభౌమత్వ ఎన్నిక మరియు రోమా 10 లోని మానవజాతి యొక్క సమాధాన అవసరత (చూ. రోమా 10:11,13)లను మంచి ఉదాహరణలు.

ఈ ఆధ్యాత్మక ఉద్రిక్తతకు ఎఫెసీ. 1:4 లో కీలకాన్ని కనుగొనగలమేమో. యేసు దేవుడు ఎన్నుకొన్న మానవుడు. అందరూ యేసు

ద్వారా శక్యముగా ఎన్నుకోబడ్డారు (Karl Barth). పతనమైన మానవ జాతికి యేసు దేవుని యొక్క "ఔను" (Karl Barth). ఎఫెసీ. 1:4 కూడా ముందుగా నిర్ణయించడము అనేది పరలోకమునకు కాదు గాని పరిశుద్ధత (క్రీస్తు వలె) అని నొక్కి చెప్పి ఈ సమస్య విషయములో మనకు సహాయ పడుతున్నది. ధేవుని పిలుపు (ఎన్నిక) ఇప్పటికి అలాగే నిత్యత్వానికి!

మత సిద్ధాంతాలు మిగిలిన సత్యాలతో సంబంధించి వస్తాయి, ఒంటరిగాను, సంబంధించని సత్యాలుగా రావు. ఒక మంచి సాదృశ్యము నక్షత్ర రాశి వర్సెస్ ఒకే ఒక నక్షత్రము. దేవుడు తన సత్య సాహిత్యాన్ని ప్రాశ్చాత్యలులకు కాక తూర్పు వాసులకు ప్రదర్శించాడు. మనము ద్వంద (విభేదించుకొనే) పదాల జత సత్య సిద్ధాంతముల ఉద్రిక్తతల నుండి బయటపడలేము:

1. ముందుగా నిర్ణయించడము వర్సెస్ మానవ స్వేచ్ఛా చిత్తము
2. విశ్వాసుల రక్షణ వర్సెస్ పట్టుదల యొక్క అవసరత
3. మొదటి పాపము వర్సెస్ స్వబుద్ధితో చేసే పామము
4. పాపరహితము (పరిపూర్ణతావాదము) వర్సెస్ తక్కువ పాపము
5. ప్రారంభ తక్షణ విమోచనము, ప్రాయశ్చిత్తము వర్సెస్ అభివృద్ధికర ప్రాయశ్చిత్తము
6. క్రైస్తవ స్వేచ్ఛ వర్సస్ క్రైస్తవ భాద్యత
7. దేవుని మహనీయత వర్సస్ దేవుని వ్యాపకత
8. దేవుని ఎదురురలేని అజ్ఞేయము (తెలియబడినితనము) వర్సెస్ లేఖనములోనుంచి దేవుని ఎఱుగ గల స్థితి
9. దేవుని రాజ్యము ప్రస్తుతము వర్సస్ భౌష్యత్తు సంపూర్తి
10. పశ్చాత్తాపము ఒక దేవుని వరము వర్సస్ పశ్చాత్తాపము ఒక మానవ ఒప్పంద ప్రతిస్పందన
11. యేసు ఒక దైవము వర్సస్ యేసు ఒక మానవుడు
12. యేసు తండ్రితో సమానమైన వాడు వలె వర్సెస్ యేసు తండ్రికి ఉపఅనుభోగ్యుని వలె

"ఒప్పందము" యొక్క ఆధ్యాత్మిక భావన, మానవుల ఆదేశిక మొదటి మరియు కొనసాగించే పశ్చాత్తాపముతోదేవుని సారభౌమత్వము (ఏవరైతే ఎల్లవేళల అజిండాను ప్రారంభించి, స్థాపిస్తాడో ఆయన) జతపడి ఉంది (చూ. మార్కు 1:15; అ.కా. 3:16,19; 20:21). ఒకవైపు వైరుధ్యము మరియు మరో దానిని తక్కువ చేసే ప్రూఫ్-టెక్టింగ్ నందు జగ్రత్తపడుడి! కేవలము మీకు ఇష్టమైన సిద్ధాంతము లేక సిద్ధాంత పద్ధతినిన ఎన్నుకొనే విషయంలో కూడా జాగ్రత్త వహించండి!

Copyright © 2014 Bible Lessons International

**44:19 "హేయమైనది"** 41:24 లో ని ప్రత్యేక అంశము: హేయము చూడుము

**NASB (సవరించబడిన) వాక్యము: 44:21-23**

**21యాకోబూ, ఇశ్రాయేలూ; వీటిని జ్ఞాపకము చేసికొనుము**
**నీవు నా సేవకుడవు నేను నిన్ను నిర్మించితిని**
**ఇశ్రాయేలూ, నీవు నాకు సేవకుడవై యున్నావు**
**నేను నిన్ను మరచిపోజాలను.**
**22మంచు విడిపోవునట్లుగా నేను నీ యతిక్రమములను**
**మబ్బు తొలగునట్లుగా నీ పాపములను తుడిచివేసి యున్నాను**
**నేను నిన్ను విమోచించియున్నాను,**

**నాయొద్దకు మళ్లుకొనుము.**

**[23]యెహోవా ఆ కార్యమును సమాప్తి చేసియున్నాడు**

**ఆకాశములారా, ఉత్సాహధ్వని చేయుడి**

**భూమి అగాధస్థలములారా, ఆర్భాటము చేయుడి**

**పర్వతములారా, అరణ్యమా, అందులోని ప్రతి వృక్షమా, సంగీతనాదము చేయుడి.**

**యెహోవా యాకోబును విమోచించును**

**ఆయన ఇశ్రాయేలులో తన్నుతాను మహిమోన్నతునిగా కనుపరచుకొనును**

**44:21-23** అబద్ధ సాక్ష్యము యొక్క విగ్రహారాధన వెలుగులో, యెహోవా యొక్క సత్య సాక్షులైన ప్రజలు కీలకమై ఉన్నారు! వారు ఈ కింది వాటిని ఆదేశింపబడి ఉన్నారు

1. జ్ఞాపకము ఉంచుకొనుట, 21వ. వచనము - BDB 269, KB 269, *Qal* ప్రార్ధనార్ధకము
2. తిరుగుట, 22వ. వచనము - BDB 996, KB 1427, *Qal* ప్రార్ధనార్ధకము

యెహోవా యొక్క సృష్టి కూడా ఈ కింది వాటికి సాక్షముగా ఉంది

1. ఆకాశములారా, ఉత్సాహధ్వని చేయుడి, 23వ. వచనము - BDB 943, KB 1247, *Qal* ప్రార్ధనార్ధకము
2. భూమి అగాధస్థలములారా, ఆర్భాటము చేయుడి, 23వ. వచనము - BDB 929, KB 1206, *Hiphil* ప్రార్ధనార్ధకము
3. పర్వతములారా, అరణ్యమా, అందులోని ప్రతి వృక్షమా, సంగీతనాదము చేయుడి, 23వ. వచనము - BDB 822 KB 953, *Qal* ప్రార్ధనార్ధకము

విగ్రహాల శిల్పకారులు చెట్టను కాల్చి, వాటిని రూపొందిస్తుంటే, చెట్లు యెహోవా యొక్క విమోచన యందు ఆనందించడము హాస్యాస్పదముగా ఉంది మరియు ఇశ్రాయేలు ఆయన మహిమకు సాక్షముగా ఉన్నారు.

**24:21**

**NASB, NKJV,**

**NRSV "నేను నిన్ను మరచిపోజాలను"**

**REB, LXX**

**Peshitta,**

**JKPSOA "ఎప్పటికి నన్ను మరచిపోరు"**

తేడా కేవలం పలకడంలో మాత్రమే. UBS Text Project #1 కి (NASB) "C" రేటింగు ఇచ్చింది (పరిగణించవలసిన సందేహము).

**44:22** ఇది పూర్తిగా క్షమించడము యొక్క అద్భుతమైన ప్రమాణము. క్రియ "తుడిచిపేయుట" (BDB 562, KB 567, *Qal* సంపూర్ణము) ఇంకా 43:25; కీర్త. 51:3,11 లలో కూడా ఉపయోగింపబడింది. దేవుడు క్షమిస్తే, దేవుడు మరచిపోతాడు (చూ. 1:18; 38:17; 43:25; 44:22; మీకా 7:19).

అపరాధాలను పూర్తిగా తుడిచిపెట్టే విషయానికి ఆధారాలు ఏవంటే

1. యెహోవా యొక్క విమోచన
2. ఒక విశ్వాసి యొక్క పశ్చాత్తాపము

**ప్రత్యేక అంశము: పశ్చాత్తాపము (పా.ని)**

ఈ అంశము అతిప్రధానమైనది కానీ నిర్వచించడానికి చాలా కష్టము. మనలో చాలా మందికి తెలిసిన నిర్వచనాలు మతశాఖల అనుబంధితమైనవే. ఏదిఏమైనా, సహజంగా ఒక "ఉంచబడిని" మతసిద్ధాంతపరమైన నిర్వచనాలు అనేక హీబ్రూ (మరియు గ్రీకు) పదాలపై కనిపించబడుచున్నాయి, అయితే ఇవి ప్రత్యేకించి ఈ "ఉంచబడిన" నిర్వచనాన్ని చెప్పలేదు. క్రొ.ని. గ్రంథకర్తలు (ఒక లూకా తప్ప) అందరూ కొయినే గ్రీకు పదాలను ఉపయోగించే హెబ్రీ భావాలున్న వారని గుర్తించుకోండి, కాబట్టి హీబ్రూ పదాలతోనే ప్రారంభించాలి, వాటిలో ప్రాధమికంగా రెండు ఉన్నాయి.

1. *nacham* ( BDB 636, KB 688)
2. *shub* ( BDB 996, KB 1427)

మొదట *nacham* లోతుగా శ్వాసపీల్చడము అనే అసలైన అర్థముతో ఉండినట్లు తెలుస్తున్నది, ఇది చాలా భావాలతో ఉపయోగించబడింది.

a. "విశ్రాంతి" లేక "ఆదరణ" (ఉదా. ఆ.కా. 5:29; 24:67; 27:42; 37:35; 38:12; 50:21; తరచుగా పేరులకు ఉపయోగించబడింది, చూ. 2 రాజులు 15:14; 1 దిన. 4:19; నెహెమ్యా 1:1; 7:7; నెహూము 1:1)
b. "దుఃఖించుట" (ఉదా. ఆ.కా. 6:6,7)
c. "మనసు మార్చుకొనుట" (ఉదా. నిర్గ. 13:17; 32:12,14; సంఖ్యా. 23:19)
d. "కనికరము" (ఉదా. ద్వితీ. 32:36)

ఇవన్నికూడా తీవ్ర ఉద్రేకాలతో ఉండటము గమనించండి! లోతైన ఉద్రేకాలు క్రియచేయడానికి నడిపించాయి, ఇదే ఇక్కడ కీలకము. ఈ క్రియాశీలక మార్పు సహజముగా మరో వ్యక్తి వైపుకు నడిపిస్తాయి, దేవుని వైపుకు కూడా నడిపిస్తాయి. ఈ ప్రవర్తనలోని మార్పు మరియు దేవుని వైపుకు క్రియ ఈ పదానికి అంత మతసిద్ధాంత పరమైన ప్రాముఖ్యను కలిగిస్తున్నది. అయితే ఇక్కడ కొంచెము జాగ్రత్త పడాలి. దేవుడు "పశ్చాత్తాప"పడమన్నాడు (చూ. ఆ.కా. 6:6,7; నిర్గ. 32:14; న్యాయ. 2:18; 1 సమూ. 15:11,35; కీర్త. 106:45), అయితే ఇది పాపము లేక తప్పు చేయడానిబట్టి వచ్చే దుఃఖము కాకూడదు, ఇది దేవుని యొక్క కనికరాన్ని, శ్రద్ధను చూపించేవిధముగా ఉండాలి (చూ. సంఖ్యా. 23:19; 1 సమూ. 15:29; కీర్త. 110:4; యిర్మీయా 4:27-28; యెహెజ్కేలు 24:14). ఒకవేళ నిజముగా పాపి అతని/ఆమె/వారి పాపములనుండి తరిగి దేవుని వైపుకు తిరిగితే వారి పాపము మరియు తిరుగుబాటుకు రావసిన శిక్షనుండి వారు మన్నింపబడుతారు. ఇది జీవితము యొక్క పునరుద్ధరణ.

రెండవ పదము, *shub*, అర్థము "తిరుగుటకు" (నుండి తిరుగుల, వెనుకకు తిరుగుట, వైపుకు తిరుగుట) *shub* అనే క్రియకు (BDB 996, KB 1427) ప్రధానంగా "వెనుకకు తిరుగుట" లేక "తిరుగుట" అనే అర్థము ఉంది. ఇది ఈ విధంగా ఉపయోగించవచ్చు

1. దేవుని నుండి తిరిగి వెళ్ళిపోవడం, సంఖ్యా. 14:43; యెహో. 22:16,18,23,29; న్యాయా. 2:19; 8:33; 1 సమూ. 15:11; 1 రాజులు 9:6; యిర్మీయా 3:19; 8:4
2. దేవుని వైపుకు తిరగడం, 1 రాజులు 8:33,48; 2 దిన. 7:14; 15:4; 30:9; కీర్త. 51:13; 116:7; యెషయా 6:10; 10:21,22;

31:6; యిర్మియా 3:7,12,14,22; 4:1; 5:3; హోషియా 3:5; 5:4; 6:1; 7:10,16; 11:5; 14:1,2; ఆమోసు 4:6,8-11 (ప్రత్యేకించి యిర్మియా 7 మరియు ఆమోసు 4)

3. యెహోవా ముందుగానే యెషయాతో యూదా పశ్చాత్తాపము పొందదని చెప్పాడు (చూ. యెషయా 6:10), అయితే గ్రంధములో ఇది మొదటిసారి కాదు, ఆయన తిరిగి రండని పిలుస్తూనే ఉన్నాడు.

పశ్చాత్తాపము అనేది కేవలము భావావేశముతో కూడినది కాదు ఎందకంటే ఇది దేవునితో ఒక వైఖరిగా ఉంది. ఇది జీవితం నుండి ఆయనకు స్వీయ పునశ్చరణ. ఇది మారడానికి మరియు మారి ఉన్నడానికి ఒక ఆమోదాన్ని తెలియజేస్తున్నది. ఇది పూర్తిగా పాపమును ఆపివేయడమని కాదు, అయితే తెలిసిచేసే తిరుగుబాటుకు ఒక అనుదిన ఆపుదల! ఇది ఆదికాండము 3 లో స్వార్ధము వలన వచ్చిన పతనానికి ఒక తిరుగుముఖం. ఇది చెడిపోయిన వ్యవహారమైనప్పటికి, దేవుని స్వరూపము మరియు పోలిక (ఆకా. 1:26-27) మళ్ళీ పునరుద్ధరింపబడింది! పతనమానవుల ద్వారా దేవునితో సహవాసము మళ్ళీ వీలైంది.

పా.ని. లో మారుమనస్సు ప్రధానంగా "క్రియలను మార్చుకొనుట" అని అర్ధాన్నిస్తుండగా, క్రొ.ని. లో "పశ్చాత్తాపము" ప్రధానంగా "మనస్సును మార్చుకోవడం" అనే అర్ధానిస్తున్నది. (ప్రత్యేక అంశము: పశ్చాత్తాపము (క్రొ.ని) చూడుము). నిజమైన బైబిలుపరమైన పశ్చాత్తాపానికి రెండు కూడా అవసరమై ఉన్నాయి. అలాగే పశ్చాత్తాపము అనేది ఒక ప్రారంభ క్రియ మరియు ఒక కొనసాగే క్రియ రెండూ. ప్రారంభ క్రియ మార్కు 1:15; అ.కా. 3:16 మరియు 19; 20:21 చూడగలిగితే, కొనసాగే పశ్చాత్తాపము 1 యోహాను 1:9; ప్రకటన 2 మరియు 3 లలో చూడగలము. పశ్చాత్తాపము అనేది ఒక ఐచ్ఛికం కాదు (చూ. లూకా 13:3,5)!

అవసరమై రెండు నిబంధన ఏర్పాటులు "పశ్చాత్తాపము" మరియు "విశ్వాసము" అన్నది వాస్తవము (ఉదా. మత్తయి 3:2; 4:17; మార్కు 1:4,15; 2:17; లూకా 3:3,8; 5:32; 13:3,5; 15:7; 17:3), అయితే *nacham* ఒకని పాపమును గుర్తించినప్పుడు కలిగే తీవ్రమైన అనుభూతిని, దాని నుండి పైదొలిగే దానిని సూచిస్తే, *shub* పాపము నుండి దేవుని వైపుకు తిరగడాన్ని సూచిస్తున్నది (ఆమోసు 4:6-11 ఈ రెండు ఆత్మ సంబంధ క్రియలకు ఒక ఉదాహరణ, "నీవు నా వైపుకు తిరగలేదు" [ఐదు సార్లు] మరియు ఆమోసు 5:4,6,14, "నన్ను వెదకు. . .ప్రభువును వెదకు. . .మంచిని వెదకు, చెడును కాదు").

పశ్చాత్తాపమునకున్న గొప్ప శక్తికి మొదటి ఉదాహరణ బెత్షెబతో దావీదు యొక్క పాపము (చూ. 2 సమూ. 12; కీర్త. 32:51). దావీదుకు, ఆయన కుటుంబానికి, ఇశ్రాయేలీయులకు దాన్ని పరిణామాలు కొనసాగినప్పటికి, దావీదు దేవునితో సహవాసమును తిరిగి నిర్మించుకొన్నాడు! చివరికి దుష్టుడైన మనష్షే పశ్చాత్తాపము వలన ఆయన పాపములు క్షమించబడ్డాయి (చూ. 2 దిన. 33:12-13).

ఈ రెండు వచనాలు కీర్త. 90:13లో సమాంతరముగా ప్రయోగించబడ్డాయి. పాపమును గుర్తించవలసి ఉంది, ఒక ఉద్దేశానుసారముగా, వ్యక్తిగతముగా దానినుండి తిరగవలసి ఉంది, దానితో పాటు దేవునిని, ఆయన నీతిని వెదకడానికి ఆశ కలిగి ఉండాలి (చూ. యెషయా 1:16-20). పశ్చాత్తాపము అనేది ఒక ఆత్మపరిశీలన విధానము, ఒక వ్యక్తిగతమైనది, ఒక నీతికి సంబంధించినది. ఇటు దేవునితో ఒక క్రొత్త సంబంధాన్నిప్రారంభించడానికి మరియు అటు ఆ క్రొత్త సంబంధాన్ని కొనసాగించడానికి ఈ మూడు కూడా అవసరము. విచారముతో కూడిన లోతైన ఉద్రేకము దేవునికి మరియు దేవుని కొరకు ఒక విధేయించిన ఆరాధనలోనికి మారాలి!

Copyright © 2014 Bible Lessons International

**44:23**

**NASB, NKJV** **"భూమి క్రింది భాగాలు"**

**NRSV, JPSOA** **"భూమి అగాధస్థలములు"**

**TEV** **"భూమి యొక్క లోతైన స్థలాలు"**

**NJB** **"పాతాళలోకము"**

**LXX, Peshitta** **"భూమి యొక్క పునాదులు"**

ఇది స్పష్టంగా *Sheol* ను సూచిస్తున్నది (BDB 982).

**ప్రత్యేక అంశము: మరణించినవారు ఎక్కడ ఉన్నారు? (*SHEOL/HADES, GEHENNA, TARTARUS*)** WHERE ARE THE DEAD?

**ప్రత్యేక అంశము: మరణించినవారు ఎక్కడ ఉన్నారు? (*SHEOL/HADES, GEHENNA, TARTARUS*)**

I. పాతనిబంధన

A. మానవులందరు *Sheol* వెళ్ళతారు (ఇక్కడ సజాతీయ మూలపదాలు మరియు శబ్దలక్షణములో స్పష్టత లేదు, BDB 982, KB 1368). యెషయా మరియు ప్రసంగి గ్రంథాలలో ఇది మరణాన్ని లేక సమాధిని సూచిస్తున్నది. పా.ని.లో ఇది లీలగా, ఎరిగి ఉన్నట్లు ఉంది కాని ఆనందము లేని బ్రతుకు (చూ. యోబు 10:21-22; 38; 17) లా ఉంది.

B. *Sheol* లక్షణాలు

1. దేవుని తీర్పుతో సంబంధించి ఉంది (అగ్ని), ద్వితీ. 32:22
2. గేట్లు కలిగి ఉన్న చెరశాల, యోబు 38:17; కీర్త. 9:13; 107:18
3. తిరిగి రాలేని ఒక స్థలము, యోబు 7:9 (మరణము కొరకు ఉన్న ఒక అకాడియను బిరుదు)
4. చీకటి యొక్క ఒక స్థలము/ప్రదేశము, యోబు 10:21-22; 17:13; 18:18
5. ఒక నిశబ్ద స్థలము, కీర్త. 28:1; 31:17; 94:17; 115:17; యెషయా 47:5
6. తీర్పు దినమునకు ముందే ఉన్న శిక్షకు సంబంధించి ఉంది, కీర్త. 18:4-5
7. దేవుడు కూడా ఉండబోతున్న *abaddon* (నాశనము; ప్రత్యేక అంశము: *Abaddon. . .Apollyon*)నకు సంబంధించి ఉంది, ఇందులో దేవుని ప్రత్యక్షత కూడా ఉంది, యోబు 26:6; కీర్త. 139:8; ఆమోసు 9:2
8. "గుంత" (సమాధి)కి సంబంధించి ఉంది, కీర్త. 16:10; 88:3-4; యెషయా 14:15; యెహెజ్కేలు 31:15-17
9. Sheol లోనికి దుష్టులు దిగిపోయి నివసిస్తారు, సంఖ్యా. 16:30,33; యోబు 7:9; కీర్త. 55:15
10. తరచుగా పెద్ద నోరు కలిగిన జంతువుతో అవతారమియ్యబడింది, సంఖ్యా. 16:30; సామె. 1:12; యెషయా 5:14; హబక్కూకు 2:5
11. అక్కడ ప్రజలు Repha'im (అది., ప్రేతాత్మలు) గా పిలువబడుతారు, యోబు 26:5; సామె. 2:18; 21:16; 26:14; యెషయా 14:9-11)
12. ఏదిఏమైనా, యెహోవా ఇక్కడ కూడా ప్రత్యక్షమై ఉన్నాడు, యోబు 26:6; కీర్త. 139:8; సామె. 15:11

II. క్రొత్తనిబంధన

A. హీబ్రూ భాషలోని *Sheol* గ్రీకు భాషలో *Hades* (కనిపించని లోకము) గా తర్జుమా చేయబడినది

B. *Hades* లక్షణాలు (దాదాపు *Sheol లాంటిదే*)

1. చావుకు సూచించబడినది, మత్తయి 16:18
2. చావుకు సంబంధించబడింది, ప్రకటన 1:18; 6:8; 20:13-14
3. తరచుగా శాశ్వత శిక్షా స్థలముకు సాదృశ్యముగా వాడబడినది (*Gehenna*), మత్తయి 11:23 (పా.ని.

ఉదాహరణ); లూకా 10:15; 16:23-24

4. తరచుగా సమాధికి సాదృశ్యముగా వాడబడినది, లూకా 16:23

C. ఒకపేళ ఇలా విభజింపబడింది (రబ్బీలు)

1. నీతి భాగము *Paradise* గా పిలువబడింది (నిజానికి దీనికి మరొక పేరు పరలోకము, చూ. 2 కొరింథీ. 12:4; ప్రకటన 2:7), లూకా 23:43
2. దుష్ట భాగము *Tartarus* గా పిలువబడింది, 2 పేతురు 2:4, ఇది *Hades* కంటె క్రింద ఉంచబడింది, ఇక్కడ దుష్ట దేవదూతలను ఉంచుతారు (చూ. ఆదికాండము 6; 1 ఈనోకు). ఇది "పాతాళము" తో కలపబడి ఉంది, లూకా 8:31; రోమా 10:7; ప్రక. 9:1-2,11; 11:7; 17:18; 20:1,3

D. *Gehenna*

1. "హిన్నోమ్ కుమారుల యొక్క లోయ" అనే పా.ని. వాక్యాన్ని ప్రతిబింబిస్తున్నది (యెరూషలేము దక్షణము). ఈ స్థలములో ఫోనీషియా అగ్ని దేవుడు, *Molech* (BDB 574, KB 591), చిన్న పిల్లలను బలి ఇచ్చుట ద్వారా ఆరాధించేవారు (చూ. 2 రాజులు 16:3; 21:6; 2 దిన. 28:3; 33:6). ఇది లేవీ. 18:21; 20:2-5లో నిషేదించబడింది.
2. యిర్మీయా ఈ స్థలాన్ని అన్యుల ఆరాధన స్థలము నుండి యెహోవా యొక్క తీర్పు స్థలముగా మార్చాడు (చూ. యిర్మీయా 7:32; 19:6-7). 1 ఈనోకు 90:26-27 మరియు సిబ్. 1:103లో ఇది అగ్నిమయమయిన నిత్య తీర్పుగా మారింది.
3. యేసు కాలములోని యూదులు చిన్న పిల్లల బలి ఆరాధనలో వారి పూర్వికుల పాల్గొన్నందుకు చాలా పరితాపము నొందారు. అందుచేత వారు ఈ స్థలాన్ని యెరూషలేము యొక్క చెత్త గుంటగా మార్చారు. యేసు నిత్య తీర్పు కొరకు చెప్పిన చాలా దృష్టాంతాలు ఈ భూబాగము నుండే వచ్చాయి (అగ్ని, పొగ, పురుగులు, ధుర్గంధము, చూ. మార్కు 9:44,46). *Gehenna* అనే పదము యేసు ద్వారా మాత్రమే వాడబడింది (ఒక్క యాకోబు 3:6 లో తప్ప).
4. *Gehenna* పదము యేసు చేత ప్రయోగము
   a. అగ్ని, మత్తయి 5:22; 18:9; మార్కు 9:43
   b. శాశ్వతమైన, మార్కు 9:48 (మత్తయి 25:46)
   c. నాశనకరమైన స్థలము (ఆత్మ, శరీరము రెండు కూడా), మత్తయి 10:28
   d. *Sheol* కు సమానము, మత్తయి 5:29-30; 18:9
   e. దుష్టులను "నరక పుత్రులు" అని వర్ణించుట, మత్తయి 23:15
   f. న్యాయ శిక్ష యొక్క ఫలితము, మత్తయి 23:33; లూకా 12:5
   g. *Gehenna* అనే భావన రెండవ మరణానికి(చూ. ప్రకటన 2:11; 20:6,14) లేక అగ్ని సరస్సుకు చూ. మత్తయి 13:42,50; ప్రకటన 19:20; 20:10,14-15; 21:8) సమానమై ఉంది. ఈ అగ్ని సరస్సు మానవులకు (*Sheol* నుండి) దుష్ట దూతలు (*Tartarus* నుండి, 2 పేతురు 2:4; యూదా 1:6 వచనము లేక అబీస్, చూ. లూకా 8:31; ప్రకటన 9:1-11; 20:1,3) శాశ్వత నివాసముగా మారే అవకాశముంది.
   h. ఇది మానవుల కొరకు కాదు కాని సాతాను, దాని దూతల కొరకు ఏర్పరచ బడింది,

మత్తయి 25:41

E. *Sheol, Hades*, మరియు *Gehenna* మూడు కూడా ఒకదానినొకటి ఆవరించి ఉన్నదాన్ని బట్టి ఈ క్రింది వాటికి వీలుంది

1. వాస్తవానికి మానవులందరు *Sheol/Hades* కు వెళ్ళారు
2. అక్కడి వారి అనుభవము (మంచి/చెడు) తీర్పు దినము తరువాత కూడా పొడిగింపబడుతుంది అయితే దుర్మార్గులు మాత్రము ఆ స్థలములోనే ఉండిపోతారు (అందుకే KJV *hades* (సమాధి) ని *gehenna* (నరకము) గా తర్జుమా చేసింది.
3. క్రొ.ని. లో తీర్పుకు ముందు ఉండే యాతన కేవలము లూకా 16:19-31లో చెప్పబడిన ఉపమానములో మాత్రమే ప్రస్తావించబడింది (లాజరు, ధనికుడు). *Sheol* ఇప్పటి శిక్షా స్థలముగా కూడా వివరింపబడింది (చూ. ద్వితీ. 32:22; కీర్త. 18:1-5). అయినా ఉపమానముల ద్వారా మత సిద్ధాంతములను నిర్మించలేము.

III. మరణానికి పునరుత్థానానికి మధ్య ఉన్న స్థితి

A. క్రొ.ని. "ఆత్మ చావదు" అనే విషయాన్ని బోధించుట లేదు, పురాతన అనేక దృక్పధాలు జీవితము అయిపోయిన తరువాత విషయాన్ని ఇలాగే దృష్టీకరిస్తున్నాయి.

1. వారి భౌతిక జీవితాలకు మునుపే మానవ ఆత్మలు ఉన్నాయి
2. భౌతిక మరణానికి ముందు వెనుక మానవ ఆత్మలు నిత్యము
3. తరచుగా భౌతిక శరీరము ఒక జైలుగా, మరణము తిరిగి ముందు బ్రతుకు స్థితిలోనికి విడుదలగా చూడబడుతుంది

B. క్రొ.ని. మరణము పునరుత్థానమునకున్న మధ్య శరీరాలు లేని స్థితిగా చెప్పుతున్నది

1. యేసు శరీరము ఆత్మ మధ్య ఉన్న విభజనను గురించి మాట్లాడుతున్నాడు, మత్తయి 10:28
2. అబ్రహాము ఇప్పుడు శరీరము కలిగి ఉండవచ్చు, మార్కు 12:26-27; లూకా 16:23
3. రూపాంతర సమయాన మోషే, ఏలియాకు భౌతిక శరీరాలు ఉండినవి, మత్తయి 17
4. రెండవ రాకడ సమయాన ఆత్మలు మొదట క్రీస్తుతో పాటు నూతన శరీరాలు పొందుతాయని పౌలు నొక్కి చెప్పుతున్నాడు, 1 థెస్స. 4:13-18
5. పునరుత్థాన దినమందు విశ్వాసులు వారి క్రొత్త ఆధ్యాత్మిక శరీరాలను పొందుతారని పౌలు ఉద్ఘాటించుచున్నాడు, 1 కొరింథీ. 15:23,52
6. విశ్వాసులు మరణించినప్పుడు క్రీస్తుతో ఉంటారు, *Hades* కు వెళ్ళరని పౌలు గట్టిగా చెప్పుతున్నాడు, 2 కొరంథీ. 5:6,8; పిలిప్పీ. 1:23. యేసు మరణమును జయించి పరలోకములో తనతో ఉండుటకు యేసు విశ్వాసులను తీసికెళ్ళాడు, 1 పేతురు 3:18-22.

IV. పరలోకము

A. బైబిల్లో ఈ పదాన్ని మూడు భావాలతో వాడారు.

1. భూమి పైభాగాములో ఉన్న వాతావరణము, ఆ.కా. 1:1,8; యెషయా 42:5; 45:18
2. వెలిగింపబడిన ఆకాశము, ఆ.కా. 1:14; ద్వితీ. 10:14; కీర్త. 148:4; హెబ్రూ. 4:14; 7:26
3. దేవుని సింహాసన స్థలము, ద్వితీ. 10:14; 1 రాజులు 8:27; కీర్త. 148: 4; ఎఫెసీ. 4:10; హెబ్రూ. 9:24 (మూడవ ఆకాశము, 2 కొరింథీ. 12:2)

B. మరణాంతర జీవితాన్ని గురించి బైబిలు ఎక్కువుగా బయలుపరచలేదు, పడిపోయిన మానవులకు దీనిని అర్థము

చేసికొనే సామర్థ్యము లేదేమోనని బహుశా దీనికి కారణము కావచ్చు (చూ. 1 కొరింథీ. 2:9).

C. పరలోకము అనేది ఒక స్థలము (చూ. యోహాను 14:2-3), ఒక వ్యక్తి (చూ. కొరింథీ. 5:6,8). బహుశా పరలోకము మళ్ళీ నిర్మించబడ్డ ఏదేను వనము కావచ్చు (ఆ.కా. 1-2; ప్రకటన 21-22). భూమి శుభ్రము చేయబడి, మళ్ళీ పునర్నింపబడుతుంది (చూ. అ.కా. 3:21; రోమా 8:21; 2 పేతురు 3:10). క్రీస్తులో దేవుని స్వరూపము (ఆ.కా. 1:26-27) మళ్ళీ నిర్మింపబడుతుంది. ఇప్పుడు మళ్ళీ ఏదేను వనము యొక్క సన్నిహిత సహవాసమునకు అవకాశము కలిగింది.

అయినా, బహుశా ఇది వాస్తవము కాక కేవలము ఉపమానాలంకారము కావచ్చు (ప్రకటన 21:9-27లో పరలోకము చాలా విస్తారమైనదిగా, ఒక పట్టణముగా ఉంది). భౌతిక శరీరము, ఆత్మీక శరీరానికి మద్య ఉన్న తేడాను ఒక పెరిగిన మొక్క యొక్క విత్తనముగా 1 కొరింథీ. 15 వ అధ్యాయము వివరిస్తున్నది. మళ్ళీ, 1 కొరింథీ. 2:9(ఇది యెషయా 64:4 మరియు 65:17 నుండి తీసికొనబడినది) ఒక గొప్ప వాగ్దానము, నిరీక్షణ! మనము ఆయనను కలిసికొన్నప్పుడు మానము ఆయన వలె ఉంటామని నాకు తెలుసు (చూ. 1 యోహాను 3:2).

V. సహాయపడే ఆధారాలు

A. William Hendriksen, The Bible On the Life Hereafter (ది బైబిల ఆన్ ది లైఫ్ హియర్ ఆఫ్టర్)

B. B. Maurice Rawlings, Beyond Death's Door (బియాండ్ డెత్స్ డోర్)

Copyright © 2014 Bible Lessons International

# యెషయా 44:24-45:25

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| | యూదా పునరుద్ధరింప | కోరేషు మీద కమిషను | | విశ్వము యొక్క సృష్టికర్త |
| | బడుతుంది | (44:24-45-13) | | మరియు చరిత్ర యొక్క |
| | | | | ప్రభువైన దేవుడు |
| 44:24-28 | 44:24-28 | 44:24-28 | 44:24-28 | 44:24-28 |
| (24-28) | (24-28) | (24-28) | (24-28) | (24-28) |
| దేవుడు కోరెషును | దేవుని యొక్క | కోరేషు యొక్క కమిషను | ప్రభువు కోరేషును | దేవుని పరికరమైన కోరేషు |
| ఉపయోగించుకొనుట | ఆయుధమైన కోరేషు | (44:24-45:13) | నియమించుట | |
| 45:1-7 | 45:1-7 | 45:1-4 | 45:1-4 | 45:1-7 |
| (1-7) | (1-7) | (1-4) | (1-4) | (1-7) |
| దేవుని సర్వోన్నత శక్తి | | 45:5-7 | 45:5-8 | ప్రార్థన |
| | | (5-7) | (5-8) | |
| 45:8 | 45:8 | 45:8 | | 45:8 |
| (8) | (8) | (8) | | (8) |
| | | | సృష్టికి మరియు చరిత్రకు | యెహోవా యొక్క |
| | | | ప్రభువు | సర్వోన్నత శక్తి |
| 45:9-10 | 45:9-10 | 45:9-13 | 45:9-13 | 45:9-13 |
| (9-10) | (9-10) | | (9-13) | (9-13) |
| 45:11-13 | 45:11-13 | | | |
| (11-13) | (11-13) | | | |
| | ఒకేఒక రక్షకుడైన ప్రభువు | అన్యజాతుల మత ప్రవేశము | | అన్యజాతుల మత ప్రవేశము |
| 45:14-17 | 45:14 | 45:14-17 | 45:14-17 | 45:14-19 |
| (14-17) | (14) | (14-17) | (14-17) | (14-19) |
| | 45:15-17 | | | |
| | (15-17) | | | |
| 45:18-19 | 45:18-19 | 45:18-19 | 45:18-19 | |
| (19) | (18-19) | (18-19) | (18-19) | |
| | | | లోకానికి మరియు | విశ్వాన్నికంతటిని ప్రభువైన |
| | | | బబులోను విగ్రహాలకు | దేవుడు |
| | | | ప్రభువు | |
| 45:20-25 | 45:20-21 | 45:20-21 | 45:20-21 | 45:20-25 |
| (20-25) | (20-21) | (20-21) | (20-21) | (20-25) |
| | 45:22-25 | 45:22-23 | 45:22-23 | |
| | (22-25) | (22-23) | (22-23) | |
| | | 45:24-25 | 45:24-25 | |
| | | (24-25) | (24-25) | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్,

4. మొదలుగున్నవి.

### యెషయా 44:24-45:25 వచనాలకు సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఇది చాలా ప్రత్యేకింపబడిన ప్రవచనము. కోరేషు చక్రవర్తి వలె కూడా చెప్పబడిన, కోరేషు II, 44:28 మరియు 45:1 లలో పేరుతో ప్రస్తావించబడ్డాడు. ఎవరైతే ముందుగా ప్రవచించే దాన్ని కాదనే వీలుండే (ఇది 41:22-23; 44:7,26 లలో ఇది ప్రధానమైన ఆధారము) యెషయాలోని బహుళ గ్రంథకర్తృత్వ సిద్ధాంతానికి ఇది ఒక ప్రధాన సూత్రముగా ఉంది. నేనైతే యెషయా గ్రంథము కేవలము ఒకే గ్రంథకర్తచేత వ్రాయబడిందని నేను నమ్ముతాను మరియు దేవుడు కేవలము అష్షూరీయుల సాంమ్రాజ్యము యొక్క భౌష్యత్తును మాత్రమే బయలుపరచడం కాకుండా, ఇంకా బబులోనీయుల మరియు పారసీకుల భౌష్యత్తును కూడా ఈ క్రీ. పూ. 8వ. శతాబ్దపు ప్రవక్త ద్వారా బయలుపరచాడు.

B. కోరేషును గురించిన ఈ ప్రత్యేక ప్రస్తావన క్రీ.పూ. 538 లోని తన శాసనముతో వ్యవహరిస్తున్నది. ఈ శాసన జారీ ద్వారా ఆయన బంధీలైన ప్రజలందరిని వారి వారి స్వస్థలములకు తరిగి వెళ్ళమని, మరియే పారసీక నిధి సహాయంతో వాని జాతి దేవాలయాలను పునర్నించుకోమని సమ్మతించాడు. యూదా తరిగి రావాడం మీద ఉన్న ప్రత్యేక సూచన కొరకు ఎజ్రా 1:2-4; 6:3-5 చూడుము. ఇలా జారీ చేయడంలో కోరేషు యొక్క ప్రాధమిక ఉద్దేశ్యము ఏమిటంటే అందరూ వారి వారి దేవుళ్లను తన కొరకు మరియు తన రాబోవు సంతానము కొరకు ప్రార్థించాలన్నదే (చూ. ఎజ్రా 6:10; 7:23).

C. యెషయా 45:6 అతి ప్రాధాన్యతగల వచనముగా నేను భావిస్తున్నాను. ఇది మళ్ళీ కేవలం దేవుని యొక్క ఇశ్రాయేలు ఎన్నకను మాత్రమే కాకుండా, దేవుడు కోరేషును ఎంపిక చేసికోవడాన్ని కూడా తెలియజేస్తున్నది. దేవుడు లోకాన్ని ఎన్నుకోడానికి అబ్రహామును ఎన్నుకొన్నాడు, అదే ఉద్దేశముతోనే ఆయన కోరేషును కూడా ఎన్నుకొన్నాడు.

D. సృష్టి అనే దాని కొరకు వివిధ రకాల పదాలు ఎన్నిసార్లు ఉపయోగింపబడ్డాయో గమనించండి.

1. BDB 427, KB 428 – నిర్మించుట, సృష్టించుట, 44:24; 45:7,9 (రెండుసార్లు), 18 (రెండుసార్లు)
2. BDB 793, KB 889 – చేయుట, రూపొందించుట, 44:24; 45:7,9,11,18
3. BDB 135, KB 153 – సృష్టించుట, 45:7 (రెండుసార్లు), 8,12,18 (రెండుసార్లు)

"క్రొత్త యుగము" యొక్క సిద్ధాంతపరమైన ఉద్ఘాటన భాగాలు ఏవంటే

1. కేవలం యెహోవా మాత్రమే సమస్తాన్ని సృష్టించాడు
2. యెహోవా ఇశ్రాయేలును రూపొందించాడు
3. యెహోవా ఉన్న ఒకేఒకడు మరియు ప్రత్యేకమైన వాడు (ఏకదేవత్వము)
4. యెహోవా తన గమనాన్ని ఈ క్రింది వాటిద్వారా నిరూపించుకొంటున్నాడు
    a. ముందుగానే చెపుతున్న ప్రవచనాలు
    b. ఇశ్రాయేలీయుల ఉనికి

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 44:24-28**

**24గర్భమునుండి నిన్ను నిర్మించిన నీ విమోచకుడగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**యెహోవానగు నేనే సమస్తమును జరిగించువాడను నేనొకడనే**
**ఆకాశమును విశాలపరచినవాడను నేనే**
**భూమిని పరచినవాడను**
**25నేనే ప్రగల్భుల ప్రవచనములను వ్యర్థము చేయు వాడను**
**సోదెకాండ్రను వెఱ్ఱివారినిగా చేయువాడను**
**జ్ఞానులను వెనుకకు త్రిప్పి వారి విద్యను అవిద్యగా చేయువాడను నేనే.**
**26నేనే నా సేవకుని మాట రూఢిపరచువాడను**
**నా దూతల ఆలోచన నెరవేర్చువాడను**
**యెరూషలేము నివాసస్థలమగుననియు**
**యూదా నగరులనుగూర్చి అవి కట్టబడుననియు నేను ఆజ్ఞ ఇచ్చియున్నాను,**
**దాని పాడైన స్థలములను బాగుచేయువాడను నేనే.**
**27నేనే నీ నదులను ఎండచేయుచున్నాను**
**ఎండిపొమ్మని ప్రవాహముతో నేనే చెప్పుచున్నాను**

[28]కోరెషుతో  నా మందకాపరీ,
నా చిత్తమంతయు నెరవేర్చువాడా, అని చెప్పువాడను నేనే.
యెరూషలేముతోనీవు కట్టబడుదువనియు
దేవాలయమునకు పునాదివేయబడుననియు నేను చెప్పు  చున్నాను.

**44:24-28** హెబ్రీలో ఇదంతా ఒకే వాక్యము.  ఇది NIV ద్వారా ". . .ఎవరు" అని తర్జుమా చేయబడిన సంబంధిత వరుస పదబంధాలు.  ఇది ఒక నిర్మించబడిన భాగము అనేది ప్రాముఖ్యము ఎందుకంటే, 28వ. వచనములో కోరేషు తన పేరు ద్వారా ప్రస్తావించబడమనే పరాకాష్ట కనుగొనబడింది.  ఇది ప్రధానంగా "చేయగల సమర్థుడైన దేవుడు" వర్సెస్ విగ్రహాలు అసమర్థులు అనేదానితో ఈ భాగము వ్యవహరిస్తున్నది.  యెహోవా ప్రత్యక్షంగానే తన ఉనికిని మరియు శక్తిని నిరూపించడానికి ఏమి జరగబోతున్నదో ప్రకటిస్తున్నాడు (చూ. 41:22-23; 44:7,26).

NIV లో ". . .ఎవరు" అనే పట్టికను గమనించండి (అది., *Qal* అసమాపక క్రియలు)

1. గర్భములో నిన్ను నిర్మించినది ఎవరు, 24వ. వచనము
2. సమస్తమును జరిగించువాడు ఎవడు, 24వ. వచనము
3. ఆకాశమును విశాల పరచిన ఒకడైనవాడు ఎవరు, 24వ. వచనము
4. తనకు తానుగా భూమిని పరచినవాడు ఎవరు, 24వ. వచనము
5. ప్రగల్భుల ప్రవచానాలను వ్యర్థము చేసినవాడు ఎవరు, 25వ. వచనము
6. జ్ఞానులను వెనుకకు త్రిప్పి వారి విద్యను అవిద్యగా చేయువాడ ఎవరు, 25వ. వచనము
7. తన సేవకుల మాటలను రూఢిపరచువాడు ఎవరు, 25వ. వచనము
8. "యెరూషలేము నివాసస్థలమగును" అని చెప్పింది ఎవరు, 25వ. వచనము
9. "ఎండిపొమ్ము" అని లోతైన జలములతో చెప్పినవాడు ఎవరు, 27వ. వచనము
10. కోరేషుతో "నా మంద కాపరి" అని చెప్పువాడు ఎవరు, 28వ. వచనము

**44:24 "విమోచకుడు"**  ఇది  *Go'el* అనే పదము, దీనికి "క్రయధనము" వలె ఇదే నిర్వచనము దగ్గర బంధువు ఒక ప్రతినిధి వలె ఉన్న భావము కలపబడి ఉంది.  తరచూ ఇది దేవునికి ఒక పేరు; ఇది దేవుని యొక్క లక్షణాన్ని బయలుపరచు వ్యక్తిగత భావంతో ఉపయోగింపబడింది.  41:14 లోని ప్రత్యేక అంశము మరియు 43:14 లోని నోట్స్ చూడుము.

▣ **"గర్భమునందు నిన్ను నిర్మించిన వాడు"**  ఇది ప్రాధమికంగా ఇశ్రాయేలు జాతి యొక్క పుట్టుకను సూచిస్తున్నది (చూ. 2వ. వచనము).  ఇది ప్రత్యేకంగా నిర్గమము యొక్క అనుభవం కొరకు ఉపయోగింపబడింది.  ఈ పుట్టుక అనే అంశము తనకు తానుగా దేవుని ప్రజలు దేవుని యొక్క పిల్లల వలె భావాన్ని కలిగిస్తున్నది.

▣ **"యెహోవానగు, నేనే , , ,"**  "నేను యెహోవాను" అనే అసలు పదము ఇది, పా.ని. లో ఇది ఒక కీలక వచనముగా ఉంది.  "ఉన్నవాడు" అనే క్రియ నుండి వచ్చిన దేవుని నిబంధన పేరు, మీద ఇది విన్యాసము కలిగి ఉంది (చూ. నిర్గ. 3:14).  దీని ప్రధాన అర్థము "నేను నిత్యము నివసించువాడు, నివసించే ఏకైన దేవుడును".  40:3 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"నేనే సమస్తమును జరిగించువాడను"** ఇది దేవుడిని ఒక సృష్టికర్త మరియు విమోచకునిగా ఉద్ఘాటిస్తున్నది (చూన 45:12,18).

▣ **"నేనొకడినే ఆకాశమును విశాలపరచిన వాడను"** ఇక్కడ మళ్ళీ దేవుడు సృష్టికర్త వలె చెప్పబడ్డాడు. ఈ శబ్ద విన్యాసము యెషయా 40:22; 42:5; 45:12,18; 51:13 వచనాలలో ఉపయోగింపబడింది.

▣ **"నేనే భూమిని విశాలపరచడినవాడను"** ఇంగ్లీషులో "నేను ఒక్కడినే" (*qere*, NEB) అనే పదము వాస్తవానికి వ్యంగ్యముగా అడగబడే ప్రశ్న "నాతో పాటు ఇంకెవరున్నారు?" (*ketiv*, DSS, LXX, NRSV) అనేది. పై పదము వలె ఇధి దేవుని ఏకైక ప్రత్యేక స్థానము "నాకు నేనే" అనే దానిమీద ఉన్న ఉద్ఘాటన. ఆయన కేవలం ఒక్కడే సృష్టికర్తయైన దేవుడు (చూ. యోబు 38:4సగం). 40:14 లోని ప్రత్యేక అంశము: ఏకదేవత్వము చూడుము.

▣ **"ప్రగల్భులు. . .సోదెకాండ్రు. . .జ్ఞానులు"** ఈ వచనము చుట్టుప్రక్కల ఉన్న అన్యదేశాల ముఖ్యముగా బబులోను యొక్క ఆచార సాంప్రదాయమలను వెలికితీస్తున్నది. 26వ. వచనములో దేవుడు తన నిజమైన ప్రవక్తలతో చర్చించడము భంగపాటు. బైబిలుపరంగా, ఒక నిజమైన ప్రవక్తను ఎలా గుర్తించాలో ద్వితీ. 13:1-3; 18:22 లలో చెప్పబడింది. అబద్ధ ప్రవక్తలు మరియు నిజమైన ప్రవక్తలు దేవుడు ఒక్కడే అని బయులపరచుటలో భిన్నమై ఉంటారు.

హెబ్రీ పదము "ప్రగల్భుడు" అనే పదానికి ఈ క్రింది అర్థాలుండే అవకాశముంది

1. అబద్ధకుడు, వదరుపోతు (BDB 95 III)
2. సోదె చెప్పువాడు, ఇది అకాడియను మూలభాషనుండి వచ్చింది (AB, వా. 20, పే. 72), ఈ మూలపదము "సోదెకాండ్రు" అనే పదానికి సమానము చేస్తున్నది (2వ. వరుస). హెబ్రీ పదాలు ఎలా ఒకేలా ఉంటాయో గమనించండి.

    #1 בדים నుండి #2 ברים నకు

బబులోను యొక్క Barim యాజకులు వారి ప్రవచన వాక్యాలకు పేరుపొందినవారు (Leupold, p. 133).

**44:26 "నేనే నా సేవకుని మాట రూఢిపరచువాడను"** దేవుడు చరిత్రను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు. ఆయను ముందుగానే భౌష్యత్తును గురించి చెప్పడం మానవాళికందరికి ఆయన ఒక్కడే సృష్టికర్త, విమోచకుడు అనే దానికి ఒక ఋజువుగా ఉంది (చూ. 41:22-23; 45:7,26). యెషయాలోని ఈ భాగమంతా భౌష్యత్తు సంఘటనలను నిర్ధారించుటకు ఆచారాలు యొక్క అసమర్థతకు విరోధంగా తన సామర్థ్యాన్ని దేవుడు ప్రదర్శించడానికి ప్రవచనాలు ఉపయోగించబడ్డాయి.

"సేవకుడు" (BDB 712) మరియు "వార్తావహుడు" (BDB 521) అనే పదాలు సమాంతరాలు. మొదటిది ఏకవచనము రెండవది బహువచనము. ఇది ఈ కింది వాటిని సూచించడానికి ఉపయోగింపబడిందా

1. సేవకుడు
2. ప్రవక్తలు

లేక రెండింటిని కూడా ప్రవక్తవలె అర్థం చేసికోవాలా? దానిని బట్టి "సేవకుడు" ప్రవక్తలందరిని సూచించడానికి చెప్పబడిన విధానమై ఉంది.

ఈ వచనము బహుశా యెషయా 2:2-4 లేక మీకా 4:1-4 లకు ఒక ఉదాహరణ కావచ్చు.

▣ **"'యెరూషలేము నివాసస్థలమగును' *అని చెప్పింది నేను కాదా*"** ఇది కేవలం యెరూషలేము యొక్క పునర్నిర్మాణమును గురించి మాత్రమే కాక యూదా పట్టణాలను గురించి కూడా చెప్పబడిన ఒక ప్రత్యేకమైన ప్రవచనము (చూ. 2:2-4; మీకా 4:1-3).

**44:27** ఈ వచనము యొక్క అర్థము మీద చాలా తర్కణ ఉంది. సిద్ధాంతాలు ఇవి:

1. యెహోవా అల్లాడే జలములను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు (చూ. ఆదికాండము 1; కీర్త. 74:12-17; యెషయా 51:10).
2. ఇది దేవుడు ఎఱ్ఱసముద్రమును మరియు యోర్దాను నదిని చీల్చిన దానికి సూచనగా ఉంది కనుక, ఇది నిర్గమమును సూచిస్తున్నది.
3. ఇది దేవుడు ఎలాంటి ఆటంకాసైనా దాటిరాగడని తెలియజేస్తున్నది మరియు ఇది కోరేషు బబులోనును ఓడించడానికి యూఫ్రాటీసు నదిని ఎండపోవునట్లు చేయుట లేక దానిని దాటిరావడము (వఅది., యెషయా 11:15-16 ను గమనించండి) అనే భావంతో ఉపయోగింపబడింది.
4. ఇది మరో విధంగా దేవుడు మంచును తన ఆధీనంలో ఉంచుకొనుట ద్వారా *Ba'al* దేవుత కాకుండా ఆయనే భూసార దేవుడు అనే భావంతో కూడా చెప్పబడింది.

**44:28 "కోరేషుతో చెప్పినవాడను నేనే"** ఈ సందర్భములో కొరేషు మొదటిసారిగా ప్రస్తావించబడ్డాడు. ఆయన 45:1 లో కూడా పేరుతో ప్రస్తావించబడ్డాడు. Josephus తన గ్రంథము *Antiquities of the Jews* (యాంటిక్విటీస్ ఆఫ్ ది జుస్), 11.5 లో యూదాపరంపర విశ్వాసులు కోరేషు యూదులను యూదాకు తిరిగి పంపడానికి ప్రవచనాలను చూపించారు అని చెపుతున్నది. మనము కూడా కోరేషు ఈ ప్రవచనాలను బట్టి మనస్కరింపబడ్డాడని 2 దిన. 36:22-23 లో తెలుసుకొన్నాము.

▣ **"నా మంద కాపరీ"** ఈ పదము ప్రధమంగా ఒక నాయకుడు లేక నిర్వాహకుడును గురించి మాట్లాడుతున్నది. ఇక్కడ రెండు బలమైన రాజుకు సంబంధించిన పదాలు ఉపయోగింపబడ్డాయి, 44:28 లోని "కాపరి" (BDB 944 I) మరియు 45:1 లోని "అభిషిక్తుడు" (BDB 603). ఈ రెండు పదాలు కూడా దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చుకొనుటకు కోరేషును ఉపయోగించుకొంటాడిన తెలియజేస్తున్నాయి. అంటే దీని అర్థము కోరేషు ఒక విశ్వాసిగా మారాడని కాదు (చూ. 5c వచనము), కాని దేవుడు తన సంకల్పాన్ని పూర్తిచేయడీనికి మానవులను పరికరాలుగా ఉపయోగించుకొంటాడని చెప్పడానికి ఉపయోగింపబడింది (అది., నిర్గ. 3:7-10).

▣ **"నీ పునాది వేయబడును"** ఈ ప్రవచనము యొక్క నెరవేర్పు, ఎజ్రా, నెహెమ్యా మరియు హగ్గయి గ్రంధాలలో ఉన్న యెరూషలేము పట్టణము మరియు దేవాలయాలకు సంబంధించినది.

**NASB (సవరించబడిన) వాక్యము: 45:1-7**

**1 అతని పక్షమున జనములను జయించుటకు**
**నేను అతని కుడిచేతిని పట్టుకొనియున్నాను**
**నేను రాజుల నడికట్లను విప్పెదను, ద్వా**
**రములు అతని యెదుట వేయబడకుండ తలుపులు తీసెదను**
**అని యెహోవా తాను అభిషేకించిన కోరెషును గురించి సెలవిచ్చుచున్నాడు.**
**2 నేను నీకు ముందుగా పోవుచు మెట్టగానున్న స్థల ములను సరాళముచేసెదను.**
**ఇత్తడి తలుపులను పగులగొట్టెదను ఇనుపగడియలను విడగొట్టెదను.**

**[3]పేరుపెట్టి నిన్ను పిలిచిన ఇశ్రాయేలు దేవుడనైన యెహోవాను నేనే యని**
**నీవు తెలిసికొనునట్లు అంధకారస్థలములలో ఉంచబడిన నిధులను**
**రహస్యస్థలములలోని మరుగైన ధనమును నీ కిచ్చెదను.**
**[4]నా సేవకుడైన యాకోబు నిమిత్తము**
**నేను ఏర్పరచుకొనిన ఇశ్రాయేలు నిమిత్తము**
**నేను నీకు పేరుపెట్టి నిన్ను పిలిచితిని.**
**నీవు నన్ను ఎరుగకుండినప్పటికిని నీకు బిరుదులిచ్చితిని**
**[5]నేను యెహోవాను, మరి ఏ దేవుడును లేడు**
**నేను తప్ప ఏ దేవుడును లేడు.**
**[6]తూర్పుదిక్కునుండి పడమటిదిక్కువరకు**
**నేను తప్ప ఏ దేవుడును లేడని జనులు తెలిసికొను నట్లు**
**నీవు నన్ను ఎరుగకుండినప్పటికిని నిన్ను సిద్ధపరచితిని**
**యెహోవాను నేనే నేను తప్ప మరి ఏ దేవుడును లేడు**
**[7]నేను వెలుగును సృజించువాడను**
**అంధకారమును కలుగజేయువాడను**
**సమాధానకర్తను కీడును కలుగజేయువాడను నేనే**
**యెహోవా అను నేనే వీటినన్నిటిని కలుగజేయు వాడను.**

**45:1 "అభిషిక్తుడు"** ఈ బిరుదు పా.ని. లో చాలా రకాల ప్రజలకు ఉపయోగింపబడింది.

1. సౌలు రాజు కొరకు, 1 సమూ. 12:3; 24:6
2. దేవుని ప్రజల కొరకు, హబ. 3:13
3. మూల పురుషుల కొరకు, కీర్త. 105:15
4. యాజకుల కొరకు, లేవీ. 4:3,5,16
5. "రాబోవు వాడు" కొరకు, దాని. 9:25; కీర్త. 2:2

ఇది బైబిళ్ళ మధ్యకాలములో పెంపొందిన మెస్సకు సంబంధించిన బిరుదు వలె ఉపయోగింపబడింది. "మెస్సయ" (40:14 లోని ప్రత్యేక అంశము చూడుము) అనే పదము హెబ్రీ పదము "అభిషిక్తుడు" అనే పదము నుండి వచ్చింది. కోరేషు ఈ పదముగా పిలువబడుతున్నడంటే ఇది పా.ని. లో ఒక ఎంపిక ప్రధమంగా సేవకొరకే గాని రక్షణ కొరకు కాదని తెలియజేస్తున్నది.

▣ **"కుడిచేతిని పట్టుకొని"** 40:2 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"రాజుల నడికట్లను విప్పుటకు"** ఇది నడుకట్టును వదులుచేయుటను సూచిస్తున్నది, ఇది బహుశా కదలడానికి కష్టంగా ఉన్న పురుషుని వస్త్రాలు వదులు చేయడానికి లేక నడుము కట్టుకు ఉన్న ఆయుధాలను భూమి మీద పెట్టివేయడానికి అని తెలియజేస్తుండవచ్చు (చూ. 5వ. వచనము)

**NASB** **"గట్టి స్థలాలను మెత్త చేయుట"**

**NKJV** **"వంకరి స్థలాలను తిన్నగా చేయుట"**

**JRSV, TEV** **"పర్వతాలను చదును చేయుట"**

**NJB** **"సింహద్వారాలను తెరుచుట"**

NRSV అక్షరాక్షరంగా వ్రాసింది (చూ. 49:11). ఇది DSS మరియు LXX లలో కూడా కనుగొనగలము. పర్వతము బహుశా సమస్యలకు లేక భయాలకు ఒక సాదృశ్యముగా చెప్పబడి ఉండచ్చు (చూ. 40:4; 41:15; 42:15).

▣ **"ఇత్తడి తలుపులను పగులగొట్టెదను ఇనుపగడియలను విడగొట్టెదను"** ఇవి మెసొపొటేమియా మరియు పాలస్తీనా ప్రకారములు గల పట్టణములను కోరేషు జయించునట్లుగా దేవుడు చేస్తాడు అని చెప్పడానికి ఉపయోగించిన సాదృశ్యాలు. చరిత్రకారుడైన Herodotus, 1:179 లో బబులోనుకు 100 ఇత్తడు గేట్లు ఉండేవి అని చెప్పడం ఆసక్తికరంగా ఉంది.

**45:3 "మరుగైన ధనము"** ఇది మెసొపొటేమియా మరియు తూర్పు సమీప ప్రాంత రాజ్యాల యొక్క దాచిపెట్టబడిన సంపద.

**45:4 "నా సేవకుడైన యాకోబు నిమిత్తము**

**నేను ఏర్పరచుకొనిన ఇశ్రాయేలు నిమిత్తము"** ఇక్కడ దేవుడు కోరేషును ఎందుకు ఉపయోగించుకోన్నాడో అనే రెండు కారణాలలో ఇది మొదటిది: (1) తనచే ఎన్నుకోబడిన ప్రజల యొక్క పునరుద్ధరణ మరియు (2) ఇశ్రాయేలు ప్రజలు లోకానికి వెలుగుగా ఉండాలని దేవుడు కోరుకొంటున్నాడు, 6వ. వచనము. ఇశ్రాయేలు వెలుగుగా లేరు కనుక దేవుడు కోరేషును ఉపయోగించుకొన్నాడు (చూ. యెహె. 36:22-38).

▣ **"నేను నీకు పేరుపెట్టి నిన్ను పిలిచితిని"** కోరేషు తనను ఎరుగనప్పటికి, దేవుడు ఆయనను ఉపయోగించుకొన్నాడు. 4,5,6 వచనాలలో "ఎరుగుట" అనే పదములో పదవిన్యాసముగా ఉంది. హెబ్రీలో "ఎరుగుట" అనే పదము ఒక సన్నిహిత వ్యక్తిగత సంబంధాన్ని గురించి మాట్లాడుతున్నది (చూ. ఆకా. 4:1), కేవలము మేధావికాసం యొక్క జ్ఞానము మాత్రమే కాదు. దేవుడు కోరేషును ఎన్నుకోవడంలో కోరేషు యొక్క గొప్పతనము ఏమిలేదు కాని దేవుడు దైవ ఉద్దేశము కొరకు ఉపయోగింపబడినాడు (40:15 లోని ప్రత్యేక అంశము చూడుము).

[ప్రత్యేక అంశము: ఎరుగుట (ప్రధానంగా ద్వితీయోపదేశ కాండమును ఉదాహరణగా ప్రయోగించి) SPECIAL TOPIC: KNOW (using mostly Deuteronomy as a paradigm)]

**ప్రత్యేక అంశము: ఎరుగుట (ప్రధానంగా ద్వితీయోపదేశ కాండమును ఉదాహరణగా ప్రయోగించి)**

"ఎరుగుట" (*yada*, BDB 393, KB 390) అనే హెబ్రీ పదానికి *Qal* నందు అనేక భావాలు ఉన్నాయి

1. మంచిని చెడును అర్థము చేసికొనుటకు – ఆ.కా. 3:22; ద్వితీ. 1:39; యెషయా 7:14-15; యోనా 4:11
2. అర్థముచేసికొని తెలిసికొనుటకు – ద్వితీ. 9:2,3,6; 18:21
3. అనుభవాన్ని బట్టి తెలిసికొనుట – ద్వితీ. 3:19; 4:35; 8:2,3,5; 11:2; 20:20; 31:13; యెహో. 23:14
4. స్వీకరించుటకు – ద్వితీ. 4:39; 11:2; 29:16
5. వ్యక్తిగతముగా తెలిసికొనుట
    a. ఒక వ్యక్తి – ఆ.కా. 29:5; నిర్గ. 1:8; ద్వితీ. 22:2; 33:9; యిర్మియా 1:5

b. ఒక దేవుడు – ద్వితీ. 11:28; 13:2,6,13; 28:64; 29:26; 32:17

c. యెహోవా – ద్వితీ. 4:35,39; 7:9; 29:6; యెషయా 1:3; 56:10-11

d. లైంగికము – ఆ.కా. 4:1,17,25; 24:16; 38:26

6. ఆపాదించుకొన్న ఒక నైపుణ్యము లేక జ్ఞానము – యెషయా 29:11,12; ఆమోసు 5:16

7. వివేకముతో ఉండడము – ద్వితీ. 29:4; సామెతలు 1:2; 4:1; యెషయా 29:24

8. దేవుని జ్ఞానము

a. మోషే యొక్క – ద్వితీ. 34:10

b. ఇశ్రాయేలీయుల యొక్క – ద్వితీ. 31:21,27,29

సిద్ధాంతపరంగా #5 చాలా ముఖ్యమైనది. బైబిలు పరమైన విశ్వాసము అనుదినము, పెరుతున్న దేవునితో ఉన్న సన్నిహిత సంబంధము (ప్రత్యేక అంశము: *Koinōnia* చూడుము). ఇది కేవలం ఒక మతము ఒక్కటే లేక నీతి జీవితము మాత్రమే కాదు. ఇది వ్యక్తిగత విశ్వాస సంబంధము. అందుచేతనే పౌలు ఎపెసీ. 5:22-6:9లో క్రైస్తవ కుటుంబమును సంఘము కొరకు క్రీస్తు ప్రేమకు ఉదాహరణగా ఉపయోగించాడు.

Copyright © 2014 Bible Lessons International

**45:5 "నేను యెహోవాను, మరి ఏ దేవుడును లేడు"** ఇది ఏకదేవత్వము మీద ఉన్న ఒక ఉద్ఘాటన (చూ. 44:24; 45:6-7,14,18,21,22, 40:14 లోని ప్రత్యేక అంశము చూడుము).

▣ **"నేను తప్పవేరొక దేవుడు లేడు"** ఇది ఏకదేవత్వాన్ని సూచించడానికి మరొక ఉదాహరణ (చూ. 44:6,8; 43:11).

▣ **"నిన్ను పట్టుకొందును"** దీని అర్థము "చేతిలో ఉంచుకొందును". ఆయుధాలు నడుందట్టీని చింపేస్తాయి (చూ. 1వ. వచనము). ఇది 1d వచనానికి వ్యతిరేక పదము.

**45:6 "తూర్పుదిక్కునుండి పడమటిదిక్కువరకు**

**నేను తప్ప ఏ దేవుడును లేడని జనులు తెలిసికొనునట్లు"** ఇక్కడ మళ్ళీ దేవుడు ఇశ్రాయేలును పిలిచిన ఉద్దేశానికే కోరేషును కూడా పిలిచాడు అనే ద్రిగ్భాంతిని కలిగించే ప్రవచనము వచ్చింది, ఇలా చేయడానికి బట్టి తనను తాను బయలుపరచుకొనుటను బట్టి లోకమంతా తనను తెలుసుకొంటారు.

**45:7** ఈ వచనము వ్యాఖ్యానకులలో ఎక్కువ ద్రిగ్భాంతిని కలిగించింది ఎందుకంటే ఇది సృష్టికర్తయైన దేవుడు కీడును కలుగజేస్తాడు అన్నట్లుంది. ప్రాధమికంగా, ఇక్కడ ఏమి కనిపిస్తుందంటే, విశ్వంలో ద్వైతవాదం యొక్క నిరాకరణ. ఇది బహుశా Zoroastrianism లో పారసీకుల ప్రభావమును ప్రతిబింబిస్తున్నట్లుంది. ఈ వచనము ప్రధానంగా విశ్వవ్యాప్తకంగా ఒకే ఒక కారణత్వము ఉన్నట్లు చెపుతున్నది (చూ. ప్రసంగి 7:14; ఆమోసు 3:6b). సమస్తమును దేవుడు తన ఆదీనంలో ఉంచుకొని ఉన్నాడు. ఆయన తన ఉద్దేశ్యము కొరకు చెడును ఉపయోగించుకొంటారు! ఏకదేవత్వాన్ని ఉద్ఘాటించి చెప్పడానికి మరొక విధానము.

7వ. వచనము దేవుని యొక్క సృష్టికార్యాలను వ్యతిరేక జంటపదాలకు సంబంధించిన వరుస *Qal* అసమాపక క్రియలను కలిగి ఉంది.

1. పుట్టించుట - BDB 427, KB 428

2. సృష్టించుట - BDB 135, KB 153
3. కారణమగుట - BDB 793, KB 889
4. సృష్టించుట - BDB 135, KB 153
5. చేయుట - BDB 793, KB 889

పద్యకావ్యములో ఒక పదాన్ని తీసికొని, దానిని ఒక సిద్ధాంతపరమైన వ్యాఖ్యగా ఉపయోగించే విషయంలో జాగ్రత్త వహించండి. సరైన వ్యాఖ్యానానికి సాహిత్య ప్రక్రియ మరియు సందర్భాలు కీలకమై ఉన్నాయి!

**NASB (సవరించబడిన) వాక్యము: 45:8**

**[8]ఆకాశమండలము నీతిని కురిపించునట్లు అంతరిక్షమా,**
**మహావర్షము వర్షించుము**
**భూమి నెరలువిడిచి రక్షణ ఫలించునట్లు**
**భూమి నీతిని మొలిపించును గాక**
**యెహోవానగు నేను దాని కలుగజేసియున్నాను.**

**45:8** భౌష్యత్తులోని దేవుని రాజ్యమునకు ఒక ఛాయగా ప్రవక్త తన కాలములోని విపత్తును ఉపయోగిస్తున్నాడు. ఈ సందర్భములో, ఈ వచనము 6వ. వచనమును బట్టి ప్రభావితమవుతున్నది, అంటే, మానవులందరూ దేవుని తెలుసుకొని, ఆరాధించే ఒక ప్రత్యేక భౌష్యత్తు ఇది అనే అర్థాన్ని కలిగి ఉంది, దీని కొరకు అసలు సృష్టి ఉద్దేశింపబడింది (చూ. ఆది. 3:8).

▣ 8వ. వచనము దేవుని యొక్క సృష్టి క్రమాన్ని సూచించే వరుస ఆదేశాలను (అది., ప్రార్థనలు) కలిగి ఉంది.

1. కురిపించుట - BDB 950, KB 1271, *Hiphil* ప్రార్ధనార్ధకము
2. వర్షించుట - BDB 633, KB 683, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
3. తెరచుట - BDB 834, KB 986, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
4. ఫలించుట - BDB 826, KB 963, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
5. మొలిపించుట - BDB 855, KB 1033, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది

యెహోవా తన సృష్టించే శక్తి యొక్క సంగ్రహ వ్యాఖ్యతో పేరాగ్రాఫ్/వచనాన్ని ముగిస్తున్నాడు (BDB 135, KB 153, *Qal* సంపూర్ణము)! ఇది ఒక సృష్టికర్త మిగిలిన అధ్యాయానంతా పరిచయం చేస్తున్నట్లు ఉద్ఘాటిస్తున్నది (ప్రత్యేకించి 18వ. వచనము). ఆయన భూమిని సృష్టించినట్లు, ఇశ్రాయేలును కూడా సృష్టించుకొన్నాడు. సృష్టికి సంబంధిత ఉద్దేశము ఉంది.

**NASB (సవరించబడిన) వాక్యము: 45:9-10**

**[9]మంటికుండ పెంకులలో ఒక పెంకై యుండి**
**తన్ను సృజించినవానితో వాదించువానికి శ్రమ.**
**జిగటమన్ను దాని రూపించువానితో నీవేమి చేయు చున్నావని అనదగునా?**
**వీనికి చేతులు లేవని నీవు చేసినది నీతో చెప్పదగునా?**
**[10]నీవు ఏమి కనుచున్నావని తన తండ్రితో చెప్పువానికి శ్రమ**

**నీవు గర్భము ధరించినదేమి అని స్త్రీతో చెప్పువానికి శ్రమ.**

**45:9 "తన్ను సృజించినవానితో వాదించువానికి శ్రమ - "** యెషయా 40-45 లోని ఉన్నది ఉన్నట్లుగా ఉన్న న్యాయస్థాన ఉదాహరణలాంటివి మనము అనేక సూచనలను చూశాము. ఇప్పుడు "శ్రమ" అనేది మరొక ప్రవచన మాదిరి "అంత్యక్రియలు" అనే సూచనను తెలియజేస్తున్నది. యెహోవాను ప్రశ్నించేవారికి (యూదులు లేక అన్యులు) ఇది ఒక "సమాధి" హెచ్చరికగా ఉంది. ఈ సందర్భములో, ఈ చరణము అన్యుల యొక్క చేరిక విషయంలో యూదుల యొక్క గగుర్పాటును సూచిస్తున్నది!

ఇది విమోచనను దేవుడు చేపట్టుతున్న విధానానికి వ్యతిరేకంగా ప్రతిస్పంధిస్తున్న కొంతమంది యూదులను ఇది తెలియజేస్తున్నది (చూ. 11వ. వచనము). వారు కోరేషు వంటి అవిశ్వాస పాలకుని దేవుడు వాడుకోవడాన్ని బట్టి కలవరపడ్డారు (చూ. 13వ. వచనము). ఇది దేవుడు బబులోనును ఉపయోగించుకొనడాన్ని గురించి ప్రవక్తయైన హబక్కూకు యొక్క నమ్మశక్యము కాని ఆలోచనలకు సరిగ్గా సమానమై ఉంది.

▣ **"మట్టికండ కుమ్మరివానితో చెప్పతగునా"** బైబిలులో మానవులు బంకమట్టి మరియు దేవుడు కుమ్మరి అనే భావము సహజంగా ఉంది, ఇలా చెప్పడానికి బహుశా కారణం

1. మానవులు మన్ను లేక బంకమట్టితో చేయబడ్డారు మరియు వారు మనై పోతారు (చూ. యెషయా 39:16; యిర్మియా 18:1 సగం; రోమా 9:20-21)
2. ఇది తన ఇష్టము మరియు ఉద్దేశము చొప్పున తన సృష్టితో ఏమైనా చేయగల స్వేచ్ఛ యెహోవాకు ఉంది అని ఇది నొక్కి చెప్పుతున్నది

▣

| | |
|---|---|
| **NASB, NKJV** | **"వీనికి చేతులు లేవు"** |
| **NRSV, JPSOA** | **"నీ పనికి చేతిపిడిలు లేవు"** |
| **REV, REB** | **"నీకు సామర్థ్యము లేదు"** |
| **NJB** | **"నీ పనికి చేతులు లేవు"** |
| **Peshitta** | **"నేను నీ చేతిపని కాదు"** |
| **NAB** | **"నీవు దేనినైతే చేస్తున్నావో దానికి చేతులు లేవు"** |

ఇది ఈ క్రింది అర్థాలను ఇవ్వగలదు

1. విగ్రహాలకు చేతులు లేవు
2. శిల్పికి సామర్థ్యము లేదు
3. పాత్రకు కాడలు లేవు

ఉన్న అస్పష్టతను గుర్తించి మరియు ఒక సాధారణ సందర్భానుచిత అర్థానికి 9 మరియు 10 వచనాల యొక్క ఇతర వరుసలను చూడడం మంచిది. సృష్టించబడినది ఏదైనా కాని సృష్టికర్తను ప్రశ్నించకూడదు!

## NASB (సవరించబడిన) వాక్యము: 45:11-13

**[11]ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడగు సృష్టికర్తయైన యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు**
**రాగలవాటినిగూర్చి నన్నడుగుదురా?**
**నా కుమారులను గూర్చియు నా హస్తకార్యములను గూర్చియు నాకే ఆజ్ఞాపింతురా?**
**[12]భూమిని కలుగజేసినవాడను నేనే**
**దానిమీదనున్న నరులను నేనే సృజించితిని**
**నా చేతులు ఆకాశములను విశాలపరచెను**
**వాటి సర్వసమూహమునకు నేను ఆజ్ఞ ఇచ్చితిని.**
**[13]నీతినిబట్టి కోరెషును రేపితిని**
**అతని మార్గములన్నియు సరాళముచేసెదను**
**అతడు నా పట్టణమును కట్టించును**
**క్రయధనము తీసికొనకయు లంచము పుచ్చుకొనకయు**
**నేను వెలివేసినవారిని అతడు విడిపించును**

**45:11** ఈ వచనము దేవుని యొక్క అనేక బిరుదులతో ప్రారంభమవుతున్నది

1. యెహోవా
2. ఇశ్రాయేలు పరిశుద్ధుడు
3. ఇశ్రాయేలు యొక్క నిర్మాణకుడు (BDB 427, KB 428, *Qal* అసమాపక క్రియ)

తరువాత ఇది యెహోవాను ఒక భౌష్యత్తు సంఘటనల ముందుగా చెప్పవాని వలె చెప్పడాన్ని కొనసాగిస్తున్నది (అది., కోరేషు యొక్క విజయపరంపరలు).

UBS Text Project (పే. 125) "రాబోవు సంఘలనలు గురించి నన్ను ప్రశ్నించడండి, (అయితే) నా కుమారులుగా మరియు నా చేతి పనిగా ఉన్న వారిని గురించి నన్ను జాగ్రత్త శ్రద్ధతీసికొన నియ్యుడి"! అని ప్రతిపాదిస్తున్నది.

**45:12 "వాటి సర్వసమూహమునకు నేను ఆజ్ఞ ఇచ్చితిని"** ఇక్కడ మరొకసారి యెహోవా భూమ్యాకాశములకు ఒక సృష్టికర్తగా తన ప్రత్యేక స్థానాన్ని విశాలపరచుకొంటున్నాడు. బబులోనీయులు నక్షత్రాలను మరియు గ్రహాలను పూజిస్తారు. దాన్ని సర్వసమూహమునకు యెహోవా ఆజ్ఞాపించిన (BDB 845, KB 1010, *Piel* సంపూర్ణములు) బలమైన మాట ఇది (చూ. 40:26). ఇది ఆకాశసమూహాలకు యెహోవా ఒక సృష్టికర్త మరియు నిర్వాహకుని వలె ఉద్ఘాటిస్తున్నది (అది., సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, గ్రహాలు, తోకచుక్కలు), ఇవి ఆదికాండము 1 లో వలె నక్షత్రమండలాలను పూజించడం అవివేకము అని తెలియజెప్పుతున్నది.

యెషయా 24:21-22 లో "సమూహాలు" అనే పదము అన్యజనుల వెనుక ఉన్న దూతగణాల శక్తులను గురించి చెప్పడానికి ఉపయోగింపబడింది (LXX యొక్క ద్వితీ. 32:8 మరియు దానియేలు 10). ఇది దూతగణాలు లేక గ్రహాలు ఏదైనా కావచ్చు, యెహోవా *elohim* అని పిలువబడే లోక తక్కువ దేవుళ్ళనందరిని ఆధీనంలో ఉంచుకొని ఉన్నాడు. ఇంకే ఇతర దేవుడు లేడు కాని ఇతర ఆత్మశక్తులు ఉన్నాయి.

**ప్రత్యేక అంశము: దూతలు మరియు దెయ్యాలసమూహాలు** SPECIAL TOPIC: ANGELS AND THE DEMONIC

**ప్రత్యేక అంశము: దూతలు మరియు దెయ్యాలసమూహాలు**

A. ఆదిమానవులు జీవవాదులు. ప్రకృతి, జంతువులు మరయు ప్రకృతి పదార్థాల ప్రభావాలను బట్టి వారి వ్యక్తిత్వ లక్షణాలు ఉండేవి. వాటితో ఒకనికున్న కలయిక సంబంధాలను బట్టి వాని జీవితము చెప్పబడేది.

B. ఈ విభిన్న అవతారాలే బహుదేవతాత్వము (చాలామంది దేవుళ్ళు)గా మారింది. మామూలుగ ఒకని జీవితానికి పట్టే ఈ దయ్యాలు (*genii*) చిల్లర లేక నకల దేవుళ్ళు (మంచి లేక చెడు)

1. మెసొపొటేమియా, నిరాకారము మరియు ఘర్షణ
2. ఐగుప్తు, క్రమము మరియు కార్యము
3. కానాను, W. F. Albright's *Archaeology and the Religion of Israel* (ఆర్కియాలజీ అండ్ ది రెలీజియన్ ఆఫ్ ఇశ్రాయేల్), ఐదవ ముద్రణ, 67-92 పేజీలు చూడుము.

C. బహూశా పాత నిబంధనలో ఏకదేవత్వాన్ని బట్టి కాబోలు చిల్లరదేవుళ్ళు, దూతలు లేక దెయ్యాలకు సంబంధించిని విషయాలను ఎక్కువగా పేర్కొనలేదు లేక వ్రాయలేదు (ప్రత్యేక అంశము: ఏకదేవత్వము చూడుము, చూ. నిర్గ. 8:18: 9:14; 15:11; ద్వితీ. 4:35,39; 6:4; 33:26; కీర్త. 35:10; 71:19; 86:6; యెషయా 46:9; యిర్మియా 10:6-7; మీకా 7:18). అన్యదేశాలలో అబద్ధదేవుళ్ళను గురించి ప్రస్తావించడం జరిగింది (*Shedim*, చూ. ద్వితీ. 32:17; కీర్త. 196:37). అందులో కొన్ని పేర్లను కూడా ప్రస్తావించారు.

1. *Se'im* (పోకిరి లేక వెంట్రుకల దెయ్యము, BDB 972 III చూ. లేవీ. 17:7; 2 దిన. 11:15; యెషయా 13:21; 34:14)
2. *Lilith* (రెచ్చగొట్టే ఒక ఆడ దెయ్యము, BDB 539, చూ. యెషయా 34:14)
3. *Mavet* (కానానీయుల పాతాళ దేవుని విషయములో చావు కొరకు వాడే *Mot*, BDB 560, అనే హీబ్రూ పదము, చూ. యెషయా 28:15,18; యిర్మియా 9:21; మరియు బహుశా ద్వితీ. 28:22)
4. *Resheph* (అగ్ని లేక వడగండ్లు, BDB 958, చూ. ద్వితీ. 32:24; కీర్త. 78:48; హబ. 3:5)
5. *Dever* (క్రిములు, BDB 184, చూ. కీర్త. 91:5-6; హబ. 3:5)
6. *Az'azel* (ఈ పేరు రూఢి కాదు కాని ఎడారి దెయ్యము లేక ఒక స్థలమునకు ఇవ్వబడిన పేరు అయ్యే వీలుంది, BDB 736, చూ. లేవీ. 16:8,10,26)

(ఈ ఉదాహరణలు *Encyclopaedia Judaica* [ఎన్సైక్లోపీడియా జుడైకా], వా. 5, పే. 1523 నుండి తీసుకోబడినవి)

ఏదిఏమైనా, పా.ని.లో యెహోవా దగ్గర నుండి ద్వదేవత్వానికి గాని లేక దూతగణాలకు గాని స్వతంత్రము లేదు. సాతాను యెహోవా యొక్క సేవకుడే (చూ. యోబు 1:3; జకర్యా 3) గాని స్వతంత్రుడు కాడు, స్వదర్శక శత్రువు (చూ. A. B. Davidson, *A Theology of the Old Testament* [ఎ థియోలజీ ఆఫ్ ది ఓల్డ్ టెస్ట్ మెంట్], పేజీలు. 330-306)

D. బబులోను ప్రజలు చెరపట్టబడినప్పుడు యాదాతత్వము అభివృద్ధి చెందింది (క్రీ.పూ. 586-538). ఇది *Mazda* లేక *Ormazd* అని పిలువబడే ఒక ఉన్నత మంచి దేవుడు మరియు *Ahriman* అని పిలువబడే ఒక చెడును ఎదుర్కొనేవాడు అయిన పర్షియా జోరాస్ట్రియానిజము యొక్క ద్వదేవతావాద అవతారము యొక్క ప్రభావము చేత వచ్చిన మత సిద్ధాంతము. ఇది యెహోవాకు మరియు ఆయన దూతలు, సాతాను మరియు వాని దూతలు లేక దయ్యాల మద్య యూదాతత్వము బహిష్కరణ ముందు ద్వదేవతా అవతారాలను సమ్మతించింది.

యూదాతత్వ దుష్టుని అవతార సిద్ధాంతము Alfred Edersheim's *The Life and Times of Jesus the Messiah* (ది లైఫ్ అండ్ టైమ్స్ ఆఫ్ జీజస్ ద మెస్సయ), వా. 2, అపెడిక్స్ XIII (పేజీలు 749-863) మరియు XVI (పేజీలు 770-776) లలో వివరింపబడి చక్కగా లిఖింపబడి ఉంది. యూదాతత్వ దుష్ట అవతారము మూడు విధాలుగా ఉంది.

1. సాతాను లేక సమ్మాయేలు
2. మానవాళిలోని చెడు ఉద్దేశాలు (*yetzer hara*)
3. మరణదూత

ఎడర్షిన్ వీటి లక్షణాలను ఇలా విభజించాడు:

1. అపవాది
2. శోధకుడు
3. శిక్షించేవాడు (వాల్యూమ్ 2, పే. 756).

ఇక్కడ బహిష్కరణకు పూర్వము యూదాతత్వము మరియు క్రొ.ని. చెప్పబడిన దుష్టుని గురించిన వివరణల మధ్యన గుర్తింపదగిన ఆద్యాత్మక వ్యత్యాసాలు ఉన్నాయి,

E. దురాత్మలు మానవజాతికి మరియు యెహోవాకు విరోధముగా పనిచేయడానికే ఉన్నాయని క్రొత్త నిబంధన, ముఖ్యముగా సువార్తలు బలపరుస్తూ ఉన్నాయి. (యూదా తర్కణలో సాతాను మానవజాతికి విరోధము కాని, దేవుని కాదు). అవి దేవుని చిత్తాన్ని, పరిపాలనను, రాజ్యాన్ని వ్యతిరేకిస్తాయి.

యేసు ఈ పట్టిన దెయ్యాలను ఎదుర్కొని మానవజాతినుండి వెళ్ళగొట్టాడు. ఇవి అపవిత్రాత్మలని (లూకా 4:36; 6:18) లేక (2) దురాత్మలని (లూకా 7:21; 8:2)లని కూడా పిలువబడ్డాయి. అనారోగ్యానికి (భౌతిక మరియు మానసిక) మరియు దెయ్యము పట్టడానికి మద్య ఉన్న తేడాని యేసు బాగా స్పష్టీకరించాడు. ఈ దురాత్మలను గుర్తించి, వాటిని వెళ్ళగొట్టడము ద్వారా యేసు ఆయన శక్తిని, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని బయలుపరచాడు. మామూలుగా అవి ఆయనను గుర్తించి, సంభోదించ ప్రయత్నించాయి గాని యేసు వాటి సాక్ష్యాలను త్రోసిపుచ్చి, ఊరకుండమని ఆజ్ఞాపించి, వెళ్ళగొట్టాడు. సాతాను రాజ్యాన్ని ఒడించాడనుటకు దెయ్యాలను వెళ్ళగొట్టడము అనేది ఒక చిహ్నము.

క్రొ.ని.లోని అపోస్తులుల ఉత్తరాలలో ఈ విషయమపై సమాచారము లేకపోవడము ఆశ్చరము కలిగిస్తుంది. ఆత్మవరాల జాబితాలో దెయ్యాలను వెళ్ళగొట్టడమనే వరము చేర్చబడలేదు. రాబోయే ముందు సువార్తికులకు లేక విశ్వాసులకు ఇది ఇవ్వబడిన ఒక విధానము లేక పద్ధతి అని కూడా లేదు.

F. ధురాత్మలు అనేవి నిజము; ధురాత్మలు వ్యక్తిగతము; ధురాత్మలు ఉన్నాయి. వాటి మూలముగాని ఉద్దేశ్యము గాని బయలుపరచబడలేదు. బైబిలు వాటి వాస్తవికతను నొక్కిచెప్పి, వాటి ప్రభావమును తీవ్రముగా అడ్డుకొంది. నిజానికి సాటిలేని ద్వైతవాదము లేదు. దేవుడే సర్వము; దురాత్మ ఒడింపబడి, తీర్పు గావింపబడి, సృష్టినుండి తీసివేయబడుతుంది.

G. దేవుని ప్రజలు దురాత్మను అడ్డుకోవాలి (చూ. యాకోబు 4:7). వీరు దీని అధీనములో ఉండకూడదు (చూ. I యోహాను 5:18). శోధింపబడవచ్చు గాని వాటి సాక్ష్యాలు, ప్రభావాలు నాశనము చేయబడాలి (చూ. ఎఫెసి. 6:10-18). క్రైస్తవ దృష్ట్యా దురాత్మ ఒక బయలుపరచబడిన భాగమే. ఆధునిక క్రైస్తవులకు వీటిని తిరిగి నిర్వచించే అధికారము లేదు (Rudolf Baltmann యొక్క లేని సాంప్రదాయము); వ్యక్తిత్వము లేని దురాత్మ (Paul Tillich యొక్క సాంఘిక నిర్మాణము), పూర్తిగా మానసిక అంశాలతో వివరించే ప్రయత్నము (Sigmund Freud). దీని ప్రభావము విస్తరించగలదు అయితే ఇది ఒడింపబడినది. విశ్వాసులు క్రీస్తు విజయములో నడవవలసిన అవసరత ఉంది!

Copyright © 2014 Bible Lessons International

**45:13 "నీతినిబట్టి అతనిని రేపితిని"** "NIV "అతనిని" కోరేషుగా తర్జుమా చేసింది. యెహోవా తన చిత్తాన్ని చేయడానికి పురికొల్పాడు. ఇది (1) కోరేషు ద్వారా త్వరితగతిన పూర్తిగా వచ్చిన విజయపరంపరలు మరియు (2) చెరలోని ప్రజలందరూ వారి స్వస్థలాకు వెళ్ళి తన దేవుళ్ళ దేవాలయాలను పునర్నిర్మించుకోడానికి కోరేషు ద్వారా ఇవ్వబడిన శాసనమును సూచిస్తున్నది. ఈ శాసనము క్రీ. పూ. 538 లో బబులోని పతనమైన ఒక సంవత్సరము తరువాత జారీ చేయబడింది.

▣ **"క్రయధనము తీసికొనకయు లంచము పుచ్చు కొనకయు"** కోరేషు II కు యెహోవా విజయాలను చేకూర్చుతాడు మరియు దీనికి బదులుగా కోరేషు ఇశ్రాయేలీయులను ఎలాంటి క్రయధనము లేక లంచము తీసికొనకుండానే తిరిగి వారిని యూదాకు పంపడానికి సమ్మతిస్తాడు (TEV).

Jewish Study Bible (పే. 876) 14వ. వచనము కోరేషుకు యెహోవా యొక్క ప్రతిఫలమును సూచిస్తున్నదని తెలియజేస్తున్నది.

**NASB (సవరించబడిన) వాక్యము: 45:14-17**

**14యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు**
**ఐగుప్తీయుల కష్టార్జితమును కూషు వర్తక లాభమును నీకు దొరుకును**
**దీర్ఘదేహులైన సెబాయీయులును నీయొద్దకు వచ్చి నీవారగుదురు**
**వారు నీవెంట వచ్చెదరు సంకెళ్లు కట్టుకొని వచ్చి నీ యెదుట సాగిలపడుదురు**
**నిశ్చయముగా నీ మధ్య దేవుడున్నాడు**
**మరి ఏ దేవుడును లేడు**
**ఆయన తప్ప ఏ దేవుడును లేడు అని చెప్పుచు నీకు విన్నపము చేసెదరు.**
**15ఇశ్రాయేలు దేవా, రక్షకా,**
**నిశ్చయముగా నీవు నిన్ను మరుగుపరచుకొను దేవుడవైయున్నావు.**
**16విగ్రహములు చేయువారు సిగ్గుపడినవారైరి**
**వారందరు విస్మయము పొందియున్నారు.**
**ఒకడును మిగులకుండ అందరు కలవరపడుదురు.**
**17యెహోవావలన ఇశ్రాయేలు నిత్యమైన రక్షణ పొంది యున్నది**
**మీరు ఎన్నటెన్నటికి సిగ్గుపడకయు**
**విస్మయ మొంద కయు నుందురు.**

**45:14** 14-17 వచనాలు సాహిత్యభాగాన్ని కలిగి ఉందో లేదో చెప్పలేము. 15-17 వచనాలు స్పష్టంగా ఇశ్రాయేలును సూచిస్తున్నది. 14వ. వచనము బహుశా పర్షియా (చూ. 43:3) ను సూచించవచ్చు, యూదాను కాదు. ఏదిఏమైనా, 43:3 వచనములో ఇదే అన్యులు దేవుని ప్రజలకు ఒక క్రయధనముగా ఇవ్వబడ్డారు. 45:20-22 లో సర్వలోకము దేవుని దగ్గరకు రావడానికి ఉద్దేశింపబడి ఉంది. కాబట్టి, 14వ. వచనములో యూదా ఒక అంశమై ఉండచ్చు. ఇది అన్యజనులందరూ సీయోను పునర్నిర్మాణానికి గుమికూడాలనే ప్రవచనము వలె ఉంది (చూ. 2:2-4; 60:1సగం; కీర్త. 72:8-11).

14వ. వచనము యొక్క సంగ్రహ వరుస, “మరే ఇతర దేవుడు” అనేది 16వ. వచనమునకు తీసికొని వెళ్ళబడింది (అది., “వారు”). విగ్రహాలు మరియు వాటిని పూజించేవారు

1. అవమానింపబడుతారు - BDB 101, KB 116, *Qal* సంపూర్ణము
2. సిగ్గునొందుతారు - BDB 487, KB 480, *Niphal* సంపూర్ణము

అయితే ఇశ్రాయేలీయులకు ఇలా జరగదు (చూ. 17వ. వచనము)!

**45:15** దేవునికి పెట్టబడిన పేర్లను గమనించండి

1. దేవుడు (*El*, BDB 42)
2. ఇశ్రాయేలీయుల దేవుడు (*Elh*, BDB 43)
3. రక్షకుడు (BDB 446)

కొంతకాలము ఇశ్రాయేలు యొక్క రక్షకుడు వారి పాపము మరియు తిరుగుబాటును బట్టి, తనను తాను తన ప్రజల నుండి మరుగై ఉండినాడు (చూ. 1:15; 8:17; 54:8; 57:17; కీర్త. 44:24; 88:14, అలాగే యోబు 13:24ను కూడా గమనించుము). అయితే ఆ తీర్పు కాలము వెళ్ళిపోయింది (చూ. 40:2), ఇప్పుడు కోరేషు ద్వారా వెనుకకు తిరుగుట మరియు పునరుద్ధరణ ప్రారంభమైంది.

AB, వా. 20, పే. 82 ఈ కాలములో ఇశ్రాయేలు చాలా చిన్నదిగా ఉండడాన్ని బట్టి ఈ మరగై ఉండడము జరిగింది అని చెపుతున్నది.

**45:16** 14వ. వచనములోని నోట్ చూడుము. 16వ. వచనము సిద్ధాంతపరంగా 44:11 కు సమానముగా ఉంది.

**45:17** ఇది ఒక అద్భుతమైన వాగ్దానము అయితే ఇది ఇశ్రాయేలు యొక్క నిబంధన విధేయత అనే షరతుమీద ఇవ్వబడింది అనే విషయాన్ని పాఠకులు గుర్తించుకోవాలి. దీనిని చదివి మరిచిపోవాలి ఎందుకంటే ఇశ్రాయేలు మళ్ళీ గ్రీసు మరియు రోము చేత ఓడించబడిన నాశనముచేయబడుతుంది గనుక ఈ వ్యాక్యాన్ని ఒక ఋజువు వాక్యముగా ఉంచుకోకూడదు.

సమస్య యెహోవా యొక్క ప్రేమ మరియు వాగ్దానాలు కావు కాని తన ఆజ్ఞలను ఇశ్రాయేలు పాటించలేక పోవడమే సమస్య.

“నిరంతరము” (BDB 761) మరియు “నిత్యము” (BDB 761) అనే హెబ్రీ పదాలు విస్తృత అర్థాలు (భాషాంతర పరిధి) ఉన్న మూలపదము నుండి వచ్చాయి. క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

ప్రత్యేక అంశము: నిరంతరము (*‘OLAM*) SPECIAL TOPIC: FOREVER (‘OLAM)

### ప్రత్యేక అంశము: నిరంతరము (*‘OLAM*)

హెబ్రీ పదము *'olam*, עולם (BDB 761, KB 798) యొక్క శబ్దార్థము ఏమిటో సరిగా తెలియదు (NIDOTTE, వా. 3, పే. 345). ఇది అనేక భావాలతో ఉపయోగింపబడింది (సహజంగా సందర్భాన్ని బట్టి అర్థం నిర్ణయించబడుతుంది). కింది ఇవ్వబడినవి కేవలం ఎన్నుకొన్న కొన్ని మాత్రమే.

1. ప్రాచీన అంశాలు
   a. ప్రజలు, ఆకా. 6:4; 1 సమూ. 27:8; యిర్మియా 5:15; 28:8
   b. స్థలాలు, యెషయా 58:12; 61:4

c. దేవుడు, కీర్త. 93:2; సామె. 8:23; యెషయా 63:16

d. వస్తువులు, ఆకా. 49:26; యోబు 22:15; కీర్త. 24:7,9; యెషయా 46:9

e. కాలము, ద్వితీ. 32:7; యెషయా 51:9; 63:9,11

2. భౌష్యత్తు కాలము

a. ఒకని యొక్క జీవితము, నిర్గ. 21:6; ద్వితీ. 15:17; 1 సమూ. 1:22; 27:12

b. ఒక రాజు గౌరవార్థము చేసే అతిశయోక్తి, 1 రాజులు 1:31; కీర్త. 61:7; నెహెమ్యా 2:3

c. నిరంతరమైన ఉనికి

(1) కీర్త. 78:69; 104:5; ప్రసంగి 1:4

(2) పరలోకము, కీర్త. 148:5

d. దేవుని ఉనికి

(1) ఆకా. 21:33

(2) నిర్గ. 15:18

(3) ద్వితీ. 32:40

(4) కీర్త. 93:2

(5) యెషయా 40:28

(6) యిర్మీయా 10:10

(7) దాని. 12:7

e. నిబంధన

(1) ఆకా. 9:12,16; 17:7,13,19

(2) నిర్గ. 31:16

(3) లేవీ. 24:8

(4) సంఖ్యా. 18:19

(5) 2 సమూ. 23:5

(6) కీర్త. 105:10

(7) యెషయా 24:5; 55:3; 61:8

(8) యిర్మీయా 32:40; 50:5

f. దావీదుతో ప్రత్యేక నిబంధన

(1) 2 సమూ. 7:13,16,25,29; 22:51; 23:5

(2) 1 రాజులు 2:33,45; 9:5

(3) 2 దిన. 13:5

(4) కీర్త. 18:50; 89:4,28,36,37

(5) యెషయా 9:7; 55:3

g. దేవుని యొక్క మెస్సయ

(1) కీర్త. 45:2; 72:17; 89:35-36; 110:4

(2) యెషయా 9:6

h. దేవుని ధర్మవిధులు

(1) నిర్గ. 29:28; 30:21

(2) లేవీ. 6:18,22; 7:34; 10:15; 24:9

(3) సంఖ్యా. 18:8,11,19

(4) కీర్త. 119:89,160

i. దేవుని వాగ్దానాలు

(1) 2 సమూ. 7:13,16,25; 22:51

(2) 1 రాజులు 9:5

(3) కీర్త. 18:50

(4) యెషయా 40:8

j. అబ్రహాము సంతానము మరియు వాగ్దన దేశము

(1) ఆకా. 13:15; 17:19; 48:4

(2) నిర్గ. 32:13

(3) 1 దిన. 16:17

k. నిబంధన విందులు

(1) నిర్గ. 12:14,17,24

(2) లేవీ. 23:14,21,41

(3) సంఖ్యా. 10:8

l. నిత్యత్వము, నిరంతరము

(1) 1 రాజులు 8:13

(2) కీర్త. 61:7-8; 77:8; 90:2; 103:17; 145:13

(3) యెషయా 26:4; 45:17

(4) దాని. 9:24

m. విశ్వాసులను నిరంతరము చేయమని కీర్తనలు ఏమి చెపుతున్నాయి

(1) కృతజ్ఞతలను సమర్పించుట, కీర్త. 30:12; 79:13

(2) తన సన్నిధిలో లోబడి ఉండుట, కీర్త. 41:12; 61:4,7

(3) ఆయన కనికరాలలో నమ్మిక ఉంచుట, కీర్త. 52:8

(4) దేవుని స్తుతించుట, కీర్త. 52:9

(5) స్తుతి పాడుట, కీర్త. 61:8; 89:1

(6) తన న్యాయాన్ని ప్రకటించుట, కీర్త. 75:7-9

(7) ఆయన నామాన్ని మహిమపరచుట, కీర్త. 86:12; 145:2

(8) ఆయన నామమును స్తుతించుట, కీర్త. 145:1

n. క్రొత్త యుగమును గురించి వివరించడానికి యెషయాలో ఉపయోగింపబడింది

(1) నిత్య నిబంధన, యెషయా 24:5; 55:3; 61:8

(2) యెహోవా ఒక నిత్యబండ వలె, యెషయా 26:4

(3) నిత్యానందము, యెషయా 35:10; 51:11; 61:7

(4) నిత్య దేవుడు, యెషయా 40:28

(5) నిత్య రక్షణ, యెషయా 45:17

(6) నిత్యకృప (హెసెడ్), యెషయా 54:8

(7) నిత్య చిహ్నము, యెషయా 55:13

(8) నిత్యనామము, యెషయా 56:5; 63:12,16

(9) నిత్య కాంతి, యెషయా 60:19, 20

యెషయా 33:14లో దుష్టులకు శిక్ష ఇస్తున్న ఒక వ్యతిరేకార్థానిచ్చునట్లు ఉపయోగింపబడింది, ''నిత్యాగ్ని''. తరచూ యెషయా దేవుని కోపాన్ని తెలియజెప్పడానికి ''అగ్ని'' ని ఉపయోగించాడు (చూ. యెషయా 9:18,19; 10:16; 47:14), అయితే కేవలం యెషయా 33:14లో మాత్రమే దీనిని ''నిత్యము'' లాగా ఉపయోగించాడు.

3. కాలము ముందు మరియు వెనుక ("నిత్యత్వము నుండి నిత్యత్వము వరకు")
   a. కీర్త. 41:13 (ప్రభువుకు స్తోత్రములు"
   b. కీర్త. 90:2 (దేవుడు తనకు తానే)
   c. కీర్త. 103:17 (ప్రభువు యొక్క కృపాకనికరాలు)

గుర్తుంచుకోండి, సందర్భము పదము యొక్క విస్తృత అర్థాన్ని నిర్ణయిస్తుంది. నిత్యనిబంధనలు మరియు వాగ్దానాలు షరతులతో కూడుకొనినవి (అది., యిర్మీయా 7, ప్రత్యేక అంశము: నిబంధన చూడుము). నీ ఆధునిక కాలముయొక్క కోణాన్ని మరియు ఈ ధారావాహిక ప్రతి పా.ని. పద వినియోగము లోనికి ఈ క్రొ.ని. క్రమ సిద్ధాంతాన్ని చదివేటప్పుటు జాగ్రత్త వహించు. పా.ని. వాగ్దానాలను క్రొ.ని. విశ్వవ్యాప్తకము చేస్తున్నది (ప్రత్యేక అంశము: భౌష్యత్తు యొక్క పా.ని. ప్రవచనములు వర్సెస్ క్రొ.ని. ప్రవచనాలు చూడుము.

Copyright © 2014 Bible Lessons International

**NASB (సవరించబడిన) వాక్యము: 45:18-19**

**18ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు;**
**ఆయన భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను**
**నిరాకారముగానుండునట్లు ఆయన దాని సృజింప లేదు**
**నివాసస్థలమగునట్లుగా దాని సృజించెను**
**ఆయన సెలవిచ్చునదేమనగా యెహోవాను నేనే మరి ఏ దేవుడును లేడు.**
**19అంధకారదేశములోని మరుగైనచోటున నేను మాట లాడలేదు**
**మాయాస్వరూపుడనైనట్లు నన్ను వెదకుడని**

**యాకోబు సంతానముతో నేను చెప్పలేదు**

**నేను న్యాయమైన సంగతులు చెప్పువాడను**

**యథార్థమైన సంగతులు తెలియజేయువాడను అగు యెహోవాను నేనే.**

**45:18 "నిరాకారముగానుండునట్లు ఆయన దాని సృజింప లేదు నివాసస్థలమగునట్లుగా దాని సృజించెను"** ఇది ఆది. 1:2 కు ఒక సాదృశ్యము. ఇది "నిరాకారము" (BDB 1062) అని కూడా తర్జుమా చేయబడగలదు. సృష్టించడానికి దేవుడు ఎప్పుడూ ఒక ఉద్దేశ్యాన్ని కలిగి ఉన్నాడు. ఆ ఉద్దేశ్యము బహుశా దానిని నివాసస్థలముగా చేయడం కావచ్చు. దేవుని సృష్టిలో అభివృద్ధి ఉంది. ఇది ఆదికాండము 1:1 మరియు 1:2 మధ్య ఒకరకమైన నాశనమును ఇది ఋజువు చేయుట లేదు (అది., సూన్యసిద్ధాంతము).

▣ ***"నివాసస్థలమగునట్లుగా దాని సృజించెను"*** ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వివాహము చేసికొనవలెను అని చెప్పడానికి రబ్బీలు దీనిని ఉపయోగించుకొంటారు (చూ. ఆది. 1:28; 9:1,7).

**45:19** యెషయా గ్రంథములోని ఈ భాగంలో మళ్ళీ మళ్ళీ యెహోవా ఆయన వినే మరియు కార్యము చేయగల దేవుడు అని; ఆయనకు భౌష్యత్తు తెలుసు మరియు దానిని ఆయన సరిచేయగలడని నొక్కిచెపుతున్నాడు! ఈ సిద్ధాంతపరమైన ఉద్ఘాటన తన ఉనికికి ఒక ప్రాధమిక ఋజువుగా ఉంది! ఇశ్రాయేలీయుల ఉనికి మరియు వారు తిరిగి వాగ్దానభూమికి రావడం మరొక ఆధారము.

**NASB (సవరించబడిన) వాక్యము: 45:20-25**

**20కూడి రండి జనములలో తప్పించుకొనినవారలారా,**

**దగ్గరకు వచ్చి కూడుకొనుడి**

**తమ కొయ్యవిగ్రహమును మోయుచు రక్షింపలేని దేవతకు మొఱ్ఱపెట్టు**

**వారికి తెలివిలేదు.**

**21మీ ప్రమాణవాక్యములు నా సన్నిధిని తెలియ జేయుడి**

**జనులు కూడుకొని ఆలోచన చేసికొందురు గాక;**

**పూర్వకాలము మొదలుకొని ఆ కార్యమును తెలియ జేసినవాడెవడు?**

**చాలకాలముక్రిందట దాని ప్రకటించినవాడెవడు?**

**యెహోవానగు నేనే గదా?**

**నేను తప్ప వేరొక దేవుడు లేడు.**

**నేను నీతిపరుడనగు దేవుడను,**

**రక్షించువాడను నేనే నేను తప్ప మరి ఏ దేవుడును లేడు**

**22భూదిగంతముల నివాసులారా,**

**నా వైపు చూచి రక్షణ పొందుడి**

**దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు.**

**23నా యెదుట ప్రతి మోకాలు వంగుననియు ప్రతి నాలుకయు నాతోడని ప్రమాణము చేయుననియు**

**నేను నా పేరట ప్రమాణము చేసియున్నాను**

**నీతిగల నా నోటి మాట బయలుదేరియున్నది**
**అది వ్యర్థము కానేరదు.**
**[24]యెహోవాయందే నీతి బలములున్నవని జనులు నన్ను గూర్చి చెప్పుదురు**
**ఆయనయొద్దకే మనుష్యులు వచ్చెదరు**
**ఆయన మీద కోపపడినవారందరు సిగ్గుపడుదురు**
**[25]యెహోవాయందే ఇశ్రాయేలు సంతతివారందరు**
**నీతిమంతులుగా ఎంచబడినవారై యతిశయపడుదురు.**

**45:20 "కూడి రండి జనములలో తప్పించుకొనినవారలారా,**
**దగ్గరకు వచ్చి కూడుకొనుడి;**
**వారికి తెలివిలేదు"**

కొంతమంది ఇది చెదిరిపోయి, చెరలో ఉన్న ఇశ్రాయేలీయులు తిరిగి స్వస్థలము రావడాన్ని (అది., "జనములలో తప్పించుకొనినవారలారా", అలాగే 25వ. వచనము కూడా గమనించండి) సూచిస్తున్నదని భావిస్తుండగా మరికొందరు 6,22,23 వ. వచనాలలో ఉన్నట్లు అన్యజనులకు ఇది మరొక ఆహ్వానంగా నమ్ముతున్నారు (చూ. రోమా 14:11; ఫిలిప్పీ. 2:10). ఈ సందర్భానికి రెండుకూడా సరిపోయే వీలుంది.

20-22 వచనాలలో అనేక వరుస ఆజ్ఞలు ఉన్నాయి, ఇవి మానవులు ఎలా యెహోవాను సమీపించాలి మరియు తన అనుగ్రహించిన ప్రతిపాదనకు ఎలా స్పంధించాలి అనే వాటికి సంబంధించి ఉన్నాయి.

1. కూడుకోండి - BDB 867, KB 1062, *Niphal* ప్రార్థనార్థకము, వ. 20
2. రండి - BDB 97, KB 112, *Qal* ప్రార్థనార్థకము, వ. 20
3. దగ్గరకు రండి - BDB 620, KB 670, Hiphil ప్రార్థనార్థకము, వ. 20
4. నావైపు తిరగుడి - BDB 815, KB 937, *Qal* ప్రార్థనార్థకము, వ. 22
5. రక్షణ పొందుడి - BDB 446, KB 448, *Niphal* ప్రార్థనార్థకము, వ. 22

క్రొ.ని. 23వ. వచనాన్ని మానవులందరిని సూచించునట్లు రెండు ఉదాహారణలుగా ఉపయోగించింది (అది., 14:1 మరియు ప్రత్యేకించి ఫిలిప్పీ. 2:10)! ఆది. 3:15 మరియు 12:3 యొక్క ఎంత అద్భుతమైన ఆహ్వానము మరియు నెరవేర్పు (40:15 లోని ప్రత్యేక అంశము చూడుడి).

▣ **"తమ కొయ్యవిగ్రహమును మోయుచు"** ఇది పనిచేయలేని వారి విగ్రహాలను విడిచి పనిచేయగల మరియు వారిని రక్షించగల ఇశ్రాయేలు దేవుని దగ్గరకు రమ్మని పిలుపునిస్తున్నది.

**45:21** ఇది న్యాయస్థాన ఊహాజనితమైన దృశ్యము. ఇది (1) కోరేషు మరియు ఆయన విజయాలు మరియు (2) లోకాన్ని దేవుని వైపుకు తీసికొనిరావడానికి ఒక పరికరంగా ఇశ్రాయేలీయుల తిరిగి వెనుకకు రావడాన్ని ప్రవచిస్తున్నది. ఇక్కడ దేవుడు "రక్షకుడు" గా పిలువబడుతున్నాడు మరియు ఈ సందర్భము కేవలం యూదులను మాత్రమే కాక లోకానంతటిని సూచిస్తున్నది (చూ. 22వ. వచనము). స్పష్టంగా ఏకదేవత్వము (40:14 లోని ప్రత్యేక అంశము చూడుము) తెలియజేస్తున్నదేమిటంటే తన పోలికలో చేయబడిన మానవులందరిని ఒక దేవుడు ప్రేమిస్తున్నాడు (చూ. 1:26-27).

**45:22 "నావైపు తిరుగుడి"** ఇది ఆరాధన కొరకు ఉపయోగింపబడే ఒక హెబ్రీ పదము (BDB 815, KB 937). ప్రజలు దేవుని వైపుకు తిరిగినప్పుడు వారు వారి విగ్రహాలను మరియు పాపములను వదిలిపేస్తారు (చూ. 55:7).

మానవులకు ఎన్నిక చేసికొనే అవకాశము ఇవ్వబడింది. రక్షింపబడునట్లు వారు యెహోవా వైపుకు తిరగవచ్చు లేక నిష్ప్రయోజనమైన విగ్రహాల వైపుకు అయినా తిరగవచ్చు (చూ. లేవీ. 19:4,31; 20:6; ద్వితీ. 31:18,20)!

▣ **"భూదిగంతముల నివాసులారా. . . రక్షణ పొందుడి"** ఇది మరే ఇతర దేవుడు లేడు కాబట్టి ఎవరైతే మారుమనస్సు పొంది యెహోవా యందు నమ్మక ఉంచుతారో ఆ మానవులందరికి ఇవ్వచూపుతున్న విశ్వజనీన రక్షణను సూచిస్తున్నది (చూ. 21వ. వచనము). యెషయా ఈ విశ్వవ్యాప్తక ప్రతిపాదనకు ప్రత్యేక విశిష్టితను కలిగి ఉంది. దీనిని "వారిని వారు రక్షించుకొనుట" అని తర్జుమా చేయవచ్చు (*Niphal* ప్రార్ధనార్ధకము), ఇది ఆది. 12:3 మీద ఒక పదవిన్యాసమును కలిగి ఉంది.

**45:23 "నేను నా పేరట ప్రమాణము చేసియున్నాను"** దీనికి మించిన వాగ్దానము మరొకటి లేదు!

▣ **"నీతిగల నా నోటి మాట బయలుదేరియున్నది**
**అది వ్యర్థము కానేరదు"**
పలుకబడిన వాక్యమునకు శక్తి ఉంటుందని పూర్వమందు ఒక నమ్మకము ఉండేది (చూ. 24:3; 25:8; 40:8; 55:10-11). దేవుడు దీనిని పలికాడు; లోకము రక్షింపబడాలని ఆయన కోరుకొన్నాడు (అది., యోహాను 3:16)!

▣ **"నా యెదుట ప్రతి మోకాలు వంగుననియు ప్రతి నాలుకయు నాతోడని ప్రమాణము చేయుననియు"** ఈ సందర్భములో ఇది యెహోవా కొరకు ఉపయోగింపబడింది. ఏది ఏమైనా, ఫిలిప్పీ. 2:10 లో ఇది తెలివిగల ప్రతి సృష్టి యేసు క్రీస్తును ఒక ప్రభువువలె ఒప్పుకొనుటకు ఉపయోగింపబడింది. సందర్భము మరొకసారి లోకమంతా తన దగ్గరకు రావాలని దేవుడు కోరుకొంటున్నాడని, మరియు తరువాతి బయలుపాటును బట్టి ఇది తన మెస్సయ, యేసు క్రీస్తు ద్వారా ఈ విశ్వవ్యాప్తిక ప్రతిపాదన పూర్తిచేయబడుతుందని చెప్పబడింది (చూ. మార్కు 10:45; 2 కొరింథీ. 5:21).

ఒక సిద్ధాంతపరమైన అంశము చాలా స్పష్టంగా ఉంది. క్రొ.ని. ఒక బయలుపాటు అయితే, అప్పుడు పా.ని. ఇశ్రాయేలు జాతికి చేసిన వాగ్దానాలను విస్తృతము చేయబడ్డాయి.

**ప్రత్యేక అంశము: బయలుపాటుకు ముఖ్యమైన పరిచయ వ్యాసము** SPECIAL TOPIC: CRUCIAL INTRODUCTORY ARTICLE TO REVELATION

**ప్రత్యేక అంశము: బయలుపాటుకు ముఖ్యమైన పరిచయ వ్యాసము**

**"అంత్యకాల సంఘటనలు ఎందుకింత వివాదాస్పదమైనాయి"**

అనేక సంవత్సరాల నా పరలోక శాస్త్రము యొక్క అధ్యయనం తరువాత నేను తెలిసికొన్నదేమిటంటే, చాలా మంది క్రైస్తవులుకు ఒక పద్ధతి ప్రకారమైన, అభివృద్ధి చెందిన అంత్యకాలవృత్తాంతాలు లేవు, లేదా పెంపొందించుకోవాలనే ఆశ లేదు. కొంతమంది ఎవరైతే దీనిమీద మనసు ఉంచారో లేక ఈ క్రైస్తవత్వములో పండిపోయి ఉన్నారో వారు సిద్ధాంతపరమైన, మేధస్సుపరమైన, లేక మతశాఖల కారణాల వలన దీనిపైన మనస్సు ఉంచారు. ఈ క్రైస్తవులు ఇది ఎలా సమాప్తమవుతుందో అనే విషయాల మీద నలుగగొట్టబడి, ఏదో రకంగా సువార్త యొక్క అత్యవసరత కోల్పోయారు! విశ్వాసులు దేవుని యొక్క మరణాంతరపరమైన (అంత్యకాల) ప్రక్రియకు గురికారు, అయితే వారు సువార్త

ఆదేశాలలో పాల్గొనలేదు (చూ. మత్తయి 28:19-20; లూకా 24:46-47; అ.కా. 1:8). చాలామంది విశ్వాసులు క్రీస్తు రెండవరాకడను మరియు దేవుని అంత్యకాల పరిసమాప్తి యొక్క వాగ్ధానాలను నొక్కిచెపుతారు. అనేక బైబిలుపరమైన విరుద్ధ వైపరీత్యాల నుండి వచ్చిన ఈ ఐహిక పరిసమాప్తి ఎలా అర్ధము చేసికోవాలన్న దానిపై విశ్లేషణాత్మక సమస్యలు తలెత్తాయి (ప్రత్యేక అంశము: లేఖనాలలోని పరస్పర వైరుధ్యాలు చూడుము

1. పాత ఒడంబడిక ప్రవచన నమూలు మరియు క్రొత్త ఒడంబడిక అపోస్తుల నమూనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత
2. బైబిలు యొక్క ఏకదేవాతారధన (అందరికి ఒకే దేవుడు) మరియు ఇశ్రాయేలీయులను ఎన్నుకోవడం (ఒక ప్రత్యేక జనాగం) ల మధ్య ఉన్న ఉద్రిక్తత
3. బైబిలుపరమైన షరతులు కోణములోని ఒడంబడికలు మరియు వాగ్ధానాలు ("ఇలా అయితే. . .అప్పుడు") మరియు పతనమైన మానవాళి విమోచనకు దేవుని షరతులు లేని విశ్వసనీయతల మధ్యనున్న ఉద్రిక్తత
4. తూర్పసమీప సాహిత్యప్రక్రియలు మరియు ఆధునిక ప్రాశ్చాత్య సాహిత్య నమూనాల మధ్య ఉన్న ఉద్రిక్తత
5. దేవుని యొక్క రాజ్యము వచ్చింది, ఇంకా రాబోతున్న అనే విషయాల మధ్య ఉన్న ఉద్రిక్తత
6. క్రీస్తు త్వరగా రానున్నాడు మరియు మొదట కొన్ని సంఘటనలు జరగాలి అనే విశ్వాసాల మధ్య ఉద్రిక్తత.

ఒక్కొక్కటిగా ఈ ఉద్రక్తలను గురించి చర్చిద్దాము.

**మొదటి ఉద్రిక్తత** (పా.ని. జాతి, దేశ, మరియు భౌగోళిక తరగతులు వర్సెస్ ప్రపంచమంతా ఉన్న విశ్వాసులు)

పా.ని. ప్రవక్తలు పాలస్తీన కేంద్రాయముగా యెరూషలేములోని యూదా రాజ్యము పునర్నించబడి, భూజనులందరూ అక్కడ సమకూడి దావీదు వంశ పరిపాలకుని స్తుతించి, సేవచేస్తారు అని ప్రవచించారు కానీ యేసు గానీ లేక మరే ఇతర అపోస్తలులు గానీ ఈ అజెండా మీద గురి పెట్టలేదు. పా.ని. దైవావేశిత గ్రంధము కాదా (చూ. మత్తయి 5:17-10)? క్రొ.ని. గ్రంధకర్తలు కీలకమైన అంత్యాకాల సంఘటనలను వదిలేశారా?

ప్రపంచ అంతము గురించిన సమాచారము పొందడానికి కొరకు అనేక ఆధారాలు ఉన్నాయి.

1. పా.ని. ప్రవక్తలు (యెషయా, మీకా, మలాకీ)
2. పా.ని. అంత్యకాల గ్రంధకర్తలు (చూ. యెహెజ్కేలు 37-39; దానియేలు 7-12; జకర్యా)
3. నిబంధనల మధ్యాకాల, ప్రసిద్ధికాని యూదా అంత్యకాల గ్రంధకర్తలు (I ఈనోకు వలె, ఇది యూదాలో సూచించబడింది)
4. స్వయాన యేసే (చూ. మత్తయి 24; మార్కు 13; లూకా 21)
5. పౌలు రచనలు (చూ. 1 కొరింథీయులకు 15; 2 కొరింథీయులకు 5; 1 థెస్సలోనీయకులకు 4-5; 2 థెస్సలోనీయకులకు 2)
6. యోహాను రచనలు (1 యోహాను మరియు ప్రకటన గ్రంధము)

ఇవన్నీ స్పష్టంగా అంత్యకాల ప్రక్రియను బోధిస్తున్నాయా (సంఘటనలు, కాలక్రమము, వ్యక్తులు)? ఒకవేళ బోధించకపోతే, ఎందుకు? అవన్నీ దైవావేశితాలు కావా (యూదాతత్వ నిబంధనమధ్యకా రచనలు తప్ప)?

ఆత్మ పా.ని. గ్రంధకర్తలకు వారు అర్ధము చేసికోగలిగిన పదాలతో మరియు వర్గాలతో సత్యాలను బయలుపరచింది. ఏదిఏమైనా, వృద్ధిక్రమానుసార బయలుపాటుల ద్వారా పరిశుద్ధాత్మ ఈ పా.ని. పరలోకశాస్త్ర అంశాలను ఒక అంతర్జాతీయ అవకాశంగా విస్తురపరచింది ("క్రీస్తు యొక్క మర్మము," చూ. ఎఫెసీ. 2:11-3:13). ఇక్కడ కొన్ని సంబంధిత ఉదాహరణలు ఇవ్వబడ్డాయి:

1. పా.ని.లో యెరూషలేము పట్టణము దేవుని ప్రజలకు సాదృశ్యముగా చెప్పబడింది (సీయోను), అయితే క్రొ.ని. లోనికి ఇది ఒక మారుమనస్సు పొందివారు, విశ్వసించే మానవులందకి దేవుని అంగీకారాన్ని తెలియపరచే పదము వలె ప్రదర్శించబడింది (ప్రకటన 21-22 లోని "కొత్త యెరూషలేము"). దేవుని నూతన ప్రజల (విశ్వసించే యూదులు మరియు అన్యులు) లోనికి

శాబ్దిక, భౌతిక పట్టణము సిద్ధాంతపరమైన విస్తరణ, ఆ.కా. 3:15 లోని పతనమైన మానవాళి విమోచనకు దేవుని వాగ్దానము ఒక నీలినీడగా ఉంది. అబ్రహాము ఇచ్చిన పిలుపులో (చూ. ఆది. 12:1-3)కూడా అన్యులు ఇమిడి ఉన్నారు (చూ. అ.కా. 12:3; నిర్గ. 19:5). ప్రత్యేక అంశము: యెహోవా నిత్యవిమోచన ప్రణాళిక చూడుము.

2. పా.ని.లో చుట్టుప్రక్కలున్న పురాతన తూర్పుసమీక జనములు దేవుని ప్రజల శత్రువులుగా ఉన్నారు, అయితే క్రొ.ని. వారు అవిశ్వాస, దేవునివిరోధ, సాతానుతరుపున ప్రేరేపింపబడిన వారందరూ విరోధులుగా విస్తరింపబడ్డారు. యుద్ధము ఒక భౌగోళిక, ప్రాంతీయ ఘర్షణ నుండి విశ్వవ్యాప్త, జగత్సంబంధానికి కదలిపోయింది (చూ. కొలస్సీయులకు వ్రాసిన పత్రిక).
3. పా.ని.లో ఎంతో ప్రాముఖ్యమైన వాగ్దాన దేశము (ఆదికాండము యొక్క పితృక్రమానుగత వాగ్దానాలు, చూ. అ.కా. 12:7; 13:15; 15:7,15,16; 7:8) ఇప్పుడు భూమి అంతటికి మారింది. కొత్త యెరూషలేము తిరిగి సృష్టించబడ్డ భూమికి దిగి వచ్చింది, కానీ ప్రత్యేకించి కేవలము తూర్పు సమీపానికి మాత్రమే కాదు (చూ. ప్రకటన 21-22).
4. విస్తరించబడినవిగా ఉన్న మరికొన్ని పా.ని. అంశాలకు కొన్ని ఉదాహరణలు ఏవంటే
    a. అబ్రహాము సంతానము ఇప్పుడు ఆత్మీయ సున్నతి పొందినవారు (చూ. రోమా 2:28-29)
    b. నిబంధన ప్రజలలో ఇప్పుడు అన్యులు కూడా కలిశారు (చూ. హోషియా 1:10; 2:23 వచనాలు రోమా. 9:24-26లో, అలాగే లేవీ. 26:12; నిర్గ. 29:45 వచనాలు 2 కొరింథీ. 6:16-18లో మరియు నిర్గ. 19:5; ద్వితీ. 14:2 వచనాలు తీతు 2:14లో సూచించబడ్డాయి)
    c. దేవాలయము ఇప్పుడు యేసు (చూ. మత్తయి 26:61; 27:40; యోహాను 2:19-21) మరియు తన ద్వారా స్థానిక సంఘాలు (చూ. 1 కొరింథీ. 3:16) లేక వ్యక్తిగత విశ్వాసి (చూ. 1 కొరింథీ. 6:19)
    d. చివరికి ఇశ్రాయేలు మరియు దాని లక్షణాలుగా చెప్పబడిన పా.ని. పదాలు కూడా ఇప్పుడు దేవుని ప్రజలందరినీ సూచిస్తున్నాయి (అది., "ఇశ్రాయేలు," చూ. రోమా 9:6; గలతీ. 6:16, అది., "యాజకరాజ్యము," చూ. 1 పేతురు 2:5, 9-10; ప్రక. 1:6)

ప్రవచనాత్మక నమూనాలు నెరవేర్చబడ్డాయి, విస్తరించబడ్డాయి మరియు ఇప్పుడు మరింత చేరిక అయ్యాయి. యేసు మరియు అపోస్తుల గ్రంథకర్తలు అంత్యకాలాన్ని పా.ని. ప్రవక్తలు ప్రదర్శించిన విధానములో ప్రదర్శించలేదు (చూ. Martin Wyngaarden, *The Future of The Kingdom in Prophecy and Fulfillment*, ది ఫ్యూచర్ ఆఫ్ ది కింగ్డమ్ ఇన్ ప్రోఫసీ అండ్ ఫెల్ఫిల్మెంట్). ఆధునిక విశ్లేషకులు ఎవరైతే పా.ని. నమూనాలను అక్షరాక్షరము లేక నిర్ణాయకంగా చేస్తున్నారో వారు ప్రకటన గ్రంథాన్ని సరిగ్గా యూదుల గ్రంథముగా త్రిప్పి, పరమాణూకరించబడిన, స్పష్టతలేని యేసు మరియు పౌలు వచనాలను దానికి సరిపడే అర్థానికి బలవంతపెట్టుతున్నారు! క్రొ.ని. గ్రంథకర్తలు పా.ని. ప్రవక్తలను ఖండించకూడదు, కానీ వారి అంతిమ అంతర్జాతీయ భావాలను చూపించగలగాలి. యేసు లేక పౌలు యొక్క మరణానంతర జీవశాస్త్రానికి క్రమబద్ధమైన, తాత్విత పద్ధతులు లేవు. వారి ఉద్దేశ్యాలు ప్రాధమికంగా విమోచన లేక గురుసంబంధితాలు.

ఏది ఏమైనా, క్రొ.ని. లోకూడా ఉద్రిక్తత చోటుచేసికొని ఉంది. మరణానంతర జీవినచరిత్రకు సంబంధించిన సంఘటనలలో స్పష్టమైన దైహికాలు లేవు. అనేక విధాలుగా ప్రకటన గ్రంథము యేసు భోదలకు బదులు పా.ని.ఊహాభావాలను ఆశ్చర్యరీతిగా ఉపయోగించుకొంది (చూ. మత్తయి 24; మార్కు 13)! ఇది యెహెజ్కేలు, దానియేలు, జకర్యా ప్రారంభించిన సాహిత్యప్రక్రియలు అనుసరించింది, అయితే ఇవి బాగా నిబంధనమధ్యకాలములో ఎక్కువగా అభివృద్ధి చెందాయి (యూదా అంత్యకాల సాహిత్యము). ఇది బహుశా పాత మరియు కొత్త ఒడంబడికలను కలపడానికి యోహాను విధానము కావచ్చు. ఇది తరతరాలు మానవుని తిరుగుబాటు విధానము మరియు విమోచించుటకు దేవుని అంకితభావమును తెలియజేస్తున్నది! కానీ ఇది పా.ని. భాష, వ్యక్తులు, సంఘటనలను ఉపయోగించుకొన్నప్పటికి, ఇది వాటిని మొదటి శతాబ్ద రోము వెలుగులో తిరిగి విశ్లేషించింది (చూ. ప్రకటన 17).

**రెండవ ఉద్రిక్తత** (ఏకదేవాతారాధన వర్సెస్ ప్రజలను ఎన్నుకొనుట)

బైబిలుపరమైన ఉద్ఘాటన ఒక వ్యక్తి, ఒక ఆత్మ, ఒక సృష్టికర్త-విమోచకుడైన దేవుని మీద ఉంది (చూ. నిర్గ. 8:10; యెషయా 44:24; 45:5-7,14,18,21-22; 46:9; యిర్మీయా 10:6-7). దేవుని ఏకత్వము (ప్రత్యేక అంశము: ఏకదేవత్వము చూడుము) పా.ని. బయలుపాటు యొక్క గుండె (చూ. ద్వితీ. 6:4). సృష్టి తన పోలిక మరియు స్వరూపములో చేయబడిన మానవాళి మరియు దేవుని సహవాసమునకు ఒక వేదికగా ఉద్దేశింపబడింది (చూ. ఆ.కా. 1:26-27). ఏదిఏమైనా, మానవాళి తిరగబడింది, దేవుని ప్రేమకు, నాయకత్వానికి, ఉద్దేశ్యానికి విరోధంగా పాపము చేసింది (చూ. ఆదికాండము 3). దేవుని ప్రేమ మరియు ఉద్దేశ్యాలు స్థిరమైనవి మరియు యదార్థమైనవి కాబట్టి ఆయన పతనమైన మానవాళిని విమోచించడానికి వాగ్దానము చేశాడు (చూ. ఆ.కా. 3:15)!

ఎప్పుడైతే దేవుడు మానవాళిని చేరడానికి ఒక వ్యక్తి, ఒక కుటుంబము, ఒక జాతిని ఎన్నుకొన్నాడో అప్పుడే ఉద్రిక్తత బయలుదేరింది. దేవుడు అబ్రహామును (చూ. ఆదికాండము 12; 15; 17; 18) మరియు యూదులను యాజకరాజ్యముగా (చూ. నిర్గ. 19:4-6) ఎన్నుకోవడమును బట్టి సేవకు బదులు గర్వము, చేరికకు బదులు మినహాయింపులకు కారణమైంది. అబ్రహాముకు దేవుడిచ్చిన పిలుపులో మానవాళి అందరి ఆశీర్వాదము ఉద్దేశింపబడి ఉంది (చూ. ఆ.కా. 12:3). పా.ని.లోని ఎన్నికలు పరిచర్యకే గాని రక్షణకు కాదు అనే విషయం గుర్తుంచుకోవాలి, ఉద్ఘాటించాలి. ఇశ్రాయేలీయులందరూ దేవునితో సరిగా లేరు, కేవలము వారి జన్మహక్కును బట్టి ఎప్పుడూ నిత్యపరమైన రక్షణ పొందలేదు (చూ. యోహాను 8:31-59; మత్తయి 3:9), అయితే వ్యక్తిగత విశ్వాసము మరియు విధేయతను బట్టి మాత్రమే రక్షింపబడ్డారు (చూ. ఆ.కా. 15:6 వచనాలు రోమా 4:3,9,22; గలతీ. 3:6లో సూచించబడ్డాయి. ఇశ్రాయేలీయులు వారి కర్తవ్యాన్ని పోగొట్టుకొన్నారు (ఇప్పుడు సంఘము యాజకసమూహముగా ఉంది, చూ. ప్రక. 1:6; 1 పేతురు 2:5,9) ఇంకా ఆదేశము ఆధిక్యతగా, పరిచర్య ప్రత్యేకతగా మారిపోయాయి! దేవుడు అందరినీ ఎన్నుకోవడానికి ఒకనిని ఎన్నుకొన్నాడు!

**మూడవ ఉద్రిక్తత** (షరతులున్న ఒడంబడికలు వర్సెస్ షరతులులేని ఒడంబడికలు)

షరతులు మరియు షరతులు లేని ఒడంబడికల మధ్య సిద్ధాంతపరమైన ఉద్రిక్తత లేక వైరుధ్యము ఉంది. దేవుని విమోచన ఉద్దేశ్యము/ప్రణాళిక నిస్సందేహంగా షరతులు లేనిది (చూ. ఆ.కా. 15:12-21). అయినా ఆదేశించిన మానవ స్పందన ఎప్పుడూ షరతులుతో కూడినదే (చూ. ఆ.కా. 15:12-21). ఏదిఏమైనా, తప్పనిసరియైన మానవ స్పందన ఎప్పటికి షరతులతో కూడినదే!

"అయితే. . .అప్పుడు" అనే విధానము పా.ని. మరియు క్రొ.ని. రెంటిలోనూ కనిపిస్తుంది. దేవుడు నమ్మకమైన వాడు; మానవుడు కాదు. ఈ ఉద్రిక్తత ఎక్కువ ఆందోళనకు గురి చేసింది. విశ్లేషకులు ఒకే ఒక "సందిగ్దత శృంగం" మీద గురి ఉంచాలను కొన్నారు, దేవుని విశ్వసనీయత లేక మానవ ప్రయత్నము, దేవుని సర్వాధిపత్యము లేక మానవుని స్వతంత్ర చిత్తము. రెండుకూడా బైబిలుపరమైనవే మరియు అవసరమైనవే (ప్రత్యేక అంశము: ఎన్నిక/ముందుగా నిర్ణయించుట మరియు సిద్ధాంత సమతౌలత్యత యొక్క ఆవసరత చూడుము.

ఇది మరణానంతర జీవన శాస్త్రానికి, ఇశ్రాయేలీయులకు దేవుని పా.ని. వాగ్దానాలకు సంబంధించి ఉంది. దేవుడు వాగ్దానమిస్తే, అది నెరవేర్చబడుతుంది! దేవుడు తన వాగ్దానాలకు కట్టుబడి ఉన్నాడు; తన పేరుప్రతిష్టలు ఇందులో ఇమిడి ఉన్నాయి (చూ. యెహె. 36:22-38). దేవుని షరతులు లేని మరియు షరతులు ఉన్న ఒడంబడికలు క్రీస్తులో నెరవేరాయి (చూ. యెషయా 53), ఇశ్రాయేలీయులలో కాదు! దేవుని అత్యున్నతమైన విశ్వాస్యత మారుమనస్సు పొంది, విశ్వసించే వారందరిని విమోచిస్తుంది, అంతేకానీ నీ తండ్రి/తల్లి ఎవరు అనే దానిని బట్టి కాదు! దేవుని ఒడంబడికలకు, వాగ్దానాలకు యేసే కీలకము, ఇశ్రాయేలీయులు కాదు. ఒకవేళ బైబిలులో ఏదైనా సిద్ధాంతపరమైన బ్రాకెట్టు ఉంటే సంఘానికి కాదు, ఇశ్రాయేలీయులకే ఉంటుంది (చూ. అపోస్తులుల కార్యములు 7 మరియు గలతీయులకు 3).

ప్రపంచానికి సువార్త ప్రకటించే కర్తవ్యము సంఘానికి ఇవ్వబడింది (చూ. మత్తయి 28:19-20; లూకా 24:47; అ.కా. 1:8). ఇది

ఇప్పటికి షరతులు కలిగిన ఒడంబడికే! దీని అర్థము దేవుడు పూర్తిగా యూదులను తృణీకరించాడని కాదు (చూ. రోమా 9-11). విశ్వసించిన ఇశ్రాయేలీయులకు అంత్యకాలములో స్థానము మరియు ఉద్దేశ్యము ఉండచ్చు (చూ. జకర్యా 12:10).

**నాల్గవ ఉద్రిక్తత** (తూర్పు సమీప సాహిత్య నమూనాలు వర్సెస్ ప్రాశ్చాత్య సమూనాలు)

బైబిలును సరిగ్గా విశ్లేషించడానికి సాహిత్యప్రక్రిక చాలా క్లిష్టమైన విషయము. సంఘాలు ప్రాశ్చాత్య (గ్రీకు) సంస్కృతి వాతావరణంలో అభివృద్ధి చెందాయి. తూర్పు ప్రాంత సాహిత్యాలు, ఆధునిక ప్రాశ్యాత్య సంస్కృతి యొక్క సాహిత్య నమూనాల కంటె మరింత ఉపమాన విశిష్టతమై, అలంకారికమై, సంకలితసంఖ్యాపరంగా ఉంటాయి (ప్రత్యేక అంశము: తూర్పుసాహిత్యము (బైబిలుసంబంధిత వైరుధ్యాలు చూడుము). ఇది సంక్షిప్త ప్రతిపాదన సత్యాల మీద కంటె ప్రజలు, సంఘర్షణలు, సంఘటనల మీద ఎక్కువ గురి ఉంచుతుంది. క్రైస్తవులు బైబిలుపరమైన ప్రవచనాలను (పా.ని. మరియు క్రొ.ని. రెండు) విశ్లేషించడానికి వారి చరిత్ర మరియు సాహిత్య నమూనాలను ఉపయోగించడానికి అపరాధభావం కలిగి ఉంటారు. ప్రతి తరము మరియు భౌగోళికపరమైన తత్వము ప్రకటన గ్రంధాన్ని విశ్లేసించడానికి దాని సంస్కృతి, చరిత్ర, కల్పనకథలను ఉపయోగించుకొంటాయి. వాటిలో ప్రతి ఒక్కటి తప్పే! బైబిలుపరమైన ప్రవచనాలు ఆధునిక ప్రాశ్చాత్య సంస్కృతి గురి కలిగి ఉన్నాయని ఆలోచించడము అహంకారమవుతుంది!

అసలు, దైవావేశిత గ్రంధకర్త రచించడానికి ఎన్నుకొన్న సాహిత్యప్రక్రియ పాఠకుని సాహిత్య ఒప్పందముతో కూడినదై ఉంది (బ్రూస్ కొర్లే). ప్రకటన గ్రంథము చారిత్రాత్మక కథనం కాదు. ఇది ఉత్తరము (1-3 అధ్యాయాలు), ప్రవచనము, మరెక్కువగా అంత్యకాల సాహిత్యాల మిశ్రమమై ఉంది. అసలు గ్రంధకర్త ఉద్దేశించిన దానికంటె బైబిలును తక్కువచేసి చెప్పడం ఎంత తప్పో ఎక్కువ చేసి చెప్పడము కూడా అంతే తప్పు అవుతుంది! విశ్లేషకుల అహంకారము మరియు పిడివాదము ప్రకటన గ్రంథములాంటి దానికి మరింత అక్రమమై ఉంది.

ప్రకటన విశ్లేషణల మీద సంఘాలు ఎన్నటికీ సమ్మతింపవు. కొన్ని ప్రత్యేక భాగము/లు మాత్రమే కాకుండా బైబిల మొత్తాన్ని విని, వ్యవహరించాలనేది నా ఆలోచన. బైబిలు యొక్క తూర్పుప్రాంత మనస్తత్వము సత్యాన్ని ఉద్రిక్తపూరత ద్వందపదాలతో ప్రదర్శిస్తుంది. ప్రతిపాదిక సత్యము పట్ల ప్రాశ్చాత్య వైఖిరి పనికిరానదని కాదు, అయితే అసమతౌల్యము! రాబోవు తరముల విశ్వాసులకు వీలుగా దీని మార్పులను దృష్టించి, ప్రకటన గ్రంధాన్ని విశ్లేషించునపుడు దాని జఠిలత్వ అంశాలను కొన్ని తొలగించగించుటకు వీలవుతుందని నా ఆలోచన. ప్రకటన గ్రంధము తన సొంత కాలము మరియు తన సొంత సాహిత్యప్రక్రియలలో విశ్లేషంపబడాలని చాలామంది వ్యాఖ్యనాకులకు స్పష్టమే. ప్రకటన గ్రంధానికి చారత్రాత్మక సమీకరణ మొదటి పాఠకుడు ఏమి పొందాడో, ఏమి కలిగి ఉండినాడో, అర్థమై ఉండినదో వాటితో తప్పని సరిగా వ్యవహరించాలి. చాలా విధాల అధునిక విశ్లేషకులు ఈ గ్రంధములోని అనేక చిహ్నాల అర్థాలను పోగొట్టుకొన్నారు. ప్రకటన గ్రంధము యొక్క పాధమిక ఉద్దేశ్యము హింసకు గురి అవుతున్న విశ్వాసులను ఓదార్చడమే. ఇది పరిస్థితుల మీద దేవునికున్న ఆధీనతను (పా.ని. ప్రవక్తలకు చూపినట్లు) తెలియజేస్తున్నది; ఇది చరిత్ర దాని నియమిత గమ్యస్థానము, తీర్పు లేక ధన్యతల వైపునకు కదులుతూ ఉందని తెలియజేస్తున్నది (పా.ని. ప్రవక్తలకు చేసినదానివలె). ఇది మొదటి శతాబ్ధ యూదా అంత్యకాల పదాలైన దేవుని ప్రేమ, ప్రత్యక్షత, శక్తి మరియు సర్వోన్నతలను ఉద్ఘాటించి చెప్పుతున్నది!

ఇదే సిద్ధాంతపరమైన విధానాలలో ప్రతి యుగ విశ్వాసులకు ఇది పనిచేస్తున్నది. మంచి చెడుల మధ్యన జరిగే విశ్వజనీన పొరాటాన్ని వర్ణిస్తున్నది. మొదటి శతాబ్ధ వివరాలు మనకు కొన్ని అందకపోయి ఉండచ్చు, కానీ శక్తివంతమైన, ఆధరణ కలిగించే సత్యాలను మనము పోగొట్టుకోలేదు. ఆధునిక ప్ర్చాశ్చాత్య విశ్లేషకులు ప్రకటన గ్రంధ వివరాలను వారి సమాకాలీక చరిత్రకు, పద్ధతులలోనికి బలవంతంగా లాగున్నంత వరకు తప్పుడు విశ్లేషణలు కొనాగుతూనే ఉంటాయి!

చివరి తరములోని విశ్వాసలు కొరకు గ్రంధము యొక్క వివరాలు కొట్టొచ్చినట్లు అక్షరాక్షరంగా మారే అవకాశము ఎంతైనా ఉంది (క్రీస్తు యొక్క జన్మము, జీవితము మరియు మరణమునకు సంబంధించి పా.ని. ఇలానే చేసింది) వారు దేవుని విరోద నాయకుని (చూ. 2 థెస్సలోనీకయులకు 2) మరియు సంస్కృతుల దాడులను ఎదుర్కోవలసి వస్తుంది. యేసు (చూ. మత్తయి 24; మార్కు 13; మరియు

లూకా 21) మరియు పౌలు (చూ. 1 కొరింథీయులకు 15; 1 థెస్సలొనీకయులకు 4-5; మరియు 2 థెస్సలొనీకయులకు 2) మాటలాడే వరకు ఈ అక్షరాక్షర నెరవేర్పులు ఎవరికి గాని తెలియవు. అవి చారిత్రాత్మక ఆధారాలుగా కూడా మారాయి. ఊహించడము, కల్పించడము, పిడివాదము లాంటివన్ని సరైనవి కావు. అంత్యకాల సాహిత్యాలు ఇలాంటి వాటికి తెరతీస్తాయి. చారిత్రాత్మక వృత్తాంతాలను సయితము దాటిపోగల ఊహాగానాలు మరియు చిహ్నాలను వాడినందకు దేవుని ధన్యవాదాలు! దేవుడు ఆధీనముచేసికొని ఉన్నాడు; ఆయన పరిపాలిస్తాడు; ఆయన వస్తాడు!

చాలామంది ఆధునిక విశ్లేషకలు సాహిత్య ప్రక్రియను వదిలేస్తుంటారు! ఆధునికి ప్రాశ్చాత్య విశ్లేషకులు తరచూ స్పష్టమైన, తర్కబద్ధమైన సిద్ధాంతాల కొరకు వెతుకుతుంటారు, వారు అస్పష్టమైన, సాంకేతికమైన, నాటకీయ ప్రక్రియలతో ఉన్న యూదా అంత్యకాల సాహిత్యాలతో ఇమడలేరు. ఈ సత్యము Ralph P. Martin తన *New Testament* Interpretation (న్యూ *టెస్టమెంట్ ఇంటర్ప్రెటేషన్*) గ్రంథములోని "Approaches to New Testament Exegesis అప్రోచ్చస్ టు న్యూ టెస్టమెంట్ ఎక్జెజెసిస్," శీర్షికలో వివరించాడు, ఈ గ్రంథము I. Howard Marshall చేత ఈ కింది విధంగా సంపాదకీయం చేయబడింది:

> "ఈ రచన యొక్క నాటకీయ నాణ్యతను మరియు మత సత్యాన్ని తెలియజేయడానికి ఒక వాహనం వలె ఉపయోగింపబడిన భాషా విధానాన్ని మనము గుర్తించేతప్ప, అంత్యకాల సాహిత్యాన్ని మనము అర్థం చేసికోవడంతో సరిదిద్దుకోలేని తప్పును చేసినవారమవుతాము మరియు అనుభవాత్మక సంఘటనలు మరియు చరిత్ర దాచివుంచిన సమాచారాలను వివరాలను చెప్పే అక్షరాక్షర పాఠ్యపుస్తకమైనట్లు వాటి దర్శనాలను తప్పుగా విశ్లేషించువారవుతాము. అలా చేయడానికి ప్రయత్నములో విశ్లేషణలో ఏర్పడే అనేక సమస్యలకు లోనవుతాము. మరింత తీవ్రంగా ఇది వక్రీకరణ యొక్క అంత్యకాల అగత్య అర్థానికి దారి తీసి, ఒక క్రీస్తు యందు దేవుని సర్వాదిపత్యము యొక్క పురాణీకణ భాషలోని నాటకీయ ఉద్ఘాటన వలె ఉన్న క్రొత్త నిబంధన యొక్క గొప్ప విలువను పోగొట్టుతుంది, మరియు బలము మరియు ప్రేమ మిశ్రమముగా ఉన్న వైరుధ్యమైన తన పాలనను పోగొట్టుతుంది (చూ. 5:5,6; సింహమే గొఱ్ఱపిల్ల)" (పే. 235).

W. Randolph తన గ్రంథమైన *Biblical Interpretations*(బిబ్లికల్ ఇంటర్ప్రెటేషన్) ఇలా చెపుతున్నది:

> "బైబిలులోని ఏ ఇతర సాహిత్యప్రక్రియ ఇంత ఉద్రేకపూర్వకంగా చదవబడలేదు, ముఖ్యంగా దానియేలు మరియు ప్రకటన గ్రంథము. దీని ప్రాథమిక సాహిత్య నిర్మాణాలు, రూపకల్పన, ఉద్దశ్యాలను అపార్థము చేసికొనుట ద్వారా దీని సాహిత్యము తప్పుడు విశ్లేషణలకు గురి అయింది. త్వరలో జరుగుబోతుంది అనే దీని బయలుపాటు ఆరోపణను బట్టి, అంత్యకాల సాహిత్యము భౌష్యత్తుకు ఒక రోడ్డు మాప్ మరియు బ్లూప్రింట్ వలె చూడబడింది. దీనివలన దీనిని గ్రంథకర్త యొక్క కోణముకంటె పాఠకుని సమకాలీన కోణములో చూస్తున్నాడు. అంత్యకాల సాహిత్య (ముఖ్యముగా ప్రకటన గ్రంథము) తప్పు సమీకరణాలు ఈ పనిని సమీకాలీన సంఘటనలు కూడా పాఠ్యము యొక్క చిహ్నాలుగా ఉన్నాయని గుర్తిస్తున్నారు. . .మొదట, విశ్లేషకుడు అంత్యకాల సాహిత్యము తన సందేశాన్ని ప్రతీకవాదంతో తెలియజెప్పుతున్నదని గుర్తించాలి. ఒక చిహ్నము సాదృశ్యమైనప్పుడు దానిని అక్షరాక్షరంగా విశ్లేషించడము తప్పు విశ్లేషణ అవుతుంది. సంఘటనలు అంత్యకాలసాహిత్యాలా లేక చారిత్రాత్మకాలా అనేది విషయము కాదు. సంఘటనలు చారిత్రాత్మకాలు కావచ్చు; అవి యాథార్థంగా జరిగి ఉండచ్చు కూడా, జరగబోవచ్చు కూడా, అయితే గ్రంథకర్త ఊహాభావాలు మరియు ఆదిమూలాల ద్వారా సంఘటనలు మరియు అర్థాలను ప్రదర్శిస్తున్నాడు" (పే. 137).

Wilhost మరియు Longman III, *Dictionary of Biblical Imagery* (డిక్షనరీ ఆఫ్ బిబ్లికల్ ఇమేజరీ), Ryken ద్వారా సంపాదకీయం చేయబడింది:

> "ఈ సాహిత్యం ద్వారా ఈ కాలములోని పాఠకులు తరచూ అయోమయానికి గురి అవుతున్నారు. ఊహించని ఊహాభావం మరియు ఈ ప్రపంచములో ఉండబోము అనే అనుభవాలు కలవరపరచి, మిగిలిన లేఖనాలతో ఇమడలేకపోతున్నాయి. ఈ

సాహిత్యాన్ని ఉన్నది ఉన్నట్లుగా తీసికొన్న అనేక మంది పాఠకులు దిక్కుతోచక 'ఏది ఎప్పుడైనా జరగని" అని నిర్ణయించుకొన్నారు, అందుచేత అంత్యకాల సాహిత్య సందేశము యొక్క ఉద్దేశము తప్పిపోతున్నది" (పే. 35)

**ఐదవ ఉద్రిక్తత** (దేవుని రాజ్యము వచ్చింది అయినా రాబోతుంది)

దేవుని రాజ్యము వచ్చే ఉన్నది, భౌష్యత్తులో రాబోతుంది. ఈ సిద్ధాంతపరమైన వైరుధ్యము మరణాంతర జీవనశాస్త్రం వైపు గురిపెటేట్టు చేస్తున్నది. ఒకవేళ ఒకడు పా.ని. లోని ఇశ్రాయేలీయుల ప్రవచనాలన్నీ అక్షరాక్షర నెరవేర్పులుగా ఎదురుచూచినట్లైతే, అప్పుడు రాజ్యము పునరుద్దరింబడిన ఇశ్రాయేలీయుల రాజ్యముగా మారేది. ఇది భౌగోళిక ప్రాంతము మరియు ఒక సిద్ధాంతపరమైన ప్రాముఖ్యతను పొందేది! 5వ. అధ్యాయంలోని సంఘము యొక్క రహస్య పారవశ్య అవసరతకు ఇది ఆవశ్యకం అయ్యేది, మిగిలిన అధ్యాయాలన్ని ఇశ్రాయేలీయులకు సంబంధించి ఉండేవి (అయితే ప్రక. 22:16 నోట్స్).

ఏదిఏమైనా, ఒకవేళ గురి వాగ్దానము చేయబడ్డ పా.ని. మెస్సయ ప్రారంభించిన రాజ్యము మీద అయితే, అప్పుడు ఇది క్రీస్తు మొదటి రాకడను ప్రదర్శిస్తుంది, మరియు అప్పుడు ఈ గురి క్రీస్తు యొక్క మానవావతారము, జీవితము, బోదలు, మరణము పునరుత్థానముల మీద ఉంటుంది. ప్రస్తుత రక్షణ మీదనే సిద్ధాంత ఉద్ఘాటన. దేవుని రాజ్యము వచ్చింది, పా.ని. క్రీస్తులో నెరవేరింది, అయన కేవలము తన వెయ్యేండ్ల పరపాలన లోని కొంతమందికే గాక అందరికీ తన రక్షణ అందిస్తున్నాడు!

బైబిలు రెండు రాకడలను గురించి మాట్లాడుతున్నది వాస్తవమే, అయితే దేన్నిపైన ఉద్ఘాటన ఎక్కువగా ఉంది? నాకైతే ఎక్కవ పా.ని. ప్రవచనాలు మొదటి రాకడ, మెస్సయకు సంబంధించిన రాజ్యము (చూ. దానియేలు 2) మీద గురిపెట్టాయి. అనేక విధాలుగా ఇది దేవుని నిత్యపరిపాలకు సాదృశ్యమై ఉంది (చూ. దానియేలు 7). పా.ని.లో దేవుని నిత్యపరిపాలన మీద గురి ఉండినది, అయితే ఈ పరిపాలన యొక్క ప్రత్యక్షత యొక్క సాంకేతికత మెస్సయ యొక్క పరిచర్యగా ఉంది (చూ. 1 కొరింథీ. 15:25-27). ఏది సత్యము అనేది ప్రశ్న కాదు; రెండు సత్యాలే, అయితే ఉద్ఘాటన ఎక్కడుంది? కొంతమంది విశ్లేషకులు ఎక్కువగా మెస్సయ్య యొక్క వెయ్యేండ్ల పరిపాలన మీద గురి ఉంచారు అంటారు (చూ. ప్రకటన గ్రంధము 20 కు ఇవ్వబడిన సందర్భానుచిత అంతృష్టి), కాబట్టి వారు తండ్రి నిత్య పరిపాలన మీద ఉన్న బైబిలు పరమైన గురిని కోల్పోతున్నారు. క్రీస్తు పరిపాలన ప్రాధమిక సంఘటన. క్రీస్తు రెండు రాకడలు పా.ని. లో స్పష్టముగా లేవు గనుక, రెండుకూడా మెస్సయ యొక్క తాత్కాలిక పరిపాలనుగా ఉన్నాయి!

యేసు యొక్క బోధలకు మరియు ఉపదేశాలకు కేంద్రము దేవుని రాజ్యము. ఇది ఇప్పుడు (రక్షణ మరియు పరిచర్య), మరియు భౌష్యత్తు (పారవశ్యములో మరియు శక్తిలో). ఒకవేళ ప్రకటన గ్రంధము మెస్సయ యొక్క వెయ్యేండ్ల పరిపాలన మీద గురి ఉంచి ఉండినట్లైతే (చూ. ప్రకటన 20) ఇది ప్రాధమికమే తప్ప, అంతిమము కాదు (చూ. ప్రకటన 21-22). పా.ని. నుండి చూస్తే, తాత్కాలిక పరిపాలన అవసరమైనట్లు స్పష్టముగా లేదు, అయితే వాస్తవానికి, దానియేలు 7వ. అధ్యాయంలోని మెస్సయ పరిపాలన నిత్యపరిపాలన, వెయ్యేండ్ల పాలన కాదు.

**ఆరవ ఉద్రిక్తత** (క్రీస్తు త్వరగా వచ్చుట వర్సెస్ అలస్య పరౌసియా)

చాలామంది విశ్వసులు యేసు త్వరగా వస్తున్నాడు, అకస్మాత్తుగా, అనుకోని విధంగా వస్తున్నాడు అని బోధింపబడ్డారు (చూ. మత్తయి 10:23; 24:27,34,44; మార్కు 9:1; 13:30; ప్రక. 1:1,3; 2:16; 3:11; 22:7,10,12,20; **ప్రత్యేక అంశము: త్వరగా తిరిగివచ్చుట చూడుము)** చూడుము. అయితే ప్రతి తరములోని విశ్వాసుల ఎదురుచూపు ఇప్పటివరకు తప్పు! యేసు యొక్క త్వరిత (వెంటనే) తిరిగి వచ్చుట ప్రతి తరానికి ఒక బలమైన నిరీక్షణ వాగ్దానము, అయితే వాస్తవమైంది ఒక్కరికే (మరియు ఆ ఒక్కరు హింసబడుతున్న ఒకరు). ఒకవేళ ఆయన ఆలస్యము చేస్తే, విశ్వాసులు ఆయన రేపు వస్తున్నట్లు జీవించాలి, అయితే ప్రధాన ఆజ్ఞ (చూ. మత్తయి 28:19-20) కొరకు

ప్రణాళిలు వేసికొని, పనిచేయాలి.

సువార్తలలోని కొన్ని వాక్యభాగాలు మరియు 1 మరియు 2 థెస్సలోనీకయులకు ఆలస్యమైయ్యే రెండవరాకడ (పరౌసియా)ను ఆధారము చేసికొని ఉన్నాయి. దానికి ముందు కొన్ని చారిత్మాక సంఘటనలు జరగాలి:

1. విశ్వవ్యాప్త సువార్త పరిచర్య (చూ. మత్తయి 24:14; మార్కు 13:10)
2. "పాపమనుష్యడు" బయలుపాటు (చూ. మత్తయి 24:15; 2 థెస్సలోనీకయులకు 2; ప్రకటన 13)
3. గొప్ప శ్రమలు (చూ. మత్తయి 24:21,24; ప్రకటన 13)

ఇక్కడ తీవ్రమైన అస్పష్టత నెలకొని ఉంది (చూ. మత్తయి 24:42-51; మార్కు 13:32-36)! ప్రతిరోజు నీ చివరి రోజుగా జీవించు అయితే ముందు ముందు సువార్త పరిచర్యకు ప్రణాళిక వేసికొని సిద్ధపడు!

**నిలకడ మరియు సమతౌల్యత**

వివిధ పాఠశాలల యొక్క ఆధునిక పరలోకశాస్త్రము యొక్క విశ్లేషణలలో అర్ధసత్యాలు ఉన్నాయి. కొన్ని పాఠ్యభాగాలను వారు బాగా వివరించి, విశ్లేస్తున్నారు. అయితే సమస్య అంతా నిలకడ మరియు సమతౌల్యతలో ఉంది. తరచూ పూర్వోహాల నిశ్చాతాలు ఉంటాయి, అవి బైబిలు పరమైన పాఠ్యభాగాలను ఇప్పటికే నిర్ధారించుకొన్న సిద్ధాంత చట్రాలతో నింపుతాయి. ఇది ఒక కుటుంబ ఆల్బమ్ లాంటిది. ఫోటోలు వాస్తవమే కానీ క్రమంగా ఉండవు, ఇప్పటి సందర్భానికి తార్కిక క్రమము అని చెప్పచ్చు. కొన్ని ఫోటోలు ఆల్బమ్ లోనుండి ఊచి వచ్చేసి ఉంటాయి, ఆ తరువాత వచ్చిన కుంటుబ సభ్యులకు వాటిని ఏ వరుసలో ఉంచాలో అర్ధము కాదు. ప్రకటన గ్రంధ విశ్లేషణకు ప్రధానమైంది అసలు గ్రంధకర్త తన ఎన్నుకొన్న సాహిత్య ప్రక్రియలో బయలుపరచిన ఉద్దేశ్యము. చాలామంది విశ్లేషకులు క్రొ.ని. ఇతర సాహిత్య ప్రక్రియల నుండి వారి వాఖ్యాన పరికరాలను మరియు పద్ధతులను తీసికొని ప్రకటన వ్యాఖ్యానం లోనికి వెళ్ళుతుంటారు. వారు సిద్ధాంతపరమైన నిర్మాణలను మరియు ప్రకటన కార్యాలను ఒక ఉదాహరణగా చేయడానికి యేసు మరియు పౌలు బోధలను తీసికొనడానికి బదులు పా.ని. మీద దృష్టి ఉంచుతారు.

ప్రకటన గ్రంథము మీద నా వ్యాఖ్యానాన్ని కొంత భయముతోను, వణకుతోను ప్రారంభిస్తున్నానని ఒప్పుకొంటున్నాను, ప్రక. 22:18-19 లోన ఉన్న శాపాన్ని బట్టి కాదు కానీ, ఈ గ్రంధము యొక్క విశ్లేషణలు దేవుని ప్రజల మధ్యలో ఏర్పరచిన మరియు ఏర్పరస్తూ ఉన్న వివాదాలు దీనికి కారణం. దేవుని బయలుపాటు నా కెంతో ఇష్టము. మనుష్యులందరూ అబద్ధికులైప్పుడు ఇది సత్యమై ఉంది (చూ. రోమా 3:4)! దయయుంచి ఈ వ్యాఖ్యానాన్ని మేధస్సుకు మేతగా తీసికోండి గాని నిర్ణయాత్మకంగా పరిగణించవచ్చు, ఒక దారి గుర్తులగా తీసికొండి గానీ దారి సూచకులుగా తీసికోకండి, "ఒకవేళ అయితే"గా తీసికోండిగాని, "ప్రభువు ఇలా అన్నాడు" అని కాదు. నా సొంత బలహీనతలను, పక్షపాతవైఖిరిని, సిద్ధాంత ప్రక్రియలను ముఖాముఖిగా ఎదర్కొన్నాను. ఇతర విశ్లేషకులను కూడా చూశాను. ప్రజలందరూ వారికి ఏమి కావాలనుకొంటున్నారో దానినే వారు ప్రకటన గ్రంధములో చూస్తున్నారు. సాహిత్యము తనకు తానే నిందించుకొంటున్నది! అయినా, ఇది బైబిలులో ఉద్దేశపూర్వకంగానే ఉంచబడింది. ముగింపు "మాట"గా ఉంచబడిన దీని స్థానము యాదృచ్ఛికం కాదు. ప్రతి తరములోని తన పిల్లలకు దేవుడిచ్చిన సందేశము ఇందులో ఉంది. మనము అర్ధము చేసికోవాలని దేవుడు కోరుకొంటున్నాడు! మనమందరమూ చేతులు కలుపుదాము, క్యాంపులు చేయడానికి కాదు; సత్యాలుగా అనిపించేవి, బహుశా అనేవి, ఉండచ్చు అనే వాటిమీద కాకుండా స్పష్టమైన మరియు ముఖ్యమైన వాటిని ఉద్ఘాటించుదాము. దేవుడు మనకందరికి సహాయము చేస్తాడు!

Copyright © 2014 Bible Lessons International

**45:24 "ఆయనమీద కోపపడినవారందరు సిగ్గుపడుదురు"** ఇది ఒకనాటికి ప్రజలందరూ, వారు యెహోవానందు విశ్వసించిన లేక విశ్వసించకపోయినా ఆయనను ప్రభువుగా గుర్తించెదరు అని తెలియజేస్తున్నది (చూ. ఫిలిప్పీయులకు 2). కొంతమంది దీనికి ముందుగానే

ఆయనను తెలిసుకొని, రక్షింపబడి ఉంటారు అయితే మరికొంతమంది తీర్పు మరియు ఏర్పరచటమునకు కొంత సమయముకు ముందే ఆయనను తెలుసుకొంటారు (చూ. మత్తయి 25:31-46; ప్రక. 11-15).

## చర్చించుకోడానికి ప్రశ్నలు

ఇది ఒక అధ్యయనం చేయడానికి మార్గదర్శకంగా ఉంచబడిన వాఖ్యానం, అనగా దీని అర్ధము బైబిలును విశ్లేషించుకోడానికి నీవే సొంత బాధ్యను వహించవలసి ఉంటుంది. మనలో ప్రతి ఒక్కరు వారి వారికి ఇవ్వబడిన వెలుగులో నడవాలి. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ ఈ వ్యాఖ్యానంలో ప్రధానమైనవి. దీనిని నీవు ఒక వ్యాఖ్యానకుని కొరకు వదులుకొన కూడదు.

ఈ తర్కాణకొరకు ఇవ్వబడిన ప్రశ్నలు ఈ గ్రంధములోని భాగము యొక్క ప్రధాన అంశాలను ద్వారా నీవు ఆలోచించుకొనడానికి సహాయపడడానికి ఇవ్వబడ్డాయి. అవి నిర్ధారకాలు కావు, అవి ఆలోచనను రేకెత్తించడానికి ఉద్దేశింపబడి ఉన్నాయి.

1. యెషయా 45:24-28 వచనాలలో చెప్పబడిన దేవుని లక్షణాలను జాబితాచేయండి. (ఇక్కడ తొమ్మిది సంబంధిత పదాలు ఉన్నాయి)
2. దేవుడు ఎందుకు కోరేషును ఎన్నుకొన్నాడు?
3. "ఎరుగుట" అనే హెబ్రీ పదానికి ఉన్న ప్రాముఖ్యత ఏమిటి?
4. యెషయా 45:6 ఎందుకంత ప్రాముఖ్యమై ఉంది?
5. ఈ వాక్యభాగంలో ఎన్నిసార్లు మరియు విధాలుగా ఏకదేవత్వము యొక్క సిద్ధాంతము ప్రస్తావించబడిందో పట్టిక చేయండి?
6. యెషయా 45:8 చెరనుండి తిరిగి రావడాన్ని సూచిస్తున్నదా లేక మెస్సయు సంబంధించిన రాజ్యాన్ని గురించి సూచిస్తున్నదా? ఎందుకు?
7. యెషయా 45:22 యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
8. యెషయా 45:23 క్రొ.ని. లో ఎలా ఉపయోగింపబడింది మరియు ఈ వాక్యభాగానికి దీని ప్రాముఖ్యత ఏమిటి?

# యెషయా 46

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| బబులోను యొక్క విగ్రహాలు మరియు సత్య దేవుడు | నిర్జీవ విగ్రహాలు మరియు సజీవుడైన దేవుడు | ఇశ్రాయేలును ప్రభువు బలపరచుట | లోకము యొక్క ప్రభువు మరియు బబులోను విగ్రహాలు (45:20-46:13) | బబులోను పతనము |
| 46:1-2 | 46:1-2 | 46:1-2 | 46:1-2 | 46:1-13 |
| (1-2) | (1-2) | (1-2) | (1-2) | (1-13) |
| 46:3-4 | 46:3-4 | 46:3-4 | 46:3-4 | |
| (3-4) | (3-4) | (3-4) | (3-4) | |
| 46:5-7 | 46:5-7 | 46:5-7 | 46:5-7 | |
| (5-7) | (5-7) | (5-7) | (5-7) | |
| 46:8-11 | 46:8-11 | 46:8-11 | 46:8-11 | |
| (8-11) | (8-11) | (8-11) | (8-11) | |
| 46:12-13 | 46:12-13 | 46:12-13 | 46:12-13 | |
| (12-13) | (12-13) | (12-13) | (12-13) | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంత్దృష్టి

A. యెషయా మీద Leupold 147 పేజీలో ఇచ్చిన తన వాఖ్యానం నాకు ఈ కింది వాటిని గుర్తుచేస్తున్నాయి
   1. యెషయా 14 లో బబులోను రాజ్యము తీర్పుకు లోనవుతుంది
   2. యెషయా 46 లో బబులోను విగ్రహాలు తీర్పుకు లోనవుతాయి
   3. యెషయా 47 లో ఒక రాణిగా మానవీకరణ చేయబడిన అన్యదేశము తీర్పుకు లోనవుతుంది

B. బైబిలు నందు బబులోను దేవునికి వేరుగా స్థాపించబడి, నిర్వహింపబడుతున్న మానవ సమాజమునకు సాదృశ్యముగా ఉంది. ఇది వారి సొంత యత్నముతో వారి అవసరాలను తీర్చుకొనే ప్రయత్నము. ప్రకటన 18లో బబులోను ఒక మహా వేశ్యవలె మానవీకరణ చేయబడింది.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 46:1-2**

**1బేలు కూలుచున్నది నెబో క్రుంగుచున్నది**
**వాటి ప్రతిమలు జంతువులమీదను**
**పశువులమీదను మోయబడుచున్నవి**
**2మీ మోతలు సొమ్మసిల్లు పశువులకు భారముగా నున్నవి**
**అవి క్రుంగుచు కూలుచు నుండి ఆ బరువులను విడిపించుకొనలేక**
**తామే చెరలోనికి పోయియున్నవి.**

**46:1 "బేలు"** *Bel* (BDB128, KB 132, "ప్రభువు" కొరకు Akkadian) కనానీయుల *Ba'al* దేవత పేరుకు సరిసమానమైన పేరు. ఇది అకాడియనుల దేవతాగణము ("ప్రభువు" అని పిలువబడే *Enlil*) యొక్క ముఖ్య దేవుణ్ని సూచిస్తున్నది. బబులోను అధికారములోనికి వచ్చిన తరువాత ముఖ్య దేవుత యొక్క పేరు *Marduk* గా మార్చబడింది (BDB 597, చూ. యిర్మియా 50:2).

▣ **"నెబో"** ఈయన *Marduk* యొక్క కుమారుడు (పా.ని. లో ఇక్కడ మాత్రమే పేరు ఉపయోగింపబడింది) మరియు ఈయన నేర్చుకొనుటకు మరియు వ్రాయుటకు దేవుడు (BDB 612). బేలు మరియు నెబో అనే పేర్లు ఆ కాలములో అనేక మంది బబులోనీయులకు పెట్టబడి ఉండేది (నెబుకద్నెజరు [దాని. 1:1]; నెబూజరదాను [యిర్మియా 39:9]; నెబోపెలాజారు [క్రొత్త బబులోను యొక్క మొదటి రాజు, మరియు నెబుకద్నెజరు యొక్క తండ్రి], నెబోనిదసు [బెషాజారు యొక్క తండ్రి, క్రొత్త బబులోను యొక్క చివరి రాజు]; బెల్తెషాజరు [దాని. 1:7]; బెల్షస్సరు [దాని. 5:1]). వీరు ఇద్దరు బబులోనీయుల దేవతాగణంలోని ముఖ్యదేవుళ్ళు.

▣ **"అవి కృంగుచు, కూలుచు"** "కూలడము" (BDB 505, KB 499) అనే పదము మీద పదవిన్యాసము కలదు. ఇది 45:23 వచనానికి సంబంధించినది, బబులోను దేవతలు సృష్టికర్తయైన యెహోవా యెదుట సాగిలపడుతున్నారు.

▣ **"మీ మోతలు సొమ్మసిల్లు పశువులకు భారముగా నున్నవి"** ఇది 1-2 మరియు 3-4 వచనాలలోని "మోతలు" అనే పదము మీద ఉన్న పదవిన్యాసము. మొదట బబులోను విగ్రహాలు పారసీకులు లేక పెద్ద పట్టణాల వీధులలో జరిగే కవాతులను తప్పించుకొనడానికి పశువుల మీద మోయబడేవి. దేవుడు తన పిల్లలను, గర్భములో మరియు తనువాత వారి జీవితాంతము సాదృశ్యంగా మోసుకొని వెళ్ళుతాడు (చూ. 1వ. వచనము). ఇది వినలేని మరియు చేయలేని బబులోను దేవుళ్ళ యొక్క అసమర్థత వర్సెస్ ఇశ్రాయేలు దేవుని యొక్క శ్రద్ధ, అనుగ్రము మరియు కృపాకార్యాలు, వీటితోనే 1-4 వచనాలలో వారు విభేదించుకొన్నారు.

**46:2 "తామే చెరలోనికి పోయియున్నవి"** ఇక్కడ ఈ బబులోనీయుల విగ్రహాలు వారి ప్రజలతోపాటు చెరలోనికి పోతున్నట్లు మానవీకరణ చేయబడ్డాయి.

**NASB (సవరించబడిన) వాక్యము: 46:3-4**

**3 యాకోబు ఇంటివారలారా,**
**ఇశ్రాయేలు ఇంటి వారిలో శేషించినవారలారా,**
**గర్భమున పుట్టినది మొదలుకొని నా చేత భరింపబడిన వారలారా,**
**తల్లి ఒడిలో కూర్చుండినది మొదలుకొని నేను చంక పెట్టుకొనినవారలారా,**
**నా మాట ఆలకించుడి.**
**4 ముదిమి వచ్చువరకు నిన్ను ఎత్తికొనువాడను నేనే**
**తల వెండ్రుకలు నెరయువరకు నిన్ను ఎత్తికొనువాడను నేనే**
**నేనే చేసియున్నాను చంకపెట్టుకొనువాడను నేనే**
**నిన్ను ఎత్తికొనుచు రక్షించువాడను నేనే.**

**46:3 "ఆలకించుడి"** ఇది, 12వ. వచనమువలె ఒక *Qal* ప్రార్థనార్థకము (BDB 1033, KB 1570). 44:1 లోని నోట్ చూడుము.

▣ **"శేషించిన వారలారా"** కింది ప్రత్యేక అంశమును చూడుము.

ప్రత్యేక అంశము: శేషము (BDB 984, KB 1375), మూడు భావాలు SPECIAL TOPIC: THE REMNANT, THREE SENSES

**ప్రత్యేక అంశము: శేషము (BDB 984, KB 1375), మూడు భావాలు**

"ఒక విశ్వాసుల శేషము" అనే పా.ని. భావము పలుమార్లు ప్రవక్తల చెప్పిన సూత్రము (ముఖ్యముగా ఎనిమిదవ శతాబ్ద ప్రవక్తలు మరియు యిర్మీయా). ఇది మూడు భావాలతో ఉపయోగింపబడింది:

1. దేశ బహిష్కరణ తరువాత బ్రతికినవారు (ఉదా. ఎజ్రా 9:8,14-15; నెహె. 1:2-3; యెషయా 10:20-23; 17:4-6; 37:4,31-32; 46:3; యిర్మీయా 23:3; 31:7-8; 42:15,19; 44:12,14,28; మీకా 2:12; 5:7-8; 7:18; హగ్గయి. 1:12-14; 2:2; జకర్యా

8:6,11-12)

2. యెహోవాకు నమ్మకముగా నిలిచిన వారు (ఉదా. యెషయా 4:1-5; 11:11,16; 28:5; యూవేలు 2:32; ఆమోసు 5:14-15)

3. ఎవరైతే పునరుద్ధరణ మరియు పునఃసృష్టిలో పాలుపంచుకొంటారో వారు (ఉదా. ఆమోసు 9:11-15; జకర్యా 8:6)

మార్కు 4:1-20 మరియు మత్తయి 13:1-23 లోని నేలల ఉపమానాలు, యెషయా 6:9-10ని ఉదహరించాయి, ఇది క్రొ.ని. ఈ పదాన్ని ఎలా అర్థము చేసికొన్నది అనుటకు మంచి ఉదాహరణగా ఉంది (అలాగే పౌలు కాలములోని ఇశ్రాయేలుకు ఒక సూచనగా రోమా 9:6ను గమనించుము)

క్రొ.ని. లోని "శేషించిన" అనే పదము క్రీస్తునందు విశ్వసించిన యూదులు (చూ. రోమా 9:27-29) మరియు విశ్వసించిన అన్యులను (చూ. రోమా 9:24-26) లను సూచిస్తున్నది. రెండు గుంపులు కూడా రోమా 9:30-35; 11:11-24,25-32 వచనాలలో చెప్పబడ్డాయి. విశ్వసించిన ఇశ్రాయేలీయులు కేవలం ఒక జాతి మాత్రమే కాదు (అది. రోమా 9:6; 2:18-19), కాని దేవుని యొక్క క్రొత్త విశ్వాస అనుచరులులైన విశ్వాస గుంపు, యేసులో వారు పూర్తి బయలుపాటు. ఇలా చెప్పడం బహుశా ఇశ్రాయేలు జాతిలో శేషించినవారుని గురించిన పా.ని. వాక్యభాగాలను తృణీకరిస్తున్నట్లు కనిపిస్తుంది (అది., యిర్మీయా 31:7-9; మీకా 5:7-8). దయయుంచి నా ప్రత్యేక అంశము: పా.ని. ఒడంబడిక వాగ్ధానాలు చూడడానికి క్రొ.ని. ఒడంబడిక వాగ్ధానాలకు ఎందుకంత తేడాగా ఉన్నాయి? చూడండి. సువార్త ప్రతిదానికి మార్చుతుంది!

Copyright © 2014 Bible Lessons International

▣ **"గర్భమున పుట్టినది మొదలుకొని నా చేత భరింపబడిన వారలారా"** ప్రాధమికంగా ఇది దేవుడు ఒక తల్లి మరియు ఇశ్రాయలు ఒక బిడ్డవలె సూచింపబడి ఉంది. ఏదిఏమైనా, ఇది నిర్గమకాండముతో ప్రారంభమైన ఇశ్రాయేలు జాతి యొక్క పుట్టుకను కూడా సూచిస్తున్నది (చూ. ద్వితీ. 1:31; యెషయా 63:9).

**46:4 "ముదిమి వచ్చువరకు"** దేవుడు ఇశ్రాయేలీయులను సృష్టించడమే కాక వారిని కాపాడుతున్నాడు (అది., వారిని "మోసికొని" లేక "భరించుకొని", చూ. నిర్గ. 19:4; ద్వితీ. 1:31; 32:11).

▣ **"నేనే" ఇది** (అ. అర్థము. నేనునేనే, చూ. NKJV) దేవుడు మారడు అనే భావమై ఉంది (చూ. NJB, చూ. మలాకీ 3:6). ఒడంబడికకు ఇశ్రాయేలీయులు అవిధేయులైనప్పటికి, దేవుడు విశ్వసనీయుడై ఉన్నాడు. ఆయన ఒడంబడిక శ్రద్ధాభక్తిగల దేవుడు. ఆయన నిన్న, నేడు, మరియు నిరంతరము ఒక్కటిగా ఉన్నాడు!

▣ **"నిన్ను ఎత్తికొనుచు రక్షించువాడను నేనే"** ఇది ఇశ్రాయేలు జాతికి ఒక సూచన, కాని ఇది వ్యక్తిగతంగా ప్రతి విశ్వాసిని కూడా సూచిస్తున్నది (ఏకవచన క్రియలు). 4వ. వచనములోని క్రియలను గమనించండి.

1. ఇశ్రాయేలును దేవుడు సృష్టించుకొన్నాడు (*Qal* PERFECT, BDB 793, KB 889)
2. దేవుడు నిరంతరము అనుగ్రహించి, కాపాడుతాడు
   a. నిన్ను భరించును - *Qal* అసంపూర్ణము, BDB 687, KB 741 (రెండుసార్లు)
   b. నిన్నుమోయును - *Qal* అసంపూర్ణము, BDB 669, KB 724 (రెండుసార్లు)
   c. నిన్ను విడిపించును - Qal అసంపూర్ణము, BDB 572, KB 589

**NASB (సవరించబడిన) వాక్యము: 46:5-7**

**5మేము సమానులమని**
**నన్ను ఎవనికి సాటిచేయుదురు?**
**మేము సమానులమని**
**యెవని నాకు పోటిగా చేయుదురు?**
**6దానికి సాగిలపడి నమస్కారము చేయుటకై**
**సంచినుండి బంగారము మెండుగా పోయువారును**
**వెండి తూచువారును దాని దేవతగా నిరూపించవలెనని**
**కంసాలిని కూలికి పిలుతురు.**
**7వారు భుజముమీద దాని నెక్కించుకొందురు**
**దాని మోసికొనిపోయి తగినచోట నిలువబెట్టుదురు**
**ఆ చోటు విడువకుండ అది అక్కడనే నిలుచును**
**ఒకడు దానికి మొఱ్ఱపెట్టినను ఉత్తరము చెప్పదు**
**వాని శ్రమ పోగొట్టి యెవనిని రక్షింపదు.**

**46:5 "మేము సమానులమని నన్ను ఎవనికి సాటిచేయుదురు"** యెహోవాతో ఎవనిని పోల్చలేమని చెప్పడానికి ఇది ఉద్ఘాటన (చూ. 43:11; 44:6,8; 45:6). ఇది యెహోవాకు మరియు అన్యజనుల విగ్రహాలకు మధ్య ఒక పోలిక (చూ. యెషయా 40:18-20; 44:9-20).

సమానత్వమును గమనించండి.

1. నన్ను ఎవనితో మీరు సాటిచేయగలరు - *Piel* అసంపూర్ణము (BDB 197, KB 225)
2. మరియు నన్ను సమానము చేయగలరు - *Hiphil* అసంపూర్ణము (BDB 1000, KB 1436)
3. మరియు నన్ను పోల్చుదురు - *Hiphil* అసంపూర్ణము (BDB 605, KB 647)
4. ఒకటి చేయగలరు - *Qal* అసంపూర్ణము (BDB 197, KB 225)

యెహోవా ఒక ప్రత్యేకమై ఉన్నాడు! ఆయన నిత్యనివాసి, ఏకైకనివాసి, ఒకే సత్యదేవుడు (ప్రత్యేక అంశము: 40:14 లోని ఏకదేవత్వమును చూడుము). అలాగే 40:13 లోని ప్రత్యేక అంశము త్రియేకత్వము యొక్క సిద్ధాంతపరమైన అంశాన్ని చూడండి.

**46:6-7** ఈ రెండు వచనాలు 5వ. వచనములోని ఏకైక సత్యదేవుడు మరియు అన్యుల విగ్రహాలకు మధ్య వైరుధ్యముగా ఉన్నాయి.

1. విగ్రహాలను చేయడానికి ప్రజలు డబ్బు ఇచ్చి, వాటికి మ్రొక్కి, వాటిని పూజిస్తారు (6వ. వచనము)
2. ఆ తరువాత వారు అవి కదలలేవు కనుకు వాటిని వారు అక్కడికి ఇక్కడికి మార్చుతారు; విగ్రహాలు విమోచింపలేవు (7వ. వచనము)

**NASB (సవరించబడిన) వాక్యము: 46:8-11**

**8దీని జ్ఞాపకము చేసికొని ధైర్యముగా నుండుడి**
**అతిక్రమము చేయువారలారా, దీని ఆలోచించుడి**
**9చాల పూర్వమున జరిగినవాటిని జ్ఞాపకము చేసికొనుడి**

**దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు**

**నేను దేవుడను నన్ను పోలినవాడెవడును లేడు.**

**[10]నా ఆలోచన నిలుచుననియు**

**నా చిత్తమంతయు నెర వేర్చుకొనెదననియు, చెప్పుకొనుచు**

**ఆదినుండి నేనే కలుగబోవువాటిని తెలియజేయు చున్నాను.**

**పూర్వకాలమునుండి నేనే యింక జరుగనివాటిని తెలియజేయుచున్నాను.**

**[11]తూర్పునుండి క్రూరపక్షిని రప్పించుచున్నాను**

**దూరదేశమునుండి నేను యోచించిన**

**కార్యమును నెరవేర్చువానిని పిలుచుచున్నాను**

**నేను చెప్పియున్నాను దాని నెరవేర్చెదను ఉద్దేశించియున్నాను సఫలపరచెదను.**

**46:8 "జ్ఞాపకము చేసికొని"** ఈ వచనము మరియు 9వ. వచనము యొక్క మొదటి వరుసలో వరుస ప్రార్ధనార్ధకాలు ఉన్నాయి.

1. జ్ఞాపకము, 8వ. వచనము - *Qal* ప్రార్ధనార్ధకము (BDB 269, KB 269)
2. ధైర్యముగా ఉండుడి, 8వ. వచనము - *Hithpoel* ప్రార్ధనార్ధకము (BDB 84, KB 100)
3. ఆలోచించుడి, 8వ. వచనము - *Hiphil* ప్రార్ధనార్ధకము (BDB 996, KB 1427)
4. జ్ఞాపకము, 9వ. వచనము - #1 లాగానే

ఇందులో 2 చాలా అరుదైన పదము. అరామికు తర్గమ్స్ దీనిని "ధైర్యము తెచ్చుకొనుడి" అని తర్జుమా చేసింది, బహుశా అరామికు మూలపదము నుండి ఇలా తర్జుమా చేసి ఉండచ్చు (చూ. Leupold, పే. 145).

▣ **"అతిక్రమము చేయువారలారా"** ఇప్పటికీ ఇశ్రాయేలీయులలో కొందరికి తన విమోచన కార్యభారాన్ని నిర్వహించే విధానంలో కొంత సందేహము ఉండచ్చు (చూ. 45:9-11, హబక్కూకు గ్రంధము). ఇదే గుంపు 12వ. వచనములో యూదా ప్రజలను "కఠిన హృదయముగలవారు" అని సూచించబడింది.

**46:9 "చాలా పూర్వము జరిగిన వాటిని"** ఇది ఈ కింది వాటిని సూచిస్తున్నది

1. అబ్రహాముతో యెహోవా యొక్క పూర్వపు ఒడంబడిక (చూ. 43:18; 65:17; యిర్మియా. 16:14; 23:7)
2. వారని పుట్టించడానికి యెహోవా యొక్క కార్యాలు (అది., నిర్గమము)
3. భయభక్తులు మరియు ఒడంబడిక ద్వారా విధేయతకు ఇశ్రాయేలీయుల యొక్క పూర్వపు ప్రమాణము (చూ. ద్వితీ. 32:7)
4. భౌష్యత్తును ప్రవచించడము ద్వారా యెహోవా యొక్క ఉనికిని నిరూపించుకొనుట (చూ. 10,11:42:9 వచనాలు)

▣ **"దేవుడను నేనే"** 5వ. వచనమును గమనించండి.

**46:10-11** మరొకసారి, చరిత్ర తన ఆధీనములోనే ఉన్నట్లు యెహోవా భౌష్యత్తు ప్రవచన ఉదాహరణను ఉపయోగించుకొంటున్నాడు. తన ఉద్దేశాలమీద ఉద్ఘాటన 19-11 వచనాలలో తరచుగా ప్రస్తావించబడింది, ఇది చరిత్ర కేవలం యాదృచ్చికం కాదని, అది జరగడానికి దేవుని యొక్క సంకల్పము ఉందని తెలియజేస్తున్నది (అది., లక్ష్యాత్మకవాదానికి సంబంధించినది; చూ. యెషయా 14:24,26; 25:1).

**NASB (సవరించబడిన) వాక్యము: 46:12-13**

> **[12]కఠినహృదయులై నీతికి దూరముగా ఉన్నవారలారా,**
>
> **నా మాట ఆలకించుడి**
>
> **[13]నా నీతిని దగ్గరకు రప్పించియున్నాను**
>
> **అది దూరమున లేదు**
>
> **నా రక్షణ ఆలస్యము చేయలేదు**
>
> **సీయోనులో రక్షణనుండ నియమించుచున్నాను**
>
> **ఇశ్రాయేలునకు నా మహిమను అనుగ్రహించు చున్నాను.**

**46:12-13** దేవుడు అవిశ్వాసులైన ఇశ్రాయేలీయుల మీద కూడా కనికరము కలిగి ఉన్నాడు అని తెలియజేస్తున్న ఈ వాక్యభాగము చాలా ముఖ్యమై ఉంది. ఇది యూదా ప్రజల దేవుని ప్రేమ మరియు కనికరాలకు అర్హులుకారని తెలియజెప్పుతున్నది. వారిలో చాలా మంది ఇంకా కఠినముగా మరియు మెడబిరుసుతో ఉన్నారు (చూ. 48:4), అయితే దేవుడు వారిని బట్టికాక, తాను ఏమై ఉన్నాడో దానిని బట్టి వారికి రక్షణ ఇస్తున్నాడు (చూ. యెహె. 36:22-38). ఇది క్రొత్త ఒడంబడిక నమూన (చూ. యిర్మీయా 31:31-34).

ఇది వాస్తవానికి ఈ కింది విధంగా ఉంది

1. నా ఆలోచన స్థిరపరచబడుతుంది (BDB 420) - BDB 877, KB 1086, *Qal* అసంపూర్ణము
2. నా ఉద్దేశాలన్నిటిని (BDB 481 నిర్మాణము 343), నేను నెరవేర్చెదను - BDB 793 I, KB 889, *Qal* అసంపూర్ణము

యెహోవా తన దైవ ప్రణాళికను పూర్తిచేస్తాడనే అభయము 14-24; 25:1; 40:8; 55:11 లలో కూడా చూడగలము (Millard Erickson, *Christian Theology* (క్రిష్టియన్ థియోలజీ), 2వ. ముద్రణ., 371-390 పేజీలు చూడుము).

10a లో ఉన్న ఈ పదబంధము 41:4; 44:6; 48:12 వచనాలకు సిద్ధాంతపరంగా సమానము. యెహోవా "చాలా" ప్రారంభము నుండి "చాలా" ముగింపు వరకు ఉన్న "ప్రస్తుత దేవుడు" (అది., ఆది మరియు అంతము)!

▣

| | |
|---|---|
| **NASB, JKJV, LXX, Peshitta** | **"నీతి"** |
| **NRSV** | **"విమోచన"** |
| **TEV, JPSOA, REB** | **"విజయము"** |
| **NJB** | **"న్యాయము. . .న్యాయమును కాపాడుట"** |

హెబ్రీ పదము "నీతి" అనే దానికి రెండు సార్లు ఉపయోగిస్తారు (BDB 842). BDB దేవుని యొక్క రక్షణ కొరకు ఇది ఉపయోగించబడింది అని చెపుతున్నది (#6a), యెషయా 45:8; 46:13; 51:6.

హెబ్రీ పదము "రక్షణ" (BDB 448) 13b వచనానికి సమాంతరముగా ఉంది.

▣ **"దూరంగా ఉన్న వారలారా"** దేవుని యొక్క ప్రజల యొక్క ఈ వర్ణన యెహోవా విమోచనకు దగ్గరగా అనేదానికి భిన్నముగా ఉంది ("దగ్గరకు రప్పించియున్నాను", 13b వచనము)

1. కోరేషు II ద్వారా (ఐహికము)
2. మెస్సయ ద్వారా (నిత్యము)

# యెషయా 47

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| బబులోను కొరకు విలాపము | బబులోను యొక్క అవమానము | బబులోను మీద విలాపము | బబులోను మీద తీర్పు | బబులోను కొరకు విలాపము |
| 47:1-7 | 47:1-3 | 47:1-4 | 47:1-3 | 47:1-3 |
| (1-7) | (1-3) | (1-4) | (1-3) | (1-3) |
| | 47:4 | | 47:4 | 47:4-7 |
| | (4) | | (4) | (4-7) |
| | 47:5-7 | 47:5-7 | 47:5-7 | |
| | (5-7) | (5-7) | (5-7) | |
| 47:8-11 | 47:8-9 | 47:8-9 | 47:8-9 | 47:8-15 |
| (8-11) | (8-9) | (8-9) | (8-9) | (8-15) |
| | 47:10-11 | 47:10-13 | 47:10-13 | |
| | (10-11) | (10-13) | (10-13) | |
| 47:12-15 | 47:12-15 | | | |
| (12-15) | (12-15) | | | |
| | | 47:14-15 | 47:14-15 | |
| | | (14-15) | (14-15) | |

## **చదివే చక్రం మూడు** (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఒకవేళ 46వ. అధ్యాయం బబులోనీయుల విగ్రహాల పతనాన్ని గురించి చెప్పుతున్నట్లైతే, 47 వ. అధ్యాయం ప్రవక్తల మరియు యాజకలు సాంప్రదాయలతో పాటు సామ్రాజ్య మొత్తం యొక్క పతనాన్ని గురించి వివరిస్తున్నది (అది., బబులోను పట్టణము).

B. 1-7 వచనాలు బబులోను గురించి తెలుపుతున్న వరుస ప్రార్థనార్థకాలను కలిగి ఉన్నాయి, ఇవి దానిని ఒక వ్యభిచారి/కన్యక వలె వర్ణిస్తున్నాయి.
   1. క్రిందకు దిగి, 1వ. వచనము - *Qal* ప్రార్థనార్థకము (BDB 432, KB 434)
   2. మంటిలో కూర్చొండుము, 1వ. వచనము - *Qal* ప్రార్థనార్థకము (BDB 442, KB 444)
   3. నేల మీద కూర్చుండుము, 1వ. వచనము - #2 లాగానే (1వ. వచనము [రెండుసార్లు], 5, 8 [రెండుసార్లు] లలో ఎన్నసార్లు మనము అనే పదము ఉపయోగింపబడిందో గమనించుము)
   4. తీసికొని, 2వ. వచనము - *Qal* IMPERATIVE (BDB 542, KB 534)
   5. విసరుము, 2వ. వచనము - *Qal* ప్రార్థనార్థకము (BDB 377, KB 374)
   6. నీ ముసుగు పారవేయుము, 2వ. వచనము - *Piel* ప్రార్థనార్థకము (BDB 162, KB 191)
   7. కాలిమీద జీరాడు వస్త్రము తీసివేయుము, 2వ. వచనము - *Qal* ప్రార్థనార్థకము (BDB 362, KB 359)
   8. కాలిమీద బట్ట తీసివేయుము, 2వ. వచనము - *Piel* ప్రార్థనార్థకము (BDB 162, KB 191)
   9. నది దాటుము, 2వ. వచనము - *Qal* ప్రార్థనార్థకము (BDB 716, KB 778)
   10. నీకు కలిగిన యవమానము వెల్లడియగును, 3వ. వచనము – *Niphal* జస్సీవు (BDB 162, KB 191)
   11. మౌనముగా కూర్చుండుము, 5వ. వచనము - #3, 4 లాగానే
   12. చీకటిలోనికి పొమ్ము, 5వ. వచనము - *Qal* ప్రార్థనార్థకము (BDB 97, KB 112)

C. ఈ అధ్యాయం యొక్క ప్రవచన సాహిత్యము ఒక "అంత్యక్రియల" నిర్మాణములో ఉంది. హెబ్రీలో ఇది దాని తాళం/ఛందస్సుకు ప్రత్యేకంగా గుర్తింపబడింది (3,2 తాళం, విలాపవాక్యాల పద్యాల వలె). ఇది ఒక అంత్యక్రియల విలాపముగా ఉంది కాని వ్యంగ్యార్థ భావంతో ఉంది (ఎత్తిపొడుపు పాట).

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 47:1-7**

**[1]కన్యకయైన బబులోనూ, క్రిందికి దిగి మంటిలో కూర్చుండుము**
**కల్దీయుల కుమారీ, సింహాసనము లేకయే నేలమీద కూర్చుండుము**
**నీవు మృదువువనియైనను సుకుమారివనియైనను జనులు ఇకమీదట చెప్పరు.**

[2]తిరుగటిదిమ్మలు తీసికొని పిండి విసరుము
నీ ముసుకు పారవేయుము
కాలిమీద జీరాడు వస్త్రము తీసివేయుము
కాలిమీది బట్ట తీసి నదులు దాటుము.
[3]నీ కోకయు తీసివేయబడును
నీకు కలిగిన యవమానము వెల్లడియగును
నేను ప్రతిదండన చేయుచు నరులను మన్నింపను.
[4]సైన్యములకధిపతియు ఇశ్రాయేలుయొక్క
పరిశుద్ధ దేవుడునగు యెహోవా అని మా విమోచకునికి పేరు.
[5]కల్దీయుల కుమారీ,
మౌనముగా నుండి చీకటిలోనికి పొమ్ము
రాజ్యములకు దొరసానియని యికమీదట జనులు నిన్నుగూర్చి చెప్పరు.
[6]నా జనులమీద కోపపడి నా స్వాస్థ్యము నపవిత్ర పరచి
వారిని నీ చేతికి అప్పగించితిని
నీవు వారియందు కనికరపడక
వృద్ధులమీద నీ కాడి మ్రానును మిక్కిలి బరువుగా మోపితివి.
[7]నేను సర్వదా దొరసానినై యుందునని నీవనుకొని
వీటిని ఆలోచింపకపోతివి
వాటి ఫలమేమవునో మనస్సునకు తెచ్చుకొనకపోతివి.

**47:1 "క్రిందికి దిగి"** హెబ్రీ ప్రవక్తలు వారి దైవిక సందేశాలను అందించడానికి ఉపయోగించే సాహిత్య మాదిరిలలో ఇది ఒకటి.

1. అంత్యక్రియల విషాదము
2. న్యాయస్థాన దృశ్యము
3. వాగ్దాన వ్యాఖ్య

▣ **"కన్యకయైన బబులోనూ"** ఇది కుటుంబ సాదృశ్యాల యొక్క బద్రత మరియు అమూల్యతల యొక్క భాషాంతర జాతీయం. బద్రపరచబడి, కాపాడబడిన ఆమె (క్రొత్తబబులోను సాంమ్రాజ్యము) ఇప్పుడు దుర్బలమై ఉంది.

▣ **"**మంటిలో కూర్చుండుము. . . సింహాసనము లేకయే నేలమీద కూర్చుండుము**"** దీని అసలు భావము "కూర్చునుము" (వచనాలు. 2[రెండుసార్లు],5,8 [నుండుసార్లు]). ఇది దుఃఖాన్ని తెలియజేసే విధానాలలోని ఒక శరీర భంగిమ.

**ప్రత్యేక అంశము: దుఃఖాన్ని ప్రదర్శించడానికి అవలంభించే ఆచారాలు** SPECIAL TOPIC: GRIEVING RITES

**ప్రత్యేక అంశము: దుఃఖాన్ని ప్రదర్శించడానికి అవలంభించే ఆచారాలు**

ఇశ్రాయేలీయులు తమ ప్రియులు ఎవరైనా మరణించినప్పుడు, వ్యక్తిగతముగా పశ్చాత్తాపము పొందినప్పుడు అలాగే సమూహిక నేరాలు జరిగినప్పుడు వివిధ విధాలుగా వారి విచారాన్ని ప్రదర్శించేవారు:

1. పై బట్టను చింపుకొనుట, ఆ.కా. 37:29,34; 44:13; న్యాయా. 11:35; 2 సమూ. 1:11; 3:31; 1 రాజులు 21:27; యోబు 1:20
2. గోనె చుట్టుకొనుట, ఆ.కా. 37:34; 2 సమూ. 3:31; 1 రాజులు 21:27; యిర్మీయా 48:37
3. చెప్పులను విప్పివేయుట, 2 సమూ. 15:30; యెషయా 20:3
4. తలపైన చేతులుంచుట, 2 సమూ. 13:19; యిర్మయా 2:37
5. తలమీద దుమ్మెత్తిపోసుకొనుట, యెహో. 7:6; 1 సమూ. 4:12; నెహెమ్యా 9:1
6. నేలపైన కూర్చొనుట, విలా. 2:10; యెహె. 26:16 (నేలపైన పడుకోవడము, 2 సమూ. 12:16); యెషయా 47:1
7. రొమ్ము బాదుకొనుట, 1 సమూ. 25:1; 2 సమూ. 11:26; నెహెమ్యా 2:7
8. దుఃఖించుట, 1 సమూ. 25:1; 2 సమూ. 11:26
9. శరీరాన్ని కోసుకొనుట, ద్వితీ. 14:1; యిర్మీయా 16:6; 48:37
10. ఉపవాసము, 2 సమూ.1:12; 12:16,21; 1 రా. 21:27; 1 దిన. 10:12; నెహెమ్యా 1:4
11. ప్రలాప వాక్యాలను ప్రలాపించుట, 2 సమూ. 1:17; 3:31; 2 దిన. 35:25
12. గుండు (వెంట్రుకలను పీకుకోవడము లేక గీసుకోవడము), యిర్మీయా. 48:37
13. గడ్డాన్ని పొట్టిగా కత్తిరించుకొనుట, యిర్మయా 48:37
14. తలను లేక ముఖాన్ని కప్పుకొనుట, 2 సమూ. 15:30; 19:4

ఇవి లోపలి భావోద్వేగాలకు బయటికి కనిపించే గుర్తులు.

Copyright © 2014 Bible Lessons International

▣ **"కల్దీయుల"** ఇది "బబులోను" కే సమాంతరము, 43:14 లోని నోట్ చూడుము.

▣ **"నీవు మృదువువనియైనను సుకుమారివనియైనను జనులు ఇకమీదట చెప్పరు"** ఈ రెండు పదాలు (BDB 940 మరియు 772) ద్వితీ. 28:56 లోని విలాసవంత మరియు మితిమీరిన జీవనశైలికి ఉపయోగించబడ్డాయి. ఇది 2-3 వచనాలకు వ్యతిరేకముగా ఉంది, ఇక్కడ ఆమె ఇలా ఉంది

1. ఒక బానిస
2. ఒక వేశ్య

**47:2-3** ఒకరు రాజ్యాలకు రాణిగా ఉండి ఇప్పుడు ఒక బానిసవలె ఉండుటను వివరించాడని చెప్పబడే వరుస పదబంధాలు ఇది (5,7 వచనాలు).

1. ఆమె పిండి విసురుతుంది, 1వ. వచనము
2. ఆమె తన ముసుకును తీసివేస్తుంది, 2వ. వచనము
3. కష్టము చేయడానికి ఆమె తన బట్టలను సిద్ధపరచుకొంటుంది, 2వ. వచనము
4. ఆమె దాటింపబడక నదులను తనకు తానుగా దాటుతుంది (బహిష్కరణలోనికి కావచ్చు), 2వ. వచనము

5. ఆమె అవమానమును విడిచిపెట్టుతుంది, 3వ. వచనము
    a. పాపమునకు ఒక శిక్షవలె, చూ. 20:4)
    b. సరిగా బట్టలులేని మరియు లైంగిక వేధింపుల ఉన్న కేవలం అనేకమంది బానిసలు

**47:3**

| | |
|---|---|
| **NASB** | **"మరియు నేను నరులను విడిచిపెట్టబోను"** |
| **NKJV** | **"నేను నరులతో రాజీపడను"** |
| **NRSV** | **"నేను ఎవరినీ వదిలిపెట్టను"** |
| **TEV** | **"ఎవరూ నన్ను ఆపలేరు"** |
| **NJB** | **"నా మార్గములో ఎవరును నిలబడలేడు"** |
| **JPSOA** | **"ఏ నరుడు కూడా మధ్యవర్తిత్వము నడుపకూడదు"** |
| **REB** | **"ఎవరికి దయ చూపించను"** |

ఇది కొంత గజిబిజిగా ఉన్నప్పటికి ఈ పదము (BDB 803) నకు ప్రార్థనాపూర్వకమైన మధ్యవర్తిత్వముకు సంబంధించిన శబ్దార్థము ఉంది (చూ. 53:12; 59:16; యిర్మీయా 36:25). ఇది బబులోను విషయంలో ఎవడునూ జోక్యం చేసికొనకూడదని లేక ఏ మానవుని ప్రార్థనకు యెహోవా సిద్ధపరచుకొన్న ప్రణాళికను లేక తీర్పును ఆపగల శక్తి లేదు అనే అర్థాన్నిస్తున్నట్లు కనిపిస్తున్నది.

**47:4** ఇది పద్యకావ్య ప్రవాహములోనికి తనంతట తాను మధ్యలో ఇమిడిన గ్రంధకర్త యొక్క ఆశ్చర్యార్థకముగా ఉంది. దేవుడు తనకుతానుగా ఏమైఉన్నాడో కొరకు ప్రవక్త దేవుని స్తుతిస్తున్నట్లు ఇక్కడ అందమైన మూడు దేవుని బిరుదులను చూడగలము. ఈ బిరుదుల ఏవి అంటే

1. విమోచకుడు – దేవుడు ఒక రక్షకుని వలె ఒక ఉద్ఘటన; ఆయన ప్రజలను బానిసత్వము నుండి తిరిగి వెనుకు మూల్యము చెల్లించి రప్పించాడు
2. సైన్యములకధిపతియగు యెహోవా – ఇది ఈ క్రింది వాటిలో దేనినైనా ఒకదాని మీద గురి ఉంచిన ఒక పారసీక బిరుదు
    a. దూతల సమూహాలు, యెషయా 24:21-22
    b. బబులోను యొక్క నక్షత్ర దేవతలు, యెషయా 40:26
3. ఇశ్రాయేలు పరిశుద్ధుడు – తన ప్రజల తరుపును దీనిని కొనసాగించడానికి తీసికొని వస్తున్న దేవునికి ఇవ్వబడిన ఒక బిరుదు

**47:5 "మౌనముగా ఉండి, చీకటిలోనికి పొమ్ము"** ఈ లోకము యొక్క ప్రధాన శక్తి ఇప్పుడు ఒక కాపలావాడుగా మారింది. ఈ వచనము అంధకారములో మౌనముగా ఉండుము అని ఆమెకు చెపుతున్నది (రెండు ప్రార్థనార్థకాలు).

▣ **"రాజ్యములకు దొరసాని"** ఇది క్రొత్తబబులోను తనను తాను మరియు తన బలాన్ని దృష్టించుకొంటున్నదానికి ఒక జాతీయం (చూ. 7వ. వచనము). రాణి ఒక లైంగిక బానిసగా మారింది (చూ. 2-3, 8a వచనాలు). బంధీలకు అది ఏమి చేసిందో దానినే అది ఇప్పుడు అనుభవిస్తున్నది (అది., దేవుని ద్వారా తల్లక్రిందులైంది).

ఈ జాతీయపదం క్రొత్తబబులోనును నెబోనిదను *Marduk* నుండి "పరలోక రాణి" అని పిలువబడే చంద్ర దేవత దగ్గరకు నడిపించిన దానికి సంబంధించి ఉంది. ఆమె *Sin* అని పిలువబడింది (Akkadian or *Nanna* (Summerian).

[ప్రత్యేక అంశము: చంద్రుని పూజించుట SPECIAL TOPIC: MOON WORSHIP]

**ప్రత్యేక అంశము: చంద్రుని పూజించుట**

చంద్రుని ఆరాధించడము *Sumer* (తెలియబడిన మొదటి నాగరికత) నుండి ప్రారంభమైన పురాతన తూర్పు ప్రాంత సమీపములో సర్వదా వ్యాపించిన పురాణము. పురాణ కోణములో ఒక పురుషుడు మరియు స్త్రీ ఇద్దరూ ఉంటారు. మొదట ఈ చంద్ర దేవుడు *Ninlil* అనే ధాన్య దేవతను *Enlil* అనే ఆకాశ దేవుడు బలత్కారము చేయుట వలన జన్మిస్తాడు. *Enlil* చేసిన పనిని బట్టి ఆయనను దేవతగళము నుండి తరిమేసి, పాతాళములోనికి త్రోసివేయబడ్డాడు. అయితే ఎప్పుడైతే *Ninlil* తాను గర్భవతినని తెలిసికొంటుందో, అప్పుడు ఆమె ఆయనతో చేరిపోయింది. పుట్టిన బిడ్డ *Sin* ప్రతిరాత్రి ఆకాశమును ఎక్కడానికి అనుమతించబడ్డాడు.

చంద్ర ఆరాధన దాని వివిధ స్థాయిలను బట్టి రూపించబడింది:

1. క్రొత్త చంద్రుడు – *Asimbabbar*
2. అర్ధచంద్రుడు – *Sin*
3. పౌర్ణమి చంద్రుడు – *Nanaa* (*En-su* నుండి సుమేరియన్ "వెలిగింపబడుట", "జ్ఞాన ప్రభువు")

ప్రముఖంగా వీటి పేర్ల అర్థము "తెలివి ప్రభువు" (అది., *Su'en* Akkadian) లేక "వెలిగింపబడుట" *(Nanaa*, Sumerian). వీరు కల్దీయుల ఉర్ లో ఆరాధించబడేవారు. ఈ పట్టణమే తరచూ ననారు పట్టణముగా పిలువబడింది. పట్టణములో స్థాపించబడిన జిగారాట్స్ లో సంతాన జంటలు (i.e., *En'su* మరియు సహవాసి *Ningal*) ఆరాధించబడ్డారు (పై భాగము చదునుగా ఉండే పిరమిడ్లు). ఈ దంపతులకు మొదటి సంతానము సూర్య దేవుడు (*Shamash*), తురువాత *Ereshkigal* (పాతాళమునకు రాణి) మరియు *Inanna* (పరాలోక/ఆకాశపు రాణి).

ఆచారము ANE అంతటా వ్యాపించింది, అయితే ఆరాధించే ముఖ్యమైన ప్రాంతాలు

1. ఉర్
2. హారాను
3. తేమా
4. కానాను
5. మెక్కా

ప్రధానంగా ఈ పురాణము నక్షత్రమండల ఆరాధన సంతాన సాఫల్యముతో మిశ్రమై ఉంటుంది.

పా.ని. నక్షత్రమండల ఆరాధనను (చూ. ద్వితీ. 4:19; 17:3; 2 రాజులు 21:3,5; 23:5; యిర్మీయా 8:2; 19:13; జఫన్యా 1:5) మరియు సంతానసాఫల్య ఆరాధన (అది., *Ba'al* మరియు *Asherah*, యుగారిట్ పద్యాలు). హెబ్రీయులు, నిజానికి దేశసంచారులు, చంద్ర ఆరాధను వ్యతిరేకించే విషయములో చాలా జాగ్రత్త పడతారు ఎందుకంటే, రాత్రులలో ప్రయాణించే దేశసంచార ప్రజలకు చంద్ర ఆరాధన సర్వసాధారణము, అయితే వ్యవసాయకులకు, స్థిరపడిన వారికి సూర్య ఆరాధన సర్వసాధారణము. చివరకు దేశసంచారకులు స్థిరపడిన తరువాత నక్షత్ర ఆరాధన సమస్యగా మారింది.

Copyright © 2014 Bible Lessons International

**47:6 "నా ప్రజల మీద నేను కోపపడి"** ఇది యూదులు ఎందుకు చెరపడ్డబడ్డారో వివరిస్తున్నది. ప్రాచీన ప్రపంచములో అన్యజనులను వారి దేవుతలు కాపాడుతుండేవి. వాస్తవము ఏమిటంటే, ఇశ్రాయేలీయులు మరియు యూదావారు ఇద్దరూ చెరపట్టబడుట వలన సాఫల్య నెలవంక దేవుళ్ళు ఇశ్రాయేలు దేవడు కన్న బలమైనవిగా చూడబడ్డాయి కాని ఇది వాస్తవము కాదు. దేవుడు తన ప్రజల పాపమును బట్టి వారిని శిక్షించుటకు సాఫల్య నెలవంక దేవుళ్ళను ఉపయోగించుకొన్నాడు (చూ. 42:24).

▣ **"నీవు వారయందు కనికరపడక"** దేవుడు తన ప్రజలను వారికి శిక్షగా అష్షూరు మరియు బబులోనుకు అప్పగించి ఉన్నప్పటికి, వారు చాలా దూరంగా వెళ్ళారు మరియు ఇప్పుడు వారికి కనికరములేనందున వారు శిక్షింపబడబోతున్నారు.

47:7 **"వీటిని ఆలోచింపకపోతివి**

**వాటి ఫలమేమవునో మనస్సునకు తెచ్చుకొనకపోతివి"** రెండు క్రియాపదాలు *Qal* సంపూర్ణాలు, అవి ఒక స్థిరపరచబడిన స్థితిని తెలియజేస్తున్నది.

1. ఆలోచించక పోతివి, అ. అర్థము "మనస్కరించకపోతివి"
2. వారి అంతమును గుర్తుపెట్టుకొనక పోతివి.

8వ. వచనము ఎలా ఆలోచనను కొనసాగించిందో గమనించండి.

**NASB (సవరించబడిన) వాక్యము: 47:8-11**

**8కాబట్టి సుఖాసక్తురాలవై**
**నిర్భయముగా నివసించుచు నేనే ఉన్నాను**
**నేను తప్ప మరి ఎవరును లేరు**
**నేను విధవరాలనై కూర్చుండను**
**పుత్రశోకము నేను చూడనని అనుకొనుచున్నదానా,**
**ఈ మాటను వినుము**
**9ఒక్క దినములోగా ఒక్క నిమిషముననే**
**పుత్ర శోకమును వైధవ్యమును ఈ రెండును నీకు సంభ వించును.**
**నీవు అధికముగా శకునము చూచినను**
**అత్యధికమైన కర్ణపిశాచ తంత్రములను నీవు ఆధార ముగా చేసికొనినను**
**ఆ యపాయములు నీమీదికి సంపూర్తిగా వచ్చును.**
**10నీ చెడుతనమును నీవు ఆధారము చేసికొని**
**యెవడును నన్ను చూడడని అనుకొంటివి నేనున్నాను**
**నేను తప్ప మరి ఎవరును లేరని నీవను కొనునట్లుగా**
**నీ విద్యయు నీ జ్ఞానమును నిన్ను చెరిపివేసెను.**
**11కీడు నీమీదికివచ్చును**
**నీవు మంత్రించి దాని పోగొట్ట జాలవు**
**ఆ కీడు నీమీద పడును**
**దానిని నీవు నివారించలేవు**
**నీకు తెలియని నాశనము నీమీదికి ఆకస్మికముగా వచ్చును.**

**47:8-9 "నిర్భయముగా నివసించుచు. . . ఈ రెండును నీకు సంభ  వించును"** దానియేలు 5 మరియు హెరోదియా నుండి చూస్తే పర్షయా సైన్యము ముందుకు రావడం చూచి బబులోను ప్రజలు నవ్వుకొంటున్నట్లు కనిపిస్తున్నది. ఏది ఏమైనా, పర్షియా సైన్యము యూఫ్రటీసు నది నీళ్ళను దారులను మార్చి ఈ వైభవోపేతమైన నగర గోడల క్రిందకు రప్పించాయి, కాబట్టి ఒక రోజు గోడలు కూలిపోతాయి (చూ. దానియేలు 5). బబులోని ప్రజలు పారసీకులకు *Sin* (*Nanna,* 47:5 లోని ప్రత్యేక అంశము చూడుము) వలె పిలిచారు మరియు కోరేషు వారిని వారి జాతి దేవతలు - *Bel, Marduk*, మరియు *Nebo* దగ్గరకు తిరిగి పంపాడు.

**47:8 "నేనే ఉన్నాను నేను తప్ప మరి ఎవరును లేరు"** ఇది యెహోవాకు ఇచ్చిన స్పష్టమైన సవాలు (చూ. 10వ. వచనము). తన ప్రజలను ఎవరు విడిపిస్తారు? ఎవరు నిజమైన, ఏకైక దేవుడు"

**47:9 "పుత్రశోకము"** యెషయా 13:16,18 వచనాలను గమనింపుము. అది ఇతరులకు ఏమి చేసిందో అదే తనకు జరుగుతుంది!

▣ **"అధికముగా శకునము. . .అత్యధికమైన కర్ణపిశాచ తంత్రములను"** బబులోను ఆచార సాంప్రదాయాల తీవ్రత 9వ. వచనములో ప్రత్యేకించి చెప్పబడి, 11-13 వచనాల వరకు కొనసాగాయి. ఈ ఆచారాలు ద్వితీ. 18:9సగం వచనాలలో ఖండింపబడ్డాయి. ఇన్ని ఇంద్రజాలాలలో సయితము బబులోను తనను తాను కాపాడుకోలేక పోయింది, ఇది మోసపూరిత మరియు బలం లేని ఆచార వ్యవహారాలను తెలియజేస్తున్నది (అది., బలహీనమైన దాని దేవుళ్ళు).

**47:10 "నీ చెడుతనమును నీవు ఆధారము చేసికొని"** Dead Sea Scrolls ఈ "చెడు" ను ఒక "d" ని "r" గా మార్చి దీని అర్థాన్ని "జ్ఞానము"గా చేసింది. ఈ రెండు అర్థాలు కూడా సందర్భానికి సరిపోతాయి.

▣ **"యెవడును నన్ను చూడడు"** ఇది వారు చేస్తున్నది చెడు అని వారికి తెలుసు, వారిని వారు దాచిపెట్టుకోడానికి ప్రయత్నిస్తున్నారని తెలుపుతున్నది (చూ. యెషయా 29:15).

**47:11 "మంత్రము"** దీని అర్థము "లంచము ఇచ్చుట". వారి ఇంద్రజాల మంత్రాలు యెహోవాకు లంచం ఇవ్వలేవు (చూ. 3c వచనము).

▣ **"ప్రాయశ్చిత్తం"** ఇది "మూతవేయుటకు" అనే హెబ్రీ పదము, పా.ని. లో కృపాసన పీఠము మీద రక్తముతో కప్పడానికి ప్రాయశ్చత్తము యొక్క భావముతో ఉపయోగింపబడింది (చూ. లేవీకాండము 16).

**NASB (సవరించబడిన) వాక్యము: 47:12-15**

**[12]నీ బాల్యమునుండి నీవు ప్రయాసపడి అభ్యసించిన నీ  కర్ణపిశాచ తంత్రములను**
**నీ విస్తారమైన శకునములను చూపుటకు నిలువుము**
**ఒకవేళ అవి నీకు ప్రయోజనములగునేమో**
**ఒకవేళ నీవు మనుష్యులను బెదరింతువేమో**
**[13]నీ విస్తారమైన యోచనలవలన నీవు అలసియున్నావు**
**జ్యోతిష్కులు నక్షత్రసూచకులు**

**మాసచర్య చెప్పు వారు**
**నిలువబడి నీమీదికి వచ్చునవి రాకుండ నిన్ను తప్పించి రక్షించుదు రేమో ఆలోచించుము.**
**[14]వారు కొయ్యకాలువలెనైరి అగ్ని వారిని కాల్చివేయు చున్నది**
**జ్వాలయొక్క బలమునుండి తమ్ముతాము తప్పించుకొన లేక యున్నారు**
**అది కాచుకొనుటకు నిప్పుకాదు**
**ఎదుట కూర్చుండి కాచుకొనదగినది కాదు.**
**[15]నీవు ఎవరికొరకు ప్రయాసపడి అలసితివో వారికి ఆలాగే జరుగుచున్నది**
**నీ బాల్యము మొదలుకొని నీతో వ్యాపారము చేయు వారు**
**తమ తమ చోట్లకు వెళ్లిపోవుచున్నారు**
**నిన్ను రక్షించువాడొకడైన నుండడు.**

**47:12 "కీడు నీమీదికివచ్చును"** Leupold దీనికి "నా యొక్క" అని చేర్చింది. వారి చెప్పేవి తనను భయపెటుతున్నాయో లేక తనకు కీడు కలిగిస్తుందో అని వారికి చెప్పడానికి వీలుగా ఇలా చేశారు. ఇదే దీని కున్న అర్థము కావచ్చు. ఇది బహుశా, ఏది ఏమైనా, పారసీకుల సైన్యాన్ని సూచిస్తున్నది (NJB).

**47:13** బబులోను దేవతలు కేవలం మాత్రమే నిస్సాయకుల మరియు అవమానితులు కాదు (చూ. 1-3,5), కాని దాన్ని ప్రవక్తలు మరియు మేధావులు/సౌదెగాండ్రు కూడా (చూ. 14వ. వచనము).

▣

**NASB, NKJV,**
**LXX** **"సలహాదారులు"**
**NRSV, NJB** **"సంప్రదించేవారు"**
**TEV** **"సలహా"**

ఇది 46:10,11 లోని "ఉద్దేశము" అని తర్జుమా చేయబడిన హెబ్రీ పదము (BDB 420) లాంటిదే. ఇది బహుశా యెహోవా ప్రణాళికలు/ఉద్దేశాలకు వ్యతిరేకంగా ఉన్నాయి, అవి బబులోనీయుల మత పెద్దల యొక్క తప్పుడు, బలహీన, ప్రభావితములేని ప్రణాళికలు/ఉద్దేశాల మీదికి రాబోతున్నాయి!

యెహోవాకు "ఆలోచన" చెప్పువాడు ఎవరూ లేదు (చూ. 40:13). ఆయన తన ప్రణాళికలు ఎప్పుడూ పూర్తిచేస్తాడు (చూ. 44:26; 46:10.11).

▣

**NASB, NKJV,**
**TEV, NJB,**
**LXX** **"జోతిష్కులు"**
**NRSV** **"ఆకాశాన్ని గురించి అధ్యయం చేసేవారు"**

**JPSOA** “ఆకాశ పరిశోధకులు”

**Peshitta** “కల్దీయులు”

**Emphasized Bible** “ఆకాశాలను విభజించేవారు”

MT లో *Qal* సంపూర్ణము యొక్క BDB 211, KB 237 (*ketiv*) ఉంది, ఇది అరాబికు మూలపదము నుండి “విభజించుటకు” అనే అర్థాన్ని ఇస్తుండవచ్చు. మెసోరికు పండితులు ఇదే మూలపదము (*qere*) ను *Qal* అసమాపక క్రియగా చదవాలని ప్రతిపాదిస్తున్నది. ఒకవేళ ఇదే ఖచ్చితమైతే అప్పుడు ఇది “ఎవరైతే నక్షత్రాలను తేరి చూస్తారో” (అది., జోతిష్కులు) కు సమానముగా ఉంది.

**47:14 “అది కాచుకొనుటకు నిప్పుకాదు**

**ఎదుట కూర్చుండి కాచుకొనదగినది కాదు”**

అగ్ని ఇక్కడ బబులోను ఆచార సాంప్రదాల మీద ఒక తీర్పు కొరకు ఉపయోగింపబడింది. అగ్నికి ఇంటిలో వంటను వండుకొనుటకు, చలికాచుకొనే ప్రయోజనముంది కాని ఈ అగ్నియే తీర్పు యొక్క అగ్ని కూడా.

**ప్రత్యేక అంశము: అగ్ని (BDB 77, KB 92)** SPECIAL TOPIC: FIRE

**ప్రత్యేక అంశము: అగ్ని (BDB 77, KB 92)**

లేఖనాలలో అగ్నికి ఇటు సానుకూల అటు వ్యతిరేక రెండు అర్థాలు ఉన్నాయి.

A. సానుకూల అర్థాలు
   1. వెచ్చదనమిస్తుంది (చూ. యెషయా 44:15; యోహాను 18:18)
   2. కాంతినిస్తుంది (చూ. యెషయా 50:11; మత్తయి 25:1-13)
   3. వండుతుంది (చూ. నిర్గ. 12:8; యెషయా 44:15-16; యోహాను 21:9)
   4. శుభ్రపరుస్తుంది (చూ. సంఖ్యా. 31:22-23; సామె. 17:3; యెషయా 1:25: 6:6-8; యిర్మియా 6:29; మలాకీ 3:2-3)
   5. పరిశుద్ధత (చూ. ఆ.కా. 15:17; నిర్గ. 3:2; 19:18; యెహెజ్కేలు 1:27; హెబ్రూ. 12:29)
   6. దేవుని యొక్క నాయకత్వము (చూ. నిర్గ. 13:21; సంఖ్యా. 14:14; 1 రాజులు 18:24)
   7. దేవుని యొక్క సాధికారత (అధికారమిచ్చుట) (చూ. అ.కా. 2:3)
   8. దేవుని కాపుదల (చూ. జకర్యా 2:5)

B. వ్యతిరేక అర్థాలు
   1. కాల్చును (చూ. యెహోషువా 6:24; 8:8; 11:11; మత్తయి 22:7)
   2. నాశనము చేయును (చూ. ఆ.కా. 19:24; లేవీ. 10:1-2)
   3. కోపము (చూ. సంఖ్యా. 21:28; యెషయా 10:16; జకర్యా 12:6)
   4. శిక్ష (చూ. ఆ.కా. 38:24; లేవీ. 20:14; 21:9; యెహోషువా 7:15)
   5. మరణాంతర అబద్ధ చిహ్నము (చూ. ప్రకటన 13:13)

C. పాపము పట్ల దేవుని ఉగ్రత అగ్ని సాదృశ్యము ద్వారా తెలుపుబడింది
   1. ఆయన కోపము కాల్చివేస్తుంది (చూ. హోషియా 8:5; జఫెన్యా 3:8)

2. ఆయన అగ్నిని కురిపిస్తాడు (చూ. నెహెమ్యా 1:6)
3. నిత్యాగ్ని (చూ. యిర్మీయా 15:14; 17:4; మత్తయి 25:41; యూదా 7వ. వ)
4. అంత్యాకాల తీర్పు(చూ. మత్తయి 3:10; 5:22; 13:40; యోహాను 15:6; థెస్స. 1:7; 2 పేతురు 3:7-10; ప్రక. 8:7; 16:8; 20:14-15)

D. అగ్ని తరచూ దైవప్రత్యక్షతలో కనిపిస్తుంది

1. ఆది. 15:17
2. నిర్గ. 3:2
3. నిర్గ. 19:18
4. కీర్త. 18:7-15; 29:7
5. యెహె. 1:4,27; 10:2
6. హెబ్రీ. 1:7; 12:29

E. బైబిలులోని చాలా సాదృశ్యాల వలె (పులిసిన పిండి, సింహము) సందర్భాన్ని బట్టి అగ్ని ఒక ఆశీర్వాదముగా కాని లేక ఒక శాపముగాను ఉండగలదు.

Copyright © 2014 Bible Lessons International

### చర్చించుకోడానికి ప్రశ్నలు

ఇది ఒక అధ్యయనం చేయడానికి మార్గదర్శకంగా ఉంచబడిన వాఖ్యానం, అనగా దీని అర్థము బైబిలును విశ్లేషించుకోడానికి నీవే సొంత బాధ్యను వహించవలసి ఉంటుంది. మనలో ప్రతి ఒక్కరు వారి వారికి ఇవ్వబడిన వెలుగులో నడవాలి. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ ఈ వ్యాఖ్యానంలో ప్రధానమైనవి. దీనిని నీవు ఒక వ్యాఖ్యానకుని కొరకు వదులుకొన కూడదు.

ఈ తర్కణకొరకు ఇవ్వబడిన ప్రశ్నలు ఈ గ్రంథములోని భాగము యొక్క ప్రధాన అంశాలను ద్వారా నీవు ఆలోచించుకొనడానికి సహాయపడడానికి ఇవ్వబడ్డాయి. అవి నిర్ధారకాలు కావు, అవి ఆలోచనను రేకెత్తించడానికి ఉద్దేశింపబడి ఉన్నాయి.

1. యెషయా 45:23 మరియు 46:1-12 వచనాల మధ్యనున్న పదవిన్యాసము ఏమిటి?
2. యెషయా 46:1-2 మరియు 46:3-3 వచనాల మధ్యనున్న పదవిన్యాసము ఏమిటి?
3. యెషయా 46 మరియు 47 అధ్యాయాలలో ఏకదేవత్వము ఎన్ని విధాల ఉద్ఘాటించబడిందో పట్టిక చేయండి.
4. 46:8 వచనముతో యెషయా 46:12 వచనానికి ఉన్న సహజభావం ఏమిటి?
5. ఒకడు దేవునికి చరిత్రమీద ఉన్న ఆధిపత్యము మరియు మానవ ఐచ్చిక స్వేచ్ఛను ఎలా సమఖ్యపరచగలడు?
6. ఎందుకు యెషయా 46:12-13 మన విశ్వాసము చేత ప్రాయశ్చిత్తము అనే అంశానికి ముఖ్యమై ఉంది?
7. బబులోను విలావంతము నుండి బానిసత్వాన్ని ఎన్నివిధాల పడిపోయిందో పట్టిక చేయండి.
8. యెషయా 47:9-13 లో ఉన్న సాంప్రదాయ పద్ధతుల యొక్క రకాలను పట్టిక చేయండి.

# యెషయా 48

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఇశ్రాయేలీయల మూర్ఖత్వము | దేవుని మహిమ కొరకు ఇశ్రాయేలు శుద్ధిచేయబడుట | వినుము మరియు చూడుము | దేవుడు భౌష్యత్తుకు ప్రభువై ఉన్నాడు | యెహోవా ముందుగానే అన్ని విషయాలను చెప్పుట |
| 48:1-11 | 48:1-2 | 48:1-2 | 48:1-2 | 48:1-11 |
| (1-11) | (1-2) | (1-2) | (1-2) | (1-11) |
| | 48:3-5 | 48:6-8 | 48:6-8 | |
| | (3-5) | (6-8) | (6-8) | |
| | 48:6-8 | 48:3-5 | 48:3-5 | |
| | (6-8) | (3-5) | (3-5) | |
| | 48:9-11 | 48:9-11 | 48:9-11 | |
| | (9-11) | (9-11) | (9-11) | |
| విమోచన వాగ్ధానము చేయబడుట | ఇశ్రాయేలును విమోచించుటక దేవుని యొక్క ప్రాచీన ప్రణాళిక | | కోరేషు, ప్రభువు ఎన్నుకొన్న నాయకుడు | యెహోవా కోరేషును ఎన్నుకొనుట |
| 48:12-16 | 48:12-13 | 48:12-13 | 48:12-13 | 48:12-15 |
| (12-16) | (12-13) | (12-3) | (12-13) | (12-15) |
| | 48:14-16 | 48:14-16 | 48:14-15 | ఇశ్రాయేలు యొక్క గమ్యము |
| | (14-16) | (14-16) | (14-15) | |
| | | | 48:16 | 48:16-19 |
| | | | (16a) | (16-19) |
| | | | తన ప్రజల కొరకు దేవుని ప్రణాళిక | |
| 48:17-19 | 48:17-19 | 48:17-19 | 48:17 | |
| (17-19) | (17-19) | (17-19) | (17) | |
| | | | 48:18-19 | నిర్గమము యొక్క ముగింపు |
| | | | (18-19) | |
| 48:20-22 | 48:20-21 | 48:20-22 | 48:20-22 | 48:20-22 |
| (20-22) | (20-21) | (20-22) | (20-22) | (20-22) |
| | 48:22 | | | |
| | (22) | | | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. 46 మరియు 47 అధ్యాయాలలో యెహోవా బబులోనును ఉద్దేశించి చెప్పగా, ఇప్పుడు ఆయన తన ప్రజలను, తిరగి వచ్చిన తన ప్రజలు, శేషించిన తన విశ్వాసులతో మాట్లాడుతున్నాడు.

B. ఇశ్రాయేలు సూచించిబడిన వివిధ విధానాలను గమనించండి.
   1. యాకోబు వంశస్థులు, 1వ. వచనము
   2. ఇశ్రాయేలు అను పేరుగలిగిన వారలారా, 1వ. వచనము
   3. యూదా జలములలోనుండి వచ్చినవారు, 1వ. వచనము
   4. యెహోవా నామముతోడని ప్రమాణము చేయువారు, 1వ. వచనము
   5. ఇశ్రాయేలు దేవుని నామమును స్మరించువారు, 1వ. వచనము
   6. నీవు మూర్ఖుడవు, 4వ. వచనము
   7. పుట్టినది మొదలుకొని తిరుగుబాటు చేయువాడు, 8వ. వచనము
   8. యాకోబూ, 12,20 వచనాలు

C. యెహోవాకు ఇవ్వబడిన వివిధ బిరుదులు మరియు వివరణలను గమనించండి
   1. యెహోవా నామము, 1వ. వచనము
   2. ఇశ్రాయేలు దేవుడు, 1,2 వచనాలు
   3. నేనే ఆయనను, 12వ. వచనము

4. నేనే మొదటి వాడను, కడపటివాడను, 12వ. వచనము
5. ప్రభువు (యెహోవా), 14,17,20,22 వచనాలు
6. ప్రభువగు దేవుడు, (*Adon* YHWH), 16
7. విమోచకుడు, 17వ. వచనము
8. పరిశుద్ధుడు, 17వ. వచనము
9. నీ దేవుడైన యెహోవా, 17వ. వచనము

D. క్రీ.ని. లో పెంపొందించబడపోవు యెషయా గ్రంధములోని ఈ భాగంలోని అనేక ప్రాముఖ్యమైన మరియు సిద్ధాంతపరమైన ముఖ్య వచనాలు.

1. 45:23
2. 46:8-11
3. 48:8-11
4. 48:16

E. Leupold ఈ అధ్యాయానికి ""A Sharp Rebuke and a Gracious Challenge" (ఎ షార్ప్ రెబ్యూక్ అండ్ ల గ్రేషియస్ చాలెంజ్" అనే పేరుపెట్టింది (పే. 158). ఈ అస్థిరత తర్పు మరియు కనికరములకు మధ్య ప్రవచనపరమైన సాహిత్యాన్ని సూచిస్తున్నది మరియు ఇది పేరుతో ప్రక్కప్రక్కనే జరిగింది లేక మార్పు జరగలేదు.

**పదము మరియు పదబంధాలు**

**NASB (సవరించబడిన) వాక్యము: 48:1-11**

**[1]యాకోబు వంశస్థులై ఇశ్రాయేలు అను పేరు కలిగినవారలారా,**
**యూదా జలములలోనుండి బయలుదేరి వచ్చినవారై**
**యెహోవా నామముతోడని ప్రమాణము చేయుచు**
**ఇశ్రాయేలు దేవుని నామమును స్మరించుచు**
**నీతిసత్యములను అనుసరింపనివారలారా, ఈ మాట ఆలకించుడి.**
**[2]వారుమేము పరిశుద్ధ పట్టణస్థులమను పేరు పెట్టు కొని**
**ఇశ్రాయేలు దేవుని ఆశ్రయించుదురు**
**సైన్యములకధిపతియగు యెహోవా అని ఆయనకు పేరు.**
**[3]పూర్వకాలమున జరిగిన సంగతులను నేను చాల కాలముక్రిందట తెలియజేసితిని**
**ఆ సమాచారము నా నోటనుండి బయలుదేరెను**
**నేను వాటిని ప్రకటించితిని**
**నేను ఆకస్మికముగా వాటిని చేయగా అవి సంభ వించెను.**
**[4]నీవు మూర్ఖుడవనియు నీ మెడ యినుప నరమనియు**

నీ నుదురు ఇత్తడిదనియు నేనెరిగియుండి
[5]నా విగ్రహము ఈ కార్యములను జరిగించెననియు
నేను చెక్కిన ప్రతిమ నేను పోసిన పోత విగ్రహము దీని నియమించెననియు
నీవు చెప్పకుండునట్లు పూర్వకాలముననే ఆ సమా చారము నీకు తెలియజేసితిని
అది జరుగకమునుపే దానిని నీకు ప్రకటించితిని
[6]నీవు ఆ సంగతి వినియున్నావు
ఇదంతయు ఆలో చించుము
అది నిజమని మీరు ఒప్పుకొనవలెను గదా?
తెలియని మరుగైన క్రొత్తసంగతులు నేనికమీదట నీకు తెలియజేయుచున్నాను
[7]అవి పూర్వకాలమున సృజింపబడినవి కావు
అవి ఇప్పుడు కలుగునవియే.
అవి నాకు తెలిసేయున్నవని నీవు చెప్పకుండునట్లు,
ఈ దినమునకు ముందు నీవు వాటిని వినియుండ లేదు.
[8]అవి నీకు వినబడనే లేదు
నీకు తెలియబడనే లేదు పూర్వమునుండి నీ చెవి తెరువబడనేలేదు
నీవు అపనమ్మకస్థుడవై నీ తల్లి గర్భమున పుట్టినది మొదలుకొని
తిరుగుబాటు చేయువాడవని అని పించుకొంటివని నాకు తెలియును.
[9]నేను నిన్ను నిర్మూలము చేయకుండునట్లు
నా నామ మునుబట్టి నా కోపము మానుకొనుచున్నాను
నా కీర్తి నిమిత్తము నీ విషయములో నన్ను బిగబట్టు కొనుచున్నాను.
[10]నేను నిన్ను పుటమువేసితిని
వెండిని వేసినట్లు కాదు ఇబ్బంది కొలిమిలో నిన్ను పరీక్షించితిని
[11]నా నిమిత్తము నా నిమిత్తమే ఆలాగు చేసెదను
నా నామము అపవిత్రపరచబడనేల?
నా మహిమను మరి ఎవరికిని నేనిచ్చువాడను కాను.

**48:1 "ఆలకించుడి"** ఇది యెషయాలో, అలాగే ద్వితీయోపదేశకాండము, రాజులు, యోబు, కీర్తనలు, ఆమోసులలో ఒక క్రొత్తభాగాన్ని (చూ. 1:2,10; 7:13; 28:22; 36:13; 37:17; 47:18; 46:3,12; 47:8; 48:1,2,14,16; 49:1; 51:1,7; 55:2; 66:5) ప్రారంభించడానికి ఉపయోగించే సహజ ప్రార్థనార్థకపదము (BDB 1033, KB 1570). తన సందేశాన్ని "విని", మరియు దాని ప్రకారము "జీవించాలని" యెహోవా కోరుకొంటున్నాడు. బయలుపాటు ఒక విధేయతను కోరుకొంటున్నది! సత్యము కేవలం మానసికమైనది మాత్రము కాదు, ఇది ఒక జీవనశైలి కూడా!

▣

**NASB, NRSV** **"యూదా జలములలో నుండి"**

**NKJV** **"యూదా జలధారల నుండి"**

**TEV** **"యూదా వంశమునుండి వచ్చిన వారు"**

**NJB** **"యూదా జలముల నుండి ఇవ్వబడిన వారు"**

ఈ వాక్యభాగాన్ని వివరించడానికి మూడు హెబ్రీ పదాలు ఉంచబడ్డాయి

1. "జలములు," ימו (UBS Text Project దీనికి "B" రేటింగ్ ఇచ్చింది
2. "జలధారలు," ימעו (NASB, NRSV, AB)
3. "వంశము," זרעו

ఈ హెబ్రీ పదాలన్ని ఒక గుంపు, తెగ లేక కుటుంబమును బట్టి వచ్చిన వంశాలకు ఒక సాదృశ్యాలుగా ఉపయోగించబడ్డాయి.

వంశాలన్ని కూడా ఈ కింది వాటి పేర్లను కలిగి ఉండడాన్ని గమనించండి

1. యాకోబు
2. ఇశ్రాయేలు
3. యూదా

ఇది చెరనుండి తిరిగి వచ్చిన వారిని తెలియజేస్తున్నాయి (ఎక్కువుగా యూదా అని పిలువబడే దక్షణప్రాంతము నుండి వచ్చిన తెగలు). ఇప్పుడు ఇశ్రాయేలు, ఇంతకు మునుసు క్రీ. పూ. 922 లో చెదిరపోవడానికి ముందు United Monarchy ను సూచించినట్లు, ఇప్పుడు అబ్రహాము వంశానంతటిని సూచిస్తున్నది.

▣ **"ప్రమాణము చేయుచు. . .స్మరించుచు"** ఈ రెండు క్రియలు కూడా ఆరాధన కార్యాలను సూచిస్తున్నాయి.

1. నామమును బట్టి ప్రమాణము (చూ. 19:18; 65:16)
2. స్మరించుచు (అ. అర్థము. జ్ఞాపకము చేసికొనుటకు కారణమైన", *Hiphil*, చూ. 12:4; 26:13; 62:6)

▣

**NASB, NKJV, LXX** ***"అయితే సత్యములో కాని లేక నీతిలోగాని లేని"***

**NRSV** **"సత్యములో లేక యధార్థతలలో లేని"**

**TEV** **"అయితే నీవు ఒక్కమాటకూడా మాట్లాడుటకు వీలులేదు"**

**NJB** **"మంచి విశ్వాసములోకాని లేక యధార్థతలో కాని లేనప్పుకి"**

**JPSOA** **"మంచి విశ్వాసములో మరియు యధార్థలలో ఉండనప్పటికిని"**

**REB** **"అయితే నిజాయితి మరియు యధార్థత లేని"**

అయ్యో, ఇశ్రాయేలు ఆరాధనకు ఎంత ఘోరమైన ఖండింపు! "సత్యము" అనే పదము אמת (BDB 54) గా ఉంది, మరియు దీని అర్థము "విశ్వసనీయత." 42:3 లోని ప్రత్యేక అంశము చూడుము.

రెండవ పదము కొరకు צדקה (BDB 842) గా ఉన్నది, కింద ఉన్న ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: నీతి** SPECIAL TOPIC: RIGHTEOUSNESS

**ప్రత్యేక అంశము: నీతి**

"నీతి" అనేది ఒక బైబిలు విద్యార్థి వ్యక్తిగతంగా విపులముగా తప్పనిసరిగా అధ్యయనము చేయవలసిన కీలక అంశము.

పా.ని.లో దేవుని లక్షణము "న్యాయము" లేక "నీతి" వలె వివరించబడింది (క్రియ, BDB 842, KB 1003; పుంలింగ నామవాచకము, BDB 841, KB 1004; స్త్రీలింగ నామవాచకము, BDB 842, KB 1006) మెసొపొటేమియన్ అనే పదము ఒక నీటి రెల్లు (వెదురు) అనే పదము నుండి వచ్చింది. గోడలు, ప్రహరీగోడలు నిటారుగా ఉన్నాయో లేవో కనుగొనడానికి కట్టడలలో దీనిని ఉపయోగించే వారు. దేవుడు దీనిని తన సొంత లక్షణాన్ని తెలియజేయడానికి దృష్టాంతముగా ఎన్నుకొన్నాడు. ప్రతిదాన్ని అంచనా వేయడానికి ఆయన ఒక కొలమానము (స్కేలు). ఈ అంశము దేవుని నీతిని, అలాగే తీర్పరిగా ఆయనకున్న హక్కును దృవీకరిస్తున్నది.

మానవుడు దేవుని స్వరూపములో సృష్టించబడ్డాడు (చూ. ఆది. 1:26-27; 5:1,3; 9:6). దేవునితో సహవాసము కలిగి ఉండడానికి మానవుడు సృష్టించబడ్డాడు (అది., ఆది. 3:8). దేవుని, మానవుని పరస్పర స్పందనలకు సృష్టి మొత్తము ఒక వేదిక. తన సృష్టిలో ఉన్నతమై ఉన్న మానవాళి తనను ఎరగాలని, ప్రేమించాలని, సేవించాలని, తనలాగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు! మానవాళి విశ్వాస్యత పరీక్షింపబడింది (చూ. ఆదికాండము 3), ఆది దంపతులు ఇందులో ఓడిపోయారు. ఇది దేవునికి మానవునికి మధ్య ఉన్న సంబంధాలను పాడుచేసింది (చూ. రోమా. 5:12-21).

సంబంధాలను మళ్ళీ సరిచేసి, పునరుద్ధరిస్తానని దేవుడు వాగ్ధనము చేశాడు (చూ. ఆ.కా. 3:15; ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నిత్య విమోచన ప్రణాళిక చూడుము). దీనిని ఆయన తన సొంత చిత్తము ద్వారా, తన సొంత కుమారుని ద్వారా చేశాడు. ఏర్పడిన కన్నమును మానవాళి పూడ్చలేక పోయింది (చూ. రోమా. 1:18-3:20; ప్రకటన 5).

పడిపోయిన తరువాత, దేవుడు పునరుద్ధరణ వైపుగా వేసిన మొదటి అడుగు ఒడంబడిక విధానము. ఇది దేవుని ఆహ్వానము, మానవాళి పశ్చాత్తాపము, విశ్వాస్యత, విధేయతతో కూడిన స్పందనల పైన ఇది ఆధారపడింది (చూ. యిర్మీయా 31:31-34; యెహె. 36:22-38). పడిపోయిన కారణాన మానవులకు సరియైన చర్య తీసికొనే సామర్ధ్యము లేకపోయింది (చూ. రోమా. 3:21-31; గలతీయులకు. 3). దేవుడే, తనంతట తాను ఒక అడుగు ముందుకు వేసి విఫలమైన ఒడంబడికను మళ్ళీ కట్టుకోవసి వచ్చింది. ఆయన దీనిని ఈ క్రింది విధంగా నిర్వహించాడు.

1. క్రీస్తు పని ద్వారా మానవాళి నీతిని ప్రకటించడము (అంటే., న్యాయ సంబంధమైన నీతి).
2. క్రీస్తు పని ద్వారా మానవాళి నీతిని ఉచితముగా ఇవ్వడము (అంటే., ఆరోపించిన నీతి).
3. నీతిని కలుగజేయు అంతర్వర్తి అయిన ఆత్మను మానవాళిలోనికి సమకూర్చడము (అంటే., క్రీస్తు సారూప్యము, దేవుని సారూప్యతలోనికి మార్చబడుట).
4. ఏదేను తోట యొక్క సహవాసాన్ని పునరుద్ధరించడము (ఆదికాండము 1-2 ను ప్రకటన 21-22 లో పోల్చిచూడండి)

అయినప్పటికి, దేవునికి ఒడంబడిక కలిగిన స్పందన అవసరము. దేవుని ఆజ్ఞలు (ఉచితముగా ఇచ్చు, అది., రోమీయులకు 5:8; 6:23), సమకూర్పులు, అయితే మానవులు తప్పనిసరిగా ప్రతిస్పందించి, ఈ క్రింది వాటిలో స్పందిస్తూనే ఉండాలి

1. పశ్చాత్తాపము
2. విశ్వాసము
3. విధేయించిన జీవిత శైలి

4. పట్టుదలతో కొనసాగించుట

కాబట్టి నీతి ఒక ఒడంబడిక, దేవునికి తన ఉన్నత సృష్టికి మధ్య ఇచ్చిపుచ్చుకొనే ఒక చర్య. దేవుని లక్షణాల ఆధారముగా, క్రీస్తు కార్యాన్ని బట్టి, ఆత్మ అనుకూలతను బట్టి ప్రతి వ్యక్తి, వ్యక్తిగతముగా నిరంతరము తగిన విధముగా ప్రతిస్పందించాలి. ఈ భావాన్ని "విశ్వాసము ద్వారా ప్రాయశ్చిత్తము" (అది., ఎఫెసీ. 2:8-9) అని పిలుస్తారు. ఇదే భావము సువార్తలలో కూడా ఉంది కాని ఈ షరతులతో చెప్పబడలేదు. ప్రాధమికముగా ఇది పౌలు ద్వారా నిర్వచింపడింది. ఆయన దీనిని గ్రీకు షరతులు కలిగిన ఈ "నీతి" ని దాదాపు 100 సార్లు వివిధ రూపాలలో వాడాడు.

ఒక శిక్షణ పొందిన రబ్బీగా పౌలు *dikaiosunē* పదాన్ని హీబ్రూ విధానములో వాడాడు. ఈ పదము సప్ట్యూజింట్ లో *tsaddiq* గా వాడబడింది కాని గ్రీకు సాహిత్యము నుండి కాదు. గ్రీకు వ్రాతలలోని ఈ పదము దైవత్వానికి, సమాజానికి ఎవరైతే ఉన్నారో వారికి సంబంధించినట్లు ఉంది (అది., నోవహు, యోబు). హీబ్రూ పరముగా ఇది ఎప్పుడూ ఒడంబడిక ఆకృతిగా ఉంది (ప్రత్యేక అంశము: నిబంధన చూడుము). యెహోవా నీతిన్యాయాలు కలిగిన దేవుడు. తన ప్రజలు కూడా తన లక్షణాలలో ప్రతిబింబించాలని ఆయన ఆశిస్తున్నాడు. విమోచింపబడ్డ మానవాళి క్రొత్త సృష్టిగా మారారు (చూ. 2 కొరింథీ. 5:17; గలతీ. 6:15). ఈ క్రొత్తదనము దైవిక క్రొత్త జీవిన శైలిగా ఫలితానిస్తుంది (చూ. మత్తయి 5-7; గలతీ. 5:22-24; యాకోబు; 1 యోహాను). ఇశ్రాయేలు మతరాజ్య వ్యవస్థ కనుక అక్కడ లౌకికమునకు (సామాజిక నమూనా) పవిత్రతకు (దేవుని చిత్తము) మధ్య స్పష్టమైన చిత్రణ లేదు. ఈ వ్యత్యాసము "న్యాయము" (సమాజానికి సంబంధించి ఉన్నట్లు) "నీతి" (మతానికి సంబంధించి ఉన్నట్లు) లాగా ఇంగ్లీషులోనికి గ్రీకు హీబ్రూ పదాలు తర్జుమా చేసినప్పుడు తెలియజేయబడింది.

పడిపోయిన మానవాళి మళ్ళీ దేవునితో సంబంధము పునర్నించుకోవడమే యేసు సువార్త (సువార్తలు). ఇది తండ్రి ప్రేమ, కరుణ, కృప; కుమారుని జీవితము, మరణము, పునరత్థానము; సువార్త వైపుకు వశపరచుకొని, లాగుకొనుట ద్వారా పరిపూర్ణ మవుతుంది. పాప పరిహారము దేవుని ఉచిత కార్యము కాని ఇది తప్పనిసరిగా దైవత్వములో జారీ చేయబడాలి (అగస్టస్ యొక్క సిద్ధాంతము సువార్త యొక్క స్వేచ్ఛ అయిన సంస్కర్త ఉద్ఘటన మీద రోమన్ కాథొలిక్ ఉద్ఘాటన అయిన ప్రేమ, విశ్వాస్యతను బట్టి మారిన జీవితాలను ప్రతిబింబించింది). సంస్కర్తలకు "దేవుని నీతి" అనే పదము ఒక షష్టీవిభక్తి (అంటే., పాపి యైన మానవాళిని దేవునికి అంగీకారము యోగ్యముగా చేసే క్రియలు [సిద్ధాంత పాపపరిహారము], అయితే కాథిలిక్స్ వారికి ఇది షష్టీవిభక్తి, ఇది దేవుని లాగా మారడానికి ఒక విధానము [అభివృద్ధి చెందే అనుభవ పాపపరిహారము]. నిజానికి ఇవి రెండూ యధార్థమే!!)

నా అభిప్రాయము ప్రకారము ఆదికాండము 4 – ప్రకటన 20 వరకు ఏదేను వనములో దేవునితో చెడిపోయిన సంబంధాలను తిరిగి నిర్మించుకొన్న వృత్తాంతమే. బైబిలు దేవుని మానవుని భూసంబంధ పరిస్థితితో (చూ. ఆదికాండము 1-2) ప్రారంభమై, అదే పరిస్థితితో అంతమవుతుంది (చూ. ప్రకటన 21-22). దేవుని సారూప్యము, ఉద్దేశ్యము తిరిగి నిర్మింపబడుతాయి!

పైన ఇవ్వబడిన తర్కణను దస్తావేజు చేయడానికి క్రింద ఎంపిక చేసి ఇవ్వబడిన క్రొ.ని. వాక్య భాగాలు గ్రీకు పదాల సమూహాలను ఉదహరిస్తున్నాయి.

1. దేవుడు నీతిమంతుడు (తరచుగా దేవుడు న్యాయవంతుడుగా సంబంధించబడింది)
    a. రోమీయులకు 3:26

b. 2 థెస్సలోనీయులకు 1:5-6

c. 2 తిమోతి 4:8

d. ప్రకటన 16:5

2. యేసు నీతిమంతుడు

a. అ.కా. 3:14; 7:52; 22:14 (మెస్సయ యొక్క పేరు)

b. మత్తయి 27:19

c. 1 యోహాను 2:1,29; 3:7

3. సృ జించడానికి దేవుని చిత్తము నీతి

a. లేవీయులకు 19:2

b. మత్తయి 5:48 (చూ. 5:17-20)

4. నీతిని సమకూర్చి అందించడమే దేవుని ఉద్దేశ్యము

a. రోమీయులకు 3:21-31

b. రోమీయులకు 4

c. రోమీయులకు 5:6-11

d. గలతీయులకు 3:6-14

5. దేవుని చేత ఇవ్వబడినది

a. రోమీయులకు 3:24; 6:23

b. 1 కొరింథీయులకు 1:30

c. ఎఫెసీయులకు 2:8-9

6. విశ్వాసము ద్వారా అందినది

a. రోమీయులకు 1:17; 3:22,26; 4:3,5,13; 9:30; 10:4,6,10

b. 2 కొరింథీయులకు 5:7, 21

7. కుమారుని క్రియల ద్వారా

a. రోమీయులకు 5:21

b. 2 కొరింథీయులకు 5:21

c. ఫిలిప్పీయులకు 2:6-11

8. తనను అనుసరించే వారు నీతిగా ఉండాలనేది దేవుని చిత్తము

a. మత్తయి 5:3-48; 7:24-27

b. రోమీయులకు 2:13; 5:1-5; 6:1-23

c. ఎఫెసీయులకు 1:4; 2:10

d. 1 తిమోతి 6:11

e. 2 తిమోతి 2:22; 3:16

f. 1 యోహాను 3:7

g. 1 పేతురు 2:24

9. దేవుడు నీతి ద్వారా లోకానికి తీర్పునిస్తాడు

    a. అపోస్తులుల కార్యాలు 17:31

    b. 2 తిమోతి 4:8

నీతి దేవుని లక్షణము, క్రీస్తు ద్వారా పాపులైన మానవాళికి ఉచితముగా ఇవ్వబడింది. ఇది

1. దేవుని యొక్క ఒక నిర్ణయము
2. దేవుని యొక్క బహుమానము
3. క్రీస్తు యొక్క క్రియ
4. జీవించడానికి ఒక జీవితం

అయితే ఇది నీతిగా మారి బలంగా, స్థిరంగా పట్టుదలతో కొనసాగించే విధానము కూడా ఉంది. ఇది ఒకరోజుకు రెండవ రాకడ దగ్గర పూర్తి అవుతుంది. రక్షణ వద్ద దేవునితో సంబంధము పునర్నిర్మాణ మవుతుంది అయితే జీవితమంగా ఇది అభివృద్ధి చెంది మరణములో లేక *Parousia* ముఖాముఖిగా సంధించుకొంటాము!

ఈ తర్కణకు ముగించడానికి ఇక్కడ ఒక మంచి ఉదహరణ ఇవ్వబడింది. ఇది *Dictionary of Paul and His Letters* from IVP (డిక్షనరీ ఆఫ్ పాల్ అండ్ హిస్ లెటర్స్ ఫ్రంమ్ ఐ వి పి) నుండి తీసికొనబడింది.

> "నీతియైన దేవుని సంబంధ కోణములో Calvin, Lutherకంటే ఎక్కువగా ఉద్ఘాటించాడు. Luther యొక్క దృక్పదములో దేవుని నీతిలో దోషము లేదని చెప్పే భావము కనిపిస్తున్నది. Calvin సంభాషణ యొక్క అద్భుత లక్షణము లేక దేవుని నీతిని తెలియచెప్పడమనే విషయాన్ని నొక్కిచెప్పాడు (834 పే).
>
> నా మట్టుకైతే దేవునితో విశ్వాసికున్న సంబంధాలకు మూడు దశలున్నాయి.
>
> 1. సువార్త ఒక వ్యక్తి (తూర్పు సంఘము మరియు Calvin ఉద్ఘాటన)
> 2. సువార్త సత్యము (Augustine మరియు Luther)
> 3. సువార్త ఒక మారిన జీవితము (కాథిలిక్ ఉద్ఘాటన)

అవన్ని సత్యాలే, ఒక ఆరోగ్యమైన, ధారుడ్యమైన, బైబిలు క్రైస్తవత్వానికి తప్పనిసరిగా ఒక్కటిగా కలిసి ఉండాలి. వీటిలో ఏపైనా మరీ ఎక్కువైనా లేక మరీ తగ్గించబడినా సమస్యలు వస్తాయి.

యేసును మనము ఆహ్వానించాలి!

సువార్తను మనము విశ్వసించాలి!

క్రీస్తు సారూప్యమును మనము గట్టిగా వెంబడించాలి!

Copyright © 2014 Bible Lessons International

**48:2** మొదటి రెండు వరుసలు నాకు యిర్మియా 7వ. అధ్యాయంలోని "దేవాలయ ప్రసంగాన్ని" గుర్తుతెస్తున్నది, ఇక్కడ ఇశ్రాయేలీయులు యెహోవాను కాకుండా దేవాలయం మీద నమ్మకముంచారు.

**1.** తమ్మును తాము పరిశుద్ధపట్టణముగా పిలుచుకొన్నారు (BDB 894, KB 1128, *Niphal* సంపూర్ణము, చూ. వ. 1)

**2.** ఆధారపడ్డారు (BDB 701, KB 759, *Niphal* సంపూర్ణము)

వారి ఆరాధన వంశానుగుణంగా మరియు భయభక్తులుగలదిగా చూడడానికి కనిపించింది కాని ఇది అసత్యమై, తప్పుడును ఆధారముచేసికొని ఉండినది.

**48:3** యెహోవా మరొకసారి కాలము మరియు చరిత్ర మీద తనకున్న ఆధీనతను గురించి మాట్లాడుతున్నాడు ("నేను" అనే పదాలు ఎన్న ఉన్నయో గమనించండి). తన ప్రజలకు తన ఉనికి మరియు శక్తిని తెలియపరచడానికి ఆయన భౌష్యాత్తును తెలియజేసే ప్రవచనాలను ఉపయోగిస్తున్నాడు.

**48:4** యెహోవా తన ప్రజలను గురించి ఇలా చెపుతున్నాడు

1. మూర్ఖులు (చూ. యెహె. 2:4; 3:7)
2. మెడ ఇనుప నరము
3. నుదురు ఒక ఇత్తడి

▣ **"ఎరుగుట"** ఈ పదము (BDB 393, KB 390) ఈ అధ్యాయంలో అనేక సార్లు ఉపయోగించబడింది (చూ. 48:4,6,7,8 [రెండుసార్లు]), ఇక్కడ దీనికి "దానిని గురించి జ్ఞానము" అనే అర్థముంది కాని దీని అర్థము "సన్నిహిత సంబంధము" గా ఉంది.

**48:6** మొదటి రెండు వరుసలలోని క్రియాపదాలు ఎలా తర్జుమా చేయాలో అనే ప్రశ్న ఒకటి ఉంది. నాకైతే NJB భాషాంతరము "మీరు దీనిని విన్నారు మరియు చూశారు, అయితే మీరు ఎందుకు ఒప్పుకొనుట లేదు?" అనేది నచ్చింది.

"ఇది" అనే పదము యెహోవా యొక్క ప్రవచనాలను సూచిస్తున్నది (చూ. 5వ. వచనము). యెహోవా తన ఉనికి కేవలం ఇశ్రాయేలు/యూదా వారికి మాత్రమే కాకుండా అన్యజనులందరికి భౌష్యత్తు సంఘటను గురించిన తన జ్ఞానము మరియు ఆధీనతల ద్వారా నిరూపించుకొంటున్నాడు.

**48:8 "వంచపూర్వకమైన"** ఇది వ్యాకరణాపరమైన *Qal* అసంపూర్ణ క్రియ మరియు ఇదే మూలపదమునకు (BDB 93, KB 108) చెందిన ఉపకృతి సంపూర్ణ రూపకాలని తెలియజేస్తున్నది.

▣ **"పుట్టినది మొదలుకొని తిరుగుబాటు చేయువాడని"** ద్వితీ. 9:7 చూడుము. ఐగుప్తునుండి వచ్చిన తరువాత కూడా వారు విగ్రహారాధకులుగా ఉన్నారు (అది., యెహె. 20:8,13; ఆమోసు 5:25-26).

**48:9** అబ్రహాము సంతానముతో యెహోవాకు సమస్యలకు ఇది మంచి సంక్షిప్తము. ఆయన వారిని లోకమంతా తనను ఎరిగి, తన దగ్గరకు వచ్చునట్లు ఉపయోగించుకోవాలలను కొన్నాడు (ఆది. 12:3; 40:15 లోని ప్రత్యేక అంశమును చూడుము). కాని వారు నమ్మకంగా లేరు. ఆయన "పాపముచేయు ఆత్మ మరణిస్తుంది" అని ప్రకటిస్తున్నాడు (అది., ఆది. 2:16,17; యెహె. 18:4,20). ఇప్పుడు దేవుని వాక్యము మరియు దేవుని ఉద్దేశము ఒకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నాయి. మరింత మంచికి ఆయన ఇలా చేయాలని నిర్ణయించుకొన్నాడు (అది., మానవులందరికి రక్షణ, చూ. I సమూ. 12:22; కీర్త. 106:8; యిర్మియా 14:7; యెహె. 20:8-9,14,17). దీనిని బాగా వివరించగల వాక్యభాగము యెహె. 36:22-38! తన గొప్ప సంకల్పము కొరకు యెహోవా ఇశ్రాయేలీయుల కొరకు పనిచేస్తాడు! ఇది కాదా యెషయా 48:11 నొక్కి చెపుతున్నది? యెషయా గ్రంథములోని అద్భుతమైన సందేశము ఇది. 40:15 లోని ప్రత్యేక అంశము చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యము: 48:12-16**

[12]యాకోబూ, నేను పిలిచిన ఇశ్రాయేలూ, నాకు చెవి యొగ్గి వినుము.
నేనే ఆయనను నేను మొదటివాడను కడపటివాడను
[13]నా హస్తము భూమి పునాదివేసెను
నా కుడిచెయ్యి ఆకాశవైశాల్యములను వ్యాపింపజేసెను
నేను వాటిని పిలువగా ఒకటి తప్పకుండ అవన్నియు నిలుచును.
[14]మీరందరు కూడివచ్చి ఆలకించుడి
వాటిలో ఏది యీ సంగతి తెలియజేయును?
యెహోవా ప్రేమించువాడు
ఆయన చిత్తప్రకా రము బబులోనునకు చేయును
అతని బాహుబలము కల్దీయులమీదికి వచ్చును.
[15]నేను, నేనే ఆజ్ఞ ఇచ్చినవాడను,
నేనే అతని పిలిచితిని
నేనే అతనిని రప్పించితిని
అతని మార్గము తేజరిల్లును.
నాయొద్దకు రండి యీ మాట ఆలకించుడి
[16]ఆదినుండి నేను రహస్యముగా మాటలాడినవాడను కాను
అది పుట్టినకాలము మొదలుకొని నేను అక్కడ నున్న వాడను
ఇప్పుడు ప్రభువగు యెహోవాయు ఆయన ఆత్మయు  నన్ను పంపెను

**48:12 "నేనే ఆయనను నేను మొదటివాడను కడపటివాడను"** ఇది యెషయాలో పలుమార్లు వస్తున్న జాతీయం (చూ. 41:4; 44:6) మరియు ఇది ప్రకటన 1:8,17; 22:13 లో యేసు కొరకు ఒక ప్రశస్తి నామమువలె ఉపయోగింపబడింది! ఇది సృష్టికర్తయైన దేవునిని(13వ. వచనము) మరియు నిత్యత్వాన్ని గురించి తెలియజేస్తున్నది. నిత్యత్వము ఒక గతము మరియు ఒక భౌష్యత్తు. యెహోవా ఒక్కడే దేవుడు (40:14 లోని ప్రత్యేక అంశము: ఏకదేవత్వము చూడుము).

**48:14** 1వ. వరుసలోని రెండు ప్రార్థనార్థకాలు 16వ. వచనము 1వ. వరుసలో రెండుసార్లు ఉపయోగించబడ్డాయి.

అలాగే "యెహోవా ఆయనను ప్రేమిస్తున్నాడు" మరియు "ఆయన బాహుబలము" ల మధ్య ఉన్న సమాంతరత్వాన్ని కూడా గమనించండి. ఇశ్రాయేలీయుల తరపున బబులోను మీదికి కోరేషు యెహోవా యొక్క ఆయుధముగా ఉన్నాడు.

**48:15** మొదటి వచనము ("నేను, నేనే, ఆజ్ఞ ఇచ్చినవాడను", BDB 180, KB 210, *Piel* సంపూర్ణము) యెహోవా యొక్క చెప్పబడిన వాక్యమును యొక్క శక్తిని అంగీకరించడానికి ఒక విధానమై ఉంది (చూ. 55:11). ఆయన సంకల్పము భంగపరచబడదు!

**48:16**

| | |
|---|---|
| **NASB** | **"ఇప్పడు దేవుడైన యెహోవాయు మరియు ఆయన ఆత్మయు నన్ను పంపెను"** |
| **NKJV** | **"మరియు ఇప్పుడు దేవుడైన యెహోవాయు మరియు తన ఆత్మ నన్ను పంపెను"** |
| **NRSV** | **"మరియు ఇప్పుడు దేవుడైన యెహోవా తన శక్తినిచ్చి నన్ను పంపెను"** |
| **TEV** | **"ఇప్పుడు సర్వశక్తిమంతుడైన యెహోవా తన శక్తి నాకిచ్చి నన్నుపంపెను"** |
| **NJB** | **"మరియు ఇప్పుడు ప్రభుపైన యెహోవా తన ఆత్మతో నన్ను పంపెను"** |
| **JPSOA** | **"మరియు ఇప్పడు ఆత్మతో నింపి, నన్ను పంపెను"** |
| **LXX** | **"మరియు ఇప్పుడు యెహోవా తన ఆత్మతో నన్నుపంపెను"** |

ఆహా! ఎంతమంది వ్యక్తులు మరియు వారెవరు, ప్రస్తావించబడినవారెవరు? మాట్లాడిన వ్యక్తి ఎవరు? స్పష్టంగా ఒకరైతే యెహోవా. తన ఆత్మ బహుశా ఆది. 1:2; యెషయా 11:2; 42:1; 61:1 లలో చెప్పబడిందే కావచ్చు. అయితే "నేను" ఎవరు?

1. 3వ. వరుస యొక్క "నేను"
2. ప్రవక్త అయిన యెషయా
3. మెస్సయ (లేక సేవకుడు)
4. కోరేషు II (మాట్లాడుతున్నట్లు)

క్రైస్తవులు సుళువుగా ఇందులో ఉన్న త్రియేకత్వమును చూడగలరు (చూ. 40:13 లోని ప్రత్యేక అంశము చూడుము). ఇదే ముగ్గురు వ్యక్తులు 61:1 లో కూడా చెప్పబడ్డారు.

42:1 లోని ప్రత్యేక అంశము: ఆత్మ యొక్క మూర్తిమంతము చూడుము.

### NASB (సవరించబడిన) వాక్యము: 48:17-19

**17నీ విమోచకుడును ఇశ్రాయేలు పరిశుద్ధదేవుడునైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**నీకు ప్రయోజనము కలుగునట్లు నీ దేవుడనైన యెహోవానగు నేనే నీకు ఉపదేశము చేయుదును**
**నీవు నడవవలసిన త్రోవను నిన్ను నడిపించుదును.**
**18నీవు నా ఆజ్ఞలను ఆలకింపవలెనని నేనెంతో కోరు చున్నాను**
**ఆలకించినయెడల నీ క్షేమము నదివలెను**
**నీ నీతి సముద్రతరంగములవలెను ఉండును.**
**19నీ సంతానము ఇసుకవలె విస్తారమగును**
**నీ గర్భఫలము దాని రేణువులవలె విస్తరించును**
**వారి నామము నా సన్నిధినుండి కొట్టివేయబడదు మరువబడదు**

**48:17 "నీ విమోచకుడును ఇశ్రాయేలు పరిశుద్ధదేవుడునైన యెహోవా"** యెషయా యొక్క ఈ వాక్యభాగంలో ఇది పలుమార్లు వస్తున్న పేరు (చూ. 41:14; 43:14; 49:7,26; 54:5,8). కొంత తేడాతో చెప్పబడినప్పటికి, ఇది 49:26 లోని "యెహోవానైన నేనే నీ రక్షకుడననియు యాకోబు బలవంతుడు నీ విమోచకుడనియు" అనే వచనానికి సమాంతరముగా ఉంది. 40:3 లోని ప్రత్యేక అంశము: దైవానికి ఇవ్వబడిన పేర్లు చూడుము.

▣ **"నీకు ప్రయోజనము కలుగునట్లు. . .నీకు ఉపదేశము చేయుదును"** ఈ "లాభము" BDB 418 I, *Hiphil* భావరూపక నిర్మాణము) ప్రయోజనము అనే భావంతో ఉపయోగింపబడింది (చూ. యోబు 21:15; 35:3; యిర్మీయా 12:13; యెషయా 47:12). తరచూ ఇది ఆరాధకులకు విగ్రహాలు ఏమి చేయలేవో దాని కొరకు ఉపయోగింపబడింది (చూ. 44:9,10; 57:12; I సమూ. 12:21; యిర్మీయా 2:8; 7:8,11; 23:32; హబ. 2:18).

▣ **"నీవు నడవవలసిన త్రోవను నిన్ను నడిపించుదును"** ఇది "మంచి దారి" వలె నీతి జీవితము కొరకు చెప్పబడిన భాషాంతర జాతీయ పదము (చూ. కీర్త. 32:8; 119:105). ఇక్కడ ఇది బహుశా చెర నుండి తిరిగి వస్తున్నప్పుడు యెహోవా యొక్క సన్నిధి మరియు కాపుదలను సూచిస్తుండవచ్చు (చూ. 20వ వచనము; 49:9-10).

**48:18-19** ఇది ఒక "అయితే ఏమిటి. . ." అనే వాక్యము, లేవీకాండము 26 మరియు ద్వితీయోపదేశకాండము 27-29 యొక్క ఒడంబడిక ఆశీర్వాదము మరియు శాపాన్ని ప్రతిబింబిస్తున్నది. ఇశ్రాయేలు పాపము చేసి ఘోరమైన ఫలితాలను కోసుకొన్నారు. వారు నీతి మరియు బయలుపాటుకు సృష్టించబడ్డారు అయితే అవిధేయత మరియు విగ్రహారాధన వారిని అంధకారము మరియు అస్తవ్యస్థతలోనికి నడిపించింది.

**NASB (సవరించబడిన) వాక్యము: 48:20-22**

**[20]బబులోనునుండి బయలువెళ్లుడి కల్దీయుల దేశములోనుండి పారిపోవుడి**
**యెహోవా తన సేవకుడైన యాకోబును విమోచించె నను సంగతి ఉత్సాహధ్వనితో తెలియజేయుడి**
**భూదిగంతములవరకు అది వినబడునట్లు దాని ప్రక టించుడి.**
**[21]ఎడారి స్థలములలో ఆయన వారిని నడిపించెను**
**వారు దప్పిగొనలేదు**
**రాతికొండలోనుండి వారికొరకు ఆయన నీళ్లు ఉబుక జేసెను**
**ఆయన కొండను చీల్చగా నీళ్లు ప్రవాహముగా బయలుదేరెను.**
**[22]దుష్టులకు నెమ్మదియుండదని యెహోవా సెలవిచ్చు చున్నాడు.**

**48:20** బహిష్కరణ నుండి తిరిగి వస్తున్న యూదా వారికి ఇవ్వబడిన వరుస ఆదేశాలు ఇవి.

1. బబులోను నుండి బయలువెళ్ళుడి - *Qal* ప్రార్థనార్థకము (BDB 422, KB 425)
2. కల్దీయుల దేశమునుండి పారిపోవుడి - *Qal* ప్రార్థనార్థకము (BDB 137, KB 156)
3. ఉత్సాహధ్వనితో తెలియజేయుడి - *Hiphil* ప్రార్థానార్థకము (BDB 616, KB 665)
4. దీనిని ప్రకటించుడి - *Hiphil* ప్రార్థానార్థకము (BDB 1033, KB 1570)
5. భూదిగంతములవరకు అది వినబడునట్లు - *Hiphil* ప్రార్థనార్థకము (BDB 422, KB 425)
6. . . .తెలియజేయుడి - *Qal* ప్రార్థనార్థకము (BDB 55, KB 65)

యెహోవా తన ప్రజలకు బహిష్కరణను విడిచి స్వస్థలమునకు వెళ్ళుడి అని ప్రకటిస్తున్నాడు. లోకానికి ఆయన తన ఉద్దేశాన్ని చెపుతున్నాడు (చూ. 62:11; Jer. 31:10; 50:2), మరియు ఆయన దానిని నెరవేర్చాడు కూడా! ఆయనను లోకము ఎరుగునట్లు దీనిని లోకము తెలిసికోవాలని ఆయన కోరుకొన్నాడు (చూ. 2:2-4; 42:6; 45:22-23; 51:4-5; 60:1,3; అ.కా. 13:46-49)!

**48:21** అష్షూరీయులు మరియు బబులోనీయుల దగ్గర నుండి తిరిగి రావడం ఒక క్రొత్త నిర్గమము మరియు అరణ్యసంచారము వలె చూడబడింది. వారి అవసరాలను యెహఓవా తీర్చుతాడు. నిర్గమములో ఇశ్రాయేలీయులకు ఉన్నట్టు యెహోవా వారికి తోడుగా ఉంటాడు.

**48:22** ఇది అవిశ్వాసులకు మరియు విగ్రహారాధకులను గురించిన సంక్షిప్త వార్త (చూ. 57:21; 59:8). యెహోవా లేని ఏ దారి అయినా నాశనము మరియు పాడైపోయిన దారిగా ఉంది. పా.ని. లో ఈ నిర్ణయ విధానము "రెండు దారులు" వలె చెప్పబడింది (చూ. ద్వితీ. 30:15; సామె 4:10-19; యిర్మియా 21:8; మత్తయి 7:13-14).

# యెషయా 49

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| రక్షణ భూదిగంతముల వరకు చేరింది | సేవకుడు, అన్యులకు వెలుగు | రెండవ సేవక కీర్తన | ఇశ్రాయేలు, అన్యులకు వెలుగు | సేవకుని యొక్క రెండవ కీర్తన |
| 49:1-4 | 49:1-2 | 49:1-4 | 49:1-3 | 49:1-7 |
| (1-4) | (1-2) | (1-4) | (1-3) | (1-7) |
| | 49:3-4 | | | |
| | (3-4) | | | |
| | | | 49:4-5 | |
| | | | (4-5) | |
| 49:5-7 | 49:5-6 | 49:5-6 | | |
| (5-7) | (5-6) | (5-6) | | |
| | | తిరగిరావడం మరియు పునరుద్ధరణ | 49:6 | |
| | | | (6) | |
| | 49:7 | 49:7 | 49:7a | |
| | (7) | (7) | (7a) | |
| | | | 49:7b | |
| | | | (7b) | |
| | | | యెరూషలేము యొక్క పునర్నిర్మాణము | ఇంటికి ఆనందముతో తిరగిరావడం |
| 49:8-13 | 49:8-9a | 49:8-12 | 49:8-10 | 49:8-12 |
| (8-13) | (8-9a) | (8-12) | (8-10) | (8-12) |
| | 49:9b-12 | | | |
| | (9b-12) | | | |
| | | | 49:11-16 | |
| | | | (11-16) | |
| | 49:13 | 49:13 | | 49:13-17 |
| | (13) | (13) | | (13-17) |
| సీయోనుకు ప్రమాణాలు | దేవుడు సీయోనును జ్ఞాపకము చేసికొంటాడు | | | |
| 49:14-21 | 49:14-18 | 49:14-18 | | |
| (14-21) | (14-18) | (14-18) | | |
| | | | 49:17-18 | |
| | | | (17-18) | |
| | | | | 49:18-22 |
| | | | | (18-22) |
| | 49:19-21 | 49:19-21 | 49:19-21 | |

| | | | | |
|---|---|---|---|---|
| | (19-21) | (19-21) | (19-21) | |
| 49:22-23 | 49:22-23 | 49:22-23 | 49:22-23 | |
| (22-23) | (22-23) | (22-23) | (22-23) | |
| | | | | 49:23-26 |
| | | | | (23-26) |
| 49:24-26 | 49:24 | 49:24-26 | 49:24 | |
| (24-26) | (24) | (24-26) | (24) | |
| | 49:25-26 | | 49:25-26 | |
| | (25-26) | | (25-26) | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతృష్టి

A. యెషయా 40-66 సాహిత్య భాగము తన "సేవకుడు" యొక్క కార్యాలను బట్టి తన ప్రజలకు దేవుని యొక్క పునరుద్ధరణ మీద గురి ఉంచాయి (చూ. 49-57 అధ్యాయాలు).

B. ఈ వాక్యభాగము రెండువ సేవక గీతము వలె పిలువబడింది. 42, A కు పరిచయములోని గీతాలు/పద్యముల యొక్క పూర్తి జాబితాను చూడండి.

C. ఈ అధ్యాయము అనేక ముఖ్యమైన సత్యాలను కలిగి ఉంది.

1. దేవుడు ఒక ప్రత్యేకమైన రక్షకుడు/సేవకుడను సిద్ధం చేశాడు
2. ఈ ప్రత్యేక సేవకుడు జనులందరిని దేవుని యొద్దకు తీసికొని వస్తాడు
3. దేవుడు తన సేవక జాతి, ఇశ్రాయేలును మరచిపోలేదు

D. 40 మరియు 49 అధ్యాయాల మధ్యన ఉన్న సమాంతర మరియు ఊహాజనితమైన సిద్ధాంతాలను గమనించండి.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 49:1-4**

**1ద్వీపములారా, నా మాట వినుడి, దూరముననున్న జనములారా, ఆలకించుడి,**
**నేను గర్భమున పుట్టగానే యెహోవా నన్ను పిలిచెను**
**తల్లి నన్ను ఒడిలో పెట్టుకొనినది మొదలుకొని**
**ఆయన నా నామము జ్ఞాపకము చేసికొనెను.**
**2నా నోరు వాడిగల ఖడ్గముగా ఆయన చేసియున్నాడు**
**తన చేతి నీడలో నన్ను దాచియున్నాడు**
**నన్ను మెరుగుపెట్టిన అంబుగా చేసి**
**తన అంబులపొదిలో మూసిపెట్టియున్నాడు.**
**3ఇశ్రాయేలూ, నీవు నా సేవకుడవు**
**నీలో నన్ను మహిమపరచుకొనెదను అని ఆయన నాతో చెప్పెను.**
**4అయిననువ్యర్థముగా నేను కష్టపడితిని**
**ఫలమేమియు లేకుండ నా బలమును వృథాగా వ్యయపరచి యున్నాననుకొంటిని**
**నాకు న్యాయకర్త యెహోవాయే,**
**నా బహుమానము నా దేవునియొద్దనే యున్నది.**

**49:1 "వినుడి"** 48:1 యొక్క పరచయ ప్రార్థనార్థము మీద ఉన్న పూర్తి నోట్ చూడుము.

ఈ క్రొత్త సాహిత్య భాగాన్ని పరిచయం చేస్తూ ఇక్కడ రెండు ప్రార్థనార్థకాలు ఉన్నాయి.

1. వినుము - *Qal* ప్రార్థనార్థకము (BDB 1033, KB 1570)
2. ఆలకించుము - *Hiphil* ప్రార్థనార్థకము (BDB 904, KB 1151)

విని, అర్థముచేసికొని, దాని ప్రకారం ప్రవర్తించాలనేది దేవుడు తనను తాను మరియు తన ఉద్దేశాలను బయలుపరచుకోవడములోని ఉద్దేశమై ఉంది!

▣ **"ద్వీపములారా. . .దూరమునునన జనములారా"** ఈ సమాంతర వచనాలు "సేవకుని యొక్క" విశ్వవ్యాప్తక కార్యాభారాన్ని తెలియచేస్తున్నాయి (చూ. 42:7). దేవుని యొక్క ప్రేమ

1. అబ్రహాయు యొక్క వంశముతో చేసిన వాగ్దానాన్ని ఇది గుర్తుచేస్తున్నది (చూ. 5-6b వచనాలు)
2. మానవులందరికి ఇచ్చిన వాగ్దానాన్ని ఇది గుర్తుచేస్తున్నది, ఆది. 3:15; 12:3 (చూ. 6c వచనము)

యెహోవా యొక్క సందేశములో ద్వంద్వ కోణాలు ఉన్నాయి

1. కోరేషు పాలనలో యూదా బహిష్కృతులు తిరిగి వచ్చుట
2. సేవకుడు/మెస్సయ వలన అన్యజనులు తిరిగి వచ్చుట

యెషయాలో ఎప్పుడూ వర్తమానము (అష్షూరు) మీద; సమీప భౌష్యత్తు (బబులోను, పర్షియా) మీద, దూర భౌష్యత్తు (సువార్త యుగము) మీద ఒక దృష్టి ఉంచబడింది. ఇశ్రాయేలు యెడల దేవునికి ఈ కింది ఆశలు ఉన్నాయి

1. నీతి
2. అన్యజనులకు బయలుపాటు

కాని అవి ఎన్నడూ నెరవేరలేదు. సువార్త యొక్క కార్యము (40:15 లోని ప్రత్యేక అంశము చూడుము) క్రొ.ని. దేవుని ప్రజలకు మార్చ చేయబడింది (చూ. మత్తయి 28:18-20; లూకా 24:46-47; అ.కా. 1:8).

▣ **"నేను గర్భమున పుట్టగానే యెహోవా నన్ను పిలిచెను"** NASB సర్వనామాలను వ్యక్తిగత సేవకుడు మెస్సయను సూచించడానికి పెద్ద అక్షరాలతో వ్రాసింది. దేవుని యొక్క ఈ ప్రత్యేక పిలుపు సేవకుని యొక్క ప్రసూతి పూర్వపు పిలుపును తెలియజేస్తున్నది (యిర్మియా లాగా, చూ. యిర్మియా 1:5). ఇక్కడ ఈ "సేవకుడు" వాక్యభాగాలలో వ్యక్తిగత మరియు సమూహిక సేవకుని అంశాల మధ్య స్పష్టమైన ఉద్రిక్తత నెలకొని ఉంది. 41:19; 42:19; 43:3 వచనాలను బట్టి ఇది సామూహిక ఇశ్రాయేలుకు సంబంధించినది అని స్పష్టమవుతున్నది. ఏది ఏమైనా, 49 అధ్యాయం యొక్క ఏకవచన సర్వనామాల యొక్క వ్యక్తిగత గురి మరియు 52:13-53:12 లోని వ్యక్తిగతము యొక్క కార్యము ఈ వాక్యభాగము ద్వంద్వ గురులు కలిగి ఉందని తెలుపుతున్నాయి. ఈ ద్వంద్వ గురి 42వ. అద్యాయంలో కూడా చూడగలము. 1-4 వచనాలు మెస్సయకు సంబంధించి ఉండగా, 19-21 వచనాలు స్పష్టంగా సమూహిక ఇశ్రాయేలుకు సంబంధించి ఉన్నాయి. ఇశ్రాయేలీయులు లోకాని దేవుని యొద్దకు తీసికొని రావడానికి యాజకరాజ్యముగా పిలువబడ్డారు, ఆది. 12:1-3; నిర్గ. 19:4-6. వారు ఆ విషయంలో తప్పిపోయారు ఎందుకంటే వారు ఒడంబడికను అనుసరించలేదు, అనుసరించలేకపోయారు. దేవుడు తన విశ్వవ్యాప్తక విమోచన ప్రణాళికను తన విశ్వాసనీయమైన ఇశ్రాయేలీయుడు-యేసు ద్వారా పూర్తిచేశాడు! 49:6 లో ఉన్న ఇదే వ్యక్తిగత మరియు సమూహికాల మధ్య ఉన్న ఒత్తిడిని లూకా 2:32 లో యేసు పరిచర్య కొరకు మరియు అ.కా. 13:46-49 పౌలు మరియు బర్నబాల యొక్క పరిచర్యలను సూచనగా ఉంది.

▣ **"తల్లి తన ఒడిలో పెట్టుకొనినది మొదలుకొని"** "ఒడి" అనే పదానికి అసలు అర్థము "లోపలి భాగాలు" (BDB 588). ఇది శిశువు యొక్క సృష్టి మరియు అభివృద్ధిని గురించి మాట్లాడుతున్నది (చూ. కీర్త. 139:13). ఇదే పదము 48:19 లో "వంశము" నకు ఉపయోగించబడింది (అలాగే ఆది. 15:4 యొక్క నోట్ కూడా చూడుము).

▣ **"ఆయన నాకు పేరుపెట్టెను"** సేవకుడు పెట్టక మునుపే ఆయనకు యెహోవా పేరుపెట్టి, పిలిచాడు. ఆయన దేవుని యొక్క ప్రత్యేక ప్రతినిధి.

ఇది 43:1 లో ఇశ్రాయేలు జాతి కొరకు యెహోవా చేసినదానికి సమానముగా ఉంది. ఇది సేవకునికి సంబంధించిన సమూహిక మరియు వ్యక్తిగత ఊహాభావము యొక్క నిజమైన మరియు కొనసాగుతన్న ధారావాహికముగా ఉంది!

**49:2 "నా నోరు వాడిగల ఖడ్గముగా ఆయన చేసియున్నాడు"** ఇది ఒక శక్తివంతమైన వక్తను గురించి చెప్పడానికి ఒక సాదృశ్యము మరియు ఇక్కడ మరియు ఎఫెసీ. 6:17; హెబ్రీ. 4:12 లో ఇది బయలుపాటును గురించి మాట్లాడుతున్నది. ఇది యెషయా 11:4; ప్రకటన 1:16; 2:12-16; 19:15,21 వచనాలలో మహిమాన్వితుడైన క్రీస్తును ఒక న్యాయాధిపతి వలె వివరించడానికి ఉపయోగింపబడింది.

▣ **"తన చేతి నీడలో"** ఈ వచనానికి సరైన సమయము వచ్చువరకు కాపుదల మరియు దాచిపెట్టుట (చూ. 51:16) అనే రెండు సాదృశ్యాలు ఉన్నాయి (చూ. 51:16). సేవకుని యొక్క కార్యభారము ప్రత్యేకించబడింది మరియు ఖచ్చితమైనదిగా ఉంది. ఈ ఆలోచన పలుమార్లు వస్తున్న "కాలము సంపూర్ణమైనప్పుడు" అనే క్రొ.ని. వచనమును సూచిస్తున్నది (చూ. మార్కు1:15; గలతీ. 4:4; ఎఫెసీ. 1:10; 1 తిమోతి 2:6; తీతు 1:3).

**40:3-4** సేవకుడు ఒక సమూహిక ఇశ్రాయేలు అనేది ఈ వచనాల యొక్క గురి, కాని సమూహిక సేవకుడు ఈ ఇవ్వబడిన కార్యభార విషయములో తప్పిపోయాడు! ఇశ్రాయేలు లోక విమోచన కొరకు దేవుని యొక్క ఎన్నుకొనబడిన పరికరము, 6c,d వచనము, కాని ఇప్పుడు తానే విమోచింపబడవలసి ఉంది (చూ. 5-6a,b; 53:8d).

**49:4** ఈ వచనాలు ఇశ్రాయేలు అపజయానికి లేక మెస్సయ యొక్క శ్రమలకు సంబంధించినవా అనే సందర్భానుచిత ప్రశ్న ఒకటి ఉంది. క్రియలన్నీ సంపూర్ణాలు. అస్పష్టత బహుశా బుద్ధిపూర్వకమైనది కావచ్చు!

4వ. వచనము యొక్క ముగింపు మూడు వరుసలు దేవుని యొక్క న్యాయము మరియు బహూకరుణలో ఒక అంతిమ నమ్మకాన్ని తెలియజేస్తున్నది (చూ. 5c వచనము).

▣ **"నా బహుమానము నా దేవునియొద్దనే యున్నది"** ఇది 53:10-11 వచనాన్ని కలుపుకొంటున్నదని నేను భావిస్తున్నాను. బహుమానము ప్రాపంచిక పరిమాణ మీద ఉన్న ఒక విమోచనగా ఉండబోతుంది!

**NASB (సవరించబడిన) వాక్యము: 49:5-7**

**5యెహోవా దృష్టికి నేను ఘనుడనైతిని**
**నా దేవుడు నాకు బలమాయెను**
**కాగా తనకు సేవకుడనైయుండి తన యొద్దకు యాకోబును తిరిగి రప్పించుటకు**
**ఇశ్రాయేలు ఆయనయొద్దకు సమకూర్చబడుటకు**
**నన్ను గర్భమున పుట్టించిన యెహోవా ఈలాగు సెల విచ్చుచున్నాడు**
**6నీవు యాకోబు గోత్రపువారిని ఉద్ధరించునట్లును**
**ఇశ్రాయేలులో తప్పింపబడినవారిని రప్పించునట్లును**
**నా సేవకుడవై యుండుట ఎంతో స్వల్పవిషయము;**
**భూదిగంతములవరకు నీవు నేను కలుగజేయు రక్షణకు సాధనమగుటకై**

**అన్యజనులకు వెలుగై యుండునట్లు నిన్ను నియమించి యున్నాను.**
**[7]ఇశ్రాయేలు విమోచకుడును పరిశుద్ధ దేవుడునగు యెహోవా**
**మనుష్యులచేత నిరాకరింపబడినవాడును**
**జనులకు అసహ్యుడును నిర్దయాత్ముల సేవకుడునగు వానితో ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**యెహోవా నమ్మకమైనవాడనియు**
**ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నిన్ను ఏర్పరచుకొనె ననియు**
**రాజులు గ్రహించి లేచెదరు అధికారులు నీకు నమస్కారము చేసెదరు.**

**49:5 "తన యొద్దకు యాకోబును తిరిగి రప్పించుటకు"** ఈ వచనము మరియు 6b సేవకుడు ఇశ్రాయేలును పునర్నిర్మించాలి అని తెలుపుతున్నాయి కనుక సేవకుడు ఇశ్రాయేలు కాదు.

▣ **"(యెహోవా దృష్టికి నేను ఘనుడనైతిని**
**నా దేవుడు నాకు బలమాయెను)"** ఇది సేవకుని యొక్క విశ్లేషణ. ఇది బహుశా నిరుత్సాహము మరియు శత్రుత్వాల మధ్యలో ఉన్న సేవకునికి యొక్క ప్రోత్సాహమునకు ఒక విధానము కావచ్చు. ఆయన తన పరిచర్యకాలములో వ్యతరేకతను ఎదుర్కొనబోతున్నాడు (చూ. 53:1-12).

**49:6 "ఇశ్రాయేలు ఆయనయొద్దకు సమకూర్చబడుట"** ఈ వచనము బయలుపాటు యొక్క ఎన్నుకొనబడిన ప్రజలు, ఎన్నుకొనబడిన పరికరములైన శేషించిన విశ్వాసులను సూచిస్తున్నది (46:3 లోని ప్రత్యేక అంశము చూడుము). పునరుద్ధరించబడిన విశ్వాస ఇశ్రాయేలును జకర్యా 12:10 మరియు రోమీయులకు 9-11 లలో చూడగలము (ఈ గ్రంధము యొక్క ఉచిత వ్యాఖ్యానము కొరకు www.freebiblecommentary.org) చూడండి.

▣ **"భూదిగంతములవరకు నీవు నేను కలుగజేయు రక్షణకు సాధనమగుటకై**
**అన్యజనులకు వెలుగై యుండునట్లు నిన్ను నియమించి యున్నాను"**
సేవకుడు/మెస్సయకు రెండు ఉద్దేశాలు ఉన్నాయి, గమనించండి. 5వ. వచనము ఒకవేళ సువార్తల యొక్క పరిచర్య ఇశ్రాయేలీయ-గురిని ప్రతిబింబిస్తున్నటలైతే, అప్పుడు 6వ. వచనము లోకవ్యాప్త విస్తరణ గల ఆది సంఘాలను ప్రదర్శిస్తున్నది. ఈ విశ్వవ్యాప్త విస్తరణ గల సువార్త యెషయాలో తరచూ పలుమార్లు వస్తున్న సారాంశము (చూ. 2:2-4; 42:6; 45:22-23; 51:4; 60:1,3; అ.కా. 13:46-49).

**49:7 "ఇశ్రాయేలు విమోచకుడును పరిశుద్ధ దేవుడునగు యెహోవా"** ఈ వరుస పేర్లు (48:17 లోని నోట్ చూడుము) ఈ క్రింది వాటి మధ్య ఉద్రిక్తతను మనకు చూపుతున్నాయి

1. మహోన్నత మరియు అంతర్వీతమైన దేవుడు
2. దేవుడు ఒక రక్షకుని వలె మరియు దేవుడు ఒక న్యాయధిపతి వలె
3. దేవుడు ఒక స్నేహితుని వలె మరియు దేవుడు ఒక యాజమాని వలె

మనము దోషనివారణను మరియు ప్రాయశ్చిత్తాన్ని రెంటిని కలిగి ఉండాలి. ఆవి రెండు ఒక ఉద్దేశానికి రూపొందించబడ్డాయి! తన లక్షణాలను ప్రదర్శించే ప్రజలను యెహోవా కోరుకొంటున్నాడు.

▣ **"మనుష్యులచేత నిరాకరింపబడినవాడును**

**జనులకు అసహ్యుడును**

**నిర్దయాత్ముల సేవకుడునగు"**

ఇది సేవకుని నిరాకరించినప్పటికి, సేవకుని యొక్క తగ్గింపును తెలియజేస్తున్నది (చూ. 50:4-11; 52:1453:6; కీర్తన 22). అయితే అంతిమంగా భూలోక అధికారమంతా ఆయనను తెలుసు కొంటుంది (చూ. ఫిలిప్పీ. 2:6-11, ఇది యెషయా 45:22-23 ను సూచిస్తున్నది).

ఇది అన్యులచే నిరాకరించబడి, చీదరించబడ్డ వాడే (చూ. కీర్తన 2) అన్యజనులకు రక్షణ తెచ్చువాడు అనేది పరిహాసము కాదు!

▣ **"యెహోవా నమ్మకమైనవాడనియు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నిన్ను ఏర్పరచుకొనె ననియు"** ఇక్కడ యెహోవా యొక్క విశ్వసనీయతే మన నిరీక్షణకు కీలకముగా ఉంది. మన పిలిచిన, వాగ్దనము చేసిన, విమోచించు వాని యొక్క స్వభావలక్షణాలే మన మనకున్న నిరీక్షణ!

**ప్రత్యేక అంశము: ఇశ్రాయేలు దేవుని యొక్క స్వభావలక్షణాలు (పా.ని)** SPECIAL TOPIC: CHARACTERISTICS OF ISRAEL'S GOD

**ప్రత్యేక అంశము: ఇశ్రాయేలు దేవుని యొక్క స్వభావలక్షణాలు (పా.ని)**

1. కనికరముగలవాడు (BDB 933 KB 1216) - నిర్గ. 34:6; Deut. 4:31; 2 దిన. 30:9; కీర్త. 86:15; 103:8; 111:4; నెహె. 9:17,31; యోవేలు 2:13; యోనా. 4:2
2. దయగలవాడు (BDB 337 KB 333) - నిర్గ. 34:6; 2 దిన. 30:9; కీర్త. 86:15; 103:8; 111:4; నెహె. 9:17,31; యోవేలు 2:13; యోనా. 4:2
3. కోపించుటకు నిదానించువాడు (BDB 74 నిర్మించు BDB 60 - నిర్గ. 34:6; కీర్త. 86:15; 103:8; నెహె. 9:17; యోవేలు 2:13; యోనా 4:2
4. విస్తారమైన కృపాసత్యములు కలవాడు (BDB 912 I నిర్మించు BDB 338) - నిర్గ. 34:6-7; కీర్త. 86:15; 103:8; నెహె. 9:17; యోవేలు 2:13; యోనా. 4:2
5. విశ్వసనీయుడు (లేక "సత్యము" BDB 54, ప్రత్యేక అంశము: పా.ని. లోని విశ్వాసము, నమ్మకము, ఆధారపడడము మరియు విశ్వసనీయత చూడుము) - నిర్గ. 34:6; ద్వితీ. 7:9; కీర్త. 86:15; యెషయా 49:7; యిర్మీయా 42:5
6. అధికంగా క్షమించువాడు (BDB 699 KB 757) - నెహెమ్యా 9:17
7. వారిని విడువడు (BDB 736 I KB 806) - నెహెమ్యా 9:17,31
8. కీడు చేయక పశ్చాత్తాపపడువాడు (BDB 636, KB 688, *Niphal* అసమాపక క్రియ + BDB 948) - యోవేలు 2:13; యోనా 4:2
9. గొప్పదేవుడు (BDB 42, 152) - నెహెమ్యా 1:5; 9:32
10. భయంకరుడైన గొప్పదేవుడు (BDB 152, 431 - నెహెమ్యా 1:5; 4:14; 9:32
11. ఆజ్ఞలను నిలుపువాడ (BDB 1036, 136) - నెహెమ్యా 1:5; 9:32
12. నిజమైన కృపాకనికరములు గలవాడు (BDB 338) - నెహెమ్యా 1:5; 9:32 (ప్రత్యేక అంశము: కృప (*hesed*) చూడుము)

ఇవన్ని తన ప్రజలైన ఇశ్రాయేలీయులు పట్ల దేవుని యొక్క వాత్సల్యతను తెలియజేస్తున్నాయి. ఆయన స్వభావము మారదు (చూ. మలాకీ 3:6), కాబట్టి, ఇవి విశ్వాసానుచరులైన అందరికి అన్వర్తిస్తుంది (అది., 2 కొరింథీ. 1:3)

Copyright © 2014 Bible Lessons International

**NASB (సవరించబడిన) వాక్యము: 49:8-13**

**[8]యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**

**అనుకూలసమయమందు నేను నీ మొర నాలకించి నీకు ఉత్తరమిచ్చితిని**

**రక్షణదినమందు నిన్ను ఆదుకొంటిని.**

**బయలువెళ్లుడి అని బంధింపబడినవారితోను**

**బయటికి రండి అని చీకటిలోనున్నవారితోనుచెప్పుచు**

**దేశమును చక్కపరచి పాడైన స్వాస్థ్యములను పంచి పెట్టుటకై**

**నిన్ను కాపాడి ప్రజలకు నిబంధనగా నియమించితిని.**

**[9]మార్గములలో వారు మేయుదురు**

**చెట్లులేని మిట్టలన్నిటిమీద వారికి మేపు కలుగును**

**[10]వారియందు కరుణించువాడు**

**వారిని తోడుకొని పోవుచు నీటిబుగ్గలయొద్ద వారిని నడిపించును**

**కాబట్టి వారికి ఆకలియైనను దప్పియైనను కలుగదు**

**ఎండమావులైనను ఎండయైనను వారికి తగులదు.**

**[11]నా పర్వతములన్నిటిని త్రోవగా చేసెదను**

**నా రాజమార్గములు ఎత్తుగా చేయబడును.**

**[12]చూడుడి వీరు దూరమునుండి వచ్చుచున్నారు**

**వీరు ఉత్తర దిక్కునుండియు పడమటి దిక్కునుండియు  వచ్చుచున్నారు**

**వీరు సీనీయుల దేశమునుండి వచ్చుచున్నారు.**

**[13]శ్రమనొందిన తన జనులయందు జాలిపడి**

**యెహోవా  తన జనులను ఓదార్చియున్నాడు**

**ఆకాశమా, ఉత్సాహధ్వని చేయుము**

**భూమీ, సంతోషించుము పర్వతములారా, ఆనందధ్వని చేయుడి.**

**49:8** "అనుకూలసమయమందు" మరియు "రక్షణదినమందు" అనే సమాంతర వచనాలను గమనించండి.  ఈ వాక్యభాగము 2 కొరింథీ. 6:2 లో ఉదహరించబడింది.  ఇది విమోచన దినము కొరకు కీర్త. 69:13-15 వచనాలలో ఉపయోగింపబడింది.  ఇది భౌతిక లేక ఆత్మసంబంధ విమోచన/రక్షణను గాని తెలియజేస్తున్నది.  ఏబదియవ సంవత్సరము (లేవీ. 25:10) ఈ విప్లవాత్మక ఋణములను క్షమించేదానికి సూచించబడింది.  ఈ సందర్భములో వారు క్రీ. పూ. 538 లో కోరేషు శాసనమును బట్టి ప్రారంభించబడిన పాలస్తీనాకు తిరిగి రావడాన్ని గురించి మాట్లాడుకొంటున్నారు మరియు ఇది అనేక ఇబ్బందుల తరువాత ముగించబడింది.

1. షేష్బజ్జరు – ఎజ్రా 1

2. జెరుబ్బాబెలు మరియు యేషూవ – ఎజ్రా 2
3. నెహెమ్యా – నెహెమ్యా 1
4. ఎజ్రా – నెహెమ్యా 8

8వ. వచనములో యెహోవా కార్యాలను వివరిస్తున్న క్రియాపదాలను గమనించండి.

1. నీకుత్తరమిచ్చితిని - *Qal* సంపూర్ణ క్రియ (BDB 772, KB 851)
2. నీకు సహాయము చేసితిని - *Qal* సంపూర్ణ క్రియ (BDB 740, KB 810)
3. నిన్ను ఆదుకొంటిని - *Qal* అసంపూర్ణ క్రియ (BDB 665, KB 718)
4. నేను పంచిపెట్టతాను - *Qal* అసంపూర్ణ క్రియ (BDB 678, KB 733)
    a. దేశమును చక్కపరచుటకు - *Hiphil* ధార్ధత్వపద నిర్మాణము (BDB 877, KB 1086)
    b. స్వాస్థ్యమునకు వారసులుగా చేయుటకు - *Hiphil* ధార్ధత్వపద నిర్మాణము (BDB 635, KB 686)

▣ **". . . ప్రజలకు నిబంధనగా నియమించితిని"** ఈ వచనము మునుపు 42:6 లో ఉపయోగించబడింది, ఇందులో 49:6,8 యొక్క సిద్ధాంతాలు ఇమిడి ఉన్నాయి. అబ్రహాముతో మరియు తన సంతానముతో యెహోవా యొక్క నిబంధన కేవలం ఇశ్రాయేలీకు ఇచ్చిన మాట కంటె విస్తృతమై ఉంది (చూ. ఆది. 12:3; 40:15 లోని ప్రత్యేక అంశము చూడుము). ఇది కూడా లోకానికంతటికి (అది., అన్యజనులకు) ఇవ్వబడిందే. ఇది ఏకదేవత్వము యొక్క తార్కిక మరియు సిద్ధాంతపరమైన అతర్భావం-ఒకే ఒక్క దేవుడు (40:14 లోని ప్రత్యేక అంశము చూడుము, మానవులందరూ దేవుని పోలికతో చేయబడ్డారు (చూ. ఆది. 1:26-27), మరియు ఆది. 3:15 లో ఇశ్రాయేలీయ జాత ఉండిన చాలా కాలము క్రిందటే మానవులందరి విమోచన కొరకు ఇవ్వబడిన వాగ్ధానము.

**49:8d-12** ఈ వచనాలు పచ్చటి విస్తారమైన మైదానాలలో గొఱ్ఱెలను మేపుడము కొరకు ఒక సాదృశ్యముగా ఉంది. అవి ద్వితీయోపదేశకాండము 27-28 లోని నిబంధన ఆశీర్వాదాలను ప్రతిబింబిస్తున్నాయి. దేవుని యొక్క ప్రజలు వాగ్దానభూమికి తిరిగి పునర్నించబడ్డారు! పౌలు 2 కొరింథీ. 6:2 లో క్రొత్తయుగమునకు ఈ వచనాన్ని ఉపయోగించాడు. 10వ. వచనము కూడా ప్రక. 7:16 లో ఉపయోగింపబడింది, ఇది అన్యుల యొక్క చేరికను తెలియజేస్తున్నది.

**49:9** ఇశ్రాయేలీయులు చెరశాలలో ఉన్నట్లు చెప్పబడింది (అది., ఖైదీలు, BDB 63, చూ. 42:7; 61:1).

1. ఎవరైతే లోబడిపోయి ఉన్నారో వారు
2. ఎవరైతే అంధకారంలో ఉన్నారో వారు

వారు ఇలా చెప్పబడ్డారు

1. ముందుకు వెళ్ళుడి - *Qal* ప్రార్ధనార్ధకము (BDB 422, KB 425)
2. మిమ్మును మీరు కనుపరచుకొనుడి - *Niphal* ప్రార్ధనార్ధకము (అ. అర్ధము "బయటకు తెలియబడుడి," BDB 162, KB 191)

**49:10 "వారియందు కరుణించువాడు వారిని తోడుకొని పోవుచు"** ఇవి యెహోవా కొరకు ఇవ్వబడిన వివరణాత్మక పేర్లు.

1. కనికరము కలవాడు - *Piel* అసమాపక క్రియ (BDB 933, KB 1216)
2. వారుని తీసికొని వెళ్ళువాడు - *Piel* అసంపూర్ణ క్రియి (BDB 624, KB 675)
3. వారిని నడిపించువాడు - *Piel* అసంపూర్ణ క్రియ (BDB 624, KB 675)

▣ 9వ. వచనము నుండి వస్తున్న అనుగ్రహమునకు సంబంధించిన వ్యవసాయ సాదృశ్యాలు కొనసాగుతున్నాయి.

1. ఆకలి ఉండదు
2. దాహము ఉండదు
3. ఎండదెబ్బ ఉండదు

ఇంటికి తిరిగా రావడం సులభముగా, కాపుదల మరియు విస్తారమైన అనుగ్రాహాలతో కూడి ఉంటుంది. ఇదే ఊహాభావము ప్రక. 7:16 యొక్క మెస్సయ కాలమునకు ఉపయోగింపబడింది. యెహోవా యొక్క మెస్సయ వారికి గొఱ్ఱెలకాపరి (చూ. కీర్త. 121:5:6).

**49:11** యెరూషలేముకు వెళ్ళుదారిలోని అడ్డలన్ని తొలగించుట మరియు బాగుచేయట, ఇంకా దారులను ఎత్తుచేయట వంటివి హామీలు సాదృశ్యపరంగా చెప్పబడ్డాయి (చూ. 11:16; 19:23; 62:10).

యెహోవాను ఆరాధించుటకు వీలుగా అన్యజనులకు ఇక్కడ సుళువుగా ప్రయాణించడానికి వీలుకలిగించబడింది. అన్యజనులు రావాలి! యెషయా ఇన్నిమారులు రహదారుల యొక్క ఊహాభావాన్ని ఉపయోగించడం ఆసక్తికరంగా ఉంది.

1. బహిష్కృత యూదులు తిరగి రావడానికి ఒక రాజమార్గముండును, 11:16; 57:14
2. అన్య ఆరాధికులు రావడానికి ఒక రాజమార్గము, 19:23
3. పరిశుద్ధతకు ఒక రాజమార్గము, 26:7; 35:8; 43:19; 49:11; 51:10
4. మెస్సయకు సంబంధించిన ఒక రాజమార్గము, 40:3; 42:16

**49:12 ". . . వీరు సీనీయుల దేశమునుండి వచ్చుచున్నారు"** ఇది సరిగ్గా ఎక్కడుందో తెలియదు. దేవుడు తన ప్రజలు దూరముగా ఉన్నప్పటి వారి స్వస్థలమునకు తీసికొని వస్తాడు అనేది ఈ వాక్యభాగము యొక్క సారాంశము.

1. NASB, NKJV, Peshitta – "సినీము"
2. NRSV, REB – "సేనే"
3. TEV, NIV, NJB – "అస్వాను"
4. DSS – "సెనీయులు"

ఇవన్నీ కూడా దక్షణ ఐగుప్తు లోని పురాతన మరియు ఆధునిక పట్టణమునకు ఉండిన వివిధ పేర్లు, ఇందులో యూదుల జనసమూహము ఎక్కువుగా ఉండేదా (చూ. యెహె. 30:6).

**49:13 "ఆకాశమా. . .భూమీ. . . పర్వతములారా"** తన ప్రజల మీద దేవుని యొక్క శిక్షకు ఇవి సాక్షాలుగా చెప్పబడ్డాయి (అది., 44:23). ఇప్పుడు ఇవి దేవుని యొక్క విశ్వసనీయతకు సంతోషభరితమైన సాక్షాలుగా చెప్పబడుతున్నాయి (చూ. 48:1 సగం)!

వరుస ప్రార్ధనార్ధకాలను గమనించండి.

1. ఉత్సాహధ్వని - *Qal* ప్రార్ధనార్ధకము (BDB 943, KB 1247)
2. ఆనందధ్వని - *Qal* ప్రార్ధనార్ధకము, (BDB 162, KB 189)
3. చేయుడి - *Qal* ప్రార్ధనార్ధకము, (BDB 822, KB 953)

**NASB (సవరించబడిన) వాక్యము: 49:14-21**

[14]**అయితే సీయోనుయెహోవా నన్ను విడిచిపెట్టి యున్నాడు**

**ప్రభువు నన్ను మరచియున్నాడని అనుకొనుచున్నది.**

**[15]స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటిపిల్లను మరచునా?**

**వారైన మరచుదురు గాని నేను నిన్ను మరువను.**

**[16]చూడుము నా యరచేతులమీదనే నిన్ను చెక్కి యున్నాను**

**నీ ప్రాకారములు నిత్యము నాయెదుట నున్నవి**

**[17]నీ కుమారులు త్వరపడుచున్నారు**

**నిన్ను నాశనముచేసి నిన్ను పాడుచేసినవారు నీలో నుండి బయలు వెళ్లుచున్నారు.**

**[18]కన్నులెత్తి నలుదిశల చూడుము వీరందరు కూడుకొనుచు**

**నీయొద్దకు వచ్చుచున్నారు**

**నీవు వీరినందరిని ఆభరణముగా ధరించుకొందువు**

**పెండ్లికుమార్తె ఒడ్డాణము ధరించుకొనునట్లు**

**నీవు వారిని అలంకారముగా ధరించుకొందువు**

**నా జీవముతోడని ప్రమాణము చేయుచున్నానని యెహోవా సెలవిచ్చుచున్నాడు.**

**[19]నివాసులు విస్తరించినందున పాడైన నీ చోట్లును**

**బీటి స్థలములును నాశనము చేయబడిన నీ భూమియు వారికి ఇరుకుగా ఉండును**

**నిన్ను మింగివేసినవారు దూరముగా ఉందురు.**

**[20]నీవు సంతానహీనురాలవైనప్పుడు నీకు పుట్టిన కుమారులు ఈ స్థలము మాకు ఇరుకుగా ఉన్నది.**

**ఇంక విశాలమైన స్థలము మాకిమ్మని నీ చెవులలో చెప్పుదురు.**

**[21]అప్పుడు నీవునేను నా పిల్లలను పోగొట్టుకొని,**

**సంతానహీనురాలను, ఒంటరినై ఇటు అటు తిరుగులాడుచున్న పరదేశురాలనే గదా?**

**వీరిని నాయందు కనినవాడెవడు?**

**వీరిని పెంచినవా డెవడు?**

**నేను ఒంటరికత్తెనై విడువబడితిని,**

**వీరు ఎక్కడ ఉండిరి? అని నీ మనస్సులో నీవనుకొందువు.**

**49:14-21** ఈ వచనాలు నిరుత్సాహపడ్డ మరియు నిష్ఫలమైన యెరూషలేమునకు ప్రోత్సాహకరమైన పదాలు (అది., సీయోను). "మరచిపోవుట" అనే పదము (BDB 1013, KB 1489) ఎన్నిసార్లు ఉపయోగింపబడిందో చూడుడి.

1. "ప్రభువు నన్ను మరచిపోయి ఉన్నాడు" - *Qal* సంపూర్ణము
2. "స్త్రీ తన చంటిపిల్లను మరచునా" - *Qal* అసంపూర్ణము
3. "వారైన మరచుదురుగాని" – *Qal* అసంపూర్ణము క్రియ
4. "నేను నిన్ను మరువను" – *Qal* అసంపూర్ణ క్రియ

దేవుడు తిరగివస్తున్న వారికి తన ప్రేమ మరియు విశ్వసనీయమైన కాపుదలకు ఒక స్త్రీలింగ సాదృశ్యమును ఉపయోగించి వివరిస్తున్నాడు ("Difficult and Controversial Texts," 111 సంఖ్య, "The Femininity of God." లో ఇవ్వబడిన ప్రసంగాన్ని www.freebiblecommentary.org నందు ఆన్ లైనులో చూడుము.

**49:15** ఇది దేవుని యొక్క నిబంధన ప్రేమకు ఒక శక్తివంతమైన సాదృశ్యమై ఉంది (చూ. 66:9-13). యెహోవా పాలిచ్చు తల్లి వలె వివరించబడుతున్నాడు. 41:2 లోని ప్రత్యేక అంశము చూడుము.

**49:16-17** అబ్రహాము సంతానముతో తాను చేసిన వాగ్దానాన్ని దేవుడు నిరంతరము గుర్తించుకొనే శక్తివంతమైన సాదృశ్యము ఇది. యెరూషలేము నాశనమైనప్పుడు సయితము దేవుని యొక్క ప్రజలు క్రొత్తదినము యొక్క పునరుద్ధరణ మీద దృష్టించారు!

**49:17**

**NASB** **"నీ నిర్మించువారు త్వరపడుచున్నారు"**

**NKJV** **"నీ కుమారులు ఆతురతతో ఉన్నారు"**

**NJB** **"నీ తిరిగి కట్టువారు తొందరలో ఉన్నారు"**

**JPSOA** **"త్వరపడి నీ పిల్లలు వస్తున్నారు"**

UBS Text Project (పే. 134-135) రెండు ప్రతిపాదనలను చూపుతున్నది.

1. నీ కుమారుడు, בניך – MT, DSS
2. నీ కట్టువారు, בוניך – UBS దీనిని "బబులోనీయుల పదోచ్ఛారణ" అని పిలుస్తున్నది

UBS Text Project #2 కు "C" రేటింగ్ ఇచ్చింది (పరిగణించతగ్గ సందేహము).

రెండవ వరుస కూడా ప్రశ్నార్థకమే

1. REV – "నీ నిర్మాణకులు నీ నాశకులను దాటి పారిపోవుచున్నారు"
2. NEB – "నన్ను నిర్మించువారు నిన్ను క్రిందికి తోసేవారికంటే వేగముగా వెళ్ళుచున్నారు"

ఈ తేడా కేవలము హెబ్రీ అక్షరాల యొక్క తిరిగి పలకడము మాత్రమే (UBS Text Project, పే. 135).

**49:18** యెరూషలేము నాశనముకావించబడింది! అది తల్లిలేని బిడ్డవలె చిత్రీకరించబడింది (చూ. 20:21 వచనము). దాని భర్త యెహోవా, ఇప్పుడు దానిని పునర్నించి, తన ముసలి తనములో దానికి కిరీటంటా అనేకమంది పిల్లలను అనుగ్రహించబోతున్నాడు!

తిరిగివస్తున్న వారితో యెహోవా ఇలా సవాలు విసరుతున్నాడు

1. నీ కన్నులెత్తి - *Qal* ప్రార్థనార్థకము (BDB 669, KB 724)
2. నలుదిశల చూడుము - *Qal* ప్రార్థనార్థకము (BDB 906, KB 1157)

**49:21-22** ఎవరైతే యెరూషలమునకు తిరిగి వచ్చారో, ఏదైతే యెహోవా ఆరాధనకు చిహ్నముగా ఉందో (అది., దేవాలయము), వారందరూ భౌతికంగా పట్టణములో పట్టజాలనంతమందిగా ఉన్నారు!

**NASB (సవరించబడిన) వాక్యము: 49:22-23**

**[22]ప్రభువగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**నేను జనములతట్టు నా చెయియెత్తుచున్నాను**
**జనములతట్టు నా ధ్వజము ఎత్తుచున్నాను**

**వారు నీ కుమారులను రొమ్మునను౦చుకొని వచ్చెదరు**

**నీ కుమార్తెలు వారి భుజములమీద మోయబడెదరు**

**[23]రాజులు నిన్ను పోషించు తండ్రులుగాను**

**వారి రాణులు నీకు పాలిచ్చు దాదులుగాను ఉండెదరు**

**వారు భూమిమీద సాగిలపడి నీకు నమస్కారము చేసెదరు**

**నీ పాదముల ధూళి నాకెదరు.**

**అప్పుడు నేను యెహోవాననియు నాకొరకు కని పెట్టుకొనువారు**

**అవమానము నొందరనియు నీవు తెలిసికొందువు.**

**49:22-23** 7వ. వచనములో అన్యజాతి నాయకులు దేవుని యొక్క మెస్సయను తృణీకరించి, తిరుగుబాటు చేశారు (చూ. కీర్తనలు 2). ఇప్పుడు వారు మారుమనస్సు పొంది యెరూషలేముకు దేవుని యొక్క నిబంధన ప్రజలు, యూదులను తమతో పాటు తీసికొనివస్తున్నారు. ఈ వచనము పాతనిబంధనను ఎక్కువచేయడానికి ఉద్దేశింపబడలేదు కాని నిబంధనను చేసిన దేవునిని ఘనపర్చుతున్నది! యెహోవా యెడల అన్యుల యొక్క భక్తిశ్రద్ధలు తన ప్రజల యెడల వారు చూపుతున్న గౌరవాన్ని బట్టి చూడగలము (చూ. 45:14).

**49:22 "**జనములతట్టు నా ధ్వజము ఎత్తుచున్నాను" ఇది "జనముల వైపుకు నా చేతిని ఎత్తుచున్నాను" అనే దానికి సమాంతరముగా ఉన్నది. సేవకుడు జనముల (అది., అన్యులకు) ఊరేగింపుకు ఒక చిహ్నము/పతాకము వలె ఉండబోతున్నాడు (చూ. 11:10,12). నిబంధన ప్రజల పునరుద్ధరణ యొక్క అంతిమ గురి మానవులనందరిని పునరుద్ధరించడమే! 45:23 లోని ప్రత్యేక అంశమును చూడుము.

**49:23 "నేను యెహోవాననియు. . .నీవు తెలిసికొందువు"** ఇశ్రాయేలు అన్యజనులకు సాక్షముగా ఉండడానికి ఉద్దేశింపబడ్డారు. ఇప్పుడు జనములు ఇశ్రాయేలుకు సాక్షముగా ఉన్నారు. అన్యులు యెహోవాను యందు నమ్మిక ఉంచి, అనేకమంది మారారు, ఇది దేవుడు వారితో ఉన్నారని అనుటకు ఒక గుర్తు, అయితే వారికి విశ్వాసముండాలి (చూ. రోమీయులకు 9-11).

▣ **"నాకొరకు కని పెట్టుకొనువారు అవమానము నొందరు"** "వేచు ఉండుట" అనే భావము అనేకసార్లు యెషయా కనిపిస్తుంది: 25:9; 26:8; 40:31 (కీర్త. 37:9). ఇది ఎవరైతే సేవకుని యందు "నమ్మకము" కలిగి ఉంటారో వారికి సాదృశ్యముగా ఉంది!

"సిగ్గు నొందుట" అనే పదము పా.ని. లోని మరొక సారాంశము (చూ. 45:17; కీర్త. 25:3; యావేలు 2:27). ఎవరైతే వేచి ఉంటారో/నమ్మిక ఉంచుతారో వారు సిగ్గు నొందరు/నిరుత్సాహపరచబడరు!

**NASB (సవరించబడిన) వాక్యము: 49:24-26**

**[24]బలాఢ్యుని చేతిలోనుండి కొల్లసొమ్ము ఎవడు తీసికొన గలడు?**

**భీకరులు చెరపట్టినవారు విడిపింపబడుదురా?**

**[25]యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**

**బలాఢ్యులు చెరపట్టినవారు సహితము విడిపింప బడుదురు**

**భీకరులు చెరపట్టినవారు విడిపింపబడుదురు**

**నీతో యుద్ధము చేయువారితో నేనే యుద్ధము చేసెదను**

**నీ పిల్లలను నేనే రక్షించెదను.**

**[26]యెహోవానైన నేనే నీ రక్షకుడననియు యాకోబు బలవంతుడు**

**నీ విమోచకుడనియు మనుష్యులందరు ఎరుగునట్లు**

**నిన్ను బాధపరచువారికి తమ స్వమాంసము తినిపించెదను**

**క్రొత్త ద్రాక్షారసముచేత మత్తులైనట్టుగా తమ రక్తము చేత వారు మత్తులగుదురు.**

**49:24-26** ఈ వచనాలు రెండవ నిర్గమము యొక్క అనుభవానికి సాదృశ్యాలుగా ఉన్నాయి. దేవుడు మరల తన ప్రజలను బలమైన లోక సామ్రాజ్యాము నుండి విడిపిస్తున్నాడు. ఈ విడుదలలో దేవుని యొక్క ఉద్దేశము, మొదటి విడుదల వలె, కేవలం తన నిబంధన ప్రజలు మాత్రమే స్వేచ్ఛగా వెళ్ళాలి అని కాదు కాని జనములందరూ ఆయనను తెలుసుకోవాలన్నదే ఉద్దేశము (చూ. 26c వచనము, 45:6; మలాకీ 1:11).

**49:24b**

**NASB, NRSV,**

| | |
|---|---|
| **NJB** | **"ఒక నిరంకుశుడు"** |
| **NKJV** | **"ఒక నీతిమంతుడు"** |
| **REB** | **"ఒక నిర్ధయుడు"** |
| **JPSOA** | **"ఒక జయశీలుడు"** |

NKJV ని అనుసరించిన తర్జుమా MT లో కనుగొనగలము, అయితే మిగిలినవి DSS, Syriac, Vulgate లను అనుసరించాయి.

1. నీతిమంతుడు - צדיק
2. నిరంకుశుడు - עריץ

**49:25 "నేను వాదించుదును"** ఇది "న్యాయస్థాన దృశ్యము" యొక్క ఊహాభావము. బహుశా యిర్మియా 50:34 లోని దీని ప్రయోగము ఈ వచనము మీద కొంత వెలుగును చిమ్మి ఉండచ్చు.

యెహోవా/సేవకుడు దీనిని హింసకుడు నుండి న్యాయవాదికి మార్చివేశాడు!

**49:26d** మరల ఇశ్రాయేలు దేవునికి ఇవ్వబడిన బలమైన పేర్లను గమనించండి (చూ. 41:14; 43:14; 44:6,24; 47:4; 48:17; 49:7,26; 54:5,8; 59:20; 60:16; 63:16).

# యెషయా 50

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దేవుడు తన సేవకునికి సహాయము చేయుట | సేవకుడు, ఇశ్రాయేలు యొక్క ఆశ | నిబంధన, విశ్వసనీయత మరియు న్యాయతీర్పు | | ఇశ్రాయేలు యొక్క శిక్ష |
| 50:1-3 | 50:1-3 | 50:1-3 | 50:1 | 50:1-3 |
| (1-3) | (1-3) | (1-3) | (1) | (1-3) |
| | | | 50:2-3 | |
| | | | (2-3) | |
| | | | యెహోవా సేవకుని యొక్క విధేయత | సేవకుని కీర్తన |
| 50:4-11 | 50:4-6 | 50:4-6 | 50:4-6 | 50:4-11 |
| (4-11) | (4-6) | (4-6) | (4-6) | (4-11) |
| | 50:7-9 | 50:7-9 | 50:7-9 | |
| | (7-9) | (7-9) | (7-9) | |
| | 50:10-11 | 50:10-11 | 50:10-11 | |
| | (10-11) | (10-11) | (10-11) | |

## **చదివే చక్రం మూడు** (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఇది మూడవ సేవకుని కీర్తన (50:4-9).

B. 49:25d వచనములో సేవకునితో ప్రతివాది న్యాయవాది వలె ఒక న్యాయస్థాన ఊహాభావము ఉంది. ఇక్కడ న్యాయస్థాన ఊహాభావము తన నిబంధన ప్రజలకు వారి అవిశ్వాస్యతను బట్టి యెహోవా విడాకులు ఇస్తున్నట్లు ఉపయోగింపబడింది.

C. నిబంధన ప్రజల యొక్క అవిశ్వాసమునకు భిన్నంగా సేవకుని, మార్గదర్శక ఇశ్రాయేలీయుడు, యొక్క విశ్వాస్యత నొక్కిచెప్పబడింది. ఇశ్రాయేలీయులు చేయలేనిది ఆయన పూర్తిచేస్తాడు!

D. చాలా ఇంగ్లీషు తర్జుమాలు 4-11 లోని పేరాగ్రాఫ్లు మూడు ప్రధాన సత్యాలను తెలియజేయడాన్ని గమనించండి.
   1. 4-6 వచనాలు
   2. 7-9 వచనాలు
   3. 10-11 వచనాలు

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 50:1-3**

**1 యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**నేను మీ తల్లిని విడనాడిన పరిత్యాగ పత్రిక ఎక్కడనున్నది?**
**నా అప్పులవారిలో ఎవనికి మిమ్మును అమ్మివేసితిని?**
**మీ దోషములనుబట్టి మీరు అమ్మబడితిరి**
**మీ అతిక్రమములనుబట్టి మీ తల్లి పరిత్యాగము చేయబడెను.**
**2 నేను వచ్చినప్పుడు ఎవడును లేకపోనేల?**
**నేను పిలిచినప్పుడు ఎవడును ఉత్తరమియ్యకుండనేల?**
**నా చెయ్యి విమోచింపలేనంత కురచయై పోయెనా?**
**విడిపించుటకు నాకు శక్తిలేదా?**
**నా గద్దింపుచేత సముద్రమును ఎండబెట్టుదును**
**నదులను ఎడారిగా చేయుదును**
**నీళ్లు లేనందున వాటి చేపలు కంపుకొట్టి దాహముచేత చచ్చిపోవును.**
**3 ఆకాశము చీకటి కమ్మజేయుచున్నాను**
**అవి గోనెపట్ట ధరింపజేయుచున్నాను**

**50:1** ఇక్కడ ఇశ్రాయేలీయుల చట్టపరమైన విధానాలను ఎత్తి చూపించడానికి రెండు పురాతన చట్టపరమైన సంఘటనలు ఇవ్వబడ్డాయి.

1. విశ్వాసియైన భార్యను పరిత్యజించుట (చూ. 54:6-7; యిర్మీయా 3:1,8; హోషేయ 2:4)
2. అప్పును తీర్చడానికి ఒకనిని బానిసత్వమునకు అమ్మివేయుట (చూ. ద్వితీ. 32:30; 2 రాజులు 4:1; నెహె. 5:5)

ఇశ్రాయేలీయుల "అపరాధములు" మరియు "దోషములు" ను బట్టి వారు న్యాయతీర్పుకు మరియు బహిష్కరణకు తేబడ్డారు. ఇది యెహోవా యొక్క బలహీనత కాదు కాని తన ప్రజల యొక్క తిరుగుబాటు (చూ. 59:2).

**59:2** ఈ వచనము నాలుగు వరుస అలంకారిక ప్రశ్నలతో ప్రారంభమవుతున్నది, 1వ. వచనములో ఇలాగే రెండు ఉన్నాయి. మొదటి రెండు మధ్యవర్తిత్వము మరియు విశ్వాస స్పందన లేని దానిని బట్టి ఆశ్చర్యానికి గురి అవుతున్న యెహోవాను గురించినవిగా ఉన్నాయి.

ఒకవేళ ఇశ్రాయేలు రక్షించడానికి తన సమర్థత యందు నమ్మకమును పోగొట్టుకొన్నారేమోనని అడుగుతున్నాడు!

▣ **"నా చెయ్యి. . . కురచయై పోయెనా"** ఇది ఒక *Qal* సంపూర్ణ క్రియ మరియు ఇదే మూలపదము యొక్క (BDB 894, KB 1126) ఒక *Qal* భావరూపక సంపూర్ణమై ఉంది, ఇది విషయాన్ని హెచ్చిస్తున్నది, ఇక్కడ ఇది ఒక ప్రశ్నగా ఉంది.

▣ **"విమోచించుట"** 41:4 లోని ప్రత్యేక అంశమును చూడుము. ఇది "విడిపించుట"కు సమానార్థముగా ఉంది.

**NASB (సవరించబడిన) వాక్యము: 50:4-11**

**4అలసినవానిని మాటలచేత ఊరడించు జ్ఞానము నాకు కలుగునట్లు**
**శిష్యునికి తగిన నోరు యెహోవా నాకు దయచేసి యున్నాడు**
**శిష్యులు వినునట్లుగా నేను వినుటకై**
**ఆయన ప్రతి యుదయమున నాకు విను బుద్ధి పుట్టించుచున్నాడు.**
**5ప్రభువగు యెహోవా నా చెవికి విను బుద్ధి పుట్టింపగా**
**నేను ఆయనమీద తిరుగుబాటు చేయలేదు వినకుండ నేను తొలగిపోలేదు.**
**6కొట్టువారికి నా వీపును అప్పగించితిని**
**వెండ్రుకలు పెరికివేయువారికి నా చెంపలను అప్ప గించితిని**
**ఉమ్మివేయువారికిని అవమానపరచువారికిని నా ముఖము దాచుకొనలేదు**
**7ప్రభువగు యెహోవా నాకు సహాయము చేయువాడు**
**గనుక నేను సిగ్గుపడలేదు**
**నేను సిగ్గుపడనని యెరిగి నా ముఖమును చెకుముకిరాతివలె చేసికొంటిని.**
**8నన్ను నీతిమంతునిగా ఎంచువాడు ఆసన్నుడై యున్నాడు**
**నాతో వ్యాజ్యెమాడువాడెవడు?**
**మనము కూడుకొని వ్యాజ్యెమాడుదము**
**నా ప్రతివాది యెవడు?**
**అతని నాయొద్దకు రానిమ్ము.**

**[9]ప్రభువగు యెహోవా నాకు సహాయము చేయును**
**నామీద నేరస్థాపనచేయువాడెవడు?**
**వారందరు వస్త్రమువలె పాతగిలిపోవుదురు**
**చిమ్మెట వారిని తినివేయును.**
**[10]మీలో యెహోవాకు భయపడి ఆయన సేవకునిమాట వినువాడెవడు?**
**వెలుగులేకయే చీకటిలో నడచువాడు**
**యెహోవా నామమును ఆశ్రయించి తన దేవుని నమ్ముకొనవలెను.**
**[11]ఇదిగో అగ్ని రాజబెట్టి అగ్నికొరవులను మీచుట్టు పెట్టుకొనువారలారా,**
**మీ అగ్ని జ్వాలలో నడువుడి రాజబెట్టిన అగ్ని కొరవులలో నడువుడి**
**నా చేతివలన ఇది మీకు కలుగుచున్నది**
**మీరు వేదనగలవారై పండుకొనెదరు.**

**50:4-6** ఈ వచనాలు సేవకుని యొక్క పరిచర్య అంశాలను తెలియజేస్తున్నాయి (తన సొంత మాటల్లో).

1. విను బుద్ధి
2. మాటలచేత ఊరడించుట, 4a వచనము
3. ఆయన వీరు మాటలను వింటున్నాడు
   a. బాధించువారు, అలసిన వారు (చూ. యిర్మియా 31:25), 4b వచనము
   b. యెహోవా, 4c, d, 5b వచనాలు
4. ఆయన అవిధేయత చూలేదు, 5b వచనము
5. ఆయన వినకుండా తొలిగిపోలేదు, 5c వచనము
6. నాయకుల నిందలకు తనను తాను లోబరచుకొన్నాడు (చూ. మత్తయి 26:67; 27:30; మార్కు 15:9)
   a. దెబ్బలకు తన వీపును అప్పజెప్పుకొన్నాడు
   b. తన గడ్డము పీకడానికి అప్పజెప్పుకొన్నాడు
   c. ముఖము మీద ఉమ్మివేయించుకొన్నాడు

సేవకుని యొక్క మాటల చాతుర్యము తన సందేశాన్ని మరియు వ్యక్తిని ఎవరైతే వినడానికి నిరాకరించారో వారిచేత తృణీకరించడానికి దారితీసింది (చూ. 11వ. వచనము).

**50:4a "శిష్యుడు"** కేవలం ఇక్కడ (రెండుసార్లు) మరియు 8:16లో మాత్రమే ఈ భావంతో కనిపిస్తున్న ఈ పదం చాలా అరుదైన పదం. మామూలుగా ఈ పదం "బోధించు" అనే అర్థము కలిగి ఉంటుంది (54:13).

**50:4b**

| | |
|---|---|
| **NASB, NRSV** | **"అలసినవానిని ఊరడించు"** |
| **NKJV** | **"అలసిన వానినితో తగిన సమయంలో ఒక మాట మాట్లాడుము'** |
| **TEV** | **"అలసిన వానిని బలపరచుము"** |

| | |
|---|---|
| **NJB** | **"అలసిన వానికి ఆధరణగా ఒక మాట మాట్లాడుము"** |
| **JPSOA** | **"అలసిన వానికి తగిన మాటలు మాట్లాడుము"** |
| **REB** | **"అలసిన వానిని ఓదార్చుటకు"** |

స్పష్టంగా MT కొంత గజిబిజిగా ఉంది ఎందుకంటే "ఊరడించు" (BDB 736, KB 804) అనే పదము ఇక్కడ మాత్రమే వచ్చింది.

**50:4c,d** ఇది ఒక పలుమార్లు వస్తున్న "పుట్టించుట" అనే *Hiphil* అసంపూర్ణ క్రియ (BDB 734, KB 802). *Hiphil* నందు ఇది లేపుటకు లేక కలియత్రిప్పుట అనే పనికి ఉపయోగింపబడింది.

1. 13-17 – మిద్యానీయులు (యిర్మియా 51:11)
2. 41:2,25 – కోరేషు II
3. 45:13 – కోరేషు II
4. ఇక్కడ – సేవకుడు
5. దాని. 11:2 – బైబిళ్ళ మధ్యకాలములోని పాలకుడు

ప్రపంచ చరిత్ర మరియు ప్రపంచ విమోచనను యెహోవా తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు!

**50:6** విధేయత సేవకుని ఇవ్వబడిన ఈ ప్రత్యేక వ్యవహారం యేసుకు ఇవ్వబడే ప్రత్యేక వ్యవహారానికి సూఛాయగా ఉంది. ఇది 52:13-53:13, ప్రత్యేకించి 3,4-5,7-9 వచనాలలోని నాల్గవ సేవక కీర్తనను పరిచయం చేస్తున్నది. యెహోవా యెడల ఆయనకున్న విశ్వసనీయతకు, నమ్మకానికి మరియు విధేయతకు పెద్ద మూల్యాన్ని చెల్లించాడు (చూ. కీర్తన 2,22). ఆయన కొరకు శ్రమనొందడానికి ఇక్కడ కారణం ఉంది (మార్కు 10:45; 2 కొరింథీ. 5:21; హెబ్రీయులకు వ్రాసిన పత్రిక).

**50:7-9** ఈ చరణంలోని మొదటి వచనము 9a వచనంలో మళ్ళీ చెప్పబడింది, "ప్రభువైన (YHWH) దేవుడు (*Adon*) నాకు సహాయము చేయి."

దీనిని బట్టి సేవకుడు ఇవి కాడు

1. అవమానము నొందిన
2. తన ముఖమును చెకుముకిరాయివలె ఉంచుకొన్నాడు (చూ. లూకా 9:51)
3. సిగ్గునొందిన

ఎందుకు, ఎందుకంటే యెహోవా తన తరుపున పనిచేశాడు, ఇంకొక వరుస ప్రశ్నల చేత పరిచయం చేయబడింది (8-9 వచనాలు). వ్యాకరణాత్మక నిర్మాణము (అది., . . .ఎవరు?) 10వ. వచనము ద్వారా సాగుతున్నది.

**50:8**

| | |
|---|---|
| **NASB, NRSV** | **"పునీతుని చేయడానికి"** |
| **NKJV, LXX** | **"న్యాయము తీర్చడానికి"** |
| **TEV** | **"నన్ను నిర్దోషిన చేయడానికి"** |
| **NJB** | **"న్యాయాన్ని రక్షించడానికి"** |
| **JPSOA** | **"నా ప్రోత్సాహకుడు"** |
| **REB** | **"నా నామమును స్పష్టీకరిస్తాడు"** |

6-7 వచనాలు అన్యాయమైన విచారణను తెలుపుతుండగా, 8వ. వచనము ఒక న్యాయమైన తీర్పును తెలియజేస్తున్నది. క్రియ (BDB 842, KB 1003) ఒక *Hiphil* అసమాపక క్రియగా ఉంది, దీని అర్థము "నీతిని ప్రకటింపుము" (చూ. నిర్గ. 23:7; ద్వితీ. 25:1; 1 రాజులు 8:32; సామె. 17:15). యెషయా 5:23 లో ఇది వ్యతిరేక భావంతో ఉపయోగింపబడింది. ఇది ఈ కింది వాటిని తెలియజేస్తున్నది

1. ఈ సందర్భములోని దేవుడు
2. 53:11 లోని సేవకుడు

▣ **"అతని నా యొద్దకు రానిమ్ము"** ఇది ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడిన ఒక *Qal* అసంపూర్ణ క్రియ. క్రియ (BDB 620, KB 670) విచారణలో న్యాయాధిపతిని సంప్రదించడాని కొరకు ఉపయోగింపబడింది. సేవకుడు ఇక్కడ న్యాయాధిపతిగా ఉండడాన్ని గమనించండి.

**50:10-11** AB ఈ రెండు వచనాలను సేవకునికి స్పష్టంగా యెహోవా చేత ఇవ్వబడిన (పే. 116) ఒక సమాధానంగా తీసికొంది (Leupold, పే. 196). ఇక్కడ రెండు రకాల "వెలుగు"ల మధ్య వైరుధ్యము ఉంది.

1. దేవుని మీద మరియు తన మెస్సయ మీద విశ్వాసముండి, పూర్తిగా అర్థం చేసికోలేని వారి యొక్క అంధకారము (చూ. 10వ. వచనము)
   a. యెహోవా నామమందు నమ్మకము ఉంచుము – *Qal* అసంపూర్ణము (BDB 105, KB 120) ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
   b. ఆయన దేవునియందు ఆధారపడనిమ్ము - *Qal* అసంపూర్ణము (BDB 1043, KB 1612) ఒక జస్సీవు భావంతో ఉపయోగించబడింది
2. ఎవరైతే వారి సొంత వెలుగును వెలిగించుకొని (అది., అగ్ని, 47:14 లోని ప్రత్యేక అంశము చూడుము) దాని యందు నడచువారు (*Qal* ప్రార్థనార్థకము), ఇదే చివరికి వారినే దహించివేస్తుంది (అది., అగ్ని జ్వాలలో పరుండజేస్తుంది, 11వ. వచనము)

# యెషయా 51

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఇశ్రయేలు హెచ్చరింపబడుట | యెహోవా సీయోనును ఓదార్చుట | అబ్రహాము సంతానానికి రక్షణ | యెరూషలేముకు ఆదరణ పలుకులు | ఎన్నుకోబడిన ప్రజల కొరకు దాచిపెట్టబడిన ఆశీర్వాదాలు |
| 51:1-3 | 51:1-2 | 51:1-3 | 51:1-2 | 51:1-3 |
| (1-3) | (1-2) | (1-3) | (1-2) | (1-3) |
| | 51:3 | | 51:3 | |
| | (3) | | (3) | |
| 51:4-8 | 51:4-6 | 51:4-8 | 51:4-6 | 51:4-8 |
| (4-8) | (4-6) | (4-8) | (4-6) | (4-8) |
| | 51:7-8 | | 51:7-8 | |
| | (7-8) | | (7-8) | |
| | | | | యెహోవా యొక్క హెచ్చరికలు |
| 51:9-11 | 51:9 | 51:9-11 | 51:9-11 | 51:9-11 |
| (9-11) | (9) | (9-11) | (9-11) | (9-11) |
| | 51:10-11 | | | సలహాదారుని వలె యెహోవా |
| | (10-11) | | | |
| 51:12-16 | 51:12-16 | 51:12-16 | 51:12-16 | 51:12-16 |
| (12-16) | (12-16) | (12-16) | (12-16) | (12-16) |
| | దేవుని యొక్క కోపము చల్లార్చబడెను | దేవుని యొక్క బంధుత్వము (51:17-52:12) | యెరూషలేము యొక్క శ్రమల ముగింపు | యెరూషలేము మేల్కొనుట |
| 51:17-20 | 51:17-20 | 51:17-20 | 51:17-20 | 51:17-23 |
| (17-20) | (17-20) | (17-20) | (17-20) | (17-23) |
| 51:21-23 | 51:21-23 | 51:21-23 | 51:21-23 | |
| (21-23) | (21-23) | (21-23) | (21-23) | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఇక్కడ వరుస ప్రార్థనార్థకాలు ఉన్నాయి, ఇవి దేవుని నిబంధన ప్రజలు ఆత్మసంబంధంగా మేల్కొనాలని మరియు సరైన విధంగా ప్రతిస్పందించాలని పిలుపునిస్తున్నాయి.
   1. వినుడి, ఆలోచించుడి, 51:1,4,7,21
   2. లెమ్ము, 51:19 [మూడుసార్లు], 17 [రెండుసార్లు]
   3. చూడుడి, కన్నులెత్తుడి, 51:1-2,6

   ఈ ఉద్ఘాటన 52వ. అధ్యాయంలో కొనసాగింది.

B. ఈ వాక్యములోని అంశము వరుస అలంకారిక ప్రశ్నలచేత కొనసాగబడుతున్నది: 51:9-10,12-14; 52:5

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 51:1-3**

**1నీతిని అనుసరించుచు యెహోవాను వెదకుచు నుండు వారలారా, నా మాట వినుడి**
**మీరు ఏ బండనుండి చెక్కబడితిరో దాని ఆలోచించుడి**
**మీరు ఏ గుంటనుండి తవ్వబడితిరో దాని ఆలోచించుడి**
**2మీ తండ్రియైన అబ్రాహాము సంగతి ఆలోచించుడి**
**మిమ్మును కనిన శారాను ఆలోచించుడి**
**అతడు ఒంటరియై యుండగా నేను అతని పిలిచితిని**
**అతనిని ఆశీర్వదించి అతనిని పెక్కుమంది యగునట్లు చేసితిని.**
**3యెహోవా సీయోనును ఆదరించుచున్నాడు**

**దాని పాడైన స్థలములన్నిటిని ఆదరించి**
**దాని అరణ్యస్థలములను ఏదెనువలె చేయుచున్నాడు**
**దాని యెడారి భూములు యెహోవా తోటవలె నగు నట్లు చేయుచున్నాడు**
**ఆనంద సంతోషములును కృతజ్ఞతాస్తుతియు సంగీతగానమును దానిలో వినబడును.**

**51:1 "వినుడి"** ఇది *Shema* (BDB 1033, KB 1570) అనే హెబ్రీ పదము. "చేయడానికి వినుము" అనే అర్థాన్ని కలిగి ఉంది. యెషయాలో ఈ ప్రార్థనార్థకము అనేమార్లు వస్తున్నది! ఇదే పదము ద్వితీయోపదేశకాండము 6:4-6 లోని ప్రముఖ ఏదేవత్వ ప్రార్థనను ప్రారంభిస్తున్నది.

▣ **"మీరు ఏ. . ."** ఇది విశ్వాసులైన నిబంధన ప్రజలను గురించి మాట్లాడుతున్నది (చూ. 50:10). ఇక్కడ మూడు వివరణాత్మక వచనాలు ఉన్నాయి.

1. ఎవరైతే నీతిని అనుసరిస్తారో, 1వ. వచనము
2. ఎవరైతే యెహోవాను వెదకుతారో, 1వ. వచనము
3. ఏవరైతే నా బోధను హృదయమందుంచుకొందురో, 7వ. వచనము

"విమోచన" (BDB 841, "నీతి") అనేది 2వ. వరసలోని యెహోవాకు సమాంతరముగా ఉంది కనుక ఇది బహుశా "నీతిమంతుడు" అనే పేరు కాగల అవకావముంది. "మీరు ఎవరి. . ." అనేది ఎవరైతే ఈ క్రింది వారుగా ఉంటారో ఆ విశ్వాసులను గురించి మాట్లాడుతుండవచ్చు

1. దేవునిని వెంబడించువారు, 1వ. వరుస
2. దేవునిని వెతకువారు, 2వ. వరుస

▣ **"బండ. . .గుంట"** ఇది అబ్రహాము మరియు శారాను సూచిస్తున్నది (చూ. 2వ. వచనము). అబ్రహామును పిలిచిన భౌగోళిక ప్రాంతము (అది., కల్దీయుల ఉర్) బబులోనీయుల బంధీలు ఉంచబడిన ప్రాంతము ఒకటే (చెబరు ఖాతము). యెహోవా అబ్రహాము మరియు తన వంశాన్ని ఆశీర్వదిస్తానని వాగ్ధానము చేసి ఉన్నాడు (ఆది. 12:1-3; 15:1-11; 18:18; 22:16-18).

**51:2 "మిమ్మును కనిన"** ఇది ఒక సాధారణ కాన్పును సూచిస్తున్నది (చూ. ఆది. 3:16).

▣ **"అతనిని ఆశీర్వదించి అతనిని పెక్కుమంది యగునట్లు చేసితిని"** యెహోవా రెండు విషయాలను వాగ్ధానము చేస్తున్నాడు:

1. అబ్రహామును ఆశీర్వదించుట - BDB 138, KB 159, *Piel* అసంపూర్ణ క్రియ
2. అతనిని పెక్కుమంది యగునట్లు చేయుట - BDB 915, KB 1176, *Hiphil* అసంపూర్ణక్రియ

దేవుడు అబ్రహాముకు ఒక దేశమును మరియు సంతానాన్ని వాగ్ధానము చేశాడు. తన వంశము ఇలా ఉంటుందని ఆయన వాగ్ధానము పొందాడు

1. భూమిమీదుండు రేణువుల వలె (ఆది. 13:16; 28:14; సంఖ్యా 23:10)
2. ఆకాశ నక్షత్రముల వలె (ఆది. 15:5; 22:17; 26:4)
3. సముద్ర ఇసుక రేణువుల వలె (అది., 22:17; 32:12)

యెషయా మరియు మీకా గ్రంథాలనుండి మనము ఎవరూ ఊహించని రీతిలో అబ్రహాము వంశము విస్తరించినట్లు మనము తెలిసికొన్నాము. ఇందులో "అన్యులు మరియు యూదులు) కూడ ఇమిడి ఉన్నారు (చూ. రోమా 2:28-29; 3:21-31; 4:1-25; గలతీ. 3:1-29; 6:16).

**51:3 "యెహోవా సీయోనును ఆదరించుచున్నాడు"** క్రియ "ఆదరణ" (BDB 636, KB 688, *Piel* సంపూర్ణము) 1 మరియు 2 వరుసలలో రెండు సార్లు కనిపిస్తున్నది. ఇది యెషయా గ్రంథములోని ఈ భాగములో పలుమార్లు వస్తున్న సూత్రము (చూ. 40:1 [రెండుసార్లు]; 49:13; 51:3 [రెండుసార్లు], 12:19; 52:9; 54:11; 61:2; 66:13 [మూడుసార్లు]). *Piel* యందు దీని ప్రాధాన అర్థము "ఆదరించుటకు", "ఓదార్చుటకు." అంటే దీని అర్థము చెరనుండి వారిని బయటికి తీసికొని వచ్చి సారవంతమైన వాగ్దన దేశములో వారిని పునర్నిర్మించడము (చూ. 40:1). ఇది ద్వితీయోపదేశ కాండము 27:28 లోని నిబంధన దేవుని యొక్క పునఃప్రక్రియగా ఉంది.

▣ **"పాడైన స్థలములు. . .అరణ్యస్థలములు. . .ఎడారిభూములు యెహోవా తోటవలె"** భౌతిక అందము మరియు ఫలించుట దేవుని యొక్క ఆశీర్వాదాలకు చిహ్నముగా ఉంది (చూ. లేవీకాండము 26; ద్వితీయోపదేశకాండము 27:29). ఏదేను ప్రస్తావన కేవలం సంపన్నతను మాత్రమే కాకుండా ఉన్న దేవునితో సహవాసాన్ని కూడా సూచిస్తున్నది! ఏదేను దేవుని యొక్క రక్షిత ప్రాంతము (చూ. John H. Walton, *ANE Thought and the OT* [ఎఎన్ఇ థాట్ అండ్ ది ఓటి], పే. 124).

**ప్రత్యేక అంశము: ఏదేను (BDB 727)** SPECIAL TOPIC: EDEN

**ప్రత్యేక అంశము: ఏదేను (BDB 727)**

ఏదేను ఆదికాండము 2-3 అధ్యాయాలలోని ఒక భౌగోళిక ప్రదేశము (అది., సమేరియన్ లో "పచ్చిక బయలు" లేక "సమభూమి"; యుగారిటిక్ లో ఇది, "ఒక మైదానము"), ఇందులో తన ఉన్నత సృష్టి (అది., పోలికలో మరియు స్వరూపములో, చూ. ఆది. 1:26-27; 5:1; 9:6), మానవుడు (చూ. ఆది. 2:8) కొరకు దేవునిచే నాటబడి, సిద్ధపరచబడిన తోట ఒకటి ఉన్నది. ఈ ప్రత్యేక తోట యెషయా 51:3; యెహె. 28:13; 31:9,16,18 (రెండుసార్లు); 36:35; మరియు యోవేలు 2:3 లలో సూచించబడింది.

అరామియ మూలము నుండి వచ్చిన ఈ పదమునకు స్పష్టమైన అర్థము "విస్తారత". హెబ్రీలో (BDB 727 III, 792 II) ఈ మూలమునకు అర్థము "సంతోషము" లేక "ఉల్లాసము" (అ. అర్థము). ఆదికాండము తరువాత ఈ పదము నీటిబావులకు, సారవంతమైన స్థలాలకు సాదృశ్యముగా ఉండినది.

ఏదేను తోట దేవునికి మరియు మానవునికి మధ్యన ఉండిన సంపూర్ణ సహవాసమునకు నిదర్శనముగా చెప్పబడింది. ఇది, కాబట్టి, పరలోకానికి ఒక ఊహాభావంగా మారింది (చూ. ప్రకటన 21-22)

నా వరకైతే, మానవాళి మరియు ఏదేను యొక్క సృష్టి ప్రారంభములో కాక ఆ తరువాత కొంతకాలానికి జరిగింది (అది., క్రీ.పూ. 40,000-15,000). ఇది "కాలక్రమాభివృద్ధి సృష్టికార్యక్రమము" అని పిలువబడింది. నా జీవితంలో ఈ విషయమై, బైబిలు చెపుతున్న సృష్టి యొక్క "ఎవరు" మరియు "ఎందుకు" అనేదాన్ని నేను అంగీకరించడానికి మరియు ఆధునిక విజ్ఞానశాస్త్రం నాకు తెలియజేస్తున్న "ఎందుకు" మరియు "ఎప్పుడు" అనే విషయాలను అంగీకరించుటకు ఒక విధానమై ఉంది. "పరిణామ సిద్ధాంతానికి" నేను ఇబ్బంది పడడం లేదు కాని "ప్రకృతివాదానికి" ఇబ్బంది పడుతున్నాను!

Copyright © 2014 Bible Lessons International

▣ **"ఆనంద సంతోషములును. . . కృతజ్ఞతాస్తుతియు సంగీతగానమును"** ఇది ఒక ఆనందరకరమైన సాంఘిక జీవితాన్ని ప్రతిబింబిస్తున్నది, ఇది దేవుని ఆశీర్వాదానకి కూడా ఒక చిహ్నముగా ఉంది.

51:4-8 ఇంగ్లీషులో వ్యక్తిగత సర్వనామాలు ఎన్నిసార్లు కనిపించాయో గమనించండి.

1. యెహోవా
   a. ఆయన, 4c,d, 8a వచనాలు
   b. యెహోవా, 4a, 5a, 7a
2. సేవకుడు/మెస్సయ
   a. నా, 4a,c; 6a; 7a; 8a,b,d,e వచనాలు
   b. నేను, 4b; 5b,c; 6a,c; 7b,c,d వచనాలు
   c. నా యొక్క, 4d; 5a; 6a,b,c; 7c వచనాలు

ఆహా! సేవకునికి యెహోవా యొక్క వ్యక్తిగత సన్నిధి మరియు అంకితభావము ఎంతో ఉంది కదా!

**51:4** 1 మరియు 2 వరుసల యొక్క సమాంతరమును గమనించండి:

1. ఆలకించుడి - BDB 904, KB 1151, *Hiphil* ప్రార్థనార్థకము
2. చెవియొగ్గుడి - BDB 24, KB 27, *Hiphil* ప్రార్థనార్థకము

3 మరియు 4వ. వరసలు కూడా సమాంతరాలే. యెహోవా బోధలు మరొకసారి ఆశీర్వదించడానికి ఉద్దేశింపబడడాన్ని గమనించండి:

1. ఇశ్రాయేలు
2. లోకము (చూ. 42:6; 49:6; 60:1,3); 51:5b లోని "ప్రజలు" అనే బహువచనాన్ని మరియు 51:5c లోని "ద్వీపములు" గమనించండి; అవి ఆశగా యెహోవా యొక్క సేవకుని కొరకు ఎదురుచూస్తున్నాయి.

▣ "నీతి. . .న్యాయము" ఈ రెండు నామవాచకాలు కూడా సమాంతరాలుగా ఉన్నాయి. అవి మానవాళి యెడల యెహోవా యొక్క సత్యము మరియ చిత్తమును గురించి చెపుతున్నాయి, మరియు అవి (అది., లేఖనాలు, బయలుపాట్లు) ఇప్పుడు అందరికీ లభ్యమై ఉన్నాయి.

**NASB (సవరించబడిన) వాక్యము: 51:4-8**

**4నా ప్రజలారా, నా మాట ఆలకించుడి**
**నా జనులారా, నాకు చెవియొగ్గి వినుడి.**
**ఉపదేశము నాయొద్దనుండి బయలుదేరును**
**జనములకు వెలుగు కలుగునట్లుగా నా విధిని నియ మింతును.**
**5నేను ఏర్పరచు నా నీతి సమీపముగా ఉన్నది**
**నేను కలుగజేయు రక్షణ బయలుదేరుచున్నది**
**నా బాహువులు జనములకు తీర్పుతీర్చును**
**ద్వీపవాసులు నా తట్టు చూచి నిరీక్షణ గలవా రగుదురు**
**వారు నా బాహువును ఆశ్రయింతురు.**
**6ఆకాశమువైపు కన్నులెత్తుడి క్రింద భూమిని చూడుడి**

**అంతరిక్షము పొగవలె అంతర్ధానమగును**
**భూమి వస్త్రమువలె పాతగిలిపోవును**
**అందలి నివాసులు అటువలె చనిపోవుదురు**
**నా రక్షణ నిత్యముండును నా నీతి కొట్టివేయబడదు.**
**7నీతి అనుసరించువారలారా, నా మాట వినుడి**
**నా బోధను హృదయమందుంచుకొన్న జనులారా, ఆలకించుడి**
**మనుష్యులు పెట్టు నిందకు భయపడకుడి**
**వారి దూషణ మాటలకు దిగులుపడకుడి.**
**8వస్త్రమును కొరికివేయునట్లు చిమ్మట వారిని కొరికి వేయును**
**బొద్దిక గొఱ్ఱెబొచ్చును కొరికివేయునట్లు వారిని కొరికివేయును**
**అయితే నా నీతి నిత్యము నిలుచును**
**నా రక్షణ తరతరములుండును.**

**51:5 "నా నీతి సమీపముగా ఉన్నది నేను కలుగజేయు రక్షణ బయలుదేరుచున్నది"** క్రియ (BDB 422, KB 425) ఒక *Qal* సంపూర్ణములో ఉన్నది. ఈ పద్య వరుస 46:13 కు సమాంతరముగా ఉన్నది. యెహోవా తన సేవకుని ద్వారా పని చేయడానికి సిద్ధంగా ఉన్నాడు.

5వ. వచనము అన్యజనముల యొక్క ఆత్మసంబంధ ఆకలిని ఉద్దేశిస్తున్నది. ఇశ్రాయేలీయులు వారి నిర్లక్ష్యమును బట్టి హెచ్చిరింపబడాలి. దేవుని నమ్మి అనేక మంది యూదావారు పాలస్తీనాకు తిరిగి వచ్చారు కాని మరి ఇంకా ఎక్కువ మంది రాలేదు!

ఎవరైతే ఆయన కొరకు ఆకలిగొని ఉన్నారో వారికి ఆయన లభ్యమై ఉన్నాడు. ఎవరైతే నమ్మలేదో వారు ఆయనను ఒక న్యాయాధిపతిగా చూస్తారు!

▣ **"నా బాహువులు"** ఇది 9వ. వచనము; 52:10 వలె ఒక మానవీకరణ భాషగా ఉంది. దేవునికి శరీరము లేదు. ఇది చరిత్రలో దేవుని యొక్క కార్యానికి ఒక సాదృశ్యముగా ఉంది. 41:2 లోని ప్రత్యేక అంశము చూడుము.

**51:6 "అంతరిక్షము పొగవలె అంతర్ధానమగును"** ఆకాశము మరియు భూమి ప్రాచీన సాక్ష్యాలు కాని అవి కూడా గతించి పోతాయి (చూ. 65:17; 66:22; 2 పేతురు 3:10).

▣

| | |
|---|---|
| **NASB (footnote),** | |
| **NKJV, NRSV** | **"కీటకాలు"** |
| **TEV, REB** | **"ఈగలు"** |
| **NJB** | **"పురుగులు"** |
| **JPSOA** | **"అదే విధంగా"** |

ఇది చాలా కష్టమైన వచనము. ఈ పదము బహువచనమై తరచూ "కీటకాలు" గా తర్జుమా చేయబడింది (BDB 485 I).

▣ **"నా రక్షణ తరతరములుండును"** ఈ చివరి రెండు వరుసలు సమాంతరాలు. దేవుని యొక్క నిత్యత్వము మానవాళి మరియు తన లోకము యొక్క అస్థిరత్వముతో పోల్చబడింది (చూ. 12వ. వచనము; 40:6-8; యోబు 14:1-2; కీర్త. 90:5-6; 103:15-18; మత్తయి 24:35; హెబ్రీ. 1:10-12; 1 పేతురు 1:24-25).

**51:7 "వినుడి"** ఆలోచించడానికి ఇది మరొక పిలుపు (చూ. 1వ. వచనము).

▣ **". . .వారలారా"** దేవుని ప్రజలు ఎలా సూచించబడ్డారో గమనించండి.

1. నీతిని అనుసరించువారు, 7a వచనము
2. నా బోధను హృదయమందుంచుకొన్న జనులు, 7b వ. వచనము (చూ. యిర్మీయా 31:31-34)

జ్ఞానపు వెలుగులో వారు

1. భయపడకూడదు - 7c వ. వచనము, BDB 431, KB 432, *Qal* అసంపూర్ణ క్రియ ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
2. దిగులుపడ కూడదు - 7d వ. వచనము, BDB 369, KB 365, *Qal* అసంపూర్ణ క్రియ ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది

▣ **"నా బోధను హృదయమందుంచుకొన్న జనులు"** మోషే రచనలలో ఈ సన్నిహిత మరియు స్థిరముగా లభ్యమవుతున్న సత్యము యొక్క భాషీయము ఉపయోగింపబడింది (చూ. నిర్గ. 28:29; ద్వితీ. 6:6). ఇంకా ఇది జ్ఞాన సాహిత్యములో కూడా కనిపిస్తుంది (చూ. సామె. 3:3; 7:3; Ps. 37:31; 40:8), అలాగే ప్రవచన సాహిత్యములో కూడా ఉంది (చూ. యెషయా 51:7; యిర్మీయా 17:1).

**51:8 "చిమ్మట.. .బోద్దీక"** ఈ వాక్యాభాగములో అనేక క్రిములు ఉపయోగించబడ్డాయి (చూ. 6వ. వచనము [NASB ఫూట్ నోట్], "క్రిములు"). 14:11 మరియు 66:24 లోని "పురుగులు" మరణము మరియు నాశనానికి చిహ్నాలుగా ఉపయోగించబడ్డాయి. ప్రకృతి ఇవ్వడానికి బదులు తీసికొని వెళ్ళిపోతున్నది!

▣ **"నీ నీతి. . .నా రక్షణ"** ఇవి 5వ. వచనములో కూడా ఒకటిగా ఉపయోగింపబడ్డాయి. అక్కడ ఇవి వెళ్ళిపోయాయి కాని ఇక్కడ ఇవి నిరంతరము ఉంటాయి. 45:17 లోని ప్రత్యేక అంశము చూడుము. అవిశ్వాసుల మరియు విశ్వాసుల విధికి ఎంత తేడా ఉంది!

**NASB (సవరించబడిన) వాక్యము: 51:9-11**

**9యెహోవా బాహువా, లెమ్ము లెమ్ము బలము తొడుగుకొమ్ము**
**పూర్వపుకాలములలోను పురాతన తరములలోను లేచి నట్లు లెమ్ము**
**రాహాబును తుత్తునియలుగా నరికివేసినవాడవు నీవే గదా?**
**మకరమును పొడిచినవాడవు నీవే గదా?**
**10అగాధ జలములుగల సముద్రమును ఇంకిపోజేసిన వాడవు నీవే గదా?**

**విమోచింపబడినవారు దాటిపోవునట్లు**

**సముద్రాగాధ స్థలములను త్రోవగా చేసినవాడవు నీవే గదా?**

**[11]యెహోవా విమోచించినవారు**

**సంగీతనాదముతో సీయోనునకు తిరిగి వచ్చెదరు**

**నిత్యసంతోషము వారి తలలమీద ఉండును**

**వారు సంతోషానందము గలవారగుదురు**

**దుఃఖమును నిట్టూర్పును తొలగిపోవును.**

**51:9 "లెమ్ము, లెమ్ము"** ఈ త్రైక ప్రార్థనార్థకము (BDB 734, KB 802, *Qal* ప్రార్థనార్థకము) కార్యాము చేయడానికి పిలుస్తున్నది: (1) దేవుని తరపున పనిచేయడానికి, 9వ. వచనము మరియు (2) ఇశ్రాయేలు తరపున పనిచేయడానికి, 17వ. వచనము (చూ. 52:1,11).

▣ **"పూర్వకాలములో లేచినట్లు లెమ్ము"** ఇది నిర్గమములో యెహోవా యొక్క కార్యానికి ఒక సూచనగా ఉంది (చూ. నిర్గమకాండము 6:6; ద్వితీ. 4:34; 5:15; 26:8).

▣ **"రాహాబు. . .మరకము"** ఈ పదము (KB 1193) నకు మూడు ఉపయోగాలు ఉన్నాయి.

1. ఇతిహాసపరమైన సముద్ర మరకము – యెషయా 51:9; Job 9:13; 26:12; Ps. 74:13; 89:10; 148:7
2. ప్రవహించే నైలు నది మీది ఆధారంగా ఐగుప్తుకు ఒక సాదృశ్యము – యెషయా 30:7; కీర్త. 87:4; యెహె. 29:3
3. "గర్విష్టులు" (NASB, BDB 923) లేక యెహోవా యొక్క శత్రువులు – కీర్త. 40:5

1 వ. సంఖ్య లోనిది యోబు 7:12 లోని "మకరము" (BDB 49) చేత రూపొందించబడింది.

**51:10 "అగాధము"** ఇది కూడా ఒక ఇతిహాసాలకు సంబంధించిన పదము, సుమేరియా మరియు బబులోనీయుల సృష్టివృత్తాంతాలలో ఉపయోగింపబడింది. బైబిలులో ఇది దేవుడు కాదు (చూ. ఆది. 1:2) కాని జలముల అగాధముగా – *tiamat* (BDB 1062, 63:13)గా ఉంది.

▣ **"విమోచింపబడినవారు దాటిపోవునట్లు. . . త్రోవ"** ఇది ఐగుప్తు నుండి నిర్గమ కాలంలో ఎఱ్ఱసముద్రము చీలడానికి ఒక సూచనగా ఉంది (చూ. నిర్గమకాండము 14,15).

**51:11** దేవుడు తన ప్రజలను ఐగుప్తీయుల బానిసత్వము నుండి విడిపించినట్లు, ఆయన తన ప్రజలను అష్షూరీయుల మరియు బబులోనీయులు చెరనుండి కూడా విడిపిస్తాడు! అబ్రహాము యొక్క సంతానము వాగ్దాన భూమికి తిరిగి వస్తారు.

▣ **"నిత్యసంతోషము"** "నిరంతరము" అనేది '*olam* (BDB 761) అనే పదము. 45:17 లోని ప్రత్యేక అంశము చూడుము. యెషయా దీనిని క్రొత్త యుగమును గురించి చెప్పడానికి ఉపయోగించాడు.

1. నిత్యనిబంధన, 24:5; 55:3; 61:8
2. యెహోవా ఒకక నిత్యాశ్రయదుర్గము, 26:4

3. నిత్యానందము, 35:10; 51:11; 61:2
4. నిత్యదేవుడు, 40:28
5. నిత్యరక్షణ, 45:17
6. నిత్యకృప (*Hesed*), 54:8
7. నిత్యపరిపాలన, 55:13
8. నిత్యనామము, 56:5; 63:12,16
9. నిత్యకాంతి, 60:19,20

33:14 లో దుర్మార్గులకు నిత్య శిక్ష కొరకు "నిత్యాగ్ని" అనే వ్యతిరేకానికి సంబంధిన పదము ఉపయోగింపబడింది. యెషయా తరచూ దేవుని కోపాన్ని చెప్పడానికి "అగ్ని" ని ఉపయోగించాడు (చూ. 9:18,19; 10:16; 47:14), కాని ఇక్కడ మాత్రము "నిరంతరము" అనేది ఉంది (చూ. దాని. 12:2).

**NASB (సవరించబడిన) వాక్యము: 51:12-13**

**12నేను నేనే మిమ్ము నోదార్చువాడను**
**చనిపోవు నరునికి తృణమాత్రుడగు నరునికి ఎందుకు భయపడుదువు?**
**13బాధపెట్టువాడు నాశనము చేయుటకుసిద్ధపడునప్పుడు**
**వాని క్రోధమునుబట్టి నిత్యము భయపడుచు,**
**ఆకాశములను వ్యాపింపజేసి భూమి పునాదులనువేసిన యెహోవాను నీ సృష్టికర్తయైన యెహోవాను మరచుదువా?**
**బాధపెట్టువాని క్రోధము ఏమాయెను?**

**51:12 "నరునికి. . .నరునికి"** ఇది మానవుని గురించి చెప్పడానికి హెబ్రీసంబంధిత విధానము (చూ. కీర్త. 8:4; యెహె. 2:1). ఆ తరువాత ఇది యేసుకు పేరుగా మారింది ఎందుకంటే ఇది ఆయన మానవత్వాన్ని మరియు ఎందుకంటే దాని. 7:13 లోని తన దైవత్వమును బట్టి అలా పిలువబడింది.

**ప్రత్యేక అంశము: మనుష్యకుమారుడు (దానియేలు 7:13 నుండి)** SPECIAL TOPIC: SON OF MAN

**ప్రత్యేక అంశము: మనుష్యకుమారుడు (దానియేలు 7:13 నుండి)**

అరామియ వచనము ("*ben enosh*," BDB 1085 నిర్మాణము మరియు 1081) "మనుష్యకుమారుడు" కీర్తనలు మరియు యెహెజ్కేలు గ్రంథాలలో ఉన్న ఇదే హెబ్రీ పదము ("*ben adam*") నకు భిన్నముగా ఉంది. రెండు పదాలు కూడా యోబు 25:6; కీర్త. 8:4; 90:3; 144:3; యెషయా 13:12 లలో సమాంతరముగా ఉపయోగింపబడ్డాయి. ఇది స్పష్టంగా మెస్సయను సూచిస్తున్నది మరియు ఇది తన మానవత్వానికి జత కలిపింది (చూ. 8:17; యోబు 25:6; కీర్త. 8:4; యెహె. 2:1 [మరియు ఇంకా చాలా] యెహెజ్కేలు నందు), ఇది అరామియ మరియు హెబ్రీ వచనాలలోని తన దైవత్వముతో పాటు "మనుష్యకుమారుడు" అనే అర్థాన్ని కలిగి ఉంది ఎందుకంటే దేవునికి మేఘాలు వాహనాలుగా ఉన్నాయి (చూ. దాని. 7:13; మత్తయి 24:30; 26:64; మార్కు 13:26; 14:62; ప్రక. 1:7; 14:14).

క్రొ.ని. ఈ వచనాన్ని యేసు తనకు తాను ఉపయోగించుకొన్నాడు. రబ్బీల యూదాతత్వములోని మెస్సయ కొరకు ఇది ఉపయోగింపబడలేదు. దీనికి మినహావాదం, జాతివాదం, మిలటరీ వాదం అనే శబ్దార్థాలు లేవు. ప్రత్యేకించి ఇది మెస్సను ఒక పూర్తి

మానవుడు మరియు ఒక పూర్తి దేవుడుగా వివరించడానికి చెప్పబడింది (చూ. 1 యోహాను 4:1-3). దానియేలు దీనిని మొదట దీని దైవిక అంశము మీద గురితో ప్రయోగించాడు!

యేసు ఈ పదాన్ని తనకు తాను మూడు భావాలతో ఉపయోగించుకొన్నాడు.

1. తన శ్రమలు మరియు మరణము (ఉదా. మార్కు 8:31; 10:45; 14:21; లూకా 9:22,44)
2. ఒక న్యాయాధిపతి వలె తన రాకడ (ఉదా. మత్తయి 16:27; 25:31; యోహాను 5:27)
3. తన రాజ్యామును స్థాపించడానికి మహిమతో తన రాకడ (మత్తయి 16:28; 19:28; మార్కు 13:26-27; 14:62)

Jewish Study Bible, పే. 1657 నుండి (ఇంకా George E. Ladd, *A Theology of the New Testament* [ఎ థియోలజీ ఆఫ్ ది న్యూ టెస్టమెంట్], 136-139 పేజీలు కూడా చూడుము) ఆతరువాతి యూదా పరంపరలు దానియేలులోని ఈ వాక్యము గురించి జాబితా చేశాయి.

1. ఈ సందర్భము మెస్సయకు సంబంధించినది (చూ. I ఎనోకు 46:1; 48:10; 4 ఎజ్రా [2 ఎజ్డ్రాస్] 13వ. అద్యాయం; b. Sanh. 98a)
2. ఈ సందర్భములోని అన్ని ప్రవచనాలు అప్పటికే నెరవేరిపోయి ఉన్నాయి (చూ. b. Sanh. 97b)
3. ఈ సందర్భము అంత్యకాలమును సూచించుట లేదు (చూ. Gen. Rab. 98:2)
4. ఈ సందర్భము ఇశ్రాయేలును ప్రదర్శిస్తున్నది (చూ. Ibn Ezra and Rashi)

Copyright © 2014 Bible Lessons International

▣ **"చనిపోవు. . . తృణమాత్రుడగు నరునికి"** ఈ సమాంతరత మానవుని కొద్దిపాటి జీవితము మరియు దాని అస్థిరతను ఉద్ఘాటిస్తున్నది (చూ. 40:6,7; యోబు 14:1-2; కీర్త. 90:5-6; 103:15; 1 పేతురు. 1:24). ఈ సందర్భము, 1 పేతురు 1:24-25 వలె, తన సృష్టితో దేవుని యొక్క నిత్యత్వము మరియు శక్తికి భిన్నమై ఉంది (అది., 13వ. వచనములోని యెహోవా సృష్టికర్తగా).

**51:13** ఇది బహుశా యెహోవాకు మారుగా *Ba'al* దేవతను ఒక సృష్టికర్త, ప్రాణదాత మరియు సాఫల్య దేవతగా ఆరాధించే దేవుని ప్రజల విగ్రహారాధనకు నీలినీడవలె ఉంది. వారి విగ్రహారాధనే వారి బహిష్కరణ మరియు అణగద్రొక్కబడే కార్యాలకు గురి చేసింది, దేవుడు వీటిని వారి మీదికి సమ్మతించాడు.

### NASB (సవరించబడిన) వాక్యము: 51:14-16

**[14]క్రుంగబడినవాడు త్వరగా విడుదల పొందును అతడు గోతిలోనికి పోడు చనిపోడు అతనికి ఆహారము తప్పదు. [15]నేను నీ దేవుడనైన యెహోవాను సముద్రముయొక్క కెరటములు ఘోషించునట్లు దాని రేపువాడను నేనే. సైన్యములకధిపతియగు యెహోవా అని ఆయనకు పేరు. [16]నేను ఆకాశములను స్థాపించునట్లును భూమి పునాదులను వేయునట్లును నాజనము నీవేయని సీయోనుతో చెప్పునట్లును నీ నోట నా మాటలు ఉంచి నా చేతినీడలో నిన్ను కప్పియున్నాను.**

**51:14** ఈ వచనాలు చెరశాలలోని ప్రజలను గురించి చెపుతున్నాయి, "గుంత" (BDB 1001, KB 1472) అనే పదము ఉపయోగించినప్పటికి వారు స్వతంత్రులు చేయబడ్డారు, గుంత అనే పదము ఈ క్రిందివాటిని సూచిస్తున్నది

1. సమాధి లేక *Sheol* - యోబు 33:22,24,28; కీర్త. 16:10; 49:9
2. ఇక్కడ సమాంతరత్వము "చెరశాల" ను ప్రతిపాదిస్తున్నది

**51:15** 9-11 వచనాల వలె ఈ వచనము ఐగుప్తు నుండి తన ప్రజలను యెహోవా విడిపించుటను సూచిస్తున్నది. అలాగే, 9,10 వచనాల వలె, ఇక్కడ ఆదికాండము 1 లోని యెహోవా జలములను విభజించి, వాటిని నియంత్రించ దానికి సూచిన సూఛాయగా ఉంది. 10వ. వచనములో పూర్తి నోట్స్ చూడుము.

▣ **"(సైన్యములకధిపతియగు యెహోవా అని ఆయనకు పేరు)"** "అధిపతి" అనే పదము రెండు విధాలుగా ఉపయోగింపబడింది:

1. యెహోవా ఒక సృష్టికర్త మరియు నక్షత్రమండలము మరియు గ్రహాలను ఆధీనతలో ఉంచుకొనిని వాని వలె
2. యెహోవా ఒక దూతసమూహాలకు ఒక సైన్యాధిపతి వలె

రెండు భావాలు కూడా ఆకాశ గ్రహాలను దేవుళ్ళుగా మార్చి బబులోనీయులు నక్షత్రమండలాన్ని పూజిస్తున్నదానికి ఒక ప్రతిఘటనకాగల అవకాశముంది. 40:3 లోని ప్రత్యేక అంశము: దేవునికి ఇవ్వబడిన పేర్లు చూడుము.

**51:16** ఇక్కడ ఈ వచనములో మూడు *Qal* భావరూపకాలు ఉన్నాయి.

1. స్థాపించుటకు (BDB 642, KB 694)
2. కనుగొనుటకు లేక పునాదులు వేయుటకు (BDB 413, KB 417)
3. చెప్పుటకు (BDB 55, KB 65)

ఈ సందర్భములో ఈ వచనము తిరగివస్తున్న ఇశ్రాయేలు విమోచనకు సంబంధించినది. ఏదిఏమైనా, మానవులు పూర్తిచేయడానికి భావరూపకాలు చాలా బలంగా ఉన్నాయి. కాబట్టి, ఇది దేవుని ప్రత్యేక ఇశ్రాయేలు అయిని "సేవకుడు" ను ఇది సూచిస్తున్నది, ఆయన ఇశ్రాయేలీయులు దేనినైతే చేజాలక పోయారో దానిని పూర్తి చేస్తాడు. 40:53 అధ్యాయాలలోని సామూహిక ఇశ్రాయేలీయులు నుండి వచ్చిన "సేవకుడు" అనే పేరు, 41:8-9; 42:1,19; 43:10, 49:1-7 మరియు 52:13-53:12 లోని "వ్యక్తిగత" పేరు లోనికి కొనసాగుతున్నది.

**NASB (సవరించబడిన) వాక్యము: 51:17-20**

**17యెరూషలేమా, లెమ్ము లెమ్ము**
**యెహోవా క్రోధపాత్రను ఆయన చేతినుండి పుచ్చు కొని త్రాగినదానా,**
**తూలిపడజేయు పాత్రలోనిదంతటిని త్రాగినదానా, నిలువుము.**
**18ఆమె కనిన కుమారులందరిలో ఆమెకు దారి చూప గలవాడెవడును లేకపోయెను.**
**ఆమె పెంచిన కుమారులందరిలో ఆమెను చెయిపట్టు కొనువాడెవడును లేకపోయెను.**
**19ఈ రెండు అపాయములు నీకు సంభవించెను**
**నిన్ను ఓదార్చగలవాడెక్కడ ఉన్నాడు?**
**పాడు నాశనము కరవు ఖడ్గము నీకు ప్రాప్తించెను,**
**నేను నిన్నెట్లు ఓదార్చుదును?**
**నీ కుమారులు మూర్ఛిల్లియున్నారు**
**దుప్పి వలలో చిక్కు పడినట్లు వీధులన్నిటి చివరలలో వారు పడియున్నారు.**
**20యెహోవా క్రోధముతోను నీ దేవుని గద్దింపుతోను వారు నిండియున్నారు.**

**51:17-20** యెహోవా తన ప్రజలను తాను పూర్తిచేసిన శిక్షను విదిలించుకొని, యెరూషలేముకు తిరగి రావడానికి సిద్ధపడమని ప్రోత్సహిస్తున్నాడు!

**51:17 "యెరూషలేమా, లెమ్ము లెమ్ము. . .నిలువుము!"** విశేషించి చెప్పడానికి ఉపయోగించిన మూడు వరుస ప్రార్ధనార్ధకాలు ఇవి.

1. లెమ్ము - *Hithpolel* లేక *Hithpael* (BDB 734, KB 802)
2. తిరిగి చెప్పబడింది
3. నిలువుము – *Qal* (BDB 877, KB 1086)

▣ **"క్రోధపాత్ర. . .తూలిపడజేయుపాత్ర"** ఇవి రెండు సమాంతర పదాలుగా గాఉండి, ఒక మత్తుపానీయము త్రాగి ఒకడు తూలిపడునట్లు ఒక జాతీయపదాన్ని సూచిస్తున్నది (చూ. 29:9; 63:6; యోబు 21:20; కీర్త. 60:3; 75:8; యిర్మీయా 25:15-16; 51:17; విలా. 4:21; యెహె. 23:32-34). అలాగే క్రొ.ని. లోని దాని ఉపయోగాన్ని కూడా గమనింపుము.

1. యేసు పాపమును మోసుకొని పోవవాని వలె - మత్తయి 20:22; 26:38-42; మార్కు 14:36; లూకా 22:42; యోహాను 18:11
2. మృగమును పూజించువారు - ప్రక. 14:10; 16:19; 19:15

**51:19** నిబంధన ప్రజలకు ఏమి జరిగిందో మరియు బబులోనుకు ఏమి జరుగున్నదో గమనించండి.

1. పాడుచేయు (BDB 994)
2. నాశనము (BDB 991)
3. కరువు (BDB 944)
4. ఖడ్గము (BDB 352)

బబులోనును ఓదార్చడానికి ఎవడును లేడు; అబ్రహాము సంతానాన్ని ఓదార్చడానికి ఎవడును లేడు (చూ. 3,12 వచనాలు; 40:1).

**51:20** అష్షూరు మరియు బబులోను ఒక పట్టణాన్ని ముట్టడించినప్పుడు వారు ముసలి, యౌవ్వన మరియు ఆయాప్రాంతాలలోని ప్రముఖులను (అది., "ప్రతి వీధి పెద్దలు) చంపేవారు. ఇప్పుడు ఈ దుర్మార్గము వారికి జరుగుతున్నది.

**NASB (సవరించబడిన) వాక్యము: 51:21-23**

**21ద్రాక్షారసములేకయే మత్తురాలవై శ్రమపడినదానా, ఈ మాట వినుము.**
**22నీ ప్రభువగు యెహోవా**
**తన జనులనిమిత్తము వ్యాజ్యెమాడు నీ దేవుడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**ఇదిగో తూలిపడజేయు పాత్రను నా క్రోధ పాత్రను నీ చేతిలోనుండి తీసివేసియున్నాను**
**నీవికను దానిలోనిది త్రాగవు.**
**23నిన్ను బాధపరచువారిచేతిలో దాని పెట్టెదను**
**మేము దాటిపోవునట్లు క్రిందికి వంగి సాగిలపడుమని వారు నీతో చెప్పగా**
**నీవు నీ వీపును దాటువారికి దారిగాచేసి నేలకు దానిని వంచితివి గదా**

**వారికే ఆ పాత్రను త్రాగనిచ్చెదను.**

**51:21-23** ఇశ్రాయేలు మరియు యూదాను నాశనము చేసిన తన కోపపాత్రను తీసివేస్తానని దేవుడు వాగ్ధానము చేస్తున్నాడు, మరియు దానిని ఇప్పుడు వారిని హింసించిన వారికి ఇస్తున్నాడు. అష్షూరు మరియు బబులోను దేనినైతే విత్తినారో సరిగ్గా దానిని కోసుకొంటున్నారు (చూ. 17:10; 32:19; గలతీ. 6:7-10)! దేవుడు కాలాన్ని మరియు చరిత్రను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు!

**51:23 "మిమ్మును దాటిపోవునట్లు"** ఈ ఓడిపోయి మరణించిన వారి మీద నడిచిపోతున్నట్లు ఉన్న చిత్రము ఐగుప్తీయుల గోడల మీద చిత్రింపబడి ఉంది (చూ. IVP Bible Background Commentary, పే. 633).

1. "సాగిలపడుము" - *Qal* ప్రార్ధనార్ధకము (BDB 1005, KB 1457)
2. "నీ మీద నడుచునట్లు" *Qal* ఉద్బోధకము (BDB 716, KB 778)

# యెషయా 52:1-12

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| కుంగిన సీయోను కొరకు ఎన్నుకొనుట | దేవుడు యెరూషలేమును విమోచించుట | దేవుని యొక్క బంధుత్వము (51:17-5212) | దేవుడు యెరూషలేమును కాపాడుతాడు | యెరూషలేము యొక్క విముక్తి |
| 52:1-2 (1-2) | 52:1-2 (1-2) | 52:1-2 (1-2) | 52:1-2 (1-2) | 52:1-2 (1-2) |
| 52:3-6 | 52:3 (3) | 52:3-6 | 52:3-6 | 52:3-6 (3-6) |
| | 52:4-6 (4-6) | | | |
| 52:7-10 (7-10) | 52:7-10 (7-10) | 52:7-10 (7-10) | 52:7-8 (7-8) | 52:7-12 (7-12) |
| | | | 52:9-12 (9-12) | |
| 52:11-12 (11-12) | 52:11-12 (11-12) | 52:11-12 (11-12) | | |
| హెచ్చింపబడిన సేవకుడు | పాపములను మోస్తున్న సేవకుని కీర్తన (52:13-53:12) | సేవకుని యొక్క నాల్గవ కీర్తన (52:13-53:12) | శ్రమలనొందే సేవకుడు (52:13-53:12) | సేవకుని యొక్క నాల్గవ కీర్తన (52:13-53:12) |
| 52:13-15 (13-15) | 52:13-15 (13-15) | 52:13-15 (13-15) | 52:13-15 (13-15) | 52:13-15 (13-15) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతృష్టి

A. 51వ. అధ్యాయం యొక్క సందర్భము 52:12 వరకు కొనసాగుతున్నది

B. ప్రార్థనార్థకాలు ఉద్దేశిస్తున్న వివిధ ప్రజలను గమనించండి (52:1-52:12).
   1. నా జనులారా. . .నా ప్రజలారా (51:4-8)
      a. ఆలకింపుము - *Hiphil* (BDB 904, KB 1151)
      b. చెవియొగ్గుము - *Hiphil* (BDB 24, KB 27)
      c. నీ కన్నులు పైకెత్తుము - *Qal* (BDB 669, KB 724)
      d. చూడుము - *Hiphil* (BDB 613, KB 661)
      e. వినుము - *Qal* (BDB 1033, KB 1570)
   2. యెహోవా బాహువులారా (51:9-11)
      a. లెమ్ము – *Qal* (BDB 734, KB 802)
      b. లెమ్ము – "a" వలెనే
      c. తొడుగుకొమ్ము - *Qal* (BDB 527, KB 519)
      d. లెమ్ము – "a" వలెనే
   3. యెరూషలేమా (51:17-23)
      a. లెమ్ము - *Hithpolel* లేక *Hithpael* (BDB 734, KB 802)
      b. లెమ్ము - "a" వలెనే
      c. నిలువుము - *Qal* (BDB 872, KB 1086)
   4. సీయోనా, యెరూషలేమా (52:1)
      a. లెమ్ము - *Qal* (BDB 734, KB 802)
      b. లెమ్ము - "a" వలెనే
      c. ధరించుకొనుము - *Qal* (BDB 527, KB 519)
      d. ధరించుకొనుము – "c" వలెనే
   5. బంధింపబడిన వారలారా (52:5)
      a. దులుపుకొమ్ము - *Hithpael* (BDB 654, KB 707)
      b. కూర్చుండుము - *Qal* (BDB 877, KB 1086)

c. విప్పివేసికొనుము - *Hithpael* (BDB 605, KB 647 [MT లో పుంలింగముంది కాని అయితే *qere* ఒక స్త్రీలింగముగా ఉంది])

6. చెప్పబడనిది (52:11-12, #1,3,4 లేక 5 కు సరిపోతుంది)
   a. చేయుడి - *Qal* (BDB 822, KB 953)
   b. ఉత్సహించుడి - *Piel* (BDB 943, KB 1247)
7. చెప్పబడనిది (52:11-12, #1,3,4, లేక 5 సరిపోతుంది)
   a. తొలిగిపోవుడి - *Qal* (BDB 693, KB 747)
   b. తొలిగిపోవుడి – "a" వలెనే
   c. వెళ్ళుడి - *Qal* (BDB 422, KB 425)
   d. దేనిని ముట్టకుడి - *Qal* అసంపూర్ణ క్రియ ఒక జస్సీవు భావంతో ఉపయోగించబడింది (BDB 619, KB 668)
   e. వెళ్ళుడి – "c" వలెనే
   f. పవిత్రపరచుకొనుడి - *Niphal* (BDB 140, KB 162)

**పదము మరియు పదబంధాల అధ్యయం**

**NASB (సవరించబడిన) వాక్యము: 52:1-2**

**1 సీయోనూ, లెమ్ము లెమ్ము,**
**నీ బలము ధరించుకొనుము**
**పరిశుద్ధ పట్టణమైన యెరూషలేమా,**
**నీ సుందర వస్త్రములను ధరించుకొనుము**
**ఇకమీదట సున్నతిపొందని వాడొకడైనను అపవిత్రుడొకడైనను నీ లోపలికి రాడు.**
**2 ధూళి దులుపుకొనుము యెరూషలేమా,**
**లేచి కూర్చుండుము చెరపట్టబడిన సీయోను కుమారీ,**
**నీ మెడకట్లు విప్పివేసికొనుము.**

**52:1-2 "లెమ్ము.. .ధరించుకొనుము. . .దులుపుకొనుము. . .విప్పివేసుకొనుము"** ఇవి 51:9, 17 లాగా, వరుస ప్రార్థనార్థకాలు (సందర్భానుచిత అంత్దృష్టి, B చూడుము). చాలామంది దీనిని 47:1సగం లోని బబులోను పట్టణ స్థితికి వ్యతిరేకంగా పోల్చుకొంటారు.

**52:1e "ఇకమీదట సున్నతిపొందని వాడొకడైనను**
**అపవిత్రుడొకడైనను నీ లోపలికి రాడు"** దీనిని అన్యులు విమోచననుండి ఒక మినహాయింపు వలె సూచిస్తున్నట్లు తీసికొనకూడదు కాని ఏ అన్య దేశము కాని వాగ్దాన దేశము మీదికి మరలా దాడి చేయదు. బహుశా ప్రక. 21:27 లోని యోహాను యొక్క ఊహాభావానికి ఇదే ఆధారమై ఉండచ్చు.

**52:2**

**NASB, NRSV,**

**NJB, NET** **"చెరపట్టబడిన"**

**NKJV** **"కూర్చుండుము"**

**LXX, Vulgate,**

**TEV, JPSOA** **"కుర్చొనుము [నీ సింహాసనము మీద]"**

MT లో "కూర్చొనుము" (BDB 442, KB 444, *Qal* ప్రార్థనార్థకము יבשׁ కాని ఆ తరువాత వచనము ויבשׁ (BDB 985), "చెరపట్టబడిన" గా తర్జుమా చేయబడింది). UBS Text Project "కూర్చొండుము" అనే దానికి B రేటింగ్ ఇచ్చింది (కొంత సందేహము). ఇశ్రాయేలు లేచి నిలబడి, వారి సింహాసము మీద కూర్చొండవలెను.

▣ **"విప్పివేసికొనుము"** ఇక్కడ ఈ ప్రదేశములోనే MT నందు *Hithpael* ప్రార్థనార్థక నిర్మాణమైన పుంలింగ బహువచనము ఉంది, కాని మసోరెటిక్ పండితులు ఒక స్త్రీలింగ ఏకవచన (*qere*) నిర్మాణాన్ని ప్రతిపాదించింది.

**NASB (సవరించబడిన) వాక్యము: 52:3-6**

**[3]యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు మీరు ఊరకయే అమ్మబడితిరి గదా రూకలియ్యకయే మీరు విమోచింపబడెదరు. [4]దేవుడైన యెహోవా అనుకొనుచున్న దేమనగా తాత్కాల నివాసము చేయుటకై పూర్వకాలమున నా జనులు ఐగుప్తునకు పోయిరి. మరియు అష్షూరు నిర్నిమిత్తముగా వారిని బాధపరచెను. [5]నా జనులు ఊరకయే కొనిపోబడియున్నారు వారిని బాధపరచువారు వారిని చూచి గర్జించు చున్నారు ఇదే యెహోవా వాక్కు దినమెల్ల నా నామము దూషింపబడుచున్నది [6]కావున ఇచ్చట నేనేమి చేయవలెను? ఇదే యెహోవా వాక్కు. నా జనులు నా నామము తెలిసికొందురు నేనున్నానని చెప్పువాడను నేనే అని వారు ఆ దినమున తెలిసికొందురు.**

**52:3 "రూకలియ్యకయే మీరు విమోచింపబడెదరు"** ఈ వచనాన్ని 45:13 వచనాల వెలుగులో చూడాలి. కోరేషు యూదులు తిరిగి స్వేచ్ఛగా తిరిగి రావడానికి సమ్మతించాడు. కోరేషు అష్షూరీయుల మరియు బబులోనీయుల ఇద్దరి సిద్ధాంతాల పునర్నిర్దేశతను తల్లక్రిందులు చేసాడు. ఆయన గెలిచిన ప్రజలందరిని తిరిగి స్వస్థలానికి వెళ్ళడానికి మరియు వారి స్వజాతి దేవాలయాలను తిరిగి నిర్మించుకోవడానికి సమ్మతించాడు. తన సాంమ్రాజ్యానికి ఆజ్ఞను పనర్నించడానికి ఇది ఒక విధానము మరియు ఇంకా ఆయన ఒక మూఢనమ్మకాలను నమ్మువాడు, తన కొరకు తన వంశము కొరకు వారు తన దేవుళ్ళను ప్రార్థిస్తారని నమ్ముకొన్నాడు.

**52:4-5 5వ. వచనము,** బబులోను పేరుపెట్టి చెప్పకపోయినా, ఇది బబులోనీయుల నిర్గమాన్ని సూచిస్తున్నది. ఈ వచనాలు మునుపు జరిగిన అన్యాయము వైపు చూస్తున్నాయి (అది., ఐగుప్తు మరియు అష్షూరు). సిద్ధాంతపరంగా ఇశ్రాయేలు మరియు యూదా యెహోవాకు విరోధంగా చేసిన పాపమును బట్టి వారు చెరపట్టబడ్డారు (చూ. 43:22-24; 50:1).

**52:4 "ఐగుప్తు. . .అష్షూరు"** బబులోనుకు ముందు ఈ ఇద్దరూ యూదుల యొక్క మునుపటి శత్రువులు (చూ. 10:5 సగం).

**52:5** ఈ హెబ్రీ వాక్యాన్ని అనేక విధాలుగా చూడవచ్చు.

1. పరిపాలకుడు ("ఎవరైతే పాలిస్తారో,"BDB 605, KB 647, *Qal* అసమాపక క్రియ)

a. యెరూషలేము పతనమును బట్టి "రోదిస్తున్న" యెరూషలేము నాయకులు (BDB 410, KB 413, *Hiphil* అసంపూర్ణ క్రియ)

b. యెరూషలేము పతనము కాగా బబులోను నాయకులు "అపహాసము" చేస్తున్నారు

▣ **"నా నామము దూషింపబడుచున్నది"** ఈ క్రియ (BDB 610, KB 658) చాలా అరుదైన *Hithpolel* రూపకము. దేవుని పేరు ఇశ్రాయేలీయుల స్థితితో జతచేయబడి ఉంది. ఇశ్రాయేలు యొక్క మంచితనమును బట్టి దేవుని ప్రవర్తించుట లేదు కాని తన నామమును బట్టి కార్యము చేస్తాడు (చూ. 48:11; యెహె. 20:9,14,22,44; 36:19-20,22-23; దాని. 9:17-19; రోమా 2:24).

**52:6** యెహోవా యొక్క విమోచనను బట్టి తన ప్రజలు ఆయన తన నిబంధనను తిరిగి నిర్మిస్తున్నాడని తెలుసుకొన్నారు. తన పేరుకు మళ్ళీ అర్థము వచ్చింది!

**ప్రత్యేక అంశము: యెహోవా "నామము"**SPECIAL TOPIC: "THE NAME" OF YHWH (OT)

**ప్రత్యేక అంశము: యెహోవా "నామము"**

యెహోవాకు ప్రత్యామ్నాయముగా వాడబడిన "నామము", నిర్గ. 23:20-33లో ఉపయోగించిన "దేవదూత" కు సమాంతరము. ఇక్కడ ఈ దేవుదూతను గురించి "నాపేరు ఆయనలో ఉంది" అని తెలపడమైనది. ఇదే ప్రత్యామ్నాయము "ఆయన మహిమ" (ఉదా. యోహాను 1:14; 17:22) ఉపయోగములో కూడా చూడగలము. అన్ని ప్రయత్నాలు యెహోవా యొక్క వ్యక్తిగత మానవావతార ప్రత్యక్షతను మృదువుచేయడానికే (చూ. నిర్గ. 3:13-16; 6:3). యెహోవా రూఢిగా మానవ భాషతో మాట్లాడాడు అయితే అయన సృష్టి అంతటా ఒక ఆత్మగా ఉన్నాడు అనేది కూడా తెలిసిన విషయమే (చూ. 1 రాజులు 8:27; కీర్త. 139:7-16; యిర్మీయా 23:24; అ.కా. 7:49 ఉదాహరణలు, యెషయా 66:1).

యెహోవా దైవతత్వమును మరియు వ్యక్తిగత ప్రత్యక్షతను తెలియజేసే "నామము" అనేదానికి అనేక ఉదాహరణలు కలవు.

1. ద్వితీ. 12:5; 2 సమూ. 7:13; 1 రాజు. 9:3; 11:36
2. ద్వితీ. 28:58
3. కీర్త. 5:11; 7:17; 9:10; 33:21; 68:4; 91:14; 103:1; 105:3; 145:21
4. యెషయా 48:9; 56:6
5. యెహెజ్కేలు 20:44; 36:21; 39:7
6. ఆమోసు 2:7
7. యోహాను 17:6,11,26

"ప్రార్థనచేయుట" (అది., ఆరాధించుట) అనే దానికి భావము యెహోవా నామము అని ఆదికాండము మొదటిలో మనకు కనిపిస్తుంది.

1. 4:26, సేతు వంశక్రమము
2. 12:8, అబ్రాహాము
3. 13:4, అబ్రాహాము
4. 16:13, హాగరు
5. 21:33, అబ్రాహాము

6. 26:25, ఇస్సాకు

మరియు నిర్గమకాండములో

1. 5:22-23, నీ నామములో మాట్లాడుట
2. 9:16, భూమియందంతట నా నామమును తెలియజేయుట (చూ. రోమా 9:17)
3. 20:7, నీ ప్రభువును దేవుడైన వాని నామమును వ్యర్థముగా తీసికొనకూడదు (చూ. లేవీ. 19:12; ద్వితీ. 5:11; 6:13; 10:20)
4. 20:24, ఎక్కడైతే నా నామము గుర్తింపబడుటకు కారణమవుతుందో (చూ. ద్వితీ. 12:5; 26:2)
5. 23:20-21, దేవదూత ("ఆయనలో నా పేరు ఉంది కనుక")
6. 34:5-7, మోషే ప్రభువు పేరుతో ప్రార్థన చేసెను. ఇవి యెహోవా స్వభావాన్ని వివరించి చెప్పడానికి కావలసినన్ని వాక్యాలు (చూ. నెహెమ్యా 9:17; కీర్త. 103:8; యోవేలు 2:13)

పేరును బట్టి ఒకని తెలిసికోవడము ఒక సన్నిహిత్వాన్ని తెలియజేస్తుంది (చూ. నిర్గ. 33:12); మోషేకు యెహోవా నామము తెలుసు, 33:17లో యెహోవాకు మోషే పేరు తెలుసు. ఈ సందర్భములో మోషే దేవుని మహిమను చూడానికి ఆశించాడు (చూ. 18వ. వచనము), అయితే దేవుడు "తన శ్రేష్టత్వాన్ని" (19వ. వచనము) చూడనిచ్చాడు. ఇది "నామము" (19వ. వచనము)నకు సమాంతరము.

ఇశ్రాయేలీయులు కనాను దేవుళ్ళ "నామములను" నాశనము చేసి, (చూ. ద్వితీ. 12:3) ఆయన నామమున ప్రార్థన చేయవలసి ఉంది (చూ. ద్వితీ. 6:13; 10:20; 26:2), ఆయన చేసికొన్న నివాసమైన ప్రత్యేక స్థలములో ఆయన నామము నివసించునట్లు చేసికొనెను (చూ. నిర్గ. 20:24; ద్వితీ. 12:5,11,21; 14:23,24; 16:2,6,11; 26:2)

తన నామమును సమావృతము చేయుటకు యెహోవాకు ఒక సార్వత్రిక ఉద్దేశము ఉంది.

1. ఆ.కా. 12:3
2. నిర్గ. 9:16
3. నిర్గ. 19:5-6
4. ద్వితీ. 28:10,58
5. మలాకీ 4:1-5

Copyright © 2014 Bible Lessons International

▣ **"ఆ దినమున"** నా వ్యాఖ్యానము నుండి ఎనిమిదవ శతాబ్ద ప్రవక్తల మీద నేను క్రింద ఇచ్చిన ప్రత్యేక అంశము దయయుంచి చూడండి.

ప్రత్యేక అంశము: ఆ దినమున SPECIAL TOPIC: THAT DAY

**ప్రత్యేక అంశము: ఆ దినమున**

ఈ వచనము, "ఈ దినమున" లేక "ఆ దినమున" అనేది తీర్పు మరియు పునరుద్ధరణ రెండింటి కొరకు దేవుని యొక్క దర్శనము (ప్రత్యక్షత) ను ఎనిమిదవ శతాబ్దపు ప్రవక్తులు చెప్పడానికి ఒక విధానంగా ఉన్నది.

| హోషియా | ఆమోసు | మీకా |
|---|---|---|

| అనుకూలము | వ్యతిరేకము | అనుకూలము | వ్యతిరేకము | అనుకూలము | వ్యతిరేకము |
|---|---|---|---|---|---|
| 1:11 | 1:5 | | 1:14 (2) | | 2:4 |
| | 2:3 | | 2:16 | | 3:6 |
| 2:15 | | | 3:14 | 4:6 | |
| 2:16 | 4:5 | | 5:18 (2) | | 5:10 |
| 2:18 | 5:9 | | 5:20 | | 7:4 |
| 2:21 | 6:2 | | 6:3 | 7:11 (2) | |
| | 7:5 | | 8:3 | 7:12 | |
| | 9:5 | 9:11 | 8:9 (2) | | |
| | 10:14 | | 8:10 | | |
| | | | 8:13 | | |

ఈ విధానం ప్రవక్తల యొక్క ఒక ప్రత్యేకత. తగిన కాలంలో దేవుడు పాపమునకు విరోధంగా కార్యం చేయబోతున్నాడు, అయితే ఆయన ఇంకా ఎవరైతే తన మనస్సును మరియు క్రియలను మార్చుకొనే వారి కొరకు ప్రాయశ్చిత్తము మరియు క్షమాపణ దినమును కూడా అనుగ్రహిస్తున్నాడు! దేవుని సంకల్పమైన విమోచన మరియు పునరుద్ధరణ నెరవేరబోతున్నది! ఆయన స్వభావలక్షణాలను ప్రతిబింబించే ప్రజలు ఆయన కలిగి ఉండబోతున్నాడు. సృష్టి యొక్క ఉద్దేశ్యము (దేవునికి మరియు మానవునికి మధ్యన సహవాసము) నెరవేరబోతున్నది!

▣

**NASB, NJB,**
**REB** **"నేనిక్కడ ఉన్నాను"**
**NKJV** **"ఇదిగో, ఇది నేనే"**
**NRSV** **"నేనిక్కడ ఉన్నాను"**
**JPSOA** **"ఇప్పుడు నేను అందుబాటులో ఉన్నాను"**
**LXX** **"ఇక్కడ నేను"**
**Peshitta** **"ఇది నేను"**

ఈ వచనము సహజంగా దేవుని చేత చెప్పబడిన మానవాళి నుండి విశ్వాస స్పందనగా ఉంది (అది., ఆది. 22:1; 11; నిర్గ. 3:4; యెషయా 6:8). ఇది దేవుని చిత్తాన్ని చేయడానికి ఉన్న సౌలభ్యమును తెలియజేస్తున్నది.

కేవలం యెషయాలో మాత్రమే ఇది ఉపయోగింపబడి, తాను వాగ్దానము చేసినదానిని చేయడానికి తన ప్రత్యక్షత, శక్తి మరియు సామర్థ్యాన్ని తెలియజేస్తున్నది (చూ. 58:9; 65:1).

**NASB (సవరించబడిన) వాక్యము: 52:7-10**

**7సువార్త ప్రకటించుచు సమాధానము చాటించుచు**

**సువర్తమానము ప్రకటించుచు**
**రక్షణ సమాచారము ప్రచురించువాని పాదములు,**
**నీ దేవుడు ఏలుచున్నాడని సీయోనుతో చెప్పుచున్న వాని పాదములు**
**పర్వతములమీద ఎంతో సుందరములై యున్నవి.**
8**ఆలకించుము నీ కావలివారు పలుకుచున్నారు**
**కూడుకొని బిగ్గరగా పాడుచున్నారు**
**యెహోవా సీయోనును మరల రప్పించగా వారు కన్నులార చూచుచున్నారు.**
9**యెరూషలేమునందు పాడైయున్న స్థలములారా,**
**ఉత్సహించి యేకముగా సంగీతగానము చేయుడి**
**యెహోవా తన జనులను ఆదరించెను**
**యెరూష లేమును విమోచించెను.**
10**సమస్తజనముల కన్నులయెదుట యెహోవా తన పరిశుద్ధబాహువును బయలుపరచి యున్నాడు.**
**భూదిగంత నివాసులందరు మన దేవుని రక్షణ చూచెదరు.**

**52:7-9** ఈ వచనాలు వీటి కొరకు సాదృశ్యాలుగా చెప్పబడ్డాయి: (1) మంచి వార్తనలను అందించే ఒక ప్రభుత్వ వార్తావహుడు (చూ. 7వ. వచనము) మరియు (2) పట్టణాని కంతటికి ప్రకటించే ఒక ద్వారపాలకుడు (చూ. 9వ. వచనము). సీయోను పట్టణము; మంచి వార్త ఏమిటంటే, యెహోవా తిరిగి ఒక రాజువలె తన పునర్నించబడ్డ ప్రజలను పరిపాలించబోతున్నాడు.

**52:7** "మంచి వార్తలను తీసికొని వచ్చుట" (BDB 142, KB 163, *Piel* అసమాపక క్రియ, రెండుసార్లు) అనే హెబ్రీ పదము రోమా 10:15 లోని యేసుక్రీస్తు సువార్త యొక్క "శుభవార్తలు" అన దానికి నీలినీడగా ఉంది (చూ. యెషయా 52:13-53:12).

▣ ప్రకటింపబడిన మంచివార్తల మధ్య ఉన్న సమాంతరాలను గమనించండి.

1. సమాధానము (BDB 1022)
2. సంతోషము/మంచి (BDB 373 I)
3. రక్షణ (BDB 447)

**ప్రత్యేక అంశము: సమాధానము (షాలేము)** SPECIAL TOPIC: PEACE (SHALOM)

**ప్రత్యేక అంశము: సమాధానము (షాలేము)**

ఈ హీబ్రూ పదము *shalom* (BDB 1022, KB 1532)నకు సెమెటిక్ తో సంబంధము కలిగి ఉంది.

A. అకాడియన్
   1. హానికలిగించకుండా
   2. చక్కగా ఉండడము

3. మంచి స్థితిలో ఉండడము

B. యుగారిటిక్ (కనానీయులు)

1. హాని కలిగించకుడా

2. ఆనంద స్థితిలో ఉండడము

C. ఆరాబిక్

1. ఆరోగ్యముగా ఉండడము

2. ఆనంద స్థితిలో ఉండడము

D. ఆరామియ

1. సంపూర్ణముగా ఉండడము

2. ముగింపులో ఉండడము / పూర్తి కావించడము

3. ఒక సమాధాన ముగింపు

4. హానిలేకుండా ఉండడము

E. హీబ్రూ సహజార్థము

1. సంపూర్ణత

2. దారుఢ్యము

3. సంక్షేమము

4. సమాధానము

ఇప్పుడు *shalom* అనే పదము ఒక హీబ్రూ శుభాకాంక్ష లేక వీడ్కోలు చెప్పే పదము. ఇప్పటికీ ఇది ఒక చెడు లేకుండా మంచి ఉండే ఒక భావాన్ని తెలుపుతున్నది (అది., జీవితముతో సంతృప్తి). మానసిక భద్రత మరియు సంతృప్తిని ఇది తెలియజేస్తున్నది. "నిబంధన యొక్క సమాధానము" గురించి పా.ని. ఎలా మాట్లాడుతున్నదో గమనించండి (చూ. సంఖ్యా. 25:12; యెహె. 34:25; 37:26; అలాగే ఆకా. 26:29,31; యెహో. 9:15 లను కూడా గమనించండి). ఇది ఓపికతో కొనసాగించాలి (కీర్త. 34:14; రోమా. 14:19). AB, వా. 5, పే. 206 "సమాధానము," "సత్యము", మరియు న్యాయము హెబ్రీ అంశాల సమాంతరాలు (చూ. జకర్యా 8:16-19). యెహోవా "సమాధానానికి ప్రభువు" (చూ. న్యాయా. 6:24; రోమా 16:20; 2 కొరింథీ. 13:11; ఫిలిప్పీ. 4:9; 1 థెస్స. 5:23). మెస్సయ "సమాధానకర్త" అని పిలువబడతాడు (చూ. యెషయా 9:5). మానవ అనుభవములో సమాధానము, సత్యము మరియు న్యాయము వాస్తవమైనప్పుడు అది క్రొత్త దినము (చూ. యెషయా 60:17; 66:12,22). ఆది. 1:31 యొక్క "చాలామంచిది" మళ్ళీ వీలవుతుంది, అవును, ఒక వాగ్దానము (అది., "ఒక క్రొత్త ఆకాశము మరియు ఒక క్రొత్త భూమి").

Copyright © 2014 Bible Lessons International

▣ **"నీ దేవుడు ఏలుచున్నాడు"** ఇది BDB 573, KB 590, *Qal* సంపూర్ణ క్రియ) 24:23 వచనము యొక్క నెరవేర్పు. ఇది బహుశా బాగా నానుడులోని ఒక ప్రార్థనా ప్రకరణ కావచ్చు (చూ. కీర్త. 93:1; 96:10; 97:1; 99:1).

**52:8**

**NASB, TEV,**

**NJB "వారు వారి సొంత కన్నులతో చూచెదరు"**

**NKJV** **"వారు కన్నుకు కన్నుగా చూచెదరు"**

**NRSV** **"నిరాటంకంగా వారు చూచెదరు"**

**JPSOA** **"ప్రతి కన్ను చూచును"**

**NET Bible** **"వారు వారి కళ్ళారా చూచెదరు"**

MT లో "కంటికి కన్ను" అని ఉంది. యెషయా మీద వ్యాఖ్యానంలో Leupold ఒక మంచి విషయాన్ని చెప్పాడు.

> "'కంటికి కన్ను' అనే వచనము హెబ్రీ కంటె ఇంగ్లీషులో విభిన్న అర్థానిస్తున్నది. ఇంగ్లీషులో దీని అర్థం ఒక విధానము పూర్తిగా అంగీకరించి మరొక దాని కొరకు చూడడం. హెబ్రీలో దీని అర్థము 'తీక్షణంగా చూడడం', ఒకని సమీకరణను చాలా దగ్గరగా కంటి తెల్లగ్రుడ్డును చూస్తున్నట్లు చూడడంగా ఉంది" (పే. 219).

**52:10** ఇశ్రాయేలును యెహోవా లోకానికి ఒక యాజకరాజ్యంగా నిర్మాణము చేశాడు (చూ. ఆది. 12:3; నిర్గ. 19:4-6). ఏదిఏమైనా, వారి నిబంధన యొక్క అవిశ్వాస్యత దేవుని తీర్పుకు గురికావలసి ఉంది, కాబట్టి లోకము ఎన్నటికి దేవుని సత్య స్వరూపాన్ని చూడలేదు. ఇశ్రాయేలును మొదట ఐగుప్తు, తరువాత అష్షూరు, ఇప్పుడు బబులోను దేవుడు విడిపించినప్పుడు భూమియంతా దేవుని శక్తి, ప్రేమ, ఆశీర్వాదాలను చూస్తుంది.

▣ **"తన పరిశుద్ధబాహువును బయలుపరచి యున్నాడు"** క్రియ (BDB 362, KB 359, *Qal* సంపూర్ణము) యెహోవా కార్యము / విడిపించడానికి సిద్ధపడుతున్నట్లు (చూ. యెహె. 4:7) ఒక మానవీకరణ సాదృశ్యముగా ఉంది (41:2 ప్రత్యేక అంశమును చూడుము).

తరచూ ఈ వచనము "చాచిన బాహువు" ఇదే దైవిక కార్యాల కొరకు ఉపయోగింపబడింది (చూ. నిర్గ. 6:6; ద్వితీ. 4:34; 5:15; 26:8). 51:9 లోని నోట్ చూడుము.

▣ **"సమస్తజనముల కన్నులయెదుట"** ఇది తదుపరి వచనము "భూదిగంత నివాసులందరూ చూచెదరు" అనే దానికి సమాంతరముగా ఉంది. ఇది ఇంకా "సర్వశరీరులు దీనిని చూచెదరు" అనే దానికి కూడా సమాంతరముగా ఉంది (40:5; ఇంకా మరొక విశ్వవ్యాప్తక ఊహాభావానికి యోవేలు 2:28ను కూడా గమనింపుము).

### NASB (సవరించబడిన) వాక్యము: 52:11-12

**11పోవుడి పోవుడి అచ్చటనుండి వెళ్లుడి**
**అపవిత్రమైన దేనిని ముట్టకుడి**
**దానియొద్దనుండి తొలగిపోవుడి**
**యెహోవా సేవోపకరణములను మోయువారలారా,**
**మిమ్మును మీరు పవిత్రపరచుకొనుడి**
**12మీరు త్వరపడి బయలుదేరరు,**
**పారిపోవురీతిగా వెళ్లరు.**
**యెహోవా మీ ముందర నడచును**
**ఇశ్రాయేలు దేవుడు మీ సైన్యపు వెనుకటి భాగమును కావలికాయును**

**52:11-12** ఈ వచనాలు నిబంధన ప్రజలందరికి దేవుని వారితో మరియు వారికొరకు (చూ. వ. 12 ఉన్నాడు అనే అభయాన్ని యాజకులు (చూ. వ. 11d) ఇచ్చునట్లు దేవుడు వారిని నడిపిస్తున్నాడు అని తెలియజేస్తున్నాయి. మెసొపొటేమియా విగ్రహారాధనను విడిచిపెట్టడానికి ఇది సూఛాయ హెచ్చరింపుగా ఉంది!

తిరిగివచ్చినవారు యెహోవా దేవాలయములోని పాత్రలను వారితో తీసికొని వెళ్ళాలి (చూ. ఎజ్రా 1:5-11; 5:14; 6:8; అలాగే దీనిని వివరిస్తున్న 2 దినవృత్తాంతాలు 4ను కూడా గమనింపుము). వారు ఐగుప్తును విడిచి వచ్చినట్లు బబులోనును కూడా విడిచారు (చూ. నిర్గ. 11:2; 12:35-36) వారితో పాటు కొల్లగొట్టినవి వారి ప్రదేశానికి తీసికొని వెళ్ళారు (అది., ఒక దేశాన్ని మరియు వారి దేవుళ్ళను ఓడించామనడానికి ఒక గుర్తు).

## చర్చించుకోడానికి ప్రశ్నలు

ఇది ఒక అధ్యయనం చేయడానికి మార్గదర్శకంగా ఉంచబడిన వాఖ్యానం, అనగా దీని అర్థము బైబిలును విశ్లేషించుకోడానికి నీవే సొంత బాధ్యను వహించవలసి ఉంటుంది. మనలో ప్రతి ఒక్కరు వారి వారికి ఇవ్వబడిన వెలుగులో నడవాలి. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ ఈ వ్యాఖ్యానంలో ప్రధానమైనవి. దీనిని నీవు ఒక వ్యాఖ్యానకుని కొరకు వదులుకొన కూడదు.

ఈ తర్కణకొరకు ఇవ్వబడిన ప్రశ్నలు ఈ గ్రంథములోని భాగము యొక్క ప్రధాన అంశాలను ద్వారా నీవు ఆలోచించుకొనడానికి సహాయపడడానికి ఇవ్వబడ్డాయి. అవి నిర్ధారకాలు కావు, అవి ఆలోచనను రేకెత్తించడానికి ఉద్దేశింపబడి ఉన్నాయి.

1. చెరలో ఉన్న యూదులను ప్రోత్సహించడానికి యెషయా ఎందుకు అబ్రహాము పిలుపును ఉపయోగించాడు?
2. దేశబహిష్కరణలోని ఇశ్రాయేలు మరియు యూదాకు ఎలా సృష్టి మరియు నిర్గమము ధైర్యాన్నిచ్చాయి?
3. 51:16 ఎవరిని సూచిస్తున్నది?
4. అన్యులను చేరుకోడానికి దేవుడు ఎలా ఇశ్రాయేలును ఉపయోగించుకొన్నాడు?

# యెషయా 53 (52:13-53:12)

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| శ్రమనొందే సేవకుడు | పాపములను భరించు సేవకుడు (52:13-53:12) | సేవకుని నాల్గవ కీర్తన (52:13-53:12) | శ్రమనొందే సేవకుడు (52:13-53:12) | సేవకుని నాల్గవ కీర్తన (52:13-53:12) |
| 53:1-3 (1-3) | 53:1-3 (1-3) | 53:1-3 (1-3) | 53:1-3 (1-3) | 53:1-7 (1-7) |
| 53:4-6 (4-6) | 53:4-6 (4-6) | 53:4-6 (4-6) | 53:4-6 (4-6) | |
| 53:7-9 (7-9) | 53:7-9 (7-9) | 53:7-9 (7-9) | 53:7-9 (7-9) | |
| | | | | 53:8-9 (8-9) |
| 53:10-12 (10-12) | 53:10-12 (10-12) | 53:10-12 (10-12) | 53:10-12 (10-12) | 53:10 (10) |
| | | | | 53:11 (11) |
| | | | | 53:12 (12) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. క్రొ.ని. లోని పరిచర్య మరియు యేసు ఒక యెహోవా యొక్క శ్రమనొందే సేవకుడు వలె గుర్తించడానికి చాలా కీలకమైన వాక్యభాగము ఇది. ఇది క్రొ.ని. లో సూచించిన లేక ఉదహరించిన ప్రదేశాలను గమనించండి.
   1. 52:15 – రోమా 15:21
   2. 53:1 – రోమా 10:16; యోహాను 12:38
   3. 53:3 – లూకా 18:31-33 (పరోక్షసూచన), మార్కు 10:33-34 (పరోక్షసూచన); యోహాను 1:10-11 (పరోక్షసూచన)
   4. 53:4 – మత్తయి 8:17; 1 పేతురు 2:24 (పరోక్షసూచన)
   5. 53:5 – రోమా 4:25 (పరోక్షసూచన); 1 కొరింథీ. 15:3 (పరోక్షసూచన); హెబ్రీ. 9:28 (పరోక్షసూచన); 1 పేతురు 2:24-25 (పరోక్షసూచన)
   6. 53:6 – 1 పేతురు 2:25 (పరోక్షసూచన)
   7. 53:7-8 – మత్తయి 26:63 (పరోక్షసూచన); మత్తయి 27:12-14 (పరోక్షసూచన); మార్కు 14:61 (పరోక్షసూచన); మార్కు 15:5 (పరోక్షసూచన); లూకా 23:9 (పరోక్షసూచన); యోహాను 19:9 (పరోక్షసూచన); అ.కా. 8:22-23 (సూచితము); 1 పేతురు 2:23 (పరోక్షసూచన)
   8. 53:9 – మత్తయి 27:57-60 (పరోక్షసూచన); 1 పేతురు 2:22
   9. 53:10 – యోహాను 1:29 (పరోక్షసూచన); మార్కు 10:45 (పరోక్షసూచన)
   10. 53:11 – యోహాను 10:14-18 (పరోక్షసూచన); రోమా 5:18,19 (పరోక్షసూచన); 1 పేతురు 2:24 (పరోక్షసూచన)
   11. 53:12 – లూకా 22:37; 2 కొరింథీ. 5:21 (పరోక్షసూచన); ఫిలిప్పీ. 2:6,7 (పరోక్షసూచన)

B. ఎంతో స్పష్టమైన ఈ ప్రత్యామ్నాయ వాక్యభాగము క్రొ.ని. లో ఎక్కువుగా నేరుగా చెప్పకపోవడం నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఒక క్రైస్తవునిగా నాకున్న సువార్త పక్షపాతాలను ఈ వాక్యభాగాన్ని అర్థం చేసికోవడంలో స్పష్టంగా చూడచ్చు. నా అభిప్రాయమైతే పా.ని. ను దాని కాలపు వెలుగులో విశ్లేషించుకోవాలి (అది., గ్రంథకర్త యొక్క ఉద్దేశ్యము), అయితే అలాగే లేఖనాలన్నిటిని ఉపయోగించుకొని విశ్లేషించుకోవాలి (2 తిమోతి 3:16), పా.ని. ను మనము యేసు మరియు అపోస్తులుల బయలుపాట్ల ద్వారా చదవాలి.

C. ఈ శక్తివంతమైన మరియు ఒక ప్రత్యేక భావములోని పా.ని. కీర్తన/పద్యమును ఇలా సమీకరిస్తే మనకు సహాయపడగలదు
   1. చరణాలను గుర్తించు
   2. వక్తను గుర్తించు
   3. సందేశాన్ని క్రోడీకరించు

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 52:13-15**

**[13]ఆలకించుడి, నా సేవకుడు వివేకముగా ప్రవర్తించును**

**అతడు హెచ్చింపబడి ప్రసిద్ధుడై మహా ఘనుడుగా ఎంచబడును.**

**[14]నిన్ను చూచి యే మనిషిరూపముకంటె అతని ముఖమును,**

**నరరూపముకంటె అతని రూపమును చాల వికారమని**

**చాలమంది యేలాగు విస్మయమొందిరో**

**[15]ఆలాగే అతడు అనేక జనములను చిలకరించును**

**రాజులు అతని చూచి నోరు మూసికొనెదరు**

**తమకు తెలియజేయబడని సంగతులు వారు చూచెదరు**

**తాము విననిదానిని గ్రహింతురు.**

**52:13 "ప్రసిద్ధుడై"** ఈ క్రియ (BDB 968, KB 1328, *Hiphil* అసంపూర్ణ క్రియ)కు రెండు గూఢార్థాలు ఉన్నాయి.

1. పరిగణించడానికి, నిమగ్నముంచడానికి, ఆలోచించుటకు - యెషయా 41:20; 44:18; ద్వితీ. 32:29; కీర్త. 64:9
2. వర్ధిల్లుటకు, "కార్యసిద్ధి కలగడానికి" – 1 సమూ. 18:15; యెషయా 52:13; యిర్మియా 20:11; 23:5

ప్రశ్న ఏమిటంటే వీటలో ఏది ఈ వరుస వరుస క్రియపదాలు "అధికంగా," "హెచ్చింపబడి" మరియు "మహా ఘనుడు" సరిగ్గా సరిపోతున్నదే. సేవకుడు ఈ కింది వాటిలో ఏదిగా ఉన్నాడు

1. విన్నాడు
2. హెచ్చింపబడ్డాడు

ఈ రెండుకూడా 44-55 అధ్యాయాల సందర్భాలకు సరిగ్గా సరిపోతాయి.

▣ **"అతడు హెచ్చింపబడి ప్రసిద్ధుడై మహా ఘనుడుగా ఎంచబడును"** ఈ క్రియలు ఒకేలాంటి అర్థంతో ఉన్న భావాన్ని తీవ్రతరం చేస్తున్న మూడింత ప్రశ్నలతో ఉన్నాయి.

1. ప్రసిద్ధుడగా ఉంటాడు - BDB 926, KB 1202, *Qal* అసంపూర్ణక్రియ, చూ. 6:1; 57:15
2. హెచ్చింపబడుతాడు - BDB 669, KB 724, *Niphal* సంపూర్ణ క్రియ (ఆశ్చార్యార్ధకముతో), చూ. 6:1; 33:10; 57:15
3. ఘనుడుగా ఎంచబడును - BDB 146, KB 170, *Qal* సంపూర్ణము (ఆశ్చర్యార్థకముతో), చూ. 5:16

**52:14**

**NASB, JKJV,**

| | |
|---|---|
| **LXX** | **"నీ యెడల విస్మయమొందితిరో"** |
| **NRSV** | **"అతని పట్ల విస్మయమొందితిరో"** |
| **NJB** | **"అతని పట్ల నివ్వెరపోయితిరో"** |
| **JPSOA** | **"అతని యెడల అడలితిరో"** |

**REB** **"అతని దృష్టిలో వివర్తనొంది"**

**Peshitta** **"అతని పట్ల ఆశ్చర్యపడి"**

MT లో "నీవు", עָלֶיךָ (ఇంగా LXX), కాని "అతను," עָלָיו వలె తర్గమ్స్ మరియు కొన్ని సిరియాకు భాషాంతరాలలో చదవబడుతున్నాయి. UBS Text Project "నీవు" అనేదానికి B రేటింగ్ ఇచ్చింది.

ఇక్కడ సేవక కీర్తనల "సామూహికము గురి ("నీవు") మరియు వ్యక్తిగతము ("అతని యొక్క") మధ్య ధారావాహితము ఉంది. వ్యక్తిగత ప్రత్యేక ఇశ్రాయేలీయుడు సమూహిక ఇశ్రాయేలకు (చూ. 53:8) మరియు సామూహిక మానవాళికి మూల్యము చెల్లించాడు!

▣ ***"నా ప్రజలు"*** ఇది మాసొరిటిక్ హెబ్రీ వాక్యభాగంలో లేదు. సేవకుడు సామూహిక ఇశ్రాయేలీయుడుగా గుర్తింపబడుట లేదు కాని ఒక వ్యక్తిగతంగా, ప్రత్యేక ఇశ్రాయేలీయుడుగా గుర్తింపబడ్డాడు.

▣ **"నిన్ను చూచి యే మనిషిరూపముకంటె అతని ముఖమును,**

**నరరూపముకంటె అతని రూపమును చాల వికారము"** యేసు చాలా ఘోరంగా దెబ్బలు తిన్నాడు, దాదాపు గుర్తుపట్టలేనంతగా, మొదటి పెద్దల సభలో తరువాత రోమా సైనికుల చేత. రబ్బీలు ఈ వచనాన్ని యేసుకు కుష్టువ్యాధి ఉండబోతున్నట్లు చెపుకొన్నారు.

▣

**NASB, NKJV** **"చిలకరించుట"**

**NRSV, JPSOA**

**NET** **"ఉలికిపడుట"**

**NJB, LXX** **"ధిగ్భ్రాంతి చెందిరి"**

**Peshitta** **"శుభ్రపరచుట"**

ఇది ఒక త్యాగపూరిత పదము (BDB 633 I, KB 683, *Hiphil* అసంపూర్ణ క్రియ, చూ. నిర్గ. 29:21: లేవీ. 4:6; 8:11; 14:7). చాలా ఆధునిక తర్జుమాలలో "ఉలికిపడుట" (BDB 633 II, "గంతులేడానికి కారణం") అని ఉంది, ఇది ఆరామియ మూలపదము నుండి వచ్చింది. ఇది LXX మరియు వల్గేటులను అనుసరిస్తున్నది.

ప్రశ్న ఏమిటంటే "రాజులు ఏమి వింటారు ఏమి చూస్తారు?"

1. ఒక వికార మనిషి (14; 53; 5 వచనాలు)
2. ప్రసిద్ధుడై, హెచ్చింపబడి, మహాఘనుడు (13వ. వచనము)

15a లోని క్రియకు అర్థము:

1. ఆనందముతో ఉలికిపడి
2. ఆశ్చర్యముతో ఉలికిపడి
3. ఒక యర్పణ లాగా చిలకరించబడి (చూ. 53:4-5,10)

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 53:1-3**

**1 మేము తెలియజేసిన సమాచారము ఎవడు నమ్మెను?**

**యెహోవా బాహువు ఎవనికి బయలుపరచబడెను?**

**[2]లేతమొక్కవలెను ఎండిన భూమిలో మొలిచిన మొక్కవలెను**
**అతడు ఆయనయెదుట పెరిగెను.**
**అతనికి సురూపమైనను సొగసైనను లేదు**
**మనమతని చూచి, అపేక్షించునట్లుగా అతనియందు సురూపము లేదు.**
**[3]అతడు తృణీకరింపబడినవాడును ఆయెను**
**మనుష్యులవలన విసర్జింపబడినవాడును**
**వ్యసనాక్రాంతుడుగాను వ్యాధి ననుభవించినవాడు గాను**
**మనుష్యులు చూడనొల్లనివాడుగాను ఉండెను.**
**అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నికచేయకపోతివిు.**

**53:1 "మేము తెలియజేసిన సమాచారము ఎవడు నమ్మెను"** మాట్లాడుతున్న (బహువచనము) వ్యక్తి తెలియదు, కాని బహుశా (1) శేషించిన యూదా విశ్వాసులు లేక (2) ప్రవక్తలు. శ్రమనొందే మెస్సయ యొక్క అంశాన్ని కొంతమందే అర్ధంచేసికోగలరనేది స్పష్టము (చూ. యోహాను 12:38; రోమా 10:16)! ఏదిఏమైనా, ఒకనాటికి భూలోక రాజు అర్ధం చేసికొంటాడు (చూ. 52:15 మరియు ఫిలిప్పీ. 2:6-11)!

"విశ్వసించినవారు" (BDB 52, KB 63, *Hiphil* సంపూర్ణము) కొరకు 42:3 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"యెహోవా బాహువు"** ఇది యెహోవా కార్యాము కొరకు ఒక మానవీకరణకు సంబంధించిన వచనము (చూ. 51:9; 52:9,10; ద్వితీ. 5:15, 41:2 లోని ప్రత్యేక అంశము చూడుము), ఇక్కడ ఇది సేవకుని యొక్క పరిచర్యను కలుపుకొని ఉంది.

**53:2 "లేత మొక్కవలెను"** ఇది (BDB 413) ఆయన అస్పష్టమైన ప్రారంభాలను సూచిస్తున్నది. దీనికి మెస్సకు సంబంధించిన "కొమ్మ" (BDB 666, చూ. యెషయా 4:2; 11:1,10) అనే శబ్దార్ధము ఉంది. ఇవి రెండు కలిపి యెషయా 11:1 లో ఉపయోగింపబడ్డాయి.

**ప్రత్యేక విషయము: నజరేయుడైన యేసు** SPECIAL TOPIC: JESUS THE NAZARENE

## ప్రత్యేక విషయము: నజరేయుడైన యేసు

యేసు సూచింపబడడానికి క్రొ.ని. యేసుకు ప్రత్యేక హోదాగా విభిన్న గ్రీకు పదాలు ఉపయోగించింది.

A. క్రొ.ని. పదాలు

1. నజరేతు - గలలియలోని ఒక పట్టణము (చూ. లూకా 1:26; 2:4,39,51; 4:16; అ.కా. 10:38). ఈ పట్టణము పురాతన అధారాలలో వ్రాయబడలేదు కాని ఆ తరువాత క్రొత్తగా వచ్చిన వ్రాతలలో కనిపించింది. యేసును నజరేయుడు అని చెప్పడం ఒక గొప్ప కొరకు కాదు (యోహాను 1:46). యూదుల వ్యతిరేకతకు గుర్తుగా ఈ పేరును శిలువపై ఉంచారు.
2. *Nazarēnos* - భోగోళిక ప్రాంతానికి సూచనగా దీనిని వాడి ఉండచ్చు (చూ. లూకా 4:34; 24:19).
3. *Nazōraios* - ఒక పట్టణానికి సూచన కావచ్చు, అలాగే హెబ్రీయుల మెస్సయికి సంబంధించిన "శాఖ"కు ఒక పదజాలము కావచ్చు (*netzer*, BDB 666, KB 718 II చూ. యెషయా 11:1; పర్యాయము, BDB 855, యిర్మియా 23:5; 33:15; జకర్యా 3:8; 6:12; క్రొ.ని.లో ప్రకటన 22:16 ను సూచిస్తున్నది). లూకా దీనిని యేసు కొరకు

18:37మరియు అ.కా. 2:22; 3:6; 4:10; 6:14; 22:8; 24:5; 26:9 లలో వాడాడు.

4. #3 *nāzir* (BDB 634, KB 684) కు సంబంధించినది. దీని అర్థము మ్రొక్కుబడి చొప్పున ప్రతిష్ఠచేయబడిన వాడు.

B. క్రొ.ని.లో లేని చారిత్రాత్మక ప్రయోగాలు. ఈ పేరుకు ఇతర చారిత్రాత్మక ప్రయోగాలు ఉన్నాయి.

1. ఇది యూదుల (ముందు-క్రైస్తవుడు) వంశ సమూహాన్ని (*ఆరామిక్ nāsōrayyā*)ను సూచిస్తున్నది.

2. యూదుల మద్యలో క్రీస్తు విశ్వాసులను తెలపడానికి ఇది ఉపయోగింపబడింది (చూ. అ.కా.24:5,14; 28:22, *nosri*).

3. సిరియా (ఆరామిక్) సంఘ విశ్వాసులను గూర్చి చెప్పడానికి క్రమముగా వాడే పదమిది. గ్రీకు సంఘాలలోని విశ్వాసులను పిలవడానికి "క్రైస్తవుడు" అనే పదం వాడేవారు.

4. యెరూషలేము పడగొట్టబడిన తరువాత సంఘానికి, సమాజమందిరానికి తేడా చూపడానికి పరిసయ్యులు జమియాను పునర్మించుకొన్నారు. క్రైస్తవులకున్న శాపాన్ని చెప్పడానికి "పద్దెనిమిదవ బెనిడిక్షన్"లలో *Berakoth* 28b-29a లో విశ్వాసులను "నజరేయులు" అని వాడారు.

> "నజరేయులు మరియు వారి వంశము క్షణములో కనిపించకుండా పోదురు గాక; వారు జీవ గ్రంధమునుండి తుడిచివేయబడి, మరల విశ్వాసుల జాబితాలో వ్రాయబడకుందురు గాక."

5. Justin Martyr, *Dial*. 126:1, ద్వారా వాడబడింది. ఆయన యెషయా యొక్క *netzer* అయిన యేసు అని వాడాడు.

C. గ్రంధకర్త యొక్క అభిప్రాయము

యెహోషువాకు హీబ్రూలో విభిన్న అర్థాలున్నట్లు దీనిని గురించి నాకు తెలిసి ఉండినప్పటికి, ఈ పదానికి ఇన్ని అర్థాలు ఉండడము నాకు ఆశ్చర్యము కలిగించింది. ఈ క్రింది విషయాలను బట్టి దీనిని ఖచ్చితమైన అర్థము ఇదే అని చెప్పలేక పోతున్నాను:

1. మెస్సయ పదము "చిగురు" (*netzer*) లేక అలాంటి పదమే *nāzir* తో దీనికి గల సన్నిహిత సంబంధము (ఒకడు మ్రొక్కుబడితో ప్రాయశ్చిత్తము చేయబడడము)
2. గలలియా ప్రాంత అన్యులు వ్యతిరేక వాక్యముతో గల కలయిక
3. గలలియాలోని నజరేతుతో కొంచెమైనా లేక పూర్తిగా సంబంధము లేకపోవు శబ్దార్థము
4. మరణానంతర కోణములో ఇది దయ్యము నోటినుండి వచ్చినదాన్ని బట్టి (అది., "మమ్ము్మను నాశనము చేయుటకు వచ్చితివా?").

ఈ పదాన్ని సమూహాల గురించి బైబిలుపరంగా పూర్తిగా అధ్యయనం చేయుటకు, Colin Brown (ed.), *New International Dictionary of New Testament Theology* (*న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ న్యూ టెష్టమెంట్ థియాలజీ*), *వా. 2, పే.346* లేక Raymond E. Brown, *Birth of the Messiah* (బర్త ఆఫ్ ది మెస్సయ) *209-213, 223-225* పే.లు చదువుము.

Copyright © 2014 Bible Lessons International

▣ **"మనమతని చూచి,**
**అపేక్షించునట్లుగా అతనియందు సురూపము లేదు"** యేసు భౌతికంగా అసహజంగా లేక ఆకర్షణీయంగా లేడు. గుంపులో ఆయన ఎలాగూ నిలబడలేదు (అది., గుంపులో ఆయన కలిసిపోలేదు, చూ. యోహాను 8:59; 12:36).

**53:3 "అతడు తృణీకరింపబడినవాడు"** ఈ క్రియ (BDB 102, KB 117, *Niphal* అసమాపక క్రియ) 49:7లో ఒక పేరు "నిరాకరింపబడిన వాడు" అన్నట్లు ఉపయోగింపబడినవాడు. కీర్త. 22:6 లో *Qal* అనుకూల అసమాపక క్రియ ఉపయోగింపబడింది, ఇదే క్రైస్తవుల విశ్వాసము తెలిజేస్తున్న యేసు యొక్క సిలువమరణమును వివరిస్తున్నది (చూ. మత్తయి. 27:35,39,43,46; మార్కు 15:29,34; లూకా 23:34; యోహాను 19:24; 20:25).

యెషయా ఈ భాగంలోని అనేక వాక్యభాగాలు క్రొ.ని. లో ఉపయోగింపబడ్డాయి. యెషయా స్పష్టంగా మానవాళి కొరకు యెహోవా యొక్క విమోచన ప్రణాళికను స్పష్టంగా బయలుపరచాడు (40:15 లోని ప్రత్యేక అంశము చూడుము).

▣ 3వ. వచనము యొక్క చివరి రెండు వరుసలు అనేక విధాలుగా విశ్లేషింపబడ్డాయి.

1. కొంతమంది రబ్బీలు యేసుకు కుష్టువ్యాధి ఉన్నట్లు చెప్పారు (చూ. 11వ. వచనము)
2. కొంతమంది దీనిని 52:14 వచనమునకు సంబంధింపచేసి, యేసు హేరోదు మరియు పిలాతు బంటుల చేత తిన్న దెబ్బలను సూచిస్తున్నట్లు భావించారు
3. కొంతమంది దీనిని మత్తయి 26:31; మార్కు 14:27 (జకర్యా 13:7 నుండి) లేక యోహాను 16:32 నకు సంబంధింపచేశారు

▣ **"వ్యసనాక్రాంతుడు"** ఈ పదము (BDB 456) నకు అర్థము

1. శారీరక నొప్పి – నిర్గ. 3:7
2. భావోద్రేకమైన నొప్పి – కీర్త. 38:17-18; యిర్మియా 45:3

ఈ వాక్యములో ఇది (13 మరియు 14 వచనాలు) ఇశ్రాయేలు (చూ. 8వ. వచనము).మరియు మానవులందరి కొరకు (చూ. 6వ. వచనము) సేవకుని యొక్క శ్రమ కొరక ఉపయోగింపబడింది.

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 53:4-6**

**4నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను**
**మన వ్యసనములను వహించెను**
**అయినను మొత్తబడినవానిగాను దేవునివలన బాధింపబడినవానిగాను**
**శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితివిు.**
**5మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచ బడెను**
**మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను**
**మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను**
**అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగు చున్నది.**
**6మనమందరము గొఱ్ఱలవలె త్రోవ తప్పిపోతివిు**
**మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను**
**యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను.**

**53:4 "వ్యసనములు"** ఈ పదము యొక్క అసలు అర్థము "రోగము" (BDB 318, చూ. ద్వితీ. 28:59,61), అయితే హెబ్రీలో ఇది మరింత విస్తృతార్థముతో ఉపయోగింపబడింది (కీర్త. 107:3; యెషయా 1:6; 6:10). ఇది యేసు యొక్క క్రయధనపు కార్యాన్ని గురించి మాట్లాడుతున్నది (చూ. మార్కు 10:45; 2 కొరింథీ. 5:21).

చాలామంది ఈ చరణాన్ని మరియు 5d వచనాన్ని యేసు యొక్క మరణము విశ్వాసుల యొక్క పాపములు మరియు రోగములతో వ్యవహరిస్తున్నది అని బోధిస్తున్నట్లు విశ్లేషించడానికి ప్రయత్నించారు, కాని ఇది సమాంతరత్వాన్ని ఇది తప్పుగా విశ్లేషించింది (చూ. కీర్త. 103:3). "రోగము" అనేది పాపము కొరకు ఉపయోగించే ఒక జాతీయపదం (చూ. యెషయా 1:5-6). నాకు ఇష్టమైన జనరంజక గ్రంథకర్త, Gordon Fee ఈ అంశము మీద *The Disease of the Health and Wealth Gospels* (ది డిసీజ్ ఆఫ్ ది హెల్త్ అండ్ వెల్త్ గాస్పెల్స్) అనే పేరుతో శక్తివంతమైన చిన్ని పుస్తకాన్ని వ్రాశాడు.

**ప్రత్యేక అంశము: స్వస్థత** SPECIAL TOPIC: IS HEALING GOD'S PLAN FOR EVERY AGE?

## ప్రత్యేక అంశము: స్వస్థత

క్రొత్త నిబంధనలో స్వస్థపరచబడిన ప్రతి ఒక్కరూ "రక్షింప" బడకపోవడం (అది., నాకు ఆశ్చర్యం కలిగిస్తున్నది (అది., క్రీస్తును విశ్వసించి నిత్యజీవం పొందడం). ఆత్మసంబంధ రక్షణకు శారీరిక స్వస్థత ఒక సరికాని ప్రత్యమ్నాయము. మనలను దేవుని చెంతకు నడిపించగలిగితే సూచక క్రియలు నిజంగా మనకు సహాయపడబడినట్లు. మానవులందరూ పతనమైన లోకంలో ఉన్నారు. దేవుడు ప్రతిసారి జోక్యం కలుగజేసికొనాలని అనుకోడు, అలా అని ఇది దేవునికి మనపట్ల ప్రేమ శ్రద్ధాసక్తులు లేవని చెప్పడం లేదు. ఈ ప్రస్తుత చెడు యుగములో ప్రతి అవసరాన్ని దేవుడు ఒక సూచక క్రియద్వారా తీర్చాలని అనుకొనే విషయమై జాగ్రత్తపడు. ఆయన సార్వభౌముడు, ఒక పరిస్థితికి ఆయన ఎలా స్పందిస్తాడో మనకు తెలియదు.

ఈ సందర్భములో నేను పౌలు మరియు ఆయన శారీరిక స్వస్థతకు సంబంధించి 2 తిమోతి 4:20 మీద నా వాఖ్యానము నుండి ఒక విషయాన్ని ఇక్కడ జతచేయాలనుకొంటున్నాను (www.freebiblecommentary.org చూడుము):

"క్రొ.ని. గ్రంధకర్తలను మనము అనేక ప్రశ్నలు అడగాలనుకొంటుంటాము. ప్రతి విశ్వాసి శారీరిక స్వస్థతను అనే అంశాన్ని గురించి ఆలోచిస్తుంటాడు. అపోస్తులుల కార్యాలలో (చూ. 19:12; 28:7-9) పౌలు స్వస్థపరిచాడు కాని ఇక్కడ మరియు 2 కొరింథీ. 12:7-10లో మరియు ఫిలిప్పీ. 2:25-30 లలో ఆయన స్వస్థపరచలేక పోయాడు. ఎందుకని అందరూ నయం చేయబడలేదు, కొన్ని సమాయాలలో మాత్రమే స్వస్థత అనే కిటికీ తెరవబడి, మరి కొన్ని సమయాలలో మూయబడి ఉంటుందా?

శారీరిక మరియు ఆత్మ స్వస్థతను చేయగల సర్వశక్తిమంతుడు, కనికరముగల తండ్రి మీద నాకు పూర్తి నమ్మకము ఉంది, అయితే ఎందుకని ఈ స్వస్థత అనే అంశము కనిపించినట్లు కనిపించి తరువాత గమనిస్తుండగానే కనుమరుగైంది; నేనైతే ఇది మానవ విశ్వాసానికి సంబంధించినదని అనుకోవడం లేదు, ఎందుకంటే పౌలుకు ఖచ్చితంగా విశ్వాసం ఉండినది (చూ. 2 కొరింథీయులకు 12). స్వస్థత మరియు విశ్వసించుట అనే సూచక క్రియలు సువార్త యొక్క విశ్వసనీయతను మరియు ప్రమాణత్వమును చెపుతున్నాయి, ఇవి ఇంకా మొదట ప్రకటించిన లోక ప్రాంతాలలో పనిచేస్తున్నాయి. ఏది ఏమైనా, మనము చూపు ద్వారా కాక విశ్వాసము ద్వారా నడవాలని దేవుడు కోరుకొంటున్నాడు. ఇంకా, విశ్వాసులు జీవితాలలో శారీరిక రుగ్మతలు సమ్మతింపబడుతున్నాయి:

1. పాపమునకు ఒక ఐహిక శిక్ష వలె
2. పతనమైన లోకంలోని జీవితాన్నికి ఒక పర్యావసానము వలె
3. ఆత్మసంబంధంగా విశ్వాసులు మరింత ఎదగడానికి

నా సమస్య ఏమిటంటే, వీటిలో ఏది చేరికై ఉందో నాకెప్పటికి తెలియదు! అవిశ్వాసమును బట్టి కాక, దేవుని యొక్క కృపాకనికరములను బట్టి దేవుని యొక్క కార్యము ప్రతి ఒక్కరి జీవితంలో పనిచేయాలనేది దేవుని చిత్తమై ఉండాలని నా ప్రార్థన."

ఇవే నా ముగింపు వాక్యాలు:

1. యేసు మరియు అపోస్తులుల పరిచర్యలలో స్వస్థత ఒక ప్రాముఖ్యమైన అంశముగా ఉండేది.
2. దేవుడు మరియు ఆయన రాజ్యమునకు సంబంధించిన విప్లవాత్మక సందేశమును ప్రాధమికంగా నిర్ధారించుటకు ఇది ఉద్దేశింపబడింది
3. బాధపడుతున్న ప్రజల యెడల దేవుని మనస్సును ఇది తెలియజేస్తున్నది
4. స్వస్థపరచే విషయంలో దేవుడు మారలేదు (మలాకీ 3:6), ఆయన ఇంకా ప్రేమతో పనిచేస్తున్నాడు (ఆత్మవరాలన్ని కొనసాగుతున్నాయి, చూ. 1 కొరింథీ. 12:9, 28,30)
5. గొప్ప విశ్వాసము కలిగి ఉండి కూడా స్వస్థతలు జరగని అనేక ఉదాహరణలు ఉన్నాయి (ఈ విషయంలో నాకు బాగా సహాయపడిన చిన్న పుస్తకము Gordon Fee, *The Disease of the Health, Wealth Gospel* (ది డిసీజ్ ఆఫ్ ది హెల్త్, వెల్త్ గాస్పెల్).
    1. పౌలు, 2 కొరింథీ. 12:7-10
    2. త్రోఫిము, 2 తిమోతి 4:20
6. రబ్బీల అభిప్రాయంలో పాపము మరియు రోగము రెంటింకి ఒకదానితో ఒకటికి సంబంధముంటుంది (చూ. యోహాను 9:2; యాకోబు 5:13-18).
7. స్వస్థత అనేది క్రొత్త నిబంధనకు ఒక హామీ కాదు. ఇది యెషయా 53:4-5 మరియు కీర్త. 103:3 లో చెప్పబడిన బలియాగములో ఒక భాగము కాదు, ఇక్కడ స్వస్థత అనేది క్షమాపణకు ఒక ఊహాభావము మాత్రమే (చూ. యెషయా 1:5-6, ఇక్కడ పాపమునకు రోగము ఒక సాదృశ్యముగా ఉంది).
8. కొంతమంది ఎందుకు స్వస్థతపొందుచున్నారో, కొంతమంది ఎందుకు పొందుట లేదో అన్నది ఒక రహస్యముగా ఉంది.
9. ప్రతి యుగములోను స్వస్థతలు చోటుచేసుకొనుచున్నప్పటి, యేసు కాలంలో ఇది ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకొన్నాయి; ఇలాంటి ప్రాముఖ్యత మళ్ళీ యేసు తిరిగి రాకడలో అధికమవుతుంది.
10. నా మతశాఖల సిద్ధాంతాల వలన ఆత్మ కార్యాన్ని తక్కువచేస్తున్న సమయంలో, మరి ముఖ్యంగా సూచక క్రియల మీద నాకు బాగా సహాయపడిన ఆధునిక గ్రంధకర్త, , Gordon Fee. ఆయన దీని మీద చాలా గ్రంధాలు వ్రాశాడు కాని ఈ విషయంలో నాకు నచ్చిన రెండు పుస్తకాలు
    1. *Paul, the Spirit, and the People of God* ***(పాల్, ది స్పిరిట్, అండ్ ది పీపుల్ ఆఫ్ గాడ్)***
    2. *God's Empowering Presence: The Holy Spirit and the Letters of Paul* (*గాడ్స్ ఎంపవరింగ్ ప్రజన్స్: ది హోలీ స్పిరిట్ అండ్ ది లెటర్స్ ఆఫ్ పాల్*)

బైబిలు సంబంధించిన అనేక అంశాల లాగే, దీనికి రెండు ముగింపులు ఉన్నాయి. మనకు ప్రేమతో ఇవ్వబడిన వెలుగులో మనము నడవాలి, కాని మరింత వెలుగు కొరకు నిరంతరం బైబిలు మరియు ఆత్మను తెరిచి ఉంచుకోవాలి.

Copyright © 2014 Bible Lessons International

▣ **"భరించెను. . .వహించెను"** ఈ రెండు క్రియాపదాలు సమాంతరాలు.

1. భరించెను - BDB 669, KB 724, *Qal* సంపూర్ణ క్రియ, ఒక దోషములను భరించుటకు ఉపయోగింపబడింది, ఆది. 4:13; లేవీ. 5:1,17; 7:18; సంఖ్యా. 5:31; 14:34; యెహె. 14:10; 44:12, కాని ఇది ఇంకా ఒకడు లేక ఒక జంతువు మరొకిని దోషములను

భరించుటకు కూడా ఉపయోగింపబడింది, చూ. లేవీ. 10:17; 16:22; సంఖ్యా. 14:33; యెహె. 4:4,5,6 మరియు ఇది యెషయా 53:4 లో శ్రమనొందే సేవకుని యొక్క విమోచన పరిచర్య కొరకు కూడా ఉపగింపబడింది.

2. వహించెనే - BDB 687, KB 741, *Qal* సంపూర్ణ క్రియ; దీని అసల అర్థము "బరువైన లోడును మోయుట". ఇది 4 మరియు 11 వచనాలలో (*Qal* అసంపూర్ణ క్రియ) సేవకుని కొరకు ఉపయోగింపబడింది.

4-6 వచనాలలలో మానవాళి ప్రయోజనము కొరకు యెహోవా సేవకుని కొరకు ఏమి చేశాడో చెపుతున్న వరుస క్రియాపదాలను గమనింపుము.

1. దేవునిచేత మొత్తబడిన, 4వ. వచనము - BDB 645, KB 697, *Hophal* అసమాపక క్రియ
2. బాధింపబడిన (దేవుని చేత), 4వ. వచనము - BDB 776, KB 853, *Pual* అసమాపక క్రియ
3. మన అతిక్రమములను బట్టి ఆయన గాయపరచబడెను, 5వ. వచనము - BDB 319, KB 320, *Poal* అసమాపక క్రియ
4. మన దోషములను బట్టి నలుగగొట్ట బడెను, 5వ. వచనము - BDB 193, KB 221, *Pual* అసమాపక క్రియ
5. మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను (క్రియ లేదు), 5వ. వచనము
6. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగు చున్నది, 5వ. వచనము

ఇది క్రయధనము, ప్రత్యామ్నాయ బలియాగ సిద్ధాంతమునకు ఒక వాక్యభాగ ఆధారముగా ఉంది.

▣ **"దేవుని చేత మొత్తబడెను"** యేసు మరణించడము దేవుని చిత్తమై ఉంది (చూ. 10వ. వచనము; యోహాను 3:16; మార్కు 10:45; 2 కొరింథీ. 5:21). యేసు యొక్క విచారణ మరియు మరణము యాదృచ్ఛికంగా లేక పొరపాటున జరిగినవి కావు, ఇవి దేవుని ప్రణాళికై ఉంది (చూ. అ.కా. 2:23; 3:18; 4:28; 1 పేతురు 1:20).

**53:5 "పొడవబడెను. . .నలుగగొట్టబడెను"** 4వ. వచనములో ఏలాగైతే "భరించెను" మరియు "వహించెను" సమాంతపదాలే, ఈ రెండు క్రియలు కూడా సమాంతరాలే.

1. పొడవబడెను - BDB 319, KB 320, *Poal* అసమాపక క్రియ సహజంగా అయితే యుద్ధములో ఖడ్గము చేత, కాని ఇక్కడ అది కాదు. ఇదే మూలపదము మానవాళి యొక్క శుద్ధీకరణము మరియు క్షమాపణకు "కాలుష్యము" చేయబడుట అనే అర్థముంది.
2. నలుగగొట్టబడెను - BDB 193, KB 221, *Pual* అసమాపక క్రియ; ఈ క్రియ యెషయా గ్రంథములో అనేక సార్లు ఉపయోగింపబడింది
   a. 57:15 - *Niphal* అసమాపక క్రియ, "పశ్చాత్తాపము నొందిన హృదయము"
   b. 3:15 – *Piel* అసంపూర్ణ క్రియ, "మనుష్యుల చేత త్రొక్కబడుట"
   c. 19:10; 53:5 – *Pual* అసమాపక క్రియ, "నలుగగొట్టబడుట"
   d. 53:10 – *Piel* భావరూపక నిర్మాణము,"నలుగగొట్టబడుటకు"

ఇది విధేయించిన వానిని తెలియజేస్తున్నది. ఈ సందర్భములో ఇది మానవాళికి మరింత ప్రయోజనము కొరకు స్వయాన యెహోవానే సూచిస్తున్నది.

**53:6** ఇది రోమా. 3:9-18,23; 5:12,15,18; 11:32; గలతీ. 3:22 లకు ఒక పా.ని. ప్రతిరూపము. ఇది ఆదికాండము 3 యొక్క ఘోరమైన పెంపుదలను తెలియజేస్తున్నది (చూ. ఆది. 6:5,11-12; Ps. 14:3; 143:2).

▣ **"మన యందరి దోషమును అతనిమీద మోపెను"** యేసు లోకపాపములంతటి కొరకు చనిపోయెను. క్రీస్తు ద్వారా ప్రతి ఒక్కరు భేషరతుగా రక్షింపబడ్డారు (చూ. యోహాను 1:29; 3:16-17; రోమా. 5:18; తీతు 2:11; 1 యోహాను 2:2; 4:14). కేవలం కావాలనే అవిశ్వాసముగా ఉంటే అది వానిని దేవుని నుండి దూరం చేస్తుంది.

కొంతమంది విశ్లేషకులు 6వ. వచనములోని "అందరూ" [రెండుసార్లు], 11d మరియు 12e వచనాలలోని "అనేకమంది" అనే పదాల మధ్య ఒక ఆక్షేపణ తేడాను తీసికొని రావడానికి ప్రయత్నించారు. ఏది ఏమైనా రోమా 5:18 లోని "అందరూ" మరియు 5:19 లోని "అనేకులు" యొక్క సమాంతరత్వము స్పష్టంగా అవి ఒకే గుంపును సూచిస్తున్నాయని తెలియజేస్తున్నాయి (అది., యెహోవా పోలిక మరియు స్వరూపము చొప్పున చేయబడిన పతన మానవులందరు, ఆది. 1:26:27).

మానవులందరూ రక్షింపబడాలని దేవుడు కోరుకొంటున్నాడు - యోహాను 4:42; 1 తిమోతి 2:4; 4:10; 2 పేతురు 3:9).

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 53:7-9**

**7అతడు దౌర్జన్యము నొందెను బాధింపబడినను**
**అతడు నోరు తెరవలేదు**
**వధకు తేబడు గొఱ్ఱపిల్లయు**
**బొచ్చు కత్తిరించువానియెదుట గొఱ్ఱయు**
**మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు.**
**8అన్యాయపు తీర్పునొందినవాడై అతడు కొనిపోబడెను**
**అతడు నా జనుల యతిక్రమమునుబట్టి మొత్తబడెను గదా.**
**సజీవుల భూమిలోనుండి అతడు కొట్టివేయబడెను**
**అయినను అతని తరమువారిలో ఈ సంగతి ఆలో చించినవారెవరు?**
**9అతడు మరణమైనప్పుడు భక్తిహీనులతో అతనికి సమాధి నియమింపబడెను**
**ధనవంతునియొద్ద అతడు ఉంచబడెను**
**నిశ్చయముగా అతడు అన్యాయమేమియు చేయలేదు**
**అతని నోట ఏ కపటమును లేదు.**

**53:7 "గొఱ్ఱవలె"** ఈ బలియాగము యొక్క సూచన ప్రాముఖ్యమైనది (చూ. యోహాను 1:29 మరియు 2 కొరింథీ. 5:21).

▣ **"అతడు నోరే తెరవలేదు"** దీని అర్థము సేవకుడు తనకు తాను ప్రతివాదము చేసికొనలేదు. ఈ యేసు విచారణలో అనేక సూచనలు ఉన్నాయి.

1. కయిఫా యెదుట యేసు యొక్క రాత్రి విచారణ – మత్తయి 26:63; మార్కు 14:61
2. పిలాతు యెదుట యేసు యొక్క విచారణ – మత్తయి 27:12-14; మార్కు 15:5; యోహాను 19:9
3. హేరోదు చతుర్థాధిపతి యెదుట యేసు విచారణ – లూకా 23:9

**53:8 "నా జనుల అతిక్రమములను బట్టి"** ఈ వచనము "సేవకుడు" అనే పదము ఈ సందర్భములో ఒక సామూహిక ఇశ్రాయేలును తెలియజేయడము లేదు. సేవకుడు ఇశ్రాయేలీయుల కొరకు మరిణించాడు (చూ. 8c వచనము).

ఈ కీర్తన/పద్యమునకు అనేక అరుదైన మరియు అసహజమైన క్రియాపదాలు ఉన్నాయి.

1. 52:15, "తెలియజేయబడని" - *Pual* సంపూర్ణము (BDB 707, KB 765)
2. 52:15, "వారు గ్రహింతురు" - *Hithpolel* సంపూర్ణము (BDB 106, KB 122)
3. 53:4, "మొత్తబడెను" - *Hophal* అసమాపక క్రియ (BDB 645, KB 697)
4. 53:4, "బాధింపబడెను" - *Pual* అసమాపక క్రియ (BDB 776, KB 853)
5. 53:5, "పొడవబడెను" - *Poal* అసమాపక క్రియ (BDB 319, KB 320)
6. 53:5; "నలగగొట్టబడెను" - *Pual* అసమాపక క్రియ (BDB 193, KB 221)
7. 53:7, "తేబడు" - *Hophal* అసంపూర్ణము (BDB 384, KB 383)
8. 53:8, "ఆలోచించిన" - *Polel* అసంపూర్ణము (BDB 967, KB 1319)

**53:9** ఈ వచనము చాలా స్పష్టంగా కీర్తన 22 వలె, యేసు యొక్క సిలువ మరణము మరియు సమాధిచేయబడడాన్ని గురించి వివరిస్తున్నది (చూ. మత్తయి 27:38,59).

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 53:10-12**

**10అతని నలుగగొట్టుటకు**
**యెహోవాకు ఇష్టమాయెను**
**ఆయన అతనికి వ్యాధి కలుగజేసెను.**
**అతడు తన్నుతానే అపరాధపరిహారార్థబలిచేయగా**
**అతని సంతానము చూచును.**
**అతడు దీర్ఘాయుష్మంతుడగును,**
**యెహోవా ఉద్దేశము అతనివలన సఫలమగును.**
**11అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తినొందును.**
**నీతిమంతుడైన నా సేవకుడు జనుల దోషములను భరించి**
**తనకున్న అనుభవజ్ఞానము చేత అనేకులను నిర్దోషులుగా చేయును.**
**12కావున గొప్పవారితో నేనతనికి పాలు పంచిపెట్టెదను**
**ఘనులతో కలిసి అతడు కొల్లసొమ్ము విభాగించుకొనును.**
**ఏలయనగా మరణము నొందునట్లు అతడు తన ప్రాణ మును ధారపోసెను**
**అతిక్రమము చేయువారిలో ఎంచబడినవాడాయెను**
**అనేకుల పాపమును భరించుచు**
**తిరుగుబాటు చేసినవారినిగూర్చి విజ్ఞాపనముచేసెను**

**53:10 "అతని నలుగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను,**
**ఆయన అతనికి వ్యాధి కలుగజేసెను"**

ఈ క్రియల యొక్క ప్రతినిధి మరియు కర్మలను గమనింపుము.

1. యెహోవాకు ఇష్టమాయెను (అ. అర్థము "ఇది ఆయన చిత్తము" - BDB 342, KB 339, *Qal* సంపూర్ణము). ఈ క్రియకు అర్థము "అందులో ఆనందిచుటకు" (చూ. 58:2; 62:4) లేక "కోరిక" (55:11). ఇది ఇంకా న్యాయా. 13:25; 1 సమూ. 2:25 లలో ఒకనిని మరణానికి అప్పగించుట యెహోవాకు యొక్క ఆనందము కొరకు ఉపయోగింపబడింది. ఇలాంటి క్రియాపదము నీతిమంతుడైన సేవకునికి అన్యాయముగా, బాధించడానికి ఉపయోగించడము ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. యెహోవాకు ఒక విమోచన ప్రణాళిక ఉండినది (40:15 లోని ప్రత్యేక అంశము చూడుము)!
2. "నలుగగొట్టుటకు" (*Piel* భావరూపక నిర్మాణము, చూ. వ. 5) మరియు "వ్యాధి కలుగజేసెను" *Hiphil* సంపూర్ణము, BDB 317, KB 311) దేవుని చిత్తము మరియు ఉద్దేశమాయెను. ఈ క్రియకు అర్థము "రోగిని చేయుటకు" (JPSOA) లేక "కొట్టుట చేత గాయము". మానవ విమోచనకు ఇక్కడ అత్యధిక మరియు ఖరీదైన మూల్యము చెల్లించవలసి వచ్చింది! యెహోవా మరియు ఆయన సేవకుడు దీనిని పూర్తిగా మరియు ఉచితంగా చెల్లించారు!

▣

| | |
|---|---|
| **NASB** | **"అతడు తన్నుతానే అపరాధపరిహారార్థబలిచేయగా"** |
| **NKJV, NRSV** | **"పాపము కొరకు ఆయన ఆత్మను పరిహారార్థముగా నీవు చేసినప్పుడు"** |
| **TEV** | **"క్షమాపణ అనుగ్రహించడానికి ఆయన మరణము ఒక బలియర్పణము"** |
| **NJB** | **"ఒకవేళ ఆయన తన ప్రాణమును పాపము యొక్క పరిహారార్థముగా ఇచ్చినట్లైతే"** |
| **JPSOA** | **"దోషములకు ఆయన తనను తాను పరిహారార్థముగా చేసికొన్నట్లైతే"** |
| **Peshitta** | **"ఆయన తన ప్రాణమును ఒక పాపము కొరకు పరిహారార్థముగా పెట్టెను"** |

ఈ వచనము చాలా సరళముగా ఉన్నప్పటికి చాలా గంభీరమైనది. ఇది ఈ కింది వాటిని ఇమిడ్చికొని ఉంది

1. యెహోవా యొక్క చిత్తము
2. సేవకుని యొక్క చిత్తము
3. ఈ దోషఅపరాధ యర్పణను పొందాలనుకొనే పాపులు (సూచింపబడిన)

ఇది "సామూహికము" యొక్క హెబ్రీ సిద్ధాంతాంశముగా ఉంది. ఇది ఈ కిందివాటిచేత ఉదహరించబడింది

1. బలియర్పణ విధానము (లేవీకాండము 1-7), అయితే ముఖ్యముగా ప్రాయశ్చిత్త దినము (చూ. లేవీకాండము 16)
2. ఆకాను పాపము ఇశ్రాయేలు సైన్యమునకు తగిలెను (యెహోషువా 7)
3. రోమా 5:12-21 లోని స్పష్టమైన వివరణ
4. 2 కొరింథీ. 5:21 లో మరొక గొప్ప ఉదాహరణ

అపరాధము చేసిన వారందరిని విడిపించడానికి ఒక నిరపరాధి మూల్యము చెలించాడు!

▣ **"అతడు దీర్ఘాయుష్మంతుడగును"** సేవకుడు మరణించడము స్పష్టమై ఉంది **(చూ. 8,9,12 వచనాలు).** కాబట్టి ఈ వచనము మరణాంతర జీవితాన్ని సూచిస్తున్నది!

ఆయన కొరకు యెహోవా చేయబోతున్న కార్యాలన్నిటిని గమనింపుము.

1. ఆయన తన సంతాపమును చూచును (అ. అర్థము "వంశము"), 10వ. వచనము
2. ఆయన వాని దినములను పొడిగించును (ఇది తన మరణాంతర జీవితాన్ని సూచిస్తున్నది), 10వ. వచనము

3. యెహోవా ఉద్దేశము అతని వలన సఫలమగును (అది.,మానవులతో యెహోవా యొక్క సహవాసము యొక్క ప్రణాళిక), 10వ. వచనము
4. అతడు దీనిని చూచి తృప్తినొందును, 11వ. వచనము (యెహోవా యొక్క ఆనందము [చిత్తము] ను సూచిస్తున్నది), 10b వచనము)
5. అనేకులను నిర్దోషులుగా చేయును, 11 వ. వచనము
6. గొప్పవారితో నేనతనికి పాలు పంచిపెట్టెదను, 12వ. వచనము
7. ఘనులతో కలిసి అతడు కొల్లసొమ్ము విభాగించుకొనును, 12వ. వచనము

పద్యభాగాన్ని విశ్లేషించడం ఎప్పుడుగాని కష్టమే. వీటిలో కొన్ని ఖచ్చితమని చెప్పలేము!

**53:11 "*యెడల*"** LXX మరియు Dead Sea Scroll లలో "కాంతులు" (NRSV, NJB). అని ఉంది. MT "ఇది" అని లేదు (NKJV చూడుము). UBS Text Project వాక్యభాగానుండి "కాంతి" వదిలివేయబడి ఉండచ్చు అని భావిస్తున్నది (B రేటింగ్).

▣ **"అనుభవజ్ఞానము చేత"** NRSV లో "తన జ్ఞానముచేత అతను తృప్తినొందును" అని ఉంది. ప్రశ్న ఏమిటంటే "ఏ జ్ఞానము" ఈ క్రింది వాటిని సంబంధించి ఉన్నది

1. తన వంశాన్ని చూచుట (10c వచనము)
2. తన ఆయుష్కాలము పొడిగింపబడుట (10d వచనము)
3. యెహోవా చిత్తము నెరవేర్చబడుట (10e వచనము)
4. తనకు కలిగిని వేదనను బట్టి తృప్తిచెందుట (11a వచనము)

▣ **"నీతిమంతుడు. . .నిర్దోషత్వము"** ఈ రెండు ఒక మూలపదము నుండి వచ్చియ (BDB 842, 843). పాపములను మోయు యెహోవా యొక్క సేవకుడు ఎవరైతే విశ్వసించి, అంగీకరిస్తారో వారందరి కొరకు నీతిని నెరవేర్చుతాడు (చూ. యోహాను 1:12; 3:16; రోమా 10:9-13).

▣ **"అనేకులు"** 6వ. వచనము యొక్క "అందరూ" యొక్క నోట్ చూడుము.

▣ **"ఆయన వారి దోషములను భరించును"** ఇదే క్రియాపదము (BDB 687, KB 741, *Qal* అసంపూర్ణ క్రియ) 4వ. వచనంలో కూడా ఉపయోగింపబడింది. అక్కడివ్వబడిన నోట్ చూడుము.

**53:12a,b "ఘనులతో కలిసి అతడు కొల్లసొమ్ము విభాగించుకొనును"** ఇది విజయము యొక్క యుద్ధమునకు సంబంధించిన సాదృశ్యము. దీనిని ఉన్నది ఉన్నట్లు తీసికొనకూడదు, కాని ఇది సాదృశ్యంగా ఒక ఆత్మసంబంధ విషయము (చూ. 52:13)!

▣ **"మరణము నొందునట్లు అతడు తన ప్రాణ ము ను ధారపోసెను"** ఈ క్రియావాచకము (BDB 788, KB 881, *Hiphil* సంపూర్ణము) యొక్క అసలు అర్థము "నగ్నముగా ఉండుట" లేక "దిగంబరముగా ఉండుట" లేక "ఏమీ లేకుండుట". ఇది యెషయాలో అనేక భావాలతో ఉపయోగింపబడింది.

1. ఒక ఆయుధాన్ని బయటికి తీయుట, యెషయా 22:6
2. ఆత్మను ఇచ్చుటకు (అది., పోయుటకు), యెషయా 32:15

3. BDB దీనిని #3 యొక్క *Piel* ఉపయోగాన్ని ఈ వాక్యభాగంలో ప్రతిబింబించే ఒక సాదృశ్యంగా పిలిచిందవి (చూ. కీర్త. 141:8)
4. KB దీనిని "మొనను బయటకు తీయుటకు" అని పిలిచింది, ఇది "ఒకని జీవితాన్ని మరణములోనికి పడద్రోయుట" అనే దానికి సాదృశ్యముగా ఉంది.

▣ **'అతిక్రమము చేయువారిలో ఎంచబడినవాడాయెను"** లూకా 22:37 ఈ వచనాన్ని గెత్సెమనే తోటలో సైనికులు మరియు భటులు ఆయనను బంధించుటకు వచ్చినప్పుడు యేసు ఈ మాటను పలికినట్లు ఉదహరించింది.

ఇదే పదము (BDB 833) 8వ. వచనములో ఇశ్రాయేలీయుల పాపము కొరకు మరియు 5వ. వచనములో మానవులందరి పాపము కొరకు ఉపయోగింపబడడాన్ని గమనించండి.

▣ **"అనేకుల పాపమును భరించుచు"** దీని అర్థము పరిహారార్థ, క్రయధన బలియర్పణము (చూ. మత్తయి 20:28; మార్కు 10:45; 14:24; 2 కొరింథీ. 5:21; గలతీ. 1:4; 1 తిమోతి. 2:6; తీతు 2:14). UBS Text Project "పాపము" అనేది బహువచనముగా ఉండాలని తలంచుచున్నది (B రేటింగు).

▣ **"తిరుగుబాటు చేసినవారినిగూర్చి విజ్ఞాపనముచేసెను"** ఆయన ఈ పని ఇప్పటికీ చేయుచున్నాడు (చూ. రోమా. 8:27,34; హెబ్రీ. 7:25; 9:24; 1 యోహాను 2:1)!

## చర్చించుకోడానికి ప్రశ్నలు

ఇది ఒక అధ్యయనం చేయడానికి <u>మార్గదర్శకంగా</u> ఉంచబడిన వాఖ్యానం, అనగా దీని అర్థము బైబిలును విశ్లేషించుకోడానికి నీవే సొంత బాధ్యను వహించవలసి ఉంటుంది. మనలో ప్రతి ఒక్కరు వారి వారికి ఇవ్వబడిన వెలుగులో నడవాలి. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ ఈ వ్యాఖ్యానంలో ప్రధానమైనవి. దీనిని నీవు ఒక వ్యాఖ్యానకుని కొరకు వదులుకొన కూడదు.

ఈ తర్కణకొరకు ఇవ్వబడిన ప్రశ్నలు ఈ గ్రంథములోని భాగము యొక్క ప్రధాన అంశాలను ద్వారా నీవు ఆలోచించుకొనడానికి సహాయపడడానికి ఇవ్వబడ్డాయి. అవి నిర్ధారకాలు కావు, అవి ఆలోచనను రేకెత్తించడానికి ఉద్దేశింపబడి ఉన్నాయి.

1. "నా సేవకుడు" అనే పదము యూదులను సూచిస్తున్నదా లేక మెస్సయను సూచిస్తున్నదా?
2. ఈ వాక్యభాగంలో అనేక సార్లు అన్యులను కలుపుకు పోయే సూచనల యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
3. దేవుడు ఎందుకు యూదులను ఎన్నుకొన్నాడు?
4. సేవకుడు ఎందుకు బాధింపబడుతాడు?
5. ఆయనను నలుగగొట్టుటకు దేవుడు ఎందుకు ఇష్టపడుతాడు?
6. పాపమును గురించి 53:6 ఏమి చెపుతున్నది?
7. ఈ వాక్యభాగము ఎందుచేత సంఘాలను ఎంతో ప్రభావితము చేస్తుంది?

# యెషయా 54

ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| సీయోను యొక్క సాఫల్యత | సమాధానము యొక్క నిత్యనిబంధన | ఇశ్రాయేలీయుల యొక్క హామీ కీర్తన | ఇశ్రాయేలీయుల యెడల యెహోవా ప్రేమ | యెరూషలేము యెహోవా యొక్క అభిమానాన్ని తిరిగి పొందుట |
| 54:1-3 | 54:1-3 | 54:1-3 | 54:1-3 | 54:1-10 |
| (1-3) | (1-3) | (1-3) | (1-3) | (1-10) |
| 54:4-8 | 54:4-8 | 54:4-8 | 54:4-5 | |
| (4-8) | (4-8) | (4-8) | (4-5) | |
| | | | 54:6-10 | |
| | | | (6-10) | |
| 54:9-10 | 54:9-10 | 54:9-10 | భౌష్యత్తు యెరూషలేము | క్రొత్త యెరూషలేము |
| (9-10) | (9-10) | (9-10) | | |
| 54:11-17 | 54:11-15 | 54:11-17 | 54:11-12 | 54:11-17 |
| (11-17) | (11-15) | (11-17) | (11-12) | (11-17) |
| | | | 54:13-15 | |
| | | | (13-15) | |
| | 54:16-17 | | 54:16-17 | |
| | (16-17) | | (16-17) | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఈ అధ్యాయంలో పితృపరంపరలకు సంబంధించిన అనేక ఉదాహరణలు ఉన్నాయి (ఆదికాండము 12-50).

   1. పిల్లలు కలగని తల్లులు
   2. గుడారములలో నివసంచుట
   3. వంశముల కొరకు "విత్తనాలు" అని ఉపయోగించడం

B. 9వ. వచనములో నోవాహు జలప్రళయము (ఆదికాండము 6-9) కూడా ఉదహరించబడింది.

C. యెహోవా విమోచన యొక్క నిబంధన వాగ్దానాలను పునశ్చరణ చేయుట

   1. ఐగుప్తు నుండి
   2. మెసొపొటేమియా నుండి
   3. అంత్యకాల శత్రువుల నుండి

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 54:1-3**

**1గొడ్రాలా, పిల్లలు కననిదానా,**
**జయగీతమెత్తుము ప్రసవవేదన పడనిదానా,**
**జయకీర్తన నెత్తి ఆనంద పడుము**
**సంసారిపిల్లలకంటె విడువబడినదాని పిల్లలు విస్తార మగుదురని యెహోవా సెలవిచ్చుచున్నాడు.**
**2నీ గుడారపు స్థలమును విశాలపరచుము**
**నీ నివాసస్థలముల తెరలు నిరాటంకముగ సాగనిమ్ము,**
**నీ త్రాళ్లను పొడుగుచేయుము**
**నీ మేకులను దిగగొట్టుము.**
**3కుడివైపునకును ఎడమవైపునకును నీవు వ్యాపించెదవు**
**నీ సంతానము అన్యజనముల దేశమును స్వాధీనపరచు కొనును**
**పాడైన పట్టణములను నివాస స్థలములుగా చేయును.**

**54:1-3** ఈ మొదటి చరణంలో అనేక ప్రార్ధనార్ధకాలు ఉన్నాయి, ఇవి పునరుద్ధరణ యూదా/యెరూషలేము పునర్నిర్మాణమునకు సంబంధించినవి (చూ. 49:29).

1. జయగీతమెత్తుము - *Qal* ప్రార్ధనార్ధకము, BDB 943, KB 1247
2. జయకీర్తన నెత్తి ఆనంద పడుము - *Qal* ప్రార్ధనార్ధకము, BDB 822, KB 953
3. ధ్వని చేయుము - *Qal* ప్రార్ధనార్ధకము, BDB 843, KB 1007
4. నీ గుడారపు స్థలమును విశాలపరచుము - *Hiphil* ప్రార్ధనార్ధకము, BDB 931, KB 1210
5. తెరలు నిరాటంకముగ సాగనిమ్ము - *Hiphil* ప్రార్ధనార్ధకము, BDB 639, KB 692, జస్సివు భావముతో ఉపయోగించబడింది
6. నిరాటంకముగ - *Qal* ప్రార్ధనార్ధకము, BDB 362, KB 359, ఒక జస్సివు భావంతో ఉపయోగింపబడింది
7. నీ త్రాళ్లను పొడుగుచేయుము - *Hiphil* ప్రార్ధనార్ధకము, BDB 72, KB 88
8. నీ మేకులను దిగగొట్టుము - *Piel* ప్రార్ధనార్ధకము, BDB 304, KB 302

పౌలు గలతీ. 4:21-31 వచనాలలో అబ్రహాము కుమారులు మరియు రెండు నిబంధలను గురించిన తన ఈ జాతిశాస్త్రంలో ఈ ఉదాహరణను ఉపయోగించాడు.

పూర్తిగా అసందర్భమైన ఇలాంటి వచనాలను ఆధునిక విశ్వాసులు ఒక క్రొత్త సంఘ కట్టడము మీది ప్రసంగానికి ఉపయోగించుకొంటారు అనేది నన్ను ఎప్పుడూ ఆశ్చర్యచికుతుని చేస్తుంది! పూర్తిగా సంబంధంలేనివి ఒక అసలు పరిస్థితికి మరియు ఆత్మావేశిత గ్రంధకర్త యొక్క ఉద్దేశం కొరకు పూర్తిగా అలక్షమైనవి స్వీకరిస్తే, ఎలాంటి చర్యనైనా నీవు తిరగిపొందగలవు. ఆధునిక సువార్తపరిచర్య క్రైస్తవులకు వారి సంఘటనలకు మరియు కార్యాలను బలము చేకూర్చే వాక్యభాగాలు కావాలని మాసికంగా కోరుకొంటున్నారు! www.freebiblecommentary.org ఆన్ లైన్ లోని Biblical Interpretation మీద ఉన్న ప్రసంగాన్ని చూడండి.

**54:3** "**నీ సంతానము అన్యజనముల దేశమును స్వాధీనపరచు కొనును**" చూడగానే ఈ వచనము యెషయా యొక్క మరొక విశ్వవ్యాప్తక వాక్యము వలె కనిపిస్తుంది కాని, తదుపరి వరుస యొక్క సమాంతరాన్ని గమనించండి. ఇది యూదా మరియు బెంజమిను యొక్క జాతి ప్రాంతాలను స్వాధీనేము చేసికొనుటకు సూచిస్తున్నది. ఇది అష్షూరీయుల మరియు బబులోను బహిష్కరణ తరువాత పాలస్తీనాకు తిరగి రావడాన్ని గురించిన కోరేషు II యొక్క శాసనమును సూచిస్తున్నది (చూ. 14:1-2).

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 54:4-8**

**4భయపడకుము నీవు సిగ్గుపడనక్కరలేదు**
**అవమానమును తలంచకుము నీవు లజ్జపడనక్కరలేదు,**
**నీవు నీ బాల్యకాలపు సిగ్గును మరచుదువు**
**నీ వైధవ్యపు నిందను ఇకమీదట జ్ఞాపకము చేసికొనవు.**
**5నిన్ను సృష్టించినవాడు నీకు భర్తయైయున్నాడు**
**సైన్యములకధిపతియగు యెహోవా అని ఆయనకు పేరు.**
**ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధదేవుడు నీకు విమోచకుడు**
**సర్వలోకమునకు దేవుడని ఆయనకు పేరు.**
**6నీ దేవుడు ఈ మాట సెలవిచ్చుచున్నాడు**

విడువబడి దుఃఖాక్రాంతురాలైన భార్యను పురు షుడు రప్పించినట్లును
తృణీకరింపబడిన ¸ౌవనపు భార్యను పురుషుడు రప్పించినట్లును
యెహోవా నిన్ను పిలుచుచున్నాడు.
7నిమిషమాత్రము నేను నిన్ను విసర్జించితిని
గొప్ప వాత్సల్యముతో నిన్ను సమకూర్చెదను
8మహోద్రేకము కలిగి నిమిషమాత్రము నీకు విముఖుడనైతిని
నిత్యమైన కృపతో నీకు వాత్సల్యము చూపుదును
అని నీ విమోచకుడగు యెహోవా సెలవిచ్చు చున్నాడు.

54:4 "భయపడకుము" ఇది ఒక *Qal* అసంపూర్ణ క్రియ (BDB 431, KB 432) ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది. యెషయాలో ఇది పలుమార్లు వస్తున్న సారాంశము (చూ. 7:4; 8:12; 35:4; 41:10,13,14; 43:15; 44:2; 51:7; 54:4,14; 57:11). అబ్రహాము సంతానము ఈ కింది వాటి గ్రహీతలుగా గుర్తించుకోవాలి

1. యెహోవా యొక్క సన్నిధి
2. యెహోవా యొక్క వాగ్ధానాలు
3. యెహోవా యొక్క చిత్తము

▣ **"నీవు సిగ్గుపడనక్కరలేదు**
**అవమానమును తలంచకుము నీవు లజ్జపడనక్కరలేదు"**

తిరిగి వస్తున్న అబ్రహాము వంశానికి ఇవ్వబడిన మూడు వాగ్ధానాలను గమనించండి.

1. సిగ్గు - వ్యతిరేక *Qal* అసంపూర్ణము, BDB 101, KB 116 (1:29; 20:5 వచనాలకు వ్యతిరేకము)
2. అవమానముగా భావించడము - వ్యతిరేక *Niphal* అంసంపూర్ణ క్రియ, BDB 482, KB 480, చూ. 45:17; 50:7
3. లజ్జపడడము - వ్యతిరేకము *Qal* అసంపూర్ణము, BDB 344, KB 340

▣ **"నీవు. . .మరచుదువు. . .ఇకమీదట జ్ఞాపకము చేసికొనవు"** సమాంతరత్వాన్ని గమనించండి. ఈ తిరిగి వస్తున్నవారు రెండు కుటుంబ పదముల ద్వారా ధైర్యపరచబడుతున్నారు.

1. నీ బాల్యకాలము
2. నీ వైధవ్యము

ఇశ్రాయేలు ప్రారంభ దినాలలో పాపము చేశారు (మరియు అది కొనసాగుతున్నది), కాబట్టి, యెహోవా చేత వారు బహిష్కరింపబడ్డారు (అది., వైధవ్యము), కాని ఇప్పుడు ఈ రెండు కూడా మరచిపోయి, ఆశాజనకంగా విశ్వాసము మరియు విశ్వాస్యత యొక్క క్రొత్త దినము ప్రారంభమవుతుంది!

**54:5** మళ్ళీ, 4వ. వచనము వలె, కుటుంబ సాదృశ్యాలు ఉపయోగింపబడ్డాయి. ఇశ్రాయేలు భర్తకు ఉపయోగింపబడిన వివిధ పేర్లను గమనింపుము (చూ. 6-8 వచనాలు; హోషియా 1-3).

1. నిన్ను సృష్టించినవాడు, - యెహోవా ఒక భర్త మరియు సృష్టికర్త రెండూ వలె, చూ. 43:1,7; 44:2,21,24; ద్వితీ. 32:18

2. సైన్యములకధిపతియగు యెహోవా – క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశమును చూడుము
3. నీ విమోచకుడు – యెషయా గ్రంథములో తరచూ వచ్చే పేరు (చూ. 41:14; 43:14; 44:6,24; 47:41; 48:17; 49:7,26; 54:5,8; 59:20; 63:16)
4. ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు – యెషయా గ్రంథములో తరచూ వచ్చే పేరు (చూ. 1:4; 5:19,24; 10:20; 12:6; 17:7; 29:19,23; 30:11,12,15; 31:1; 37:23; 41:14,16,20; 43:3,14,15; 45:11; 48:17; 49:7; 54:5; 55:5; 60:9,14 (1-39 మరియు 40-66 యెషయా గ్రంథములోని రెండు భాగాలలో)
5. సర్వలోకమునకు దేవుడు – ఈ విశ్వవ్యాప్తకము యెషయా యొక్క ప్రత్యేకత, అది., 6:3; 11:9; 45:6; 52:10

ఈ పేర్లు ఇశ్రాయేలు దేవుని యొక్క స్వభావ లక్షణాలను ఎత్తి చూపడానికి ఒక హెబ్రీపరమైన విధానము! దేవుని స్వభావలక్షణాల మీద ఉన్న ఇతర అద్భుతమైన వాక్యాల కొరకు నిర్గ. 34:6; సంఖ్యా. 14:;18; నెహె. 9:17; కీర్త. 86:15; 103:8; 145:8-9 చూడుము. 49:7 లోని ప్రత్యేక అంశము చూడుము.

[ప్రత్యేక అంశము: సైన్యములకధిపతియగు యెహోవా SPECIAL TOPIC: Lord of Hosts]

### ప్రత్యేక అంశము: సైన్యములకధిపతియగు యెహోవా

ఈ దైవము యొక్క బిరుదు "సైన్యములకధిపతియగు యెహోవా" (చూ. అనేక వందలసార్లు ఉపయోగింపబడిన లాగ, 1 సమూ. 1:3,11) ఈ కింది వాటియొక్క సమ్మేళనం

A. యెహోవా అనే దేవుని నిబంధన పేరు. ప్రత్యేక అంశము: దేవునికి ఉన్న పేర్లు చూడుము
B. "సైన్యములకధిపతి" (BDB 838, KB 994) అనే పదము ఈ క్రిందివాటిని తెలియజేస్తున్నది
   1. సర్వసాధారణంగా దూతలు (చూ. నెహెమ్యా 9:6)
   2. పరలోక దూతల సైన్యము (చూ. 1 సమూ. 17:45; దాని. 8:10; లూకా 2:13)
   3. దూతల గణాలు (చూ. 1 రాజులు 22:19; దాని. 7:10)
   4. యెహోవా యొక్క ప్రజలు (చూ. నిర్గ. 12:41, ఇది ఇశ్రాయేలునందరిని సూచించునట్లు నిర్గ. 3:8,10 ను ప్రతిబింబిస్తున్నది, చూ. సమూ. 7:27)
   5. మానవ సైన్యము (అది., ఆది. 21:22,32; సంఖ్యా. 2:4,6; న్యాయా. 8:6; 9:29)
   6. రాత్రులలో కనిపించే కాంతులు అది., "సమూహాలు," ఆది. 2:1;యెషయా 45:12), ఆత్మసంబంధ శక్తులుగా ఉన్నాయని భావింపబడింది (అది., బబులోను నక్షత్రమండలి ఆరాధన, చూ. ద్వితీ. 4:19; 17:3; 2 రాజులు 17:16; 21:3,5; 23:4-5; 2 దిన. 33:3,5; యిర్మియా 8:2; 19:13)
   7. ఆమోసు 4:13; 5:27 లో ఇది యెహోవాకు బిరుదువలె మారింది (ఆమోసు 3:13; 6:14; 9:5 లో ఉపపదముతో ఉంది, ఆమోసు 5:14,15,16; 6:8; 1 రాజులు 19:10,14 లలో ఉపపదము లేకుండా ఉంది). ఇది యెహోవా ఇశ్రాయేలీయుల తరుపున యుద్ధమాడుతున్నట్లు తెలుపుతున్నది.
   8. యెహో. 5:14-15 లో ఒక ప్రత్యేక ఉపయోగము ఉంది, బహుశా ఇక్కడ ఇది ఇశ్రాయేలీయులకు కాపలావానిగా ఉన్న మిఖాయేలు దూత గణాన్ని సూచించవచ్చు. ఇది ఒక విధంగా దైవానే స్వయాన్న ప్రదర్శిస్తున్నట్లు ప్రభువదూతకు సమాంతరముగా ఉంది (బహుశా క్రీస్తు యొక్క పూర్వ రూపము కావచ్చు).

Copyright © 2014 Bible Lessons International

**54:6** ఇశ్రాయేలు పరిత్యజింపబడిన ఒక అవిశ్వాస భార్యగా చెప్పబడింది (చూ. 49:14-21; 50:1,2; 62:4).

**54:7** యెహోవా అవిశ్వాస భార్యకు విడాకులిచ్చాడు కాని ఇప్పుడు మళ్ళీ దాని కొరకు చూస్తున్నాడు (చూ. హోషియా 1-3). ఇది ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది, ఎందుకంటే మోషే రచనలలో విడాకులిచ్చిన భార్యను తిరిగి వివాహము చేసికొనకూడదు అని ఉంది.

▣ **"నిమిషమాత్రము నేను నిన్ను విసర్జించితిని"** యెషయా 26:20 చూడుము. యెహోవా కోపము నిరంతరము ఉండదు, అది తగ్గిపోతుంది (చూ. కీర్త. 103:9-14).

▣ **"నిన్ను సమకూర్చెదను"** ఇది (*Piel* అసంపూర్ణము, BDB 867, KB 1062) బహిష్కరణము నుండి తిరిగి రావడాన్ని, మెసొపొటేమియా నుండి నిర్గమమును సూచించడానికి ఒక విధానమై ఉంది (చూ. 11:12; 43:5; 49:18; 56:8; 60:4).

**54:8** పా.ని. లోని ప్రేమ మరియు కనికరము వలె ఉన్న యెహోవా స్వభావలక్షణాలు నీతి న్యాయములు గల దేవునితో వైరుధ్యాన్ని కలిగిస్తున్నాయి. యెహోవా యొక్క ప్రేమ మరియు ఉగ్రతకు ఇశ్రాయేలీయులు ఒక కార్ణము (అ. అర్ధము. "మహోద్రేకము" BDB 1009, KB 1637, కేవలం ఇక్కడ మాత్రమే కనిపిస్తున్నది). సిద్ధాంతపరంగా ఇది ఇక్కడే మెస్సయ యొక్క పని యొక్క (52:12-3:13) అవసరత ఏర్పడింది. ప్రేమ మరియు నీతిన్యాయాలు కల్వరిలో మిళితమైనాయి!

▣ **"నిత్యమైన కృపతో నీకు వాత్సల్యము చూపుదును"** ఆహా! దేవుని ప్రేమ, వాగ్దానాలను గురించి ఇవి బలమైన వాక్యాలు.

1. "నిరంతరము" – 45:17 లోని ప్రత్యేక అంశము చూడుము.
2. "కృప" – 40:6 లోని ప్రత్యేక అంశము చూడుము
3. "వాత్సల్యము" - *Piel* సంపూర్ణము, BDB 933, KB 1216; 14:1; 30:18; 49:10,13,15; 54:7,8,10; 55:7; 60:10; మీకా 7:19 లోయెహోవా కొరకు ఉపయోగింపబడింది (9:17; 27:11 లో వ్యతిరేక ధోరణి)

▣ **"ప్రభువు"** దీని అసలు అర్ధము "యెహోవా"; 40:3 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"విమోచకుడు"** 41:14 లోని ప్రత్యేక అంశము చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 54:9-10**

**9 నోవహు కాలమున జలప్రళయమునుగూర్చి నేను చేసినట్లు చేయుదును**
**జలములు భూమిమీదికి ఇకను పొర్లుచురావని**
**నోవహుకాలమున నేను ఒట్టుపెట్టుకొనినట్లు**
**నీమీద కోపముగా నుండననియు నిన్ను గద్దింపననియు**
**నేను ఒట్టు పెట్టుకొనియున్నాను.**

**[10]పర్వతములు తొలగిపోయినను మెట్టలు తత్తరిల్లినను**

**నా కృప నిన్ను విడిచిపోదు**

**సమాధానవిషయమైన నా నిబంధన తొలగిపోదు**

**అని నీయందు జాలిపడు యెహోవా సెలవిచ్చు చున్నాడు.**

**54:9-10** ఈ రెండు వచనాలు యిర్మియా 31:31-34 (చూ. యెహె. 36:22-38) లోని "క్రొత్త నిబంధన" ను వివరిస్తున్నాయి, ఎందుకంటే తిరిగి వచ్చిన ఇశ్రాయేలు పాపములోనే కొనసాగుతున్నారు (చూ. మలాకీ).

**54:9** ఈ వచనము ఆదికాండము 6-9 లోని జలప్రళయమునకు ప్రత్యక్ష ఉదాహరణగా ఉంది (ప్రత్యేకించి 8:21; 9:11).

హెబ్రీ "నోవహు జలము" అనే పదము DSS మరియు ప్రాచీన భాషాంతరాలలో సులువుగా "నోవహు కాలము వలె" (NASB) కావచ్చు కాని LXX లో కాదు, ఇందులో "నోవహు కాలమందలి జలములు" అని ఉంది.

**54:10 "సమాధానవిషయమైన నా నిబంధన"** ఇది బహుశా "నిత్యనిబంధన" నను సూచించడానికి మరొక విధానం కావచ్చు (చూ. 55:2; 59:21; 61:8; ఆది. 17:7; కీర్త. 105:10; యిర్మియా 32:40; 50:5). ఈ కాల సమయము తరచూ యెహెజ్కేలు గ్రంధములో చెప్పబడింది (చూ. 16:60; 20:37; 34:25; 37:26; మరి కొంత అధ్యయనం కొరకు ఆన్ లైన్ www.freebiblecommentary.org నందు యెహోజ్కేలు గ్రంధము మీద నా వాఖ్యానమును చూడుము). సమస్య ఏమిటంటే యెహోవా అబ్రహాము సంతానములోతో ఉంచిన నిబంధనను యెరూషలేము బహిష్కరణ మరియు నాశనము మరియు దేవాలయము పరిత్యాగమును బట్టి ఉల్లఘించాడు (యెహెజ్కేలు 8-10). మన సమస్యలో కొంత భాగము ఇంగ్లీషు పదము "నిరంతరము" లేక "నిత్యము" అనే పదాలతో ఉంది (45:17 లోని ప్రత్యేక అంశము చూడుము). మిగిలిన మన సమస్య ఇలాంటి వాక్యాభాగాలు రెండు నిబంధనలను వాఖ్యానించడము! క్రీస్తులో వాస్తవంగా ప్రాముఖ్యమైన విషయం జరిగింది. ఆయనే పా.ని. లోని వాగ్ధానాలన్నిటికి నెరవేర్పు. క్రొ.ని. ఆయనను మరియు ఆయనయందు నమ్మిక ఉంచిన వారిని గురించినది, ఇశ్రాయేలు జాతిని గురించినది కాదు. దీనిని అంగీకరించడం మనకు కొంత కష్టముగా ఉంటుంది ఎందుకంటే బైబిలు మీద మనకున్న ప్రేమ మరియు ఈ వాక్యభాగాల యొక్క బలమైన ప్రవృత్తి. ఏది ఏమైనా, యేసు కాని లేక క్రొ.ని. గ్రంధకర్తలలో ఎవరు గాని ఇశ్రాయేలు జాతికి ఇవ్వబడిన వాగ్ధానాన్ని గురించి చెప్పలేదు (40:9 లోని ప్రత్యేక అంశము చూడుము).

### NASB (సవరించబడిన) వాక్యభాగము: 54:11-17

**[11]ప్రయాసపడి గాలివానచేత కొట్టబడి ఆదరణలేక యున్నదానా,**

**నేను నీలాంజనములతో నీ కట్టడమును కట్టుదును**

**నీలములతో నీ పునాదులను వేయుదును**

**[12]మాణిక్యమణులతో నీ కోటకొమ్ములను**

**సూర్యకాంతములతో నీ గుమ్మములను కట్టుదును**

**ప్రశస్తమైన రత్నములతో నీకు సరిహద్దులు ఏర్పరచుదును.**

**[13]నీ పిల్లలందరు యెహోవాచేత ఉపదేశము నొందుదురు**

**నీ పిల్లలకు అధిక విశ్రాంతి కలుగును.**

**[14]నీవు నీతిగలదానవై స్థాపింపబడుదువు**

**నీవు భయపడనక్కరలేదు, బాధించువారు నీకు దూర ముగా నుందురు**

**భీతి నీకు దూరముగా ఉండును**

**అది నీ దగ్గరకు రానేరాదు.**

**[15]జనులు గుంపుకూడినను వారు నావలన కూడరు**

**నీకు విరోధముగా గుంపుకూడువారు**

**నీ పక్షపు వారగు దురు.**

**[16]ఆలకించుము, నిప్పులూది తన వృత్తికి తగినట్టుగా**

**పని ముట్టు చేయు కమ్మరిని సృజించువాడను నేనే**

**నాశనము చేయుటకై పాడుచేయువాని సృజించు వాడను నేనే**

**[17]నీకు విరోధముగా రూపింపబడిన యే ఆయుధమును వర్ధిల్లదు**

**న్యాయవిమర్శలో నీకు దోషారోపణచేయు ప్రతి వానికి నీవు నేరస్థాపన చేసెదవు**

**యెహోవాయొక్క సేవకుల నీతి నావలన కలుగు చున్నది;**

**ఇది వారి స్వాస్థ్యము, ఇదే యెహోవా వాక్కు.**

**54:11-13** దేవుని యొక్క అనుగ్రహము చూపించడానికి వలె ఎన్ని ఆభరణాలు ఉపయోగింపబడ్డాయో గమనించండి (చూ. యెహె. 28:13).

1. నీలాంజనములు (BDB 806, KB 918) – నల్ల రాయితోకావచ్చు, చూ. 1 దిన. 29:2; లేక నల్ల కల్వము కానీ కావచ్చు, చూ. యెషయా 54:11
2. నీలములు (BDB 705, KB 764) – వైడూర్యము కావచ్చు
3. మాణిక్యమణులు (BDB 461, KB 460)
4. సూర్యకాంతములు (BDB 869, KB 82) – గోమేధికము కావచ్చు
5. ప్రశస్తమైన రత్నములు, అయితే ఏవే స్పష్టంగా చెప్పబడలేదు

వీటిలో ఒకటి మాత్రమే (#2) ప్రధానయాజకుని రొమ్ముకవచనము మీద ఉపయోగించబడింది (చూ. నిర్గ. 28:17-19; 39:10-11).

ఆభరణ గోడల ఊహాభావము యెహోను చేత ప్రక. 21:18-21 లో తీసికొనబడింది.

**54:11 "ఆధరణలేక ఉన్నదానా"** ఇది పద్యకావ్యపరంగా 1వ. వచనములోని "ఓ గొడ్రాలా" అనే పదానికి సమానముగా ఉంది. ఇవి రెండూ కూడా తిరిగి వస్తున్న వారిని సూచిస్తున్నది.

**54:13 "నీ పిల్లలందరు యెహోవాచేత ఉపదేశము నొందుదురు"** ఇది చాలావరకు యిర్మీయా 31:34 వలె అనిపిస్తున్నది (అది., క్రొత్త నిబంధన"). యేసు ఈ వచనాన్ని యోహాను 6:45 లో యేసు ద్వారా విశ్వాసులను/శిష్యులను తనవైపుకు తీసికొంటున్నాడు అనే సందర్భములో సూచించాడు.

MT ని NEB పునశ్చరణ చేసి "మరియు నీ పిల్లలందరు" అనే పదాన్ని "నీ తాపీపనివాడు" అని మార్చింది కాని UBS Text Project "మరియు నీ పిల్లలందరూ" కు A రేటింగ్ ఇచ్చింది (మరీ ఎక్కువ అవకాశముంది).

**54:14** ఈ వచనము దేవుని శ్రద్ధ కాపుదలను తిరిగి వస్తున్నవారు పొందబోతున్నారన్న విషయం మీద నాలుగు విషయాలను ప్రస్తావించింది.

1. నీవు నీతిగలదానపై స్థాపింపబడుదువు - *Hithpolel* అసంపూర్ణ క్రియ (BDB 465, KB 464)
2. బాధించువారు నీకు దూరంగా ఉన్నారు - *Qal* ప్రార్ధనార్ధకము (BDB 934, KB 1221)
3. నీవు భయపడనక్కర లేదు - *Qal* అసంపూర్ణము (BDB 431, KB 432)
4. భీతి నీకు దూరంగా ఉండును, అది నీ దగ్గరకు రానే రాదు - *Qal* అసంపూర్ణ క్రియ (BDB 897, KB 1132)

**54:15-17** ఇది ఖచ్చితంగా యెహోవా యొక్క సర్వశక్తిమంతాన్ని గురించిన వాక్యభాగము. ఈ సత్యము ఎలా విశ్వాసుల యొక్క అంత్యకాల శ్రమలకు ఎలా సంబంధించినదో సత్యమో అనే సందేహము కలగవచ్చు.

**54:15** ఈ వచనము ఆది. 12:3b వచనము యొక్క అర్థము వలె ఉంది. వస్తువవారు సమస్యలను ఎదుర్కొనవచ్చు కాని అవి దేవుని దగ్గర నుండి వచ్చి, శిక్షించేవి కావు (చూ. 41:11-16). ఇక్కడ ఇదే హెబ్రీ మూలపదము యొక్క ఒక *Qal* భావరూపక సంపూర్ణము, ఒక *Qal* అసంపూర్ణము, మరియు ఒక *Qal* సంపూర్ణము ఉన్నాయి (BDB 158, KB 184). ఈ వ్యాకరణ నిర్మాణము వాటి సమస్యలను ఎత్తిచెప్పే అవకాశముంది కాని వారి తరపున దేవుని ఖచ్చితమైన కార్యాలను గురించి చెపుతున్నాయి.

**54:16-17** ఈ వచనము, యెహోవా 6:45 వలె, అబ్రహాము సంతానము ద్వారా తన ఉద్దేశాన్ని నెరవేర్చడానికి యెహోవా యొక్క సర్వశక్తిమంతాన్ని ఎత్తిచూపుతున్నది (అది., ఇశ్రాయేలు మరియు మెస్సయ).

**54:17 "యెహోవా యొక్క సేవకులు"** ఈ వచనము మీద NASB Study Bible ఒక మంచి నోట్ ఇచ్చింది (పే. 1033).

> "53వ. అధ్యాయం తరువాత 'సేవకుడు' అనే ఏకవచనము మళ్ళీ యెషయాలో రాలేదు. 'సేవకులు' (63:17; 65:8-9,13-15; 66:14 చూడుము) నిజమైన విశ్వాసులు – యూదులు మరియు అన్యులు ఇద్దరు కూడా (56:6-8 చూడుము) – వారు యెహోవాకు విశ్వాసపాత్రులు. అవి సేవకుని యొక్క 'సంతానము' అనే భావముతో ఉన్నాయి (53:10)."

▣ **"నీతి నావలన కలుగు చున్నది"** MT నందు క్రియ లేదు. యెహోవా తన ప్రజలను విడిపిస్తాడు.

# యెషయా 55

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఉచిత అనుగ్రహమైన | సంమృద్ధికరమైన జీవితానికి | ఆనందము మరియు | దేవుని అనుగ్రహమైన | చివరి ఆహ్వానము |
| కనికరము | ఒక ఆహ్వానము | విజయోత్సవ కీర్తన | కనికరము | |
| 55:1-5 | 55:1-5 | 55:1-5 | 55:1-2 | 55:1-3a |
| (1-5) | (1-5) | (1-5) | (1-2) | (1-3a) |
| | | | 55:3-5 | 55:3b-5 |
| | | | (3-5) | (3b-5) |
| 55:6-13 | 55:6-7 | 55:6-9 | 55:6-9 | 55:6-11 |
| (6-13) | (6-7) | (6-9) | (6-9) | (6-11) |
| | 55:8-9 | | | |
| | (8-9) | | | |
| | 55:10-11 | 55:10-11 | 55:10-11 | ముగింపు |
| | (10-11) | (10-11) | (10-11) | |
| | 55:12-13 | 55:12-13 | 55:12-13 | 55:12-13 |
| | (12-13) | (12-13) | (12-13) | (12-13) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## ప్రాధమిక ప్రశ్నలు

1. ఈ అధ్యాయం ఎవరిని గురించి మాట్లాడుతున్నది? (బహిష్కరణ యూదులు లేక మానవవులందరితోన)
2. వారికి ఏమి ఇవ్వబడుతున్నది: (వాగ్దానభూమికి పునరుద్ధరణ లేక ఆత్మసంబంధ రక్షణ [అది., Ibn Ezra])
3. ఇక్కడే రెండు వ్యాఖ్యానపరమైన సిద్ధాంతాలు సంఘర్షించుకొంటున్నాయి!
   a. ప్రతివాక్యభాగము అసలైన, ఆత్మప్రేరిత గ్రంధకర్త యొక్క ఉద్దేశపు వెలుగులో విశ్లేషించాలి. సరైన వ్యాఖ్యానాన్ని ఏ విధంగా తెలుసుకోవాలంటే, "అసలు శ్రోతలు (అది., ఉద్దేశింపబడిన శ్రోతలు) ఏమి అర్థం చేసికొన్నారు?" ప్రతి వాక్యభాగానికి ఒకే ఒక అర్థముంటుంది.
   b. క్రొ.ని. పాతనిబంధనకు సరైన నెరవేర్పు మరియు వ్యాఖ్యానకుడు (చూ. మత్తయి 5:17-48). పా.ని. యొక్క వాగ్దానాలకు యేసు గురి మరియు ఉద్దేశమై ఉన్నాడు. ఆయనలోనే, కేవలం ఆయనలోనే పా.ని. వ్యాఖ్యానింపబడాలి. క్రొ.ని. యేసును మరియు విశ్వవ్యాప్తక విమోచనను గురించి, ఇశ్రాయేలీయ జాతిని గురించి కాదు.
4. గమనించండి, బహిష్కరణ నుండి తిరిగి రావడాన్ని ప్రత్యేకించి ప్రస్తావించలేదు (12a,b మినహాయిస్తే) లేక కనీసం దాని ఛాయి అయినా లేదు. ఈ ఆహ్వానం సర్వ ప్రజలకు, ఎక్కువ విస్తృతమై ఉంది!

## సందర్భానుచిత అంత్దృష్టి

A. ఈ దృశ్యవాతావరణము వీటిలో ఏదైనా కావచ్చు
   1. మెస్సయకు సంబంధించిన విందు, మత్తయి 25:6-8; లూకా 14:15-24; 22:16,18; ప్రక. 19:9
   2. యెరూషలేములోని మార్కెటు స్థలము
B. పా.ని. ప్రవక్తలు తరచూ వారి కాలములోని చారిత్రాత్మక సంఘటనలను అంత్యకాల సంఘటలకు సూచాయగా వాడుతుంటారు (అనుబంధము రెండు చూడుము).
C. సువార్త పరిచర్య మరియు శిష్యులను తయారుచేయుట అనేవి ప్రధమమైన అంశముగా భావించే ఒక ప్రధాన ఆజ్ఞకు సంబంధించిన క్రైస్తవుడుగా నాకు (అది., మత్తయి. 28:18-20; లూకా 24:47; అ.కా. 1:8), ఈ అధ్యాయం నా హృదయానికి మరియు పరిచర్యకు చాలా ప్రియమైనదిగా ఉంది. యెహోవా, తన ప్రవక్త ద్వారా, ఆయన పూర్తి మరియు ఉచిత క్షమాపణను ఇచ్చునట్లు మానవాళిన తన దగ్గరకు తిరిగి రమ్మని ప్రాదేయపడుతున్నాడు (చూ. 1-5 వచనాలు). ఇదే ఆది. 3:15 యొక్క గురియై ఉంది!

   ఏది ఏమైనా, ఇక్కడ తప్పనిసరైన నిబంధన ప్రతిస్పందన అవసరమై ఉంది (చూ. 6-7 వచనాలు). 40:15 లోని ప్రత్యేక అంశము చూడుము! అబ్రహాము యొక్క సంతానము ద్వారా దేవుని యొక్క బయలుపాటు లోకమంతటికి ఒక సందేశముగా ఉండినది. ఇప్పుడు క్రీస్తునందలి విశ్వాసులందరూ అబ్రహాము సంతానమే (చూ. రోమా 2:28-29)!
D. పద్యభాగములోని వక్త యెహోవాయే, గమనించండి (లేక సామె. 9:1-6 యొక్క మానవీకరణ జ్ఞానము). 6-7 వచనాలలోని ఆహ్వానము మాత్రమే యెహోవా యొక్క కనికరములో నిండి ఉన్న ప్రవక్త చేత చెప్పబడింది.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 55:1-5**

**[1]దప్పిగొనినవారలారా, నీళ్లయొద్దకు రండి**

**రూకలులేనివారలారా, మీరు వచ్చి కొని భోజనము చేయుడి.**

**రండి, రూకలు లేకపోయినను**

**ఏమియు నియ్యకయే ద్రాక్షారసమును పాలను కొనుడి.**

**[2]ఆహారము కానిదానికొరకు మీ రేల రూకలిచ్చెదరు?**

**సంతుష్టి కలుగజేయనిదానికొరకు మీ కష్టార్జితమును ఎందుకు వ్యయపరచెదరు?**

**నా మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థము భుజించుడి**

**మీ ప్రాణముసారమైనదానియందు సుఖింపనియ్యుడి.**

**[3]చెవియొగ్గి నాయొద్దకు రండి**

**మీరు వినినయెడల మీరు బ్రదుకుదురు**

**నేను మీతో నిత్యనిబంధన చేసెదను**

**దావీదునకు చూపిన శాశ్వతకృపను మీకు చూపుదును.**

**[4]ఇదిగో జనములకు సాక్షిగా అతని నియమించితిని**

**జనములకు రాజుగాను అధిపతిగాను అతని నియమించి తిని**

**[5]నీవెరుగని జనులను నీవు పిలిచెదవు**

**నిన్నెరుగని జనులు యెహోవా నిన్ను మహిమపరచగా చూచి**

**నీ దేవుడైన యెహోవానుబట్టి ఇశ్రాయేలు పరిశుద్ధ దేవునిబట్టి నీయొద్దకు పరుగెత్తి వచ్చెదరు.**

**55:1-3** మానవాళికి యెహోవా ఇచ్చిన ఆహ్వానంలో (అది., "దప్పిగొనినవారలారా", చూ. 1a వచనము) అనేక ఆజ్ఞలు ఉన్నాయి, వీటిలో ఎక్కువభాగం దేవుని ఆహ్వానాన్ని నొక్కిచెప్పుతున్నాయి.

1. నీళ్ళ యొద్దకు రండి - *Qal* ప్రార్థనార్థకము (BDB 229, KB 246)
2. రండి - #1 లాగానే
3. కొనుడి - *Qal* ప్రార్థనార్తకము (BDB 991, KB 1404)
4. భోజనము చేయుడి - *Qal* ప్రార్థనార్థకము (BDB 37, KB 46)
5. రండి - #1 మరియు 2 లాగానే
6. కొనుడి - #3 లాగానే
7. జాగ్రత్తగా ఆలకించి - *Qal* ప్రార్థనార్థకము మరియు ఉద్ఘాటన కొరకు ఇదే మూలపదము యొక్క భావరూపక సంపూర్ణము (BDB 1033, KB 1570).
8. భోజనము చేయుడి - #4 లాగానే
9. సుఖింపనియ్యుడి - *Qal* అసంపూర్ణ క్రియ (BDB 772, KB 851) ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
10. చెవియొగ్గుడి - *Hiphil* ప్రార్థనార్థకము (BDB 639, KB 692)
11. నా యొద్దకు రండి - #1,2,3 లాగానే; వ్యక్తిగత అంశాన్ని గమనించండి

12. వినుడి - *Qal* ప్రార్థనార్థకము (BDB 1033, KB 1570)
13. మీరు బ్రతుకుదురు - *Qal* జస్సీవు (BDB 310, KB 309)
14. నేను మీతో నిత్యనిబంధన చేసెదను - *Qal* ఉద్బోధకము (BDB 503, KB 560, 40:1 లోని ప్రత్యేక అంశము చూడుము)

**55:1 "వారలారా"** ఇది దేవుని యొక్క విశ్వవ్యాప్తక ఆహ్వానాన్ని తెలుపుతున్నది (చూ. 4-5 వచనాలు; ఆది. 3:15; 12:3; నిర్గ. 19:5-6; యోహాను 1:12; 3:16; 4:42; 1 తిమోతి 2:4; 4:10; తీతు 2:11; 2 పేతురు 3:9; 1 యోహాను 2:1; 4:14).

▣ **"దప్పిగొనుట"** ఇది ఆత్మసంబంధ అవసరతకు సంబంధించినట్లు కనిపిస్తున్నది. ఎప్పటికీ ఇది పతనమైన మానవుడు తీసికొనవలసిన మొదటి అడుగుగా ఉంది (చూ. మత్తయి 5:6; ప్రక. 22:17).

▣ **"నీళ్ళు"** ఆది సంఘాలు దీనిని ఒక బాప్తిస్మము వలె విశ్లేషించుకొన్నాయి. ఇది వ్యక్తిగత దృష్టికి మంచి ఉదాహరణ (మనము ఏదైతే నమ్ముతామో దాని వైపుగానే వాక్యాన్ని త్రిప్పుకోవడం). ఎడారి ప్రజలకు ఇది ప్రాణము మరియు సంపన్నతకు ఒక గుర్తుగా ఉండేది (చూ. 41:17; 44:3).

▣ **"సంతుష్టి కలుగజేయనిదానికొరకు మీ కష్టార్జితమును ఎందుకు వ్యయపరచెదరు"** వ్యక్తిగత బలాలు మీద ఆధారపడుటలో ఉన్న సమస్య ఇది. అర్హత కాదు కృప, మానవాళి యొక్క, ఇశ్రాయేలీయులకు అయినా సరే, ఉన్న ఒకే ఒక నిరీక్షణ (చూ. యెహె. 36:22-38).

▣ **"భోజనం చేయుడి"** మధ్య తూర్పుప్రాంతాలలో భోజనము అనేది చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. నిబంధనలు మరియు స్నేహము భోజనముతో పెనవేసుకొని ఉంటాయి.

▣ **"ఏమియునివ్వకనే కొనుడి"** ఇది స్పష్టంగా మానవాళి దేవునితో సమాధానము కొరకు వెతకడాన్ని ఎత్తిచెప్పడానికి ఇది ఒక వైరుధ్య వాఖ్యగా ఉంది.

1. దీనిని కొనలేము కాని మూల్యము చెల్లించవలసి ఉంటుంది
2. మానవులు తరచూ ఎంతో ఆశగా సమాధానము మరియు ఆనందాలు వెతుకుతుంటారు, అయితే అవి లభ్యము కావు (చూ. ప్రసంగి 1-2)
3. దేవుడు ఒక క్రొత్త "దావీదు" విధానములో తన దగ్గరకు రావడానికి ఒక మార్గాన్ని ఇచ్చాడు
4. అయినప్పటికి దీనికి మూల్యము ఉంది, కాని ఇప్పుడైతే మారుమనస్సు నొంది దావీదు వంశపు మెస్సయ నందు ఏదైతే దేవుడు ఉచితంగా అనుగ్రహించే దానిని స్వీకరించాలి

**55:2 "సంతుష్టి కలుగజేయనిదానికొరకు మీ కష్టార్జితమును ఎందుకు వ్యయపరచెదరు"** ఇది ఇప్పటికీ మానవాళి వస్తువులలో, సుఖవిలాసాలలో, అధికారాలలో వెతుకున్న ఆనందాన్ని ప్రతిబింబిస్తున్నది (చూ. ప్రసంగి గ్రంథము).

▣ **"మీ ప్రాణముసారమైనదానియందు సుఖింపనియ్యు"** దేవుడు మనము సంతోషంగా ఉండాలని, ఆయన సహవాసంలో సంతుష్టిగా ఉండాలని కోరుకొంటున్నాడు (చూ. లేవీకాండము 26; ద్వితీయోపదేశకాండము 27:28; యోహాను 5:11). దాని అందమంతిటితో భూమి మరియు దాని సఫలత అంతా కూడా మానవాళి యొక్క ఆనందానికి ఉంచబడింది!

**55:3 "నా యొద్దకు రండి"** బైబిలు సంబంధిత విశ్వాసానికి వ్యక్తిగత సంబంధము కీలము! స్వయాన యెహోవాయే గురి, కేవలము ఆయనకు సంబంధించిన సత్యాలు మాత్రమే కాదు! 45:5 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"ఆలకింపుము"** ఇది *Shema* అనే పదము నుండి వచ్చింది (చూ. ద్వితీ. 6:4-5). దీని అర్థము "విని ఆ ప్రకారము చేయుము".

▣ **"నిత్య నిబంధన"** 40:28 లోని నోట్ చూడుము. యెషయా 40:66 లో అనేక విషయాలను వివరించడానికి "నిత్యము" (BDB 761, 45:17 లోన ప్రత్యేక అంశము చూడుము) అనే పదము ఉపయోగింపబడింది.

▣ **"శాశ్వతకృపను"** ఇది *hesed* (BDB 338) అనే పదము నుండి వచ్చింది. దీని అర్థము "నిబంధనపట్ల భక్తిభావము). 40:6 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"దావీదు"** యోగ్యత లేని వారి యెడల కూడా దేవుని యొక్క ప్రేమ, శ్రద్ధాసక్తులకు ఇది ఒక ఉదాహరణగా ఉంది (చూ. కీర్తనలు 32,51). అలాగే ఈ సూచనకు మెస్సయకు సంబంధించిన ఆనవాలు కూడా ఉంది (చూ. 2 సమూ. 7:1 సగం), ఇది ఒక నిత్య భావముతో ఉంది.

**55:4 "జనములకు రాజుగాను అధిపతిగాను అతని నియమించితిని"** ఇది దావీదుకు మించి మెస్సయను చూపిస్తున్నది (చూ. 2 సమూయేలు 7) ఎందుకంటే గురి అన్యజనాంగము మీద ఉంది (చూ. 4-5 వచనాలు).

MT మరియు LXX లలో "తనయొక్క" అని ఉంది, ఇది దావీదు సంతానమును సూచిస్తున్నది (అది., మెస్సయ), కాని కొన్ని కారణాలను బట్టి సిరియా భాషాంతరాలలో "నీవు" అని ఉంది. ఇది 52:12-53:13 లో ఉన్న "శ్రమనొందే సేవకుడు" అనే ఒకేలాంటి సిద్ధాంత అంశముగా ఉంది.

▣ **"జనులకు. . .జనములకు"** అన్యులు కలుపుకోబడ్డార (బహువచనాలు చూడండి).

55:5 అన్యులు ఇశ్రాయేలు దేవుని యొద్దకు వచ్చి, తన ప్రజలను ఘనపరస్తున్నారు (చూ. 45:14,22-25; 49:6,12,23; జకర్యా 8:20-23). ప్రశ్న అలాగే ఉండిపోయింది: ఇది విశ్వసిస్తున్న, పునరుద్ధరింపబడిన ఇశ్రాయేలును సూచిస్తున్నదా (ఆధునికి లౌకిక ఇశ్రాయేలును కాదు) లేక ప్రధాన ఆజ్ఞకు ఒక అంత్యాకాల ఉదాహరణగా ఉందా?

▣ ఇశ్రాయేలు దేవునికి ఇవ్వబడిన పేర్లను గమనించండి (40:3 లోని ప్రత్యేక అంశము చూడుము).

1. యెహోవా
2. మీ *Elohim*
3. ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు (యెషయా 1:4 కు ఇవ్వబడిన నోట్ ఆన్ లైన్ www.freebiblecommentary.org లో చూడుము)

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 55:6-13**

[6]యెహోవా మీకు దొరుకు కాలమునందు ఆయనను వెదకుడి
ఆయన సమీపములో ఉండగా ఆయనను వేడుకొనుడి.
[7]భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను
దుష్టులు తమ తలంపులను మానవలెను
వారు యెహోవావైపు తిరిగినయెడల ఆయన వారి యందు జాలిపడును
వారు మన దేవునివైపు తిరిగినయెడల ఆయన బహుగా క్షమించును.
[8]నా తలంపులు మీ తలంపులవంటిని కావు
మీ త్రోవలు నా త్రోవలవంటిని కావు ఇదే యెహోవా వాక్కు
[9]ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో
మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి.
[10]వర్షమును హిమమును ఆకాశమునుండి వచ్చి
అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి
విత్తువానికి విత్తనమును భుజించువానికి ఆహారమును కలుగుటకై
అది చిగిర్చి వర్ధిల్లునట్లు చేయునో ఆలాగే నా నోటనుండి వచ్చువచనమును ఉండును
[11]నిష్ఫలముగా నాయొద్దకు మరలక
అది నాకు అనుకూలమైనదాని నెరవేర్చును
నేను పంపిన కార్యమును సఫలముచేయును.
[12]మీరు సంతోషముగా బయలువెళ్లుదురు
సమాధానము పొంది తోడుకొని పోబడుదురు
మీ యెదుట పర్వతములును మెట్టలును
సంగీతనాదము చేయును పొలములోని చెట్లన్నియు చప్పట్లు కొట్టును.
[13]ముండ్లచెట్లకు బదులుగా దేవదారువృక్షములు మొలుచును
దురదగొండిచెట్లకు బదులుగా గొంజివృక్షములు ఎదుగును
అది యెహోవాకు ఖ్యాతిగాను ఆయనకు కొట్టివేయబడని నిత్యమైన జ్ఞాపక సూచన గాను ఉండును.

**55:6 "యెహోవా మీకు దొరుకు కాలమునందు ఆయనను వెదకుడి"** "వెదకుడి" అనేది *Qal* ప్రార్థనార్థకము (BDB 205, KB 233) లో ఉంది. ఈ క్రియ తరచూ ఒక వ్యక్తిగతభావంతో దేవుని వెతకడానికి ఉపయోగింపబడింది (చూ. నిర్గ. 4:29; యెషయా 58:2; 65:10). ఈ వెదకుట అనేది ద్వితీ. 30:1-3,10 మరియు యిర్మియా 29:13-14; ఆమోసు 5:14-15 లలో బాగా చెప్పబడింది.

▣ **"దొరుకుకాలమందు"** దేవుడు దగ్గరకు తీసికొనకపోతే ఎవరును ఆయన దగ్గరకు రాలేరు (చూ. 45:22; యోహాను 6:44.65), అయితే ఆయన దగ్గరకు తీసుకొనునప్పుడు మానవాళి దానికి తగినట్లు స్పందించాలి. దేవుని ఎప్పుడూ తన సృష్టిని కాదనడు (చూ. కీర్త. 103:8-14), కాని పిలవడానికి తగిన కాలముంది. ఆ కాలము ఒకవేళ దాటిపోతే, మానవ హృదయకాఠిన్యముచేత దేవుని పిలుపును వినలేరు, దానికి తగినట్లు స్పందించనూ లేరు.

▣ **"ఆయన సమీపములో ఉండగా ఆయనను వేడుకొనుడి"** "వేడుకొనుడి" అనేది ఒక *Qal* ప్రార్థనార్థకము కూడా (BDB 894, KB 1128). ఈ పద్యభాగ వరుస పై భాగ వరసకు సమానముగా ఉంది. ఈ భాషాప్రక్రియ ఒక ఆరాధన వాతావరణ పరిస్థితిని తెలియజేస్తున్నది, రోమా 10:9-13 లేక యోహాను 1:12 వలెనే. మానవు మారుమనస్సు మరియు విశ్వాసాల చేత స్పంధించాలి (చూ. యిర్మియా 3:12-13; 4:1-4; యావేలు 2:12-13; ఆమోసు 5:4-7,14-15; మార్కు 1:15; యోహాను 3:16; అ.కా. 20:21). ఈ తగినవిధమైన నిబంధన స్పందన పా.ని మరియు అలాగే క్రొ.ని. పరంగా వాస్తవాలే. యెహోవా ప్రజల సహవాసాన్ని కోరుకొంటున్నాడు!

**55:7 "భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను"** పశ్చాత్తాపముతో కూడిన జీవనవిధానం కీలకమై ఉంది. 44:22 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ మొదటి రెండు వరుసల మధ్య ఉన్న సమాంతరత్వాన్ని గమనించండి. భక్తిహీనులు రెండు విధాలుగా చెప్పబడ్డారు.

1. జీవన విధానములోని కార్యాలు
2. తలంపులతో నిండిన జీవితము

రబ్బీలకు దీని గురించిన ఒక సహాయపడే ఆలోచన ఉంది. వారు ఆలోచనపూర్వకమైన జీవితము విత్తనాలు వేయడానికి సిద్ధంగా ఉన్న ఒక తోటలాంటిది అనేవారు. ఏదైతే మన కన్నులు మరియు చెవుల ద్వారా లోనికి పంపుతామో, అవి సిద్ధంగా ఉన్న నేలమీద పడుతాయి. అవి మనలో నాటుకపోవాలి అని అనుకొంటే అవి మన స్వభావంగా మారుతాయి. పాపము మొదట ఆలోచనలోనుండి పుటుతుంది, కాలము వచ్చినప్పుడు అది మన చేతులు/కాళ్ళు/నోటిలోనికి వస్తాయి! కాబట్టి మొదట నీ ఆలోచనలను కాపాడుకో!

7వ. వచనములోని మొదటి మూడు క్రియావాచకాలు జస్సీవులుగా ఉన్నాయి.

1. విడచుట - *Qal* అసంపూర్ణ క్రియ (BDB 736, KB 806), ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
2. తిరుగుట - *Qal* జస్సీవు (BDB 996, KB 1427, cf. 31:6; 44:22)
3. జాలిపడును - *Piel* అసంపూర్ణ క్రియ (BDB 933, KB 1216) ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది, 49:10,13; 54:8.

▣ **"ఆయన బహుగా క్షమించును"** ఆహా! ఈ అధ్యాయం నాకెంతో ప్రియమైనది! ఆత్మీయదాహంతో ఉన్న ప్రజలకు ఇది ఒక అద్భుతమైన ఆహ్వానము, వారు ప్రేమగల, క్షమించే, సృష్టికర్తయైన దేవుని చేత ఎంతగానో వెతకబడుతున్నారు!

బలమైన క్రియలను గమనించండి.

1. "ఆయన బహుగా" - *Hiphil* అసంపూర్ణ క్రియ
2. క్షమించును - *Qal* భావరూపక నిర్మాణము

ఎవరైతే దేవుని ప్రేమ మరియు క్షమాపణను అనుభవించారో వారి దగ్గర భయముతో, తారుమారుగా, బాధింపబడు, నిరుత్సాహ పాపముతో నిండి ఉన్న లోకానికి ఇవ్వడానికి ఒక బలమైన, అద్భుతమైన సందేశము ఉంది!

▣ **"ఆయన వారి యందు జాలిపడును. . . ఆయన బహుగా క్షమించును"** దేవుడు క్షమించి, మరచిపోతాడు (చూ. కీర్త. 103:12; యెషయా 1:18; 38:17; 43:25; 44:22; మీకా 7:19). దేవుని యొక్క ప్రేమ మరియు క్షమాపణను గురించిన ఎంత అద్భుతమైన సత్యము (చూ. హెబ్రీ. 9:14; 1 యోహాను 1:7). తన పోలికచొప్పున చేయబడి పతనమైన సృష్టిని పునరుద్ధరించాడిని, క్షమించడానికి, అంగీకరించడానికి యెహోవా ఇష్టపడుతున్నాడు, సిద్ధంగా ఉన్నాడు!

**55:8-11** ఈ వచనాలకన్నిటికి ఒకే సిద్ధాంతము ఉంది, యెహోవా యొక్క విమోచన ఉద్దేశాలు! 8వ. వచనము యొక్క సమాంతర వరుసలు ఆయన కృపాకనికరము యొక్క లక్షణము యొక్క ప్రత్యేకతను గురించి మట్లాడుతున్నాయి. మానవులు మరణింపవలసిన వారు కాని ఆయన జీవము, సమాధానము మరియు తన వ్యక్తిగత సన్నిధిని అనుగ్రహించాడు! ఆయన పూర్తిగా మానవులకు భిన్నమైన వాడు అయితే ఆయన మానవులను ప్రేమిస్తున్నాడు. ఆయన వారిని సహవాసము చేయడానికి (చూ. ఆది. 3:8; లేవీ. 26:12) వీలుగా తనవలె సృష్టించుకొన్నాడు (చూ. ఆది. 1:26-2). ఆయన మనలను విడువడు! ఆయన కృపలో మరియు క్రీస్తులో మనలను వెంబడిస్తున్నాడు!

**55:11 "నా వచనము. . .నిష్ఫలముగా నాయొద్దకు మరలక"** దేవుడు సార్వభౌముడు (చూ. 40:8). పా.ని. లో దేవుని వాక్యము శక్తిగలదై ఉండినది (చూ. ఆదికాండము 1). ఈ అధ్యాయంలో ఆయన శక్తిగల, ఉద్దేశ్యపూరిత వచనాలు కృప, క్షమాపణ మరియు సహవాసము కొరకు చెప్పబడ్డాయి (చూ. 14:24; 25:1; 45:23; 46:10; 59:21; మత్తయి 24:35)!

## ప్రత్యేక అంశము: క్రైస్తవుని అభయము SPECIAL TOPIC: CHRISTIAN ASSURANCE

### ప్రత్యేక అంశము :క్రైస్తవుని అభయము

అభయము (1) ఒక బైబిలు సంబంధిత సత్యము, (2) ఒక విశ్వాసి యొక్క విశ్వాస అనుభవము, (3) జీవన శైలి నిరూపణగా ఉంది.

A. అభయమునకు బైబిలు సంబంధిత ఆధారాలు ఇవి
   1. తండ్రియైన దేవుని స్వభావ లక్షణాలు మరియు ఉద్దేశ్యము
      a. నిర్గమకాండము 34:6-7 (ప్రత్యేక అంశము: ఇశ్రాయేలీయుల దేవుని యొక్క లక్షణాలు చూడుము)
      b. నెహెమ్యా 9:17
      c. యోహాను 3:16; 10:28-29 (ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నిత్య విమోచన ప్రణాళిక చూడుము)
      d. రోమీయులకు 8:38-39
      e. ఎఫెసీయులకు 1:3-14; 2:5,8-9
      f. ఫిలిప్పీయులకు 1:6
      g. 2 తిమోతి 1:12
      h. 1 పేతురు 1:3-5
   2. కుమారుడైన దేవుని కార్యము
      a. తన యాజకత్వ ప్రార్థన, యోహాను 17:9-24, ప్రత్యేకించి 12వ. వచనము; హెబ్రీయులకు 7-9
      b. తన ప్రత్యామ్నాయ బలియర్పణ (చూ. యెషయా 52:13-53:12)
         1) మార్కు 10:45
         2) 2 కొరింథీ. 5:21
         3) 1 యోహాను 2:2; 4:9-10
      c. తన నిరంతర మధ్యవర్తిత్వము
         1) రోమీయులకు 8:34
         2) హెబ్రీయులకు 7:25
         3) 1 యోహాను 2:1

3. ఆత్మయైన దేవుని సమర్థకము

    a. తన పిలుపు, యోహాను 6:44,65

    b. తన ముద్ర

        1) 2 కొరింథీయులకు 1:22; 5:5

        2) ఎఫెసీయులకు 1:13-14; 4:30

    c. తన వ్యక్తిగత అభయము

        1) రోమీయులకు 8:16-17

        2) 1 యోహాను 5:7-13

B. అవసరమైన విశ్వాసి యొక్క నిబంధన స్పందన ఇలా ఉంది (ప్రత్యేక అంశము: నిబంధన చూడుము)

1. ప్రారంభ మరియు కొనసాగిస్తున్న పశ్చాత్తాపము మరియు విశ్వాసము (ప్రత్యేక అంశము: "స్వీకరించుట," "విశ్వసించుట," "ఒప్పుకొనుట/చెప్పుట," మరియు "పిలుచుట" అంటే అర్థమేమిటి? చూడుము)

    a. మార్కు 1:15

    b. యోహాను 1:12

    c. అపోస్తులుల కార్యాలు 3:16; 20:21

    d. రోమీయులకు 10:9-13

2. రక్షణ యొక్క గురి క్రీస్తుసారూప్యతను పొందడమే అని గుర్తుంచుకోవడం

    a. రోమీయులకు 8:28-29

    b. 2 కొరింథీయులకు 3:18

    c. గలతీయులకు 4:19

    d. ఎఫెసీయులకు 1:4; 2:10; 4:13

    e. 1 థెస్సలోనీకయులకు

    f. 2 థెస్సలోనీకయులకు 3:13; 4:3; 5:23

    g. తీతు 2:14

    h. 1 పేతురు 1:15

3. అభయము జీవనశైలిని బట్టి నిర్ధారణ అవుతుందని గుర్తుంచుకోవడం

    a. యాకోబు

    b. 1 యోహాను

4. అభయము క్రియాశీలక విశ్వాసము మరియు ఓర్పులను బట్టి నిర్ధారణ అవుతుందని గుర్తుంచుకోవడం (ప్రత్యేక అంవము: ఓర్పు చూడుము)

    a. మార్కు 13:13

    b. 1 కొరింథీయులకు 15:2

    c. హెబ్రీయులకు 3:14; 4:14

    d. 2 పేతురు 1:10

    e. యూదా 1:20-21

Copyright © 2014 Bible Lessons International

**55:12-13** ఈ పా.ని. సందర్భములో వ్యవసాయ అభివృద్ధి దేవుని యొక్క ప్రత్యక్షత మరియు ఆశీర్వాదాలకు చిహ్నముగా ది (అది., 1-2 వచనాలు). సృష్టి తరచూ దేవుని ప్రత్యక్షతను చూచి ఆనందిచువలె మానవీకరణ చేయబడింది. ఏదోన తోటలోని ఆహ్లాకరమైన సహవాసము మళ్ళీ వెనుకకు తీసికొని రాబడంది!

ఇది ఎవరి పరిపాలన క్రింద పునరుద్ధరింపబడింది, జెరూబబేలు, యెహోషువా, ఎజ్రా, నెహెమ్య ఎవరి క్రింద? అని ఒక వ్యాఖ్యానకుడు అడగవచ్చు. సమాధానము స్పష్టము, ఎవరి క్రింద కాదు! కాబ్టి, దీనిని ఒక అంత్యాకాల పరిస్థితి వలె పరిగణింపవలసి ఉంది.

# యెషయా 56

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దేవుని విధేయించుట వలన ప్రతిఫలాలు | అన్యులకు రక్షణ | సబ్బాతును అనుసరించువారికి ఆశీర్వాదము | అన్యులందరిని దేవుని ప్రజలు కలుపుకొనుట | పరదేశీయులకు వాగ్దానాలు |
| 56:1-5 | 56:1-2 | 56:1 | 56:1-2 | 56:1-7 |
| (1-5) | (1-2) | (1) | (1-2) | (1-7) |
| | | 56:2 | | |
| | | (2) | | |
| | | | 56:3a | |
| | 56:3-5 | 56:3-5 | 56:3b-5 | |
| | (3-5) | (3-5) | | |
| 56:6-8 | 56:6-8 | 56:6-8 | 56:6-7 | |
| (6-8) | (6-8) | (6-8) | (6-7) | |
| | | | 56:8 | 56:8-9 |
| | | | | (8-9) |
| | ఇశ్రాయేలు బాధ్యతారాహిత్య నాయకులు | మోసకారి నాయకులు | ఇశ్రాయేలు నాయకులు ఖండింపబడుట | |
| 56:9-12 | 56:9-12 | 56:9-12 | 56:9-12 | దేశనాయకుల యొక్క అసమర్థత |
| (9-12) | (9-12) | (9-12) | (9-12) | |
| | | | | 56:10-57:2 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

మెసొపొటేమియా బహిష్కరణ (40-55) నుండి పాలస్తీనా లోని నిబంధన అవిశ్వాస ప్రజల వైపుకు యెషయా యొక్క సందేశము మార్చబడింది (56-66 అధ్యాయాలు).

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 56:1-6**

**1యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**నా రక్షణ వచ్చుటకు సిద్ధముగా ఉన్నది**
**నా నీతి వెల్లడియగుటకు సిద్ధముగా ఉన్నది.**
**న్యాయవిధిని అనుసరించుడి**
**నీతిని అనుసరించి నడుచుకొనుడి.**
**2నేను నియమించిన విశ్రాంతిదినమును అపవిత్రపరచకుండ**
**దానిని అనుసరించుచు ఏ కీడు చేయకుండ తన చేతిని బిగబట్టువాడు ధన్యుడు**
**ఆ ప్రకారము చేసి దాని రూఢిగా గైకొను నరుడు ధన్యుడు.**
**3యెహోవాను హత్తుకొను అన్యుడు**
**నిశ్చయముగా యెహోవా తన జనులలోనుండి నన్ను వెలివేయునని అనుకొనవద్దు.**
**షండుడునేను ఎండిన చెట్టని అనుకొనవద్దు.**
**4నేను నియమించిన విశ్రాంతిదినములను ఆచరించుచు**
**నాకిష్టమైన వాటిని కోరుకొనుచు**
**నా నిబంధన నాధారము చేసికొనుచున్న షండులను గూర్చి**
**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**5నా యింటను నా ప్రాకారములలోను ఒక భాగమును వారికిచ్చెదను**
**కొడుకులు కూతుళ్లు అని యనిపించుకొనుటకంటె శ్రేష్ఠమైన పేరు వారికి పెట్టుచున్నాను**
**కొట్టివేయబడని నిత్యమైన పేరు వారికి పెట్టుచున్నాను**

**56:1** ఈ అధ్యాయం తగినవిధమైన విశ్వాస జీవితనకు సంబంధఇంచిన రెండు ఆజ్ఞలతో ప్రారంభమవుతున్నది (చూ. 55:7).

1. న్యాయవిధిని అనుసరించుడి - *Qal* ప్రార్ధనార్ధకము (BDB 1036, KB 1581, చూ. 1:17); "న్యాయము," కొరకు 42:1 లోని ప్రత్యేక అంశము చూడుము.
2. నీతిని అనుసరించుడి - *Qal* ప్రార్ధనార్ధకము (BDB 793, KB 889); "నీతి" కొరకు 48:1 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ విశ్వాస జీవితము కొరకు కారణము

1. రాబోతున్న నా రక్షణ - *Qal* భావరూపక నిర్మాణము (BDB 97, KB 112, చూ. 46:13; 51:5; కీర్త. 85:9)
2. నా నీతి బయలుపరచబడడానికి - *Niphal* భావరూపక నిర్మాణము (BDB 162, KB 191, మొదటి రెండు ఉదాహరణలు #1 లాగే ఉండడాన్ని గమనించండి)

విశ్వాసులు ఈ దినమే ప్రభువు వస్తున్న భావంతో ప్రతిరోజును జీవించాలి! ఇలాంటి ప్రవర్తన మరియు జీవనశైలి మనలను దేవునికి దగ్గరగా ఉంచుతుంది (చూ. కీర్త. 85:9).

**56:2** మొదటి రెండు వరుసలు సమాంతరముగా ఉండడాన్ని గమనించండి. అలాగే దేవుని ఆజ్ఞలను విధేయించి/అనుసరించువాడు "ధన్యుడు" అనే విషయాన్ని కూడా గమనించండి (చూ. కీర్త.112:1; 119:1-2,22,168; 128:1).

▣ రెండవ రెండు వరుసలు "ధన్యుడు" ఏమి చేయబోతున్నాడో వాటిని గురించి రెండు ప్రత్యేక విషయాలను తెలుపుతున్నాయి.

1. విశ్రాంతి దినమును అపవిత్రపరచడు (చూ. నిర్గ. 20:8-11)
2. ఏ కీడు చేయడు (సంగ్రహవాక్యము)

"అనుసరించుట" (BDB 1036, KB 1581) అనే పదము ఈ అధ్యాయంలో నాలుగు పర్యాయాలు వచ్చింది (2 [రెండుసార్లు], 4, 6 వచనాలు). యెహోవాతో వ్యక్తిగత సంబంధాలకు జీవనశైలి విశ్వాసము మరియు విధేయత కీలకమైన అంశాలు.

**56:3** ఈ వచనము సహజంగా ఇశ్రాయేలు దేవునితో ఎవరైతే చేర్చబడుతారో వారు జతచేయబడుతారు అనే హామీని ఇస్తున్నది.

1. ఇశ్రాయేలీయులు కాని ఆరాధకులు (చూ. 4-5 వచనాలు)
2. శారీరికంగా రుగ్మత ఉన్న షండుడు (చూ. 6-8, ద్వితీ. 23:1-8)

రెండుసార్లు చెప్పబడిన "చెప్పెను" అనే పదము (పరదేశీయుడు, నపుంసకుడు) ఒక *Qal* అసంపూర్ణక్రియగా ఉంది (BDB 55, KB 65), ఇది జస్సీవు భావంతో ఉపయోగింపబడింది.

▣ **"షండుడు"** ఇది ఈ కింది వ్యక్తులను సూచిస్తున్నది

1. పాడైపోయిన వృషణములు
2. విత్తులు కట్టిన వ్యక్తి

అ.కా. 8వ. అధ్యాయంలోని ఇతియోఫియా నపుంసకుని వృత్తాంతము శ్రమనొందే సేవకుడు, యేసుక్రీస్తు నందు విశ్వాసము ద్వారా ఆయన ప్రజలలోనికి పూర్తిగా అంగీకరింపబడినాడు, ఇది ఇలాంట రకమైన వ్యక్తుల చేరికకు ఇది గొప్ప ఉదాహరణ.

▣ **"వెలివేయునని"** ఇది హెచ్చించి చెప్పడానికి ఒకే మూలపదము నుండి వచ్చిన *Hiphil* భావరూపక సంపూర్ణము మరియు ఒక *Hiphil* అసంపూర్ణ క్రియగా ఉంది (BDB 95, KB 110). ఏదిఏమైనా, గొప్ప ఉద్ఘాటన ఏమిటంటే ఈ వాఖ్య సత్యము కాదు!

**56:5** నపుంసకులకు సహజంగా పిల్లలు పుట్టరు కాబట్టి యెహోవా విశ్వాసలులైన నపుంసకులకు తన ఇంట నందు జ్ఞాపకముగా ఉంచుకొంటాడు. వారికి ఆయన "నిత్యమైన పేరు" పెట్టుతాడు (అది. వంశాలకు హెబ్రీ జాతీయపదం).

▣

**NASB, REB** **"జ్ఞాపకార్థముగా"**
**NRSV, LXX,**
**Peshitta** **"ఒక స్థలము"**
**NJB, JPSOA** **"జ్ఞాపిక"**

దీని హెబ్రీ పదము యొక్క అసలు అర్థము "హస్తము" (BDB 388, #4) కాని జ్ఞాపిక కొరకు ఒక భాషీయముగా ఉపయోగింపబడింది (చూ. 1 సమూ. 15:12; 2 సమూ. 18:18).

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 56:6-8**

**6 విశ్రాంతిదినమును అపవిత్రపరచకుండ ఆచరించుచు**
**నా నిబంధనను ఆధారము చేసికొనుచు**
**యెహోవాకు దాసులై యెహోవా నామమును ప్రేమించుచు**
**ఆయనకు పరిచర్య చేయవలెనని**
**ఆయన పక్షమున చేరు అన్యులను నా పరిశుద్ధ పర్వతమునకు తోడుకొని వచ్చెదను**
**7 నా ప్రార్థన మందిరములో వారిని ఆనందింపజేసెదను**
**నా బలిపీఠముమీద వారర్పించు**
**దహనబలులును బలులును నాకు అంగీకారములగును**
**నా మందిరము సమస్తజనులకు ప్రార్థనమందిరమన బడును.**
**8 ఇశ్రాయేలీయులలో వెలివేయబడినవారిని సమకూర్చు ప్రభువగు యెహోవా వాక్కు ఇదే**
**నేను సమకూర్చిన ఇశ్రాయేలు వారికిపైగా ఇతరులను కూర్చెదను.**

**56:6** పరదేశీ విశ్వాసులు ఎలా సూచించబడ్డారో గమనించండి.

1. తమంతట తాము యెహోవాతో కలియుదురు - *Niphal* అసమాపక క్రియ (BDB 530, KB 522)
2. ఆయనకు పరిచర్య చేయుదులు - *Piel* భావరూపక నిర్మాణము (BDB 1058, KB 1661)
3. యెహోవా యొక్క నామమును ప్రేమింతురు - *Qal* భావరూపక నిర్మాణము (BDB 12, KB 17)
4. ఆయనకు దాసులుగా ఉందురు - *Qal* భావరూపక నిర్మాణము (BDB 224, KB 243)
5. విశ్రాంతి దినమును అపవిత్రపరచకుండా ఉంచుట - *Qal* అసమాపక క్రియ (BDB 1036, KB 1581, చూ. 2,4 వచనాలు) మరియు ఒక *Piel* భావరూపక నిర్మాణము (BDB 320, KB 319)

6. నా నిబంధనను ఆధారము చేసికొందురు - *Hiphil* అసమాపక క్రియ (BDB 304, KB 302)

యెహోవా యొక్క నిజమైన అనుచరులు వారి జీవనశైలి విశ్వాసమును బట్టి తెలియుదురు (చూ. మత్తయి 5-7, ప్రత్యేకించి 7:15-23,24-27).

**56:7-8** 6వ. వచనము పరదేశీయ విశ్వాసుల కార్యాలను గురించి చెప్పగా, 7-8 వచనాలు విశ్వసనీయుడైన దేవుని వారి కొరకు ఏమి చేయబడోతున్నాడో తెలుపుతున్నాయి.

1. నా ప్రార్ధనామందిరమునకు వారిని తీసికొని వచ్చెదను (అది., దేవాలయము)
2. నా ప్రార్థానామందిరములో నేను వారిని ఆనందింపజేసెదను
3. నా బలిపీఠము మీద వారర్పించు దహనబలులను అంగీకరించెదను
4. వారిని మరియు సమస్త జనములను సమకూర్చెదను

**56:7 "నా మందిరము సమస్తజనులకు ప్రార్ధనమందిరమనబడును"** ఇది సొలోమోను దేవాలయమునకు చెప్పబడిన ఉద్దేశ్యము (చూ. 1 రాజులు 8:41-43). యేసు ఈ వచనాన్ని మత్తయి 21:13; మార్కు 11:17; లూకా 19:46 లలో ఆయన దేవాలయములో జంతువుల విక్రయదారులను మరియు డబ్బులను మార్చుకొనే వారిని తరిమికొట్టిన సందర్భములో ఉపయోగించాడు.

**56:8**

| | |
|---|---|
| **NASB** | **"అయినప్పటికి వారికి పైగా *ఇతరులను* సమకూర్చెదను"** |
| **NKJV** | **"అయినప్పటికి వారికి తోడుగా *ఇతరులను* నేను సమకూర్చెదను"** |
| **NRSV, Peshitta** | **"వారికి ఇతరులను నేను సమకూర్చెదను"** |
| **TEV** | **"ఇంకా ఇతర జనులను తీసికొని వచ్చి వారితో కలుపుతానని వాగ్ధానము చేసెను"** |
| **NJB** | **"నేను సమకూర్చవలసిన ఇతరులు ఉన్నారు"** |

ఇక్కడ రెండు శక్యతలు ఉన్నాయి.

1. యెహోవా బహిష్కరణలో ఉన్న మరికొంతమంది అబ్రహాము సంతానమును సమకూర్చబోతున్నాడు (JPSOA)
2. యెహోవా ఇతర జాతులను సమకూర్చబోతున్నాడు (అది., పరదేశీయులు, సపుంసకులు)

ఈ వాక్యమును యేసు ఉపయోగించడాన్ని బట్టి (చూ. మార్కు 11:17 LXX ను అనుసరిస్తున్నది) దీన్ని విస్తరణ యొక్క అవకాశాన్ని తెలియజేస్తున్నది.

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 56:9-12**

**9 పొలములోని సమస్త జంతువులారా,**
**అడవిలోని సమస్త మృగములారా,**
**భక్షించుటకు రండి.**
**10 వారి కాపరులు గ్రుడ్డివారు వారందరు తెలివిలేనివారు**
**వారందరు మూగకుక్కలు మొరుగలేరు**
**కలవరించుచు పండుకొనువారు నిద్రాసక్తులు.**

**11కుక్కలు తిండికి ఆతురపడును,**

**ఎంత తినినను వాటికి తృప్తిలేదు.**

**ఈ కాపరులు అట్టివారే వారు దేనిని వివేచింపజాలరు**

**వారందరు తమకిష్టమైన మార్గమున పోవుదురు**

**ఒకడు తప్పకుండ అందరు స్వప్రయోజనమే విచా రించుకొందురు.**

**12వారిట్లందురునేను ద్రాక్షారసము తెప్పించెదను**

**మనము మద్యము నిండారులగునట్లు త్రాగుదము**

**రండి నేడు జరిగినట్టు రేపు మరి లక్షణముగా జరుగును.**

**56:9** ఇది దైవ రాత్రిభోజనమునకు (చూ. 12వ. వచనము; 55:1-2) ఆహ్వానము యొక్క హాస్యానుకృతి కాని ఇక్కడ న్యాయతీర్పు (10-12 వచనాలు) సందర్భములో ఇది ఒక ఆజ్ఞగా ఉంది ("రమ్ము" - *Qal* భావరూపక నిర్మాణము). ఇది న్యాయతీర్పు యొక్క విందు!

ఇక్కడ 9-12 వచనాలకు సంబంధించి ఒక విశ్లేషణాత్మక ప్రశ్న ఉంది, ఇది ఎప్పుడు జరుగుతుంది.

1. బహిష్కరణకు ముందు
2. బహిష్కరణ
3. బహిష్కరణ తరువాత

సమస్య ఏమిటంటే, ఇశ్రాయేలు యొక్క చరిత్రలో ఏ సమయాన్ని ఈ వచనాలు సూచిస్తున్నాయి? బహుశా ఇది ప్రతి కాలములోని కొంతమందికి సంబంధించినది కావచ్చు. ఎప్పుడూ అవిశ్వాస నాయకులు మరియు ప్రజలు ఉండనే ఉంటారు.

**56:10-12** ఈ వచనాలు 1-8 వచనాలు యొక్క ఇతరజాతులు విశ్వాసులకు పూర్తిగా విరోదంగా ఉన్నాయి. ఇవి ఇశ్రాయేలు యొక్క ఆత్మసంబంధ స్థితిని తెలియజేస్తున్నాయి (ఎక్కువుగా వారి నాయకులు).

1. వారి కాపరులు గ్రుడ్డివారు
2. వారందరూ తెలివిలేని వారు
3. వారందరూ మూగ కుక్కలు
4. కలలు/కలవరింతలు (అరబికు మూలపదము నుండి లేక "ఎగశ్వాస" [KB 243], 10c వచనములోని "కుక్కలు" ను సూచిస్తున్నది
5. నిద్రాసక్తులు
6. స్వార్థపరులు
7. ఎన్నటికి తృప్తినొందరు
8. వివేచింపజాని కాపరులు
9. తమకిష్టమైన మార్గమున పోవుదురు
10. అందరూ స్వప్రయోజనమును విచారించుకొందురు

అయ్యో! నిబంధన ప్రజలను గురించి ఎంత ఘోరమైన వివరణ. వారి నాయకులు మోసగాళ్ళు, సామెత నిజమైంది, నాయకుని బట్టే ప్రజలు కూడా ఉంటారు! దేవుని యొక్క బయలుపాటు, దేవాలయము మరియు దైవ నాయకులకు తేడా లేదు. వారి ఫలము స్పష్టము (అది., స్వీయము)!

**56:10 “వారి కాపరులు గ్రుడ్డివారు”** MT పండితులు హెబ్రీ వాక్యభాగంలో ఒక సమస్య ఉన్నట్లు కనుగొన్నారు. ఇది ఒక *Qal* సంపూర్ణముగా (BDB 859, KB 1044) చదవబడింది, కాని వారు ఒక *Qal* అసమాపక క్రియను ప్రతిపాదించారు. వీటిలో ఏది కాని వాక్యము యొక్క భావాన్ని మార్చలేదు.

**56:12 “రండి”** ఈ ప్రార్ధనార్ధకము (*Qal*, BDB 87, KB 102) 9c వచనములో ఉన్న దానికి సరిపోతున్నది! మానవులు వచ్చి త్రాగి దేవుని మరిచిపోతారు (12b వచనము), కాబట్టి ఇప్పుడు జంతువులు తన నిబంధన ప్రజలను మ్రింగివేయడానికి దేవుడు ఆహ్వానిస్తున్నాడు (చూ. 18:6; యిర్మీయా 7:33; 12:9; 15:3; 34:20).

# యెషయా 57

ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దుష్టనాయకుల గద్దింపబడుట | ఇశ్రాయేలు యొక్క నిరర్ధక విగ్రహారాధన | విగ్రహారాధనకు విరోధంగా | ఇశ్రాయేలు యొక్క విగ్రహారాధన ఖండింపబట | దేశనాయకుల యొక్క అసమర్ధత |
| | | | | (56:10-57:2) |
| 57:1-10 | 57:1-2 | 57:1-12 | 57:1-2 | (57:10-57:2) |
| (1-10) | (1-2) | (1-12) | (1-12) | |
| | | | | విగ్రహారాధనకు విరోధంగా |
| | 57:3-6 | | 57:3-10 | 57:3-13 |
| | (3-6) | | (3-10) | (3-13) |
| | 57:7-10 | | | |
| | (7-10) | | | |
| 57:11-13 | 57:11-13 | | 57:11-13 | |
| (11-13) | (11-13) | | (11-13) | |
| | వెనుకంజవేసిన వానికి స్వస్థత | | సహాయము మరియు స్వస్థత కొరకు దేవుని వాగ్ధానము | బలహీనులకు రక్షణ |
| 57:14-21 | 57:14 | | 57:14 | 57:14-16 |
| (14-21) | (14) | | (14) | (14-16) |
| | 57:15-18 | | 57:15-17 | |
| | (15-18) | | (15-17) | |
| | | | | 57:17 |
| | | | | (17) |
| | | | 57:18-21 | 57:18-21 |
| | | | (18-21) | (18-21) |
| | 57:19-20 | | | |
| | (19-20) | | | |
| | 57:21 | | | |
| | (21) | | | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని  అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చి చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. స్పష్టంగా 56వ. అధ్యాయం నుండి ఇశ్రాయేలు యొక్క పాపము యొక్క సందర్భం కొనసాగుతున్నది.

B. ఇది పా.ని. యొక్క "రెండు మార్గాలు" యొక్క ఎన్నికను వివరిస్తున్నది; ఒకటి జీవము మరియు సమాధానం మరియు రెండవది స్వార్ధం, పాపము మరియు నాశనం (చూ. ద్వితీ. 30:15,19).

C. Leupold ఒక ఆసక్తికరమైన మాట చెప్పాడు (పే. 271); 56 వ. అధ్యాయం అవిశ్వాస నాయకులతో ముగించబడగా, 57వ. అధ్యాయం అవిశ్వాస ప్రజలతో వ్యవహరిస్తున్నది.

D. ఈ విగ్రహారాధన వాతావరణ పరిస్థితి మెసొపొటేమియాది కాదు కాని కనానీయుల సాఫల్య సాంప్రదాయక ఆచారాలది (అది., *Ba'al, Asherah, Molech*). ఇది మనెష్షే రాజు పరిపాలనలో శిఖరాగ్రం చేరుకొంది.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 57:1-10**

**1నీతిమంతులు నశించుట చూచి యెవరును దానిని మనస్సున పెట్టరు**
**భక్తులైనవారు తీసికొనిపోబడుచున్నారు కీడు చూడకుండ**
**నీతిమంతులు కొనిపోబడుచున్నారని యెవనికిని తోచదు.**

**2వారు విశ్రాంతిలో ప్రవేశించుచున్నారు**
**తమకు సూటిగానున్న మార్గమున నడచువారు**
**తమ పడకలమీద పరుండి విశ్రమించుచున్నారు.**
**3మంత్రప్రయోగపు కొడుకులారా,**
**వ్యభిచార  సంతానమా, వేశ్యాసంతానమా, మీరక్కడికి రండి.**
**4మీరెవని ఎగతాళి చేయుచున్నారు?**
**ఎవని చూచి నోరు తెరచి నాలుక చాచుచున్నారు?**
**మీరు తిరుగుబాటు చేయువారును అబద్ధికులును కారా?**
**5మస్తచావృక్షములను చూచి పచ్చని ప్రతిచెట్టు క్రిందను కామము రేపుకొనువారలారా,**
**లోయలలో రాతిసందులక్రింద పిల్లలను చంపువార లారా,**
**6నీ భాగ్యము లోయలోని రాళ్లలోనే యున్నది**
**అవియే నీకు భాగ్యము,**
**వాటికే పానీయార్పణము చేయుచున్నావు**
**వాటికే నైవేద్యము నర్పించుచున్నావు.**
**ఇవన్నియు జరుగగా నేను ఊరకుండదగునా?**
**7ఉన్నతమైన మహాపర్వతముమీద నీ పరుపు వేసి కొంటివి**
**బలి అర్పించుటకు అక్కడికే యెక్కితివి**
**తలుపువెనుకను ద్వారబంధము వెనుకను  నీ జ్ఞాపకచిహ్నము ఉంచితివి**
**8నాకు మరుగై బట్టలు తీసి మంచమెక్కితివి**
**నీ పరుపు వెడల్పుచేసికొని నీ పక్షముగా వారితో నిబంధన చేసితివి**
**నీవు వారి మంచము కనబడిన చోట దాని ప్రేమిం చితివి.**
**9నీవు తైలము తీసికొని రాజునొద్దకు పోతివి**
**పరిమళ ద్రవ్యములను విస్తారముగా తీసికొని**
**నీ రాయబారులను దూరమునకు పంపితివి**
**పాతాళమంత లోతుగా నీవు లొంగితివి**
**10నీ దూరప్రయాణముచేత నీవు ప్రయాసపడినను అది అసాధ్యమని నీవనుకొనలేదు**
**నీవు బలము తెచ్చుకొంటిని గనుక నీవు సొమ్మసిల్లలేదు.**

**57:1** నీతిమంతులు హింసింపబడి, చంపబడునప్పుడు దుష్టుడు విజయఢంకా మ్రోగిస్తాడు, మరియు ఎవరును దాని గురించి పెట్టించుకొనరు!

1. ఎవరును దానిని మనస్సున పెట్టరు
2. ఎవనికిని అది తోచదు

▣ **"కీడుచూడకుండా కొనిపోబడుచున్నారు"** దుష్టులు స్వార్థము మరియు పాపమును వెంబడిస్తుండగా, నీతిమంతులు ఘోరమైన పతన స్థితినుండి విడపించబడుతున్నారు (చూ. ఆదికాండము 3; 6:5,11-12).

**57:2** ఈ వచనము నీతిమంతుని యొక్క ఆత్మ స్థితిని తెలియజేస్తున్నది.

1. విశ్రాంతిలో ప్రవేశించుచున్నారు (1వ. వచనమును బట్టి ఇది మానసికము)
2. పడకల మీద పరుండి విశ్రమించుచున్నారు (BDB 1012). నీతిమంతుల కొరకు ఇక్కడ ఉపయోగించిన పదము మీద ఇక్కడ ఒక పదవిన్యాసము ఉంది, కాని 7-8 వచనాలలో దుష్టుల కొరకు ఉంది.
   a. నిదురించుటకు పరుపు
   b. లైంగిక వాంఛ తీర్చుకొనుటకు పరుపు
   c. సమాధి
3. యధార్థత యందు జీవించుట (అది., జీవనశైలి విశ్వాసము)

**57:3-4** ఈ వచనాలు 1వ. వచనములో చెప్పబడిన దుష్టులను గురించి తెలియజేస్తున్నాయి. వారు ఇలా సూచించబడ్డారు

1. మంత్రప్రయోగపు కొడుకులు (BDB 778 II)
2. వ్యభిచార సంతానము (BDB 610)
3. వేశ్యసంతానము (BDB 275)

యెహోవా వారిని తీర్పు కొరకు తన దగ్గరకు రమ్మని పిలుస్తున్నాడు (*Qal* ప్రార్థనార్థకము, BDB 897, KB 1132)

4. దుష్టసంతానము (BDB 833)
   a. మీరెవని ఎగతాళి చేయుచున్నారు
   b. ఎవని చూచి నోరు తెరచియున్నారు
   c. ఎవని చూని నాలుక చాచుచున్నారు (ఇవి నీతిమంతుల మీద వారి దోషారోపణములను తెలియజేస్తున్నాయి)
5. తిరుగుబాటు చేయువారి సంతానము (BDB 1055)

**57:5-6** విగ్రహారాధన ఇలా చెప్పబడింది

1. మస్తచావృక్షములను చూచి పచ్చని ప్రతిచెట్టు క్రిందను కామము రేపుకొందురు (*Niphal* అసమాపక క్రియ, BDB 328, KB 328, ఇది *Ba'al* మరియు *Asherah* సాఫల్య ఆరాధనను సూచిస్తున్నాయి, చూ. యిర్మియా. 2:23-27)
2. చిన్నపిల్లలను చంపుదురు (*Qal* అసమాపక క్రియ, BDB 1006, KB 1458, ఇది *Molech* ఆరాధనను సూచిస్తున్నది).
3. వాటికే పానీయర్పణము చేయుచున్నావు (*Qal* సంపూర్ణ క్రియ, BB 1049, KB 1629)
4. వాటకే నైవేద్యమునర్పించుచున్నావు (*Hiphil* సంపూర్ణము, BDB 748, KB 828)

**ప్రత్యేక అంశము: తూర్పుసమీపప్రాంతాలలోని పురాతన భూమిపూజలు SPECIAL TOPIC: FERTILITY WORSHIP OF THE ANCIENT NEAR EAST**

**ప్రత్యేక అంశము: తూర్పుసమీపప్రాంతాలలోని పురాతన భూమిపూజలు**

I. వీటికిగల కారణాలు

A. పురాతన మానవులు ఒక వేటగాడు-కూర్చేవాడు వలె ప్రారంభమయ్యారు, అయితే దేశసంచార జీవితం స్థిరనివాసంగా మారింది, పంటలు మరియు పశుమందల అవసరాలు పెరిగాయి.

B. పురాతన తూర్పు సమీప వాసులు ప్రకృతి బలాల దెబ్బలకు గురి అయ్యేవారు. ప్రధాన మంచినీటి పరిసర ప్రాంతాలలో నాగరికత అభివృద్ధి అయిన తరువాత వారు ప్రకృతి ఋతువు మీద ఆధారపడ్డాడు.

C. ప్రకృతి యొక్క బలాలు దేవుళ్ళుగా మారారు, వాటిని సంతృప్తి పరచి, ఆధీనపరుకోవలసిన అవసరత ఏర్పడింది.

II. ఎక్కడ మరియు ఎందుకు

A. భూపూజ మతాలు ఈ క్రింది ప్రాంతాలలో అభివృద్ధి చెందాయి

1. ఐగుప్తు (నైలు)
2. మెసొపొటేమియ (టైగ్రీస్ మరియు యుఫ్రాటీస్)
3. కనాను (యొర్దాను)

B. పురాతన తూర్పు సమీప భూపూజ ఆచారాల మధ్య మౌలిక ఏకత్వము ఉంది.

C. మారుతున్న మరియు అనూహ్య ఋతుకాలాలు మరియు వాతావరణ పరిస్థితులు ఆధ్యాత్మిక మరియు భూమిపైన జీవిత ఆధారాలై ఉండగా, మానవ/దైవిక సారూప్యాలను ఉపయోగించి ఇతిహాసాలను అభవృద్ధి చేసికొనేందుకు దారితీసింది.

III. ఎవరు మరియు ఎలా

A. ఎవరు (దేవుళ్ళు మరియు దేవతలు)

1. ఐగుప్తు
   a. *Isis* ఐసిస్ (స్త్రీ)
   b. *Osiris* ఓసిరీస్ (పురుషుడు)
2. మెసొపొటేమియా
   a. *Ishtar/Inanna* (ఇస్తార్/ఇనాన్న) (స్త్రీ)
   b. *Tammuz/Dumuzi* తముజ్/దుమిజి (పురుషుడు)
3. కనాను
   a. *Ba'al* (బాల్) (పురుషుడు)
   b. *Asherah, Astarte, Anath* (అషెర, అస్తారెత్, అనత్) (స్త్రీ)

B. ఈ ప్రతి జంట ఒకే విధముగా పౌరాణీకరింపబడ్డాయి

1. ఒకరు చనిపోతారు
2. మరొకరు పునర్నింపబడుతారు
3. దేవుళ్ళు చనిపోవడము, లేవడాలు అనే ప్రక్రియ ప్రకృతి వార్షిక చక్రాలను అనుకరిస్తాయి.

C. మానవ లైంగిక సంయోగాలను (అది., దేవుళ్ళకు వివాహము) అనుకరణ గారడివిద్య ఒక పంటల, జంతుమందలు, ప్రజలకు ఒక ఫలదీకరణ అభయముగా చూస్తున్నది.

IV. ఇశ్రాయేలీయులు

A. భూపూజ ఆచారాలకు దూరంగా ఉండాలని యెహోవా ప్రజలు (ముఖ్యముగా కనాను) హెచ్చరించబడ్డారు (అది., లేవీకాండము మరియు ద్వితీయోపదేశకాండము).

B. ఈ సంస్కరణలు మానవుల మూఢనమ్మకాలు మరియు లైంగిక వ్యవహారాలకు జతచేయబడిన హంగుల వలన ఎక్కువ ప్రసిద్ధి చెందాయి.

C. యెహోవా యందు వ్యక్తిగత విశ్వాసము, నమ్మకాలకు బదులు సంస్కరణలు లేక ఆచారాలతో కూడిన జీవిత ఆశీర్వాదాలకు విగ్రహారాధన చోటుచేసికొంది.

V. సూచించబడిన పుస్తకాలు

A. W. F. Albright, *Archaeology and the Religion of Israel* (డబ్ల్యూ. ఎఫ్. ఆల్బ్రైట్, ఆర్కియాలజీ అండ్ ది రెలిజియన్ ఆఫ్ ఇశ్రాయేల్)

B. J. H. Breasted, *Development of Religion and Thought in Ancient Egypt* (జె. హెచ్. బ్రెస్టెడ్, డెవెలెప్మెంటు ఆఫ్ రెలిజియన్ అండ్ థాట్ ఇన్ ఏన్షియంట్ ఈజిప్ట్)

C. James G. Frazer (జేమ్స్ జి. ఫ్రేజర్)

1. *Adonis, Attis, Osiris* (అదోనిస్, అట్టిస్, ఒసిరిస్)
2. *Folklore in the Old Testament* (ఫోక్లోర్ ఇన్ ది ఓల్డ్ టెస్టమెంట్)
3. *The Worship of Nature* (ది వర్షిప్ ఆఫ్ ది నేచ్చర్)

D. C. H. Gordon, *Before the Bible* (సి. హెచ్. గోర్డన్, బిఫోర్ ది బైబిల్)

E. S. N. Kramer, *Mythologies of the Ancient World* (ఎస్. ఎన్. క్రామెర్, మైథాలజీస్ ఆఫ్ ది ఏంన్షియంట్ వోలర్డ్)

Copyright © 2014 Bible Lessons International

## ప్రత్యేక అంశము: మోలేకు (*MOLECH*) SPECIAL TOPIC: MOLECH

**ప్రత్యేక అంశము: మోలేకు (*MOLECH*)**

1. పాతాళ దేవుళ్ళతో కలిసి ఉంటుంది
   a. "*Malik*" Ebla శిలాఫలకాల నుండి (± క్రీ.పూ. 2,300 ఉత్తర సిరియా నుండి)
   b. "*Maliku*" లేక "*Muluk*" Mari శిలాఫలకాల నుండి (± క్రీ. పూ. 1800-1750 యూఫ్రాటీసు నది ఒడ్డును ఉన్న సుమేరియా పట్టణము నుండి)
2. ఒకరకమైన బలియర్పణతో సంబంధం కలిగి ఉంది ("*molk*" అనే ప్యూనిక్ పదము నుండి, క్రీ. పూ. 4 నుండి 1 వ. శతాబ్దములో ఉత్తర ఆఫ్రికా స్థూణిక నుండి ఉపయోగించబడింది). ఇందులో శిశువు (Eissfeldt)స్థానములో ప్రత్యామ్నాయంగా ఒక గొఱ్ఱెను దహనబలి ఇచ్చే అవకాశము కూడా ఉంది. N. H. Snaith సిద్ధాంతాలు చిన్నపిల్లలు ఆచార వ్యభిచారానికి ఇవ్వబడేవారు అని ఉద్దేశిస్తున్నది, వీటికి ఈ కిందివి ఆధారాలు
   a. లేవీ. 18:19-23 వచనాలు లైంగిక పాపములను గురించి, కాబట్టి 18వ. వచనము కూడా కావచ్చు
   b. తల్మూడు కూడా దీనిని ఈ విధంగానే పరిగణిస్తున్నది
3. బహుశా *Milcom* అనే పదముతో కొంత తారుమారయి కూడా ఉండచ్చు (చూ. 1 రాజులు 11:7 లోని *Molech*, అయితే *Milcom* 1 రాజులు 11:5,33 లో ప్రస్తావించబడడాన్ని కూడా గమనించండి. ఏది ఏమైనా ఈ ఇద్దరు దేవుళ్ళు కీర్తన 106:35-39 లో సూచించబడ్డారు).
4. ఈ పదము "రాజు" అనే పదము యొక్క అక్షరాల నుండి హెబ్రీ పద విన్యాసము (MLK, BDB 591), ఇది "సిగ్గు" (BDB 101 లేక

102) అనే పదము యొక్క హల్లులతో కలపబడినది. ఒకవేళ ఇది వాస్తవమే అయినా, ఇది దేవునిని లేక సాంప్రదాయాన్ని తెలుపుట లేదు.

*Molech* అనే సాంప్రదాయం చిన్నపిల్లల యొక్క మానవ బలియర్పణ వలె తెలియజేస్తున్నది, అగ్ని ద్వారా (ఒకవేళ బ్రతికుండగానే కాల్చేస్తారో లేక మరోవిధంగా చంపేసి, తరువాత దహనబలి ఇస్తారో సరిగా తెలియదు). ఒకవేళ ఇదే సత్యమైతే, ఇది

1. ఒకరకమైన సంతాన సాఫల్య ఆచారము
2. పాతాళ లోక దేవుడిని ఆరాధించే ఒక ఆచారము

ఈ దేవుడు యెరూషలేములో Hinnom యొక్క కుమారుల లోయలో ఆరాధించబడేవాడు, ఇది Topheth గా పిలువబడేది (చూ. యెషయా 30:33; 57:5; యిర్మియా 7:31; 32:35). ఈ ఆరాధన వారి కుమారులను మరియు కుమార్తెలను అగ్నిగుండా పంపించడము వలె సూచించబడేది (చూ. ద్వితీ. 12:31; 18:10; 2 రాజులు 16:3; 17:17,31; 21:6; కీర్త. 106:37; యిర్మియా 7:31; 19:5; యెహె. 16:20-21). ఈ పదము లేవీ. 18:21; 20:2,3,4,5; 1 రాజులు 11:7; 2 రాజులు 23:10; యిర్మియా 32:35; బహుశా ఆమోసు 5:26; అ.కా. 7:43 లలో కనిపించింది. ఈ ఆచారము మునుపు చుట్టుప్రక్కల అన్య సంతాన సాఫల్య పూజలలో యూదా వారిలో కొంత కనిపించినప్పటికి, ఇది యూదా ఎక్కువుగా యూదా రాజులు, ఆహాబు మరియు మనెష్షే కాలములో ఎక్కువగా ఉండేది.

Copyright © 2014 Bible Lessons International

**57:6e**

**NASB** **"ఈ విషయాలన్నిటి గురించి నేను ఊరకుందునా"**

**NKJV** **"వీటి యందు నేను ఆధరణ కలిగి ఉందునా"**

**NRSV** **"ఈ విషయాల కొరకు నేను ఉపశమనము పొందుదునా"**

**TEV** **"వీటన్నిటి విషయంలో నేను ఆనందించెదనని నీవు అనుకొనుచున్నావా"**

ఇశ్రాయేలీయుల సంతాన సాఫల్య పూజలు, ఒకవేళ యెహోవా పేరన జరిగినా అవి అంగీకారము కావు!

**57:7** ఇది *Ba'al* మరియు *Asherah* పీఠాలను సూచిస్తున్నది, ఇవి కొండల శిఖరాలలో ఉంచబడ్డాయి (చూ. ద్వితీ. 12:2; 2 రాజులు 17:10; యిర్మియా 3:6; 17:2; హోషియా 4:13). "నీ పరుపు వేసికొంటివి" అనే వచనము భూమి, మందలు మరియు మానవ జనాభా సాఫ్యలాల కొరకు అర్పించే ఆచారిక లైంగిక వ్యవహారాలను సూచిస్తున్నది (చూ. 8b-d).

**57:8** మొదటి రెండు వరుసలు గజిబిజిగా ఉన్నాయి. అవి బహుశా ఈ క్రింది స్థలాలలో ఉంచుకొనిని విగ్రహారాధ ఊహాభావాన్ని సూచించవచ్చు

1. వారి గృహాలలో
2. వారి గ్రామాల గోడల మీద
3. దేవాలయాలలో (చూ. యెహెజ్కేలు 8-10)

ఇది ఒకవేళ అన్యదేవుళ్ళను ఆరాధిస్తే పొత్తు పెట్టుకొంటామనే కోరుతున్న అన్య రాజకీయ/మిలటరీ పొత్తుకు సంబంధించినది కావచ్చునేమో అని ఒకడు అనుకోవచ్చు (చూ. 8d-e, 9 వచనాలు).

▣

**NASB** **"నీవు *వారి* మగతనమును చూచితివి"**

**NKJV** **"అక్కడ నీవు *వారి* చేతిని చూచితివి"**

**TEV** **"అక్కడ నీవు నీ కామమును తీర్చుకొంటివి"**

**NJB** **"పవిత్ర చిహ్నమును నీ కళ్ళతో"**

**JPSOA** **"నీవు కామమును ఎన్నుకొంటివి"**

**NRSV, NIV,**
**Peshitta** **"అక్కడ నీవు *వారి* దిగంబరత్వమును చూచితివి"**

**NET Bible** **"ఆశతో వారి మర్మాంగముల వైపు తీక్షణంగా చూచితివి"**

సమస్య יד (BDB 388, KB 386) దీనితో వచ్చింది. దీని అసలు అర్ధము "హస్తము". యుగారిటికు ידד నకు అర్ధము "ప్రేమ"; అరాబికు ידו నకు అర్ధము "పురుషాంగము" (NIDOTTE, వా 2, పే. 56). ఇక్కడ సంతాన సాఫల్య పూజల సందర్భములో ఇది "శక్తి" ని కూడా సూచించవచ్చు. హెబ్రీ గ్రంధకర్తలు లైంగిక అంగాలను సూచించడానికి అనేక అర్ధాలంకారాలను ఉపయోగించడాడు (మరొక ఉదాహరణ "పాదము", BDB 919, చూ. నిర్గ. 4:25; ద్వితీ. 28:57; న్యాయా. 3:24; రూతు 3:8; 1 సమూ. 24:3; యెహె. 16:25).

**57:9-10** చూడడానికి ఇది పరదేశీయులు దాడిచేయకుండా వారి భద్రతకు అభయంగా రాజకీయపరమైన ఆచారాలను సూచిస్తున్నట్లుంది.

**57:9 "రాజు"** ఇది సంతాన సాఫల్య దేవుడు *Molech* ను సూచిస్తున్నట్లు అర్ధము చేసికోవాలి, ఈ పేరుకు హెబ్రీలో ఒక "రాజు" కు ఉపయోగించిన అచ్చులో ఉపయోగింపబడ్డాయి. UBS Text Project "రాజు" అనే దానికి ఒక B రేటింగ్ (కొంత సందేహము) ఇచ్చింది.

▣ **"పాతాళము"** 44:23 లోని ప్రత్యేక అంశము: మరణించిన వారు ఎక్కడున్నారు? చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 57:11-13**

**[11]ఎవనికి జడిసి భయపడినందున ఆ సంగతి మనస్కరింపకపోతివి?**
**నీవు కల్లలాడి నన్ను జ్ఞాపకము చేసికొనకపోతివి**
**బహుకాలమునుండి నేను మౌనముగానుండినందు ననే గదా**
**నీవు నాకు భయపడుట లేదు?**
**[12]నీ నీతి యెంతో నేనే తెలియజేసెదను,**
**నీ క్రియలు నీకు నిష్ప్రయోజనములగును.**
**[13]నీవు మొఱ్ఱపెట్టునప్పుడు నీ విగ్రహముల గుంపు నిన్ను తప్పించునేమో**
**గాలి వాటినన్నిటిని ఎగరగొట్టును గదా?**
**ఒకడు ఊపిరి విడిచినమాత్రమున అవియన్నియు కొట్టుకొనిపోవును**
**నన్ను నమ్ముకొనువారు దేశమును స్వతంత్రించు కొందురు**
**నా పరిశుద్ధ పర్వతమును స్వాధీనపరచుకొందురు.**

**57:11-13** ఈ చరణము తన అవిశ్వాస నిబంధన ప్రజలకు యెహోవా నుండి అడగబడుతున్న అనేక ప్రశ్నలతో ప్రారంభమవుతున్నది. విచారకరమైన విషయమేమిటంటే వారు "మతపరమైనవారు" (చూ. 12,13a వచనాలు) అయితే వారు ఇలా ఉన్నారు

1. ఆయనను గుర్తుంచుకోలేదు (*Qal* సంపూర్ణము, BDB 269, KB 269, ఖండించబడిన)
2. మనస్కరించలేదు (అ.అర్థము, "నీ మనస్సులో ఉంచుకొనలేదు", *Qal* సంపూర్ణము, BDB 962, KB 1321, ఖండించబడిన)

వారు అలా యెహోవాను ఆలక్ష్యము చేయడానికి కారణము ఆయన మౌనము వహించడమే (11d వచనము). ఇది పంపబడిని లేక కనీసం వినబడని నిజమైన ప్రవక్తలను సూచించవచ్చు.

విగ్రహాలు "వ్యర్థము" మరియు "నిష్ఫలము". గాని వాటిని, వాటితో పాటు వాటియందు నమ్మకముంచిన వారిని కొట్టుక తీసికొని వెళ్ళుతుంది.

**57:11**

**NASB, NJB** **"బహుకాలము నుండి"**

**NKJV** **"పాతకాలము నుండి"**

**TEV** **"చాలాకాలము నుండి"**

**JPSOA** **"చాలా కాలము"**

**REB** **"దూరపు చూపు"**

**NAB** **"చూడనొల్లని"**

JPSOA ఒక సవరణను ప్రతిపాదించింది, అది "మరయు నా కన్నులను మూసుకొందును" (పే. 898), దీనిసే REB మరియు NAB లు అనుసరించాయి. ఇదే హెబ్రీ హల్లులు םלעמו "నిత్యత్వము నుండి" అని కాని లేక "మరుగు చేయబడి ఉంచిన" అని కాని తర్జుమా చేయవచ్చు.

**57:13d-e** కాని ఆ కొద్ది మంది విశ్వాసులు ఎవరైతే యెహోవా యందు నమ్మిక ఉంచారో మరియు ఆయన యందు "శరణు" (*Qal* అసమాపక క్రియ, BDB 340, KB 337) కోరారో వారు ఈ కిందివి ఇవ్వడం ద్వారా బద్రపరచబడ్డారు మరియు బహూకరించబడ్డారు

1. వాగ్దాన దేశము
2. యెహోవా యొక్క సన్నిధి (అది., దేవాలయము)

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 57:14-21**

**14ఎత్తుచేయుడి ఎత్తుచేయుడి త్రోవను సిద్ధపరచుడి,**
**అడ్డు చేయుదానిని నా జనుల మార్గములోనుండి తీసివేయుడి**
**అని ఆయన ఆజ్ఞ ఇచ్చుచున్నాడు.**
**15మహా ఘనుడును మహోన్నతుడును**
**పరిశుద్ధుడును నిత్యనివాసియునైనవాడు ఈలాగు సెల విచ్చుచున్నాడు**
**నేను మహోన్నతమైన పరిశుద్ధస్థలములో నివసించు వాడను**
**అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింప జేయుటకును**

**నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును**

**వినయముగలవారియొద్దను దీనమనస్సుగలవారియొద్దను నివసించుచున్నాను.**

**16నేను నిత్యము పోరాడువాడను కాను**

**ఎల్లప్పుడును కోపించువాడను కాను**

**ఆలాగుండినయెడల నా మూలముగా జీవాత్మ క్షీణించును**

**నేను పుట్టించిన నరులు క్షీణించిపోవుదురు.**

**17వారి లోభమువలన కలిగిన దోషమునుబట్టి నేను ఆగ్రహపడి వారిని కొట్టితిని**

**నేను నా ముఖము మరుగుచేసికొని కోపించితిని**

**వారు తిరుగబడి తమకిష్టమైన మార్గమున నడచుచు వచ్చిరి.**

**18నేను వారి ప్రవర్తనను చూచితిని**

**వారిని స్వస్థపరచుదును వారిని నడిపింతును**

**వారిలో దుఃఖించువారిని ఓదార్చుదును.**

**19వారిలో కృతజ్ఞతాబుద్ధి పుట్టించుచు**

**దూరస్థులకును సమీపస్థులకును సమాధానము సమాధానమని చెప్పి**

**నేనే వారిని స్వస్థపరచెదనని యెహోవా సెలవిచ్చుచున్నాడు.**

**20భక్తిహీనులు కదలుచున్న సముద్రమువంటివారు**

**అది నిమ్మళింపనేరదు దాని జలములు బురదను మైలను పైకివేయును.**

**21దుష్టులకు నెమ్మదియుండదని నా దేవుడు సెలవిచ్చుచున్నాడు.**

**57:14** ఇక్కడ వరుస ప్రార్థనార్థకాలు ఉన్నాయి, ఇవి తన విశ్వాసులు నిష్కరణము నుండి తిరిగి రావడానికి యెహోవా చేసే సిద్ధబాట్లు యొక్క ఆజ్ఞలుగా ఉన్నాయి (చూ. 40:3-4; 62:10).

1. ఎత్తుచేయుడి (రెండుసార్లు) - *Qal* ప్రార్థనార్థకము, BDB 699, KB 757
2. త్రోవను సిద్ధపరచుడి - *Piel* ప్రార్థనార్థకము, BDB 815, KB 937
3. అడ్డుచేయు ప్రతిదానిని తీసివేయుడు - *Hiphil* ప్రార్థనార్థకము, BDB 926, KB 1202

**57:15** దేవుని యొక్క పేర్లు మరియు లక్షణాలను గమనించండి

1. మహోఘనుడు - *Qal* అసమాపక క్రియ, BDB 926, KB 1202 (ఇదే క్రియావాచకము 14వ. వచనములో "తొలగించు", అది., పైకెత్తు అనే తర్జుమాతో ఉపయోగింపబడింది)
2. మహోన్నతుడు - *Niphal* అసమాపక క్రియ, BDB 669, KB 724(ఇదే క్రియా పదము 7,13 వచనాలలో ఉపయోగింపబడింది కాని వేరే భావంతో ఉపయోగింపబడింది)
3. నిత్యనివాసి - *Qal* అసమాపక క్రియ, BDB 1014, KB 1496, (అ. అర్థము "నిత్యరాజ్యములో నివసించేవాడు", NET Bible [పే. 1275] ఈ సందర్భములో దీనిని "ఎవరైతే నిత్యము పరిపాలిస్తాడో" అని అర్థం చేసికొనవలెనని భావిస్తున్నది.
4. పరిశుద్ధుడు అను పేరుగల వాడు

5. మహోన్నతమైన పరిశుద్ధ స్థలములలో నివసించువాడు - *Qal* అసంపూర్ణము, BDB 1014, KB 1496 (సంతాన సాఫల్యత దేవతకు వ్యతిరేకంగా)
6. వినయముగలవారి (BDB 1050) ప్రాణమును (BDB 924) ఉజ్జీవింప జేయుటకును నలిగినవారి ప్రాణమును (BDB 194 I) ఉజ్జీవింపజేయువాడు
7. దీనమనస్సుగలవారియొద్దను నివసించుచున్నవాడు - *Hiphil* భావరూపక నిర్మాణము, BDB 310, KB 309, రెండుసార్లు ఉపయోగింపబడింది
   a. యెహోవా యొక్క, #6
   b. తన విశ్వాస్యత యొక్క

**57:16a-b** ఇది యెహోవాను గురించి యెహోవా వివరించుకొంటున్న దానిని తెలియజేస్తున్నది.

1. "నేను నిత్యము పోరాడువాడను కాను" - *Qal* అసంపూర్ణము, BDB 936, KB 1224, చూ. ఆది. 6:3
2. "ఎల్లప్పుడును కోపించువాడను కాను" - *Qal* అసంపూర్ణము, BDB 893, KB 1124, చూ. కీర్త. 79:5; 85:5; 103:9; మీకా 7:18-19

దీనిని తన కృప అయిపోయిన తరువాత దేవుని చేత నియమింపబడే కాలము అని విశ్లేషించకూడదు, కాని నిజానికి మానవులు తన వాక్యాన్ని మరియు చిత్తాన్ని ఉల్లఘించి, త్రోసిపుచ్చినప్పుడు ఈ కఠినత్వమునకు అక్కడ ఘోరమైన పరిస్థితి ఉంటుంది. మానవ హృదయు వినడానికి మరియు స్పందించడానికి బండబారి పోతుంది!

పా.ని. దేవుని గురించి వివరించేటప్పుడు మానవ ప్రేమ యొక్క ఉద్వేగాలు మరియు కోపాన్ని వ్యతిరేకంగా చూపించడం ఆసక్తికరంగా ఉంది.

1. ప్రేమ నిరంతరము ఉంటుంది, యధార్థముగా ఉంటుంది - ద్వితీ. 5:10; 7:9; కీర్త. 30:5; యెషయా 54:7-8; యిర్మియా 31:3
2. కోపము ఎల్లకాలము ఉండదు - ద్వితీ. 5:9; కీర్త. 30:5; యెషయా 26:20; 54:7-8; 57:16-19

**57:16c-d** ఆయన నిత్యము ఎందుకు కోపగించడో యెహోవా వివరిస్తున్నాడు (41:1 లోని ప్రత్యేక అంశము: దేవుడు మానవునిగా వివరింపబడుట చూడుము. ఇది చాలా వరకు కీర్త. 103:8-14 లాగే ఉంది.

1. నా మూలంగా జీవాత్మ క్షీణించును (40:7 లోని ప్రత్యేక అంశము చూడుము)
2. నరులు క్షీణించి పోవుదురు

42:5 లో ఉన్నట్లు "ఆత్మ" (BDB 924) మరియు "ప్రాణము" (BDB 675) యొక్క సమాంతరత్వమును గమనించండి. పతనమయిన మానవాళి యొక్క నశించిపోయే శరీరము మరియు ఇప్పుడు మానసిన ప్రవృత్తి వారి సృష్టికర్త మరియు విమోచకుని మౌనాన్ని (11,17 వచనాలు) మరియు కోపాన్ని (16,17 వచనాలు) భరించలేకపోతున్నారు!

**57:17** యెహోవా యొక్క శిక్ష తల్లిదండ్రుల శిక్ష వలె చెప్పబడింది (చూ. హోషియా 11). తన పిల్లలు నేర్చుకొంటారని మరియు వాటినుండి తిరుగుతారని దేవుడు ఇలా చేస్తాడు కాని కొంతమంది మారకపోవడం విచారకరమైన విషయం (17c; 1:3,4)

**57:18-21** యెహోవా భక్తిహీనులను మరియు తిరుగుబాటుదారులను శిక్షించే విషయంలో స్పష్టమైన వైరుధ్యముంది.

1. భక్తిహీనులు - 15-16,18-19 వచనాలు

2. దుష్టులు - 17,20-21 వచనాలు

**57:18-19** యెహోవా భక్తిహీనులకు మరియు వినయమనస్కులకు (15వ. వచనము) ఏమి చేస్తాడో గమనించండి, వారు సమీపస్థులైనా లేక దూరస్థులైనా సరే (19వ. వచనము)

1. ఉజ్జీవింపచేసెదను, 15వ. వచనము - *Hiphil* భావరూపక నిర్మాణము (BDB 310, KB 309)
2. నేను పోరాడువాడను కాను, 16వ. వచనము - *Qal* అసంపూర్ణ క్రియ (BDB 936, KB 1224)
3. నేను నిత్యము కోపించువాడను కాను, 16వ. వచనము - *Qal* అసంపూర్ణము (BDB 893, KB 1124)
4. నేను స్వస్థపరచెదను, 18వ. వచనము - *Qal* అసంపూర్ణము (BDB 950, KB 1272)
5. నేను నడిపించెదను, 18వ. వచనము - *Hiphil* అసంపూర్ణము (BDB 634, KB 685)
6. ఓదార్చుదును, 18వ. వచనము - *Piel* అసంపూర్ణము (BDB 1022, KB 1532)
7. కృతజ్ఞతాబుద్ధి పుట్టించుచు, 19వ. వచనము - *Qal* అసమాపక క్రియ (BDB 135, KB 153)
8. నేను వారిని స్వస్థపరచెదను, 19వ. వచనము - *Qal* సంపూర్ణ క్రియ (BDB 950, KB 1272)

**57:20-21** దుష్టులు మరియు అవిశ్వాస నిబంధన ప్రజలు ఇలా చెప్పబడ్డారు

1. కదులుతున్న సముద్రము
2. నిమ్మళించని సముద్రము
3. బురదను పైకివేయు సముద్రము
4. మైలును పైకివేయు సముద్రము
5. నెమ్మది ఉండదు

# యెషయా 58

### ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఉపవాసాలను పాటించుట | దేవుని సంతోషపరచే ఉపవాసాలు | యెహోవా దయ, న్యాయాలనే గాని ఉపవాసాలను కోరుకోనడు | నిజమైన ఉపవాసము | దేవునికి సంతోషపరచయే ఉపవాసము |
| 58:1-12 | 58:1-3a | 58:1-5 | 58:1-2 | 58:1-12 |
| (1-12) | (1-3a) | (1-5) | (1-12) | (1-12) |
| | | | 58:3a | |
| | 58:3b-5 | | 58:3b-5 | |
| | (3b-5) | | (3b-5) | |
| | 58:6-9a | 58:6-9a | 58:6-7 | |
| | (6-9a) | (6-9a) | (6-7) | |
| | | | 58:8-9a | |
| | | | (8-9a) | |
| | 58:9b-12 | 58:9b-12 | 58:9b-12 | |
| | (9b-12) | (9b-12) | (9b-12) | |
| విశ్రాంతిదినమును పాటించుట | | | విశ్రాంతిదినమును పాటించుట వలన వచ్చే ఫలితము | విశ్రాంత దినము |
| 58:13-14 | 58:13-14 | 58:13-14 | 58:13-14 | 58:13-14 |
| (13-14) | (13-14) | (13-14) | (13-14) | (13-14) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## పూర్వాపరము

A. ఈ అధ్యాయం వ్యక్తిగత విశ్వాసం లేకుండా కేవలం మతపరమైన ఆచారాలను ఖండిస్తున్నది (చూ. యెషయా 29:13; యిర్మీయా 7).

B. బహిష్కరణకు గురి చేయడానికి ఈ ఆత్మసంబంధమైనదే సమస్య అయింది.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 58:1-12**

**1తాళక బూర ఊదినట్లు ఎలుగెత్తి బిగ్గరగా కేకలు వేయుము**
**వారు చేసిన తిరుగుబాటును నా జనులకు తెలియ జేయుము**
**యాకోబు ఇంటివారికి వారి పాపములను తెలియ జేయుము**
**2తమ దేవుని న్యాయవిధిని విడువక నీతిని అనుసరించువారైనట్టు**
**అనుదినము వారు నాయొద్ద విచారణ చేయుచు**
**నా మార్గములను తెలిసికొన నిచ్ఛ కనుపరచుదురు**
**తమకు న్యాయమైన తీర్పులు తీర్చవలెనని వారడు గుదురు**
**దేవుడు తమకు ప్రత్యక్షుడు కావలెనని యిచ్ఛ యింతురు.**
**3మేము ఉపవాసముండగా నీవెందుకు చూడవు?**
**మేము మా ప్రాణములను ఆయాసపరచుకొనగా నీవెందుకు లక్ష్యపెట్టవు? అని అందురు**
**మీ ఉపవాసదినమున మీరు మీ వ్యాపారము చేయుదురు.**
**మీ పనివారిచేత కఠినమైనపని చేయించుదురు**
**4మీరు కలహపడుచు వివాదము చేయుచు**
**అన్యాయముగా గుద్దులాడుచు**
**ఉపవాసముందురు మీ కంఠధ్వని పరమున వినబడునట్లుగా మీరిప్పుడు ఉపవాసముండరు.**
**5అట్టి ఉపవాసము నాకనుకూలమా?**
**మనష్యుడు తన ప్రాణమును బాధపరచుకొనవలసిన దినము అట్టిదేనా?**
**ఒకడు జమ్మువలె తలవంచుకొని గోనెపట్ట కట్టుకొని**

బూడిదె పరచుకొని కూర్చుండుట ఉపవాసమా?
అట్టి ఉపవాసము యెహోవాకు ప్రీతికరమని మీరను కొందురా?
[6]దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు
కాడిమాను మోకులు తీయుటయు
బాధింపబడినవారిని విడిపించుటయు
ప్రతి కాడిని విరుగగొట్టుటయు
నే నేర్పరచుకొనిన ఉపవాసము గదా?
[7]నీ ఆహారము ఆకలిగొనినవారికి పెట్టుటయు
నీ రక్త సంబంధికి ముఖము తప్పింపకుండుటయు
దిక్కుమాలిన బీదలను నీ యింట చేర్చుకొనుటయు
[8]వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రము లిచ్చుటయు
ఇదియే గదా నాకిష్టమైన ఉపవాసము?
ఆలాగున నీవు చేసినయెడల నీ వెలుగు వేకువ చుక్క  వలె ఉదయించును
స్వస్థత నీకు శీఘ్రముగా లభించును
నీ నీతి నీ ముందర నడచును
యెహోవా మహిమ నీ సైన్యపు వెనుకటి భాగమును కావలికాయును.
[9]అప్పుడు నీవు పిలువగా యెహోవా ఉత్తర మిచ్చును
నీవు మొఱ్ఱపెట్టగా ఆయననేనున్నా నననును.
ఇతరులను బాధించుటయు వ్రేలుపెట్టి చూపి తిరస్కరించుటయు
చెడ్డదానినిబట్టి మాటలాడుటయు నీవు మాని
[10]ఆశించినదానిని ఆకలిగొనినవానికిచ్చి శ్రమపడినవానిని  తృప్తిపరచినయెడల
చీకటిలో నీ వెలుగు ప్రకాశించును
అంధకారము నీకు మధ్యాహ్నమువలె నుండును.
[11]యెహోవా నిన్ను నిత్యము నడిపించును
క్షామకాలమున ఆయన నిన్ను తృప్తిపరచి
నీ యెముక  లను బలపరచును
నీవు నీరు కట్టిన తోటవలెను ఎప్పుడును ఉబుకుచుండు నీటి ఊటవలెను ఉండెదవు.
[12]పూర్వకాలమునుండి పాడైపోయిన స్థలములను
నీ జనులు కట్టెదరు అనేకతరముల క్రిందట పాడైపోయిన పునాదులనునీవు మరల కట్టెదవు
విరుగబడినదానిని బాగుచేయువాడవనియు
దేశములో నివసించునట్లుగా త్రోవలు సిద్ధపరచువాడ వనియు
నీకు పేరు పెట్టబడును.
ఆయన నీతియే ఆయనకు ఆధారమాయెను.

58:1 యెషయాలోని అనేక అధ్యాయాలవలె ఈ అధ్యాయం (అది., ఒక క్రొత్త పద్యము కొరకు ఒక విలక్షణమై సాహిత్యము), వరుస ప్రార్ధనార్ధకాలతో ప్రారంభమైంది. వ్యాఖ్యాన ప్రశ్నలు ఏవి అంటే

1. ఎవరు మాట్లాడుతున్నారు?
2. గ్రహీత ఎవరు?

ఇవ్వబడిన ఆజ్ఞల యొక్క పట్టిక ఇవ్వబడింది (సమానత్వాన్ని గమనించండి):

1. బిగ్గరగా - *Qal* ప్రార్ధనార్ధకము, BDB 894, KB 1128
2. తాళక - *Qal* అసంపూర్ణము, BDB 362, KB 359, ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది
3. ఎలుగెత్తి - *Hiphil* ప్రార్ధనార్ధకము, BDB 926. KB 1202
4. తెలియజేయుము - *Hiphil* ప్రార్ధనార్తకము, BDB 616, KB 665

తన ప్రవక్తల నోటిద్వారా మాట్టాడుతున్నవాడు యెహోవా, గ్రహీతలు:

1. బహిష్కరణకు ముందు ఇశ్రాయేలు
2. బహిష్కరణలోని ఇశ్రాయేలు
3. తిరిగి వస్తున్న ఇశ్రాయేలు
4. దేవుని అంత్యాకాల ప్రజలు

▣ **"బూర"** ఇది BDB 1051. క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: ఇశ్రాయేలీయులచే ఉపయోగింపబడిన బూరలు SPECIAL TOPIC: HORNS USED BY ISRAEL**

**ప్రత్యేక అంశము: ఇశ్రాయేలీయులచే ఉపయోగింపబడిన బూరలు**

హీబ్రూ భాషకు సంబంధించి బూరలు/బాకాలకు నాలుగు పదాలు ఉపయోగించబడ్డాయి:

1. "పొట్టేలు కొమ్ము" (BDB 901, KB 1144) – శబ్దాన్ని చేయడానికి ఒక పరికరముగా మార్చబడింది, చూ. యెహో. 6:5. ఇదే పదము ఆ.కా. 22:13లో అబ్రహాముకు ఇస్సాకు బదులు చెట్టుకు కొమ్ము తగులుకొని ఉండిన పొట్టేలు చెప్పబడినప్పుడు ఉపయోగింపబడింది.
2. "బూర" (BDB 1051) – అసీరీయుల పదములో ఇది ఒక అడవి గొఱ్ఱె (ibex) నిర్గ. 19:16,19 లో సీనాయి/హోరేబు నందు ఉపయోగించబడిన కొమ్ము ఇది. #1 మరియు #2 కూడా యెహో. 6:5కు సమానాలు. ఇవి ఈ క్రింది వాటిని తెలియజేయుటకు ఉపయోగించేవారు
    a. ఆరాధన సమయాలను (చూ. లేవీ 25:9)
    b. యుద్ధ సమయాలను (అది.,యెరికో రెండింటికి, చూ. యెహో. 6:4; న్యాయా. 3:27; 6:34; 1 సమూ. 13:3; యిర్మియా 4:5; హోషియా 5:8).
    c. క్రొత్త రాజును అభిషేకించడానికి సమయము, 1 రాజులు 1:34,39
    d. దేవునిచే ఊదబడిన, జకర్యా 9:14
3. "పొట్టేలు కొమ్ము" (BDB 385, KB 398 ) – పొట్టేలుకు ఫోనీషియా పదము (చూ. యెహో. 6:4,6,8,13). ఇంకా ఇది సంవత్సర ఉత్సవానికి కూడా దీనిని ఉపయోగిస్తారు (చూ. లేవీ. 25:13,28,40,50,52,54; 7:17,18,23,24).

మొదటి మూడు కూడా తేడాలు లేకుండా ఒకదానికి మరొకటి ఉపయోగించవచ్చు. మిష్నా [RH 3.2] ఏ జంతువు కొమ్మునైనా

ఉపయోగించుకొనుటకు అనుమతించింది-గొఱ్ఱె, మేక, జింక, అయితే ఆవు కొమ్మును మాత్రము కాదు)

4. "బూరలు" (BDB 348, KB 344 ) – బహుశా "సాగదీయు" అనే క్రియనుండి కావచ్చు, ఒక ఒక చక్కని ఎముకను తెలియజేస్తున్నది (జంతువుల కొమ్ములు లాగా ఒంకర ఎముకను కాదు). ఇవి వెండితో చేయబడినవి (ఐగుప్తు రూపురేఖల తరువాత). ఇవి ఈ క్రింది వాటికొరకు ఉపయోగింపబడినవి:
   a. ఆరాధన సంస్కారాలతో (చూ. సంఖ్యా. 10:2,8,10; ఎజ్రా 3:10; నెహెమ్యా 12:35,41)
   b. మిలిటరీ పనుల కోసము (చూ. సంఖ్యా 10:9; 31:6; హోషియా 5:8)
   c. రాజుల కోసము (చూ. 2 రాజులు 11:14)

ఈ లోహ బూరలలో ఒకటి రోములోని తీతు మందసము మీద చెక్కబడింది; అలాగే Josephus వీటిని గురించి *Antiq.* 3.12.6. ల వివరించాడు.

Copyright © 2014 Bible Lessons Internationa

▣ **"వారి తిరుగుబాట్లు. . .వారి పాపములు"** వ్యక్తిగత నీతి స్థానంలో ఆచార సాంప్రదాయాలు చోటుచేసికొన్నాయి. వారు మతాన్ని పాటిస్తున్నారు కాని యెహోవాకు దూరంగా ఉన్నారు (చూ. 2 తిమోతి 3:5). నిజమైన వ్యక్తిగత విశ్వాసానికి మతము ఒక అడ్డుగా నిలిచింది!

58:2 అబద్ధ విశ్వాసము ఎలా సూచించబడిందో గమనించండి.

1. అనుదినము వారు నాయొద్ద విచారణ చేయుదురు.
2. నా మార్గములను తెలిసికొన నిచ్ఛ కనుపరచుదురు
3. జనులు. . . తమ దేవుని న్యాయవిధులను విడువరు
4. తమకు న్యాయమైన తీర్పులు తీర్చవలెనని వారడుగుదురు
5. దేవుడు తమకు ప్రత్యక్షుడు కావలెనని యిచ్ఛయింతురు

వినడానికి ఇవన్ని చాలా బాగున్నాయి కాని ఇవి చూపుడుకే, ఒట్టి భూటకము, ఒక మతపరమైన ఆట, పదాలే, క్రియలు కావు (చూ. 29:13).

▣ **"నీతిని అనుసరించువారైనట్లు"** ఇది ఒక వ్యంగ్యార్థ పదము.

▣ **"నా మార్గములను తెలిసికొన నిచ్ఛ కనుపరచుదురు"** ఇది ఈ క్రింది వాటిని సూచిస్తున్నాయి

1. Urim మరియు Thummin (అది., ప్రధానయాజకుడు, చూ. నిర్గ. 28:30; సంఖ్యా. 27:23; ద్వితీ. 33:8; నెహె. 7:65
2. ప్రవక్తలు
3. స్థానిక లేవీయులు

**58:3 "ఉపవాసముండగా. . .ఆయాసపరచుకొనగా"** "ఉపవాసము (*Qal* సంపూర్ణము, BDB 847, KB 1012) అనే పదము "ఆయాసము" (*Piel* సంపూర్ణము, BDB 776, KB 853, చూ. లేవీ. 6:29,31) అనే పదానికి సమాంతరముగా ఉంది. దేవుడు తమ మతపరమైన కార్యాలను బట్టి వారిని ఆశీర్వదిస్తాడని తలంచారు. పా.ని. లో కేవలం ఒక సంవత్సరానికి ఒక ఉపవాసము మాత్రమే ఉంది (లేవీకాండము

16), ప్రాయశ్చిత్త దినము (చూ. 6a వచనము). యూదులు తమ అరణ్యవాసపు కాలములో జరిగిన జాతిపరమైన జీవితాలలోని విచారకరమైన సంఘటనల జ్ఞాపకార్థం వీటిని నాలుగు దినాలకు పెంచుకొన్నారు (అది., యెరూషలేము యొక్క పతనము, దేవాలయము యొక్క నాశనము మొ., చూ. జకర్యా 7:3,5; 8:19).

▣ **"మీ ఉపవాసదినమున మీరు మీ వ్యాపారము చేయుదురు.**
**మీ పనివారిచేత కఠినమైనపని చేయించుదురు"** వారు మతపరమైన కారణాల కొరకు "ఉపవాసము" ఉండేవారు. వారి పనివారిని ఈ ఉపవాసముల నుండి దూరంగా ఉంచేవారు! పతనము యొక్క ప్రభావము కొనసాగుతున్నది!

**58:4** ఉపవాసదినాలు ఆయాసాన్ని కలుగజేసింది కాని విశ్వాసాన్ని కాదు.

▣

**NASB** **"అన్యాయముగా గుద్దులాడుచు"**

**AB** **"పేదలను పిడికిలితో గుద్దుచు"**

**LXX** **"నీ పిడికిలితో దీనుని కొట్టుచు"**

MT లో "దుష్టుని పిడికిలతో గుద్దుట" అని ఉంది కాని LXX ఎలా 3c-d నుండి మెలకువను తీసికొందో గమనించండి.

▣ **"మీ కంఠధ్వని పరమున వినబడునట్లుగ"** ఉపవాసముండడానికి ఒక కారణము ప్రార్థించడానికి వీలుపడడానికి, అయితే ఇది దానికి విరోధంగా పనిచేస్తున్నది (చూ. 1:15; 59:2).

**58:5** ఇది దుఃఖాన్ని బయటకు తెలియజేయడానికి గుర్తుల జాబితా, గోనెపట్ట మరియు బూడిద వలె, కాని వాస్తవానికి ఇవన్ని కేవలం చూపుడుకే (చూ. మత్తయి 6:5,16-18). 47:1లోని ప్రత్యేక అంశమును చూడుము.

**58:6-7 "నే నేర్పరచుకొనిన ఉపవాసము గదా"** దేవుడు నిజంగా తన ప్రజలనుండి ఏమి కోరుకొంటున్నాడో పట్టిక చేశాడు (అది., అనుదిన సాంఘిక న్యాయము, చూ. నిర్గ. 21:2; లేవీ. 25:39-41; ద్వితీ. 15:12; మరియు యిర్మియా 34:8-11, ఇది ఉత్సవ సంవత్సరాన్ని సూచిస్తున్నది; తీతు 1:16).

1. దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు - *Piel* భావరూపక సంపూర్ణము, BDB 834, KB 986
2. కాడిమాను మోకులు తీయుటయు - *Hiphil* భావరూపక సంపూర్ణము, BDB 684, KB 736
3. బాధింపబడినవారిని విడిపించుటయు - *Piel* భావరూపక సంపూర్ణము, BDB 1018, KB 1511
4. ప్రతి కాడిని విరుగగొట్టుటయు - *Piel* సకర్మక అసమాపక క్రియ, BDB 954, KB 1285
5. నీ ఆహారము ఆకలిగొనినవారికి పెట్టుటయు - *Qal* భావరూపక సంపూర్ణము, BDB 828, KB 969
6. దిక్కుమాలిన బీదలను నీ యింట చేర్చుకొనుటయు - *Hiphil* అసంపూర్ణ క్రియ, BDB 97, KB 112, చూ. మత్తయి. 25:35; రోమా. 12:13; 1 తిమోతి 3:2; తీతు 1:8; హెబ్రీ. 13:2; 1 పేతురు. 4:9
7. వస్త్రహీనునికి వస్త్రము లిచ్చుటయు - *Piel* సంపూర్ణము, BDB 491, KB 487, చూ. యాకోబు 2:14-18
8. నీ రక్త సంబంధికి ముఖము తప్పింపకుండుటయు - *Hithpael* సంపూర్ణము, BDB 761, KB 834, చూ. 1 తిమోతి. 5:8

ఇది మత్తయి 25:31-46 లో మహిమాన్వితుడైన మెస్సయ యొక్క గొఱ్ఱెల (నమ్మకమైన విశ్వాసులు) నుండి మేకలను (స్వార్ధపరులైన అవిశ్వాసులు) వేరుచేయట అనే అంశానికి ఇదే మూలమై ఉంది. ఇది క్రియాశీలక-విశ్వాసము కాదు కాని పతనము యొక్క ఫలితాలకు (స్వార్థము) భిన్నంగా ఉన్న జీవినశైలి (ఇతరుల కొరకు) యొక్క ఋజువు.

**58:8-9b** ఒకవేళ వారు మారుమనస్సు పొంది జీవినశైలి విశ్వాసాన్ని ప్రదర్శించనట్లైతే, ఇది పునరుద్ధరణ యొక్క వాగ్ధానముగా ఉంది. నిజమైన విశ్వాస్యత ఏమి తెచ్చుపెట్టుతుందో గమనించండి.

1. నీ వెలుగు వేకువ చుక్క  వలె ఉదయించును
2. స్వస్థత నీకు శీఘ్రముగా లభించును
3. నీ నీతి నీ ముందర నడచును
4. యెహోవా మహిమ నీ సైన్యపు వెనుకటి భాగమును కావలికాయును
5. నీవు పిలువగా యెహోవా ఉత్తర మిచ్చును
6. నీవు మొఱ్ఱపెట్టగా ఆయన "నేనున్నాను" అనును (చూ. 65:1)

తన ప్రజలు వీటిని చేయాలని యెహోవా కోరుకొంటున్నాడు, కాని వారి పాపము మరియు తిరుగుబాటు తీర్పు మరియు ఎడబాటుకు కారణమైంది!

▣ **"యెహోవా మహిమ నీ సైన్యపు వెనుకటి భాగమును కావలికాయును"** ఇది వారు అరణ్యప్రయాణములో ఉన్నప్పుడు వారికి కాపుదలగా ఉండిన *Shekinah* మహిమామేఘము వలె ఇది సూచిస్తున్నది (చూ. నిర్గ. 14:19 మరియు యెషయా 52:12).

**58:9c-10 "యెడల"** ఇది (చూ. 9 మరియు 10 వచనాలు) దేవుని యొక్క తన ప్రజలతో ఇచ్చిపుచ్చుకొనే నిబంధన సంబంధ యొక్క షరతు విషయాన్ని తెలియజేస్తున్నది. షరతులను గమనించండి.

1. కాడిమాను మోకులు తీయును
2. వేలుపెట్టి చూపుట మానుము, చూ. సామె. 6:13
3. చెడ్డదానిని బట్టి మాట్లాడుల మానుము
4. ఆశించిన దానిని ఆకలిగొనినవానికి ఇవ్వుము (*Hiphil* జస్సివు, BDB 807, KB 920)
5. శ్రమపడినవానిని  తృప్తిపరచుము

**58:9 "వేలెత్తి చూపుట"** ఇది చెడు శారీరిక చిహ్నాలు మరియు పదాలను సూచిస్తున్నది (చూ. సామె. 6:13).

**58:10c-12** "అప్పుడు" (ఆశీర్వాదము) అనేది చెప్పబడిన షరతుల నిబంధన యొక్క భాగమై ఉంది (చూ. లేవీకాండము 26; ద్వితీయోపదేశకాండము 28-29)

1. చీకటిలో నీ వెలుగు ప్రకాశించును
2. అంధకారము నీకు మధ్యాహ్నమువలె నుండును
3. యెహోవా నిన్ను నిత్యము నడిపించును
4. ఆయన నిన్ను తృప్తిపరచును
5. యెహోవా నీ యెముకలను బలపరచును

6. నీవు నీరు కట్టిన తోటవలె ఉందువు
7. ఎప్పుడును ఉబుకుచుండు నీటి ఊటవలెను ఉండెదవు
8. పూర్వీక కట్టడాలను నీవు తిరిగి కట్టుదువు
**9.** అనేకతరముల క్రిందట పాడైపోయిన పునాదులను నీవు మరల కట్టెదవు
10. విరుగబడినదానిని బాగుచేయువాడవని నీకు పేరుపెట్టుదురు
11. త్రోవలు సిద్ధపరచువాడని నీకు పేరుపెట్టెదరు

యెహోవా యొక్క సన్నిధి మరియు ఆశీర్వాదాలను చెప్పడానికి ప్రవక్త అనే ఊహాభావ ఆధారాలను ఉపయోగించాడు.

1. వెలుగు వర్సెస్ అంధకారము
2. గొఱ్ఱెల కాపరి యొక్క సాదృశ్యమే
3. వ్యవసాయపరమైన ఆశీర్వాదము
4. తిరిగి కట్టే ఊహాభావము

**58:11** ఈ వచనములో రెండు పాఠ్యభాగ సంబంధిత అంశాలు ఉన్నాయి.

1. 11b వచనము

   **NASB** **"నీ ఆశను తృప్తిపరచును"**

   **NKJV** **"కరువుకాలమున నీ ప్రాణమును తృప్తిపరచును"**

   **TEV** **"మంచి విషయాలతో నిన్ను తృప్తిపరచును"**

   **NJB** **"దహించివేయబడిన భూమియందు నీ అవసరాలను తీర్చును"**

   **JPSOA** **"ఎండిపోయిన స్థలములలో నీ దప్పికను ఆయన తీర్చును"**

   **Peshitta** **"మంచి ఆహారముతో ఆయన నీ ప్రాణమును తృప్తిపరచును"**

   **LXX** **"సరిగ్గా నీ ప్రాణము ఆశించినట్లు ఆయన నిన్ను తృప్తిపరచును"**

   "ఆశించినట్లు" అనేది *nephesh* (BDB 659) పదము, దీనికి అనేక శబ్ధార్థాలు ఉన్నాయి.

   "దహించబడిన స్థలాలు" అనే పదము ఇక్కడ మాత్రమే ఉంది (BDB 850, KB 1019), దీని అర్థము సరిగా తెలియదు.

2. 11e వచనము

   NASB, JKJV "ఎప్పటికిని ఉబుకుచుండు నీటి ఊట"

   MT యొక్క క్రియ (BDB 469, KB 467, *Piel* అసంపూర్ణము) కు అర్థము "అబద్ధమాడుటకు" లేక "మోసగించుటకుజ" దీని భావము చూడడానికి "దేవుడిచ్చే జలము ఎప్పటికి 'అబద్ధమాడవు' లేక "మోసగించవు" వలె ఉంది (అది., ఎప్పటికి ప్రవహిస్తాయి [NJB])

**58:12**

**NASB** **"నివసించడానికి వీలుగా త్రోవలను సిద్ధపరచువాడు"**

**JPSOA** **"నివాసయోగ్యముగా సందువీథులను సరిచేయువాడు"**

**LXX** **"వారు విశ్రాంతి తీసికొనుటకు వాటి మధ్య దారులను సిద్ధపరచెదవు"**

**Peshitta** **"నివసించుటకు దారులను సరిచేయువాడు"**

**REB** **"పాడైన గృహాలను సరిచేయువాడు"**

MT లో "దారులు" (BDB 677) అని ఉంది, బహుశా దీనిని "వీధులు" అని అర్థం చేసికొనవచ్చును, ఎందుకంటే క్రియ "నివసించుటకు" అని ఉంది (*Qal* భావరూపక నిర్మాణము, BDB 442, KB 444).

| NASB (సవరించబడిన) వాక్యభాగము: 58:13-14 |
|---|
| **13నా విశ్రాంతిదినమున వ్యాపారము చేయకుండ<br>నాకు ప్రతిష్ఠితమైన దినమని నీవు ఊరకుండినయెడల<br>విశ్రాంతిదినము మనోహరమైనదనియు<br>యెహోవాకు ప్రతిష్ఠితదినమనియు ఘనమైనదనియు అనుకొని<br>దాని ఘనముగా ఆచరించినయెడల<br>నీకిష్టమైన పనులు చేయకయు<br>వ్యాపారము చేయ కయు<br>లోకవార్తలు చెప్పుకొనకయు ఉండినయెడల<br>14నీవు యెహోవాయందు ఆనందించెదవు<br>దేశముయొక్క ఉన్నతస్థలములమీద నేను నిన్నెక్కిం చెదను<br>నీ తండ్రియైన యాకోబు స్వాస్థ్యమును<br>నీ యనుభవ ములో ఉంచెదను యెహోవా సెలవిచ్చిన వాక్కు ఇదే.** |

**58:13-14** ఈ చరణము విశ్రాంతి దినమునకు విధేయత ఒక ఆవశ్యకముగా, ఒక వ్యక్తి యొక్క ప్రవర్తన మరియు విశ్వసనీయత తెలిసుకొనే విధంగా ఉపయోగింపబడింది.

1. నీ సొంత ఆనందముల నుండి యెహోవా యొక్క విశ్రాంతిదినమునకు తిరుగుము (చూ. 13వ. వచనము)
2. విశ్రాంతి దినమును "ఘనమైనదిగా" ఎంచి దాని యందు ఆనందించుము (క్రియ כבד, BDB 457, KB 455, 13వ. వచనములో రెండుసార్లు ఉపయోగింపబడింది)

తిరిగి మళ్ళీ షరతులు ఉన్న నిబంధనను గమనించండి ("యెడల...అప్పుడు"). వచ్చే ప్రయోజనాలు 14b,c వచనాలలో పట్టిక చేయబడ్డాయి.

**58:**13 "విశ్రాంతి దినము" నిర్గమకాండము 20:8-11 మరియు యెషయా 56 చూడుము. క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: విశ్రాంతి దినము (పా.ని)** SPECIAL TOPIC: SABBATH (OT)

### ప్రత్యేక అంశము: విశ్రాంతి దినము (పా.ని)

"విశ్రాంతి" లేక "ముగింపు" (BDB 992) అనే అర్థానిచ్చే హెబ్రీ పదము నుండి ఇది వచ్చింది. దేవుడు ఆరు దినములు ప్రారంభ సృష్టిని పూర్తి చేసి తన పనినుండి ఏడవరోజు విశ్రాంతి తీసుకొన్న విషయానికి ఇది సంబంధము కలిగి ఉన్నది (చూ. ఆది. 2:1-3). దేవుడు అలసి పోయాడు కాబట్టి విశ్రాంతి తీసుకొనలేదు గాని (1) అది పూర్తి చేయబడింది, మంచిదిగా ఉండినది (చూ. ఆ.కా. 1:31) మరియు (2) ఒక క్రమ బద్ధమైన ఆరాధన మరియు విశ్రాంతి మానవునికి ఇవ్వాలని అలా చేశాడు. ఆది. 2:2-3తో ఆరాధన దినము అనేది ఉపయోగానికి వచ్చింది,

ఇక్కడ యెహోవా యొక్క విశ్రాంతి జంతువులకు (చూ. నిర్గ. 23:12 మరియు మానవాళికి (మానవులకు ఒక క్రమమైన పని, విశ్రాంతి, ఆరాదన అవసరము) ఒక విధానం వలె ఉపయోగపడింది. ఆది కాండము 1వ అధాయములో చెప్పబడిన మిగిలిని దినాలలాగే విశ్రాంతి దినము కూడా సాయింతరము ప్రారంభమవుతుంది. కాబట్టి విశ్రాంతి దినము శుక్రవారం సాయింతరము నుండి శనివారం సాయింతరము వరకు ఉంటుంది. దీనిని ఏవిధంగా ఆచరించాలి లాంటి విషయాలన్ని నిర్గమకాండము (ముఖ్యముగా 16, 20,31 మరియు 35 అధ్యాయాలలో) మరియు లేవీకాండము (ముఖ్యముగా 23-26వ అధ్యాయాలలో)లలో ఇవ్వబడ్డాయి. ఇశ్రాయేలీయుల చేత ఈ ప్రత్యేక దినము యొక్క ఆచరణ మొదట నిర్గ. 16:25-26 లో మన్న కొరకు గుమికూడినప్పుడు ప్రారంభమైంది. ఆ తరువాత ఇది "పది పదాలు" లలో ఒక భాగమైంది (చూ. నిర్గ. 20:8-11; ద్వితీ. 5:12-15). నిర్గమకాండము 20 లోని పది ఆజ్ఞలకు మరియు ద్వితీయోపదేశకాండము 5 లోని పది ఆజ్ఞలకు స్వల్ప తేడా ఉందని చెప్పడానికి ఇది మంచి ఉదాహరణ. ద్వితీయోపదేశకాండము కనాలనులో ఇశ్రాయేలు వ్యవసాయపరమైన జీవితానికి స్థిరపడడానికి సిద్ధబాటును గురించి చెపుతున్నది.

పరిసయ్యులు నిబంధనలకు వారి తర్కణ మాటలను కలిపి మరెన్నో నియమాలను ఇందులో పొందుపరచారు. చాలాసార్లు యేసు కావాలనే వారికున్న పట్టింపు నియమాలను త్రోసిపుచ్చి, వాటికి సంబధించిన సూచిక క్రియలు చేసి వారితో తర్కణకు దిగేవాడు. వారి స్వనీతి న్యాయాలను, ప్రేమరాహిత్యాని యేసు త్రోసిపుచ్చాడు కాని, విశ్రాంతి దినాన్ని కాదు.

Copyright © 2014 Bible Lessons International

**58:14 "యెహోవా సెలవిచ్చిన మాట ఇదే"** ఇది దేవుని యొక్క వాగ్దానాల విశ్వసనీయత మరియు శక్తిని తెలియజేస్తున్నది (చూ. యెషయా 55:11)!

## చర్చించుకోడానికి ప్రశ్నలు

ఇది ఒక అధ్యయనం చేయడానికి మార్గదర్శకంగా ఉంచబడిన వాఖ్యానం, అనగా దీని అర్థము బైబిలును విశ్లేషించుకోడానికి నీవే సొంత బాధ్యను వహించవలసి ఉంటుంది. మనలో ప్రతి ఒక్కరు వారి వారికి ఇవ్వబడిన వెలుగులో నడవాలి. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ ఈ వ్యాఖ్యానంలో ప్రధానమైనవి. దీనిని నీవు ఒక వ్యాఖ్యానకుని కొరకు వదులుకొన కూడదు.

ఈ తర్కణకొరకు ఇవ్వబడిన ప్రశ్నలు ఈ గ్రంథములోని భాగము యొక్క ప్రధాన అంశాలను ద్వారా నీవు ఆలోచించుకొనడానికి సహాయపడడానికి ఇవ్వబడ్డాయి. అవి నిర్ధారకాలు కావు, అవి ఆలోచనను రేకెత్తించడానికి ఉద్దేశింపబడి ఉన్నాయి.

1. బైబిలుపరమైన విశ్వాసానికి మరియు మతపరమైన విశ్వాసానికి తేడా ఏమిటి?
2. నైతిక విలువలు ఎలా సిద్ధాంతాలతో సంబంధము కలిగి ఉన్నాయి?
3. ఉపవాసము యొక్క ఉద్దేశ్యము ఏమిటి?
4. విశ్రాంతి దినము యొక్క ఉద్దేశ్యము ఏమిటి? మన కాలములో ఇది అంగీకారయోగ్యమేనా?

# యెషయా 59

### ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దేవుని నుండి దూరమగుట | దేవుని నుండి దూరమగుట | జాతి మారుమనస్సుకు పిలుపు | ప్రజల యొక్క పాపమును ప్రవక్త ఖండించుట | పశ్చాత్తాప కీర్తన |
| 59:1-8 | 59:1-3 | 59:1-8 | 59:1-3 | 59:1-4 |
| (1-8) | (1-3) | (1-8) | (1-3) | (1-4) |
| | 59:4-5 | | 59:4-8 | |
| | (4-5) | | (4-8) | |
| | | | | 59:5-8 |
| | | | | (5-8) |
| | 59:6-8 | | | |
| | (6-8) | | | |
| దుష్టత్వము యొక్క ఒప్పుకోలు | పాపము ఒప్పుకొనబడుట | | ప్రజలు వారి పాపములను ఒప్పుకొనుట | |
| 59:9-15a | 59:9-15a | 59:9-15a | 59:9-11 | 59:9-11 |
| (9-15a) | (9-15a) | (9-15a) | (9-11) | (9-11) |
| | | | 59:12-15a | 59:12-15a |
| | | | (12-15a) | (12-15a) |
| | సీయోను యొక్క విమోచకుడు | | తన ప్రజలను కాపాడుటకు యెహోవా సిద్ధపడుట | |
| 59:15b-20 | 59:15b-19 | 59:15b-19 | 59:15b-21 | 59:15b-20 |
| (15b-20) | (15b-19) | (15b-19) | (15b-21) | (15b-20) |
| | 59:20 | 59:20 | | ప్రవచనము |
| | (20) | (20) | | |
| 59:21 | 59:21 | 59:21 | | 59:21 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఈ యెషయా గ్రంథ భాగంలో వివిధ పద్యాలు (అది., అధ్యాయాలు) ఎలా ఒకదానికి ఒకటి సంబంధము కలిగి ఉన్నాయో చెప్పడం కష్టము. R. K. Harrison యెషయా గ్రంథము యెషయా మరణించిన తరువాత ఆయన యొక్క బోధలు/ఉపదేశాలు/రచనల యొక్క ఒక సంకలన గ్రంథము అని చెప్పడాన్ని నేను సమర్థిస్తున్నాను. ఇది ఒక తూర్పుప్రాంత విధానంలో కూర్చబడి ఉంది (ప్రాతిపదిగాపూర్వకము, పద విన్యాసము), ఒక ప్రాశ్చాత్య క్రమబద్ధక విధానంలో కాదు.

B. ఈ ప్రవచనాలను గురించి ఎవరైతే ఆశ్చర్యపడవచ్చు.
   1. అవి బహుళ నెరవేర్పులుగా ఉన్నాయా (అది., 7:14; మరియు దాని. 11:31; 12:11)?
   2. నిబంధనకు ఎన్ని ప్రయోజనాలు ఉన్నా (చూ. రోమా 9:4-5) వారు అనుసరించలేరు అని తెలిసినా, ఇశ్రాయేలు పట్ల దేవుని యొక్క హృదయము మరియు ఆశను అవి తెలియపర్చుతున్నాయా?
   3. ఇవి యెషయా పరిచర్యలోని వివిధ కాలాలలో, ఇశ్రాయేలు చరిత్రలో వివిధ కాలాలను ఉద్దేశించిన పద్యాలు/ప్రవచనాలుగా ఉండి, ఆధునికలు అర్థంచేసికోలేని విధంగా ఇప్పుడు వీటిని కూర్చినారా?

C. ఆధునిక వ్యాఖ్యాతలు ఈ క్రింది విషయాలను గుర్తించుకోవాలి
   1. ఇది పద్యకావ్యము, చారిత్రాత్మక వృత్తాంతము కాదు
   2. వాటి ప్రత్యేకమైన చారిత్రాత్మ పరిస్థితిలు లేకుండా ఈ పద్యాలు ప్రదర్శించబడ్డాయి
   3. ఇందులోని చాలా పదాలు బైబిలులో ఒకసారి మాత్రమే ఉపయోగించబడ్డాయి లేక సెమిటికు సాహిత్యముగా పిలువబడ్డాయి.
   4. పద్యకావ్యము యొక్క కొన్ని వరుసల నుండి చెప్పబడిన పిడివాద సిద్ధాంతాల విషమై జాగ్రత్త వహించండి. వీటిని గమనించడానికి ప్రయత్నించండి
      a. సమాంతరత్వము

b. ముఖ్యంగా యెషయా మరియు మీకాలోని సమాంతర వాక్యభాగాలు

c. క్రొ.ని. యొక్క పాత్ర/అంశాల యొక్క ప్రయోగాలు (చూ. F. F. Bruce, *Answers To Questions* (ఆన్సర్ టు క్వెచ్చన్స్), 87-88 పేజీలు)

D. Jewish Study Bible (పే. 901) దీనిని మూడు భాగాలుగా చూస్తున్నది.

1. ప్రజల యొక్క పాపములను గురించి ప్రవక్త మాట్లాడుతున్నాడు (అది., సమూహికంగా)
2. జాతిలోని విశ్వాసులు తమ పాపములను గుర్తించడము (వ్యక్తిగతంగా)
3. ప్రవక్త యెహోవా యొక్క ఈ క్రింది గుణాలను ప్రకటించుట

a. ఎవరైతే మారుమనస్సునొందుతారో వారి యెడల కనికరము (చూ. 20,21 వచనాలు)

b. కఠిన హృదయులకు తీర్పు

(1) యూదులు

(2) ద్వీపములు (అది., అన్యులు)

**పదము మరియు పదబంధాల అధ్యయనం**

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 59:1-8**

**1రక్షింపనేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు**
**విననేరక యుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు**
**మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను**
**2మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగు పరచెను**
**గనుక ఆయన ఆలకింపకున్నాడు.**
**3మీ చేతులు రక్తముచేతను**
**మీ వ్రేళ్లు దోషముచేతను అపవిత్రపరచబడియున్నవి**
**మీ పెదవులు అబద్ధములాడుచున్నవి**
**మీ నాలుక కీడునుబట్టి మాటలాడుచున్నది.**
**4నీతినిబట్టి యెవడును సాక్ష్యము పలుకడు**
**సత్యమునుబట్టి యెవడును వ్యాజ్యెమాడడు**
**అందరు వ్యర్థమైనదాని నమ్ముకొని మోసపుమాటలు పలుకుదురు**
**చెడుగును గర్భము ధరించి పాపమును కందురు.**
**5వారు మిడునాగుల గుడ్లను పొదుగుదురు**
**సాలెపురుగు వల నేయుదురు**
**ఆ గుడ్లు తినువాడు చచ్చును**
**వాటిలో ఒకదానిని ఎవడైన త్రొక్కినయెడల విష సర్పము పుట్టును.**
**6వారి పట్టు బట్టనేయుటకు పనికిరాదు**

**వారు నేసినది ధరించుకొనుటకు ఎవనికిని వినియోగింపదు**

**వారి క్రియలు పాపక్రియలే వారు బలాత్కారము చేయువారే.**

**[7]వారి కాళ్లు పాపముచేయ పరుగెత్తుచున్నవి**

**నిరపరాధులను చంపుటకు అవి త్వరపడును**

**వారి తలంపులు పాపహేతుకమైన తలంపులు పాడును**

**నాశనమును వారి త్రోవలలో ఉన్నవి**

**[8]శాంతవర్తనమును వారెరుగరు**

**వారి నడవడులలో న్యాయము కనబడదు**

**వారు తమకొరకు వంకరత్రోవలు కల్పించుకొను చున్నారు**

**వాటిలో నడచువాడెవడును శాంతి నొందడు.**

**59:1-2** ఈ ప్రారంభ వచనాలు స్పష్టంగా ఇశ్రాయేలీయులకు దేవుని యొక్క వాగ్దానాల సమస్యను చూపుతున్నది; ఇది ఆయన వాక్యము, స్వభావలక్షణము లేక శక్తికి సంబంధించినది కాదు కాని వారు తిరిగి తిరిగి, నిరంతరము చేస్తున్న పాపమునకు సంబంధించినది.

1వ. వచనము తన కాలములో తాను వినిన ఇశ్రాయేలు ప్రశ్నలకు ప్రవక్త యొక్క పతిస్పందనను ప్రతిబింబిస్తున్నది (అది., యెహోవా చేసిన వాగ్దానాలు ఏమయ్యాయి?). యెషయా ప్రజల యొక్క సణుగును అనేకసార్లు నమోదుచేశాడు (అది., 40:27; 49:4,14).

**59:1 "హస్తము"** ఇది ఒక కార్యము కొరకు పలుమార్లు ఉపయోగింపబడుతున్న హెబ్రీ బాషీయపదం (చూ. 51:9). 40:2 లోని ప్రత్యేక అంశమును చూడుము.

దేవుణ్ని గురించి చెప్పడానికి ఎన్ని మానవ శరీర అవయవాలు ఉపయోగించబడ్డాయో గమనించండి (41:2 లోని ప్రత్యేక అంశమును చూడండి).

1. హస్తము
2. చెవి
3. ముఖము

అలాగే మానవ దుష్టత్వాన్నిగురించి చెప్పడానికి ఎన్ని మానవ శరీర భాగాలు ఉపయోగింపబడ్డాయో గమనించండి.

1. చేతులు, 3వ. వచనము
2. చేతివేళ్ళు, 3వ. వచనము
3. పెదవులు, 3వ. వచనము
4. నాలుక, 3వ. వచనము
5. 8వ. వచనములో సూచనప్రాయంగా పాదములు

**59:2 "మరుగుపరచెను"** ఈ పదము (BDB 457, KB 455, *Qal* సంపూర్ణము) నకు అర్థము "బరువుగా ఉండుట", "భారముగా ఉండుట," లేక "గౌరవింపబడుట." ఈ సందర్భములో ఇది వినలేకపోవడాన్ని సూచిస్తున్నది. ఇది ఆది. 48:10 లోని "కన్నులు" మరియు నిర్గ. 9:7 లోని ఫరోరాజు యొక్క "హృదయము" అనే విధంగానే ఇక్కడ ఉపయోగించబడింది.

▣ **"మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను"** క్రియ (BDB 95, KB 110, *Hiphil* అసమాపక క్రియ) అనే విధాలుగా ఉపయోగింపబడింది.

1. ఆది. 1:4 లోదేవుడు వెలుగును చీకటిని వేరుచేసెను
2. దేవుడు ఇశ్రాయేలీయులను ఇతర ప్రజల నుండి వేరుగా ఉంచాడు
3. పవిత్రతకు మరియు అపవిత్రతకు మధ్య భేదమును కలుగజేశాడు
4. రెండు భాగాలుగా విభజించాడు (అది., బలులు)
5. యెహోవా మరియు మోషే లేవీయులను వేరుగా ఉంచారు (ముఖ్యంగా అహరోను, 1 దిన. 23:13)
6. ఇశ్రాయేలు నుండి ఒక వ్యక్తిని తీసివేశాడు (చూ. ద్వితీ. 29:30)
7. పరదేశీయులను మినహాయించాడు (చూ. నెహెమ్యా 13:3)
8. గాయకులను వేరుచేశాడు
9. ఒకని సమాజము నుండి ఒకనిని పరదేశీయులు మరియు అన్యుల నుండి వేరుచేశాడు (చూ. ఎజ్రా 6:21; 9:1; 10:11; నెహె. 9:2)
10. ఒకనిని ఒక నాయకుడుగా వేరుచేశాడు (అది., దావీదు, 1 దిన. 12:8)

ఈ సందర్భములో ఇది ఒక ప్రత్యేక భావంతో ఉపయోగింపబడింది. ఇశ్రాయేలు యొక్క పాపము నిబంధన ప్రజలను భావావేశితపూరితంగాను మరియు ఆత్మసంబంధముగాను నిబంధన దేవుని నుండి మరియు ఆయన సన్నిధి, వాగ్ధానాలు, అనుగ్రహాలు, కాపుదల నుండి వేరుచేశాయి!

ఈ ఘోర ఆత్మసంబంధ పరిస్థితిని ఉదహరించడానికి తరువాత వస్తున్న పద్యకావ్య వరుస ఒక విధానంగా ఉంది. దేవుడు వారిదగ్గర నుండి తన ముఖమును దాచుకొన్నాడు (అది., వారి ప్రార్ధనలు ఆయన వినలేదు)!

**59:3-8** ఈ వచనాలు వేరుపరచుటకు కారణాలైన ఇశ్రాయేలు పాపములను పట్టిక చేశాయి (సమాంతర వరుసలలో)

1. మీ చేతులు రక్తము చేత అపవిత్రపరచబడి ఉన్నాయి, 3 వ. వచనము
2. మీ పెదవులు అబద్దములాడుచున్నవి, 3వ. వచనము
3. న్యాయస్థానములు మోసగిస్తున్నాయి, 4వ. వచనము (నాలుగు భావరూపక సంపూర్ణాలను గమనించండి)
4. చెడు మరియు హింస కొరకు మీరు ప్రణాళికలు వేశారు, 5-7 వచనాలు (చూ. యోబు 8:14-15; 15:35; సామె. 1:16; 7వ. కొరకు రోమా. 3:15-17 చూడుము).
5. శాంతి (చూ. 26:3,12; 57:20-21; లూకా 1:79) కాని లేక న్యాయము కాని వారి మార్గములలో లేదు, 8వ. వచనము (నాలుగు సంపూర్ణ క్రియలను గమనించండి)

**59:4** 13వ. వచనము వలె 4వ. వచనము దుష్ట మానవ ప్రవర్తనను తెలియజేయడానికి భావరూపక సంపూర్ణ క్రియను ఉపయోగించింది.

**1.** వ్యర్థమైన దానిని నమ్ముకొందురు, *Qal*. BDB 105, KB 120
**2.** వారు అబద్ధమాడుదురు, *Piel*, BDB 180, KB 210
**3.** చెడుగును గర్భము ధరించెదరు, *Qal*, BDB 247, KB 255 (చూ. యోబు 15:35)
**4.** మోసపుమాటలు పలుకుదురు, *Hiphil* BDB 408, KB 411

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 59:9-20**

9 కావున న్యాయము మాకు దూరముగా ఉన్నది
నీతి మమ్మును కలిసికొనుటలేదు
వెలుగుకొరకు మేము కనిపెట్టుకొనుచున్నాము గాని
చీకటియే ప్రాప్తించును ప్రకాశముకొరకు ఎదురుచూచుచున్నాము గాని
అంధకారములోనే నడచుచున్నాము
10 గోడ కొరకు గ్రుడ్డివారివలె తడవులాడుచున్నాము
కన్నులు లేనివారివలె తడవులాడుచున్నాము
సంధ్యచీకటియందువలెనే మధ్యాహ్నకాలమున కాలు జారి పడుచున్నాము
బాగుగ బ్రతుకుచున్నవారిలోనుండియు చచ్చినవారి వలె ఉన్నాము.
11 మేమందరము ఎలుగుబంట్లవలె బొబ్బరించుచున్నాము
గువ్వలవలె దుఃఖరవము చేయుచున్నాము
న్యాయముకొరకు కాచుకొనుచున్నాము గాని
అది లభించుటలేదు
రక్షణకొరకు కాచుకొనుచున్నాము గాని
అది మాకు దూరముగా ఉన్నది
12 మేము చేసిన తిరుగుబాటుక్రియలు నీ యెదుట విస్తరించియున్నవి
మా పాపములు మామీద సాక్ష్యము పలుకుచున్నవి
మా తిరుగుబాటుక్రియలు మాకు కనబడుచున్నవి.
మా దోషములు మాకు తెలిసేయున్నవి.
13 తిరుగుబాటు చేయుటయు యెహోవాను విసర్జించుటయు
మా దేవుని వెంబడింపక వెనుకదీయుటయు
బాధకరమైన మాటలు విధికి వ్యతిరిక్తమైన మాటలు పచించుటయు
హృదయమున యోచించుకొని అసత్యపుమాటలు పలు కుటయు
ఇవియే మావలన జరుగుచున్నవి.
14 న్యాయమునకు ఆటంకము కలుగుచున్నది
నీతి దూరమున నిలుచుచున్నది
సత్యము సంతవీధిలో పడియున్నది
ధర్మము లోపల ప్రవేశింపనేరదు.
15 సత్యము లేకపోయెను
చెడుతనము విసర్జించువాడు దోచబడుచున్నాడు
న్యాయము జరుగకపోవుట యెహోవా చూచెను
అది ఆయన దృష్టికి ప్రతికూలమైయుండెను.
16 సంరక్షకుడు లేకపోవుట ఆయన చూచెను

**మధ్యవర్తి లేకుండుట చూచి ఆశ్చర్యపడెను.**
**కాబట్టి ఆయన బాహువు ఆయనకు సహాయము చేసెను**
**ఆయన నీతియే ఆయనకు ఆధారమాయెను.**
**[17]నీతిని కవచముగా ఆయన ధరించుకొనెను**
**రక్షణను తలమీద శిరస్త్రాణముగా ధరించుకొనెను**
**[18]ప్రతిదండనను వస్త్రముగా వేసికొనెను**
**ఆసక్తిని పైవస్త్రముగా ధరించుకొనెను**
**వారి క్రియలనుబట్టి ఆయన ప్రతిదండన చేయును**
**తన శత్రువులకు రౌద్రము చూపును**
**తన విరోధులకు ప్రతికారము చేయును**
**ద్వీపస్థులకు ప్రతికారము చేయును.**
**[19]పడమటి దిక్కుననున్నవారు యెహోవా నామమునకు  భయపడుదురు**
**సూర్యోదయ దిక్కుననున్నవారు ఆయన మహిమకు భయపడుదురు**
**యెహోవా పుట్టించు గాలికి కొట్టుకొనిపోవు ప్రవాహ జలమువలె ఆయన వచ్చును.**
**[20]సీయోనునొద్దకును యాకోబులో తిరుగుబాటు చేయుట  మాని**
**మళ్లుకొనిన వారియొద్దకును విమోచకుడు  వచ్చును**
**ఇదే యెహోవా వాక్కు.**

**59:9-11** ఈ వచనాలు ఇశ్రాయేలు పాప ఫలితాలను తెలియజేస్తున్నాయి (3-8 వచనాలు).

1. న్యాయము మాకు దూరంగా ఉన్నది
2. నీతి మమ్మును కలిసికొనుట లేదు
3. వెలుగుకొరకు మేము కనిపెట్టుకొనుచున్నాము గాని చీకటియే ప్రాప్తించును
4. ప్రకాశముకొరకు ఎదురుచూచుచున్నాము గాని అంధకారములోనే నడచుచున్నాము
5. గోడ కొరకు గ్రుడ్డివారివలె తడవులాడుచున్నాము (BDB 178, KB 206, *Piel* ఉద్బోధకము, రెండుసార్లు, చూ. ద్వితీ. 28:29; యిర్మీయా 13:16; ఆమోసు 5:18,20)
6. ఎలుగుబంట్లవలె బొబ్బరించుచున్నాము
7. గువ్వలవలె దుఃఖరవము చేయుచున్నాము
8. న్యాయముకొరకు కాచుకొనుచున్నాము గాని అది లభించుటలేదు
9. రక్షణకొరకు కాచుకొనుచున్నాము గాని అది మాకు దూరముగా ఉన్నది

6వ. సంఖ్య ఒక సాదృశ్యముగా ఉంది, పా.ని. కేవలం ఇక్కడ మాత్రమే ఉపయోగింపబడింది.  దీనిని TEV దీనిని మరియు తదుపరి వరుసను "మేము భయపడి, దిగులుపడ్డాము" అని తర్జుమా చేసింది (వ్యాఖ్యానము).  NASB Study Bible ఫూట్ నోట్ దీనిని ఒక "అసహనము మరియు చిరాకు పడిన" అని సూచించింది.

7వ.సంఖ్య యొక్క సాదృశ్యము 38:14; యెహె. 7:16; మరియు నెహూము 2:7 లో కనుగొనగలము.

**59:12** 12వ. వచనము ప్రస్తుత ఆత్మ స్థితిని తెలియజేస్తున్నది.

1. ఇశ్రాయేలీయుల తిరుగుబాట్లు యెహోవా యెదుట విస్తరించి ఉన్నవి
2. ఇశ్రాయేలు పాపము వారికి విరోధంగా సాక్ష్యము పలుకుచున్నాయి
3. ఇశ్రాయేలు దోషములు వారివద్దే ఉన్నాయి
4. ఇశ్రాయేలు పాపములు వారికి కనబడుతున్నాయి

గమనించండి, ఎజ్రా లాగానే యెషయా నిబంధన ప్రజల సామూహిక పాపమును ఒప్పుకొంటున్నాడు (చూ. ఎజ్రా 9:6-7). ఇదే ప్రాయశ్చిత్త దినమున ప్రధానయాజకుడు చేసినది (చూ. లేవీకాండము 16). వ్యక్తిగత పాపము మరియు దానికి ప్రతిఫలము లాగానే సామూహిక దోషములు వాటి ఫలితాలతో ఉంటాయి!

**59:13** 13వ. వచనము పాపములను తెలియజేస్తున్నది.

1. తిరుగుబాటుచేయుట - BDB 833, KB 981, *Qal* భావరూపక సంపూర్ణక్రియ
2. యెహోవాను విసర్జించుట - BDB 471, KB 469, *Piel* భావరూపక సంపూర్ణక్రియ
3. దేవుని వెంబడింపక వెనుకదీయుట - BDB 690, KB 744, *Niphal* భావరూపక సంపూర్ణక్రియ
4. బాధకరమైన మాటలు విధికి వ్యతిరిక్తమైన మాటలు వచించుట - BDB 180, KB 210, *Piel* భావరూపక సంపూర్ణక్రియ
5. హృదయమున యోచించుకొను అసత్యపుమాటలు - BDB 247, KB 255, *Poel* భావరూపక సంపూర్ణక్రియ
6. హృదయమున యోచించుకొని అసత్యపుమాటలు పలుకుటయు / ఉచ్చరించుట - BDB 211, KB 237, *Poel* భావరూపక సంపూర్ణక్రియ

గ్రంధకర్త ఎలా కళాత్మకంగా భావరూపక సంపూర్ణ క్రియలను 4 మరియు 13 వచనాలలో ఉపయోగించాడో గమనించండి! అబ్రహాము యొక్క అవిశ్వాస సంతానము వారి జీవిన విధానం ద్వారా (చూ. తీతు 1:16) వారి వాస్తవికతను (అది., స్వార్ధము) తెలియజేసింది. యెహోవా పేరు చెప్పుకొంటారు కాని స్వార్ధము కొరకు జీవిస్తారు (చూ. 6:9-10; 29:13).

**59:14-15a** ఈ పూర్వాలోచిత ఆత్మసంబంధిత తిరుగుబాట్ల యొక్క ఫలితాలు ఏమిటి?

1. న్యాయమునకు ఆటంకము కలుగుచున్నది
2. నీతి దూరమున నిలుచున్నది
3. సత్యము సంతవీధిలో పడి ఉన్నది
4. ధర్మము లోపల ప్రవేశింపనేరదు
5. సత్యము లేకపోయినది

మానవీకరణ చేయబడడాన్ని గమనించండి! ఎవరైతే నీతిగా ఉండాలను కొంటున్నాడో వాడే గురి, వాడే పాపమునకు ఆహారం!

**59:15b-16b** ఇశ్రాయేలు, నిబంధన ప్రజలు, తనను తాను లోకానికి బయలుపరచుకోడానికి యెహోవా యొక్క ఉద్దేశ్యమై ఉన్నారు. వారు ఘోరంగా తప్పిపోయారు.

1. వారి కార్యాలు మరియు ప్రవర్తనలు విచారకరంగా ఉన్నాయి
2. అక్కడ న్యాయము లేదు
3. అక్కడ నీతిమంతుడు లేడు
4. మధ్యవర్తిత్వము చేయడానికి ఒక్కడును లేడు (చూ. యెహె. 22:30)

కాబట్టి, యెహోవా స్వయాన తానే పనిచేయవలసి వచ్చింది. ఇది యెహె. 36:22-38 లోని సిద్ధాంతానికి సమానముగా ఉంది, ఇది యిర్మియా 31:31-34 యొక్క "క్రొత్త నిబంధన" ను తెలియజేస్తున్నది.

15b-20 వచనాలలో ప్రవక్త యెహోవాను గురించి మాట్లాడడాన్ని గమనించండి. 21వ. వచనములో యెహోవా తనను గురించి తాను మాట్లాడుతున్నాడు.

**59:16d** పతనమైన మానవుని యొక్క (నిబంధన మానవాళి సయితము) అసమర్ధతను బట్టి యెహోవా కార్యము చేయాలని నిర్ణయించుకొన్నాడు.

1. ఆయన సొంత బాహువు ఆయనకు రక్షణ తెచ్చెను, చూ. 52:10; 63:5
2. ఆయన నీతియే ఆయనకు ఆధారమాయెను

"ఆయన" ఎవరు? ఈ సందర్భాన్ని బట్టి ఆయన శ్రమనొందే సేవకుడు (అది., మెస్సయ) లేక యెహోవా యొక్క ప్రవక్త (అది., యెషయా) కావచ్చు.

**59:17** యెహోవా యుద్ధానికి సిద్ధపడుతున్న ఒక "యోధుడు" వలె చెప్పబడ్డాడు. ఈ వాక్యభాగము ఎఫెసీ. 6:10-17 లో పౌలు ఉపయోగించిన సైనికుడు యొక్క ఊహాభావానికి ఆధారమై ఉండచ్చు.

1. నీతిని కవచముగా ఆయన ధరించుకొనెను
2. రక్షణను తలమీద శిరస్త్రాణముగా ధరించుకొనెను
3. ప్రతిదండనను వస్త్రముగా వేసికొనెను
4. ఆసక్తిని పైవస్త్రముగా ధరించుకొనెను

**59:18 "వారి క్రియలనుబట్టి ఆయన ప్రతిదండన చేయును"** ఇది లేఖనాలలో అనేకసార్లు వస్తున్న సత్యము.

1. యోబు 34:11
2. కీర్తన 28:4; 62:12
3. సామెతలు 24:12
4. ప్రసంగి 12:14
5. యిర్మియా 17:10; 32:19
6. మత్తయి 16:27; 25:31-46
7. రోమీయులకు 2:6; 14:12
8. 1 కొరింథీయులకు 3:8; 2 కొరింథీయులకు 5:10
9. గలతీయులకు 6:7-10
10. 2 తిమోతి 4:14
11. 1 పేతురు 1:17
12. ప్రకటన 2:23; 2012; 22:12

మానవులందరూ వారు విత్తినదానినే కోసుకొంటారు! కాలము గడుస్తున్న కొద్దీ తీసికొన్న నిర్ణయాలకు, క్రియలకు పర్యావసానాలు ఉంటాయి. దైవిక క్షమాపణ మరియు జ్ఞాపకము పెట్టుకోని దానిని బట్టి దేవునికి కృతజ్ఞతలు!

▣ **"ద్వీపములు"** ఈ పదము (BDB 15 I) యెషయా గ్రంథములోని ఈ భాగములో అనేక సార్లు ఉపయోగింపబడింది (చూ. 40:15; 41:1,5; 42:4,10,12,15; 49:1; 51:5; 59:18; 60:9; 66:19. తరచూ ఇది ఇతర జాతులు లేక అన్యజనులు అనే భావముతో ఉపయోగింపబడింది.

**59:19-20** యెహోవా యొక్క పరిహారము (BDB 168) యొక్క ఉద్దేశ్యము విమోచన (అది., యెహోవా నామమునకు భయపడుట). ఇశ్రాయేలీయుల నుండి ఒక విమోచకుడు (చూ. 41:14; 43:1; 44:22) వస్తాడు (అది., మెస్సయ). ఎవరైతే "తిరుగుతారో" వారి అందరి కొరకు ఆయన వస్తాడు (BDB 996, KB1427, *Qal* అసమాపక క్రియ, 44:22 లోని ప్రత్యేక అంశము చూడుము).

క్రొ.ని. లో యూదా అవిశ్వాసము మరియు తిరగుబాటుతో వ్యవహరిస్తున్న వాక్యము రోమీయులకు 9-11. పౌలు 11:26-27 వచనాలలో 20వ. వచనాన్ని ఉపయోగించుకొన్నాడు. పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలు ఎలా భిన్నముగా ఉండి, మళ్ళీ ఒక్కటవుతున్నాయో అర్థం చేసికోడానికి రోమా 3:21-31; 9-10; గలతీయులకు 3; హెబ్రీయులకు వ్రాసిన గ్రంధాలు క్రొ.ని. లోని మంచి వాక్యభాగాలు!

**59:19 "యెహోవా నామము"** 52:6 లోని ప్రత్యేక అంశము చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 59:21**

**[21]నేను వారితో చేయు నిబంధన యిది నీ మీదనున్న నా ఆత్మయు నేను నీ నోటనుంచిన మాటలును నీ నోటనుండియు నీ పిల్లల నోటనుండియు నీ పిల్లల పిల్లల నోటనుండియు ఈ కాలము మొదలుకొని యెల్లప్పుడును తొలగిపోవు అని యెహోవా సెలవిచ్చుచున్నాడు.**

**59:21** యెహోవా ఇశ్రాయేలుతో (లేక అబ్రహాము యొక్క ఆత్మసంబంధిత విశ్వాసులైన సంతానము, చూ. రోమా 2:28-29; 9:6; గలతీ. 6:16) మాట్లాడుతున్నాడు ("నావరకైతే"). ఆయన ఈ కిందివి వాగ్ధానము చేస్తున్నాడు

1. తన ఆత్మ
2. తన బయలుపాటు
3. తరతరాలకు ఆయన ప్రభావము

▣ **"ఈ కాలము మొదలుకొని యెల్లప్పుడును"** 45:17 లోని ప్రత్యేక అంశము చూడుము. ప్రవచనము మీద వ్యాఖ్యానము చేయబడిన నా కిష్టమైన పుస్తకము D. Brent Sandy, *Plowshares and Pruning Hooks* (ప్లొషేర్స్ అండ్ ప్రూనింగ్ హుక్స్). "నిరంతరము" అనే సాదృశ్య ఉపయోగము మీద ఆయన ఒక మంచి వివరణ ఇచ్చాడు, 99-101 పేజీలు చూడుము. ఇది తరచూ "సవరించపబడిన క్రియను ఇది ఉద్ఘాటించుటకు ఉపయోగింపబడింది" అని చెప్పాడు.

# యెషయా 60

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| మహిమాన్విత సీయోను | అన్యులు సీయోనును స్తుతించుట | యెరూషలేము యొక్క మహిమాన్విత పునరుద్ధరణ | యెరూషలేము యొక్క భౌష్యత్తు మహిమ | యెరూషలేము యొక్క ప్రకాశితము |
| 60:1-3 | 60:1-3 | 60:1-3 | 60:1-3 | 60:1-11 |
| (1-3) | (1-3) | | (1-3) | (1-11) |
| 60:4-9 | 60:4-7 | 60:4-16 | 60:4-5 | |
| (4-9) | (4-7) | (4-16) | (4-5) | |
| | | | 60:6-7 | |
| | | | (6-7) | |
| | 60:8-9 | | 60:8-9 | |
| | (8-9) | | (8-9) | |
| 60:10-14 | 60:10-12 | | 60:10-12 | |
| (10-14) | (10-12) | | (10-12) | |
| | | | | 60:12 |
| | | | | (12) |
| | 60:13-14 | | 60:13-14 | 60:13-18 |
| | (13-14) | | (13-14) | (13-18) |
| 60:15-22 | 60:15-16 | | 60:15-16 | |
| (15-22) | (15-16) | | (15-16) | |
| | 60:17-18 | 60:17-22 | 60:17-18 | |
| | (17-18) | (17-22) | (17-18) | |
| | తన ప్రజలకు మహనీయమైన దేవుడు | | | |
| | 60:19-22 | | 60:19-22 | 60:19-22 |
| | (19-22) | | (19-22) | (19-22) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు ఆధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. 59 మరియు 60-62 అధ్యాయాల మధ్యలో క్రియప్రవృత్తిలలో విప్లవాత్మక మార్పు వచ్చింది.

B. 60-62 అధ్యాయాలు యెరూషలేము యొక్క పునరుద్ధరణ వలె దేవుని ప్రజల యొక్క మాహిమాన్విత భౌష్యత్తుతో వ్యవహరిస్తున్న ఒక భాగాన్ని నిర్మిస్తున్నది.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 60:1-3**

**1నీకు వెలుగు వచ్చియున్నది, లెమ్ము, తేజరిల్లుము**
**యెహోవా మహిమ నీమీద ఉదయించెను.**
**2చూడుము భూమిని చీకటి కమ్ముచున్నది**
**కటికచీకటి జనములను కమ్ముచున్నది**
**యెహోవా నీమీద ఉదయించుచున్నాడు**
**ఆయన మహిమ నీమీద కనబడుచున్నది**
**3జనములు నీ వెలుగునకు వచ్చెదరు**
**రాజులు నీ ఉదయకాంతికి వచ్చెదరు.**

**60:1 "లెమ్ము, తేజరిల్లుము"** రెండు *Qal* ప్రార్థనార్థకాలు వారికి వారు మరియు లోకానికి ఎందుకొరకు అయితే పిలువబడ్డారో అందునిమిత్తమై నిబంధన ప్రజలు ఉండాలని తెలియజేస్తున్నాయి.

వెలుగు ఈ కింది వాటిని తెలియజేయడానికి ఈ అధ్యాయంలో పలుమార్లు చెప్పబడింది:

1. దేవుని ప్రత్యక్షత, 60:1,2,9-20; ప్రక. 21:23; 22:5
2. ఆత్మసంబంధిత పరిశుద్ధత, 60:1,3,5,21; 62:1
3. యెషయాలో పలుమార్లు చెప్పబడుతున్న వెలుగు యొక్క సాదృశ్యము (చూ. 9:2; 58:8; 59:9)

▣ **"నీకు వెలుగు వచ్చి ఉన్నది"** 1-22 వచనాల యొక్క అంశము "సీయోను" (చూ. 14వ. వచనము), ఇది దేవుని ప్రజలను తెలియజేస్తున్నది.

ఈ అధ్యాయంలో సహజక్రియ "రమ్ము" (BDB 97, KB 112) అనేకసార్లు ఉపయోగింపబడింది.

1. వచ్చియున్నది - *Qal* సంపూర్ణ క్రియ, 1వ. వచనము
2. రమ్ము - *Qal* సంపూర్ణము, 4వ. వచనము
3. వచ్చును - *Qal* అసంపూర్ణ క్రియ, 4వ. వచనము
4. వచ్చును - *Qal* అసంపూర్ణము, v. 5
5. వచ్చును - *Qal* అసంపూర్ణము, v. 6
6. తెచ్చును - *Hiphil* భావరూపక నిర్మాణము, v. 9
7. తెచ్చును - #6 లాగానే, 11వ. వచనము
8. వచ్చును - *Qal* అసంపూర్ణము, v. 13

9-10. తెచ్చును - *Hiphil* అసంపూర్ణము, రెండుసార్లు, 17వ. వచనము

11. ఉండును - *Qal* అసంపూర్ణము, 20వ. వచనము

హెబ్రీ క్రియావాచకములో కాలమానాలు చెప్పబడలేదు, కాని దాని సందర్భాలు ఉపయోగింపబడ్డాయి, గుర్తించుకోండి.

▣ **"యెహోవా మహిమ"** ఇది 1వ. వచనములోని "వెలుగు" కు సమానముగా ఉంది. ఇది యెషయా ఇతర స్థలాలలో జ్యోతి/జ్యోతులు (24:23; 58:8) మరియు వ్యవసాయ సమృద్ధికి (చూ. 35:2) సంబంధించి ఉపయోగింపబడింది. హెబ్రీ పదము "మహిమ" (BDB 458), అరణ్యప్రయాణము సమయంలో *Shekinah* మహిమామేఘము (చూ. నిర్గ. 13:21-22; 14:19,20,24; 19:16-18; 20:21) తో కలిపి ఉపయోగంపబడింది కనుక ఇశ్రాయేలీయులకు ఇది యెహోవా యొక్క వ్యక్తిగత ప్రత్యక్షణకు గుర్తుగా ఉండినది. సీనాయి పర్వతము మీదకు యెహోవా యొక్క ప్రత్యక్షత (చూ. నిర్గమకాండము 19-20) అగ్ని మరియు మెరుపుతో కలిసి చెప్పబడింది కనుక ప్రకాశము "మహిమ" అంశముగా మారింది.

**60:2** దీనికి ఆది. 1:1-2 లేక నిర్గ. 10:21-23 లేక 9:1 లలో భౌతిక అంధకారముతో కొంత సూచితము ఉన్నప్పటికి, పాపము వలన వచ్చిన ఆత్మసంబంధిత అంధకారము ఇది. మానవులనందరిని కమ్ముకొని, ఉండిపోయిన పతనము యొక్క అంధకారాన్ని (చూ. ఆదికాండము 3) యెహోవా ఉండనీయడు. ఆయన బయులుపాటు మరియు రక్షణ వెలుగులు ఉదయిస్తాయి (*Qal* అసంపూర్ణము, BDB 280, KB 281).

**60:3 "జనములు నీ వెలుగునకు వచ్చెదరు"** ఇశ్రాయేలీయుల యెడల దేవుని అసలు ఉద్దేశ్యము లోకాన్ని తన యొద్దకు చేర్చడము అనేది స్పష్టము (చూ. 61:6,11b; 62:2,11; ఆది. 12:3; నిర్గ. 19:5-6). 40:15 లోని ప్రత్యేక అంశము చూడుము.

ప్రవక్తలందరిలో, కొంత మీకా మరియు యోనా మినహాయింపులు తప్ప, యెషయా ఈ కింది వాటి విశ్వవ్యాప్తక సూచనలను చూశాడు

1. ఏకదేవత్వము
2. పా.ని. యొక్క పితృపరంపర వాగ్దానాలు

3. ఇశ్రాయేలు యొక్క సువార్తపరమైన ఉద్దేశ్యము

2:3; 45:14,22-25; 49:23 వచనాలను గమనించండి. ఇది ఖచ్చితంగా యోహాను 3:16; 1 తిమోతి. 2:4; 2 పేతురు 3:9 వచనాల పురోభావిసూచకాలు. క్రీ.ని. , యేసు ఉపదేశాలను అనుసరించి, ఇశ్రాయేలుకు పా.ని. వాగ్దానాలను లోకమంతటకు విశ్వవ్యాప్తకం చేసింది (చూ. మత్తయి 28:18-20; లూకా 24:47; అ.కా. 1:8).

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 60:4-9**

**4కన్నులెత్తి చుట్టు చూడుము**
**వీరందరు కూడుకొని నీయొద్దకు వచ్చుచున్నారు**
**నీ కుమారులు దూరమునుండి వచ్చుచున్నారు**
**నీ కుమార్తెలు చంకనెత్తబడి వచ్చుచున్నారు.**
**5నీవు చూచి ప్రకాశింతువు**
**నీ గుండె కొట్టుకొనుచు ఉప్పొంగును**
**సముద్రవ్యాపారము నీ వైపు త్రిప్పబడును**
**జనముల ఐశ్వర్యము నీయొద్దకు వచ్చును.**
**6ఒంటెల సమూహము మిద్యాను ఏయిఫాల లేత ఒంటెలును నీ దేశముమీద వ్యాపించును**
**వారందరు షేబనుండి వచ్చెదరు**
**బంగారమును ధూపద్రవ్యమును తీసికొనివచ్చెదరు**
**యెహోవా స్తోత్రములను ప్రకటించెదరు.**
**7నీ కొరకు కేదారు గొఱ్ఱమందలన్నియు కూడుకొనును?**
**నెబాయోతు పొట్లేళ్లు నీ పరిచర్యకు ఉపయోగము లగును**
**అవి నా బలిపీఠముమీద అంగీకారములగును నా శృంగార మందిరమును నేను శృంగారించెదను.**
**8మేఘమువలెను ఎగయు గువ్వలవలెను గూళ్లకు ఎగసి వచ్చు వీరెవరు?**
**9నీ దేవుడైన యెహోవా నామమునుబట్టి ఆయన నిన్ను శృంగారించినందున**
**ఇశ్రాయేలు పరిశుద్ధదేవుని నామమునుబట్టి**
**దూరమునుండి నీ కుమారులను తమ వెండి బంగారము లను తీసికొని వచ్చుటకు**
**ద్వీపములు నాకొరకు కనిపెట్టుకొనుచున్నవి**
**తర్షీషు ఓడలు మొదట వచ్చుచున్నవి.**

**60:4 "కన్నులెత్తి. . .చూడుము"** ఇవి రెండు *Qal* ప్రార్థనార్థకాలు (చూ. 49:18; యోహాను 4:35). తరచూ ప్రార్థనార్థకాలు ఒక క్రొత్త చరణాన్ని ప్రారంభిస్తాయి.

▣ **"నీ కుమారులు దూరమునుండి వచ్చుచున్నారు"** 60-62 అధ్యాయాలలో ప్రయాణముతో వ్యవహరిస్తున్న రెండు ప్రధాన అంత్యకాలమునకు సంబంధించిన చిహ్నాలు ఉన్నాయి.

1. దేవుని ప్రజలు, యెరూషలేము పట్టణము ద్వారా సూచింపబడి, వారి పితరుల స్థలానికి తిరిగి వస్తారు

2. అన్యులు యూదావారిని బంధించి, వారి నుండి వెళ్ళగొట్టడానికి బదులు, బహుమానాలు మరియు స్తుతులతో దేవుని ప్రజలలోకి దారావాహికంగా వచ్చెదరు

**60:5** దేవుని యొక్క మారుమనస్సు పొందిన ప్రజల యొక్క "చూచుట" (*Qal* అసంపూర్ణము, BDB 906, KB 1157) ఒక ఫలితముగా, ఈ క్రింద ఇవ్వబడిన దేవుని వెలుగును చూచుట యొక్క ఫలితాలను కలిగాయి (చూ. 1,4,19,20 వచనాలు).

1. ప్రకాశింతువు - *Qal* సంపూర్ణము, BDB 626, KB 676
2. పులకరించెదవు (అ.అర్థము, వణకుట) - *Qal* సంపూర్ణ క్రియ, BDB 808, KB 922
3. ఉప్పొంగెదవు - *Qal* సంపూర్ణము, BDB 931, KB 1210

ఈ నిరీక్షణ మరియు ఆనందాలకు కారణం యెహోవా యొక్క కనికరముతో నిండిన కార్యాలు.

1. సముద్రవ్యాపారము నీవైపు త్రిప్పబడును (అది., సముద్రసంచార ప్రజలు)
2. జనముల ఐశ్వర్యము నీయొద్దకు వచ్చును (చూ. 6-7,11; 61:6)

ఇశ్రాయేలు యొక్క ఈ క్రింది కార్యాలను బట్టి వారికి జనముల కృతజ్ఞతను ఈ పద్యభాగ సమాంతర వరుసలు తెలుపుతున్నాయి

1. యెహోవాను బయలుపరడము
2. భూమి మీదికి యెహోవా యొక్క వాస్తవిక ప్రత్యక్షతను తీసికొనిరావడం
3. దేవుని యొక్క నిబంధన కుటుంబములోనికి రావడానికి వారికి మార్గాన్ని తెరవడం (చూ. 56:7)

**60:6 "యెహోవా స్తోత్రములను ప్రకటించెదరు"** క్రియ (*Piel* అసంపూర్ణము, BDB 142, KB 163) ఇశ్రాయేలుకు మరియు సమస్త జాతుల యెడల దేవుని యొక్క కృపను సూచిస్తున్నాయి (చూ. 40:9-10; 41:27; 42:10-13; 52:7). ఇశ్రాయేలు దేవునిని అన్యజనులు స్తుతించుట ఆశ్చర్యంగా లేదా? ఇదే స్పష్టంగా ఏకదేవత్వం యొక్క సిద్ధాంతపరమైన గురి (40:14 లోని ప్రత్యేక అంశము చూడుము). దేవుడు ఒకడే, ఆయన పోలిక మరియు స్వరూపములోనే (చూ. ఆది. 1:26-27) సహవాసము కొరకు మానవులందరూ సృష్టింపబడ్డారు (ఆది. 3:8; లేవీ. 26:12 వచన అంతర్భావాలు). మానవులందరికి ఆది. 3:15 లోని వాగ్దానము మరియు ఆది. 12:3 లోని భూమియందంటి కుటుంబాలకు నిబంధన ఆశీర్వాదాల నిరీక్షణ సఫలతకు వచ్చాయి.

**60:7 "నెబాయోతు"** ఇది "కేదారు మందలు" అనే వచనము వలె, అరేబియా జాతులను సూచిస్తున్నది. ఈ జాతి ఆది. 25:13 లో ప్రస్తావించబడింది. గ్రీకులు మరియు రోమీయులు వీరిని నెబాతీయులు అని పిలుస్తారు.

**60:8 "మేఘమువలెను ఎగయు గువ్వలవలెను**

**గూళ్లకు ఎగసి వచ్చు వీరెవరు"** ఇది పునరుద్ధరించబడి, పునరుజ్జీవింపబడిన యెరూషలేమునకు దిబ్మండలము నుండు వస్తున్న నావలను సూచిస్తున్నది (చూ. 9వ. వచనము).

**60:9 "ద్వీపములు నాకొరకు కనిపెట్టుకొనుచున్నవి"** "ద్వీపములు" (లేక "దీవులు") యెషయాలోని ఈ భాగంలో అన్యప్రజలందరిని గురించి చెప్పడానికి ఒక సాదృశ్యమువలె ఉపయోగింపబడింది.

"వేచియుండు" అనే క్రియావాచకము (*Piel* అసంపూర్ణము, BDB 875, KB 1082) తరచూ యెహోవా యందు నమ్మిక ఉంచుట కొరకు ఉపయోగింపబడింది (చూ. 8:17; 25:9; 26:8; 33:2). 30:18 లో ఇది ఎలా యెహోవా కొరకు ఉపయోగింపబడిందో చూడండి!

▣ **"తార్షీషు ఓడలు"** తార్షీషు ఈ కింది వాటిని సూచించవచ్చు

1. దక్షిణప్రాంత స్పెయిను
2. సర్దీనియా
3. భూదిగంతముల కొరకు ఒక సామెత వలె ప్రయోగము

▣ దేవునికి ఉన్న నిబంధన పేర్లను గమనించండి (అలాగే 14,16 వచనాలను గమనించండి).

1. యెహోవా (దేవుడు ఒక విమోచకుడు మరియు రక్షకుడు వలె)
2. *Elohim* (దేవుడు ఒక సృష్టికర్త మరియు అనుగ్రహించువాని వలె)
3. ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు (నిబంధన దేవుడు)

40:3 లోని ప్రత్యేక అంశము చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 60:10-14**

**10అన్యులు నీ ప్రాకారములను కట్టుదురు**
**వారి రాజులు నీకు ఉపచారము చేయుదురు**
**ఏలయనగా నేను కోపపడి నిన్ను కొట్టితినిగాని**
**కటాక్షించి నీ మీద జాలిపడుచున్నాను.**
**11నీయొద్దకు జనముల భాగ్యము తేబడునట్లు**
**వారి రాజులు జయోత్సాహముతో రప్పింపబడునట్లు**
**నీ ద్వారములు రాత్రింబగళ్లు వేయబడక నిత్యము తెరువబడి యుండును.**
**12నిన్ను సేవింపనొల్లని జనమైనను రాజ్యమైనను నిలువదు**
**అట్టి జనములు నిర్మూలము చేయబడును.**
**13నా పరిశుద్ధాలయపు అలంకారము నిమిత్తమై**
**లెబానోను శ్రేష్ఠమైన దేవదారు వృక్షములును**
**సరళవృక్షములును గొంజిచెట్లును నీయొద్దకు తేబడును**
**నేను నా పాదస్థలమును మహిమపరచెదను.**
**14నిన్ను బాధించినవారి సంతానపువారు నీ యెదుటికి వచ్చి సాగిలపడెదరు**
**నిన్ను తృణీకరించినవారందరు వచ్చి నీ పాదములమీద పడెదరు.**
**యెహోవా పట్టణమనియు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుని సీయోననియు నీకు పేరు పెట్టెదరు.**

**60:10 "ఏలయనగా నేను కోపపడి నిన్ను కొట్టితినిగాని**

**కటాక్షించి నీ మీద జాలిపడుచున్నాను"** ఇక్కడ బైబిలు యందు యెహోవా యొక్క రెండు ప్రధానమైన స్వభావ లక్షణాలను చూడగము: ఆయన కృప (దీర్ఘకాలికము, చూ. కీర్త. 103:10-14) మరియు తన కోపము (స్వల్పకాలికము, చూ. 57:16; కీర్త. 103:9). ఆయన తీర్పు సర్వసిద్ధంగా తల్లిదండ్రుల సంబంధితముగా మరియు తన సృష్టి తిరిగి తన వద్దకు తిరిగి వచ్చునట్లుగా ఉంది (చూ. రోమీయులకు 1-3; హెబ్రీ. 12:1-13).

**60:11 “నీ ద్వారములు . . . నిత్యము తెరువబడి యుండును”** ఈ వచనము (1) కాపుదల అభయము (2) లభ్యత ఖచ్చితము అనే రెండు విషయాలను చెప్పడానికి ఉపయోగింపబడింది (చూ. ప్రక. 21:25).

**60:12 “నిన్ను సేవింపనొల్లని జనమైనను రాజ్యమైనను నిలువదు అట్టి జనములు నిర్మూలము చేయబడును”** ఈ హెచ్చరిక ఆది. 12:3 లో అబ్రహాముకు దేవుడు చేసిన నిబంధనకు సమానముగా ఉంది (చూ. 27:29).

**60:13** ఈ వచనము లెబనాను నుండి తెప్పించిన అందమైన కొయ్యతో కట్టబడిన ఒక క్రొత్త పరిశుద్ధ స్థలమును (అది., దేవాలయము) గురించి మాట్లాడుతున్నది.

▣ **“నా పరిశుద్ధాలయము;**

**నేను నా పాదస్థలమును మహిమపరచెదను”** నిబంధన మందసము మరియు అతి పరిశుద్ధుల స్థలము భూమి మీద దేవుని యొక్క ప్రత్యక్షతకు గుర్తుగా ఉన్నాయి. యూదులు సెరాపులు రెక్కల మధ్యలోని స్థలాన్ని దేవుని యొక్క పాదపీటముగా భావించారు (చూ. కీర్త. 99:5; 132:7); ఆయన సింహాసనము పరలోకంలో ఉంది.

**60:14 “సీయోను”** “సీయోను” (BDB 851) అనే పదము యెరూషలేము పట్టణానికి పర్యాయపదము. దేవాలయము మోరేబు పర్వతము మీద కట్టబడింది కాని పట్టణము అరుదుగా పట్టణము ఈ పేరుతో పిలువబడింది (చూ. 62:1).

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 60:15-22**

**15నీవు విసర్జింపబడుటనుబట్టియు ద్వేషింపబడుటను బట్టియు**
**ఎవడును నీ మార్గమున దాటిపోవుట లేదు.**
**నిన్ను శాశ్వత శోభాతిశయముగాను**
**బహు తరములకు సంతోషకారణముగాను చేసెదను.**
**16యెహోవానగు నేను నీ రక్షకుడననియు**
**బహు పరాక్రమముగల యాకోబు దేవుడనగు నీ విమోచకుడననియు**
**నీకు తెలియబడునట్లు నీవు జనముల పాలు కుడిచి రాజుల చంటి పాలు త్రాగెదవు.**
**17నేను ఇత్తడికి ప్రతిగా బంగారమును తెచ్చుచున్నాను**
**ఇనుమునకు ప్రతిగా వెండిని**
**కఱ్ఱకు ప్రతిగా ఇత్తడిని**
**రాళ్లకు ప్రతిగా ఇనుమును తెచ్చుచున్నాను.**
**సమాధానమును నీకధికారులుగాను**
**నీతిని నీకు విచారణకర్తలుగాను నియమించుచున్నాను.**
**18ఇకను నీ దేశమున బలాత్కారమను మాట వినబడదు**
**నీ సరిహద్దులలో పాడు అను మాటగాని**

**నాశనము అను మాటగాని వినబడదు**

**రక్షణయే నీకు ప్రాకారములనియు ప్రఖ్యాతియే నీ గుమ్మములనియు నీవు చెప్పుకొందువు.**

**[19]ఇకమీదట పగలు సూర్యుని ప్రకాశము నీకు వెలుగుగా ఉండదు**

**నీకు వెలుగిచ్చుటకై చంద్రుడు ఇకను ప్రకాశింపడు**

**యెహోవాయే నీకు నిత్యమైన వెలుగవును**

**నీ దేవుడు నీకు భూషణముగా ఉండును.**

**[20]నీ సూర్యుడికను అస్తమింపడు**

**నీ చంద్రుడు క్షీణింపడు**

**యెహోవాయే నీకు నిత్యమైన వెలుగుగా ఉండును**

**నీ దుఃఖదినములు సమాప్తములగును.**

**[21]నీ జనులందరు నీతిమంతులై యుందురు**

**నన్ను నేను మహిమపరచుకొనునట్లు వారు నేను నాటిన కొమ్మగాను**

**నేను చేసిన పనిగాను ఉండి దేశమును శాశ్వతముగా స్వతంత్రించుకొందురు.**

**[22]వారిలో ఒంటరియైనవాడు వేయిమందియగును**

**ఎన్నికలేనివాడు బలమైన జనమగును**

**యెహోవానగు నేను తగినకాలమున ఈ కార్యమును త్వరపెట్టుదును.**

**60:15-22** ఈ వాక్యభాగము చాలావరకు ప్రక. 21:1-27 వలె ఉంది, ఇది "క్రొత్త యెరూషలేము" ను తెలియజేస్తున్నది. పా.ని. వాగ్దానాలు క్రొ.ని. కు సంబంధించి రెండు ప్రధాన అభిప్రాయాలు ఉన్నాయి:

1. అవి ఉన్నవి ఉన్నట్లు పరిగణింపబడి, యెరూషలేము దాని గర్భ బలియర్పణ దేవాలయముతో తిరిగి కట్టబడుతుంది, అది., పూర్వవెయ్యేండ్లపాలన యొక్క ధర్మవ్యవస్థ, వలె తీసికోబడడానికి ఉద్దేశింపబడింది.
2. ఈ వాక్యభాగాలు సంఘము మరియు దాని క్రొ.ని.లో దేవుని యొక్క క్రొత్త ప్రజల యొక్క ప్రాధాన్యతకు ఒక చిహ్నము వలె, అది., వేయ్యేడ్లపాలన తీసికొనబడాలి.

ఇశ్రాయేలు ఒక "యాజకరాజ్యము" వలె సూచించబడిన 61:6 లో ఇదే గజిబిజిని మనము చూడగలం. అయితే ఇదే పదాలు 1 పేతురు 2:5,9 మరియు ప్రకటన 1:6 లో సంఘాన్ని గురించి చెప్పడానికి ఉపయోగింపబడ్డాయి. ఇశ్రాయేలు ఎప్పుడూ లోకాన్ని దేవుని దగ్గరకు నడిపించడానికి ఉద్దేశింపబడ్డారు (చూ. 62:2,11; 40:15 లోని ప్రత్యేక అంశమును చూడుము). ఏదిఏమైనప్పటికి, వారు తప్పిపోయారు మరియు ఈ కార్యభారాన్ని నెరవేర్చడానికి దేవుడు సంఘాన్ని ఎన్నుకొన్నాడు. 40:9 లోని ప్రత్యేక అంశాన్ని చూడుము!

**60:15 "నీవు విసర్జింపబడుటనుబట్టియు ద్వేషింపబడుటను బట్టియు"** ఈ వచనము వివాహానికి సంబంధించిన ఒక హెబ్రీ జాతీయపదంగా ఉంది. దీనిని మనం ఆది. 29:21సగం లో "లేయా"ను గురించి చెప్పనప్పుడు చూడగలం. ఇదే వివాహానికి సంబంధించిన జాతీయపదం 62:4-5 మరియు క్రొ.ని. ఎఫెసీ. 5:21-31 లో సంఘము వలె చెప్పడం కొనసాగింపబడింది. "ద్వేషము" పోల్చిచెప్పడానికి ఒక హెబ్రీ జాతీయపదంగా ఉంది.

**60:17** ఇది బహుశా 1 రాజులు 14:26-27 వచనాలలో ఐగుప్తుకు కప్పము కట్టడానికి దేవాలయములోని విలువైన లోహాలను వలిచివేడానికి సంబంధించిన ఒక ఉదాహరణగా ఉండచ్చు.

▣ **"సమాధానమును నీకధికారులుగాను**

**నీతిని నీకు విచారణకర్తలుగాను నియమించుచున్నాను"** ఇది బహుశా 7-14 అధ్యాయంలో ప్రస్తావించబడిని మెస్సయ యొక్క ప్రభుత్వాన్ని ప్రతిబింబించవచ్చు.

**60:18** ఈ ప్రవచనము ఖచ్చితంగా ఇశ్రాయేలు యొక్క అనంతర చరిత్రకు అన్వయింపబడదు! బహుశా ఇది మెస్సయ యుగములో సాంఘిక హింస మరియు సమస్యలు లేకపోవడాన్ని సూచించే అవకాశముంది.

**60:19-20** యెహోవాను ఈ ఊహాభావాన్ని ప్రక. 21:23; 22:5 లో ఉపయోగించాడు. యెహోవా ప్రత్యక్షతే నిజమైన వెలుగు!

**60:20 "నీ దుఃఖదినములు సమాప్తములగును"** ఒక క్రొత్తదినము ఉదయించింది/ఉదయిస్తుంది, చూ. యెషయా 35:10; 65:19; ప్రక. 21:4.

**60:21 "నీ జనులందరు నీతిమంతులవలె *ఉందురు*"** దేవుని ఆశీర్వాదము కేవలం ప్రజలు మారుమనస్సు పొందితే మాత్రమే వస్తుంది (44:22 లోని ప్రత్యేక అంశము చూడుము). ఆయన, కేవలం ఆయన మాత్రమే, ఒక క్రొత్త హృదయము మరియు ఒక క్రొత్త మనస్సు ఇస్తాడు (చూ. యిర్మియా. 31:31-34; యెహె. 36:22-38).

ఈ రకమైన వాగ్దానమే సర్వశక్తిమంతము మరియు స్వేచ్ఛ మీద సిద్ధాంతపరమైన తర్కణకు ఆధారమైంది. పతన మానవుడు తన రక్షణ కొరకు ఏమైన చేయగలడా లేక ప్రతిది (అది., విశ్వాసము, మారుమనస్సు) కూడా దేవుని నుండి వచ్చిన బహుమానమేనా (చూ. అ.కా. 5:31; 11:18; 2 తిమోతి 2:25). ఇతర వాక్యభాగాలు మానవులను మారుమనస్సు పొందేట్లు చేసే సువార్త బోధల వైపుగా చూపిస్తున్నాయి (అది., దేవుని ప్రతిపాదనకు స్పందించడానికి గల స్వేచ్ఛ, చూ. మత్తయి 3:8; లూకా 3:8; యోహాను 1:12; అ.కా. 2:38; మొ.). ఏ విధంచేతనైనా రెండూ బైబిలుకు సంబంధించినవే! ఇది తూర్పు ప్రాంతాల వైరుద్యాలతో ప్రాశ్చాతులకు ఉన్న సమస్య!

▣ **"దేశమును శాశ్వతముగా స్వతంత్రించుకొందురు"** ఇది బహుశా ఆది. 17:8ని సూచించే అవకాశముంది. "శాశ్వతము" అనే పదముకు వ్యాఖ్యానపరమైన సమస్య ఉంది. 45:17 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"నేను నాటిన కొమ్మగాను"** ఇదే సాదృశ్యము 61:3 లో ఉపయోగింపబడింది. ఇది చూడడానికి కీర్తన 1 ని ప్రతిబింబిస్తున్నట్లుంది, కాని ఇది ఇంకా యెషయా 11:1 లో కూడా చూడగలము. పా.ని. చాలా వ్యవసాయానికి సంబంధించిన సాదృశ్యాలను ఉపయోగించింది.

**60:22 "జనమగును"** ఈ పదానికి అర్థము "వెయ్యి". క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: వెయ్యి (*eleph*)** SPECIAL TOPIC: THOUSAND (eleph)

| **ప్రత్యేక అంశము: వెయ్యి (*eleph*)** |
|---|

Eleph అనే హెబ్రీ పదానికి "వెయ్యి" (BDB 48, KB 59 II) అనే అర్థము కలదు. పా.ని. లో ఇది అనేక భావాలతో ఉపయోగించబడింది.

1. ఒక కుటుంబ భాగము, యెహో. 22:14; న్యాయా. 6:15; 1 సమూ. 23:23; జకర్యా 9:7; 12:6
2. ఒక సైనిక భాగము, నిర్గ. 18:21,25; ద్వితీ. 1,15
3. అక్షరాక్షర వెయ్యి, ఆది. 20:16; నిర్గ. 32:28
4. ఒక సాంకేతిక సంఖ్య, ఆది. 24:60; నిర్గ. 20:6; 34:7; ద్వితీ. 7:9; యిర్మీయా 32:18
5. Ugaritic cognate *alluph* కు అర్థము "నాయకుడు", ఆది. 36:15

ఈ వివిధ శబ్దార్థాలే ఆధునిక విశ్లేషకుల చేత అక్షరాక్షర క్రమం యొక్క సంఖ్యలను ప్రశ్నించేట్టు చేసింది

1. నిర్గమము యొక్క
2. ఇశ్రాయేలు జాతి యొక్క సైనిక భాగాలు యొక్క

Copyright © 2014 Bible Lessons International

▣ **"యెహోవానగు నేను తగినకాలమున ఈ కార్యమును త్వరపెట్టుదును"** కాలచరిత్ర దేవుని చేతిలో ఉంది (చూ. 45:23; 61:11).

## చర్చించుకోడానికి ప్రశ్నలు

ఇది ఒక అధ్యయనం చేయడానికి మార్గదర్శకంగా ఉంచబడిన వాఖ్యానం, అనగా దీని అర్థము బైబిలును విశ్లేషించుకోడానికి నీవే సొంత బాధ్యను వహించవలసి ఉంటుంది. మనలో ప్రతి ఒక్కరు వారి వారికి ఇవ్వబడిన వెలుగులో నడవాలి. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ ఈ వ్యాఖ్యానంలో ప్రధానమైనవి. దీనిని నీవు ఒక వ్యాఖ్యానకుని కొరకు వదులుకొన కూడదు.

ఈ తర్కణకొరకు ఇవ్వబడిన ప్రశ్నలు ఈ గ్రంథములోని భాగము యొక్క ప్రధాన అంశాలను ద్వారా నీవు ఆలోచించుకొనడానికి సహాయపడడానికి ఇవ్వబడ్డాయి. అవి నిర్ధారకాలు కావు, అవి ఆలోచనను రేకెత్తించడానికి ఉద్దేశింపబడి ఉన్నాయి.

1. ఈ అధ్యాయం ఎందుకని "ప్రకాశము" లేక "వెలుగు" లను వివరించే సాదృశ్యాలతో నింపబడి ఉంది?
2. ఇక్కడ ఒక అక్షరాక్షర యూదుల యొక్క పునరుద్ధరణను ఉంటుందా లేక ఇది మెస్సయ యొక్క యుగాన్ని సూచిస్తున్నదా?
3. ఎందుకని అన్యులు యెరూషలేమునకు వెల్లువవలె వచ్చారు?
4. 15-22 వచనాలకు మరియు ప్రకటన గ్రంథానికి మధ్యనున్న సంబంధం ఏమిటి?

# యెషయా 61

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| బాధింపబడువారు హెచ్చింపబడుట | రక్షణ యొక్క సువార్తలు | సీయోనుకు బృదం | విమోచన యొక్క మంచి వార్తలు | ఒక ప్రవక్త యొక్క బృదం |
| 61:1-3 | 61:1-3 | 61:1-4 | 61:1-4 | 61:1-9 |
| (1-3) | (1-3) | (1-4) | (1-4) | (1-9) |
| 61:4-9 | 61:4-7 | | | |
| (4-9) | (4-7) | | | |
| | | 61:5-7 | 61:5-7 | |
| | | (5-7) | (5-7) | |
| | 61:8-9 | 61:8-11 | 61:8-9 | కృతజ్ఞతార్పణ |
| | (8-9) | (8-11) | (8-9) | |
| 61:10-11 | 61:10-11 | | 61:10-11 | 61:10-11 |
| (10-11) | (10-11) | | (10-11) | (10-11) |

## **చదివే చక్రం మూడు** (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంత్రుష్టి

A. 60వ. అధ్యాయం అంత్యఫలితాలను వివరిస్తుండగా, 61వ. అధ్యాయం దేవుని యొక్క ఆశీర్వాదాలను వివరించడానికి ఉద్దేశింపబడి ఉంది.

B. యేసు ఈ వాక్యభాగాన్ని తను గురించి తాను చెప్పుకొనుటకు లూకా 4:16-21; 7:18-23 లో ఉపయోగించుకొన్నాడు. ఈ కారణాన్ని బట్టి ఇది మెస్సయ వాక్యభాగమైంది (అది., సేవకుడు).

C. యెహోవా యొక్క ఆత్మ ఇక్కడ స్పష్టంగా క్రొ.ని. లోని త్రియేకత్వము యొక్క భావానికి సాదృశ్యముగా ఉంది (అది., సూచనప్రాయంగా).
   1. 40:7 లో ప్రత్యేక అంశము: బైబిలోని "ఆత్మ" చూడుము
   2. 40:13 లోని ప్రత్యేక అంశము: త్రియేకత్వము చూడుము

D. ఇది ఇశ్రాయేలు జీవిత చారిత్రాత్మక పరిస్థితులలో ఒక ఉదాహరణగా ఉందనుట స్పష్టము, ఇది మెస్సయ కాలము యొక్క భౌష్యత్తు సంఘటనలను వర్ణించుటకు ఉపయోగింపబడింది (అది., టైపోలజీ).

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 61:1-3**

**1ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది**
**దీనులకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను**
**నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకును**
**చెరలోనున్న వారికి విడుదలను**
**బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకును**
**2యెహోవా హితవత్సరమును**
**మన దేవుని ప్రతిదండన దినమును ప్రకటించుటకును**
**దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకును**
**సీయోనులో దుఃఖించువారికి ఉల్లాస వస్త్రములు ధరింపజేయుటకును**
**బూడిదెకు ప్రతిగా పూదండను**
**దుఃఖమునకు ప్రతిగా ఆనందతైలమును**
**భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతివస్త్రమును**
**వారికిచ్చుటకును ఆయన నన్ను పంపియున్నాడు.**
**యెహోవా తన్ను మహిమపరచుకొనునట్లు నీతి అను మస్తకివృక్షములనియు**
**యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరు పెట్టబడును.**

**61:1 "ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది"** ఇది ప్రత్యక్షముగా యేసు జీవితంలో ఆయన బాప్తిస్మ సమయంలో జరిగింది (చూ. 11:1-2; 42:1; మత్తయి 3:13-17; మార్కు 1:9-11; లూకా 3:21,22; యోహాను 1:31-34), అయితే ఆత్మ ఎప్పుడూ యేసుతోనే ఉండినది. 42:1 లోని ప్రత్యేక అంశము: ఆత్మ యొక్క మానవీకరణము చూడుము.

▣ **"అభిషేకించెను"** ఇది "మెసయ్య" (BDB 602, 40:10 లోని ప్రత్యేక అంశము చూడుము) లేక అభిషిక్తుడు అనే పదాలకు ఒకే అర్థముగా ఉంది. ఇది దేవుని యొక్క ప్రత్యేక ఆశీర్వాదము మరియు కార్యభారానికి సిద్ధపాటుకు ఒక గుర్తుగా ఉంది (చూ. కీర్త. 23:5). పా.ని. ప్రవక్తలు, యాజకుటు మరియు రాజులు దేవుని యొక్క ప్రత్యేక సన్నిధి మరియు వారి జీవితాలకు ఒక పిలుపు చిహ్నము వలె అభిషేకింపబడ్డారు. దీని నుండే John Calvin క్రీస్తు యొక్క పరిచర్య ఒక ప్రవక్త, యాజకుడు మరియు రాజు వలె వివరిస్తున్న మూడు కోణాల తరగతి ఉద్భవించింది (చూ. హెబ్రీ. 1:2-3).

**ప్రత్యేక ఆంశము: బైబిలు నందు అభిషేకించబడడము (హెబ్రీ క్రియ, BDB 602, KB 643 I; నామవాచకము, BDB 603) SPECIAL TOPIC: "ANOINTING" IN THE BIBLE (Hebrew verb, BDB 602, KB 643 I; noun, BDB 603)**

**ప్రత్యేక ఆంశము: బైబిలు నందు అభిషేకించబడడము (హెబ్రీ క్రియ,** BDB 603**,** KB 643 I; **నామవాచకము,** BDB **603**)

A. సౌదర్యము చేసికొనుటకు వాడబడినది **(**BDB 691 I**,** చూ. ద్వితీ. 28:40; రూతు 3:3; 2 సమూ. 12:20; 14:2; 2 దిన. 28:1-5; దానియేలు 10:3; ఆమోసు 6:6; మీకా 6:15)
B. అతిధులకొరకు ఉపయోగించబడినది (BDB 206, చూ. కీర్త. 23:5; లూకా 7:38, 46; యోహాను 11:2)
C. స్వస్థపరుచుట కొరకు ఉపయోగించ బడినది (BDB 602, చూ. యెషయా 6:1; మార్కు 6:13; లూకా 10:34; యాకోబు 5:14) [యెహెజ్కేలు 16:9లో శుభ్రత పరంగా కూడా వాడబడింది]
D. చనిపోయినవారి సమాధి సిద్ధపాటుకు వాడబడినది (చూ. మార్కు 16:1; యోహాను 12:3,7; 19:39-40; 2 దిన. 16:14 ను గమనింపుము కాని ఇది "అభిషేకము" అనే క్రియాపదము లేకుండా ఉంది)
E. మత పరంగా వాడబడినది (వస్తువుగా, చూ. BDB 602, ఆది. 28:18, 20; 31:13 (ఒక స్థంభము); నిర్గ. 29:36 (బలిపీఠము); నిర్గ. 30:36; 40:9-16; లేవి. 8:10-13; సంఖ్యా. 7:1 (గుడారము)
F. పెద్దలను నియమించుటకు వాడబడినది
    1. యాజకులు
        a. అహరోను (నిర్గ. 28:41; 29:7; 30:30)
        b. అహరోను కుమారులు (నిర్గ. 40:15; లేవి**.** 7:36)
        c. ఒక స్థిరమైన పదం లేక బిరుదు (సంఖ్యా**.** 3:3; లేవీ. 16:32)
    2. రాజులు
        a. దేవుని చేత (చూ. 1 సమూ. 2:10; 2 సమూ. 12:7; 2 రాజులు 9:3,6,12; కీర్త. 45:7; 89:20)
        b. ప్రవక్తల చేత (చూ. 1 సమూ. 9:16; 10:1; 15:1,17; 16:3, 12-13; 2 రాజులు 1:45; 19:15-16)
        c. యాజకుల చేత (చూ. 1 రాజులు 1:34,39; 2 రాజులు 11:12)

d. పెద్దల చేత (చూ. న్యాయ. 9:8, 15; 2 సమూ. 2:7; 5:3; 2 రాజులు 23:30)

e. యేసు, ఒక మెస్సయ రాజుగా (చూ. కీర్త. 2:2; లూకా 4:18 (యెషయా 61:1); అ.కా. 4:27; 10:38; హెబ్రీ. 1:9 (కీర్త. 45:7)

f. యేసు అనుచరులు (చూ. 2 కొరంథీ. 1:21; I యోహాను 2:20,27 [క్రిస్మ])

3. బహుశా ప్రవక్తలు కూడా (చూ. 1 రాజులు 19:16; యెషయా 61:1)

4. దైవ విడుదలకు నమ్మశక్యము కాని పరికరములు

a. కోరెషు (చూ. యెషయా 45:1)

b. తూరు రాజు (చూ. యెహెజ్కేలు 28:14, ఇక్కడ ఏదెనును దృష్టాంతముగా వాడారు)

5. "మెస్సయ" అనే పదానికి లేక పేరుకు అర్థము "అభిషిక్తుడు" (BDB 603), చూ. కీర్త. 2:2; 89:38; 132:10.

అభిషేకములో ముగ్గురు దైవత్వాలు పాలుపంచుకొంటారు అని చెప్పడానికి మంచి వాక్యము అ.కా. 10:38. యేసు అభిషేకింపబడ్డాడు (చూ. లూకా 4:18; అ.కా. 4:27; 10:38). ఈ భావము విశ్వాసులనందరిని కలుపుకొంది (చూ. 1 యోహాను 2:27). అభిషేకింపబడిన వాడు అభిషేకింపబడిన వారిలో ఒకడైయ్యాడు! బహుశా ఇది క్రీస్తువిరోధి మరియు క్రీస్తు విరోధులకు సమాంతరము కావచ్చు (చూ. 1 యోహాను 2:18). పా.ని. యొక్క నూనెతో శరీరమును అభిషేకించడమనే చిహ్నసంబంధ కార్యము (చూ. నిర్గ. 29:7; 30:25; 37:29) దేవుని చేత ఒక ప్రత్యేక కార్యభారానికి పిలువబడి, సిద్ధపరచబడిన వారికి సంబంధించినదిగా ఉంది (అది., ప్రవక్తలు, యాజకులు, రాజులు). "క్రీస్తు" అనే పదము హెబ్రీ పదము "అభిషేకింపబడిన వాడు" లేక మెస్సయ నుండి తర్జుమా చేయబడింది.

Copyright © 2014 Bible Lessons Internationa

▣ **"దీనులకు సువర్తమానము ప్రకటించుటకు"** మెస్సయ యొక్క (40:10 లోని ప్రత్యేక అంశము: మెస్సయ చూడుము) సందేశము వెలివేయబడిన, నిషేధించబడిన, సమాజంగా అణగద్రొక్కబడిన వారికి నిరీక్షణ మరియు క్షమాపణగా ఉండబోతుంది (చూ. 35:5-6).

1-3 వచనాలలో మెస్సయ యొక్క కార్యభారాన్ని వివరిస్తున్న వరుస భావరూపక నిర్మాణాలను గమనించండి.

1. దీనులకు సువర్తమానము ప్రకటించుటకు - *Piel*, BDB 142, KB 163
2. బంధింపబడిన వారికి విముక్తిని ప్రకటించుటకు - *Qal*, BDB 894, KB 1128
3. యెహోవా హితవత్సరమును ప్రకటించుటకు - #2 లాగానే
4. దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకును - *Piel* BDB 636, KB 688
5. సీయోనులో దుఃఖించువారికి బూడిదెకు ప్రతిగా పూదండను
   - a. ధరింపజేయుటకు - Qal, BDB 962, KB 1321
   - b. ఇచ్చుటకు - *Qal* BDB 678, KB 733
6. మరొక భావరూపక నిర్మాణము అయితే ఇది మెస్సయను కాక తనకుతాను తెలియజేసుకొంటున్నది – "ఆయన మహిమపరచబడునట్లు" - *Hithpael*, BDB 802, KB 908

**61:2 "యెహోవా హితవత్సరము"** ఇది ఏబదియవ సంవత్సరము" నకు సూచనగా ఉంది (చూ. లేవీ. 25:19-10). ఇది ఋణములన్నిటి నుండి స్వేచ్ఛను పొందిన సంవత్సరము మరియు ప్రతి ఏబది సంవత్సరములకు ఒకసారి యజమానులకు భూములను తిరిగి అప్పజెప్పే సంవత్సరము. చారిత్రాత్మకంగా పా.ని. లో ఎక్కడ ఇది శాసనము చేయబడినట్లు ఒకసారి కూడా లేదు.

▣ **"మన దేవుని ప్రతిదండన దినము"** ప్రియమైన సంవత్సరము అదే సమయంలో ప్రతిదండనచేయు దినము రెండు ఒకదినమే కావడాన్ని గమనించడం ఎంతో ప్రాముఖ్యమై ఉంది. మెస్సీయ యందు దేవుని ఎరిగిన వారికి ఇది ఒక బహుమాన దినము. మన క్రీస్తును ఎరగని వారికి ఇది తీర్పుదినమై, గొప్ప విచారకరమైన దినము. మంచి వార్తలకు మునుపు ఇక్కడ చెడ్డ వార్తలు కూడా ఉన్నాయి! (రోమీయులకు 1-3).

**61:3** వ్యతిరేక పదాలను గమనించండి (అది., "ప్రతిగా")

1. బూడెదకు ప్రతిగా పూలదండను
2. దుఃఖాక్రాంతులందరికి ప్రతిగా ఆనందతైలమును
3. భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతివస్త్రమును

అలాగే 7వ. వచనములో కూడా ఇదే వ్యతిరేకపదాలను గమనించండి.

1. అవమానమునకు ప్రతిగా రెంటింపు ఘనతను
2. నిందకు ప్రతిగా సంతోషమును

▣ **"పూలదండ. . .బూడెద"** ఇవి తలమీద పెట్టుకొనే రకమైన వాటికి ఉదాహరణలు (చూ. యెహె. 24:17).

▣ **"ఆనందతైలము"** ప్రాచీనులకు మేకపు వేసుకొనే వీలుండేది కాదు కనుక ఉత్సవము మరియు పండుగలకు వారిని వారు సిద్ధపరచుకొనేందుకు ఆలీవు నూనెతో వారికి వారు అభిషేకించుకొనేవారు (చూ. కీర్త. 45:7).

▣ **"స్తుతివస్త్రము"** ఇక్కడ ప్రవర్తన మరియు ఆత్మసంబంధ స్థితికి వస్త్రము ధరించుటను సాదృశ్యముగా చెప్పే పా.ని. ఉదాహరణ ఇది.

▣ **"నీతి అను మస్తకివృక్షములనియు యెహోవా నాటిన చెట్లు"** కీర్తన 1 లో ఇది యెహోవా యొక్క కార్యారంభ ప్రేమ మరియు నిరంతరము కొనసాగే బలాధారము మరియు అనుగ్రహాలను సూచిస్తున్నది (చూ. యిర్మీయా 17:7-8). ఇక్కడ ఇది మెస్సీయను సూచిస్తున్నది (చూ. 60:12).

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 61:4-9**

**[4]చాలకాలమునుండి పాడుగానున్న స్థలములను వారు కట్టుదురు**
**పూర్వమున పాడైన స్థలములను కట్టుదురు**
**పాడైన పట్టణములను నూతనముగా స్థాపింతురు**
**తరతరములనుండి శిథిలములైయున్న పురములను బాగు చేయుదురు.**
**[5]అన్యులు నిలువబడి మీ మందలను మేపెదరు**
**పరదేశులు మీకు వ్యవసాయకులును మీ ద్రాక్షతోట కాపరులును అగుదురు**
**[6]మీరు యెహోవాకు యాజకులనబడుదురు**
**వారు మా దేవుని పరిచారకులని మనుష్యులు మిమ్మును గూర్చి చెప్పుదురు**
**జనముల ఐశ్వర్యమును మీరు అనుభవింతురు**

**వారి ప్రభావమును పొంది అతిశయింతురు**
**7మీ యవమానమునకు ప్రతిగా రెట్టింపు ఘనత నొందు దురు**
**నిందకు ప్రతిగా తాము పొందిన భాగము ననుభవించి వారు సంతోషింతురు**
**వారు తమ దేశములోరెట్టింపుభాగమునకు కర్తలగుదురు**
**నిత్యానందము వారికి కలుగును.**
**8ఏలయనగా న్యాయముచేయుట యెహోవానగు నాకిష్టము**
**ఒకడు అన్యాయముగా ఒకనిసొత్తు పట్టుకొనుట నాకసహ్యాము.**
**సత్యమునుబట్టి వారి క్రియాఫలమును వారికిచ్చుచు**
**వారితో నిత్యనిబంధన చేయుదును.**
**9జనములలో వారి సంతతి తెలియబడును**
**జనముల మధ్యను వారి సంతానము ప్రసిద్ధినొందును**
**వారు యెహోవా ఆశీర్వదించిన జనమని వారిని చూచినవారందరు ఒప్పుకొందురు**

**61:4 "చాలకాలమునుండి పాడుగానున్న స్థలములను వారు కట్టుదురు"** వాగ్దానభూమికి సంబంధించిన భావోద్వేగము యొక్క తీవ్రతను యూదేతరులు ఊహించడం చాలా కష్టము (చూ. 49:8; 58:12; 60:10).

ఈ వచనము ఒకడు స్వేచ్చను పొందడానికి అనేక విషయాలను పట్టిక చేసింది.

1. పాడైపోయిన ప్రాచీన కట్టడాలను తిరిగి కట్టుట
2. **పూర్వమున పాడైన స్థలములను కట్టుదురు**
3. శిథిలములైయున్న పురములను బాగు చేయుదురు

4వ. వచనము యొక్క చివరి వరుస మెసొపొటేమియా బహిష్కరణ నుండి తిరిగి వస్తున్న వారికి గ్రంధకర్త ఉద్దేశిస్తున్నట్లు తెలుపుతున్నది.

**61:5** 5వ. వచనము పరదేశీయులు బహుమానాలు మరియు సేవలతో ఇశ్రాయేలు దేవుని యొద్దకు యెరూషలేముకు వస్తున్న సిద్ధాంతాన్ని చెప్పడాన్ని కొనసాగిస్తున్నది.

క్రొ.ని. బయలుపాటు నుండి మనము ఇప్పుడు ఇది క్రొత్త నిబంధన యందు మారమనస్సు మరియు విశ్వాసము ద్వారా క్రీస్తులో లభ్యమవుతున్నదని తెలుసుకొన్నాము (చూ. మార్కు 1:15; అ.కా. 3:16,19; 20:21)!

ఇశ్రాయేలు ప్రజలకు పా.ని. వాగ్దానాలు బహుళసార్ధక ప్రవచన నెరవేర్పుల వలె నేను వ్యాఖ్యానించాను. అవి ఇశ్రాయేలు చరిత్రలో వారి పాపము మరియు తిరుగుబాటులను బట్టి ఎన్నడూ నెరవేరలేదు. అవి కేవలం క్రీస్తులోనే నెరవేరాయి. 40:9 మరియు 40:15 లోని ప్రత్యేక అంశాలను చూడుము!

▣ **"మీరు యెహోవాకు యాజకులని పిలువబడుదురు"** ఇశ్రాయేలు యాజకజనాంగముగా ఉద్దేశింపబడ్డారు, ఇప్పుడు వారవుతారు! 1 పేతురు 2:5,9 లో పేతురు సంఘాన్ని గురించి చెప్పడానికి ఇదే వచనాన్ని ఉపయోగించాడు (చూ. నిర్గ. 19:56-6; అలాగే ప్రక. 1:6 లో దీని ప్రయోగము చూడండి).

**61:7 "రెంట్టింపు"** చూడడానికి ఇది ప్రాచీన ఇశ్రయేలు యొక్క స్వాస్థ్య విధానములో జేష్ఠకుమారుని వచ్చే రెండింతల స్వార్థ్యాన్ని సూచిస్తున్నది (చూ. ద్వితీ. 21:17). ఇశ్రాయేలు యెహోవా యొక్క ఉగ్రత్తకు ఎలా రెండింతలు గురైయ్యారో (చూ. 40:2), ఇప్పుడు రెండింతల బహుమానాన్ని పొందుతున్నారు.

▣ **"నిత్యానందము వారికి కలుగును"** ఇదే అద్భుతమైన వాగ్ధానము కీర్త. 16:11 లో కనుగొనగలము. ఇది ఎప్పుడు జరుగుతుందన్నది ప్రశ్న.

1. మెసొపొటమియా నుండి తిరిగి వచ్చిన వారి విషయంలో ఇది జరుగలేదు
2. గ్రీసు లేక రోము పరిపాలన క్రింద ఉండిన యూదులలో ఇది జరుగలేదు
3. అప్పుడు భౌష్యత్తులో
   a. మెస్సయ వచ్చిన తరువాత ఇశ్రాయేలు
   b. సంఘము
   c. వెయ్యేండ్ల పాలన
   d. ఏదోను తోట పునరుద్ధరణ

ఇది ప్రాచీన, ఆత్మప్రేరిత పద్యకావ్యము! ఆధునిక ప్రశ్నలన్నిటికి ఇది సమాధానము చెప్పలేదు. చరణము యొక్క కేంద్ర భావాన్ని తీసికొని, క్రొ.ని. బయలుపాటు కోణములో దీనిని తీసికోవడం మంచిది!

**61:8 "ఏలయనగా న్యాయముచేయుట యెహోవానగు నాకిష్టము"** యెహోవా నీతినియమాలు కలవాడు. తన ప్రజల నుండి కూడా ఆయన నీతి నియమాలను ఆశిస్తున్నాడు!

చెప్పబడిన ఆయన స్వభావలక్షణాలను గమనించండి!

1. న్యాయమును ప్రేమిస్తాడు
2. బలియర్పణలలోని దొంగతనము ఆయనకు అసహ్యము

యెహోవా యొక్క స్వభావలక్షణాలను తెలియజెప్పే ఇతర అద్భుత వాక్యభాగాలు నిర్గ. 34:6; సంఖ్యా. 14:18; నెహె. 9:17; కీర్త. 86:15; 103:8-14; 145:8-9! 49:7 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"దహనబలుల యందు"** ప్రాచీన భాషాంతము మరియు కొన్ని మెసొరిటికు పాఠ్యభాగాలలో "అన్యాయముగా" (కొన్ని అచ్చులు) అని ఉంది. UBS Text Project బలియర్పణల వచనానికి B రేటింగు ఇచ్చింది.

▣ **"వారితో నిత్యనిబంధన చేయుదును"** 1 మరియు 2 రాజులు మరియు 2 దినవృత్తాంతము తెలియజేస్తున్నట్లు యూదులు నిరంతరము మొదటి నిబంధనను ఉల్లంఘించారు. దీనిని బట్టి, దేవుడు చివరికి నిబంధనను తీసిపేశాడు (తన ఆత్మ దేవాలయమును విడిచిపెట్టింది; యెరూషలేము పడగొట్టబడింది). ఈ నిబంధనను తీసిపేయడానికి కారణం మరింత గొప్ప ఆత్మసంబంధ ప్రాముఖ్యత గల ఒక క్రొత్త నిబంధనకు ప్రారంభించడానికే (చూ. యిర్మియా 31:31-34; యెహె. 36:22-38).

**61:9** ఒక ఇతర జాతులకు యెహోవా యొక్క స్వభావలక్షణమును గురించిన చిహ్నము మరియు సందేశము లాగా ఇక్కడ మరొక సూచన ఇవ్వబడింది (అది., వెలుగు, చూ. 42:6; 49:6; 51:4; అ.కా. 13:47).

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 61:10-11**

**[10]శృంగారమైనపాగా ధరించుకొనిన పెండ్లికుమారుని రీతిగాను**
**ఆభరణములతో అలంకరించుకొనిన పెండ్లికుమార్తెరీతి గాను**
**ఆయన రక్షణవస్త్రములను నాకు ధరింపజేసి యున్నాడు**
**నీతి అను పైబట్టను నాకు ధరింపజేసియున్నాడు**
**కాగా యెహోవానుబట్టి మహానందముతో నేను ఆనందించుచున్నాను**
**నా దేవునిబట్టి నా ఆత్మ ఉల్లసించుచున్నది**
**[11]భూమి మొలకను మొలిపించునట్లుగాను**
**తోటలో విత్తబడినవాటిని అది మొలిపించునట్లుగాను**
**నిశ్చయముగా సమస్త జనముల యెదుట**
**ప్రభువగు యెహోవా నీతిని స్తోత్రమును ఉజ్జీవింప జేయును.**

**61:10 "యెహోవానుబట్టి మహానందముతో నేను ఆనందించుచున్నాను**
**నా దేవునిబట్టి నా ఆత్మ ఉల్లసించుచున్నది"** ఈ వచనము మెస్సయ లేక అన్యజనులు గాని (చూ. 12:1-2; 25:9; 41:16) యెహోవా యొక్క అనుగ్రహము నందు ఆనందించడాన్ని సూచించవచ్చు. AB ఈ అధ్యాయంలో ముగ్గురు వక్తలు ఉన్నట్లు ప్రతిపాదిస్తున్నది.

1. ప్రవక్త, 1-7 వచనాలు (సేవకుడు కాగల వీలుంది)
2. యెహోవా, 8-9 వచనాలు
3. మానవీకరించబడిన సీయోను, 10:11 వచనాలు (పే. 181)

వక్తలు మరియు శ్రోతలుకు వలె ఈ పద్యాల గజిబిజిని ఇది తెలియజేస్తున్నది (అది., కాలమానము). చాలామంది విశ్లేషకులు 61:1-3 వచనాలను ఐదవ సేవక కీర్తనగా వ్యాఖ్యానించారు.

నేనైతే 10:11 వచనాలు ఎఫెసీ. 2:11-3:13; రోమీయులకు 9-11 లో చెప్పబడిన మానవాళి యొక్క పునరుద్ధరణ మరియు విమోచనను (చూ. ఆది. 3:15) గురించినవి అని అనుకొంటున్నాను.

"మహానందముతో నేను ఆనందించుచున్నాను'" అనే క్రియాత్మక వచనము *Qal* భావరూపక సంపూర్ణము మరియు ఒక ఇదే మూలపద క్రియయైన *Qal* అసంపూర్ణ క్రియ (BDB 965, KB 1314). ఇది తీవ్రతను తెలియజేసే హెబ్రీ వ్యాకరణపరమైన విధానము.

తరువాత వస్తున్న వరుస సమాంతరము మరియు క్రియ "ఉల్లసించుచున్నది" ఒక *Qal* జస్సీవు (BDB 162, KB 189).

▣ **"ఆయన రక్షణవస్త్రములను నాకు ధరింపజేసి యున్నాడు"** ఇది దేవుని ఎరుగుటలో ఉన్న ఆత్మసంబంధ ఆనందము కొరకు సాదృశ్యపరంగా వివాహవిందు యొక్క ఆనందాన్ని ఉపయోగించిన ఉదాహరణము. ఈ సాదృశ్యము క్రొ.ని.లో విశ్వాసులు క్రీస్తు యొక్క నీతివస్త్రమును కలిగి ఉన్నారు అని చెప్పడానికి విస్తరించబడింది (చూ. 2 కొరింథీ. 5:21).

**61:11** యెషయా 40:8 మరియు 55:10-11 చూడుము.

## చర్చించుకోడానికి ప్రశ్నలు

ఇది ఒక అధ్యయనం చేయడానికి <u>మార్గదర్శకంగా</u> ఉంచబడిన వాఖ్యానం, అనగా దీని అర్థము బైబిలును విశ్లేషించుకోడానికి నీవే సొంత బాధ్యను వహించవలసి ఉంటుంది. మనలో ప్రతి ఒక్కరు వారి వారికి ఇవ్వబడిన వెలుగులో నడవాలి. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ ఈ వ్యాఖ్యానంలో ప్రధానమైనవి. దీనిని నీవు ఒక వ్యాఖ్యానకుని కొరకు వదులుకొన కూడదు.

ఈ తర్కణకొరకు ఇవ్వబడిన ప్రశ్నలు ఈ గ్రంథములోని భాగము యొక్క ప్రధాన అంశాలను ద్వారా నీవు ఆలోచించుకొనడానికి సహాయపడడానికి ఇవ్వబడ్డాయి. అవి నిర్ధారకాలు కావు, అవి ఆలోచనను రేకెత్తించడానికి ఉద్దేశింపబడి ఉన్నాయి.

1. ఒకవేళ ఇది మెస్సయను సూచిస్తున్నప్పుడు, ఎందుకు ఈ వచనము జాతిపరమైన పదాలతో రూపొందిచబడింది?
2. మెస్సయ అనే పదాన్ని నిర్వచింపుము.
3. యూదులు ఒక యాజకరాజ్యంగా ఏ భావంతో మరియు ఏ ఉద్దేశ్యంతో చెప్పబడ్డారు?
4. యూదా జనులతో దేవుడు ఎందుకు మొదటి నిత్యనిబంధనను తీసివేసినాడు?
5. 10వ. వచనములోని ధరించుట అనే సాదృశ్యము ఎందుకు ప్రాముఖ్యమై ఉంది? క్రొ.ని. లో దేవుని యెదుట నిలుచున్న విశ్వాసి కొరకు ఇది ఎలా ఉపయోగింపబడింది?

# యెషయా 62

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| సీయోను యొక్క మహిమ మరియు క్రొత్త నామము | సీయోను యొక్క రక్షణ అభయము | దేవుని ప్రజల యొక్క మహిమ | విమోచన యొక్క సువర్తమానము (61:1-62:12) | యెరూషలేము యొక్క ప్రకాశమానము |
| 62:1-5 | 62:1-5 | 62:1-9 | 62:1-5 | 62:1-5 |
| (1-5) | (1-5) | (1-9) | (1-5) | (1-5) |
| 62:6-9 | 62:6-7 | | 62:6-7 | 62:6-9 |
| (6-9) | (6-7) | | (6-7) | (6-9) |
| | 62:8-9 | | 62:8-9 | ముగింపు |
| | (8-9) | | (8-9) | |
| 62:10-12 | 62:10-12 | 62:10-12 | 62:10-12 | 62:10-11 |
| (10-12) | (10-12) | (10-12) | (10-12) | (10-11) |
| | | | | 62:12 |
| | | | | (12) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 62:1-5**

**1సీయోను నీతి సూర్యకాంతివలె కనబడువరకు**
**దాని రక్షణ దీపమువలె వెలుగుచుండువరకు**
**సీయోను పక్షమందు నేను మౌనముగా ఉండను**
**యెరూషలేము పక్షమందు నేను ఊరకుండను.**
**2జనములు నీ నీతిని కనుగొనును**
**రాజులందరు నీ మహిమను చూచెదరు**
**యెహోవా నియమింపబోవు క్రొత్తపేరు నీకు పెట్ట బడును.**
**3నీవు యెహోవాచేతిలో భూషణకిరీటముగాను**
**నీ దేవునిచేతిలో రాజకీయ మకుటముగాను ఉందువు.**
**4విడువబడినదానివని ఇకమీదట నీవనబడవు పాడైనదని**
**ఇకను నీ దేశమునుగూర్చి చెప్పబడదు**
**హెప్సీబా అని నీకును బ్యూలా అని నీ భూమికిని పేళ్లు పెట్టబడును.**
**యెహోవా నిన్నుగూర్చి ఆనందించుచున్నాడు**
**నీ దేశము వివాహితమగును.**
**5యౌవ్వనుడు కన్యకను వరించి పెండ్లిచేసికొనునట్లు**
**నీ కుమారులు నిన్ను వరించి పెండ్లిచేసికొనెదరు**
**పెండ్లికుమారుడు పెండ్లికూతురినిచూచి సంతోషించు నట్లు**
**నీ దేవుడు నిన్ను గూర్చి సంతోషించును.**

**62:1 "సీయోను. . .యెరూషలేము"** ఇవి హెబ్రీ సమాంతర సంబంధాలను కలిగి ఉన్నాయి. యెరూషలేము ఏడు కొండల మీద కట్టబడింది. సీయోను పర్వతము మీద దేవాలయము లేదు, కాని ఇది దావీదు యొక్క అతఃపురము ఉన్న స్థలము, ఇదే యెరూషలేము పట్టణ మొత్తానికి ఒక సూచనగా ఉండిపోయింది.

▣ "మౌనముగా ఉండుట" (*Qal* అసంపూర్ణము, BDB 364, KB 361) మరియు "ఊరకుండుట" (*Qal* అసంపూర్ణము, BDB 1052, KB 1641), వ్యతిరేకపదాలు, 61:1 వచనములోని సానుకూల వాఖ్యలకు సంబంధించినవి. "నేను" అనే పదము ప్రవక్తను గాని లేక సేవకుడు/మెస్సయ (42:14; 57:11; 64:12; 65:6 లలో దేవుడు మౌనాన్ని వీడెను అని ప్రస్తావించబడింది) సూచించవచ్చు. స్పష్టంగా 60-62 అధ్యాయాలు ఒక సాహిత్య భాగమై ఉన్నాయి.

▣ **"నీతి. . .రక్షణ"** ఈ రెండు పదాలు కూడా సమాంతర సంబంధాన్ని కలిగి ఉన్నాయి. నీతి (48:1 లోని ప్రత్యేక అంశము చూడుము) వారి శత్రువుల నుండి భౌతిక విడుదల వలన కలిగిన దేవుని యొక్క ప్రజల జీవనశైలి మరియు స్థాయిని గురించి మాట్లాడుతున్నది. పా.ని. లో "రక్షణ" అనే పదము ప్రాథమికంగా ఒక భౌతిక విడుదలను సూచిస్తుండగా, క్రొ.ని. ఇది ప్రాధమింకంగా ఆత్మసంబంధ క్షమాపణ మరియు

దేవుని యెదుట నిలుచుండుటను సూచిస్తున్నది. సీయోను యొక్క (చూ. 61:10-11) క్రొత్త దినము వచ్చింది మరియు ఇది లోకానంతటికి ప్రభావితం కాబోతున్నది (చూ. 2వ. వచనము; 60:3)!

**ప్రత్యేక అంశము: రక్షణ (పా.ని. పదము)** SPECIAL TOPIC: SALVATION (OT Term)

**ప్రత్యేక అంశము: రక్షణ (పా.ని. పదము)**

ఈ పదానికి (BDB 447, KB 446, రెండూ కూడా పుంలింగ మరియు స్త్రీలింగ నామవాచకాలు) చాలా సహజార్థాలు ఉన్నాయి, ప్రధానంగా వాటి అర్థాలు "వెడల్పుగాను మరియు విశాలంగాను ఉండుట లేక "స్వేచ్ఛగా ఉండుట".

1. సంక్షేమము, 2 సమూ. 22:3; యోబు 5:11; కీర్త. 12:5
2. సంక్షేమము, సంపద, యోబు 30:15
3. భౌతిక మరియు ఆధ్యాత్మికాలను రెంటిని ఆవరించే దేవుని రక్షణ
    a. ఆ.కా. 49:18
    b. ద్వితీ. 32: 15
    c. 2 సమూ. 23:5
    d. కీర్త. 3:2,8; 22:1; 35:3; 62:2; 69:29; 70:5; 78:22; 80:3; 89:26; 91:16; 106:4; 140:7
    e. యెషయా 12:2; 33:2; 51:6,8; 52:7,10; 56:1; 59:11; 60:18; 62:1,11
4. యోనా 2:9-10లో భౌతిక మరియు ఆధ్యాత్మిక రక్షణను గురించిన ఆలోచన స్పష్టముగా చెప్పబడింది
5. విజయము, నిర్గ. 14:30; 15:2; 1 సమూ. 14:45; కీర్త. 20:6; 21:5; 44:4-5; 68:19-20; 118:14,15,21; యెషయా 12:2; హబ. 3:8
6. తరచుగా "ఆనందించు" అనేది యెహోవా రక్షణకు సంబంధించి ఉంది, 1 సమూ. 2:1; యెషయా 25:9; 26:1; కీర్త. 9:14; 13:5; 21:1, 35:9; 118:15,21

రక్షణ అనేది తన మానవ సృష్టితో యెహోవా అసలు ఉద్దేశిత సహవాసము మరియు సమాజాన్ని అమలు చేయడము. ఇందులో వ్యక్తిగత మరియు సాంఘిక సంపూర్ణతలు ఇమిడి ఉన్నాయి!

Copyright © 2014 Bible Lessons International

▣ **"కాంతి. . .ముండుట"** మరొకసారి యెహోవా యొక్క ప్రత్యక్షత, సీనాయి పర్వతము మీద వలె, కాంతితో కలపబడింది (చూ. నిర్గ. 19-20). 60:1 లోని నోట్ చూడుము.

అన్యజనుల అంధకారము మరియు సంతానసాఫల్య పూజలకు ఇశ్రాయేలు యెహోవా యొక్క "వెలుగు" గా ఉద్దేశింపబడ్డారు. చివరికి ఎట్లైనా వారు వారి ద్వారా పట్టుబడ్డారు. క్రొ.ని. ఇదే బయలుపాటు యొక్క కార్యభారాన్ని (చూ. యేసు దేవుని యొక్క అంతిమ వెలుగు, చూ. యోహాను 1:4; 8:12; 12:35) మరియు విశ్వాసులకు సువార్తపరిచర్యను అప్పజెప్పింది (చూ. మత్తయి 5:14-16).

**62:2 "జనములు నీ నీతిని కనుగొనును"** యెహోవా చెంతకు లోకమంతటిని తీసికొనిరావడానికి సాక్ష్యముగా దేవుని ద్వారా ఇశ్రాయేలు ఎన్నుకోబడ్డారు (చూ. 11వ. వచనము; 52:10; 60:3; 61:6,11; I పేతురు 2:5,9; ప్రక. 1:6). "యాజకరాజ్యము" అనే వచనానికి ఇదే నిజమైన అర్థము (చూ. నిర్గ. 19:5-6).

▣ **"క్రొత్తపేరు నీకు పెట్ట బడును"** క్రొత పేరును తీసికొని రావడం అంటే ఇది ఆత్మసంబంధ క్రొత్త యుగాన్ని తెలియజేస్తున్నది. క్రొత్త నిబంధన నిశ్చయించబడింది.

"క్రొత్త" (BDB 294 I) అనే పదము క్రొత్త నీతి దినమును వివరించడానికి యెషయా రెండవ భాగంలో విస్తృతంగా ఉపయోగింపబడింది.

1. క్రొత్త విషయాలు, 42:9; 48:6
2. క్రొత్త గీతము, 42:10 (చూ. ప్రక. 5:9; 14:3)
3. ఏదోఒక క్రొత్తది, 43:19 (చూ. ప్రక. 3:12)
4. క్రొత్త పేరు, 62:2 (చూ. 56:5)
5. క్రొత్త ఆకాశము క్రొత్త భూమి, 65:17; 66:22 (చూ. 2 పేతురు 3:13)

"క్రొత్త" దినము (చూ. ప్రక. 21:5) వాస్తవమై ఉండినది, ఈ దినము ఎల్లప్పుడు మనుష్యులందరి కొరకు ఉండాలని దేవుడు కోరుకొన్నాడు కాని ఆదికాండము 3 లోని పతనము ఘోరమైన భంగాన్ని కలిగించింది! బైబిలు యొక్క పరలోక ఊహాభావము ఏదేను తోట యొక్క పునరుద్ధరణ కాగల అవకాశం ఖచ్చితంగా ఉంది (చూ. ప్రక. 21:2).

**62:3** *The Jerome Bible Commentary,* వా. 1, పే. 383 దేవుళ్లు వారిని పూజించే పట్టణాల ఆకృతులను వారి కిరీటాలుగా ధరింస్తుండేవారని ప్రాచీన తూర్పుప్రాంతీయ ప్రజలు నమ్మేవారని ప్రస్తావించింది. అదే అయితే, ఈ అంశానికి ఇది ఒక ఆచారిక ఛాయ ఉండచ్చు. ఈ కోణము ఈ కింది వాటిమీద ఆధారపడి ఉంది

**1.** 62వ. అధ్యాయం యొక్క వక్త యెహోవా అయి ఉన్నాడు
**2.** ఈ అన్య విషయం ఎంత విస్తారంగా తెలియబడి ఉంది

బైబిలు అన్య ఊహాభావాలను యెహోవాను గురించి చెప్పడానికి మరియు విశదపరచడానికి ఉపయోగించుకొంది. అనేక ఉదాహరణలలో ఒక నాలుగు ఇవ్వబడ్డాయి:

**1.** నెహెమ్యాలో "పరలోక దేవుడు"
**2.** పారసీక దేవునికి ఒక ఛాయ, మలాకీ 4:2
**3.** ప్రక. 12:1 లో పండ్రెండు గ్రహమండలాలకు గుర్తుల ఛాయలు
**4.** ఒక క్రూరమృగము వలె దుష్టునికి ఒక ఛాయ

యెషయా 28:5 లో స్వయాన యెహోవాయే నిబంధన ప్రజల యొక్క కీరటమై ఉన్నాడు. ఆయన వారి మహిమ, వెలుగు, ఏర్పాటు, కాపుదల మరియు విజయం!

జకర్యా 9:16 లో నిబంధన ప్రజలు యెహోవా కిరీటంతో ఆభరణాలై ఉన్నారు.

**62:4 "విడువబడిన. . .పాడైన"** ఇది ఇశ్రాయేలు తమ బహిష్కరణ యొక్క స్వీయ విశ్లేషణను వివరిస్తున్నది (అది., ఇది వారికి వారిచ్చుకొన్న పేరు). దేవుని చేత వారు విడువబడ్డారని (చూ. 34:6-7) భావించారు, మళ్ళీ ఆయన తమను ప్రేమిస్తాడో లేదో అని ఆశ్చర్యపడ్డారు.

▣ **"నిన్నుగూర్చి ఆనందిస్తున్నాను"** "ఆనందము" అనేది బహుశా "హెఫ్సీబా" అనే పేరు కావచ్చు (BDB 343, చూ. 2 రాజులు 21:1). దేవుడు వివాహ పాలిభాగస్తుడుగా చెప్పబడు సాదృశ్యానికి ఇదే ప్రారంభం (చూ. 4-5 వచనాలు). అనంతమైన పరిశుద్ధ సృష్టికర్త దేవుని

గురించి చెప్పడం కష్టము గనుక మనము మానవ సాదృశ్యాలను ఉపయోగించవలసి వస్తుంది (41:2 లోని ప్రత్యేక అంశమును చూడుము). బైబిలు దేవుడు ఒక తండ్రి, ఒక భర్త, ఒక సమీప బంధువువలె చెప్పబడుట అతి సహజం.

▣ **"వివాహితమగును"** ఇది "బ్యూలా" (BDB 127) గా కూడా తర్జుమా చేయవచ్చును. 2వ. వచనము యొక్క 4 మరియు 5 వరుసలు బహుశా "క్రొత్తపేరు" కావచ్చు.

ఈ క్రియ (BDB 127, KB 42) 4-5 వచనాలలో నాలుగు సార్లు ఉపయోగింపబడింది.

1. *Qal* సకర్మక అసమాపక క్రియ, 4వ. వచనము
2. *Niphal* అసంపూర్ణము, 4వ. వచనము
3. *Qal* అసంపూర్ణము, 5వ. వచనము
4. #3 లాగానే

**62:5**

| | |
|---|---|
| **NASB, NKJV** | **"కాబట్టి నీ కుమారులు నిన్ను వివాహమాడుదురు"** |
| **NRSV** | **"కాబట్టి నిన్ను నిర్మించినవాడునిన్ను వివాహమాడునట్లు"** |
| **TEV** | **"ఎవరైతే నిన్ను నిర్మించాడో ఆయన నిన్ను వివాహమాడును"** |
| **NJB** | **"నిన్ను పునర్నించినవాడు నిన్ను వివాహమాడును"** |
| **REB** | **"నిన్ను ఎవరైతే పునర్నించాడో వానిను నీవు వివాహమాడునట్లు"** |
| **LXX** | **"కాబట్టి నీ కుమారుడు నీతో నివసించునట్లు"** |

అక్షరాలను (בנו׳ך) తిరిగి పలకడం చేత "కుమారులు" అనే పదం "కట్టువాడు" గా మారింది (అది., యెహోవా, చూ. కీర్త. 51:18; 102:16; 147:2), ఇది చరణం యొక్క వివాహ ఊహాభావానికి సరిపోతున్నది.

ఈ వచనమును గురించి *The Expositor's Bible Commentary* (ది ఎక్స్పోజిటార్స్ బైబిల్ కామెంటరీ) వా. 1, పే. 336 ఇలా చెపుతున్నది

> "5వ. వచనము 60:16 వచనంలో ఎంత వింత సాదృశ్యము ఉందో అంత కలిగి ఉంది. చూడడానికి రెండింటి విషయంలో కూడా సాదృశ్యపు సాధారణ అన్వయింపులో ఒక అంతర్జాతీయ ఉల్లంఘున ఉన్నట్లుంది, బహుశా ప్రకాశమానమైన అనుభూతిని కలిగించడానికి కావచ్చు. అలాంటి సాదృశ్యాలు మనలని చిక్కులలో పడవేయవచ్చు, అయితే వాటిని మనము మరిచిపోకూడదు!"

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 62:6-9**

**6 యెరూషలేమా, నీ ప్రాకారములమీద నేను కావలి వారిని ఉంచియున్నాను**
**రేయైన పగలైన వారు మౌనముగా ఉండరు.**
**7 యెహోవా జ్ఞాపకకర్తలారా, విశ్రమింపకుడి**
**ఆయన యెరూషలేమును స్థాపించువరకు**
**లోకమంతట దానికి ప్రసిద్ధి కలుగజేయువరకు**
**ఆయనను విశ్రమింపనియ్యకుడి.**

**తన దక్షిణ హస్తము తోడనియు బాహుబలము తోడ నియు**
**8యెహోవా ఈలాగున ప్రమాణము చేసెను**
**నిశ్చయముగా ఇకను నీ ధాన్యమును నీ శత్రువులకు ఆహారముగా నేనియ్యను**
**నీవు ప్రయాసపడి తీసిన ద్రాక్షారసమును అన్యులు త్రాగరు.**
**9ధాన్యము కూర్చినవారే దాని భుజించి యెహోవాకు స్తుతి చెల్లింతురు**
**పండ్లు కోసినవారే నా పరిశుద్ధాలయమంటపములలో దాని త్రాగుదురు.**

**62:6** రబ్బీలు ఇది దూతలను సూచిస్తున్నట్లు భావిస్తున్నా (చూ. జకర్యా 1:12-17) ఇది ప్రవక్తలను సూచిస్తున్నది (చూ. 52:8; 56:10 [వ్యతిరేకార్థము]; యిర్మియా 6:17; యెహె. 3:17; 33:7).

▣ **"యెహోవా జ్ఞాపకకర్తలారా, విశ్రమింపకుడి ఆయన యెరూషలేమును స్థాపించువరకు"** ఇది దేవుడు తనను తాను తన పిల్లల ప్రార్థనలకు లోబరుచుకొని ఉన్నాడు అనే సిద్ధాంతపరమైన సత్యాన్ని సూచిస్తుండవచ్చు (చూ. యాకోబు 4:2). ఇది కనికరముగల దేవుని స్వభావాన్ని ఖండించడము కాదు కాని ఇది దేవుని వాగ్దానాల హక్కులను ఆరోపించుకొనే దేవుని ప్రజల యొక్క మధ్యర్తపు పరిచర్యగా ఉంది (37:21-24 లోని వా. 11A నందుగల ప్రత్యేక అంశమును చూడుము).

"నియమించెను" మరియు "జ్ఞాపకము" రెండు పదాలు కూడా *Hiphils* లోనే ఉన్నాయి.

**62:8 "తన దక్షిణ హస్తము తోడనియు బాహుబలము తోడనియు యెహోవా ఈలాగున ప్రమాణము చేసెను"** ఇది ఒక దేవుడు మానవుడుగా చిత్రీకరించబడిన వచనము (41:2 లోని ప్రత్యేక అంశము చూడుము). దేవునికి శరీరము లేదు. ఆయన ఆత్మ (చూ. యోహాను 4:24), అయినప్పటికి ఆయన పనిచేయడానికి తన సొంత సామర్థ్యము ద్వారా ప్రమాణము చేస్తున్నాడు! యెహోవా ఒక చిత్తముగల దేవుడు, ఆయన వ్యక్తిగత జీవితాలలో అలాగే జనములలో కార్యము చేస్తాడు.

దేవుని యొక్క ప్రమాణము ఒక ప్రాముఖ్యతగల వాగ్దానము (చూ. 54:9; హెబ్రీ. 6:13-20; 7:20-28). ఇది మనకు ఈ క్రింది వాటిని గుర్తుచేస్తుంది

1. దేవుని వాక్యము యొక్క శక్తి, 55:11; 66:2d
2. దేవుని యొక్క విశ్వసనీయమైన స్వభావలక్షణము, 45:22-23

తన పోలిక మరియు స్వరూపముతో చేయబడిన మానవులందరి యెడల దేవునికి ఒక నిత్య విమోచన ప్రణాళిక ఉంది (చూ. అ.కా. 2:23; 3:18; 4:28; 1 పేతురు 1:20, 40:14 లోని ప్రత్యేక అంశము చూడుము). 52:13-53:12 వచనాల యొక్క సేవక కీర్తనలు విశ్వవ్యాప్తక విమోచనకు ఒక సాంకేతికాలు (చూ. రోమా 5:12-21). ఎవరైతే మారుమనస్సు పొంది దేవుని యొక్క మెస్సయ యందు నమ్మిక ఉంచుతారో వారికి ఏదేను యొక్క సహవాసము పునరుద్ధరించబడుతుంది.

▣ **"శత్రువులు. . .అన్యులు"** ఇది అన్యులు పాలస్తీనా మీద దాడి చేయడాన్ని సూచిస్తున్నది. ఇది లేవీ. 26:16 మరియు ద్వితీ. 28:30-33 యొక్క ఆశీర్వాదము మరియు శాపపు క్రియలకు ప్రత్యక్ష ఉదాహరణగా ఉంది. ఇశ్రాయేలీయులు నిబంధనను ఉల్లంఘించారు. ఇశ్రాయేలు దానికి తగిన ఫలితాలను అనుభవించారు. యెహోవా ఆశీర్వాదము వాస్తవమయ్యే ఒక భౌష్యత్తు దినమును ప్రమాణము చేస్తున్నాడు.

**62:9 "నా పరిశుద్ధాలయమంటపములలో దాని త్రాగుదురు"** ఇది దేవుడు మరియు తన నిబంధన భాగస్వాముల మధ్య సహవాస భోజనాన్ని సూచిస్తున్నది (చూ. ద్వితీ. 12:18). ఈ ప్రజలు వారి దేశానికి తిరిగి వచ్చారు, దేవాలయము పునర్నించబడింది.

> **NASB (సవరించబడిన) వాక్యభాగము: 62:10-12**
>
> **[10]గుమ్మములద్వారా రండి రండి**
> **జనమునకు త్రోవ సిద్ధపరచుడి**
> **రాజమార్గమును చక్కపరచుడి**
> **చక్కపరచుడి రాళ్లను ఏరి పారవేయుడి**
> **జనములు చూచునట్లు ధ్వజమెత్తుడి.**
> **[11]ఆలకించుడి, భూదిగంతములవరకు యెహోవా సమాచారము ప్రకటింపజేసియున్నాడు**
> **ఇదిగో రక్షణ నీయొద్దకు వచ్చుచున్నది**
> **ఇదిగో ఆయన ఇచ్చు బహుమానము ఆయనయొద్దనే యున్నది**
> **ఆయన ఇచ్చు జీతము ఆయన తీసికొని వచ్చుచున్నా డని సీయోను కుమార్తెకు తెలియజేయుడి.**
> **[12]పరిశుద్ధప్రజలనియు**
> **యెహోవా విమోచించిన వారనియు వారికి పేరు పెట్టబడును.**
> **యెరూషలేమా, ఆశింపతగినదానవనియు విసర్జింపబడని పట్టణమనియు నీకు పేరు కలుగును.**

**62:10-11** ఇది ప్రజలకు యెహోవా తరపున ప్రవక్త ఇచ్చిన సందేశము. ఇది ఎనిమిది వరుస ప్రార్ధనార్ధకాలను కలిగి ఉంది.

1. ద్వారా రండి - *Qal*, BDB 716, KB 778
2. ద్వారా రండి - #1 లాగానే
3. త్రోవ సిద్ధపరచుడి - *Piel*, BDB 815, KB 937
4. చక్కపరచుడి - *Qal*, BDB 699, KB 757
5. చక్కపరచుడి - #4 లాగానే
6. రాళ్ళను ఏరిపారవేయుడి - *Piel*, BDB 709, KB 768
7. ధ్వజమెత్తుడి - *Hiphil*, BDB 926, KB 1202
8. తెలియజేయుడి - *Qal*, BDB 55, KB 65

**62:10 "గుమ్మముల ద్వారా రండి"** ఇది ఈ కింది వాటిని సూచించవచ్చు

1. ఇశ్రాయేలీయులు మరియు యూదావారు బహిష్కరింపబడిన మెసొపొటేమియా పట్టణముల గుమ్మములు కావచ్చు (ప్రత్యేకించి బబులోను)
2. బహుశా పునర్నిర్మాణమగు ద్వారములను సూచించు వృత్తాంత క్రమము కావచ్చు
   a. యెరూషలేము (ఎజ్రా, నెహెమ్యా)
   b. దేవాలయము

▣ **"ధ్వజమెత్తుడి"** ఇది జాతి లేక సైనిక భాగం యొక్క పతాకాన్ని సూచించవచ్చు. ఇక్కడ ధ్వజము "జనములు చూచునట్లు"గా ఉండగా 11a వచనములో "భూదిగంతములు చూచునట్లుగా" గా ఉంది. ఇశ్రాయేలు యొక్క చిహ్నము ఇప్పుడు ఎవరైతే యెహోవాను గుర్తించి, నమ్మి, స్వీకరిస్తారో వారందరి పతాకమై ఉంది.

▣ **"జనమునకు త్రోవ సిద్ధపరచుడి**
**రాజమార్గమును చక్కపరచుడి చక్కపరచుడి"**

ఇది ఒక రాజు రావడానికి మార్గము సిద్ధపరచమునకు ఉపయోగించే ఒక సహజ సాదృశ్యముగా ఉంది (చూ. యెషయా 35:6-10; 40:3-4; 57:14). ఇది బైబిలునందు అనేక విధాలుగా ఉపయోగింపబడింది.

1. బహిష్కరణము నుండి తిరిగి రావడానికి ఉపయోగింపబడింది
2. బాప్తిస్మమిచ్చు యోహాను తన పని యొక్క సొంత పరిచర్యను తెలియజేయాడానికి ఉపయోగించాడు

**62:11 "భూదిగంతముల వరకు"** ఇది యెహోవా యొక్క విశ్వవ్యాప్తక అంశమైన వాగ్దానము, ఈ వాగ్దానము కేవలం ఇశ్రాయేలు మాత్రమే కాక, మానవులందరికి తన ప్రేమ మరియు రక్షణకు చిహ్నమై ఉంది. 40:15 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"తెలియజేయుడి"** ఇది మూడు సత్యాలు తెలియజేయవలసి ఉంది (*Qal* ప్రార్థనార్థకాలు).

1. నీ రక్షణ వచ్చుచున్నది (చూ. 49:6)
2. ఆయన బహుమానము నీ యొద్దనే ఉన్నది
3. ఆయన ఇచ్చు జీతము నీ దగ్గరకే వచ్చియున్నది (చూ. 40:10)

**62:12 "వారికి పేరుపెట్టబడును"** ఇది 2వ. వచనములోని "క్రొత్త పేరు" ను సూచిస్తున్నది. ఇశ్రాయేలీయేతరులు ఇప్పుడు వారిని "విడుబడినవారు" లేక "పాడైనవారు" (4వ. వచనము) అని పిలువబడరు కాని ఇలా పిలువబడుతారు

1. పరిశుద్ధజనాంగము
2. యెహోవా చేత విమోచింపబడిన వారు
3. ఆశింపదగిన వారు

▣ **"యెహోవా వలన విమోచింపబడిన వారు"** "విమోచింపబడిన వారు" (BDB 145 I, 41:14 లోని ప్రత్యేక అంశము చూడుము) అనేది *Go'el* యొక్క భావానికి సంబంధించి ఉన్నది. ఈయన సమీపబంధు విమోచకుడు, తన బంధువును కరువు లేక బంధీనుండి వెనుకకు తీసికొని వచ్చువాడు. యెహోవా ఒక *go'el* గా చెప్పబడడం దేవుడు సన్నిహితంగా వ్యక్తిగత కుటుంబ పదాలతో చెప్పబడడానికి మరొక ఉదాహరణగా ఉంది.

▣ **"ఆశింపతగినదానవనియు విసర్జింపబడని పట్టణమనియు"** ఈ బిరుద చాలా ప్రాముఖ్యమై ఉంది, ఎందుకంటే దేవుడు యూదుల నుండి పారిపోక, వారి వైపుగా పరిగెత్తుచున్నాడనే సత్యాన్ని తెలియజేస్తున్నది!

## చర్చించుకోడానికి ప్రశ్నలు

ఇది ఒక అధ్యయనం చేయడానికి <u>మార్గదర్శకంగా</u> ఉంచబడిన వాఖ్యానం, అనగా దీని అర్థము బైబిలును విశ్లేషించుకోడానికి నీవే సొంత బాధ్యను వహించవలసి ఉంటుంది. మనలో ప్రతి ఒక్కరు వారి వారికి ఇవ్వబడిన వెలుగులో నడవాలి. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ ఈ వ్యాఖ్యానంలో ప్రధానమైనవి. దీనిని నీవు ఒక వ్యాఖ్యానకుని కొరకు వదులుకొన కూడదు.

ఈ తర్కణకొరకు ఇవ్వబడిన ప్రశ్నలు ఈ గ్రంథములోని భాగము యొక్క ప్రధాన అంశాలను ద్వారా నీవు ఆలోచించుకొనడానికి సహాయపడడానికి ఇవ్వబడ్డాయి. అవి నిర్ధారకాలు కావు, అవి ఆలోచనను రేకెత్తించడానికి ఉద్దేశింపబడి ఉన్నాయి.

**1.** యెషయా 62 కేవలం బహిష్కరణను గురించి మాత్రమే సూచిస్తున్నదా లేక టైపోలాజికలుగా మెస్సయ యొక్క పరిపాలనను గురించి సూచిస్తున్నదా?

**2.** "నీతి" మరియు "రక్షణ" అనే పా.ని. పదాలను నిర్వచించుము?

**3.** ఎందుకని దేవునికి 6వ. వచనములో తన వాగ్దానాలను జ్ఞాపకము చేయాలి?

4. దేవునికి ఇతరుల యెడలలేని ప్రేమ ప్రత్యేకంగా ఇశ్రాయేలీయుల యెడల కలిగి ఉన్నాడా?

# యెషయా 63

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| జనుల మీద దేవుని ప్రతీకారం | తీర్పు మరియు రక్షణ యందు యెహోవా | దేవుని ప్రతీకారం మీద పద్యము | అన్యజనాంగము మీద యెహోవా యొక్క విజయము | అన్యజనాంగము మీద తీర్పు |
| 63:1-6 | 63:1a | 63:1a | 63:1a | 63:1-6 |
| (1-6) | (1a) | (1a) | (1a) | (1-6) |
| | 63:1b | 63:1b | 63:1b | |
| | (1b) | (1b) | (1b) | |
| | 63:2 | 63:2 | 63:2 | |
| | (2) | (2) | (2) | |
| | 63:3-6 | 63:3-6 | 63:3-6 | |
| | (3-6) | (3-6) | (3-6) | |
| ప్రాచీన కనికరాలు తిరిగి తేబడ్డాయి | దేవుని యొక్క కనికరము జ్ఞాపకము చేసికొనబడింది | మధ్యవర్తిత్వపు కీర్తన (63:7-64:12) | ఇశ్రాయేలీయులకు దేవుని కృపాకనికరాలు | ఇశ్రాయేలీ చరిత్ర యొక్క మధ్యవర్తిత్వము (63:7-64:11) |
| 64:7-14 | 63:7-10 | 63:7-9 | 63:7 | 63:7 |
| (7-14) | (7-10) | (7-9) | (7) | (7) |
| | | | 63:8-10 | 63:8-10 |
| | | | (8-10) | (8-10) |
| | | 63:10-14 | | |
| | | (10-14) | | |
| | 63:11-14 | | 63:11-13a | 63:11-14 |
| | (11-14) | | (11-13a) | (11-14) |
| | | | 63:13b-14 | |
| | | | (13b-14) | |
| "నీవు మా తండ్రివి" | పశ్చాత్తాప ప్రార్థన (63:15-64:12) | | కనికరము మరియు సహాయము కొరకు ప్రార్థన (63:15-64:12) | |
| 63:15-19 | 63:15-19 | 63:15-19 | 63:15-17 | 63:15-19b |
| (15-19) | (15-19) | (15-19) | (15-17) | (15-19b) |
| | | | 63:18-64:7 | 63:19c-64:11 |
| | | | (18-64:7) | (19c-64:11) |

## **చదివే చక్రం మూడు** **(పరిచయభాగములోని పే. xvi చూడుము)**

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

**పదము మరియు పదబంధాల అధ్యయనం**

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 63:1-6**

**1 రక్తవర్ణ వస్త్రములు ధరించి**
**ఎదోమునుండి వచ్చు చున్న యితడెవడు?**
**శోభితవస్త్రము ధరించినవాడై గంభీరముగా నడచుచు**
**బొస్రానుండి బలాతిశయముతో వచ్చుచున్న యిత డెవడు?**
**నీతినిబట్టి మాటలాడుచున్న నేనే రక్షించుటకు బలాఢ్యుడనైన నేనే.**
**2 నీ వస్త్రము ఎఱ్ఱగా ఉన్నదేమి?**
**నీ బట్టలు ద్రాక్షగానుగను త్రొక్కుచుండువాని బట్టలవలె ఉన్న వేమి?**
**3 ఒంటరిగా ద్రాక్షగానుగను త్రొక్కితిని,**
**జనములలో ఎవడును నాతోకూడ ఉండలేదు**
**కోపగించుకొని వారిని త్రొక్కితిని**
**ద్రముచేత వారిని అణగద్రొక్కితిని**
**వారి రక్తము నా వస్త్రములమీద చిందినది,**

**నా బట్ట లన్నియు డాగులే.**
**[4]పగతీర్చుకొను దినము నా మనస్సునకు వచ్చెను**
**విముక్తి చేయదగిన సంవత్సరము వచ్చియుండెను**
**[5]నేను చూచి ఆశ్చర్యపడితిని**
**సహాయము చేయువాడొకడును లేకపోయెను**
**ఆదరించువాడెవడును లేకపోయెను**
**కావున నా బాహువు నాకు సహాయము చేసెను**
**నా ఉగ్రత నాకాధారమాయెను.**
**[6]కోపముగలిగి జనములను త్రొక్కి వేసితిని**
**ఆగ్రహపడి వారిని మత్తిల్లజేసితిని**
**వారి రక్తమును నేల పోసివేసితిని.**

**63:1-6** ఇది ప్రవక్త/సేవకుడు మరియు యెహోవా మధ్య జరుగుతున్న ఒక సంభాషణ లేక దూషణము (ప్రశ్న-సమాధానం).

1. ప్రవక్త మొదటి ప్రశ్న అడుగున్నాడు, 1వ. వచనము – యెహోవా ఏదోము నుండి ఒక మహత్య వేషధారణతో వస్తున్నట్లు చెప్పబడ్డాడు, 1a-d,2 వచనాలు
2. యెహోవా మాట్లాడుతున్నాడు, 1e వచనము
   a. నీతినిబట్టి మాట్లాడుతున్నాడు
   b. రక్షించుటకు బలాఢ్యుడు
3. ప్రవక్త రెండవ ప్రశ్న అడుగుతున్నాడు, 2వ. వచనము
4. యెహోవా సమాధనమిస్తున్నాడు, 3-6 వచనాలు
   a. ఒంటరిగా ద్రాక్షగానుగను త్రొక్కితిని (అది., తీర్పు)
   b. జనములలో ఎవడును నాతోకూడ ఉండలేదు (చూ. 5వ. వచనము; 59:16)

**63:1 "ఏదోము"** ఈ పొరుగు దేశము తరచూ యెహోవాచేత తీర్పుకు గురి అవుతున్న అన్యజాతులకు (చూ. 34:5-15) ఒక చిహ్నముగా ఉంది

**ప్రత్యేక అంశము: ఏదోము మరియు ఇశ్రాయేలు** SPECIAL TOPIC: EDOM AND ISRAEL

**ప్రత్యేక అంశము: ఏదోము మరియు ఇశ్రాయేలు**

A. ఏదోము మృతసముద్రానికి తూర్పున ఉన్న జాతి, యాకోబు సహోదరుడు ఏశావు నుండి ఇది వచ్చింది (చూ. ఆదికాండము 25-28; 32-33). ఏదోము అనగా "ఎరుపు" కాగా ఏశావు అనగా "వెంట్రుకలు కలవాడు" (చూ. ఆ.కా. 25:25,30) అని అర్థము.

B. ఏదోమునును గౌరవించమని ఇశ్రాయేలీయులు ఆజ్ఞాపించబడ్డారు (చూ. ద్వితీ. 23:7)

C. ఇశ్రాయేలు మరియు ఏదోములకు నిరంతరము సమస్యలు ఉండినాయి.

1. సంఖ్యా. 20:14-21
2. న్యాయ. 11:16-17
3. 1 సమూ. 14:47-48
4. 2 సమూ. 8:14
5. 1 రాజులు 11:14-22
6. 2 రాజులు 14:22; 16:5-6
7. 2 దిన. 20:10-30; 21:8సగం
8. ఆమోసు 1:6,9

D. ఏదోము విరోధముగా ఉన్న ఇతర ప్రవచనాలు
1. యెషయా 34:5సంగం; 63:1 సగం
2. యిర్మీయా 49:7-22
3. విలాపవాక్యాలు 4:21-22
4. యెహెజ్కేలు 25:12-14; 35:1-15; 36:2-6
5. ఆమోసు 1:11-12

E. ఒబద్యాలో ఏదోము నిందించబడింది ఎందుకంటే
1. దాన్ని గర్వాన్ని బట్టి, 3-4 వచనాలు
    a. భౌగోళిక రక్షణలో
    b. రాజకీయ మైత్రి మరియు మిలటరీ బలములో
    c. వాణిజ్య సంపదలో
    d. సాంప్రదాయక జ్ఞానములో
2. యూదా, తన దగ్గర వ్యక్తిని రద్దు చేయుటను బట్టి, 10-14 వచనాలు
    a. యెరూషలేము పతననమును బట్టి ఆనందించుటను బట్టి (విలా. 2:15-17; 4:21)
    b. సహాయము చేయడానికి నిరాకరించుటను బట్టి (ఓబేదు 15వ. వ.)
    c. విరోధులకు సహాయము చేయుటను బట్టి (ఓబేదు 14వ. వ)
    d. యూదా ఆస్తిని తీసికొనుటను బట్టి (యిర్మీయా 13:19)
3. వారు యెహోవాను తృణీకరించి, ఆలక్ష్యము చేయాడాన్ని బట్టి (ఓబేదు 16వ. వ)

F. దేవుని మీద ఆయన ప్రజల పట్ల తిరుగబడే ప్రజలందరికీ ఏదోము ఒక చిహ్నము (రకము), ఓబేదు 15-21 వచనాలు (చూ. కీర్తనలు 2)

G. ఈ ప్రవచనము చారిత్రాత్మకంగా నెరవేరే అవకాశాలు
1. క్రీ.పూ. 580లో యెరూషలేము పడగొట్టబడిన 5 సంవత్సారాల తరువాత క్రొత్త-బబులోను ద్వారా ఏదోము నాశనము చేయబడడము.
2. దాదాపు క్రీ.పూ.550-449 Nabatean Arabs ద్వారా ఏదోము పెట్రానుండి తొలిగించబడడము (చూ. మలాకీ 1:2-5).

ఏదోము నెహెమ్యా ప్రస్తావించిన పొరుగు శ్రతువుల జాబితాలో లేదు, అయితే దీనికి బదులు అరబ్బు జాతులు ఇవ్వబడ్డాయి. ఏదోము నెగెవుకు తరలి వెళ్ళింది.

3. క్రీ.పూ. 312లో ఏదోము అలెగ్జాండరు జనరలు, ఆంటిగోనస్ ద్వారా ఓడించబడింది (ఇది *Diodorus Seculus* లో నమోదుచేయబడింది)
4. క్రీ. పూ. 175లో నెగేవులోని ఏదోము యూదా మెక్కాబయస్ చేత ఓడించబడింది (చూ. 1 మెక్కాబీస్ 5:3,15; 2 మెక్కాబీస్ 10:15; జోసిఫెస్ యొక్క *Antiquities of the Jews* (ఆంటిక్విటీస్ ఆఫ్ ది జ్యూస్) 12:8-1; 13:9-1
5. క్రీ.పూ. 125లో ఏదోము John Hyrcanus చేత యూదాతత్వాన్ని బలవంతముగా స్వీకరింపజేయడము. వారు ఇప్పుడు Idumean గా పిలువబడుచున్నారు.
6. క్రీ.శ. 70లో రోమా జనరల్, తీతు, Idumean ప్రభావాన్ని పూర్తిగా నాశనము చేశాడు.

Copyright © 2014 Bible Lessons International

▣ **"బొస్రా"** ఇది ఏదోములోని ప్రధాన నగరము, తరచూ ఇది ముఖ్యపట్టణముగా ఉండేది. ఇది తరచూ "Woe" నందలి తీర్పు యొక్క దివ్యవాక్కులలో ప్రస్తావించబడింది (చూ. యెషయా 34:6; 63:1; యిర్మీయా 49:13,22; ఆమోసు 1:12).

▣

| | |
|---|---|
| **NASB, NRSV, TEV, NJB** | **"కవాతు"** |
| **NKJV** | **"ప్రయాణము"** |
| **JPSOA** | **"ముందుకు సాగుట"** |
| **REB** | **"అంగలేసుకొంటూ"** |

51:14 లోని పదము (צעה, BDB 858, KB 1040) ను "వంగిన" వలె అర్ధము చేసికొనవలెను కాని ఇక్కడ ఆ శబ్దార్ధము దీనికి సరిపోదు. కొంత మంది మూలపదము, צעד (KB 1040) సవరణను ప్రతిపాదించారు, దీని అర్ధము "కవాతు" లేక "అంగవేసుకొంటూ". UBS Text Project "వంగుట" అనేదానికి B రేటింగ్ ఇచ్చింది, కాని సమాంతరత్వానికి ఇది సరిపోవుట లేదు.

**63:3 "ద్రాక్షగానుగ"** ఈ తీర్పు యొక్క ఊహాభావము విలా. 1:15; యోవేలు 3:13; ప్రక. 14:19,20; 19:15 లలో కూడా కనుగొనగలము. ఇది దేవుడు/మెస్సయను ఒక దైవ యోధుడు వలె చెపుతున్నది.

**63:4** ప్రతిదండన చేయు దినము (చూ. 34:8; 35:4,8; 61:2) విమోచన దినమునకు (సంవత్సరమునకు) ఎలా ఆవశ్యకమైన అగ్రగామిగా ఉందో గమనించండి!

ప్రభువు దినము మరియు రక్షణ దినము రెండు ఒక రాకడకు రెండంచులు! దేవుని నమ్మకమైన రాకడ ఒక గొప్ప సహవాసము యొక్క పునఃసంస్పష్టి కాగా; అవిశ్వాసులకు ఆయన రాకడ ఎడబాటు మరియు తృణీకరణలకు చివరి క్రియగా ఉంది (చూ. మత్తయి 25:31-46; ప్రక. 20:11-15)!

**63:5 "కావున నా బాహువు నాకు సహాయము చేసెను**

**నా ఉగ్రత నాకాధారమాయెను"** ఇది 1-2 వరుసలకు సంబంధించినది. రక్షణ తీసికొని రావడానికి మానవ సహాయము మీద యెహోవా ఆధారపడలేదు. ఆయన, స్వయాన ఆయన ఒక్కడే దీనిని చేయగలడు (చూ. యెహె. 36:22-38). బహుశా అపోస్తులుడైన యోహాను ప్రకటన 5 లో తన పాఠ్యభాగానికి ఇదే ఊహాభావాన్ని ఇచ్చి ఉండచ్చు, కేవలం ఒకడు మాత్రమే గ్రంధాన్ని తెరచుటకు అర్హుడు, అయనే సిలువవేయబడి, తిరగి లేచిన దేవుని గొఱ్ఱెపిల్ల/మెస్సయ/సేవకుడు!

**63:6** యెహోవా యొక్క తీర్పు మూడు సాదృశ్యాలను ఉపయోగించుట ద్వారా వివరించబడింది (అది., యెహోవా ఒక దైవ యోధుడు వలె, చూ. 59:17; నిర్గ. 15:3).

1. త్రొక్కివేసితిని - *Qal* అసంపూర్ణము, BDB 100, KB 115 ("త్రొక్కుట" కు సమానము, 2-3 వచనాలలో మూడు సార్లు ఉపయోగింపబడింది)
2. మత్తిల్లజేసితిని - *Piel* అసంపూర్ణ క్రియ, BDB 1016, KB 1500 (తీర్పు ఒక త్రాగుడు వలె, చూ. 51:22-23; కీర్త. 75:8)
3. పోసివేసితిని (అ. అర్థము. "వారి రసము నేల మీదకి పోయుట") - *Hiphil* అసంపూర్ణ క్రియ, BDB 432, KB 434 (ప్రజలు నేల మీద పడి చచ్చి ఉన్నారు)

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 63:7-14**

**7యెహోవా మనకు చేసినవాటన్నిటినిబట్టి**
**యెహోవా కృపాతిశయమును యెహోవా స్తోత్రములను గానముచేతును.**
**తన వాత్సల్యమునుబట్టియు కృపాబాహుళ్యమును బట్టియు**
**ఇశ్రాయేలుయొక్క వంశస్థులకు ఆయన చూపిన మహాకనికరమును నేను ప్రకటన చేసెదను.**
**8వారు నా జనులనియు**
**అబద్ధములాడనేరని పిల్లలనియు అనుకొని**
**ఆయన వారికి రక్షకుడాయెను.**
**9వారి యావద్బాధలో ఆయన బాధనొందెను**
**ఆయన సన్నిధి దూత వారిని రక్షించెను**
**ప్రేమచేతను తాలిమిచేతను వారిని విమోచించెను**
**పూర్వదినములన్నిటను ఆయన వారిని ఎత్తికొనుచు మోసికొనుచు వచ్చెను.**
**10అయినను వారు తిరుగుబాటు చేసి**
**ఆయన పరిశుద్ధాత్మను దుఃఖింపజేయగా**
**ఆయన వారికి విరోధియాయెను**
**తానే వారితో యుద్ధము చేసెను.**
**11అప్పుడు ఆయన పూర్వదినములను మోషేను తన జను లను జ్ఞాపకము చేసికొనెను.**
**తన మందకాపరులకు సహకారియై**
**సముద్రములో నుండి తమ్మును తోడుకొనివచ్చినవాడేడి?**
**12తమలో తన పరిశుద్ధాత్మను ఉంచినవాడేడి?**
**మోషే కుడిచేతి వైపున మహిమగల తన బాహువును పోనిచ్చినవాడేడి?**

| |
|---|
| **[13]తనకు శాశ్వతమైన ప్రఖ్యాతి కలుగజేసికొనుటకు**<br>**వారిముందర నీళ్లను విభజించినవాడేడి?**<br>**మైదానములో గుఱ్ఱము పడనిరీతిగా వారు పడకుండ**<br>**అగాధజలములలో నడిపించిన వాడేడి?  యనుకొనిరి**<br>**[14]పల్లమునకు దిగు పశువులు విశ్రాంతినొందునట్లు**<br>**యెహోవా ఆత్మ వారికి విశ్రాంతి కలుగజేసెను**<br>**నీకు ఘనమైన పేరు కలుగునట్లు**<br>**నీవు నీ జనులను నడిపించితివి** |

**63:7 "యెహోవా కృపాతిశయము"** ఇది ప్రత్యేక నిబంధన నామవాచకము, *hesed*, 40:6 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"వాటన్నిటిని బట్టి"** ఈ పదాన్ని NASB యెహోవాను వివరాంచడానికి మూడు సార్లు ఎలా ఉపయోగించిందో గమనింపుము.

1. స్తోత్రములను
2. తన వాత్సల్యము
3. తన కృపాబాహుళ్యము

**63:8 "వారు నా జనులు"** ఇది ఒక నిబంధన భాష (చూ. నిర్గ. 6:7; యెషయా 514).

▣ **"అబద్ధములాడనేరని పిల్లలనియు"** ఇది సరిగ్గా 1:2-3 కు వ్యతిరేకముగా ఉంది (చూ. యిర్మియా 3:22).

▣ **"కాబట్టి ఆయన వారికి రక్షకుడాయెను"** 5 మరియు 8b వచనాల మధ్యనున్న వైరుధ్యాన్ని గమనించండి. దేవుని యొక్క సర్వశక్తిమంతత్వాన్ని ఉద్ఘాటించినప్పటికి, ఇంకా ఇక్కడ ఇశ్రాయేలు యొక్క విశ్వాస్యతకు స్థలము ఉంది!

**63:9 "వారి యావద్బాధలో ఆయన బాధనొందెను"** ఇంగ్లీషులో ఇది యెహోవా మరియు తన నిబంధన ప్రజల మధ్యలోని ఐక్యానికి ఒక బలమైన మాట (చూ. 57:15), అయితే MT ని అనుసరించడం కష్టము.

1. ఈ వచనము బహుశా 8వ. వచనము యొక్క చివరి వరుసకు సంబంధించి ఉండచ్చు (NRSV, TEV).
2. ఈ వచనము 9వ. వచనములోని రెండవ వరుసకు సంబంధించి ఉండచ్చు (NJB).

MT లో "కాదు" (לא) అని ఉంది అయతే మెసొరొటికు పండితులు לו, "ఆయన" (*qere*, JPSOA)ను ప్రతిపాదించారు.

▣ **"ఆయన సన్నిధి దూత"** ఇది నిర్గ. 23:20-23; 33:14,15 వచనాలకు ప్రత్యక్ష సూచన. ఇది అరణ్యసంచార కాలములో జరిగిన సంఘటనలను సూచిస్తున్నది. ఇశ్రాయేలు పాపములు యెహోవా తన స్థానములో ఆయన వ్యక్తిగత ప్రతినిధిని ఉంచవలసి వచ్చింది (అది., ప్రభువు దూత).

యెహోవా తన వ్యక్తిగత ప్రత్యక్షతను నొక్కిచెప్పాడు (చూ. ద్వితీ. 32:9-14).

1. ఆయన వారిని విమోచించెను - *Qal* సంపూర్ణము, BDB 145, KB 169

2. ఆయన వారిని ఎత్తుకొనెను - *Piel* అసంపూర్ణము, BDB 642, KB 694

3. ఆయన వారిని మోసికొనెను - *Piel* అసంపూర్ణము, BDB 669, KB 724 (చూ. 46:3; ద్వితీ. 1:31)

అలాగే 9-10 వచనాలలోని మూడు క్రొ.ని. దైవ వ్యక్తులను గమనించండి.

1. తండ్రి, 9a వచనము
2. మానవరూపము ధరించక మునుపు మెస్సయ, 9b మెస్సయ
3. పరిశుద్ధాత్మ, 10b వచనము

**ప్రత్యేక అంశము: త్రియేకత్వము** SPECIAL TOPIC: THE TRINITY

**ప్రత్యేక అంశము: త్రియేకత్వము**

ఒకే సందర్భములోనే త్రిత్వములోని ముగ్గురు వ్యక్తులు నిర్వహిస్తున్న పనులను గమనింపుము. "త్రిత్వము" అనే పదము ప్రధమంగా టెర్ట్యూలియన్ ద్వారా కల్పించబడింది. ఇది బైబిలు పదము కాదు కాని ఈ భావము మాత్రము అంతటా వ్యాప్తిచెందింది.

A. సువార్తలు
   1. మత్తయి 3: 16-17; 28:19
   2. యోహాను 14:26

B. అపోస్తుల కార్యాలు – అ.కా. 2:32-33, 38-39

C. పౌలు
   1. రోమా 1:4-5; 5:1,5; 8:1-4,8-10
   2. 1 కొరింథీ. 2:8-10; 12:4-6
   3. 2 కొరింథీ. 1:21-22; 13:14
   4. గలతీ. 4:4-6
   5. ఎఫెసీ. 1:3-14,17;2:18; 3:14-17; 4:4-6
   6. I థెస్స. 1:2-5
   7. 2 థెస్స. 2:13
   8. తీతు 3:4-6

D. పేతురు – I పేతురు 1:2

E. యూదా – 20-21 వచనాలు

పా.ని. లో దేవుని యొక్క బహువచనము సూచాయగా చెప్పబడింది.

A. దేవుని కొరకు బహువచనాల వాడకం
   1. *Elohim* పేరు బహువచనము (ప్రత్యేక అంశము: దేవునికి ఉన్న పేర్లు చూడుము), అయితే ఇది దేవుని కొరకు వాడనప్పుడు ఏకవచన క్రియగా వాడబడినది
   2. ఆ.కా. 1:26-27; 3:22; 11:7 లో "మనము"

B. ప్రభువు యొక్క దూత (ప్రత్యేక అంశము: ప్రభువు యొక్క దూత చూడుము) దైవానికి ప్రతీకగా ఉండినది
   1. ఆదికాండము 16:7-13; 22:11-15; 31:11, 13; 48:15-16
   2. నిర్గమకాండము 3:2,4; 13:21; 14:19

3. న్యాయాధిపతులు 2:1; 6:22-23; 13:3-22
4. జకర్యా 3:1-2

C. దేవుడు మరియు ఆయన ఆత్మ పేరు, ఆ.కా. 1:1-2; కీర్త. 104:30; యెషయా 63:9-11; యెహె. 37:13-14
D. దేవుడు (యెహోవా) మరియు మెస్సయ (*Adon*) పేరు, కీర్త. 45:6-7; 110:1; జకర్యా 2:8-11; 10:9-12
E. మెస్సయ మరియు ఆత్మ పేరు, జకర్యా 12:10
F. యెషయా 48:16; 61:1లో ముగ్గురిని ప్రస్తావించారు

యేసుని దైవత్వము మరియు ఆత్మ యొక్క వ్యక్తిత్వము నిబద్ధత కలిగిన, ఏకేశ్వరవాదులైన ఆది విశ్వాసులను సమస్యలకు గురిచేసింది (ప్రత్యేక అంశము: ఏకదేవత్వము చూడుము).

1. Tertullian (టెర్టూలియన్) – తండ్రి కంటె కుమారుని తక్కువ చేశాడు
2. Origen (ఒరిజన్) – కుమారుని మరియు ఆత్మయొక్క దైవత్వ లక్షణాలను క్రింది వారిగా చేశాడు
3. Arius (ఏరియస్) – కుమారునికి మరియు ఆత్మకు దైవత్వాన్ని ఆపాదించలేదు
4. Monarchianism (రాజరికము) – ఏక దేవునిగా తండ్రి, కుమారుడు తరువాత పరిశుద్ధాత్మ వారత్వం నందు నమ్మక ఉంచాడు.

బైబిలు అంశాలు ఇచ్చిన సమాచారాన్ని బట్టి ఈ త్రిత్వము చారిత్రాత్మకంగా పెంపొందించబడింది

1. యేసు యొక్క సంపూర్ణ దైవత్వము తండ్రికి ఉన్నదానితో సమానమైనదని క్రీ.శ. 325లో కౌన్సిల్ ఆఫ్ నైసియాచే నిర్ధారించబడింది (చూ. యోహాను 1:1; ఫిలిప్పీ. 2:6; తీతు 2:13)
2. క్రీ.శ. 381 లో ఆత్మ యొక్క దైవత్వము మరియు వ్యక్తిత్వము తండ్రి మరియు కుమారునికున్న దానితో సమానమని కౌన్సిల్ ఆఫ్ కాంస్టంటినోబుల్ ద్వారా నిర్ధారించబడింది
3. Augustine (అగస్టస్) వ్రాసిన *De Trinitate* (*ది ట్రినిటేట్*) నందు త్రిత్వమును గూర్చిన పూర్తి సిద్ధాంతము ఇవ్వబడింది.

ఇక్కడ నిజముగా మర్మముంది. అయితే క్రొ.ని. లో చూడడానికి ఒక్క దైవ లక్షణములో (ఏకదేవత్వము) ముగ్గరి వ్యక్తిత్వ ప్రత్యక్షతలు ఉన్నట్లుంది (తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ).

Copyright © 2012 Bible Lessons International

**63:10** రెండు క్రియలు ఇశ్రాయేలు పాపమును మరియు రెండు క్రియలు యెహో యొక్క ప్రతిస్పందనను వివరిస్తున్నాయి, గమనించండి (పర్యాయపద సమాంతరత్వము).

1. తిరుగుబాటు - *Qal* సంపూర్ణము, BDB 598, KB 632
2. ఆయన పరిశుద్ధాత్మను దుఃఖింపజేసెను - *Piel* సంపూర్ణము, BDB 780, KB 864 (చూ. అ.కా. 7:51; 42:1 లోని ప్రత్యేక అంశము: పరిశుద్ధాత్మ యొక్క మూర్తిమంతము చూడుము; "పా.ని. పరిశుద్ధాత్మ ఎవరు?" అనే అంశము మీద మంచి శీర్షిక కొరకు *Hard Sayings of the Bible* (హార్డ్ సేయింగ్స్ ఆఫ్ ది బైబిల్), 273-274 పేజీలు, అలాగే 306-207 పేజీలు చూడుము)
3. ఆయన వారికి విరోధియాయెను - *Niphal* సంపూర్ణము, BDB 245, KB 253, చూ. నిర్గ. 23:22; విలా. 2:4-5
4. తానే వారితో యుద్ధము చేసెను - *Niphal* సంపూర్ణము, BDB 535, KB 526

**63:11-14** నిర్గమము నందు యెహోవా ఇశ్రాయేలుకు చేసిన విషయాలకు ఇది సరిపోతుంది.

1. సముద్రము నుండి ఆయన వారిని తీసికొని వచ్చెను (చూ. నిర్గ. 14-15)
2. వారితో తన పరిశుద్ధాత్మను ఉంచాడు (చూ. సంఖ్యా. 11:17,25,29; హగ్గయి 2:5)
3. మోషే కుడిచేతి వైపున మహిమగల తన బాహువును  పోనిచ్చినాడు (చూ. నిర్గ. 6:6; 15:16)
4. వారిముందర నీళ్లను విభజించినాడు
    a. ఎఱ్ఱసముద్రము – నిర్గమకాండము 14-15 (యెషయా 11:15; 51:10)
    b. యొర్దాను నది – యెహోషువా 3
5. అగాధజలములలో నడిపించినాడు (#4 లాగానే)
6. వారికి విశ్రాంతి కలుగజేసెను (అది., ఆత్మ, చూ. యెహోషువా 21:44; 23:1)
7. నీవు నీ జనములను నడిపించితివి

యెహోవా ఇశ్రాయేలు కొరకు ఇవన్ని "నీకు ఘనమైన పేరు కలుగునట్లు" చేసికొన్నాడు.  ఇశ్రాయేలు ద్వారా యెహోవా తనను తాను మానవులందరికి బయలుపరచుకోవాలనుకొన్నాడు.  వారి పట్ల మరింత మంచి కొరకు పనిచేశాడు (అది., నిత్య విమోచన ప్రణాళిక, 40:15 లోని ప్రత్యేక అంశము చూడుము).

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 63:15-19**

**15పరమునుండి చూడుము మహిమోన్నతమైన నీ పరిశుద్ధ నివాసస్థలమునుండి దృష్టించుము**
**నీ ఆసక్తి యేది? నీ శౌర్యకార్యములేవి?**
**నాయెడల నీకున్న జాలియు నీ వాత్సల్యతయు అణగి  పోయెనే.**
**16మాకు తండ్రివి నీవే,**
**అబ్రాహాము మమ్మెరుగక పోయినను**
**ఇశ్రాయేలు మమ్మును అంగీకరింపకపోయినను**
**యెహోవా, నీవే మాతండ్రివి**
**అనాదికాలమునుండి మా విమోచకుడని నీకు పేరే గదా.**
**17యెహోవా నీ మార్గములను తప్పి తిరుగునట్లుగా**
**మమ్మును ఎందుకు తొలగజేసితివి?**
**నీ భయము విడుచునట్లు మా హృదయములను నీవెందుకు కఠినపరచితివి?**
**నీ దాసుల నిమిత్తము నీ స్వాస్థ్యగోత్రముల నిమిత్తము తిరిగి రమ్ము.**
**18నీ పరిశుద్ధజనులు స్వల్పకాలమే దేశమును అనుభవించిరి**
**మా శత్రువులు నీ పరిశుద్ధాలయమును త్రొక్కి యున్నారు.**
**19నీ పరిపాలన నెన్నడును ఎరుగనివారివలెనైతివిః**
**నీ పేరెన్నడును పెట్టబడనివారివలెనైతివిః.**

**63:15 "చూడుము. . . దృష్టించుము"** ఇవి దేవుని దృష్టిని పొందడానికి ఉపయోగించిన రెండు ప్రార్ధనార్థకాలు.

1. చూడుము - *Hiphil* ప్రార్థనార్థకము, BDB 613, KB 661, చూ. ద్వితీ. 26:15

2. దృష్టించుము - *Qal* ప్రార్థనార్థకము, BDB 906, KB 1157, చూ. కీర్త. 80:14

▣ **"మహిమోన్నతమైన నీ పరిశుద్ధ నివాసస్థలము"** దేవాలయమును గురించి మాట్లాడుటకు ఇది ఒక విధానం. ప్రాచీన ఇశ్రాయేలుకు నిబంధన మందసము యెహోవా యొక్క పాదపీఠము, ఆయన ఆకాశములో నివసిస్తాడు (చూ. 1 దిన. 28:2; కీర్త. 99:5; 132:7; యెషయా 66:1; విలా. 2:1; మత్తయి 5:35; అ.కా. 7:49).

John Walton వ్రాసిన క్రొత్త పుస్తకము *The Lost World of Genesis One* (ది లాస్ట్ వోర్ల్డ్ ఆఫ్ జనసిస్) ఆది. 1:1-2:3 యెహోవా తన దేవాలయాన్ని కట్టడము అని నొక్కిచెపుతున్నది.

▣ **"నీ భయము విడుచునట్లు మా హృదయములను నీవెందుకు కఠినపరచితివి"** ఈ బలమైన పద్యభాగము యెరూషలేమును మానవీకరణ చేసి, అది తనను గుర్తించమని, మళ్ళీ తన దగ్గరకు రమ్మని ప్రాధేయపడుతున్నట్లు చెపుతున్నది.

**63:16 "మాకు తండ్రివి నీవే"** ఇశ్రాయేలు "కుమారులు" అని పిలువబడినట్లు ఇది ఒక తార్కిక ముగింపుగా ఉంది (అది., 1:2). ఈ వచనము మరలా 64:8 లో చెప్పబడింది.

**ప్రత్యేక అంశము: దేవుని యొక్క పితృత్వము** SPECIAL TOPIC: FATHERHOOD OF GOD

**ప్రత్యేక అంశము: దేవుని యొక్క పితృత్వము**

I. పాత నిబంధన
   A. సృష్టిని బట్టి దేవుడు ఒక తండ్రి అనే భావము ఉంది.
      1. ఆది. 1:26-27
      2. మలాకీ 2:10
      3. అ. కా. 17:28
   B. అనేక భావాలలో తండ్రి అనేది ఒక సాదృశ్యముగా ఉపయోగింపబడింది
      1. ఇశ్రాయేలీయుల తండ్రి (ఎన్నుకొనుట ద్వారా)
         a. "కుమారుడు" - నిర్గ. 4:22; ద్వితీ. 14:1; యెషయా 1:2; 63:16; 64:8; యిర్మీయా 3:19; 31:9,20; హోషియా 1:10; 11:1; మాలాకీ 1:6
         b. "ప్రధమఫలము" – నిర్గ. 4:22; యిర్మీయా 31:9
      2. ఇశ్రాయేలు రాజు యొక్క తండ్రి (మెస్సయకు సంబంధించి)
         a. 2 సమూ. 7:11-16
         b. కీర్త. 2:7; అ.కా. 13:33; హెబ్రీ. 1:5; 5:5
         c. హోషియా 11:1; మత్తయి 2:15
      3. ప్రేమించే తల్లిదండ్రిలకు సాదృశ్యము
         a. తండ్రి (సాదృశ్యము)
            (1) తన కుమారుని ఎత్తికొనును – ద్వితీ. 1:31
            (2) శిక్షించును – ద్వితీ. 8:5; సామె. 3:12

(3) కాపాడును (అది., నిర్గమము) – ద్వితీ. 32:1

(4) ఎన్నటికి ఎడబాయడు – కీర్త. 27:10

(5) జాలిపడును – కీర్త. 103:13

(6) స్నేహితుడు / మార్గదర్శి – యిర్మియా 3:4

(7) బాగుచేయువాడు / క్షమించువాడు – యిర్మియా 3:22

(8) కరుణించువాడు – యిర్మియా 31:20

(9) నేర్పించువాడు – హోషియా 11:1-4

(10) ప్రత్యేక కుమారుడు – మలాకీ 3:17

b. తల్లి (సాదృశ్యము)

(1) ఎన్నటికి ఎడబాయడు – కీర్త. 27:10

(2) పాలిచ్చుతల్లి ప్రేమ – యెషయా 49:15; 66:9-13 మరియు హోషియా 11:4 ("శిశువుకు "కాడి" అనే పాఠ్యభాగ సవరణ ప్రతిపాదనతో)

II. క్రొత్త నిబంధన

A. త్రియేకత్వము (ముగ్గురిని ప్రస్తావించిన పాఠ్యభాగాలు)

1. సువార్తలు

a. మత్తయి 3:16-17; 28:19

b. యోహాను 14:26

2. పౌలు

a. రోమా 1:4-5; 5:1,5; 8:1-4,8-10

b. 1 కొరింథీ. 2:8-10; 12:4-6

c. 2 కొరింథీ. 1:21; 13:14

d. గలతీ. 4:4-6

e. ఎఫెసీ. 1:3-14,17; 2:18; 3:14-17; 4:4

f. 1 థెస్స. 1:2-5

g. 2 థెస్స. 2:13

h. తీతు 3:4-6

3. పేతురు – 1 పేతురు 1:2

4. యూదా 20-21 వచనాలు

B. యేసు

1. యేసు "ఏకైక కుమారుని" వలె – యోహాను 1:18; 3:16,18; 1 యోహాను 4:9

2. యేసు "దేవుని కుమారుని" వలె – మత్తయి 4:3; 14:33; 16:16; లూకా 1:32,35; యోహాను 1:34,49; 6:69; 11:27

3. యేసు "ప్రియమైన కుమారుని" వలె – మత్తయి 3:17; 17:5

4. దేవుని కొరకు యేసు యొక్క *abba* ఉపయోగము – మార్కు 14:36

5. దేవునితో తన మరియు మన సంబంధాన్ని చూపడానికి యేసు సర్వనామముల ఉపయోగము
    a. "నా తండ్రి," ఉదా. యోహాను 5:18; 10:30,33; 19:7; 20:17
    b. "మీ తండ్రి," ఉదా. మత్తయి 5:16,45,48; 6:1,4,6,8,9,14,15,18,26,32; 7:11; 10:20,29; 18:14
    c. "మన తండ్రి," ఉదా. మత్తయి 6:9,14,26

C. దేవుడు మరియు మానవాళికి మధ్య సన్నిహిత సంబంధాన్ని తెలియజేయడానికి ఉపయోగించిన అనేక సాదృశ్యాలలో ఒకటి
1. దేవుడు ఒక తండ్రివలె
2. విశ్వాసులు ఈ కింది వాటి వలె
    a. దేవుని కుమారులు
    b. పిల్లలు
    c. దేవుని యందు జననము
    d. తిరిగి జన్మించుట
    e. దత్తపుత్రులు
    f. తీసికొనబడినవారు
    g. దేవుని కుటుంబము

Copyright © 2014 Bible Lessons International

▣ **"అబ్రాహాము మమ్మును నెరుగక పోయినను**
**ఇశ్రాయేలు మమ్మును అంగీకరింపకపోయినను"**
పితరులకు ఈ యూదావారు తెలియదు / గుర్తులేరు ఎందుకంటే
1. వారి వంశాలమ మధ్య ఉండిన కాలనిడివి
2. ఈ తరాల యొక్క పాపము

▣ **"విమోచకుడు"** 41:14 లోని నోట్ చూడుము. "విమోచించుట" అనే అంశము కొరకు 41:14 లోని ప్రత్యేక అంశము చూడుము.

**63:17** ఈ వచనము యొక్క మొదటి రెండు వరుసలు వ్యక్తిగత బాధ్యతలను తగ్గించడానికి ఎలా దేవుని యొక్క సార్వభౌమత్వము అనే అంశము ఉపయోగింపబడిందో తెలుపుతున్నాయి. 44:18 లోని ప్రత్యేక అంశము: ఎన్నిక / ముందుగా నిర్ణయించుట మరియు సిద్ధాంతపరమైన సమతౌల్యత యొక్క ఆవశ్యకత చూడుము మరియు క్రింద ఇవ్వబడిన ముందుగా నిర్ణయించుట వర్సెస్ మానవ ఐచ్ఛిక స్వేచ్ఛలను చూడుము.

**ప్రత్యేక అంశము: ముందుగా నిర్ణయించడము (కాల్వినిజమ్) వర్సస్ మానవ స్వేచ్ఛ (ఆర్మినియానిజమ్)** SPECIAL TOPIC: Predestination (Calvinism) Versus Human Free Will (Arminianism

**ప్రత్యేక అంశము: ముందుగా నిర్ణయించడము (కాల్వినిజమ్) వర్సస్ మానవ స్వేచ్ఛ (ఆర్మినియానిజమ్)**

ఎన్నికచేసికోవడము మీద ఉన్న ఇతర క్రొ.ని. వాక్యభాగాలను సమతౌల్యము చేయడానికి తీతు 2:11 ఉన్న వాక్యము. రోమా 8:29 మరియు 9వ. అధ్యాయం నుండు నా వాఖ్యాన నోట్స్ చేయడానికి ఇది సిద్ధాంతపరంగా నాకు సహాయపడింది, అలాగే ఎపెసీయులకు 1వ. అధ్యాయం కూడా.

I. రోమీయులకు 8:29 – పౌలు "ముందుగా యెరుగుట" (*proginōskō*, "ముందుగా తెలిసియుండుట") ఇక్కడ మరియు 11:2లో రెండు సార్లు ఉపయోగించాడు. 11:2లో ఇది ఇంకా కాలము ప్రారంభము కాకమునుపు ఇశ్రాయేలీయుల కొరకు దేవుని నిబంధన ప్రేమను ఇది సూచించింది. హీబ్రూలో "యెరుగుట" పదము అన్యోన్యత, వ్యక్తిగత సంబంధాలకు సంబంధించి ఉందని గుర్తించుకోండి, ఇది ఒక వ్యక్తిని గురించిన వాస్తవాలను గురించి కాదు (చూ. ఆ.కా. 4:1; యిర్మియా 1:5). ఇది ఇక్కడ నిత్య సంఘటనల వరుసలో జతచేసి చెప్పబడింది (చూ. రోమా 8:29-30). ఈ పదము ముందుగా నిర్ణయించడముతో కలపబడి ఉంది. ఏదిఏమైనా, దేవుని భౌష్యత్తు జ్ఞానము ఎన్నిక ప్రాతిపదిక కొరకు కాదు ఎందుకంటే ఒకవేళ అదే అయితే, ఎన్నిక అనేది పతనమైన మానవాళి భౌష్యత్తు ప్రతిస్పందన పైన ఆధారపడి ఉండాలి, అంటే మానవ కార్యసిద్ధి మీద. ఈ పదము ఇంకా అ.కా. 26:5; 1 పేతురు 1:2,20 మరియు 2 పేతురు 3:17.

A. "ముందుగా యెరగడము" (*proginōskō*, "ముందుగా తెలిసి ఉండుట")

"ముందుగా ఎరుగుట" మరియు "ముందుగా నిర్ణయించుట" అనే పదాలు రెండు కూడా "ముందు" అనే విభక్తితో ఉన్నాయి కాబట్టి ఇది "ముందుగా తెలిసికొనుటకు", "ముందుగా హద్దులను ఏర్పాటు చేయుటకు" లేక "ముందుగా గుర్తించుటకు" అని తర్జుమా చేయవలసి ఉంది. క్రొ.ని.లో ముందుగా నిర్ణయించుట పైన ఉన్న ఖచ్చితమైన వాక్యభాగాలు రోమా 8:28-30; ఎఫెసీ. 1:13-14; మరియు రోమీయులకు 9వ. అధ్యాయము. ఈ వాక్యభాగాలు దేవుడు సార్వభౌమత్వమును స్పష్టముగా నొక్కి చెప్పుతున్నాయి. ఆయన అన్నిటిని తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు. కాలక్రమంలో దేవుడు నిర్ణయించిన ప్రణాళికలు నెరవేరుతాయి. అయినా, ఈ ప్రణాళిక నిర్హేతుక లేక ఎన్నికచేయబడినది కావు. ఇవి కేవలము దేవుని సార్వభౌమత్వము మరియు భవిష్యత్ జ్ఞానములను మాత్రమే కాక, మారని ఆయన ప్రేమ, కరుణ, అనర్హమైన కృపలను కూడా ఆధారము చేసికొని ఉంది. ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నిత్యవిమోచన ప్రణాళిక చూడుము.

మనము ఈ అద్భుతమైన సత్యానికి మన ప్రాశ్చత్య (అమెరికా) వ్యక్తివాదము మరియు సువార్త పరిచర్య ఉత్సాహాల రంగులు పూయకండా జాగ్రత్తవహించాలి. ఇంకా అగస్టీన్ వర్సస్ పెలేజియస్ లేక కాల్వినిజం వర్సస్ ఆర్మినియానిజాల చారిత్రాత్మక, ఆధ్మాత్మిక ఘర్షణలతో దృఢీకృతము కాకుండా కూడా మనలను మనము కాపాడుకోవాలి.

B. "మందుగా నిర్ణయించెను" (*proorizō*, "ముందుగా హద్దులను ఏర్పాటుచేయుట")

ముందుగా నిర్ణయించుట అనేది దేవుని ప్రేమ, కృప, కనికరాలను పరిమితము చేయడానికి కానీ లేక సువార్తను నుండి కొంత మినహాయించడానికి కానీ ఉద్దేశింపబడిన మత సిద్ధాంతము కాదు. ఇది విశ్వాసులను వారి ప్రాపంచిక దృష్టికోణాలనుండి సరిదిద్దిట ద్వారా వారిని బలపరచుటకు ఉద్దేశింపబడింది. దేవుడు మానవుల అందరి కొరకు ఉన్నాడు (చూ. యోహాను 1:12; 3:16; 1 తిమోతి 2:4; 2 పేతురు 3:9, 1 యోహాను 2:2; 4:14). దేవుడు అన్నిటిని తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు. ఎవరు లేక ఏది కానీ ఆయన నుండి మనలను వేరు చేయగలదు (చూ.రోమా 8:31:39)? చరిత్రనంతా దేవుడు వర్తమానముగా చూడగలడు; మానవులు కాల హద్దుకలవారు. మన ఊహలు, మానసిక సామర్థ్యాలు పరిమితము. దేవుని సారభౌమత్వము మరియు మానవ స్వతంత్రతకు మధ్య వైరుధ్యము లేదు. ఇది ఒక ఒడంబడిక నిర్మాణము. తార్కిక సత్యములో ఇవ్వబడిన దానికి ఇది ఒక ఉదాహరణ. బైబిలు పరమైన

సిద్ధాంతాలు విభిన్న కోణాలలో ప్రదర్శింపబడ్డాయి. అవి తరచూ అసంబంధమైనవిగా కనిపిస్తాయి. సత్యము పరస్పర విరుద్ధమైన జోడు పదాలను సమానీకరించుకొనుటలో ఉంది. వాటి మధ్య ఉన్న ఒత్తిడిని తీసివేయాలని మనము ఒక సత్యాన్ని మాత్రమే తీసికొనకూడదు. బైబిలులోని ఏ సత్యాన్ని కూడా దానికి దాని పేరు చేసి విభాగించకూడదు.

మన మరణానంతరము వచ్చే పరలోకము మాత్రమే ఎన్నిక యొక్క గమ్యము కాదు కానీ ఇప్పుడు క్రీస్తు సారూప్యములోనికి రావడము గురియై ఉంది (చూ. రోమా 8:29-30; 2 కొరింథీ. 3:18; గలతీ. 4:19; ఎఫెసీ. 1:4; 2:10; 4:13; 1 థెస్స. 3:13; 4:3; 5:23; 2 థెస్స. 2:13; తీతు 2:14; 1 పేతురు 1:15). మనము "పరిశుద్ధులము, నిందారహితులుగాను" ఉండుటకు ఎన్నుకొనబడితిమి. ముందుగా నిర్ణయించబడడము ఒక వ్యక్తిగత ఆధిక్యత కాదు, ఇది ఒక ఒడంబడిక బాధ్యత. ఈ వాక్యభాగములోని ప్రధాన సత్యము ఇది. ఇదే క్రైస్తవత్వము యొక్క గురి. పరిశుద్ధత ప్రతి విశ్వాసి యెడల దేవుని చిత్తమై ఉంది. దేవుని ఎన్నిక ఒక క్రీస్తుసారూప్యత (చూ. ఎఫెసీ. 1:4), ఒక స్థితి కాదు. సృష్టిలో మానవునికి ఇవ్వబడిన దేవుని స్వరూపము (చూ. ఆ.కా. 1:26; 5:1,3; 9:6), పునరుద్ధరింపబడాలి.

C. "తన కుమారుని పోలికకు నిర్ధారణ" – దేవుని అత్యున్నత గమ్యము పతనములో పోగొట్టుకొన్న స్వరూపాన్ని తిరిగి నిర్మించుకోవడము. విశ్వాసులు క్రీస్తు సారూప్యతలోనికి ముందుగానే నియమించబడ్డారు (చూ. ఎఫెసీ. 1:4).

II. రోమీయులకు 9

A. రోమీయులకు 9వ. అధ్యాయము మానవ స్వతంత్రాన్ని స్పష్టముగా, పలుమార్లు తెలియజేయుచుండగా (చూ. "ప్రతి ఒక్కరు" 9:4వ. వ; "ఎవరైతే" 9: 11,13 వచనాలు; "అందరూ" 9:12వ. వ. [రెండుసార్లు]. ఈ ఆధ్యాత్మిక ఒత్తిడిని సరిచేయడానికి పౌలు ఎన్నడూ ప్రయత్నించలేదు. రెండూ వాస్తవాలే! బైబిలు సిద్ధాంతాలు చాలా వరకు పరస్పర వైరుధ్యాలుగా లేక తార్కిక జతులుగా ప్రదర్శింపబడ్డాయి. ఆధ్యాత్మిక విధానాలు చాలా తార్కికముగా అర్థ సత్యాలు. అగస్టినియనిజమ్ మరియు కాల్వినిజమ్ వర్సస్ సెమి-పెలియానిజమ్ మరియు ఆర్మియానిజమ్ లకు సత్యము మరియు తప్పుల అంశాలు ఉన్నాయి. బైబిలు పరమైన సిద్ధాంతాల మధ్య బైబిలును ముందగా తోచిన విశ్లేషణ అల్లికకు బలవంత పెట్టే వాక్య నిర్ధారణ, పిడివాదము, తార్కికము, మతపరమైన విధానాలకు దారితీస్తుంది.

B. ఇదే సత్యము (రోమా 9:23లో ఉన్న) రోమా 8:29-30 మరియు ఎఫెసీ 1:4,11 లలో చెప్పబడింది. క్రొ.ని.లో ఈ అధ్యాయము దేవుని సారభౌమత్వాన్ని తెలియజేయడానికి బలమైన వాక్యభాగము. దేవుడు సృష్టి మరియు విమోచన యొక్క పూర్తి ఆధిపత్యము కలిగి ఉన్నాడనుటలో ఆక్షేపణలు లేవు. ఈ గొప్ప సత్యము ఎన్నటికి మెత్త చేయబడకూడదు లేక మసకబారకకూడదు. ఏదిఏమైనా, తన స్వరూపములో చేయబడ్డ మానవ సృష్టికి సంబంధింపబడిన ఉద్దేశముగా దేవుని ఎన్నికతో ఇది సరిచేయబడాలి. ఆదికాండము 15 లాంటి పా.ని. ఒడంబడికలు కొన్ని షరతులు లేకుండా, మానవ స్పందనతో సంబంధితము లేనివి ఉన్నాయి అనేది వాస్తవము, అయితే కొన్ని ఒడంబడికలు మానవ స్పందనా షరతులు కలిగి ఉన్నాయి (ఉదా., ఏదేను, నోవహు, మోషే, దావీదు). తన సృష్టి యొక్క విమోచన పట్ల దేవుని దేవునికి ప్రణాళిక ఉంది; ఈ ప్రణాళికను ఏ మానవుడు భంగం కలిగించ లేడు. తన ప్రణాళికలో పాల్గొన చేయుటకు దేవుడు ప్రత్యేక వ్యక్తులను ఎన్నుకొన్నాడు. పాల్గొనజేయుటకు ఇవ్వబడిన అవకాశము సారభౌమత్యము (రోమీయులకు 9) మరియు మానవ స్వతంత్రతకు (రోమీయులు 10) కి మధ్య ఆధ్యాత్మిక ఉద్రిక్తతను కలిగి ఉంది.

ఒక బైబిలు విశేషాన్ని తీసికొని మరొక దాన్ని వదిలిపేయడము సరైనది కాదు. తూర్పు ప్రజలు సత్యాన్ని తార్కిక లేక ఉద్రేకపూరిత జతులతో ప్రదర్శించడాన్ని బట్టి వాక్యభాగాల మధ్య ఉద్రిక్తత ఏర్పడింది. వాక్యాలు ఇతర వ్యాక్యాలతో

సంబంధింప చేసి చూడాలి. సత్యము చిత్రవర్ణము చేయబడిన సత్యాల కలయిక.

III. ఎఫెసీయులకు 1

A. ఎన్నుకోవడమనేది ఒక అద్భుతమైన సిద్ధాంతము. ఇది ఒక పక్షపాతము కాదు, కాని ఇది ఇతరుల విమోచన పిలుపుకు ఒక ద్వారము లేక ఒక పరికరము! పాత నిబంధనలో ఈ పదము మొదటిగా సేవ కొరకు వాడబడినది; క్రొ.ని.లో ప్రాముఖ్యముగా ఇది సేవకు కారణమైన రక్షణకొరకు వాడబడినది. బైబిలు ఎప్పుడు బయటికి కనిపించేటట్లు దేవుని సార్వభౌమత్వమునకు మానవ స్వేచ్ఛా చిత్తానికి మధ్య ఉన్న భేదాలను గురించి సమన్వయ పరచలేదు. అయితే రెండింటి గురించి గట్టిగా చెప్పింది! బైబిలు లోని ఉద్రిక్తతకు రోమా 9లోని దేవుని సర్వభౌమత్వ ఎన్నిక మరియు రోమా 10 లోని మానవజాతి యొక్క సమాధాన అవసరత (చూ. 10:11,13)లను మంచి ఉదాహరణలు.

ఈ ఆధ్యాత్మిక ఉద్రిక్తతకు ఎఫెసీ. 1:4 లో కీలకాన్ని కనుగొనగలమేమో. యేసు దేవుడు ఎన్నుకొన్న మానవుడు. అందరూ యేసు ద్వారా శక్యముగా ఎన్నుకోబడ్డారు (Karl Barth). పతనమైన మానవ జాతికి యేసు దేవుని యొక్క "ఔను" (Karl Barth). ఎఫెసీ. 1:4 కూడా ముందుగా నిర్ణయించడము అనేది పరలోకమునకు కాదు గాని పరిశుద్ధుత (క్రీస్తు వలె) అని నొక్కి చెప్పి ఈ సమస్య విషయములో మనకు సహాయ పడుతున్నది. ధేవుని పిలుపు (ఎన్నిక) ఇప్పటికి అలాగే నిత్యత్వానికి!

మత సిద్ధాంతాలు మిగిలిన సత్యాలతో సంబంధించి వస్తాయి, ఒంటరిగాను, సంబంధించని సత్యాలుగా రావు. ఒక మంచి సాదృశ్యము నక్షత్ర రాశి వర్సెస్ ఒకే ఒక నక్షత్రము. దేవుడు తన సత్య సాహిత్యాన్ని ప్రాశ్చాత్యులులకు కాక తూర్పు వాసులకు ప్రదర్శించాడు. మనము ద్వంద (విభేదించుకొనే) పదాల జత సత్య సిద్ధాంతముల ఉద్రిక్తతల నుండి బయటపడలేము (దేవుడు ఒక మహనీయము వలె వర్సెస్ అంతర్వ్రితము; బద్రత వర్సెస్ ఓర్పు; యేసు తండ్రికి సమానంగా వర్సెస్ యేసు తండ్రిని అనుసరించువానిగా; క్రైస్తవ స్వేచ్ఛ వర్సస్ నిబంధన భాగస్వామి పట్ల క్రైస్తవ భాధ్యత; దేవుని మహనీయత వర్సస్ దేవుని వ్యాపకత మొ.).

"నిబంధన" అనే మతసిద్ధాంతము దేవుని యొక్క సారభౌమత్వముతో ఐక్యమై ఉంటుంది (ఆయన ఎప్పుడూ ముందు అడుగు వేసి, అజెంగాను సిద్ధపరుస్తాడు), అయితే దీనికి మానవుని నుండి తప్పని సరి ప్రారంభ మరియు కొనసాగించే పశ్చాత్తాప విశ్వాసము అవసరమై ఉంటుంది. విభేదాన్ని ఒక వైపునుండే చూసి, మరొక వైపును నిర్లక్ష్యంచేసే ప్రూఫ్ రీడింగ్ విషయమై జాగ్రత్త వహించండి! నీ కిష్టమైన సిద్ధాంతాన్ని లేక మత విధాన్ని మాత్రమే నొక్కిచెప్పు విషయంలో కూడా జాగ్రత్త వహించు.

B. ఎఫెసీ. 1:4 లో "ఆయన మనలను ఎన్నుకొన్నాడు" అనేది ఒక తద్ధర్మ ఉపకృతి విశేషణముగా ఉంది, ఇది కర్తను ఉద్ఘాటిస్తున్నది. కాలానికి ముందే తండ్రి ఎన్నికను ఇది తెలియజేస్తున్నది. దేవుని ఎన్నికను ఒక ఇస్లామికు యొక్క నిర్ధాయకమైనదిగా, లేక కొంతమంది వర్సెస్ ఇతరులు అనే భావము ఉన్న అత్యంత-కాల్వినిస్టికు భావముతో దీనిని అర్థము చేసికొనకూడదు కాని ఒక నిబంధన భావముతో తీసికోవాలి. దేవుడు పతనమానవాళిని విమోచించుటకు వాగ్దానము చేసి ఉన్నాడు (చూ. ఆది. 3:15). మానవులందరిని ఎన్నుకోడానికి దేవుడు అబ్రహామును పిలిచి, ఎన్నుకొన్నాడు (చూ. ఆది. 12:3; నిర్గ. 19:5-6). క్రీస్తునందు నమ్మిక ఉంచిన ప్రతి వ్యక్తిని దేవుని ఎన్నుకొన్నాడు. రక్షణకార్యములో దేవుడు మొదటి ప్రారంభికుడుగా ఉంటాడు (చూ. యోహాను 6:44,65). ఈ వాక్యభాగము మరియు రోమీయులకు 9వ. అధ్యాయం ముందుగా నిర్ణయించడం అనే సిద్ధాంతానికి బైబిలపరమైన ఆధారము అని Augustine మరియు Calvin ద్వారా చెప్పబడింది.

దేవుడు విశ్వాసులను కేవలము రక్షణ (విమోచన) కొరకు మాత్రమే కాకుండా ప్రాయశ్చిత్తము కొరకు కూడా ఎన్నుకొన్నాడు (చూ. కొలస్సీయులకు 1:10-12). ఇది వీటిని సూచించవచ్చు (1) క్రీస్తులో మన స్థానము (చూ. 2 కొరింథీ. 5:21) లేక తన పిల్లలలో దేవుని యొక్క లక్షణాలను తిరిగి ఉత్పత్తిచేయాలనుకొన్నాడు (చూ. ఎఫెసీ. 2:10; రోమా 8:28-29; గలతీ. 4:19). తన పిల్లల యెడల దేవుని చిత్తము ఒక నాటికి పరలోకములో ఉండాలిన అలాగే ఇప్పుడు క్రీస్తుసారూప్యత కలిగి ఉండాలని, రెండూనూ!

ఎఫెసీ. 1:3 లోని "క్రీస్తునందు"; 1:4 లోని "ఆయన యందు"; 1:7 లోని "ఆయన యందు"; 1:9 లోని "ఆయన యందు"; 1:10 లోని "క్రీస్తునందు", "ఆయన యందు"; 1:12 లోని "క్రీస్తు నందు"; 1:13 లోని "ఆయన యందు" (రెండుసార్లు) లోని రెండుసార్లు వచ్చిన వ్యాకరణ నిర్మాణము (షష్ఠీవిభక్తి)ను గమనించండి. పతనమానవాళికి యేసు దేవుని యొక్క "ఔను" (Karl Barth). యేసు ఎన్నకొనబడిన వ్యక్తి కనుక అందరూ టేషరతుగా ఆయనలో ఎన్నుకొనబడ్డారు. తండ్రియైన దేవుని ఆశీర్వాదాలన్ని క్రీస్తుద్వారా ప్రవహిస్తాయి.

"భూమి పునాదులు వేయబడక మందే" అనే వచనము మత్తయి 25:34; యోహాను 17:24; 1 పేతురు 1:19-20 మరియు ప్రక. 13:8 లలో కూడా ఉపయోగింపబడింది. ఇది ఆదికాండము 1:1 కంటె ముందే ఉన్న దేవుని విమోచన కార్యాన్ని తెలియజేస్తున్నది. మానవులు వారి కాలమును బట్టి పరిమితిచేయబడ్డారు; మనకున్నదంగా గతము, వర్తమానము, భౌష్యత్తు కాలాలు, అయితే దేవునికి సంబంధించినవి కావు.

ముందుగా ఎన్నుకొవడం యొక్క గురి పరిశుద్ధత, ఇది ఒక హోదా కాదు. కేవలము ఆదాము యొక్క కొంతమంది పిల్లలనే ఎన్నుకోవడము దేవుని పిలుపు కాదు, అయన అందిరికి పిలుపునిచ్చాడు! మానవులు ఏమై ఉండాలో దాని కొరకు ఇవ్వబడిన పిలుపు ఇది , ఆయనవలె ఉండాలని (చూ. 1 థెస్స. 5:23; 2 థెస్స. 2:13); ఆయన పోలికలో ఉండాలని (చూ. ఆది. 1:26-27). ముందుగా ఎన్నుకోవడాన్ని ఒక పరిశుద్ధతలోనికి కాకుండా, ఒక సిద్ధాంతపరమైన సంకల్పములోనికి మార్చడం విషాదకరమైన విషయం. మామూలుగా మన సిద్ధాంతాలు బైబిలు వాక్యాలుకంటె ఎక్కువగా మాట్లాడబడుతుంటాయి.

"నిందారహితము" (*amōmos*) లేక "నిందింపబడకుండా" అనే పదము ఈ కింది వారికి ఉపయోగింపబడింది

1. యేసు (చూ. హెబ్రీ. 9:14; 1 పేతురు 1:19)
2. జకర్యా మరియు ఎలీజెబెతు (చూ. లూకా 1:6)
3. పౌలు (చూ. ఫిలిప్పీ. 3:6)
4. యాధార్థమైన క్రైస్తవులందరకి (చూ. ఫిలిప్పీ. 2:15; 1 థెస్స. 3:13; 5:23)

ప్రతి క్రైస్తవుని పట్ల సవరింపబడని దేవుని చిత్తము కేవలము ఆ తరువాత వచ్చే పరలోకము కాదు, ఇప్పుడు క్రీస్తుసారూప్యతలోనకి మారడం (చూ. రోమా 8:29-30; గలతీ. 4:19; 1 పేతురు 1:2). విశ్వాసులు సువార్త నిమిత్తము పతనమైన లోకానికి దేవుని యొక్క లక్షణాలను ప్రతిబింబింపచేయాలి.

తీతు 2:2 లోని "ప్రేమతో" అనే వచనము వ్యాకరణపరంగా తీతు 2:4 తో గాని లేక 5 తో గాని కలిసి నడుస్తుంది. ఏది ఏమైనా, ఎఫెసీయులలో ఇది ఇతర స్థలాలలో ఉపయోగించినప్పుడు, ఇది ఎప్పుడూ దేవుని పట్ల మానవ ప్రేమను సూచించింది (చూ. ఎఫెసీ. 3:17; 4:2,15,16).

C. ఎఫెసీ. 1:5 లో "ఆయన మనలను ముందుగా నిర్ణయించెను" అనే వచనము ఒక తద్ధర్మ సకర్మక అసమాపక క్రియలో ఉంది. గ్రీకు పదము "ముందు" మరియు "గుర్తించబడెను" అనే ఒక ద్వంద్వపదము. ఇది దేవుని ముందగానే నిర్ణయింపబడిన విమోచన ప్రణాళికను సూచిస్తున్నది (చూ. లూకా 22:22; అ.కా. 2:23; 4:28; 17:31; రోమా 8:29-

30). ముందుగా నిర్ణయించము అనేది మానవాళి యొక్క రక్షణకు సంబంధించిన అనేక విషయాలలో ఒకటై ఉంది. ఇది సత్యాలకు సంబంధించిన సిద్ధాంతపరమైన వాటిలో లేక వరుసలో ఒక భాగమై ఉంది. దీనిని ఎన్నటికి వేరుచేసి ఒకటిగా చూడలేము! బైబిలు పరమైన సత్యాలు ఉద్రిక్త-నింపుదల వరుసలు, వైరుధ్య జతపదాలలో ఇవ్వబడ్డాయి. మతశాఖలు ఏదో ఒకదానికి మాత్రమే పరిగణించి ఈ ఉద్రిక్తతను రూపుమాపాలని ప్రయత్నిస్తున్నాయి (ముందుగా నిర్ణయించడము వర్సెస్ మానవ ఐచ్ఛికము; విశ్వాసి యొక్క భద్రత వర్సెస్ పరిశుద్ధుల యొక్క ఓర్పు; ఆదిపాపము వర్సెస్ ఐచ్ఛిక పాపము; పాపరహితము వర్సెస్ కొంతపాపము చేయడం; ప్రస్తుతానికి తాత్కాలికంగా ప్రాయశ్చిత్తము చేయడం వర్సెస్ క్రమాభివృద్ధి ప్రాయశ్చిత్తము; విశ్వాసము వర్సెస్ క్రియలు; క్రైస్తవ స్వేచ్ఛ వర్సెస్ క్రైస్తవ బాధ్యతలు; ప్రకాశింపబడుట వర్సెస్ వెలిగింపబడుట).

దేవుని ఎన్నిక మానవుడు చేసే క్రియలను ముందుగానే దేవుడు తెలిసికొనినదానిని బట్టి ఆధారము చేసికొనదు కాని ఆయన కృపాలక్షణమును మీద ఆధారపడినది (చూ. ఎఫెసీ. 1:7,9,11). ఆయన అందరూ (నోస్టికులు లేక ఆధునిక ultra-Calvinists చెప్పుతున్నదాని వలె, ప్రత్యేకమైన ఏ కొంతమందిని మాత్రమే రక్షించలేదు (చూ. యెహెజ్కేలు 18:21-23,32; యోహాను 3:16-17; 1 తిమోతి 2:4; 4:10; తీతు 2:11; 2 పేతురు 3:9; 1 యోహాను 2:2; 4:14). దేవుని కృప (దేవుని లక్షణము) ఈ వాక్యానికి సిద్ధాంతపరంగా కీలకమైన విషయం (చూ. ఎఫెసీ. 1:6a, 7c, 9b), ముందుగా నిర్ణయించుటకు సంబంధించి ఇతర వాక్యభాగాలకు దేవుని కనికరము కీలకమైనదిగా ఉంది, రోమీయులు 9-11).

పతనమైన మానవాళికి ఉన్న ఒకేఒక ఆశ దేవుని కృపాకనికరాలు (చూ. యెషయా 53:6 మరియు రోమా 3:9-18 లో ఉదహరింపబడిన అనేక ఇతర పా.ని. వాక్యభాగాలు). ఈ మొదటి సిద్ధాంతపరమైన అధ్యాయాలను విశ్లేషించునప్పుడు పౌలు ఈ విషయాలను పూర్తిగా మానవ క్రియలకు సంబంధించనిగా ఉన్నాయని గ్రహించడము కీలకమై ఉంది: ముందుగా నిర్ణయించడము (ఎఫెసీయులకు 1), కృప (ఎఫెసీయులకు 2); మరియు దేవుని నిత్య విమోచన ప్రణాళిక (మర్మము, ఎఫెసీ. 2:11-3:13). ఇది అబద్ధ బోధకులు బోధించే మానవ ఆధిక్యతలు మరియు అహంకారిక అంశాలను వ్యతిరేకించి సమతౌల్యము చేయబడాలి.

Copyright © 2014 Bible Lessons International

▣ **"నీ దాసుల నిమిత్తము. . . తిరిగి రమ్ము"** ఇది ఒక *Qal* ప్రార్థనార్థకము (BDB 996, KB 1427) ఒక ప్రార్థనవలె ఉపయోగింపబడింది.

**63:18-19** ఈ వచనాలు ఎలా యూదావారు తమును తాము తెలిసికొన్నారో తెలియజేస్తున్నాయి

1. వారికి కేవలం కొద్దికాలము మాత్రమే దేవాలయము ఉండినది
2. దానిని వారి శత్రువులు ఆధీనము చేసికొని ఉండిరి
3. వారు "కేవలం మరొక జాతి"గా ఉండిపోయారు
4. వారెన్నడు యెహోవా యొక్క పేరు పెట్టి పిలువబడని జాతిగా మారిపోయారు

# యెషయా 64

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| సహాయము మరియు కనికరము కొరకు ప్రార్థన | పశ్చాత్తాప ప్రార్థన (63:15-64:12) | మధ్యవర్తిత్వపు ప్రార్థన (63:15-64:12) | సహాయము మరయు కనికరము కొరకు ప్రార్థన 63:15-64:12) | ఇశ్రాయేలు చరిత్ర మీద మధ్యవర్తిత్వము (63:15-64:12) |
| | | | | (63:19b-64:12) |
| | | | 63:18-64:7 | |
| 64:1-7 | 64:1-5 | 64:1-12 | | |
| (1-7) | (1-5) | (1-12) | | |
| | 64:6-7 | | | |
| | (6-7) | | | |
| 64:8-12 | 64:8-12 | | 64:8-12 | |
| (8-12) | (8-12) | | (8-12) | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

**పదము మరియు పదబంధాల అధ్యయనం**

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 64:1-7**

[1]గగనము చీల్చుకొని నీవు దిగివచ్చెదవు గాక
నీ సన్నిధిని పర్వతములు తత్తరిల్లును గాక.
[2]నీ శత్రువులకు నీ నామమును తెలియజేయుటకై
అగ్ని గచ్చపొదలను కాల్చురీతిగాను
అగ్ని నీళ్లను పొంగజేయురీతిగాను
నీవు దిగివచ్చెదవు గాక.
[3]జరుగునని మేమనుకొనని భయంకరమైన క్రియలు నీవు చేయగా
అన్యజనులు నీ సన్నిధిని కలవరపడుదురు గాక
నీవు దిగివచ్చెదవు గాక
నీ సన్నిధిని పర్వతములు తత్తరిల్లునుగాక.
[4]తనకొరకు కనిపెట్టువాని విషయమై
నీవు తప్ప తన కార్యము సఫలముచేయు మరి ఏ దేవునిని ఎవడు నేకాలమున చూచియుండలేదు
అట్టి దేవుడు కలడన్న సమాచారము మనుష్యులకు వినబడలేదు
అట్టి సంగతి వారికి తెలిసియుండలేదు.
[5]నీ మార్గములనుబట్టి నిన్ను జ్ఞాపకము చేసికొనుచు
సంతోషముగా నీతి ననుసరించువారిని నీవు దర్శించు చున్నావు.
చిత్తగించుము నీవు కోపపడితివి,
మేము పాపులమైతివిః బహుకాలమునుండి పాపములలో పడియున్నాము
రక్షణ మాకు కలుగునా?
[6]మేమందరము అపవిత్రులవంటివారమైతివిః
మా నీతిక్రియలన్నియు మురికిగుడ్డవలె నాయెను
మేమందరము ఆకువలె వాడిపోతివిః
గాలివాన కొట్టుకొనిపోవునట్లుగా మా దోషములు మమ్మును కొట్టుకొనిపోయెను
[7]నీ నామమునుబట్టి మొఱ్ఱపెట్టువాడొకడును లేక పోయెను
నిన్ను ఆధారము చేసికొనుటకై తన్నుతాను ప్రోత్సాహపరచుకొనువాడొకడును లేడు
నీవు మాకు ముఖము చాటు చేసికొంటివి
మా దోషములచేత నీవు మమ్మును కరిగించియున్నావు.

**64:1** మొదటి రెండు వరసలు MT లో 63:19 వలె ముద్రవేయబడ్డాయి. 18వ. వచనము నుండి 19 వ. వచనము వరకు వరుస సంపూర్ణ క్రియలు ఉన్నాయి.

ఎత్తైన స్థలములలో నివాసముండు యెహోవా భూమి యొక్క వాతావరణాన్ని (అది., ఆకాశాలు, చూ. 1:1) "చీల్చుకొని" (*Qal* సంపూర్ణము, BDB 902, KB 1146, చూ. 34:4; ప్రక. 6:14) వస్తాడు.

సృష్టికర్త సృష్టి దగ్గరకు వస్తున్నప్పుడు అది కంపిస్తుంది (*Niphal* సంపూర్ణము, BDB 272, KB 272 [ఈ నిర్మాణము కేవలం ఇక్కడ మరియు న్యాయా. 5:5 మాత్రమే వచ్చి, ఇది హాజాలు మరియు దాది సైన్యాన్ని ఓడించిన దెబోరా యొక్క స్తుతి/కీర్తనగా ఉంది], చూ. వ. 2; కీర్త. 18:7-15; 68:8; 77:18; 144:5)

"ఆకాశములు" కొరకు క్రింది ప్రత్యేక అంశమును చూడుము.

**ప్రత్యేక అంశము: ఆకాశాలు మరియు మూడవ ఆకాశము** SPECIAL TOPIC: HEAVENS AND THE THIRD HEAVEN

**ప్రత్యేక అంశము: ఆకాశాలు మరియు మూడవ ఆకాశము**

పా.ని. లోని "ఆకాశము" సహజముగా బహువచనము (అది.,*shamayim,* BDB 1029, KB 1559) హీబ్రూ పదానికి "ఎత్తు" అనే అర్థము ఉంది. దేవుడు ఉన్నత స్థల నివాసుడు. ఈ ఆలోచన దేవుడు యొక్క పరిశుద్ధత మరియు అతిశయాన్ని ప్రతిబింబిస్తున్నది.

ఆ.కా. 1:1లోని "ఆకాశములు మరియు భూమి" అనే బహువచనము దేవుడు వీటిని సృష్టించాడని తెలియజేస్తున్నది (1) ఈ భూగోళము పైన ఉన్న వాతావరణము లేక (2) వాస్తవికత నంతటిని సూచించడానికి ఒక విధానము (అది., ఆధ్యాత్మిక మరియు భౌతిక). ఈ అవగాహనను ఆధారము చేసికొని ఇతర పాఠ్యాలు పరలోక స్థాయిలను సూచించులాగా ఉదహరిస్తున్నాయి: "ఆకాశాకాశములు" (చూ. కీర్త. 68:33) లేక "ఆకాశము మహాకాశము" (చూ. ద్వితీ. 10:14; 1 రాజులు 8:27; నెహెమ్యా 9:6; కీర్త. 148:4). రబ్బీలు ఈ క్రిందివి ఉంటాయోమోనన్న సందేహాలు కలిగి ఉన్నారు

1. రెండు ఆకాశములు (అది R. Judah, Hagigah 12b)
2. మూడు ఆశాశములు (Test. Levi 2-3;; యెషయా యొక్క Ascen 6-7; కీర్త. 114:1 మీద Midrash Tehillim)
3. ఐదు ఆకాశాలు (III Baruch)
4. ఏడు ఆకాశాలు (R. Simonb. Lakish; యెషయా 9:7 యొక్క ఆరోహణము)
5. పది ఆకాశాలు (II Enoch 20:3b; 22:1)

ఇవన్నీ కూడా దేవుని భౌతిక సృష్టి మరియు/లేక తన ఔనత్యము యొక్క తేడాలను చూపడానికి ఉద్దేశింపబడ్డాయి. రబ్బీ యూదాతత్వములో సహజముగా ఉన్న ఆకాశముల సంఖ్య ఏడు. A. Cohen, యొక్క *Everyman Talmud* [ఎవ్రిమాన్ తల్మడ్] (పే. 30), ఇది ఖగోళశాస్త్ర మండలాలతో కలపబడి ఉంది అని అంటారు కానీ నేను ఇది ఒక పూర్ణసంఖ్యను సూచిస్తున్నదని అనుకొంటున్నాను (అది., ఆదికాండము 2:2 లో ఏడు సృష్టి దినాలలోని ఏడవ సంఖ్య దేవుని విశ్రాంతిని తెలియజేస్తున్నది).

పౌలు, 2 కొరింథీ. 12:2లో దేవుని యొక్క వ్యక్తిగత, మహనీయ ప్రత్యక్షతను గుర్తించుటకు ఒక విధానముగా "మూడవ" ఆకాశము (గ్రీకు *ouranos*) ప్రస్తావించబడింది. పౌలుకు దేవునితో వ్యక్తిగత భేటీ ఉండినది!

Copyright © 2014 Bible Lessons International

**64:2 "అగ్ని"** 47:14 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ తన నామము తెలియబడాలని, అన్యజనులందరూ వణకాలి (బహుశా పశ్చాత్తాపము నొంది, చూ. కీర్త. 99:1-5; యిర్మీయా. 33:9) అనే యెహోవా యొక్క ఉద్దేశాన్ని గమనించండి.

**64:3**

**NASB, JKJV**

**NRSV, REB "ఆశ్చర్యకార్యాలే**

**TEV "భయంకరమైన కార్యాలు"**

**NJB "ఊహించని సూచక క్రియలు"**

**JPSOA "అద్భుతాలు"**

హెబ్రీ పదము (BDB 431, KB 432, *Niphal* అసమాపక క్రియ) యొక్క అసలు అర్థము "భయము," అయితే ఈ నిర్మాణములో ఇది ఇశ్రాయేలీయులకు యెహోవా యొక్క ఔనత్యమైన,అశ్చర్యకార్యాలను తెలియజేయగలమువ (చూ. ద్వితీ. 10:21; 2 సమూ. 723; 1 కొరింథీ. 17:21; కీర్త. 66:3,5-6; 106:22; 145:6).

కీర్త. 139:14 లో అనేక హెబ్రీ పదాలు సమాంతరాలుగా ఉపయోగించపబడ్డాయి.

1. BDB 431 – భయంతో కూడిని
2. BDB 811 మరియు 810 – అశ్చర్యకరమైన

కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: ఆశ్చర్యకార్యాలు (పా.ని.)** SPECIAL TOPIC: WONDERFUL THINGS

**ప్రత్యేక అంశము: ఆశ్చర్యకార్యాలు (పా.ని.)**

ఈ పదము (BDB 810, KB 927) మానవులు తమంతట తాము పూర్తిచేయలేని లేక వివరించలేని, ఎవైతే ఆశ్చర్యానికి గురిచేస్తాయో, ఆ కార్యాలను తెలియజేస్తున్నది (చూ. ఆది. 18:14; యిర్మీయా 32:17,27; జకర్యా 8:6).

క్రియాపదము

1. నిర్గమము, నిర్గ. 3:20; 34:10; మీకా 7:15
2. తెగులు, ద్వితీ. 28:59
3. యొర్దాను నదిని దాటుట, యెహోషువా 3:5
4. గతములోని దేవుని కార్యాలు, న్యాయా. 6:13; 1 దిన. 16:9,12,24; నెహె. 9:17
5. సమ్సోను యొక్క జన్మము, న్యాయా. 13:19
6. యోనాతాను యెడల దావీదు యొక్క ప్రేమ, 2 సమూ. 1:26
7. యోబు 5:9; 9:10; 10:16; 37:5,14; 42:3 లో తరచూ ఉపయోగింపబడింది
8. కీర్తనలలో ముప్పది మూడు సార్లు
9. యెహోవా యొక్క ఆలోచన శక్తి, యెషయా 28:29
10. యెహోవా యొక్క కార్యాలు, యెషయా 29:14 (రెండుసార్లు); యావేలు 2:26

నామవాచకము

1. నిర్గమము, నిర్గ. 5:11; కీర్త. 77:11,14; 78:12
2. మరణానికి సంబంధించి, కీర్త. 88:10,12
3. ఆకాశము యెహోవా కార్యాలను స్తుతించుట, కీర్త. 89:5
4. యెహోవా యొక్క ధర్మవిధులు, కీర్త. 119:129
5. యెహోవా యొక్క మెస్సయ, యెషయా 9:6
6. యెహోవా యొక్క కార్యాలు, యెషయా 25:1; 29:14

7. అంత్యకాల క్రియలు, దాని. 12:6

బలమైన, విమోచన విధాలలోని దేవుని కార్యాలు తనను తాను తన ఉన్నత సృష్టి (మానవాళి)కి బయలుపరచుచున్నాయి. వారు ఆయనను తెలిసికోవాలని, నమ్మాలని ఆయన కోరుకొంటున్నాడు. ఆయన కార్యాలు ఒక బయలుపాటు, ఆత్మప్రేరణతో నమోదు చేయబడిన ఈ కార్యాలు, మరియు వాటిని అర్థం చేసికోవడమే ఒక వెలిగింపు. లోకము తనను ఎరగాలని యెహోవా ఆశిస్తున్నాడు! కింద చెప్పబడిన ప్రత్యేక అంశాలను చూడుము.

1. ప్రత్యేక అంశము: ఎరుగుట
2. ప్రత్యేక అంశము: ఆత్మప్రేరణ
3. ప్రత్యేక అంశము: వెలిగింపబడుట

Copyright © 2014 Bible Lessons International

64:4 విశ్లేషాత్మక ప్రశ్న ఏమిటంటే, "వారు" అనే నామవాచకము ఎవరిని సూచిస్తున్నది.

1. ఇశ్రాయేలు జాతి
2. తిరగివస్తున్న విశ్వాసులు
3. అన్యజనులు (చూ. 2వ. వచనము)
4. #2 మరియు #3 రెండూ కలిపి

▣ **"నీవు తప్ప . . .మరి ఏ దేవుడు"** 40:14 లోని ప్రత్యేక అంశము: ఏకదేవత్వము చూడుము.

▣ **"తన కార్యము సఫలముచేయు" ఇది** "కార్యముచేయు" అనే పదము (*Qal* అసంపూర్ణము, BDB 793, KB 889). ఇది యెహోవాకు మరియు విగ్రహాలకు మధ్య ఉన్న సిద్ధాంతపరమైన వ్యత్యాసం. అవి చూడలేవు, వినలేవు, పనిచేయలేవు, మాట్లాడలేవు కాని యెహోవా చేయగలడు మరియు చేస్తున్నాడు!

▣ **"తనకొరకు కనిపెట్టువాని విషయమై"** ఇది విశ్వాసముంచిన ఒకనినిన తెలియజేస్తున్నది. ఆయన/ఆమె వేచి ఉన్నాడు (*Piel* అసమాపక క్రియ, BDB 314, KB 313). ఈ పదానికి దేవుని మీద "నిరీక్షించుట, నమ్మకముంచుట, వేచి ఉండుట" అనే శబ్దార్థాలు ఉన్నాయి (చూ. 8:17; 30:18; హబ. 2:3). మరొక మూలార్థము (BDB 875 I) కూడా "వేచి ఉండు" అనే తర్జుమా చేయబడింది కాని తరచూ ఇది సిద్ధాంతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉండలేదు (చూ. యెషయా 25:9; 26:8; 33:2; 40:31; కీర్త. 25:3; 27:14; 37:34; 40:1; 130:5; సామె. 20:22).

**64:5 ". . .నీవు దర్శించు చున్నావు"** ఈ సందర్భములో ఈ క్రియ (*Qal* PERFECT, BDB 803, KB 910) సహవాసము యొక్క/కొరకు మరియు/లేక కనికరము కొరకు కలిసికొనుట అనే అర్థాన్నిస్తున్నది.

యెహోవా ఎలాంటి జనాంగములను "కలిసికొంటున్నాడో" గమనించండి.

1. సంతోషముగా నీతి ననుసరించువారిని
2. నీ మార్గములనుబట్టి నిన్ను జ్ఞాపకము చేసికొను వారిని

ఇవి సమాంతరాలు (అనుబంధము ఒకటి: హెబ్రీ పద్యసాహిత్యము చూడుము).

▣ 3-5 వరుసలు ఒక యుక్తమైన ప్రశ్నను అడుతున్నాయి. ఇశ్రాయేలీయులు నిబంధనను ఉల్లంఘించిన ప్రజలు. పాపులైన ప్రజలు ఈ కింది వాటినుండి "రక్షింపబడ" గలరా (అది., "విమోచించబడడం," BDB 446, KB 448)

1. పాపము యొక్క శరీర పర్యవసానాల నుండి
2. పాపము యొక్క ఆత్మసంబంధిత పర్యవసానాల నుండి

నాకైతే "ఔను, ఔను, ఔను" అని అనాలనిపిస్తున్నది (చూ. 8-9 వచనాలు)! అయితే, కేవలం దేవుని కృపాకనికారాలు ( ఈ అధ్యాయం యెహోవా యొక్క చొరవ కొరకు చేసిన ప్రార్థన) మాత్రమే దీనిని చేయగలవు (UBS Text Project, పే. 164 యొక్క ప్రతిపాదించిన తర్జుమా). ఆదికాండము 3 యొక్క ఫలితాలు తడమాటు మరియు నిర్దయాత్మకంగా ఉన్నాయి.

ఏది ఏమైనా, ఈ సందర్భంలో (అది., 4-7 వచనాలు) ఈ వచనము విమోచన కాదు కాని నిషేధితము (8-12 వచనాలు కనికరము కొరకు పెట్టిన ఒక మొఱ). ఇశ్రాయేలీయులు గతములోను మరియు ఇప్పుడును పాపము చేస్తున్నారు. ఒక అర్థముగా దీనిని అంగీకరించినట్లైతే అప్పుడు క్రియ "విమోచింపబడి ఉండుట" (ᥓᥕᥖ, BDB 446, KB 448) అనే పదము ఖచ్చితంగా "మరియు మేము చెడ్డవారిమిగా ఉంటిమి" (ᥓᥕᥖ, UBS Text Project, పే. 163; NET Bible, #16, పే. 1283)అని మార్చవలసి ఉంటుంది.

▣

| | |
|---|---|
| **NASB** | **"బహుకాలమునుండి పాపములలో పడియున్నాము** |
| | **రక్షణ మాకు కలుగునా? "** |
| **NKJV** | **"మేము ఈ విధానములోనే ఉంటిమి'** |
| | **మరియు మేము రక్షింపబడాలి"** |
| **NRSV** | **"నిన్ను నీవు మరుగుచేసికొంటివి గనుక మేము ఉల్లంఘించితిమి"** |
| **NJB** | **"ఇప్పుడు మేము నీ మార్గములో స్థిరముగా ఉన్నాము, మేము రక్షింపబడాలి"** |
| **JPSOA** | **"పాత విషయాలలో మేము కూరుకొని పోయి ఉంటిమి,** |
| | **మేము రక్షింపబడగలము"** |
| **LXX** | **"కాబట్టి మేము దూరంగా వెళ్ళితిమి"** |

MT స్పష్టంగా లేదు. AB "మేము చాలాకాలంగా తిరుగబడేవారంగా ఉంటిమి" (పే. 190) లోని రెండు అక్షరాలుకు సవరణ అవసరమని ప్రతిపాదించింది.

**64:6-7** పాపము యొక్క ఫలితాలను గమనించండి.

1. మనమందరము - సమస్యకు కారణమైనాము (చూ. రోమా 3:9-18,23; 11:32; గలతీ. 3:22)
2. అపవిత్రత (BDB 379)
3. మా నీతిక్రియలన్నియు మురికిగుడ్డవలె నాయెను (స్త్రీమైలు గుడ్డ, BDB 723, చూ. లేవీ. 15:19-24)
4. ఆకువలె వాడిపోతివి (BDB 614, KB 663, *Qal* అసంపూర్ణము, చూ. 1:30; 34:4)
5. గాలివాన కొట్టుకొనిపోవునట్లుగా
6. నీ నామమునుబట్టి మొఱ్ఱపెట్టువాడొకడును లేక పోయెను (అది., ఆరాధన)

నిబంధ ప్రజల ఈ ఘోరమైన పాపములకు యెహోవా ప్రతిస్పందిస్తున్నాడు, తన సొంత స్వభావాన్ని పెంపొందించి, స్పష్టీకరించ ఉద్దేశించాడు.

1. ఆయన తన ముఖమును మరుగుచేసెను (చూ. 1:15; 54:8; ద్వితీ. 31:18)

2. ఆయన మమ్ములను మా దోషముల చేత (ఇది సిద్ధాంతపరంగా రోమా 1:24,26,28 లకు సమాంతరముగా ఉంది!) అధికారము లోనికి (అది., ఫలితాలు) విడిపించెను (MT "కరిగించెను," BDB 556, KB 555)

ఈ వచనాలు ఒక గజిబజి పిర్యాదు వలె పనిచేస్తున్నది. యెహోవా క్షమించడానికి/మరచిపోడానికి కారణము కారణము లేదు కాని ఆయన క్షమించి మరచిపోతున్నాడు (చూ. 55:6-7)! క్రొత్త నిబంధన ఇక్కడ కనిపిస్తున్నది (చూ. యిర్మియా. 31:31-34; యెహె. 36:22-38). యెహోవా తన లక్షణము, తన కార్యము, తన ఉద్దేశ్యాలతో మరియు తన కుమారుడు, ఆత్మల ద్వారా వారితో (ఇశ్రాయేలు) వ్యవహరించబోతాడు!

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 64:8-12**

**8యెహోవా, నీవే మాకు తండ్రివి**
**మేము జిగటమన్ను నీవు మాకు కుమ్మరివాడవు**
**మేమందరము నీ చేతిపనియై యున్నాము.**
**9యెహోవా, అత్యధికముగా కోపపడకుము**
**మేము చేసిన దోషమును నిత్యము జ్ఞాపకము చేసి కొనకుము చిత్తగించుము,**
**చూడుము, దయచేయుము, మేమందరము నీ ప్రజలమే గదా.**
**10నీ పరిశుద్ధ పట్టణములు బీటిభూములాయెను**
**సీయోను బీడాయెను యెరూషలేము పాడాయెను.**
**11మా పితరులు నిన్ను కీర్తించుచుండిన మా పరిశుద్ధ మందిరము.**
**మా శృంగారమైన మందిరము అగ్నిపాలాయెను**
**మాకు మనోహరములైనవన్నియు నాశనమైపోయెను.**
**12యెహోవా, వీటిని చూచి ఊరకుందువా?**
**మౌనముగానుందువా? అత్యధికముగా మమ్మును శ్రమపెట్టుదువా?**

**64:8-12** యెహోవా తన పిల్లల పాపములను కాక తన నిబంధనను జ్ఞాపకము చేసికోమని చేసిన నిరీక్షణ ప్రార్థన ఇది.

1. నీవే మాకు తండ్రివి (63:16 లోని ప్రత్యేక అంశము చూడుము)
2. నీవు మాకు కుమ్మరివాడవు
3. మేమందరము నీ చేతిపనియై ఉన్నాము (చూ. 29:16; 45:9)

**68:8** ఇక్కడ ప్రార్థనావిన్నపాల భావాలతో వరుస ఆజ్ఞలు ఇవ్వబడ్డాయి.

1. అత్యధికంగా కోపపడకుము - *Qal* అసంపూర్ణము (BDB 893, KB 1124) ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది, చూ. 54:7-8
2. మేము చేసిన దోషమును నిత్యము జ్ఞాపకము చేసి కొనకుము - *Qal* అసంపూర్ణము (BDB 269, KB 269) ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది, చూ. 43:25
3. చూడుము, దయచేయుము, మేమందరము నీ ప్రజలమే గదా - *Hiphil* ప్రార్థనార్థకము (BDB 613, KB 661)

ఇవన్నీ కూడా 57:16-17; కీర్త. 103:8-14 లకు సమానముగా ఉన్నాయి.

**64:10-11** అన్ని క్రియలు సంపూర్ణాలు ("ఆయెను" అనేది నాలుగు సార్లు ఉపయోగింపబడింది). అవి యెహోవా యొక్క ఉగ్రత వలన కలిగిన పూర్తి నాశనాన్ని తెలుపుతున్నాయి.

1. పాలస్తీన పట్టణాలు భీటిభూములాయెను
2. యెరూషలేము బీడాయెను
3. మందిరము అగ్నిపాలాయెను (అది., క్రీ.పూ. 586 లో బబులోను మరియు క్రీ.శ. 70 లో తైరు)
4. ఇశ్రాయేలీయులకు మనోహరములన్నియు నాశనమైపోయెను

**64:12** దేవుని ప్రజలు సంమయము మరియు కనికరము కొరకు మొఱపెట్టుచున్నారు. దయయుంచి, దయయుంచి, మరెన్నడు, వారు మొఱ్ఱపెట్టుచున్నారు. దయయుంచి మళ్ళీ మా దగ్గరకు రమ్ము!

# యెషయా 65

### ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| తిరగబడే ప్రజలు | దేవుని తీర్పు యొక్క నీతి | దేవుని సమాధానం | తిరగబడే ప్రజల మీదిక దేవుని శిక్ష | రాబోవు తీర్పు |
| 65:1-7 | 65:1-7 | 65:1-16 | 65:1-5 | 65:1-7 |
| (1-7) | (1-7) | (1-16) | (1-5) | (1-7) |
| | | | 65:6-7 | |
| | | | (6-7) | |
| 65:8-12 | 65:8-12 | | 65:8-10 | 65:8-25 |
| (8-12) | (8-12) | | (8-10) | (8-25) |
| | | | 65:11-16 | |
| | | | (11-16) | |
| 65:13-16 | 65:13-16 | | | |
| (13-16) | (13-16) | | | |
| క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి | మహిమాన్విత క్రొత్త సృష్టి | | క్రొత్త సృష్టి | |
| 65:17-25 | 65:17-19 | 65:17-25 | 65:17-25 | |
| (17-25) | (17-19) | (17-25) | (17-25) | |
| | 65:20-23 | | | |
| | (20-23) | | | |
| | 65:24-25 | | | |
| | (24-25) | | | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఈ చివరి రెండు అధ్యాయాలు 56 అధ్యాయం నుండి 66వ. అధ్యాయం వరకు సాగుతున్న సాహిత్య భాగాన్ని కలిగి ఉన్నాయి. వీటిన "ఒక నూతన దినము" లేక "ఒక క్రొత్త యుగము" వలె సూచించవచ్చు.

B. పా.ని. ప్రవక్తలు సమాకాలీన సంభవాలను భౌష్యత్తు సంఘటనలకు ఒక నీలినీడగా ఉపయోగించారు. తిరుగి వస్తున్న బహిష్కృతులు దేవుని యొక్క మానవ సృష్టియంతా ఆత్మసంబంధముగా ఏదోను యొక్క అసలు ఆదాము సహవాసానికి వస్తున్నట్లు నీలిగా సూచించబడినట్లుంది (చూ. 40:15 లోని ప్రత్యేక అంశము చూడుము).

C. బహుశా 65వ. అధ్యాయం యెషయా 63:7-64:12 లో సహాయము మరియు కరుణ కొరకు చేసిన ఒక సామూహిక ప్రార్ధనకు సమాధానముగా ఉంది. ఆయన ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నాడన్నదే దేవుని యొక్క ప్రాధమిక సమాధానము (చూ. 55:6-7), కాని తన ప్రజలు నిరంతరము తన దగ్గర నుండి వైదొలుగుతున్నారు (5వ. వచనము).

D. యెషయా 65:1-2 వచనాలలో రోమా 10:20-21 లో పౌలు ఉపయోగించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. 1వ. వచనము అన్యులను సూచిస్తున్నట్లు మరియు 2 వ. వచనము యూదులను సూచిస్తున్నట్లు పౌలు విశ్లేషించాడు. సందర్భాన్ని బట్టి ఇవి రెండూ కూడా ఎజ్రా మరియు నెహెమ్యా కాలములో తిరిగి వస్తున్న యూదావారికి సంబంధించినవి. ఏది ఏమైనా, "నా పేరున పిలువబడని ప్రజలు" అని ఉన్న వాక్యమైన 1d వచనము, ఒకవేళ ఏదైనా రకమైన విగ్రహారాధన, జోష్యము, వ్యంగ్య ధోరణిలో ఉపయోగింపబడక పోతే తప్ప ఇది యూదా ప్రజలను సూచిస్తున్నది.

E. 65వ. అధ్యాయం కూడా ప్రవచనానికి ఒక ప్రత్యేకమై ఉంది ఎందుకుంటే ఇది వ్యక్తిగత సమాధాన స్థలములో సామూహిత భావాన్ని తీసికొని ఉంది. రెండు గుంపులు కూడా 65:10c మరియు 11a లలో స్పష్టంగా చూడవచచు. దేవుడు ఒకే జాతిలో తనను ఎరిగినవారు మరియు తనను తృణీకరించిన వారి మధ్య వ్యత్యాసాన్ని చేస్తున్నాడు (చూ. యెహె. 18:1-21; 33:10-20; మరియు యిర్మియా 31:29-30.

F. యెషయా 65 దేవుని యొక్క విశ్వవ్యాప్తక ప్రేమ మరియు దాని అన్యుల యొక్క చేరిక మీద ఉన్న ఉద్ఘాటనల యెషమయా ప్రత్యేకతను ఉచ్చస్థాయికి తీసికొని పోతున్నది (అది.,2:2-4; 42:6; 49:6; 51:4-5; 56:7; 60:1,3). ఆయన ఇంకా ఎంత స్థాయికి చెప్పాడంటే, అన్యుల యాజకులు మరియు లేవీయులు ఉంటారని చెప్పాడు (చూ. 21వ. వచనము). ఇది యూదా

ఏకదేవత్వము మరియు ఆది. 12:1-3 లోని అబ్రహాము పిలుపు కోణంలో అతి ప్రాముఖ్యమై ఉంది, ఇక్కడ కూడా లోకానంతో చేరిక చేసినట్లుంది (40:15 లోని ప్రత్యేక అంశము చూడుము).

G. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, ఈ క్రొత్త యుగము 9 మరియు 10 అధ్యాయాలలోని ఎలాంటి మెస్సయ సూచనలను కలిగి ఉండకపోవడమే.

**పదము మరియు పదబంధాల అధ్యయనం**

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 65:1-7**

**1నాయొద్ద విచారణచేయనివారిని నా దర్శనమునకు రానిచ్చితిని**
**నన్ను వెదకనివారికి నేను దొరికితిని.**
**నేనున్నాను ఇదిగో నేనున్నాను**
**అని నా పేరు పెట్టబడని జనముతో చెప్పుచున్నాను.**
**2తమ ఆలోచనల ననుసరించి చెడుమార్గమున నడచుకొనుచు**
**లోబడనొల్లని ప్రజలవైపు దినమంతయు నా చేతులు చాపుచున్నాను.**
**3వారు తోటలలో బల్యర్పణమును అర్పించుచు ఇటికెల మీద ధూపము వేయుదురు**
**నా భయములేక నాకు నిత్యము కోపము కలుగజేయు చున్నారు.**
**4వారు సమాధులలో కూర్చుండుచు రహస్యస్థలములలో ప్రవేశించుచు**
**పందిమాంసము తినుచుందురు**
**అసహ్యపాకములు వారి పాత్రలలో ఉన్నవి**
**5వారుమా దాపునకురావద్దు ఎడముగా ఉండుము**
**నీకంటె మేము పరిశుద్ధులమని చెప్పుదురు;**
**వీరు నా నాసికారంధ్రములకు పొగవలెను**
**దినమంతయు మండుచుండు అగ్నివలెను ఉన్నారు.**
**6యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**నా యెదుట గ్రంథములో అది వ్రాయబడి యున్నది**
**ప్రతికారముచేయక నేను మౌనముగా నుండను**
**నిశ్చయముగా వారనుభవించునట్లు నేను వారికి ప్రతి కారము చేసెదను.**
**7నిశ్చయముగా మీ దోషములనుబట్టియు**
**మీ పితరుల దోషములనుబట్టియు**
**అనగా పర్వతములమీద ఈ జనులు ధూపమువేసిన దానినిబట్టియు**
**కొండలమీద నన్ను దూషించినదానినిబట్టియు**
**మొట్టమొదట వారి ఒడిలోనే వారికి ప్రతికారము కొలిచి పోయుదును.**

**65:2 "నా దర్శనమునకు రానిచ్చితిని . . . నేను దొరికితిని"** ఆత్మ సంబంధమైన విషయాలలో దేవుడే మొదటి అడుగు వేస్తాడు (అది., యోహాను 6:44,65). ఈ సందర్భ వాక్యంలో కూడా ఆయన తనను తాను కనుపరచుకొంటున్నాడు, యూదులకు మరియు అన్యులకు ఆయన తనను తాను నిజంగా ప్రదర్శించుకొంటున్నాడు. ఈ ప్రారంభ వచనాలు నాకు రోమీయులకు 11 ను గుర్తుచేస్తున్నాయి.

▣ **"నేనున్నాను, ఇదిగో నేనున్నాను"** నొక్కి చెప్పడానికి ఈ పదము రెంటింపబడింది! ఈ పదాలు ప్రాప్తము కొరకు ఉపయోగించే హెబ్రీ భాషీయపదం (అది., 6:8). దేవుడు ఎప్పూడు అందుబాటులో ఉంటాడు కాని తన ప్రజలు ఆయనకు స్పంధించరు ("అడుగు", "వెతుకు").

▣ **"అని నా పేరు పెట్టబడని జనము"** ఈ సందర్భములో ఇది (1) విగ్రహాలను ప్రత్యేకించి సాఫల్యత దేవుళ్ళును పిలిచే యూదా ప్రజలను కాని లేక అన్యులు (చూ. రోమా 10:20-21) కాని సూచిస్తున్నది. ఒకనిని పేరుపెట్టి పిలిచే విధానం అంటే వాటికి స్పందిస్తున్నారనే. పౌలు ఇదే అంశాన్ని రోమా 10:9-13 లో యెహోవా పేరుపెట్టి పిలిచే అంశంగా చెప్పాడు (చూ. అ.కా. 7:59; 9:14,21; 22:16; 1 కొరింథీ. 1:2; 2 తిమోతి 2:22). ఇది ఒక విశ్వాసభరితంగా లేక ఆరాధన కార్యంగా పరిగణింపబడింది.

**ప్రత్యేక అంశము: ప్రభువు యొక్క నామము (క్రొ.ని)** SPECIAL TOPIC: THE NAME OF THE Lord (NT)

### ప్రత్యేక అంశము: ప్రభువు యొక్క నామము (క్రొ.ని)

సంఘాలలో త్రియేక దేవుని యొక్క వ్యక్తిగత ప్రత్యక్షత మరియు కార్యశీలతగల శక్తికి సహజంగా ఉపయోగించే క్రొ.ని. వచనము ఇది. ఇది ఒక మ్యాజికు సూత్రము కాదు కాని యేసులో కనిపించుస్తున్న దేవుని యొక్క లక్షణాలకు ఒక పునర్విమర్శగా ఉంది.

మామూలుగా ఈ వచనము యేసును ఒక ప్రభువు వలె సూచిస్తున్నది (చూ. ఫిలిప్పీ 2:11)

1. వృత్తినందు యేసులో ఒకడు ఉంచిన విశ్వాసము (చూ. రోమా. 10:9-13; అ.కా. 2:21,38; 8:12,16; 10:48; 19:5; 22:16; 1 కొరింథీ. 1:13,15; యాకోబు 2:7)
2. ఉచ్చాటన యందు (చూ. మత్తయి 7:22; మార్కు 9:38; లూకా 9:49; 10:17; అ.కా. 19:13)
3. స్వస్థపరచుట యందు (అ.కా. 3:6,16; 4:10; 9:34; యాకోబు 5:14)
4. పరిచర్య కార్యము నందు (చూ. మత్తయి 10:42; 18:5; లూకా 9:48)
5. సంఘములో క్రమశిక్షణ చర్యలు తీసుకొనునప్పుడు (చూ. మత్తయి 18:15:20)
6. అన్యులకు సువార్తను ప్రకటించునప్పుడు (చూ. లూకా 24:47; అ.కా. 9:15; 15:17; రోమా 1:5)
7. ప్రార్థన యందు (చూ. యోహాను 14:13-14; 15:7,16; 16:23; 1 కొరింథీ. 1:2)
8. క్రైస్తవత్వాన్ని ఒక విధంగా సూచించడానికి (చూ. అ.కా. 26:9; 1 కొరింథీ. 1:10; 2 తిమోతి 2:19; యాకోబు 2:7; 1 పేతురు 4:14)

ప్రకటించువారముగా, పరిచారకులుగా, సహాయకులుగా, స్వస్థపరచువారుగా, ఉచ్చాటన చేయువారుగా మొ. మనము ఏమి చేసినా, తన స్వభావములో, తన శక్తిలో, తన అధీనంలో – తన పేరులో చేస్తాము (అది., ఫిలిప్పీ. 2:9-10)!

Copyright © 2014 Bible Lessons International

**65:2 "లోబడనొల్లని ప్రజలవైపు దినమంతయు నా చేతులు చాపుచున్నాను"** ఇది దేవుని ప్రేమ యొక్క తీవ్రత మరియు ఆహ్వానమును చూపుతున్న మానవీకరణ (41:2 లోని ప్రత్యేక అంశము చూడుము) సాదృశ్యమై ఉంది (రోమా 10:21). సహజంగా ఇది ప్రార్థన చేయునప్పుడు ఒక శరీర భంగిమై ఉంది కాని ఇక్కడ ఇది ఒక ఆహ్వానానికి చాపబడింది.

▣ **"తమ ఆలోచనల ననుసరించి చెడుమార్గమున నడచుకొనుచు"** క్రింద వస్తున్న వచనాలు యూదా ప్రజలను సూచిస్తున్న విగ్రహారాధనకు సంబంధించిన అనేక అంశాలను పట్టిక చేస్తున్నాయి. ఈ చారిత్రిక కాలములో వీటిలో ప్రతి దానిని పూర్తిగా అర్థంచేసికోవడం కష్టము (చూ. 3-7 వచనాలు). కొంతమంది అవి 3వ. వచనములో చెప్పబడిన తోట ఆరాధనకు సంబంధించినవి అని అంటున్నారు, మరి కొందరు ఈ గుంపుల మధ్య కొంత వ్యత్యాసాన్ని చూపుతున్నారు. ఇందులో స్పష్టంగా అర్థమయ్యేదేమిటంటే, దేవుని ప్రజలు ఇతర దేవుళ్ళ వైపుకు తిరుగుతున్నారు. ఈ విగ్రహారాధన గుణాలలోని వీలగు లెక్కింపు ఏమిటంటే,

1. తోటలలో బలియర్పణలు
2. ఇటుకుల మీద ధూపము రగిలించడం
3. సమాధుల నడుమ కూర్చొనడం
4. రహస్య స్థలాలలో రాత్రులు గడపడం
5. పంది చర్మాన్ని తినడం
6. వారి కుండలలో అపవిత్రమైన నీచు నీళ్ళు ఉంచుకోవడం
7. పర్వతాల మీద ధూపమును రగిలించడం
8. పర్వతాల మీద నన్ను ఆలక్ష్యము చేయడం
9. సంపద కొరకు బల్లలు వేయడం, 11వ. వచనము
10. అదృష్టము కొరకు వివిధ రకాల ద్రాక్షరసమును గిన్నెలలో నింపుకోవడం

**65:3 "ప్రజలు నా యెదుటనే నన్ను కోపానికి గురిచేయువారు"** ఇది పలుమార్లు, బాహాటంగా దేవుని ఉల్లంఘించే విషయానికి ఒక హెబ్రీ బాషీయపదం. విగ్రహారాధన సర్వసాధారమైపోయింది, అది దాచిపెట్టవలసిన విషయం కాదు అనేది కూడా అంగీకరించబడింది.

▣ **"తోటలలో బల్యర్పణమును అర్పించుచు"** ఇది యెషయా 1:29 లోని చెట్లను పూజించే ప్రాచీన విషయమో లేక ఒకవేళ తోటల వాతావరణములో ప్రత్యేకించి చేసే పూజలో మనకు స్పష్టంగా తెలియదు (చూ. 66:17).

▣ **"ఇటికెల మీద ధూపము వేయుదురు"** "ఇటికెలు" అనే పదము కేవలం ఈ కింది వాటిని సూచిస్తుందని ప్రతిపాదించబడింది

1. పగులగొట్టబడిన రాళ్ళతో కట్టబడిన పీఠములు (చూ. లేవీ. 20:24-25)
2. *Ba'al* దేవత యొక్క పూజాస్థంభాలు (చూ. లేవీ. 26:1)
3. బబులోనీయుల నక్షత్ర దేవతల పూజకు సంబంధించిన కప్పు పెంకులు
4. ధూప పీఠాలు (*IVP Bible Background Commentary: OT* (ఐ వి పి బైబిలు బాగ్రౌండ్ కామెంటరీ: ఓటి):, పే. 640)

ఈ అనేక అవకాశాలగల అర్థాలు వీటిని గురించి మనకు సరిగా తెలియదనే వాస్తవాన్ని తెలియజేస్తున్నది.

**65:4 "వారు సమాధులలో కూర్చొందురు"** చూడడానికి ఇది ఒక రకమైన పూ. లేక చనిపోయినవారితో సంభాషించుట కావచ్చు, బహుశా భూతవిద్య లేక నక్షత్రాల పూజ కావచ్చు (చూ. ద్వితీ. 18:10-12).

▣ **"రాత్రివేళలలో రహస్యస్థలములలో ప్రవేశించుచు"** "రహస్యస్థలములు" (BDB 665) అని తర్జుమాచేయబడిన హెబ్రీ పదము యొక్క అసలు అర్థము "కాయుట," "కాచుట," లేక "ఉంచుట" కాని ఇక్కడ ఇది చూడడానికి ఒక రహస్యమును తెలియజేస్తున్నది.

1. రహస్యకార్యాలు, యెషయా 48:6
2. రహస్య స్థలాలు, యెషయా 65:4
3. రహస్య ఆలోచనలు, సామె. 7:10

ఇది దేనిని సూచిస్తున్నదో నిజానికి మనకు తెలియదు కాని చూడడానికి ఇది ఏదో రకంగా ఇది ఆచార సంస్కృతికి సంబంధించి ఉన్నట్లుంది.

▣ **"పందిమాంసము తినుచుందురు**

**అసహ్యపాకములు వారి పాత్రలలో ఉన్నవి"** సహజంగా ఈ రెండు కార్యాలు సరిగ్గా తెలియకపోయినా విశ్లేషకుల చేత కలపబడ్డాయి. అవి లేవీకాండమందలి ఆహారనియమాల ఉల్లంఘనలు (చూ. 11:7). చుట్టప్రక్కల ఉన్న ప్రజలు పందులను బలి అర్పించడం సాధారణ విషయం (అది., యుగారిటిక్ పాఠ్యాలు).

MT లో (*kethiv*) "సువాసన" (פרק, BDB 830) అని ఉంది కాని BDB (*Qere*) מרק, BDB 600 II, "ఒక ఘాటైన నీచునీరు," అని DSS, LXX మరియు అరామికు తర్గములతో పాటు ప్రతిపాదిస్తున్నది.

**65:5 "వారు మా దాపునకు రావద్దు ఎడముగా ఉండుము**

**నీకంటె మేము పరిశుద్ధులమని చెప్పుదురు"** మొదటి రెండు క్రియలు ఆజ్ఞలుగా ఉన్నాయి.

1. ఎడముగా ఉండుము - *Qal* ప్రార్థనార్థకము, BDB 897, KB 1132
2. మా దాపునకు రావద్దు - *Qal* అసంపూర్ణము, BDB 620, KB 670 ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది

గమనించండి, ఈ ఆజ్ఞలు విగ్రహారాధకులు చెపుతున్నారు (చూ. 2-4,7,11-12 వచనాలు), బహుశా వారు "యాజకులు" కావచ్చు. వారు ఈ కింది వాటిని గురించి పట్టింపుకలిగి ఉన్నారు

1. తమ "పరిశుద్ధత" వేరే వారికి పోకుండ (చూ. యెహె. 44:19; అది., ఏదో రకంగా వారి అధికారం లేక హోదా తగ్గిపోకుండ)
2. సమాన్య అన్య ఆరాధికులకు వ్యతిరేక భావము పోకుండా

▣

| | |
|---|---|
| **NASB, NKJV** | **"నేను మీకంటే పరిశుద్ధుడను"** |
| **NRSV** | **"నేను మీ కొరకు అతిపరిశుద్ధడను"** |
| **TEV** | **"మేము మీరు తాకడానికి వీలులేనంత పరిశుద్ధులము"** |
| **NJB** | **"నా పవిత్రత మీ దగ్గరకు రాకుండ"** |
| **JPSOA** | **"నేను మిమ్ములను ప్రతిష్ఠ చేయునట్లు"** |
| **REB** | **"నా పరిశుద్ధత మిమ్ములను అంటుకొంటుంది"** |
| **Peshitta** | **"నేను ప్రతిష్టపరచబడ్డాను"** |

UBS Text Project దీనికి ఒక విభిన్న నుడివి నిచ్చింది, "నేను మిమ్ములను ప్రతిష్ఠపరచాను", అయితే MT యొక్క నోట్స్ "నేను మీ కొరకు ప్రతిష్ఠపరచబడ్డాను" కు "B" రేటింగ్ ఇచ్చింది.

▣ **"వీరు నా నాసికారంధ్రములకు పొగవలెను**

**దినమంతయు మండుచుండు అగ్నివలెను ఉన్నారు"** ఈ భాషీయం ఇలాంటి రకమైన ధోరణి మరియు విగ్రహారాధన కార్యాలకు దేవుని యొక్క విసుకు మరియు కోపమును తెలియజేస్తున్నది.

**65:6 "నా యెదుట గ్రంథములో అది వ్రాయబడి యున్నది,**

**ప్రతికారముచేయక నేను మౌనముగా నుండను నిశ్చయముగా వారనుభవించునట్లు నేను వారికి ప్రతి కారము చేసెదను"**

"వ్రాయబడుట" అనేది దేవుని జ్ఞాపకాన్ని సూచించే ఒక ప్రాచీన సాదృశ్యమై ఉంది (చూ. కార్యాల గ్రంథము మరియు జీవ గ్రంథము, దాని. 7:10; ప్రక. 20:12-15). సత్యమేమిటంటే, ఒకనాటికి తీర్పు వస్తుంది. ప్రతి మానవుడు వినవలసిన సంగతి ఇది. యెహోవా ఏమి చేయబోతున్నాడో గమనించండి.

1. నేను మౌనముగా నుండను
2. నేను ప్రతీకారము చేస్తాను
3. నిశ్చయంగా వారనుభవించేనట్లు చేస్తాను

**ప్రత్యేక విషయము: దేవుని రెండు గ్రంధాలు** SPECIAL TOPIC: THE TWO BOOKS OF GOD

**ప్రత్యేక విషయము: దేవుని రెండు గ్రంధాలు**

A. దేవుడు తనను తాను రెండు విధాలుగా బయలుపరచుకొన్నాడు.
   1. ప్రకృతి (అది., సృష్టి, చూ. కీర్త. 19:1-6, ఇది "ప్రకృతిసిద్ధమైన బయలుపాటు" అని పిలువబడింది)
   2. దేవుని లేఖనము (చూ. కీర్త. 19:7-14, ఇది "ప్రత్యేక బయలుపాటు" అని పిలువబడింది)

   ఇందుచేతనే అంత్యమంగా సామాన్యశాస్త్రము మరియు విశ్వాసమునకు మధ్య వివాదముందని నేననుకోను, ఉన్న సత్యమంతా దేవుని సత్యమే. దయయుంచి ఆదికాండము 1-11 లోని నా వ్యాఖ్యానము ఉచితంగా www.freebiblecommentary.org ఆన్ లైన్ లో చూడుము.

B. దాని. 7:10; ప్రక. 20:12 లలో రెండు గ్రంధాలు చెప్పబడ్డాయి
   1. "కార్యాల గ్రంధము" అవి మంచివైనా, చెడ్డవైనా మానవులు చేసే ప్రతి పని నమోదై ఉన్నగ్రంధము. ఒక విధంగా ఇది దేవుని జ్ఞాపకానికి ఒక సాదృశ్యము మరియు ఆ దినము మానవులందరూ వారికి బహుమానముగా ఇవ్వబడిన జీవిత గృహనిర్వాహత్వమును గురించి వారి సృష్టికర్తకు లెక్క అప్పజెప్పవలసి ఉంది.
      a. కీర్తనలు 56:8; 139:16
      b. యెషయా 65:6
      c. మలాకీ 3:16
      d. ప్రక. 20:12-13
   2. "జీవ గ్రంథము" ఈ గ్రంథము ఎవరికైతే యెహోవా / యేసుతో గల విశ్వాసము / మారుమనస్సు / విధేయతా సంబంధాలు ఉన్నాయో వారిని జాబితా చేసింది. ఎవరైతే విమోచింపబడ్డారో, పరలోక నిబద్ధులో వారు దేవుని జ్ఞాపములో ఉన్నట్లు ఇది ఒక సాదృశ్యము.
      a. నిర్గమకాండము 32:32-33
      b. కీర్తన 69-28

c. యెషయా 4:3

d. దానియేలు 12:1

e. ఫిలిప్పీయులు 4:3

f. హెబ్రీయులకు 12:23

g. ప్రకటన 3:5; 13:8; 17:8; 20:12,15; 21:27

h. ఇంకా 1 Enoch 47:3; 81:1-2; 103:2; 108:3 లో కూడా ప్రస్తావించబడింది

ఈ గ్రంధాలు తన వాక్యము యెడల దేవుని విశ్వాస్యతను తెలియజేస్తున్నది. ఎవరైతే తిరగబడి, నిరాకరిస్తారో, వారని గుర్తించుకొంటారు; ఎవరైతే మారుమనస్సు పొంది, విశ్వసించి, విధేయించి, పరిచర్య చేసి, ఓర్పు కలిగి ఉంటారో, ఆయన మరచిపోతాడు (చూ. కీర్త. 103:11-13; యెషయా. 1:18; 38:17; 43:25; 44:22; మీకా 7:19). ఇక్కడ దేవుని యొక్క మారని, కనికరముగల, లక్షణము, వాగ్ధానాలు, అనుగ్రహాలలోని గొప్ప అభయము మరియు నమ్మకాలు ఉన్నాయి. దేవుడు విశ్వసనీయుడు! ఆయన తనను గురించి తాను బయలుపరచుకొన్నవి నమ్మతగినవి!

Copyright © 2014 Bible Lessons International

▣ **"నిశ్చయముగా వారనుభవించునట్లు"** "రొమ్ము" అనే సాదృశ్యమును అర్ధము "వారి సొంత పాపములకు ప్రతీకారము పంపుతాను" (చూ. యోబు 34:11; కీర్త. 28:4; 62:12; సామె. 24:12; విలా. 12:14; యిర్మీయా. 17:10; 32:19; మత్తయి 16:27; 25:31-46; రోమా 2:6; 14:12; 1 కొరింథీ. 3:8; 2 కొరింథీ. 5:10; గలతీ. 6:7-10; 2 తిమోతి 4:14; 1 పేతురు 1:17; ప్రక. 2:23; 20:12; 22:12).

**65:7 "నిశ్చయముగా మీ దోషములనుబట్టియు మీ పితరుల దోషములనుబట్టియు"** ఇది సామూహిక పాపము మరియు వ్యక్తిగత ఇష్టాపూర్వకమైన పాపములు మిశ్రమము. మనము కేవలం గత సామూహికంగానే మరియు ప్రస్తుత సామూకంగానే కాకుండా ప్రస్తుతము వ్యకతిగతంగా చేస్తున్న పాపములకు కూడా ప్రభావితమవుతున్నాము. నిర్గ. 20:5; ద్వితీ. 5:9 వచనాల నుండి మన తల్లిదండ్రుల పాపములను నాలుగైదు తరముల వరకు అనుభవిస్తామని తెలుసుకొన్నాము. అలాగే మనము యెహెజ్కేలు 18 నుండి దానికి విరోధంగా మనం చేసిన పాపములకు మాత్రమే మనము బాధ్యవహించవలసి ఉంటుందని కూడా తెలుసుకొన్నాము.

▣ **"పర్వతములమీద ఈ జనులు ధూపమువేసిన దానినిబట్టియు**
**కొండలమీద నన్ను దూషించినదానినిబట్టియు"** ఇది, హోషియా ప్రవక్త ప్రకారం సంతాన సాఫల్య దేవతయైన *Ba'al* యొక్క ఆరాధనకు సంబంధించన అంశముగా ఉంది (చూ. హోషియా 4:13-14).

▣

| | |
|---|---|
| **NASB, NKJV** | **"వారి మునుపటి పని"** |
| **NRSV** | **"పూర్తి ఫలితము"** |
| **TEV** | **"వారి పూర్వపు కార్యాలు"** |
| **NJB, JPSOA** | **"పూర్తిగా"** |

NASB MT పాఠ్యమును అనుసరిస్తున్నది. NRSV, NJB, మరియు JPSOA "పూర్తిగా" (Lev. 6:5) or "మొదటి" (Jer. 16:18 అని అర్ధానిచ్చే ראשׁנה (BDB 1168) దానికి ראשׁנה (BDB 911) సవరణను ప్రతిపాదిస్తున్నది, దీని అర్ధము "పూర్వపు" అని.

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 65:8-12**

8యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు
ద్రాక్షగెలలో క్రొత్తరసము కనబడునప్పుడు
జనులుఇది దీవెనకరమైనది దాని కొట్టివేయకుము అని చెప్పుదురు గదా?
నా సేవకులనందరిని నేను నశింపజేయకుండునట్లు
వారినిబట్టి నేనాలాగే చేసెదను.
9యాకోబునుండి సంతానమును
యూదానుండి నా పర్వతములను స్వాధీనపరచుకొనువారిని పుట్టించెదను
నేను ఏర్పరచుకొనినవారు దాని స్వతంత్రించు కొందురు
నా సేవకులు అక్కడ నివసించెదరు.
10నన్ను గూర్చి విచారణచేసిన నా ప్రజలనిమిత్తము
షారోను గొఱ్ఱల మేతభూమియగును
ఆకోరు లోయ పశువులు పరుండు స్థలముగా ఉండును.
11యెహోవాను విసర్జించి నా పరిశుద్ధపర్వతమును
మరచి గాదునకు బల్లను సిద్ధపరచువారలారా,
అదృష్టదేవికి పానీయార్పణము నర్పించువారలారా,
నేను పిలువగా మీరు ఉత్తరమియ్యలేదు
12నేను మాటలాడగా మీరు ఆలకింపక నా
దృష్టికి చెడ్డదైనదాని చేసితిరి నాకిష్టము కానిదాని కోరితిరి
నేను ఖడ్గమును మీకు అదృష్టముగా నియమించుదును
మీరందరు వధకు లోనగుదురు.

**65:8 "ద్రాక్షగెలలో క్రొత్తరసము కనబడునప్పుడు"** ఈ సాదృశ్యము ఒక చెడు ద్రాక్షలున్న ద్రాక్షగుత్తిలో సయితము కొన్ని మంచి ద్రాక్షలు ఉంటాయని తెలుపుతున్నది. ఇది 8వ. వచనము నుండి 10వ. వచనము వరకు కొనసాగతున్న తర్కాణకు ప్రారంభమై ఉంది. ఇది శేషించిన యూదులు (46:3 లోని ప్రత్యేక అంశము చూడుము) యెహోవాకు విశ్వాసులుగా ఉంటారు అని తెలుపుతున్నది. అయితే 11-13 వచనాలు యూదా ప్రజలు ఎవరైతే నిరంతరము దేవునిని తృణీకరిస్తారో వారి యొక్క పూర్తి తిరస్కరణ మరియు తీర్పును చూపుతున్నాయి. ఇది బాధకరమైన దానికి ప్రారంభము కాని దేవుని ఇంటివారికి ప్రారంభము కాబోతున్న తీర్పు యొక్క వాస్తవము. మనది దేవుని ఆనందించని ఒక మత నిర్మాణమై ఉంది. దేవుని హృదయాలను చూస్తాడు (చూ. యెషయా 29:13).

"క్రొత్త ద్రాక్షరసము" కొరకు కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: మద్యము, మద్యపానము పట్ల బైబిలు వైఖరి** SPECIAL TOPIC: BIBLICAL ATTITUDES TOWARD ALCOHOL AND ALCOHOL ABUSE

**ప్రత్యేక అంశము: మద్యము, మద్యపానము పట్ల బైబిలు వైఖిరి**

I. బైబిలు పదాలు

A. పాత నిబంధన

1. *Yayin* – ఇది ద్రాక్షారసమునకు (BDB 406, KB 409), 141 సార్లు వాడబడిన ఒక సామాన్య పదము. ఇది హీబ్రూ మూలమునుండి రాలేదు గనుక దీని శబ్ద లక్షణము ఏంటో ఖచ్చితముగా చెప్పలేము. దీని అర్థము పులియబెట్టిన పళ్ళ రసమని, మామూలుగా ద్రాక్షాపళ్ళ రసము. ఇదే రకమైన వాక్యభాగాలు ఆ.కా. 9:21; నిర్గ. 29:40; సంఖ్యా. 15:5,10 లలో కూడా ఉన్నాయి.
2. *Tirosh* – ఇది "క్రొత్త ద్రాక్షారసము" (BDB 440, KB 1727). తూర్పు ప్రాంతాల సమీపములో వాతావరణ కారణాన రసాన్ని తీసిన ఆరు గంటలకే పులియబెట్టడము ప్రారంభిస్తారు. పులియబెట్టే క్రమము లోనే ఈ పదము వైన్ ను సూచిస్తుంది. కొన్ని ఇలాంటి వాక్యభాగాలు ద్వితీ. 12:17; 18:4; యెషయా 62:8-9; హోషియా 4:11 లలో చూడవచ్చు.
3. *Asis* – ఇది స్పష్టమైన మత్తు పానీయము ("తియ్యటి వైన్", BDB 779, KB 860,, ఉదా. యావేలు 1:5; యెషయా 49:26).
4. *Sekar* – ఇది "ఘాటైన మత్తుపానీయము" (BDB 1016, KB 1500). "తాగుడు" లేక "తాగుబోతు" లో హీబ్రూ మూలార్థము వాడబడింది. మరంత ఎక్కువ మత్తుగా ఉండడానికి దీనిని మరేదో కలపబడింది. *yayin* లాంటిదే ఇది (చూ. సామె. 20:1; 31:6; యెషయా 28:7).

B. క్రొత్తనిబంధన

1. *Oinos* – *yayin* కు గ్రీకు సమాంతర పదము ఇది
2. *Neos oinos* (క్రొత్త ద్రాక్షరసము) – *tirosh* కు గ్రీకు సమాంతర పదము ఇది (చూ. మార్కు 2:22).
3. *Gleuchos vinos* (తియ్యటి ద్రాక్షరసము, *asis*) – పులియబెట్టేటప్పుడు తొలి దశలు (చూ. అ.కా. 2:13).

II. బైబిలుసంబంధిత ప్రయోగాలు

A. పాతనిబంధన

1. ద్రాక్షారసము దేవుడిచ్చిన కానుక (ఆ.కా. 27:28; కీర్త. 104: 14-15; విలా. 9:7; హోషియా 2:8-9; యావేలు 2:19,24; ఆమోసు 9:13; జకర్యా 10:7).
2. ఇది బలియర్పణలో ఒక భాగము (నిర్గ. 29:40; లేవీ. 23:13; సంఖ్యా. 15:7,10; 28:14; ద్వితీ. 14:26; న్యాయ. 9:13).
3. మందుగా వాడబడిన ద్రాక్షారసము (2 సమూ. 16:2; సామె. 31:6-7).
4. ద్రాక్షారసము నిజమైన సమస్య కాగలదు (నోవాహు – ఆ.కా. 9:21; లోతు – ఆ.కా. 19:33,35; సమ్సోను – న్యాయ. 16; నాబాలు – 1 సమూ. 25:36; ఊరియా – 2 సమూ. 11:13; అమ్మోను – 2 సమూ. 13:28; ఏలా – 1 రాజులు 16:9; బెన్హదదు – 1 రాజులు 20:12; పరిపాలకులు – ఆమోసు 6:6; మరియు స్త్రీలు – ఆమోసు 4).
5. ద్రాక్షారసము వెక్కిరింతల పాలుచేయును (సామె. 20:1; 23:29-35; 31:4-5; యెషయా 5:11,22; 19:14; 28:7-8; హోషియా 4:11).

6. కొన్ని రకాల ద్రాక్షారసము నిషేధించబడినది (విధిని నిర్వహిస్తున్న యాజకులకు, లేవీ. 10:9; యెహెజ్కేలు 44:21; నజరేయులకు, సంఖ్యా. 6; పరిపాలకులకు,  సామె. 31:4-5; యెషయా 56:11-12; హోషియా 7:5).
7. పరలోకములో ద్రాక్షరసము వాడబడుతుంది (ఆమోసు 9:13; యోవేలు 3:18; జకర్యా 9:17).

B. బైబిలాంతరము

1. పరిమితమైన ద్రాక్షరసము చాలా సహాయకారి (విలాపవాక్యాలు. 31:27-30).
2. "మందులన్నిటి కంటే ద్రాక్షరసము ఉన్నతమైనది, ద్రాక్షరసము లేనప్పుడు మందుల అవసరత ఉంటుంది" (BB 58b) అని రబ్బీలు అంటారు.

C. క్రొత్తనిబంధన

1. యేసు చాలా నీళ్ళను ద్రాక్షారసముగా మార్చాడు (యోహాను 2:1-11)
2. యేసు ద్రాక్షరసాన్ని త్రాగాడు (మత్తయి 11:18-19; లూకా 7:33-34; 22:17 సగం).
3. పెంతుకోస్తు దినమున పేతురు "క్రొత్త ద్రాక్షరసము"  త్రాగి మత్తుడైయ్యాడని నిందించబడ్డాడు (అ.కా. 2:13).
4. ద్రాక్షారసము మందుగా వాడబడినది (మార్కు 15:23; లూకా 10:34; 1 తిమోతి 5:23).
5. నాయకులు దుర్వినియోగము చేయకూడదు.  దీని అర్థము పూర్తిగా మద్యము ఆపేయాలని కాదు (1 తిమోతి 3:3,8; తీతు 1:7; 2:3; 1 పేతురు 4:3).
6. పరలోకములో ద్రాక్షరసము వాడబడుతుంది (మత్తయి 22:1 సగం; ప్రకటన 19:9).
7. మద్యపానము శోచనీయము (మత్తయి 24:49; లూకా 12:45; 21:34; 1 కొరింథీ. 5:11-13; 6:10; గలతీ. 5:21; 1 పేతురు 4:3; రోమా 13:13-14).

III. ఆధ్యాత్మిక సిద్ధాంతాల అంతర్దృష్టి

A. న్యాయశాస్త్రముతోని ఉద్రిక్తత

1. ద్రాక్షారసము దేవుడిచ్చిన కానుక
2. త్రాగుబోతుతనము ఒక పెద్ద సమస్య
3. కొన్ని ఆచారాలలో ఉన్న విశ్వాసులు సువార్త నిమిత్తము వారి స్వేచ్ఛను పరిమితము చేసికోవసి వస్తుంది (మత్తయి 15:1-20; మార్కు 7:1-23; 1 కొరింథీయులకు 8-10; రోమా 14).

B. ఇవ్వబడిన హద్దులను మీరాలనుకొనే నైజము

1. మంచి వాటికన్నిటికి దేవుడే ఆధారము
   a. ఆహారము - మార్కు 7:19; లూకా 11:44; 1 కొరింథీ. 10:25-26
   b. అన్ని పవిత్రమైనవి - రోమా. 14:14,20; 1 తిమోతి 4:4
   c. అన్ని న్యాయమైనవి – 1 కొరింథీ. 6:12; 10:23
   d. అన్ని స్వచ్ఛమైనవి – తీతు 1:15
2. దేవుడిచ్చిన పరిమితులను దాటి పడిపోయిన లోకము దేవుని బహుమానాలన్ని దుర్వినియోగపరచింది.

C. అక్రమము మనలో ఉంది, వస్తువులలో కాదు.  భౌతిక సృష్టిలో దుష్టత్వము లేదు (చూ. పైనున్న B. 1 చూడుము).

IV. మొదటి శతాబ్దములోని యూదుల ఆచారాలు, పులియబెట్టు విధానాలు

A. దాదాపు ద్రాక్షపళ్ళు వత్తిన 6 గంటల వెంటనే పులియబెట్టడము ప్రారంభమవుతుంది.

B. పైభాగాన కొంత నురుగు వస్తే (పులిసినట్లు గుర్తు) ద్రాక్షరాసము పదవ వంతు (Ma aseroth 1:7) తయారైనట్లు యూదా ఆచారము చెప్పుతుంది. దీనిని "క్రొత్త ద్రాక్షారసము" లేక "తియ్యటి ద్రాక్షారసము" అని పిలుస్తారు.

C. ఒక వారము తరువాత పులిసే ప్రాధమిక దశ పూర్తి అవుతుంది.

D. పులిసే రెండవ పూర్తవడానికి 40 రోజులు అవుతుంది. ఈ స్థాయిలో దీనిని "పాత ద్రాక్షారసము"గా పరిగణిస్తారు. ధీనిని బలిపీఠము దగ్గర ఇవ్వవచ్చు (Edhuyyoth 6:1).

E. మడ్డితోనే నిలువ ఉంచిన ద్రాక్షారసము (పాత ద్రాక్షారసము) మంచిదని అనుకొంటారు, కాని దీనిని ఉపయోగించక ముందు బాగా వడగట్టాలి.

F. మంచి ద్రాక్షారసముగా పరిగణించడానికి సహజముగా ఒక సంవత్సరము పులియబెట్టాలి. మూడు సంవత్సరాల తరువాత దీనిని ఎంతకాలమైనా సురక్షితంగా నిలువ ఉంచవచ్చు. దీనిని "పాతద్రాక్షరసము" అని పిలిచేవారు మరియు దీనిని నీటిలో కలుపుకొని ఉపయోగించుకోవాలి.

G. ఒక 100 సంవత్సారాల నుండే సూక్ష్మక్రియనాశన క్రియ వాతావరణము మరియు రసాయినిక సంకలితముల ద్వారా పులియనీయకుండా చేయగలిగారు. పురాతన ప్రపంచములో సహజముగా పులవడాన్ని ఆపలేని పరిస్థితి ఉండేది.

V. ముగింపు వ్యాఖ్యలు

A. యేసును, మొదటి శతాబ్ద యూదతత్వము/క్రైస్తవ ఆచారాలను తక్కువ చేయనీయకుండా నీ అనుభవాన్ని, మత సిద్ధాంతాలను, బైబిలు విశ్లేషణలను జాగ్రత్త చేసికో. అవి పూర్తి అవరోధాలు కావు అన్నది స్పష్టము.

B. సాంఘికంగా మద్యపానము సేవించుటను నేను సమర్థించుట లేదు. అయితే చాలా మంది ఈ విషయములో బైబిలు చెప్పినదాన్ని ఎక్కువచేసి చెప్పారు. ఇప్పుడైతే ఆచార/మత శాఖల పక్షపాతముగా ఉన్నత నీతి ఉంటుందని ఆరోపిస్తున్నారు.

C. నావరకైతే, రోమా 14, 1 కొరింథీ. 8-10 తోటి విశ్వాసుల మీద ఉన్న ప్రేమ, మర్యాదల ఆధారితముగా మన ఆచారలలో సువార్త వ్యాపించాలనే అంతదృష్టిని, మార్గదర్శకత్వాన్ని ఇచ్చాయి. అంతేగాని వ్యక్తిగత స్వేచ్ఛ లేక నిర్ణయముతో కూడిన విమర్శలతో కాదు. ఒకవేళ బైబిలు ఒకటే విశ్వాసానికి, ఆచరణకు ఆధారమైతే, బహుశా మనమందరము ఈ విషయమై తిరిగి ఆలోచించవలసి ఉంది.

D. ఒకవేళ దేవుని చిత్తమైనట్లు పూర్తిగా దీనిని విడిచిపెట్టితే, మనము యేసును గురించి ఏమి భావిస్తున్నాము అలాగే ఆధునిక ఆచారాలతో క్రమముగా ద్రాక్షారసాన్ని సేవించే వారి విషయము ఏమని భావిస్తున్నాము (ఉదా: ఐగుప్తు, ఇశ్రాయేలు, అర్జెంటైనా).

Copyright © 2014 Bible Lessons International

**65:10-11 "నన్నుగూర్చి విచారణచేసిన నా ప్రజలనిమిత్తము.**

**యెహోవాను విసర్జించి"** ఇది పా.ని. లోని ఒక క్రొత్త విషయాన్ని తెలియజేస్తున్నది. దేవుడు ఎప్పుడుగాని జనులతో ఒక సామూహిక కోణంతో వ్యవహరిస్తాడు. ఆశీర్వదించబడితే జాతి మొత్తం ఆశీర్వదించబడుతుంది, శపింపబడితే జాతి మొత్తం శపింపబడుతుంది (అది., లేవీకాండము 26; ద్వితీయోపదేశకాండము 28-29). ఇప్పుడు మనం యెహె. 18-32; 30:10-20; మరియు యిర్మీయా 31:29-

30 లోని వ్యక్తిగతపరమైన గురికి వస్తున్నాము, ఇక్కడ దేవుని ప్రజలలోనే విశ్వసించిన వారు మరియు విశ్వసింపని వారి మధ్య వ్యత్యాసము ఉంది (చూ. ద్వితీ. 29-24-29). తరువాత వస్తున్న 66వ. అధ్యాయంలో మానవాళి అందరిలో యెహోవాను తృణీకరించువారు మరియు అంగీకరించువారి మధ్యలో వ్యత్యాసాన్ని చూడగలం.

**65:11 "యెహోవాను విసర్జించువారు"** క్రియ (*Qal* అసమాపక క్రియ, BDB 736 I, KB 806) కు అర్థము "విడిచిపెట్టుటకు" లేక "వదిలిపెట్టుటకు". ఇది మామూలుగా దేవునిని విడిచిపెట్టుట అనే దాని కొరకు ఉపయోగించబడుతుంది (చూ. ద్వితీ. 28:20; 31:16; న్యాయా. 10:10; యిర్మీయా 1:16; యోనా 2:9). వారు విగ్రహాల వైపుకు తిరిగి యెహోవాను విడిచిపెట్టారు (చూ. 2 రాజులు 9:22; 2 దిన. 36:13-21). దేవుడు వారిని విడిచెపెట్టుతాడు (చూ. 31:17; యెషయా. 41:17; 49:14; 54:7).

▣ **"గాదునకు బల్లను సిద్ధపరచువారలారా,**
**అదృష్టదేవికి పానీయార్పణము నర్పించువారలారా"** "అదృష్టము" (BDB 151 II, KB 176 II) అనే పదము మరియు హెబ్రీ పదము "భాగ్యము" (BDB 584, KB 602) అనేది అన్యదేవతలకు ఇవ్వబడిన పేర్లు (చూ. యెహో. 11:17), బహుశా ఇది గ్రహసంబంధిత ఆరాధనకు సంబంధించినది కావచ్చు (చూ. యిర్మీయా 7:18; 44:17), ఇది "పరలోకపు రాణి" యొక్క ఆరాధన కావచ్చు. ఈ పదాలు ఖచ్చితంగా ఏదో ఒకరకమైన విగ్రహారాధనను సూచిస్తున్నాయి!

**65:12**

| | |
|---|---|
| **NASB** | **"నేను ఖడ్గము కొరకు మిమ్మును అదృష్టముగా ఉంచుదును"** |
| **NKJV** | **"నేను మిమ్ములను ఖడ్గమునకు లెక్క అప్పజెప్పుదును"** |
| **NRSV, NJB** | **"నేను ఖడ్గమును మీకు అదృష్టముగా ఉంచుదును"** |

క్రియ (*Qal* సంపూర్ణము, BDB 584, KB 599) మీద ఉన్న పదవిన్యాసమును గమనించండి, ఇది 11వ. వచనములో అబద్ధ దేవునికి ఒక పేరుగా ఉపయోగింపబడింది, "భాగ్యము" (BDB 584).

▣ **"నేను మాటలాడగా మీరు ఆలకింపక"** ఇది 1-7 వచనాల సారాంశము. దేవుడు వారిని నిరంతరము ప్రేమిస్తున్నాడు, పిలుస్తున్నాడు కాని వారు ఆయన పిలుపును నిరాకరించి, త్రోసిపుచ్చుతున్నాడు (చూ. 41:28; 50:2; 66:4; హోషేయా 11:2).

12వ. వచనము యొక్క చివరి వరుస 66:4 లో మళ్ళీ చెప్పబడింది.

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 65:13-16**

**[13]కావున ప్రభువగు యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడు**
**ఆలకించుడి నా సేవకులు భోజనముచేయుదురు గాని**
**మీరు ఆకలిగొనెదరు నా సేవకులు పానము చేసెదరు గాని మీరు దప్పిగొనె దరు.**
**నా సేవకులు సంతోషించెదరు గాని మీరు సిగ్గుపడెదరు**
**[14]నా సేవకులు హృదయానందముచేత కేకలు వేసెదరుగాని**
**మీరు చింతాక్రాంతులై యేడ్చెదరు**
**మనోదుఃఖముచేత ప్రలాపించెదరు.**

**[15]నేనేర్పరచుకొనినవారికి మీ పేరు శాపవచనముగా చేసిపోయెదరు**
**ప్రభువగు యెహోవా నిన్ను హతముచేయును**
**ఆయన తన సేవకులకు వేరొక పేరు పెట్టును.**
**[16]దేశములో తనకు ఆశీర్వాదము కలుగవలెనని**
**కోరు వాడు నమ్మదగిన దేవుడు**
**తన్నాశీర్వదింపవలెనని  కోరుకొనును**
**దేశములో ప్రమాణము చేయువాడు**
**నమ్మదగిన దేవుని  తోడని ప్రమాణము చేయును**
**పూర్వము కలిగిన బాధలు నా దృష్టికి మరువబడును**
**అవి నా దృష్టికి మరుగవును.**

**65:13-16** ఇది అబ్రహాము యొక్క రెండు రాకాల వంశములు – విశ్వసించేవారు మరియు విశ్వసింపనివారు, మధ్యన ఉన్న వ్యత్యాసాన్ని ఉద్ఘాటిస్తున్నది.  క్రొ.ని. లో ఇది మానవులందరికి అన్యవర్తించబడింది (చూ. రోమా 2:28-29).

**65:14** ఈ కింది వాటి మధ్యనున్న వ్యత్యాసమును గమనించండి

1. విశ్వసించినవారు – హృదయానందము చేత కేకలు వేయుట
2. విశ్వసించని వారు - చింతాక్రాంతులై యేడ్చుట, మనోదుఃఖముచేత ప్రలాపించుట

చూడడానికి "భక్తిపరులు" గా ఉన్నా మనుష్యుల మధ్యలో విభజనలు ఉన్నాయి (చూ. మత్తయి 7:13-14,15-23,24-27; లూకా 13:22-30)!

**65:15 "నేనేర్పరచుకొనినవారికి మీ పేరు శాపవచనముగా చేసిపోయెదరు"** ఇది "నామము" (BDB 1027 అనే పదము మీద ఉన్న మరొక పదవిన్యాసము.  ఇక్కడ ఇది అవిశ్వాసుల యొక్క పేరు శపించబడుతుండగా, విశ్వాసులకు ఒక క్రొత్త నామము వస్తున్నట్లు చెప్పబడింది. వెంటనే వస్తున్న వాక్యములో వారు ఏ పేరు పెట్టి పిలువబడుతారో మనకు తెలియదు.  16వ. వచనములో వారు దేవునికి ఇచ్చిన నామము – "ఆమెన్ అను దేవుడు," "సత్యమైన దేవుడు," లేక "విశ్వసనీయమైన దేవుడు" (చూ. ప్రక. 3:14).  విశ్వాసులకు ఇవ్వబడే క్రొత్త పేరు బహుశా దీనికి సంబంధించి ఉండచ్చు.

ఆదికాండములో అబ్రహాముకు యెహోవా ఇచ్చిన వాగ్ధానములో ఒక వ్యక్తిగా అబ్రహాము ఎలా తన "పేరు" ను ఉపయోగించుకొంటాడో అనే విషయమైన హెచ్చిరిక మరియు ఒక ఆశీర్వాదాలను కలిగి ఉండి (చూ. ఆది. 12:2; 18:18; 22:18).

**65:16 "పూర్వము కలిగిన బాధలు నా దృష్టికి మరువబడును**
**అవి నా దృష్టికి మరుగవును"** బైబిలులో "ఎప్పుడైతే దేవుడు జ్ఞాపకము ఉంచుకొనడో" అనే పదము పూర్తి క్షమాపణకు సాదృశ్యముగా ఉంది. తన దృష్టికి పాపములు దాచిపెట్టబడినవి అని కొనసాగుతున్న సాదృశ్యాలను గమనించండి.  పా.ని. ఇది పలుమార్లు వస్తున్న సారాంశము.  దేవుడు క్షమిస్తాడు, దేవుడు మరిచిపోతాడు (చూ. కీర్త. 103:11-13; యెషయా 1:18; 38:17; 43:25; 44:22; మరియు మీకా 7:19)!

▣

**NRSB, NKJV,**

**NJB** **"సత్యదేవుడు"**

**NRSV** **"విశ్వసనీయమైన దేవుడు"**

**TEV** **"నమ్మదగిన దేవుడు"**

**LXX, JPSOA** **"సత్యమైన దేవుడు"**

**REB** **"ఎవరి పేరైతే ఆమెన్ అని ఉందో ఆ దేవుడు"**

<u>**దైవానికి "దేవుడు,"**</u> אלה (BDB 43) అనే బిరుదు తరచూ ప్రాచీన పద్యాలలో ఉపయోగింపబడింది (చూ. ద్వితీ. 32:15,17; యోబు 3:4; కీర్త. 18:32; 50:22; 114:7; 139:19; సామె. 30:5; యెషయా 44:8; హబ. 3:3).

బిరుదులోని రెండవ భాగం "ఆమెన్." కింది ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

## <u>**ప్రత్యేక విషయము: ఆమెన్**</u> <u>SPECIAL TOPIC: AMEN</u>

**ప్రత్యేక విషయము: ఆమెన్**

I. పాతనిబంధన

A. ఈ "ఆమేన్" అనే పదము క్రింది అర్థాలనిచ్చే హెబ్రీ పదము

1. "సత్యము" (*emeth*, BDB 49)
2. **"సత్యమైనది" (*emun, emunah***, BDB 53)
3. **"విశ్వాసము" లేక "విశ్వాసమైనది"**
4. **"నమ్మకము" (*dmn,*** BDB 52**)**

B. దీని శబ్దలక్షణం ఒక వ్యక్తికి అలవాటుగా ఉన్న శారీర బంగిమ అనే మాట నుండి వచ్చింది. దీనికి వ్యతిరేక పదం ఒకరు నిలకడగా ఉండక పోవడం, జారి పోవడం(చూ. కీర్తనలు 35:6; 40:2; 73:18; యిర్మీయా 23:12) లేక త్రొటుపాటు (చూ. కీర్తనలు 73:2). ఈ వాడుక ఉపయోగం నుంచే విశ్వాసం, నమ్మకానికి యోగ్యమైన, విధేయత మరియు అధారపడతగ్గ (హబకక్కు 2:4) లాంటి విస్తరింపు ఉపమానార్థాలు వచ్చాయి.

C. ప్రత్యేక ఉపయోగాలు (ప్రత్యేక అంశము: పా.ని. లోని విశ్వాసము, నమ్మకము, ఆధారపడడం మరియు విశ్వసనీయత చూడుము)

1. స్థంభము**, 2**రాజులు **18:16 (1** తిమోతి **3:15)**
2. అభయము**,** నిర్గ. **17:12**
3. నిబ్బరము**,** నిర్గ. **17:12**
4. స్థిరత్వము**,** యెషయా **33:6**
5. సత్యము**, 1** రాజులు **10:6; 17:24; 22:16;** సామెతలు **12:22**
6. దండము**, 2** దిన. **20:20;** యెషయా **7:9**
7. ఆధారపడతగ్గ (తోరా)**,** కీర్త. **119:43,142,151,160**

D. పా.ని. నలో క్రియగల విశ్వాసానికి రెండు హీబ్రూ పదాలు ఇవ్వబడ్డాయి.

1. *bathach* (BDB 105), నమ్మకము

2. ***yra*** (BDB 431)**,** భయము**,** గౌరవము**,** ఆరాధన (చూ. ఆ.కా. **22:12)**

E. ఈ నమ్మకము లేక నమ్మయోగ్యమైన ధోరణి నుంచే ఆరాధన క్రమ పద్ధతులలో ఒక వాఖ్యను మరొక వాఖ్య సత్యమైన లేక నమ్మశక్యంగా నొక్కి పలకడం వాడుకలోనికి వచ్చినది (చూ. సంఖ్యా. 5:22; ద్వితీ. 27:15-26; 1 రాజులు 1:36; 1 దిన. 16:36; నెహె. 5:13; 8:6; కీర్త. 41:13; 72:19; 89:52; 106:48; యిర్మియా 11:5; 28-6).

F. ఈ పదానికి ఆధ్యాత్మిక కీలకము మానవజాతి విశ్వాసము కాదు కాని**,** యెహోవాదే (చూ. నిర్గ. 34: 6**;** ద్వితీ. 32:4**;** కీర్త. 108:4**;** 115:1**;**117:2**;** 138:2). పతనమయిన మానవునికి ఉన్న ఒకే ఒక నిరీక్షణ యెహోవా యొక్క కృపావిశ్వాస సద్భక్తి గల ఒడంబడిక మరియు ఆయన వాగ్దానాలు. ఎవరైతే యెహోవాని ఎరిగారో వారు ఆయన లాగా ఉంటారు (చూ. హబకక్కూ 2:4) దేవుడు తన స్వరూపాన్ని (చూ. ఆది. 1:26-27) మానవునిలో మళ్ళీ నిర్మించుకొనే చరిత్ర లేక నమోదే బైబిలు గ్రంధము. రక్షణ దేవునితో మానవుడు సహవాసము చేయుటకుగల సామర్ధ్యాన్ని పునర్నిస్తుంది. ఇందుకొరకే మనము సృజింప బడ్డాము.

II. క్రొత్త నిబంధన

A. క్రొత్త నిబంధనలో **"**ఆమేన్**"** అనే పదం ఒక విషయం చెప్పి ముగించిన తరువాత ముగింపుగా ఆ వాఖ్యాలము యొక్క నమ్మయోగ్యతను నొక్కి చెప్పడానికి గుర్తుగా ఇలా చెప్పడం సహజము (చూ. 1 కొరింథీ. **14:16;** ప్రకటన **1:7; 5:14; 7:12).**

B. క్రొత్త నిబంధనలోని ప్రార్ధన ముగింపులో ఈ పదం వాడడం మామూలే (చూ. రోమా **1:25; 9:5; 11:36; 16:27;** గలతీ. **1:5; 6:18;** ఎఫెసీ. **3:21;** ఫిలిప్పీ. **4:20; 2**థెస్స. **3:18;** 1 తిమోతి **1:17; 6:16;** 2 తిమోతి **4:18).**

C. చెప్పబడిన విషయం యొక్క ప్రాముఖ్యతను తెలియచెప్పడానికి యేసు ఒక్కడే (యోహానులో రెటింపుగా 25 సార్లు, అది., యోహాను 1:51; 3:3,5,11 మొ.) ఈ పదం వాడాడు (చూ. లూకా **4:24; 12:37; 18:17,29; 21:32; 23:43).**

D. ప్రకటన 3:14లో ఇది యేసు పేరుగా వాడబడినది (అలాగే 2 కొరింథీ. 1:20 కూడా గమనింపుము, యెషయా 65:16లో బహుశా యెహోవా పేరు)**.**

E. నమ్మకము, విశ్వాసము, విశ్వసనీయత, ఆధారపడడం అనే అంశాలు గ్రీకులో ***pistos*** లేక ***pistis*** విశ్వాసానికి లేక నమ్మకానికి వాడబడినది ఇంగ్లీషులో **"**నమ్మకము**", "**విశ్వాసము**"** "విశ్వసనీయత" లేక "ఆధారపడడం"గా తర్జుమా చేయబడింది (ప్రత్యేక అంశము: విశ్వాసము, నమ్మకము లేక ఆధారపడడం చూడము)

Copyright © 2014 Bible Lessons International

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 65:17-25**

**17ఇదిగో నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని సృజించుచున్నాను**

**మునుపటివి మరువబడును జ్ఞాపకమునకురావు.**

**18నేను సృజించుచున్నదానిగూర్చి మీరు ఎల్లప్పుడు హర్షించి ఆనందించుడి**

**నిశ్చయముగా నేను యెరూషలేమును ఆనందకరమైన స్థలముగాను**

**ఆమె ప్రజలను హర్షించువారినిగాను సృజించు చున్నాను.**

**19నేను యెరూషలేమునుగూర్చి ఆనందించెదను**

**నా జనులనుగూర్చి హర్షించెదను**

**రోదనధ్వనియు విలాపధ్వనియు దానిలో ఇకను విన బడవు.**

**[20]అక్కడ ఇకను కొద్దిదినములే బ్రదుకు శిశువులుండరు**

**కాలమునిండని ముసలివారుండరు**

**బాలురు నూరు సంవత్సరముల వయస్సుగలవారై చని పోవుదురు**

**పాపాత్ముడై శాపగ్రస్తుడగువాడు సహితము నూరు సంవత్సరములు బ్రదుకును**

**[21]జనులు ఇండ్లు కట్టుకొని వాటిలో కాపురముందురు**

**ద్రాక్షతోటలు నాటించుకొని వాటి ఫలముల ననుభ వింతురు.**

**[22]వారు కట్టుకొన్న యిండ్లలో వేరొకరు కాపురముండరు**

**వారు నాటుకొన్నవాటిని వేరొకరు అనుభవింపరు**

**నా జనుల ఆయుష్యము వృక్షాయుష్యమంత యగును**

**నేను ఏర్పరచుకొనినవారు తాము చేసికొనినదాని ఫలమును పూర్తిగా అనుభ వింతురు**

**[23]వారు వ్యర్థముగా ప్రయాసపడరు**

**ఆకస్మికముగా కలుగు అపాయము నొందుటకై పిల్లలను కనరు**

**వారు యెహోవాచేత ఆశీర్వదింపబడినవారగుదురు**

**వారి సంతానపువారు వారియొద్దనే యుందురు.**

**[24]వారికీలాగున జరుగును వారు వేడుకొనక మునుపు నేను ఉత్తరమిచ్చెదను వారు మనవి చేయుచుండగా నేను ఆలంకిచెదను. [25]తోడేళ్లును గొఱ్ఱపిల్లలును కలిసి మేయును సింహము ఎద్దువలె గడ్డి తినును సర్పమునకు మన్ను ఆహారమగును నా పరిశుద్ధపర్వతములో అవి హానియైనను నాశన మైనను చేయకుండును అని యెహోవా సెలవిచ్చుచున్నాడు.**

**65:17 "ఇదిగో నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని సృజించుచున్నాను"** 17-25 వచనాల సందర్భము అతి ముఖ్యమై ఉంది ఎందుకంటే, ఇది కేవలం చివరి రెండు అధ్యాయాలలోని – దేవుడు సమస్తమును క్రొత్తదిగా చేస్తాడు (చూ. 42:9; 48:6; 66:22; 2 పేతురు 3:13) అనుటకంటే, ఇది క్రొత్త యుగము లేక మెస్సయ యొక్క క్రొత్త యుగమును గురించిన తర్కణగా ఉంది (చూ. రోమా 8:18-25). అలాగే ఇది ప్రస్తుత క్రమము కూడా నాశనము చేయబడుతుందని తెలుపుతున్నది (చూ. యెషయా 51:6 మరియు 2 పేతురు 3:10). అలాగే 16 మరియు 17 వచనాల మధ్య సంబంధము కూడా ఉంది, అది ఏమిటంటే, క్రొత్త క్రమములో పాపములు ఉండవు ఎందుకంటే అవి క్షమించబడి ఉంటాయి, ఈ విషయం 16వ. వచనము యొక్క చివర చెప్పబడింది.

"క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి" అనే భాషీయము యూదా అపోకలప్టిక్ సాహిత్యములో సర్వసాధారణము (చూ. II Esdras **6:11-24**; I Enoch **91:16**). ఇది ప్రకటన 21-22కు ఉహాభావమైంది! భూమి మళ్ళీ తిరిగి ఆదికాండము 3 కు ముందుండిన మహిమ మరియు ఉద్దేశానికి మారుతుంది.

**65:18** పద్యభాగము యొక్క మొదటి వరుసకు రెండు సమాంతర ప్రార్థనార్థకాలు ఉన్నాయి.

1. ఆనందించుడి - *Qal* ప్రార్థనార్థకము, BDB **965**, KB **1314**, **చూ. 61:10** (రెండుసార్లు)**; 62:5**; **64:5**; **65:18**,**19**; **66:10**,**14**
2. సంతోషించుడి - *Qal* ప్రార్థనార్థకము, BDB **162**, KB **189**, cf. **61:10**; **65:18**,**19**; **66:10**

AB, పే. 198, దీనిని యెరూషలేము మరియు పునరాసితులకు ఇవ్వబడిన క్రొత్త బిరుదుగా పరిగణిస్తున్నది.

▣ **"ఎల్లప్పుడు"** ఈ పదము (BDB 723 I) సృష్టికర్త మరియు తన మానవ పాత్రలతో ఉన్న శాశ్వత సహవాసాన్ని తెలుపుతున్నది (చూ. 1 దిన. 28:9; మీకా 7:18).

**65:19 "రోదనధ్వనియు విలాపధ్వనియు**

**దానిలో ఇకను వినబడవు"** క్రొత్తయుగము నందు భూమి యొక్క ముందు చేసిన పాపముల శాపాలు యొక్క బాధ ఉండబోదు అనే నిరంతర యోషయా యొక్క సారాంశము ఇది (చూ. యెషయా 25:8; 30:1; 35:10; 55:11). ఇదే ప్రకటన 21:4 లో సూచింపబడినట్లుంది.

**65:20 "అక్కడ ఇకను కొద్దిదినములే బ్రదుకు శిశువులుండరు**

**కాలమునిండని ముసలివారుండరు"** ఈ అతియోక్తి మాట రెండింటిలో ఒక మూలము కావచ్చు.

1. ఆదికాండము 1-5 యొక్క దీర్ఘాయుషుకు ఒక సూచన, కాబట్టి ఏదోను తోట కాలానికి తిరిగి వచ్చులాగున
2. "క్రొత్త యుగము" ను చెప్పడానికి ఒక పా.ని. విధానము, ఇది మనకు క్రొ.ని. కేవలము దీర్ఘకాలిక భౌతిక జీవితమును కాక క్రొత్త నిత్యజీవితాన్ని(***zoa***) కలిపుటను బట్టి తెలిసింది.

యెషయా యొక్క విస్తరించబడిన జీవితాలు మరియు క్రొ.ని. యొక్క నిత్యజీవితముల మీద మంచి తర్కణ కొరకు *Hard Sayings of the Bible*, (హార్డ్ సేయింగ్స్ ఆఫ్ ది బైబిల్) పేజీలు. **307-309** చూడుము**.**

**65:22** ప్రజలు దేశములో నివసించి, వాటి ఫలములను అనుభవిస్తున్నారనే సత్యాన్ని ఈ సాదృశ్యాలు తెలుపుతున్నాయి. ఇది నిర్గమానికి ప్రత్యక్ష సూచన మరియు పాలస్తీనాకు తిరిగి రావడానికి వాగ్దానమై ఉంది. 40:9 లోని ప్రత్యేక అంశము చూడుము.

ప్రాచీన భాషాంతరము "చెట్టు" (BDB 781) అనే పదము "జీవ వృక్షము" ను సూచిస్తున్నట్లు భావిస్తున్నది, అరామికు తర్గమ్స్ కూడా ఇలానే భావిస్తున్నది.

**65:24** వెనువెంటనే సమాధానమియబడిన ప్రార్ధనకు ఇది ఒక అందమైన వాగ్దానము మరియు ఇది మత్తయి 6:8 లో దాని కంటె విస్తృతమై ఉంది.

**65:25 "తోడేళ్లును గొఱ్ఱపిల్లలును కలిసి మేయును"** ఇది మరొకసారి దేవుని మరియు మానవాళి తోట వాతావరణంలో జంతువులతో కలిసి ఉన్న ఆనందకరమైన దృశ్యము (చూ. యెషయా 11:6-9; ఆదికాండము 1,2; ప్రక. 21:22). ఇది మనము పరలోకమునకు వెళ్ళము కాని పరలోకమే పునఃసృష్టించబడిన, శుభ్రపరచబడిన భూమి మీదికి వస్తుందన నా ప్రత్యేక సిద్ధాంతములో కలిసి వెళ్ళుతున్నది. ఇంతకు మునపు ఉన్నట్లే ఇది ఉండబోతుంది**!**

▣ **"సర్పమునకు మన్ను ఆహారమగును"** ఇది చాలా అరుదైన భాషీయపదం ఎందుకంటే ఆ దినాలలో సర్పాలకు ఆహారం మన్ను అని భావిచేవారు. ఏది ఏమైనా ఇది బహుశా ఈ కింది వాటిని సూచించవచ్చు

1. ఆది. 3:14, విశ్వసించిన మరియు పునరుద్ధరించబడిన మానవాళి మీద సాతాను యొక్క శోధనలు పూర్తిగా అంతమవుతాయి అని తెలుపుతున్నది
2. యెషయా 11:8, క్రొత్త యుగాన్ని గురించి చెపుతున్న చరణము కూడా.

# యెషయా 66

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఆకాశము దేవుని సింహాసనము | నిజమైన మరియు అబద్ధపు ఆరాధనలు | ముగింపు దేవోక్తులు | యెహోవా అన్యులకు తీర్పు ఇచ్చుట | దేవాలయము మీద ప్రవచనము |
| 66:1-2 | 66:1-2 | 66:1-2 | 66:1-2 | 66:1-2 |
| (1-2) | (1-2) | (1-2) | (1-2) | (1-2) |
| వేషధారణ గద్దింపబడుట | | | | |
| 66:3-6 | 66:3-4 | 66:3-5 | 66:3-4 | 66:3-4 |
| (3-6) | (3-4) | (3-5) | (3-4) | (3-4) |
| | యెహోవా సీయోనును పునీతము చేయుట | | | యెరూషలేము మీద తీర్పు |
| | 66:5 | | 66:5-6 | 66:5 |
| | (5) | | (5-6) | (5) |
| | 66:6 | 66:6 | | 66:6 |
| | (6) | (6) | | (6) |
| 66:7-9 | 66:7-9 | 66:7-9 | 66:7-9 | 66:7-9 |
| (7-9) | (7-9) | (7-9) | (7-9) | (7-9) |
| యెరూషలేము భౌష్యత్తును బట్టి ఆనందము | | | | |
| 66:10-17 | 66:10-11 | 66:10-11 | 66:10-11 | 66:10 |
| (10-17) | (10-11) | (10-11) | (10-11) | (10) |
| | | | | 66:11 |
| | | | | (11) |
| | 66:12-13 | 66:12-16 | 66:12-14 | 66:12a |
| | (12-13) | (12-16) | (12-14) | (12a) |
| | దేవుని యొక్క పరిపాలన మరియు ఆగ్రహము | | | 66:12b-13 |
| | | | | (12b-13) |
| | 66:14-16 | | | 66:14 |
| | (14-16) | | | (14) |
| | | | 66:15-16 | 66:15 |
| | | | (15-16) | (15) |
| | | | | 66:16-17 |
| | | | | (16-17) |
| | 66:17 | 66:17 | 66:17-19a | ఒక అంత్యకాల సంభాషణ |
| | (17) | | (17-19a) | |
| 66:18-24 | 66:18-21 | 66:18-21 | | 66:18-22 |
| (22-24) | | | | |

| | | | | |
|---|---|---|---|---|
| | | | 66:19b-21<br>(19a-21) | |
| | 66:22-23<br>(22-23) | 66:22-23<br>(22-23) | 66:22-24<br>(22-14) | |
| | | | | 66:23-24<br>(23-24) |
| | 66:24<br>(24) | 66:24<br>(24) | | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 66:1-2**

**1యెహోవా ఈలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు**
**ఆకాశము నా సింహాసనము భూమి నా పాద పీఠము**
**మీరు నా నిమిత్తము కట్టనుద్దేశించు ఇల్లు ఏపాటిది?**
**నాకు విశ్రమస్థానముగా మీరు కట్టనుద్దేశించునది ఏపాటిది?**

> [2]**అవన్నియు నా హస్తకృత్యములు అవి నావలన కలిగినవని**
> **యెహోవా సెలవిచ్చు చున్నాడు.**
> **ఎవడు దీనుడై నలిగిన హృదయముగలవాడై నా మాట విని**
> **వణకుచుండునో వానినే నేను దృష్టించుచున్నాను.**

**66:1 "ఆకాశము నా సింహాసనము భూమి నా పాద పీఠము**
**మీరు నా నిమిత్తము కట్టనుద్దేశించు ఇల్లు ఏపాటిది?**
**నాకు విశ్రమస్థానముగా మీరు కట్టనుద్దేశించునది ఏపాటిది"** స్పష్టంగా ఇది 1 రాజులు 8:27 లో సొలోమోను చేసిన అర్పిత ప్రార్థనకు సూచనగాను మరియు మళ్ళీ అపోస్తుల కార్యాల 8:47-48 కి సూచానగా ఉంది.

అయితే ఇందులో అర్థంకాని విషయమేమిటంటే, ఇది ఏ చారిత్రాత్మక కాలానికి సంబంధించినది. కొంతమంది ఇది బహిష్కరణ నుండి తిరిగి వచ్చి దేవాలయమును తిరిగి కట్టుకొనే సమయం అంటారు, సందర్భానికి ఇది సరిపోవచ్చు. ఏది ఏమైనా, మరి కొంతమంది దేవుడు మానవ నిర్మితాలలో నివాసముండడు కనుక ఇది ఈ కింది వాటిని సూచిస్తున్నదని అంటారు

1. దేవుడు చేసిన దేవుని మందిరమైన మానవ శరీరము
2. అబ్రహాము యొక్క విశ్వాస సంతానము, దేవుని యొక్క కుటుంబము (యూదులు మరియు విశ్వాసులైన అన్యులు, చూ. రోమా 2:28-29)
3. అదికాండము 1 లోని విశ్వజనీన దేవాలయము, John H. Walton, *The Lost World of Genesis One* (ది లాస్ట్ వోర్ల్డ్ ఆఫ్ జనసిస్ ఒన్) చూడుము.

**66:2 "అవన్నియు నా హస్తకృత్యములు అవి నావలన కలిగినవని"** "హస్తము" కొరకు 40:2 లోని ప్రత్యేక అంశము చూడుము. క్రొ.ని. నుండి మనము సృష్టిలో దేవుని రాయబారి మానవ రూపము ఎత్తకమునుపు యేసు క్రీస్తు కాక మరెవ్వరు లేరని తెలిసుకొన్నాము (చూ. యోహాను 1:3; 1 కొరింధీ. 8:6; కొలస్సీ. 1:2).

▣ **"ఎవడు దీనుడై నలిగిన హృదయముగలవాడై నా మాట విని వణకుచుండునో వానినే నేను దృష్టించుచున్నాను"** దేవుడు మొదట మానవ హృదయములోని ఉద్దేశాలను, స్వభావాలను చూస్తాడు. హృదయముయొక్క ఆలోచనలు, తలంపులు యెహోవాకు తెలుసు (చూ. 18వ. వచనము)

1. 1 సమూ. 2:3; 16:7
2. 1 రాజులు 8:39
3. 1 దిన. 28:9
4. 2 దిన. 6:30
5. కీర్త. 7:9; 17:3; 26:2; 44:21; 139:1,23
6. సామె. 15:11; 16:2; 21:2; 24:12
7. యిర్మియా 11:20; 17:9-10; 20:12
8. లూకా 16:15
9. అపోస్తులుల కార్యములు 1:24; 15:8

10. రోమా 8:27

యేసుకు కూడా మానవుల అంతర్గత ఆలోచనలు మరియు ఉద్దేశ్యాలు తెలుసు, యోహాను 2:24-25; 6:61,64; 13:11 చూడుము!

ఈ వివరము బెత్షెబతో దావీదు యొక్క పాపమునకు ఆయన పశ్చాత్తాపానికి ఉపయోగింపబడింది (చూ. కీర్త. 51:17); 57:15 గమనించండి, కీర్త. 34:18; మత్తయి 5:3-4; లూకా 18:13-14.

ఇది కూడా దేవుని ప్రజలకు ఉన్న రెండు బిరుదులను కలిగి ఉంది, ఇవి ఎంతో అందంగా మరియు వివరణాత్మకంగా ఉన్నాయి.

1. విధేయులు మరియు పశ్చాత్తాపము గల ప్రజలు
2. తన వాక్యమునకు వణకువారు (చూ. 5వ. వచనము)

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 66:3-6**

**3ఎద్దును వధించువాడు నరుని చంపువానివంటివాడే గొఱ్ఱపిల్లను బలిగా అర్పించువాడు**
**కుక్క మెడను విరుచువానివంటివాడే నైవేద్యము చేయువాడు**
**పందిరక్తము అర్పించువాని వంటివాడే ధూపము వేయువాడు**
**బొమ్మను స్తుతించువానివంటి వాడే.**
**వారు తమకిష్టమైనట్లుగా త్రోవలను ఏర్పరచుకొనిరి**
**వారి యసహ్యమైన పనులు తమకే యిష్టముగాఉన్నవి.**
**4నేను పిలిచినప్పుడు ఉత్తరమిచ్చువాడొకడును లేక పోయెను**
**నేను మాటలాడినప్పుడు వినువాడొకడును లేక పోయెను**
**నా దృష్టికి చెడ్డదైనదాని చేసిరి**
**నాకిష్టము కానిదాని కోరుకొనిరి**
**కావున నేనును వారిని మోసములో ముంచుదును**
**వారు భయపడువాటిని వారిమీదికి రప్పించెదను.**
**5యెహోవా వాక్యమునకు భయపడువారలారా,**
**ఆయన మాట వినుడి మిమ్మును ద్వేషించుచు**
**నా నామమునుబట్టి మిమ్మును త్రోసివేయు మీ స్వజనులు మీ సంతోషము మాకు కనబడునట్లు**
**యెహోవా మహిమనొందును గాక అని చెప్పుదురు**
**వారే సిగ్గునొందుదురు.**
**6ఆలకించుడి, పట్టణములో అల్లరిధ్వని పుట్టుచున్నది దేవాలయమునుండి శబ్దము వినబడుచున్నది**
**తన శత్రువులకు ప్రతికారము చేయుచుండు యెహోవా శబ్దము వినబడుచున్నది.**

**66:3-4** కేవలం సాంప్రదాయక ఆచారాలు మాత్రమే తృప్తిపరచవని ఇది తెలియజేస్తున్నది (చూ. 29:13), కాని ఈ ఆచారాలు విధేయించిన మరియు పశ్చాత్తప హృదయముతో కలిసి ఉండాలి. మళ్ళీ మళ్ళీ మనము చేయగా చేయగా సహజమైపోతాయి కాని విశ్వాస విషయంలో మన ఉద్దేశ్యాలు కీలకమై ఉన్నాయి (చూ. 2వ. వచనము).

**66:3 "వారి యసహ్యమైన పనులు తమకే యిష్టముగాఉన్నవి"** ఇది వివిధ అన్యజాతి ఆరాధన ఆచారాలను సూచిస్తున్నది (చూ. 65:4,7,11). వారు పాపమును ప్రేమించి, ఎన్నుకొన్నారు (BDB 103, KB 119, 3-4 వచనాలలో మూడు సార్లు ఉపయోగింపబడింది) (చూ. 1:4; 57:17; 65:2; 66:18; కీర్త. 81:11-12)!

**66:4**

**NASB** **"శిక్షలు"**

**NKJV** **"మోసాలు"**

**NRSV, JPSOA** **"అపహాసము"**

**TEV** **"విపత్తు"**

**NJB** **"వారిని వారు బుద్ధిహీనులుగా చేసికొన్నాడు"**

**REB** **"ఒక ఇష్టానుసారమైన పద్ధతి"**

ఈ పదము (BDB 760, KB 1768) కేవలం ఇక్కడ మరియు 3:4 వచనములో మాత్రమే కనుగొనగలము. KB వీటిని ప్రతిపాదిస్తున్నది

1. 3:4 లో తుంటరి చేష్టలు (עלל (BDB 760) మూలపదములో పిల్ల చేష్టలు)
2. ఇక్కడ సరిగా వ్యవహరించకపోవడం

NET బైబిలు "తీవ్రంగా వ్యవహరించడం" అనే అర్థాన్ని עלל (BDB 760) నుండి తీసికొంది.

▣ **"వారు భయపడువాటిని వారిమీదికి రప్పించెదను"** అయ్యో! దేవునిని నుండి ఎంత ఘోరమైన శాపము (చూ. సామె. 1:27; 10:24)!

▣ **"నేను పిలిచినప్పుడు ఉత్తరమిచ్చువాడొకడును లేక పోయెను"** ఇక్కడ మళ్లీ సారాంశము పునరావృతమైంది (చూ. 41:28; 50:2; 65:12).

**66:5** దేవుని ప్రజలలో సయితము వ్యసనము మరియు ఒత్తిళ్ళు ఉన్నాయి (చూ. రోమా9:6-8). దీనికి సహ యూదులనుండి ప్రవక్తలకు వచ్చిన హింసలే మంచి ఉదాహరణ (చూ. మత్తయి 5:19-12; 10:22). దేవుని పేరిట "మత" ప్రజలు అనేక ఘోరమైన పనులు చేశారు!

హింసలకు నిజమైన దేవుని ప్రజలు ఎలా స్పందించారో గమనించండి – ఆనందము (చూ. 51:11; 55:12; 61:7; ఆనందంతో కలిపి ఉన్న అనేక పర్యాయపదాలు కలిగిన 66:10 ని గమనించండి.

1. **ఆనందించుడి -** BDB 162
2. సంతోషించుడి - BDB 965 (రెండుసార్లు)
3. అలాగే "అనందము" యొక్క *Qal* ప్రార్థనార్థము (BDB 970)

5వ. వచనములో మూడు ఆజ్ఞలు ఉన్నాయి.

1. యెహోవా మాట వినుడి - *Qal* ప్రార్థనార్థకము, BDB 1033, KB 1570
2. యెహోవా మహిమపరచబడును గాక - *Qal* అసంపూర్ణక్రియ, BDB 457, KB 455, జస్సీవు భావంతో ఉపయోగింపబడింది (LXX దీనిని ఒక సకర్మకము వలె తర్జుమా చేసింది)
3. నీ ఆనందాన్ని మేము చూచునట్లు - *Qal* అసంపూర్ణ క్రియ, BDB 906, KB 157, ఒక ఉద్బోధక భావంతో ఉపయోగింపబడింది

**66:6** ఈ వచనము సందర్భానికి ఎలా సంబంధించి ఉన్నదో అనే అంశము మీద విశ్లేషకులలో ఎంతో వివాదము ఉంది. కొంతమంది ఇది మనకు తెలియని ఒక చారిత్రాత్మక సంఘటన అని అంటుండగా, మరి కొందరు ఇది ప్రత్యక్షంగా గర్విష్ఠుల మరియు అవిశ్వాస యూదుల తీర్పును గురించి చెప్పుతున్న 5వ. వచనానికి సంబంధించినది అని అంటున్నారు.

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 66:7-9**

**[7]ప్రసవవేదన పడకమునుపు ఆమె పిల్లను కనినది**
**నొప్పులు తగులకమునుపు మగపిల్లను కనినది.**
**[8]అట్టివార్త యెవరు వినియుండిరి?**
**అట్టి సంగతులు ఎవరు చూచిరి?**
**ఒక జనమును కనుటకు ఒకనాటి ప్రసవవేదన చాలునా?**
**ఒక్క నిమిషములో ఒక జనము జన్మించునా?**
**సీయోనునకు ప్రసవవేదన కలుగగానే ఆమె బిడ్డలను కనెను.**
**[9]నేను ప్రసవవేదన కలుగజేసి కనిపింపక మానెదనా? అని యెహోవా అడుగుచున్నాడు.**
**పుట్టించువాడనైన నేను గర్భమును మూసెదనా? అని నీ దేవుడడుగుచున్నాడు.**

**66:7-13** ఈ వాక్య సందర్భము ఒక కాలానికి అన్యులను కూడా కలుపుకొని ముందుకు రాబోతున్న సీయోనును సూచిస్తున్నది. కొంతమంది దీనిని బహిష్కరణ నుండి తిరిగి వస్తున్నట్లు చూశారు అయితే ఈ సంఘటనలో అన్యులు చేర్చబడలేదు. కాబట్టి, ఇది అంత్యకాలమునకు సంబంధించినది (అది., క్రొ.ని).

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 66:10-17**

**[10]యెరూషలేమును ప్రేమించువారలారా, మీరందరు ఆమెతో సంతోషించుడి ఆనందించుడి.**
**ఆమెనుబట్టి దుఃఖించువారలారా, మీరందరు ఆమెతో ఉత్సహించుడి**
**[11]ఆదరణకరమైన ఆమె స్తన్యమును మీరు కుడిచి తృప్తి నొందెదరు**
**ఆమె మహిమాతిశయము అనుభవించుచు ఆనందించెదరు.**
**[12]యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు ఆలకించుడి,**
**నదివలె సమాధానమును ఆమెయొద్దకు పారజేయుదును**
**మీరు జనముల ఐశ్వర్యము అనుభవించునట్లు ఒడ్డుమీద పొర్లిపారు జలప్రవాహమువలె మీయొద్దకు దానిని రాజేతును**
**మీరు చంకను ఎత్తికొనబడెదరు మోకాళ్లమీద ఆడింపబడెదరు.**
**[13]ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆద రించెదను**
**యెరూషలేములోనే మీరు ఆదరింపబడెదరు.**
**[14]మీరు చూడగా మీ హృదయము ఉల్లసించును**
**మీ యెముకలు లేతగడ్డివలె బలియును యెహోవా హస్తబలము ఆయన సేవకులయెడల కనుపరచబడును**
**ఆయన తన శత్రువులయెడల కోపము చూపును.**
**[15]ఆలకించుడి, మహాకోపముతో ప్రతికారము చేయుటకును**

**అగ్ని జ్వాలలతో గద్దించుటకును యెహోవా అగ్నిరూపముగా వచ్చుచున్నాడు**
**ఆయన రథములు తుపానువలె త్వరపడుచున్నవి.**
**[16]అగ్ని చేతను తన ఖడ్గముచేతను శరీరులందరితో ఆయన వ్యాజ్యెమాడును**
**యెహోవాచేత అనేకులు హతులవుదురు.**
**[17]తోటలోనికి వెళ్లవలెనని మధ్యనిలుచున్న యొకని చూచి**
**తమ్ముు ప్రతిష్ఠించుకొనుచు పవిత్రపరచు కొనుచున్నవారై**
**పందిమాంసమును హేయవస్తు వును పందికొక్కులను తినువారును**
**ఒకడును తప్పకుండ నశించెదరు ఇదే యెహోవా వాక్కు.**

**66:10** యెహోవా తన ప్రజలను వాగ్దాన దేశానికి తిరిగి నిర్మించిన తరువాత (అది., ఆది. 12:1; 15:16), ఇవ్వబడిన ఆజ్ఞలు ఏవేంటే

1. ఆనందించుడి - *Qal* ప్రార్థనార్థకము, BDB 970, KB 1333
2. సంతోషించుడి - *Qal* ప్రార్థనార్థకము, BDB 162, KB 189
3. అత్యధికంగా ఉత్సహించుడి – ఒక *Qal* ప్రార్థనార్థకము మరియు నామవాచకము, BDB 965, KB 965

**66:12** ఈ వచనములో దేవుని యొక్క ఒక తల్లిదండ్రి ప్రేమవలె చెప్పబడిన ఊహాభావము ఈ వచనములో చాలా బలమైనది. యెహోవా స్త్రీలింగ సాదృశ్యములో చెప్పబడ్డాడు (చూ. 49:15; 66:9-13; 41:2 లోని ప్రత్యేక అంశము చూడుము).

దేవుడు తనను తాను "ఒక పాలిచ్చు తల్లి" వలె చెప్పుకోంటున్న వాస్తవం హెచ్చుస్థాయిలను చెపుతున్నది.

**ప్రత్యేక అంశము: బైబిలు లోని స్త్రీలు** SPECIAL TOPIC: WOMEN IN THE BIBLE

### ప్రత్యేక అంశము: బైబిలు లోని స్త్రీలు

I. పాత నిబంధన
   A. ఆచాపరంగా స్త్రీలు ఒక ఆస్తిగా పరిగణింపబడుతారు
      1. ఆస్తుల జాబితాలో కలుపబడింది (నిర్గ. 20:17)
      2. బానిస స్త్రీలను ఎలా చూసుకోవాలి (నిర్గ. 21:7-11)
      3. సాంఘిక బాధ్యతలు కలిగిఉన్న పురుషుడు ద్వారా స్త్రీల యొక్క వాగ్దాలను రద్దుచేయబడుట (సంఖ్యా. 30)
      4. స్త్రీలు యుద్ధాలను పాడుచేసే వారుగా (ద్వితీ. 20:10-14; 21:10-14)
   B. ఆచరాణాత్మకముగా చూస్తే వారికి అన్యోన్యత ఉంది
      1. పురుషుడు మరియు స్త్రీ ఇద్దరు దేవుని పోలికలో చేయబడ్డారు (ఆదికాండము 1:26-27)
      2. తల్లిదండ్రులను గౌరవించుము (నిర్గమకాండము 20:12 [ద్వితీ. 5:16])
      3. తల్లి మరియు తండ్రి మీద గురుత్వము కలిగి ఉండుట (లేవీకాండము 19:3; 20:9)
      4. పురుషులు మరియు స్త్రీలు నాజీరులు కావచ్చు (సంఖ్యాకాండము 6:1-2)
      5. కుమార్తెలకు స్వాస్థ్యములో భాగముంది (సంఖ్యాకాండము 27:1-11)
      6. ఒడంబడికలో బాగస్థులైన ప్రజలు (ద్వితయోపదేశకాండము 29:10-12)

7. తండ్రి మరియు తల్లి బోధలను గమనించుకొనుము (సామెతలు 1:8; 6:20)
8. హేమాను యొక్క కుమారులు, కుమార్తెలు (లేవీ కుటుంబము) దేవాలయములో సంగీతము వాయించేవారు (I దిన. 25:5-6)
9. కుమారులు మరియు కుమార్తెలు క్రొత్తయుగములో ప్రవచించెదరు (యావేలు 2:28-29)

C. స్త్రీలు నాయకత్వము వహించిరి
1. మోషే సహోదరి, మిర్యాము ప్రవక్త అని పిలవబడెను (నిర్గ. 15:20-21 ఇంకా మీకా 6:4 గమనించు)
2. సన్నిధి గుడారము లోని వస్తువులను కుట్టడానికి స్త్రీలకు దేవుడు నైపుణ్యము ఇచ్చాడు (నిర్గ. 35:25-26)
3. ఒక స్త్రీ, దెబోరా, కూడా ఒక ప్రవక్త (చూ. న్యాయ. 4:4), అమె జాతులందరిని నడిపించింది (న్యాయ. 4:4-5; 5:7)
4. హుల్దా ఒక ప్రవక్త, రాజైన యోషీయా క్రొత్తగా కనుగొనబడిన పుస్తకము “బుక్ ఆఫ్ లా” ఆమె దగ్గర చదివించి, విశ్లేషించుకొన్నాడు (II రాజులు 22:14; II దిన. 34:22-27)
5. ఎస్తేరు రాణి, దైవభక్తి గలిగిన స్త్రీ, పర్షియాలోని యూదులను కాపాడింది.

II. క్రొత్తనిబంధన

A. ఆచారపరంగా యూదాతత్వములోను, గ్రీకు-రోమా ప్రపంచములలో కొన్ని హక్కులు తప్ప రెండవ తరగతి పౌరులుగా పరిగణింపబడేవారు (ఒక్క మాసిదోనియాలో తప్ప)

B. నాయకత్వపు పాత్రలో స్త్రీలు
1. దైవభక్తి గల స్త్రీలు అయిన ఎలిజబెతు, మరియమ్మ దేవునికి లభించారు (లూకా 1-2)
2. దైవభక్తిపరురాలైన అన్న, దేవాలయములో పరిచర్య చేసింది (లూకా 2:36)
3. లూదియ, ఇంటి సంఘములో విశ్వాసి, నాయకురాలు (అ.కా. 16:14,40)
4. ఫిలిప్పు యొక్క నలుగురు కన్యక కుమార్తెలు ప్రవక్తలు (అ.కా. 21:8-9)
5. ఫోయెబె, సిన్క్రియా సంఘములో మత పెద్ద (రోమా 16:1)
6. ప్రిస్క (ప్రిస్కిల్ల), పౌలుతో తోటి పనికత్తె, అపొల్లొ యొక్క ఉపాధ్యరాలు (అ.కా. 18:26; రోమా 16:3)
7. మరియ, త్రిఫోన, త్రిఫోస, పెర్సిస్, జూలియా, నెరియస్ సహోదరి, ఇంకా చాలామంది పౌలు సహ పనివారు (రోమా 16:6-16)
8. జెనియా (కె జె వి), అపోస్తుల స్త్రీ కావచ్చు (రోమా 16:7)
9. యూదియా మరియు సుంటికి. పౌలు సహపనివారు (ఫిలిప్పీ. 4:2-3)

III. ఒక ఆధునిక విశ్వాసి ప్రసరించే బైబిలు ఉదాహరణలను ఎలా సమతౌల్యపరచుకోగలదు?

A. కేవలము అసలు సందర్భాలకు తగినట్లు ఉన్న చరిత్రను లేక ఆచారాల నిత్య సత్యాలను అన్ని యుగాల సంఘాలకు, విశ్వాసులుకు విలువనిచ్చే విధముగా ఒకడు ఎలా వర్తింపచేసి నిర్ణయించగలడు?
1. ప్రేరణ గలిగిన అసలు గ్రంధకర్త యొక్క ఉద్దేశాన్ని మనము ప్రాముఖ్యమైనదిగా పరిగణించాలి. బైబిలు ఒక దేవుని వాక్యము, ఇది ఒకటే విశ్వాసానికి, ఆచరణకు ఆధారము.
2. చారిత్రాత్మక-నిబద్ధతతో ప్రేరణ కలిగిన విషయాలతో మనము వ్యవహరించాలి.
   a. ఇశ్రాయేలీయుల ఆరాధన (అది., ఆచారాలు, ఆరాధనా క్రమాలు) (చూ. అ.కా. 15; గలతీ. 3)
   b. మొదటి యుగ యూదాతత్వము

c. 1 కొరింథీయులకు వ్రాసిన పత్రికలో పౌలు చెప్పిన చారిత్రిక-నియంత్రణ వాఖ్యలు

(1) రోమాలో ఉన్న అన్యమతస్థుల యొక్క చట్ట విధానము (1 కొరింథీ. 6)

(2) బానిసగానే ఉండిపోవడము (1 కొరింథీ. 7:20-24)

(3) బ్రహ్మచార్యము (1 కొరింథీ. 7:1-35)

(4) కన్య పడుచులు (1 కొరింథీ. 7:36-38)

(5) విగ్రహాలకు అర్పించిన ఆహారము (1 కొరింథీ. 8; 10:23-33)

(6) ప్రభురాత్రి భోజనములోని విలువలేని కార్యాలు (1 కొరింథీ. 11)

3. దేవుడు సంపూర్తిగా, స్పష్టముగా ఒక ప్రత్యేకమైన సంస్కృతికి, ఒక ప్రత్యేక దినమునకు తనను తాను బయలుపరచుకొన్నాడు. మనము బయలుపాటును తీవ్రముగా పరిగణింపవలసి ఉంది, కానీ ప్రతి చారిత్రిక ఇమిడడిక దృక్పధాలను కాదు. దేవుని వాక్యాలు మానవ మాటను ఉపయోగించి వ్రాయబడినవి, ఇది ఒక ప్రత్యక సంస్కృతికి, కాలానికి ఉద్దేశింపబడినవి.

B. బైబిలు విశ్లేషణ అసలు గ్రంధకర్త యొక్క ఉద్దేశము కొరకు వెతకాలి. అతని కాలానికి ఆయన ఏమి చెప్ప తలంచాడు? సరియైన విశ్లేషణకు ఇదే ప్రాధమికమైనది, కీలకమైనది. అటు తరువాత దీనిని మన రోజులకు అన్వర్తించుకోవాలి. స్త్రీల యొక్క నాయకత్వపు విషయములో ఇదే సమస్య (నిజమైన సమస్య ఈ పదాన్ని విశ్లేషించడమే. పాస్టర్లు కంటే ఎక్కువ మంది నాయకులుగా ఉండినారా? పెద్దలు, ఆడ ప్రవక్తలు నాయకులుగా ఉండినారా?) 1 కొరింథీ. 14:34-35 మరియు 1 తిమోతి 2:9-15లో పౌలు స్పష్టముగా బహిరంగ ఆరాధనలో స్త్రీలు నాయకత్వాన్ని వహించకూడదని నొక్కిపలికాడు! అయితే దానిని ఇప్పటి రోజులకు అన్వర్తించడమెలా? దేవుని వాక్యానికి, చిత్తానికి పౌలు సంస్కృతి అయినా, నా సంస్కృతి అయినా మౌనము వహించడము నాకిష్టము లేదు. పౌలు రోజులు బహుశా ఆంక్షలు కలిగి ఉన్న రోజులు కావచ్చు, బహుశా నా రోజులు ఆంక్షలులేని, తెరచి ఉంచిన రోజులు కావచ్చు. ఆనాటి పౌలు మాటలు, భోదనలు కేవలము మొదటి యుగ, ప్రాంతీక పరిస్థితుల సత్యాలు, నియమాలు అని చెప్పడానికి నాకు చాలి ఇబ్బందిగా ఉంది. నా ఆలోచనలను, సంస్కృతులను ప్రయోగించి ప్రేరణ కలిగి ఉండిన గ్రంధకర్తతో విభేదించడానికి నేనెవరిని?!

ఏది ఏమైనా, బైబిలు స్త్రీల నాయకత్వాన్ని ఉదాహరిస్తున్నప్పుడు నేనేమి చేయాలి (పౌలు వ్రాతలు కూడా, చూ. రోమా 16)? దీనికి మంచి ఉదాహరణ 1 కొరింథీ. 11-14లో బహిరంగ ఆరాధనను గురించి పౌలు చేసిన తర్కణ. 11:5లో తలమీద ముసుకు వేసికొని స్త్రీలు బహిరంగ ఆరాధనలో, ప్రార్ధనలలో పాల్గొనుటకు అనుమతి ఇచ్చినట్లు కనిపిస్తున్నది, అయినా 14:34-35లో స్త్రీలు మౌనమాగా ఉండాలని కోరాడు! అక్కడ స్త్రీ మత పెద్దలు (చూ. రోమా. 16:1), ప్రవక్తలు (చూ. అ.కా. 21:9) ఉండినారు. ఈ విభిన్న అంశాలే నన్ను కొరింథీ, ఎఫెసీ లో ఉన్న మొదటి యుగమునకు సంబంధించిన పౌలు యొక్క వ్యాఖ్యలను గుర్తించడానికి స్వేచ్ఛనిచ్చింది (స్త్రీకి సంబంధించిన హద్దుల మీద). ఈ రెండు సంఘాలలో క్రొత్తగా కనుగొనబడ్డ స్త్రీ స్వేచ్ఛను పాటించడానికి సమస్యలు తలెత్తాయి (చూ. Bruce Winte, *After Paul Left Corinth* (*ఆఫ్టర్ పాల్ లెఫ్ట్ కొరింథ్*), ఇది సమాజములో క్రీస్తును ప్రకటించడానికి సంఘానికి ఏర్పడ్డ సమస్యలకు కారణమైంది. సువార్త మరింత ప్రబావితముగా ఉండడానికి వారి స్వేచ్ఛను కొంత తగ్గించవలసి ఉండినది.

నా రోజులు పౌలు రోజులకు వ్యతిరేకము. నా రోజులలో ఒకవేళ సువార్తను ఉచ్చరించడానికి, అందించడానికి, నాయకత్వము వహించడానికి స్త్రీల శిక్షణలను పరిమితము చేసినటైతే సువార్త వ్యాప్తి మితమైపోయి ఉండొచ్చు! బాహాటంగా ఆరాధించడానికి ఉన్న ముఖ్య ఉద్దేశ్యమేమిటి? ఇది పరిచర్య, శిష్యత్వము కాదా? స్త్రీల నాయకత్వాన్ని బట్టి దేవుడు హెచ్చింపబడడా? సంతోషపడడా? మొత్తము మీద బైబిలు "ఔను" అని చెపుతున్నట్లుంది!

నేను పౌలు ఆధీనము కావాలనుకొంటున్నాను; నా సిద్ధాంతము ప్రముఖ్యముగా పౌలు విధానము. ఆధునిక స్త్రీ సమానత్వ వాదముతో నేను అత్యధికముగా ప్రభావితుడిని కాతలచుకోలేదు. ఏదిఏమైనా, బానిసత్వము, జాతితత్వము, మత దురాభిమానము, స్త్రీ వివక్షా దృక్పదం లాగా సంఘాలు బైబిలు సత్యాలకు స్పందిచడానికి ఆలస్యము చేస్తున్నాయని నేననుకొంటున్నాను. అలాగే ఆధునిక ప్రపంచములో స్త్రీ దురాచారాలు పట్ల స్పందించాడనికి ఆలస్మము చేస్తున్నాయి. బానిసత్వాన్ని, స్త్రీని దేవుడు క్రీస్తులో విముక్తి చేశాడు. వాటిని సంస్కృతి-కట్టడలతే మళ్ళీ కదిలించడానికి నేను సాహసించను.

మరో విషయము: ఒక విశ్లేషకునిగా నాకు కొరింథీ భంగపరచపడ్డ సంఘమని నాకు తెలుసు. ప్రజాకర్షణ బహుమానాలు బహూకరించబడ్డాయి, విర్రవీగ బడ్డాయి. స్త్రీలు ఇందులో పట్టబడి ఉండవచ్చు. ఎఫెసీ సంఘము అబద్ధ బోధకులచే ప్రభావితము చేయబడినది అని నేను నమ్ముతున్నాను. వారు దీనిని అనుకూలముగా తీసికొని ఎఫెసీ గృహ సంఘాలలో స్త్రీలను న్యాయ ప్రతినిధులగా ఉపయోగించుకొన్నారు.

C. మరింత ఎక్కువగా దీనిని గురించి చదవడానికి సలహాలు

1. Gordon Fee మరియు Doug Stuart వ్రాసిన *How to Read the Bible For All Its Worth* (*హౌ టు రీడ్ ది బైబిలు ఫర్ ఆల్ ఇట్స్ వొర్త్*) (పే. 61-77)
2. Gordon Fee చే వ్రాయబడిన Gospel and Spirit: Issues in New Testament Hermeneutics (*గాస్పెల్ అండ్ స్పిరిట్: ఇష్యూస్ ఇన్ న్యూ టెస్టిమెంట్ హెర్మెనాటిక్స్*)
3. Walter C. Kaiser, Peter H. Davids, F. F. Bruce, and Manfred T. Branch లచే వ్రాయబడిన Hard Sayings of the Bible (*హార్డ్ సేయింగ్స్ ఆఫ్ ది బైబిలు*) (పే. 613-616; 665-667)

Copyright © 2014 Bible Lessons International

**66:13 "**ఆదరించునట్లు" (BDB 636, KB 688) అనే పదము ఈ వచనములో మూడుసార్లు ఉపయోగింపబడింది.

1-2. *Piel* అసంపూర్ణ క్రియ (రెండుసార్లు)

3. *Pual* అసంపూర్ణ క్రియ

ఇది 40:1 ని గుర్తుచేస్తున్నది (*Piel* ప్రార్ధనార్ధకము, రెండుసార్లు); అలాగే 12:1; 53:3 (రెండుసార్లు),12,19; 52:9; 61:2 గమనించండి (57:18, BDB 637). ఇదే యెషయా 40:66 యొక్క సూత్రము. యెహోవా క్షమించడానికి, మరచిపోడానికి మరియు ఆయన యందు నమ్మిక ఉంచి, తన వాక్యానికి వణకువారి కొరకు పనిచేశాడు (2,5 వచనాలు)!

**66:15-16** యెహోవా యొక్క తీర్పును గురించి చెప్పడానికి ఉపయోగించిన వివిధ సాదృశ్యానలు గమనించండి.

1. అగ్ని (BDB 77; 47:14 లోని ప్రత్యేక అంశము చూడుము)
2. జ్వాలలు (BDB 693 I, చూ. 5:28; యిర్మియా 4:13)
3. ఉగ్రతతో (BDB 404, చూ. 42:25; 51:20; 63:3,6) ఉన్న తన కోపము (BDB 60 I)
4. తన అగ్నిజ్వాలలతో గద్ధింపు, చూ. 29:6; 30:30
5. అగ్ని ద్వారా తీర్పు
6. తన ఖడ్గముచేతను శరీరులందరితో, చూ. 65:12

**66:16 "యెహోవాచేత అనేకులు హతులవుదురు"** ఇది దేవుని కుటుంబముతో తీర్పు ప్రారంభమవుతుందని తెలియజేస్తున్నది. నిజానికి నిజానికి మెస్సయ అయిన క్రీస్తు యేసును ఎరుగని వారికి సంఘాలలో దేవుడు మనకు సహాయం చేస్తున్నవారు, యూదా సమాజంలో అనేకమంది ఉన్నారని మనం గుర్తించుకోవలసిన అవసరం ఉంది.

**66:17 "తోటలోనికి"** ఇది ఒక రకమైన అన్యజనుల దేవతారాధనను సూచిస్తున్నట్లు కనిపిస్తున్నది (చూ. 65:3).

▣ **"మధ్యనిలుచున్న యొకని చూచి"** "మధ్యన" (BDB 1063) అని తర్జుమాచేయబడిన పదము ఆది. 3:3 లోని "జీవవృక్షము" కు కూడా ఉపయోగింపబడింది. ప్రాచీనభాషాంతరము 65:22 కూడా జీవ వృక్షమును సూచిస్తున్నట్లు చూస్తున్నది. ఇక్కడ ఇది *Asherah* దృవాలను లేక కనానీయుల సంతాన సాఫల్య ఆరాధన యొక్క మలచిన గుంజను సూచించవచ్చు. 57:5-6 లోని ప్రత్యేక అంశమును చూడుము.

▣ **". . .తినువారు"**

1. పంది శరీరము, చూ. 69:4
2. హేయమైన పదార్థాలు (BDB 1054, చూ. లేవీ. 11:10,11,12,13,20,23,41,42)
3. పందికొక్కులు (BDB 747, చూ. లేవీ. 11:29)

లేవీకాండము 11 లోని ఆహార నియమాలు ఆరోగ్యకరమైనవి కాదు కాని, ఆచారపరమైనవి అని నేను భావిస్తున్నాను. ఇశ్రాయేలీయులు కానానీయులతో ఏవిధమైన సాంఘిక లేక మతపరమైన సంబంధాలు లేకుండా దూరంగా ఉంచడానికి అవి ఉంచబడ్డాయి.

**NASB (సవరించబడిన) వాక్యభాగము: 66:18-24**

**[18]వారి క్రియలు వారి తలంపులు నాకు తెలిసేయున్నవి అప్పుడు సమస్త జనములను ఆయా భాషలు మాటలాడువారిని సమకూర్చెదను వారు వచ్చి నా మహిమను చూచెదరు. [19]నేను వారియెదుట ఒక సూచక క్రియను జరిగించెదను వారిలో తప్పించుకొనినవారిని విలుకాండ్రైన తర్షీషు పూలు లూదు అను జనుల యొద్ద కును తుబాలు యావాను నివాసులయొద్దకును నేను పంపె దను నన్నుగూర్చిన సమాచారము విననట్టియు నా మహి మను చూడనట్టియుదూరద్వీపవాసులయొద్దకు వారిని పంపెదనువారు జనములలో నా మహిమను ప్రకటించెదరు. [20]ఇశ్రాయేలీయులు పవిత్రమైన పాత్రలో నైవేద్య మును యెహోవా మందిరములోనికి తెచ్చునట్లుగా గుఱ్ఱములమీదను రథములమీదను డోలీలమీదను కంచరగాడిదలమీదను ఒంటెలమీదను ఎక్కించి సర్వజనములలోనుండి నాకు ప్రతిష్ఠిత పర్వతమగు యెరూషలేమునకు మీ స్వదేశీయులను యెహోవాకు నైవేద్యముగా వారు తీసికొనివచ్చెదరని యెహోవా సెలవిచ్చు చున్నాడు. [21]మరియు యాజకులుగాను లేవీయులుగాను ఉండుటకై నేను వారిలో కొందరిని ఏర్పరచుకొందును అని యెహోవా సెలవిచ్చుచున్నాడు. మరియు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**

**[22]నేను సృజింపబోవు క్రొత్త ఆకాశమును క్రొత్త భూమియు లయము కాక**
**నా సన్నిధిని నిలుచునట్లు నీ సంతతియు నీ నామమును నిలిచియుండును ఇదే యెహోవా వాక్కు.**
**[23]ప్రతి అమావాస్యదినమునను**
**ప్రతి విశ్రాంతిదినము నను నా సన్నిధిని మ్రొక్కుటకై**
**సమస్త శరీరులు వచ్చె దరు అని యెహోవా సెలవిచ్చుచున్నాడు.**
**[24]వారు పోయి నామీద తిరుగుబాటు చేసినవారి**
**కళేబర ములను తేరి చూచెదరు**

**వాటి పురుగు చావదు**

**వాటి అగ్ని ఆరిపోదు**

**అవి సమస్త శరీరులకు హేయముగా ఉండును.**

**66:18-21 "అప్పుడు సమస్త జనములను ఆయా భాషలు మాటలాడువారిని సమకూర్చెదను"** Eben Ezra తన మెసోరటిక్ పాఠ్యభాగ తర్జుమాలో "కాలము" అనే పదాన్ని ఇచ్చాడు. ఇక్కడ ఈ వచనము సరిగ్గా ఎలాంటి సన్నివేశాన్ని ఇస్తున్నదో గజిబిజిగా ఉన్నది. "తెలుసుకొందురు" అనే క్రియ హెబ్రీ పాఠ్యములో లేదు.

ఏదోవిధంగా ఇది అన్య జనములనందరిని సమకూర్చుటను సూచిస్తున్నది. వారు దేవుని ప్రజలకు మీద విరోధభావాలతో వచ్చినట్లుంది (అది., "తప్పించుకొనినవారు"). అయితే, దేవుడు వారిని ఓడించుట చేత (చూ. 24b వచనము) కొంతమంది ఆయన యందు విశ్వాసముంచారు. తరువాత దేవుడు వారిని ఒక గుర్తుగా, 19వ. వచనము (చూ. 11:10,12) తమ సొంత ప్రజల మధ్యకు సాక్ష్యంగా ఉండడానికి సువార్త పరిచారకుల వలె పంపాడు. మరియు అద్భుతానికే అద్భుతంగా – అన్యులు సందేశానికి స్పందించి, యెరూషలేము ఆరాధనలో దేవుని యొద్దకు తిరిగి వచ్చారు మరియు ఇంకా ఆయన వారిలో కొందరిని యాజకులగాను మరియు లేవీయులగాను చేశాడు (చూ. 21వ. వచనము).

ఈ భాగము, 19:24 వచనాలు, వాటి విశ్వవ్యాప్తక తాకిడిలో పూర్తి ఆశ్చర్యంలో ఉంచాయి. ఇది రబ్బీలను అధికమైన భీతి మరియు తొట్రిపాటులకు గురిచేసింది, అయితే ఈ సందర్భము, స్పష్టంగా ఆది. 3:15; 12:1-3 యొక్క అబ్రహాముకు సంబంధించిన వాగ్ధానము యొక్క నెరవేర్పుగా ఉంది. 40:15 లోని ప్రత్యేక అంశము చూడుము.

**66:18 "వారి క్రియలు వారి తలంపులు నాకు తెలిసేయున్నవి"** మానవుల తలంపులన్ని దేవుని తెలుసు. 1:2 లోని పూర్తి నోట్స్ చూడుము.

**66:20** అన్యజనాంగము యెరూషలేము/దేవాలయమునకు తీసికొని వస్తున్న బహుమానాలు మరియు అర్పణలను సూచిస్తున్న అనేక వాక్యభాగాలలో ఇది ఒకటి (చూ. 2:2-3; 56:7; కీర్త. 22:27; 86:9; యిర్మియా 3:17; మీకా 4:1-2).

**66:20** 65:17 లోని పూర్తి నోట్స్ చూడుము.

"నిలిచియుండును" (BDB 763, KB 840) అనే క్రియ రెండుసార్లు ఉపయోగింపబడింది.

1. క్రొత్త ఆకాశము మరియు భూమి నిలుచును – *Qal* అసంపూర్ణ క్రియ
2. విశ్వాసుల సంతానము నిలుచును – *Qal* సంపూర్ణ క్రియ

ఈ పదము, యెషయాలో అనేకసార్లు ఉపయోగింపబడినను (చూ. 44:11; 46:7; 47:12,13; 48:13; 50:8; 59:14; 61:5), ఇది 66:22 వచనములో మాత్రమే "నిలుచును" అని తర్జుమా చేయబడింది.

**66:23 "నా సన్నిధిని మ్రొక్కుటకై సమస్త శరీరులు వచ్చెదరు అని యెహోవా సెలవిచ్చుచున్నాడు"** క్రియ (BDB 1005, KB 295) అరుదైన *Hishtapael* గా ఉంది (ఇక్కడ మాత్రమే ఉంది). ఇది స్పష్టంగా ఏకదేవత్వము యొక్క సూచన (40:14 లోని ప్రత్యేక అంశము చూడుము).

**66:24** ఇది యూదులు మరియు అన్యులలోని అవిశ్వాసులను గురించిన వివరణగా ఉంది. ఈ వచనాన్ని ఆధారము చేసికొని అంత్యకాల శిక్ష యొక్క సిద్ధాంతాన్ని నిర్మించడము మంచిది కాదని నా అభిప్రాయము. యేసు యొక్క *Gehenna* ఉపయోగానికి ఇదే అధారమై

ఉండచ్చు, దీని అర్థము "హిన్నోను పుత్రుల లోయ", ఇది యెరూషలేమనందలి చెత్తకుప్ప. యేసు ఈ పదాన్ని దేవుని నుండి వేరుపరచబడుట కొరకు ఉపయోగించాడు (57:9 లోని ప్రత్యేక అంశము చూడుము). అగ్ని ఆరిపోతు పురుగు చావదు అనే అంశాన్ని గమనించండి. తన యందు విశ్వాసముంచడానికి నిరాకరించిన వారి తలరాతను గురించి చెప్పడానికి స్వయాన యేసు చేత ఈ సాదృశ్యాలు తీసికొనబడ్డాయి (చూ. మత్తయి 25:46).

## చర్చించుకోడానికి ప్రశ్నలు

ఇది ఒక అధ్యయనం చేయడానికి మార్గదర్శకంగా ఉంచబడిన వాఖ్యానం, అనగా దీని అర్థము బైబిలును విశ్లేషించుకోడానికి నీవే సొంత బాధ్యను వహించవలసి ఉంటుంది. మనలో ప్రతి ఒక్కరు వారి వారికి ఇవ్వబడిన వెలుగులో నడవాలి. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ ఈ వ్యాఖ్యానంలో ప్రధానమైనవి. దీనిని నీవు ఒక వ్యాఖ్యానకుని కొరకు వదులుకొన కూడదు.

ఈ తర్కణకొరకు ఇవ్వబడిన ప్రశ్నలు ఈ గ్రంధములోని భాగము యొక్క ప్రధాన అంశాలను ద్వారా నీవు ఆలోచించుకొనడానికి సహాయపడడానికి ఇవ్వబడ్డాయి. అవి నిర్ధారకాలు కావు, అవి ఆలోచనను రేకెత్తించడానికి ఉద్దేశింపబడి ఉన్నాయి.

1. యెషయా 65-66 అధ్యాయాలలోని ప్రధాన సిద్ధాంతము ఏమిటి?
2. 65వ. అధ్యాయం యొక్క అన్యజనుల ఆరాదన ఆచారాలను పట్టిక చేయండి.
3. 65:1 మరియు 2 వచనాలు ఎవరిని సూచిస్తున్నది మరియు ఎందుకు?
4. 65వ. అధ్యాయం, ప్రత్యేకించి 10 మరియు 11 వచనాలలోని ప్రత్యేక ఏమిటి?
5. దేవుడు ఎందుకు క్రొత్త ఆకాశం మరియు క్రొత్త భూమిని సృష్టించాడు?
6. యెషయా 66: 19-23 యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

# అనుబంధము ఒకటి

# హెబ్రీ పద్యకావ్యానికి పరిచయము

I. పరిచయము

A. పాతనిబంధనలో 1/3 వ వంతు ఈ సాహిత్యమే ఉంటుంది. ప్రాముఖ్యముగా ''ప్రవచనాలు'' (అన్నీ అయితే హగ్గయి మరియు మలాకీలు పద్యాలను కలిగి ఉంటాయి) మరియు ''రచనలు'' బాగాలు సహజముగా హీబ్రూ వాక్యాలు కలిగి ఉంటాయి.

B. ఇంగ్లీషు పద్యకావ్యానికి ఇది భిన్నముగా ఉంటుంది. ఇంగ్లీషు పద్యాలు గ్రీకు మరియు లాటిన్ నుండి పెంపొందాయి, ఇవి ప్రధానంగా శబ్ద ఆధారితాలు. హీబ్రూ పద్యకావ్యాలు ఎక్కువ కనానీయుల పద్యకావ్యాలతో పోలిక కలిగి ఉంటాయి. తూర్పు సమీప ప్రాంతాలలో ఉచ్చారణ వరుసలు లేక ప్రాసలు ఉండవు (అయితే తాళము ఉంటుంది).

C. యుగారితులో పురావస్తు శాస్త్రముచే కనుగొనబడిన ఉత్తర ఇశ్రాయేలు (Ras Shamra) పా.ని. పద్యకావ్యాన్ని అర్థము చేసికొనుటకు చాలా సహాయము చేసింది. క్రీ.పూ. 15వ. శతాబ్దములో నుండి ఉన్న ఈ పద్యకావ్యముకు బైబిలు పద్యకావ్యమునకు స్పష్టమైన సాహిత్య సంబంధము కలిగి ఉంది.

II. పద్యకావ్యము యొక్క సహజలక్షణాలు

A. ఇది సంఘటితము

B. ఇది సత్యాన్ని, భావాలను లేక అనుభవాలను ఊహారూపంలో వివరిస్తుంది

C. ఇది ప్రాథమికంగా వ్రాయబడింది, చెప్పబడింది కాదు. ఇది ఉన్నతముగా నిర్మించబడింది. దీని నిర్మాణము క్రింది విధంగా తెలియపరచబడింది.

1. సమతౌల్యము కలిగిన వరుసలు (సంవాదిత్వము)
2. పదవిన్యాసము
3. శబ్దవిన్యాసము

III. నిర్మాణము (R. K. Harrison, Introduction To The Old Testament [ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్], 965-975 పేజీలు)

A. Bishop Robert Lowth తన పుస్తకము, *Lectures on the Sacred Poetry of the Hebrew* (లెక్చర్స్ ఆన్ ది సేక్రెడ్ పొయెట్రీ ఆఫ్ ది హీబ్రూస్) (1753) లో ఆలోచనలను సమతౌల్య వరుసలలో ఉంచిన మొదటి బైబిలు పద్యకావ్యము వ్రాసాడు. అనేక ఆధునికి ఇంగ్లీషు తర్జుమాలు చూపించడానికి వరుస పద్యకావ్యాలను రూపనిరూపణ చేశాయి.

1. పర్యాయపదాలు – వివిధ రకాల పదాలను ప్రయోగించి ఒకే భావాన్ని తెలియజేసిన వరుసలు
    a. కీర్తనలు 3:1; 49:1; 83:14; 103:13
    b. సామెతలు 19:5; 20:1
    c. యెషయా 1:3,10
    d. ఆమోసు 5:24; 8:10

2. విరుద్ధమైనవి – వ్యత్యాసము లేక సానుకూల లేక ప్రతికూల ధోఱణుల ద్వారా వ్యతిరేక భావాలను తెలియజేసే వరుసలు:
    a. కీర్తనలు 1:6; 90:6
    b. సామెతలు 1:29; 10:1,12; 15:1; 19:4
3. సంయోగిత – తదుపరి రటోయే వరుసలు భావాన్ని పెంపొందిస్తాయి – కీర్త. 1:1-2; 19:7-9; 29:1-2
4. చియాస్మిక్ – సందేశాన్ని అవరోహణ మరియు ఆరోహణ క్రమంలో తెలియజేస్తున్న పద్యకావ్య రూపకల్పన. ముఖ్య విషయము రూపకల్పన మధ్యలో ఉంటుంది.

B. A. Briggs in his book, *General Introduction to the Study of Holy Scripture* (జనరల్ ఇంట్రొడక్షన్ టు ది స్టడీ ఆఫ్ హోలీ స్క్రిప్చర్) (1899) హీబ్రూ పద్యకావ్యము పరిశీలలో మరొక స్థాయికి వెళ్ళింది:
1. చిహ్నమైన – ఒక ప్రకరణము అక్షరాక్షరము, రెండవది సాదృశ్యము, కీర్త. 42:1; 103:3.
2. విశేషదశ లేక మెట్ల-లాగా-వాక్యాలు ఆరోహణ తీరులో చెప్పబడ్డాయి, కీర్త. 19:7-14; 29:1-2; 103:20-22.
3. అంతర్ముఖమైన – వరుస వాక్యాలు, సహజముగా కనీసము నాలుగు, 1 కి 4 మరియు 2 కి 3లతో అంతర్మిణాల ద్వారా సంబంధము కలిగి ఉంటాయి, కీర్త. 30:8-10a

C. G. B. Gray తన పుస్తకము, *The Forms of Hebrew Poetry* (ది ఫార్మ్స్ ఆఫ్ హీబ్రూ పొయిట్రీ) (1915) సమతౌల్య వాక్యాల విధానము క్రింది వాటి ద్వారా మరింది పెంపొందించింది.
1. పూర్తి సమతౌల్యత – మొదటి వరుసలో వచ్చిన ప్రతి పదము రెండవ వరుసలో ఒక పదము ద్వారా మళ్ళీ లేక సమతౌల్యముగా చెప్పబడడము – కీర్త. 83:14 మరియు యెషయా 1:3
2. వాక్యము ఒకే పొడవు లేనప్పడు అసంపూర్తి సమతౌల్యత, కీర్త. 59:16; 75:6

D. ఈ రోజులలో హీబ్రూ సాహిత్య నిర్మాణ విధానమునకు గుర్తిపు అధికమవుతూ ఉంది, దీనిని చియాజమ్ అంటారు. ఇది ఇసుకగడియార ఆకృతిలో రూపొందించబడిన టేసిసంఖ్యను తెలియజేస్తుంది, ఇక్కడ మధ్య వరుస విశేషించి చెప్పబడుతుంది.

E. సహజముగా శబ్ద నమూనా రకాలు ఉంటాయి, అయితే తూర్పు పద్యకావ్యములో ఇవి ఎక్కువగా కనిపించవు
1. అక్షరమాల పైన విన్యాసాలు (బంధకావ్యము, చూ. కీర్తనలు 9; 34; 37; 119; సామె. 31:10 సగము; విలాపవాక్యాలు 1-4)
2. హల్లుల మీద విన్యాసము (అనుప్రాస, చూ. కీర్త. 6:8; 27:7; 122:6; యెషయా 1:18-26)
3. అచ్చుల మీద విన్యాసము (స్వారవృత్తి, చూ. ఆ.కా. 49:17; నిర్గ. 14:14; యెహెజ్కేలు 27:27)
4. విభిన్న అర్థాలతో ఒక రకమైన శబ్దాలనిచ్చే పదాలను తిరిగి ప్రయోగించుట మీద విన్యాసము (వాక్యశ్లేష)
5. ఉచ్చరించినప్పుడు వాటికివ్వబడిన పేరుకు తక్కట్టు వినిపించే పదాల మీద విన్యాసము (శ్లేషార్థక శబ్దము)
6. ప్రత్యేక ప్రారంభము మరియు ముగింపు (సంఘటితము)

F. పాతనిబంధనలో అనేక రకాల పద్యకావ్యాలు ఉన్నాయి. కొన్ని అంశ సంబంధితాలు, కొన్ని నిర్మాణ సంబంధతాలు:
1. సమర్పణ గీతాలు – సంఖ్యా. 21:17-18

2. పనికి సంబంధించిన గీతాలు – (న్యాయా. 9:27లో సూచించబడింది కానీ వ్రాయబడలేదు); యెషయా 16:10; యిర్మీయా 25:30; 48:33
3. వీరగాధలు – సంఖ్యా. 21:27-30; యెషయా 23:16
4. తాగుడు పాటలు – వ్యతిరేకార్ధక, యెషయా 5:11-13; ఆమోసు 6:4-7 మరియు సానుకూలార్ధక, యెషయా 22:13
5. ప్రేమ పద్యాలు – పరమగీతాలు, వివాహ రహస్యాలు – న్యాయా. 14:10-18, వివాహ గీతాలు – కీర్తనలు 45
6. విలాపాలు/విషాదగీతికలు - (2 సమూ. 1:17; మరియు 2 దిన. 35:25; 2 సమూ. 3:33; కీర్త. 27:28; యిర్మీయా 9:17-22; విలాపవాక్యాలు; యెహెజ్కేలు 19:1-14; 26:17-18; నెహెమ్యా 3:15-19 లలో సూచించబడింది, వ్రాయబడలేదు)
7. యుద్ధగీతాలు – ఆ.కా. 4:23-24; నిర్గ. 15:1-18,20; సంఖ్యా 10:35-36; 21:14-15; యెహోషువా 10:13; న్యాయా. 5:1-31; 11:34; 1 సమూ. 18:6; 2 సమూ. 1:18; యెషయా 47:1-15; 37:21
8. నాయకుల ప్రత్యేక ఆశీర్వాదాలు లేక దీవెనలు – ఆదికాండము 49; సంఖ్యా. 6:24-26; ద్వితీయోపదేశకాండము 32; 2 సమూ. 23:1-7
9. దివ్యజ్ఞాన పాఠ్యాలు – బిలాము, సంఖ్యా. 24:3-9
10. పవిత్ర పద్యాలు – కీర్తనలు
11. బంధకావ్య పద్యాలు – కీర్తనలు 9; 34; 37; 119; సామె. 31:10 సగము మరియు విలాపవాక్యాలు 1-4
12. శాపాలు – సంఖ్యా. 21:22-30
13. ఎత్తిపొడుపు పద్యాలు – యెషయా 14:1-22; 47:1-15; యెహెజ్కేలు 28:1-23
14. యుద్ధపద్యాల గ్రంధము (Jashar) – సంఖ్యా. 21:14-15; యెహోషువా 10:12-13; 2 సమూ. 1:18

IV. హీబ్రూ పద్యకావ్యాన్ని విశ్లేషించడానికి మార్గదర్శకాలు

A. చరణము లేక శ్లోకము యొక్క కేంద్ర సత్యము కొరకు చూడుము (గద్యభాగములో ఇది ఒక పేరాగ్రాఫ్ లాంటిది). పద్యాలను చరణాలగా మొదట గుర్తించింది RSV. ఇది మొదటి ఆధునికి తర్జుమా. అంతృష్టి తోడ్పాటుకు ఆధునిక తర్జుమాలను పోల్చిచూడండి.

B. అలంకారికి భాషను గుర్తించి, గద్యములో దీనిని తెలియజేయండి. ఈ రకమైన సాహిత్యము చాలా వరకు సంఘటితము, ఎక్కువ భాగము పాఠకుని పూరింపుకు వదిలివేయబడ్డాయని గుర్తించుకోండి.

C. నిడివైన అంశ-ఆధారిత పద్యాలను వాటి సహిత్య సందర్భాలతో (తరచూ మొత్తము గ్రంధము) మరియు చారిత్రాత్మక పరిస్థితులతో సంబంధింపజేయడానికి మరచిపోకండి.

D. న్యాయాధిపతులు 4 మరియు 5 అధ్యాయాలు పద్యకావ్యము ఎలా చరిత్రను తెలియజేస్తున్నదో తెలుసుకొనుటకు చాలా సహాయపడుతాయి. ఒక సంఘటనను గురించి న్యాయాధిపతులు 4వ. అధ్యాయం గద్యభాగముగాను 5వ. అధ్యాయం పద్యకావ్యముగాను ఉంది (అలాగే నిర్గమకాండము 14 & 15 పోల్చిచూడుము).

E. అంతర్లీనమైన సంవాదిత్వము యొక్క రకాన్ని, అవి పర్యాయపదాలైనా, విరుద్ధమైనవైనా లేక సంధితమైనవైనా గుర్తించడానికి ప్రయత్నించండి. ఇది చాలా ముఖ్యము.

# అనుబంధం రెండు

# పాత నిబంధన ప్రవచనమునకు పరిచయము

I. పరిచయము

A. ప్రారంభవాఖ్యలు

1. ప్రవచనములను ఎలా విశ్లేషించాలి అనే విషయంలో విశ్వాసుల సమాజము ఒక ఏకాభిప్రాయానికి రాలేదు. యుగాల తరబడి ఒక శాస్త్రసమ్మతముగా ఇతిర సత్యాలను రూపొందించారు, కాని దీనిని మాత్రము నిర్మించలేదు.

2. ఇక్కడ అనేక పా.ని. ప్రవచనాల యొక్క బాగా నిర్వచింపబడిన స్థాయిలు ఉన్నాయి

a. పూర్వాచారపరాయణము (సౌలు రాజుకు ముందు)

1) వ్యక్తులు ప్రవక్తలుగా పిలువబడడం

a) అబ్రహాము – ఆది. 20:7

b) మోషే - 12:6-8; ద్వితీ. 18:15; 34:10

c) అహరోను – నిర్గ. 7:1 (మోషే యొక్క ప్రతినిధి)

d) మిర్యాము – నిర్గ. 15:20

e) మేదాదు మరియు ఎల్దాదు – సంఖ్యా. 11:24-30

f) దెబోరా – న్యాయా. 4:4

g) పేరు తెలియదు – న్యాయా. 6:7-10

h) సమూయేలు – 1 సమూ. 3:20

2) ఒక సమూహకంగా ప్రవక్తలకు సూచనగా – ద్వితీ. 13:1-5; 18:20-22

3) ప్రవక్తల గుంపులు లేక శ్రేణి - 1 సమూ. 10:5-13; 19:20; 1 రాజులు 20:35,41; 22:6,10-13; 2 రాజులు 2:3,7; 4:1,38; 5:22; 6:1, మొ.

4) మెస్సయ ఒక ప్రవక్తగా పిలువబడ్డాడు – ద్వితీ. 18:15-18

b. వ్రాయబడని చక్రవర్తుల ప్రవక్తలు (వారు రాజుల వలె చెప్పబడ్డారు)

1) గాదు – 1 సమూ. 7:2; 12:25; 2 సమూ. 24:11; 1 దిన. 29:29

2) నాతాను – 2 సమూ. 7:2; 12:25; I రాజులు 1:22

3) అహీయా – 1 రాజులు 11:29

4) హనాను – 1 రాజులు 16:1,7,12

5) పేరు తెలుపబడలేదు – 1 రా. 18:4,13; 20:13,22

6) ఏలియా – 1 రా. 18 – 2 రా. 2

7) మీకాయా – 1 రా. 22

8) ఎలీషా – 2 రా. 2:8,13

c. సాంప్రదాయక వ్రాతల ప్రవక్తలు (వారు రాజులుగాను, దేశముగాను ప్రస్తావించబడ్డారు): యెషయా-మలాకీ (దానియేలు తప్ప)

B. బైబిలు సంబంధిత పదాలు

1. *ro'eh* = దూరదర్శి,1 సమూ. 9:9. ఈ సూచిన దానంతట అదే *Nabi* అనే పదానికి పరివర్తన చెందుచున్నది. *Ro'eh* అనే పదము ''చూచూటకు'' అనే మామూలు పదము నుండి వచ్చింది. ఈ వ్యక్తి దేవుని మార్గాలను, ప్రణాళికలను అర్థము చేసికొని, దేహములో దేవుని చిత్తాన్ని స్థిరపరచుటకు సంప్రదింపులు చేస్తాడు.
2. *hozeh* = దూరదర్శి 2 సమూ. 24:11. ఇది ప్రాథమికంగా *ro'eh* పదానికి సమాంతర పదము. ఇది ''చూచుటకు'' అనే అరుదైన పదము నుండి వచ్చింది. తరచూ ప్రవక్తలను సూచించుటకు అసమాపక క్రియ ను వాడబడింది.
3. *nabi'* = ప్రవక్త, అకాడియన్ క్రియ *nabu* కు సంబంధించినది = ''పిలుచుటకు'' మరియు అరాబిక్ *naba'a* = ''ప్రకటించుటకు''. పాతనిబంధనలో ఒక ప్రవక్త హోదాను సూచించుటకు చాలా ఎక్కువగా వాడే పదమిది. ఇది 300 పర్యాయాలకు మించి వాడబడినది. ఖచ్చితమైన శబ్దలక్షణము ఎంటో చెప్పలేము కాని ''పిలుచుటకు'' అన్నది ప్రస్తుతానికి సరిపోయిన అర్థము. బహుశా దీనిని బాగా అర్థము చేసికోవాలంటే అహరోను ద్వారా ఫరోతో మోషేకున్న సంబంధాన్ని తెలియజేయడానికి యెహోవా వివరణ దీనికి సరిపోతుంది (చూ. నిర్గ. 4:10-16; 7:1; ద్వితీ. 5:5. ఎవరైతే దేవుని కొరకు దేవుని ప్రజలతో మాట్లాడుతాడో ఆయన ఒక ప్రవక్త (ఆమోసు 3:8; యిర్మీయా 1:7,17; యెహెజ్కేలు 3:4)
4. 1 దిన. 29:29లో ప్రవక్త యొక్క అఫీసుకు సంబంధించిన మూడు పదాలు వాడబడ్డాయి; సమూయేలు – *Ro'eh*; నాతాను – *Nabi'* మరియు గాదు – *Hozeh.*
5. దేవుని తరుపున మాట్లాడే వానికి *'ish ha – elohim,* ''దేవుని మనిషి'' అనేవి విస్తృత హోదా. పా.ని.లో 76 పర్యాయాలు ''ప్రవక్త'' అనే భావముతో ఇది వాడబడింది.
6. ''ప్రవక్త'' అనే పదము గ్రీకు నుండి పుట్టింది. ఇది (1) *pro* = ''ముందు'' లేక ''కొరకు'' (2) *phemi* = ''మాట్లాడుట'' నుండి వచ్చింది.

II. ప్రవచనానికి నిర్వచనము

A. ''ప్రవచనము'' అనే పదానికి ఇంగ్లీషులో కంటే హీబ్రూలో విస్తృతమైన అర్థసంబంధము ఉంది. యెహోషువా నుండి రాజులు వరకు ఉన్న చారిత్రక పుస్తకాలు (రూతు తప్ప) అన్ని యూదుల ద్వారా ''మునుపటి ప్రవక్తలు'' అని ముద్రవేయబడినాయి. అబ్రహాము (ఆ.కా. 20:7; కీర్త. 105:5) మరియు మోషే (ద్వితీ. 18:18) రెండూ కూడా ప్రవక్తలు అని చెప్పబడ్డాయి (మిరియాము కూడా, నిర్గ. 15:20). కాబట్టి ఇంగ్లీషులో ఇవ్వబడిన ఊహాజనిత నిర్వచన విషయములో జాగ్రత్త పడుడి!

B. ''ప్రవచనాతత్వాన్ని ఒక శాస్త్రబద్ధముగా నిర్వచించాలంటే దేవుని అక్కర, దేవుని ఉద్దేశము, దేవుని భాగస్వామము విధానముల ద్వారా చరిత్రను అర్థముచేసికొనుటగా చెప్పుకొనవచ్చును'' (*Interpreter's Dictionary of the Bible* [ఇంటర్ప్రెటర్స్ డిక్షనరీ ఆఫ్ ది బైబిల్], వా.3, పే. 896.

C. ''ప్రవక్త ఇటు ఒక తత్వవేత్తకాని అటు ఒక నిర్దేశికమైన మత వేదాంతి కాని కాడు కానీ ఒక ఒడంబడిక ఉన్న మధ్యవర్తి. ఆయన దేవుని ప్రజలను వారి భౌష్యత్తు సరిగా ఉంచుటకు వారి వర్తమానమును సంస్కరించుటకు దేవుని వాక్యమును అందించేవాడు'', (''ప్రవక్తలు మరియు ప్రవచనాలు'' *Encyclopedia Judaica* [ఎన్సైక్లోపీడియా జొడాయిక] వా. 13 పే. 1152.

III. ప్రవచనాల ఉద్దేశము

A. దేవుడు తన ప్రజలతో మాట్లాడడానికి ప్రవచనాలు ఆయనకు ఉన్న ఒక మార్గము. వారున్న ప్రస్తుత పరిస్థితులలో వారికి మార్గదర్శకాలు ఇవ్వడానికి, వారి జీవితాలలో మరియు సంఘటనలలో తన వశమై ఉన్న నిరీక్షణ ఇవ్వడానికి ఇది మార్గము. వారి సందేశము ప్రధానముగా సామూహికము. ఇది హెచ్చరించుటకు, ప్రోత్సహించుటకు, విశ్వాసము, పశ్చాత్తాపము కలిగించుటకు అలాగే దేవుని ప్రజలకు తనను గురించి తన ప్రణాళికలను గురించి తెలియజేయడానికి ఉద్ధేశింపబడింది. వారు దేవుని ప్రజలను దేవుని ఒడంబడికల పట్ల భక్తిశ్రద్ధలలో పట్టి ఉంచుతారు. ఇది తరచూ దేవుని పక్షాన మాట్లాడేవానిని దేవుడు ఎన్నుకొనుటకు కూడా ఇది ఉపయోగించబడుతుందని కూడా దీనికి జతచేయాలి (ద్వితీ. 13:1-3; 18:20-22). ఇది చివరికి మెస్సయను చూచించునట్లు తీసికోబడింది.

B. తరచూ. ప్రవక్తలు అప్పటి చారిత్రక, మతతత్వ సంక్షోభాలను తీసికొని, దీనిని అంత్యకాలానికి యుక్తిపరుస్తారు. ఈ అంత్యకాల చారిత్రక దృష్టి మరియు దైవ ఎన్నిక, ఒడంబడిక వాగ్దానాలు యూదులలో అసమానమై ఉన్నాయి.

C. ఈ ప్రవక్తల కార్యాలు దేవుని చిత్తాన్ని తెలిసికొనుటకు ఒక మార్గము వలె ప్రధాన యాజకుల విధులను సమతౌల్యపరచి (యిర్మీయా 18:18) అపహరిస్తుంది. ఈ యురిమ్ తుమిమ్ (భవష్యత్తును తెలిపే ఒక విశేష అభరణము) దేవుని తరుపున మాట్లాడే వాని  సందేశాన్ని అతిశయింపజేస్తుంది. మలాకీ తరువాత ఇశ్రాయేలీయుల నుండి ప్రవక్తల విధులు కూడా వెళ్ళిపోయాయి. 400 వందల సంవత్సరాల వరకు బాప్తిస్మమిచ్చు యోహానుతో వరకు ఇది మళ్ళీ కనిపించలేదు. పా.ని. ''ప్రవచన'' తలాంతులు క్రొ.ని.కు ఎలా సంబంధించి ఉన్నయో చెప్పడము కష్టము. క్రొత్తనిబంధన ప్రవక్తలు (అ.కా. 11:27-29; 13:1; 15:32; 1 కొరింథీ. 12:10,28-29; 14:29,32,37; ఎఫెసీ. 4:11) క్రొత్త బయలుపాటును  లేక లేఖనాలను బయలుపరచే వారు కాదు కానీ రాబోయే విషయాలను తెలిపేవారు, ఒడంబడిక పరిస్థితులలో దేవుని చిత్తాన్ని ముందుమాటగా చెప్పేవారు.

D. ప్రవచనము యొక్క లక్షణము ప్రత్యేకించి లేక ప్రధానముగా భౌష్యత్తును గురించి తెలియజేయడము కాదు. తన కార్యాన్ని, తన సందేశాన్ని దృడపరచుకోడానికి భౌష్యత్తును గురించి చెప్పడము అనేది ఒక్ మార్గము, అయితే ''మెస్సయ గురించిన పా.ని. ప్రవచనాలు 2% కంటే తక్కువ ఉండటము. ప్రత్యేకించి క్రొత్త నింబంధన యుగమును గురించి 5% కంటే తక్కువ ఉండటము, రాబోవు సంఘటనలను గురించి 1% కంటే తక్కువ ఉండటము గమనించి తీరాలి''. (Fee & Stuart, *How to Read the Bible For All Its Worth* [హౌటు రీడ్ ది బైబిల్ ఫర్ ఇట్స్ వొర్ద్], పే. 166).

E. ప్రవక్తలు ప్రజలకు దేవుడిని తెలియజేస్తుండగా, యాజకులు ప్రజలను దేవునికి తెలియజేస్తారు. ఇది ఒక సాధారణ వ్యాఖ్య. హబకక్కూ వలె ఇక్కడ కొన్ని మినహాయింపులు ఉన్నాయి. ఆయన దేవుడ్ని ప్రశ్నలు అడిగాడు.

F. ప్రవక్తలను అర్ధము చేసికొనుటకు కష్టము. ధీనికి ఒక కారణము ఏమిటంటే వారి పుస్తకాలు ఎలా నిర్మించబడ్డాయో మనకు తెలియదు. అవి క్రమముగా పొందుపరచలేదు. అవి ప్రాతి పదికగా ఉన్నట్లు కనిపించినా, అవి ఒకడు అనుకొన్నట్లు ఉండము. తరచూ అక్కడ విశదమైన చారిత్రిక పరిస్థితి, కాల పరిధి లేక దైవవాక్యాల మధ్య స్పష్టమైన విభజనలు ఉండవు. ఈ పుస్తకాలు (1) ఒక్కసారే చదవడానికి పూర్తి చేయలేము; (2) అంశమువారి చదవుటకు; మరియు (3) ముఖ్యమైన సత్యాన్ని నిర్ధారించుటకు లేక ప్రతి దైవ వాక్యములో గ్రంధకర్త యొక్క ఉద్దేశము చెప్పడానికి కష్టము.

IV. ప్రవచనాల యొక్క లక్షణాలు

A. పాతనిబంధనలో ''ప్రవక్త'' మరియు ''ప్రవచనాలు'' విషయాలు అభివృద్ధి చెందినట్లు అనిపిస్తున్నది. ఇశ్రాయేలీ ప్రారంభములో ప్రవక్తల సహవాసము అభివృద్ధి చెందింది. వీరిని ఏలియా లేక ఎలీషా వంటి బలమైన ప్రజాకర్షణ కలిగిన నాయకులు నడిపించారు. కొన్నిసార్లు ఈ గుంపులను పిలవడానికి ''ప్రవక్తల కుమారులు'' అని చెప్పబడ్డారు (2 రాజులు 2). ఈ ప్రవక్తలు తన్మయత్వ రూపకాలను బట్టి లక్షింపబడ్డారు (1 సమూయేలు 10:10-13; 19:18-24).

B. ఏది ఎట్లున్నా, ఈ కాలము త్వర త్వరగా గతించి వ్యక్తిగత ప్రవక్తల కాలానికి వెళ్ళిపోయింది. రాజులచే గుర్తింపబడి, అంతఃపురాలలో నివసించే ప్రవక్తలు (యధార్థ ప్రవక్తలు, అబద్ధ ప్రవక్తలు ఇద్దరు) ఉండేవారు (గాదు, నాతాను). కొంతమంది స్వతంత్ర్య ప్రవక్తలు కూడా ఉండేవారు, కొన్నిసార్లు వీరు పూర్తిగా ఇశ్రాయేలు సమజముతో సంబంధము లేకుండా ఉండేవారు (ఆమోసు). వారిలో స్త్రీలు, పురుషులు ఇద్దరూ ఉండేవారు (2 రా. 22:14).

C. ప్రవక్త తరచూ భౌష్యత్తును గురించి బయలుపరచే వాడిగా ఉండేవాడు. తెలుపబడిన దానికి వెంటనే మనుష్యులు ప్రతిస్పంధించ వలసి ఉండేది. ఈ విశ్వవ్యాప్త అంత్యకాల ప్రణాళికలు పురాతన సమీప తూర్పు ప్రాంతాలలో ఎదురులేనివిగా ఉండేవి. ప్రవచన సందేశాలకు భావికతనము, ఒప్పంద భక్తిశ్రద్ధలకు జంట నాభులు (చూ. ఫీ మరియు స్టువర్ట్. 150 పే.). ప్రవక్తలు ప్రాధమికంగా సామూహికము అని ఇది సూచిస్తున్నది. వారు సహజముగా రాజ్యాన్ని ఉద్దేశించారు గాని ప్రత్యేకించి కాదు.

D. ఎక్కువ ప్రవచనాలు మాట ద్వారా చెప్పబడ్డాయి. ఆ తరువాత ఇది ఇతివృత్తము, కాలక్రమము లేక మనము పోగొట్టుకొనిన సమీప తూర్పు సాహిత్య ఇతర నిర్మాణక్రమాలకు ఉద్దేశాలకు కలపబడ్డాయి. ఇది చెప్పబడడాన్నిబట్టి ఇది వ్రాత వృత్తాంతముగా నిర్మించబడలేదు. అందుచేత ఒక ప్రత్యేక చారిత్రిక రూపకము లేకుండా దీనిని చదవడానికి, అర్థము చేపికొనడానికి కష్టమైంది.

E. వారి సందేశాలను అందించడానికి ప్రవక్తలు అనేక అనేక విధానాలను ఉపయోగించారు.

1. న్యాయస్థాన దృశ్యము – దేవుడు తన ప్రజలను న్యాయస్థానమునకు తీసికొని వెళ్ళుట, తరచూ ఇది విడాకుల కొరకు. యెహోవా తన భార్య (ఇశ్రాయేలీయులు) అవిశ్వాస్యత వలన ఆమెను విసర్జించాడు (హోషియా 4; మీకా 6).
2. అంత్యక్రియల విషాదగీతిక – ప్రత్యేక కొలమానమైన ఈ రకమైన సందేశము, దాని లక్షణము ''విపత్తు'' దీనిని ఒక ప్రత్యేక నిర్మానముగా ఉంచింది (యెషయా 5: హబకక్కూ 2).
3. ఒడంబడిక ఆశీర్వాద ప్రవచన ప్రకటన – ఒడంబడిక యొక్కనిబద్ధత లక్షణము విశేషించబడింది, పరిస్థితుల ప్రభావము ఇలు సానుకూలముగా గాని లేక వ్యతిరేకముగా గాని, భౌష్యత్తును గురించి తెలియజేయడానికి చెప్పబడ్డాయి (ద్వితీయోపదేశకాండము. 27-29).

V. ఒక నిజమైన ప్రవచనాన్ని పరిశోధించడానికి బైబిలుకు సంబంధించిన అర్హతలు

A. ద్వితీయోపదేశకాండము 13:1-5 (ప్రవచనాలు/సూచనలు ఏకదేవత్వ పవిత్రతకు జతచేయబడ్డాయి)

B. ద్వితీయోపదేశకాండము 18:9-22 (అబద్ధ ప్రవక్తలు/యధార్థప్రవక్తలు)

C. పురుషులు మరియు స్త్రీలు ఇద్దరు కూడా ప్రవక్తలు లేక ప్రవక్తనీలుగా పిలువబడ్డారు

1. మిర్యాము – నిర్గమకాండము 15
2. దెబోరా – న్యాయాధిపతులు 4:4-6
3. హుల్దా – 2 రాజులు 22:14-20; 2 దినవృత్తాంతములు 34:22-28

D. చుట్టుప్రక్కల సంస్కృతులలో ప్రవక్తలు దైవావిశేతాన్ని బట్టి పరీక్షింపబడేవారు. ఇశ్రాయేలీయులలో వార వీటి ద్వారా పరీక్షింపబడేవారు

1. ఒక మతసిద్ధాంతపరమైన పరీక్ష – యెహోవా నామాన్ని ఉపయోగించడమును బట్టి
2. ఒక చారిత్రాత్మక పరీక్ష – ఉన్నది ఉన్నట్లు చెప్పే ప్రవచనాలు

VI. ప్రవచనాలను వ్యాఖ్యానించుటకు సహాయపడే మార్గదర్శకాలు

A. ప్రతి ప్రవచనము యొక్క చారిత్రిక పరిస్థితులు, సాహిత్య సందర్భాలను గమనించి అసలు ప్రవక్త (ఎడిటర్) యొక్క ఉద్దేశాన్ని కనుగొనండి. సహజంగా ఇది ఏదో ఒక విధముగా మెస్సయా ఒడంబడికను ఇశ్రాయేలీయులు పాటించకుండా చేసింది.

B. పూర్తి ప్రవచనాన్ని చదివి, వ్యాఖ్యానించు, కేవలము ఒక భాగాన్ని మాత్రమే కాదు, మొత్తాన్ని ఒక్క అంశానికి సంగ్రహించు. ప్రక్కన ఉన్న ప్రవచనాలకు ఇది ఎలా సంబంధించి ఉందో చూడు. మొత్తము గ్రంధాన్ని సంగ్రహించు.

C. తనంతట తాను వాస్తవ ప్రయోగాన్ని చూపేంతవరకు వాస్తవ వ్యాఖ్యానమును ఊహించు; తరువాత వాస్తవ గద్య భాషలోనికి తీసికొని వచ్చుటకు ప్రయత్నించు.

D. చారిత్రిక దృశ్య, సమాంతర పార్శ్యభాగ వెలుగులోనికి సాంకేతిక క్రియగా విభజించు. ఇది పురాతన సమీప తూర్పు ప్రాంత సాహిత్యము, ప్రాశ్చాత్య లేక ఆదునికి సాహిత్యము కాదని గుర్తుంచుకో.

E. ప్రవచనాలను జాగ్రత్తతో పరిగణించు.

1. అవి ప్రత్యేకించి గ్రంధకర్త రోజులకు సంబంధించినవా?
2. ఇవి ఇశ్రాయేలీయుల యొక్క చరిత్రను క్రమంగా నెరవేర్చాయా?
3. అవి ఇంకా భౌష్యత్తులో జరగబోవు సంఘటనలగా ఉన్నాయా?
4. వాటికి సమకాలీక నెరవేర్పులు ఉన్నాయా, అయినా అవి భౌష్యత్తు నెరవేర్పులా?
5. సమాధానముల కొరకు బైబిలు గ్రంధకర్తలను తీసికోండి, ఆధునిక గ్రంధకర్తలను కాదు.

F. ప్రత్యేక అక్కరలు

1. ప్రతి స్పందన నిబద్ధతలను బట్టి ప్రవచనము అర్హమై ఉంటుందా?
2. ఒక ప్రవచనము ఎవరికి ఉద్దేశించి చెప్పబడినది అనే ఖచ్చితత్వము ఉంటుందా (మరియు ఎందుకు)?
3. ఇక్కడ బహువిధ నెరవేర్పుల కొరకు బైబిలుపరంగా మరియు/లేక చారిత్రపరంగా ఇవి ఉండే వీలుందా?
4. క్రొ.ని. గ్రంధకర్తలు దైవావేశముతో పా.ని. లోని అనేక మెస్సయను గురించిన మనము చూడలేని ప్రవచనాలను చూడగలిగారు.

VII. సహాయపడే పుస్తకాలు

A. Carl E. Armerding and W. Ward Gasque యొక్క *A Guide to Biblical Prophecy* (ఎ గైడ్ టు బిబ్లికల్ ప్రొఫెసీ)

B. Gordon Fee and Douglas Stuart వ్రాసిన *How to Read the Bible for All Its Worth* (హౌటు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వొర్థ్)

C. Edward J. Young వ్రాసిన *My Servants the Prophets* (మై సర్వెంట్స్ ది ప్రొఫెట్స్)

D. D. Brent Sandy వ్రాసిన *Plowshares and Pruning Hooks: Rethinking the Language of Biblical Prophecy and Apocalyptic* (ప్లోషేర్స్ అండ్ ప్రూనింగ్ హుక్స్: రిథింకింగ్ ది లాగ్వేజ్ ఆఫ్ బిబ్లికల్ ప్రొఫెసీ అండ్ అపోకలిప్టిక్)

E. D. Brent Sandy and Ronald L. Giese, Jr. చే వ్రాయబడిన *Cracking the Old Testament Code* (క్రాకింగ్ ది ఓల్డ్ టెస్టమెంట్ కోడ్).

# అనుబంధం మూడు

# ఒక క్లుప్త చారిత్రాత్మక అవలోకనము

మెసొపొటేమియా యొక్క అధికారము యొక్క చారిత్రాత్మక క్లుప్త అవలోకనము (ప్రాధమికంగా John Bright యొక్క *A History of Israel* [ఎ హిస్టరీ ఆఫ్ ఇశ్రాయేల్], పే. 462సగం లోని కాలాలను ఉపయోగించుకొని)

A. అష్షూరీయుల సాంమ్రాజ్యము (ఆది. 10-11):

1. సమేరీయులు/బబులోనీయుల సాంమ్రాజ్యము ద్వారా మతము మరియు సంస్కృతులు తీవ్రంగా ప్రభావితము చేయబడ్డాయి.
2. పరిపాలకుల మౌలిక జాబితా మరియు రమారమి కాలాలు:

a. 1354-1318 అష్షూర్-ఉబాలిత్ I:

(1) హిత్తీయుల పట్టణము కర్చేమిష్ ను జయించుట

(2) హిత్తీయుల ప్రభావాన్ని తగ్గించి, అష్షూరు ప్రభావము పెరగడం ప్రారంభమైంది

b. 1297-1266 అదార్ నిరారి I (బలమైన రాజు)

c. 1265-1235 షల్మానెజర్ I (బలమైన రాజు)

d. 1234-1197 తుకిల్తీ-నినుర్టా I

– దక్షణదిశగా బబులోనీయుల మొదటి విజయం

e. 1118-1078 తిగ్లాగ్-ఫిలేదార్ I

– మెసొపొటేమియాలో అష్షూరు గొప్ప బలమైనదిగా మారింది.

f. 1012- 972 అష్షూర్-రాబి II

g. 972- 967 అష్షూర్-రేష్-ఇస్సాయ్ II.

h. 966- 934 తిగ్లాత్-ఫిలేసర్ II.

i. 934- 912 అష్షూర్-డాన్ II.

j. 912- 890 అదాద-నిరారీ II.

k. 890- 884 తెకిల్టీ-నిరుర్టా II.

l. 890- 859 అష్షూర్-నాసిర్-అపాల్ II.

m. 859- 824 షల్మానెసెర్ III.

– 853 లోని క్వార్కార్ యుద్ధము

n. 824- 811 షమాషి-అదాద్ V.

o. 811- 783 అదాద్-నిరారీ III.

p. 781- 772 షాల్మానెసర్ IV.

q. 772- 754 అష్షూర్-డాన్ III.

r. 754- 745 అష్షూర్-నిరారీ V.

s. 745- 727 తిగ్లాత్-ఫిలేసర్ III:

(1) 2 రాజులు 15:19 లో దాని బబులోను సింహాసనము పేరుతో పిలువబడింది

(2) బహుబలమైన రాజు

(3) జయింపబడిన ప్రజలను వెళ్ళగొట్టే పద్ధతిని ప్రారంభించాడు

(4) క్రీ. పూ. 735లో "Syro-Ephramatic League" అనే అవతరణ ఉండేది, ఇది యోర్దాను గుండా యూఫ్రటీస్ నుండి ఐగుప్తు వరకు ఉన్న అందుబాటులోని మిలటరీనంతా ఒక్కటి చేయడానికి ప్రయత్నము చేస్తుంది, ఇలా చేయడంలో అభివృద్ధి చెందుతున్న అష్షూరు సైనిక బలాన్ని సమతౌల్యము చేయడమే ఇందులోని ఉద్దేశము. యూదా రాజైన ఆహాజు ఇందులో చేరడానికి విముఖుత చూపించి, ఇశ్రాయేలు మరియు సిరియా చేత ఓడింపబడ్డాడు. ఆయన యెషయా సలహాకు విరోదంగా తిగ్లాత్-ఫిలేసర్ III కు సహాయం కొరకు ఉత్తరం వ్రాసాడు (చూ. యెషయా 7-12).

(5) 732లో తిగ్లాత్-ఫిలేసర్ III సిరియా మరియ ఇశ్రాయేలు మీద దండెత్తి, గెలిచి, ఇశ్రాయేలు సింహాసనము మీద సామంతరాజు హోషయాను నియమించాడు (క్రీ. పూ. 732-722). వేలాది మంది యూదులు మిద్యానును బహిష్కరించబ్డారు (చూ. 2 రాజులు 15-16).

t. 727- 722 షాల్మనేజర్ V.

– హోషియా ఐగుప్తుతో సంధి చేసికొని, అష్షూరు చేత దాడికి గురియైయ్యాడు (చూ. 2 రాజులు 17).

u. 722- 705 సర్గోను II:

(1) షాల్మనేజర్ V ద్వారా ముట్టడి చేయబడిన మూడు సంవత్సరముల తరువాత, తన సైన్యాధిపతి మరియు తన వారసుడు సర్గోను II ఇశ్రాయేలు ముఖ్యపట్టణము సమరియాను జయించాడు. దాదాపు 27,000 మంది మిద్యానుకు బహిష్కరింపబడ్డారు.

(2) హిత్తీయుల సామ్రాజ్యము కూడా ఓడింపబడింది.

(3) 714-711 లో అష్షూరుకు మీదికి మరొక యోర్దాను దేశాలు మరియు ఐగుప్తు సమైఖ్యమైనాయి. ఈ సమైఖ్యత ""the Ashdod Rebellion" అని పిలువబడింది. ఇందులో యూదా యొక్క హిజ్కియా ప్రత్యక్షంగా పాలుగొన్నాడు. అష్షూరు అనేక పాలస్తీనా పట్టణాలను ముట్టడించి, ఓడించింది.

v. 705- 681 సన్హేరీబు:

(1) 705లో యోర్ధాను తీర దేశాలు మరియు ఐగుప్తు సంధిచేసికొని తన తండ్రి సర్గోను II తరువాత తిరుగుబాటు చేశాయి. ఈ తరుగుబాటుకు హిజ్కియా పూర్తి మద్దతు ఇచ్చాడు. 701 లో సన్హేరీబు దాడికి గుర్రైయ్యాడు. తిరుగుబాటు అణచివేయబడింది కాని దేవుని కార్యాన్ని బట్టి యెరూషలేము తప్పించబడింది (చూ. యెషయా 36:39 మరియు 2 రాజులు 18-19).

(2) ఆలాము మరియు బబులోనులో సన్హేరిబు కూడా తిరుగుబాట్లను అణచివేశాడు.

w. 681- 669 ఎస్సార్హదోన్:

(1) ఐగుప్తు మీద దాడిచేసి, జయించిన మొదటి అష్షూరీయుల రాజు

(2) ఆయన బబులోను మీద ఎంతో జాలికలిగి, దాని ముఖ్యపట్టణాన్ని మళ్ళీ కట్టించాడు.

x. 669- 663 అష్షూర్బానిపాల్:

(1) ఆయన ఎజ్రా 4:10లో  ఆస్నప్పరు అని కూడా పిలువబడ్డాడు

(2) ఆయన సహోదరుడు షామేష్-షమ్-ఉకిన్ బబులోను రాజుగా నియపించబడ్డాడు.  ఈయన అష్షూరు మరియు బబులోను మధ్య చాలాకాలము సమాధానాన్ని ఉంచాడు కాని దాని క్రింద సాగిన స్వతంత్ర్యత తన సహోదరుని ద్వారా 652లో పెల్లుబికి బయటికి వచ్చింది.

(3) తెబేసు యొక్క పతనము, 663

(4) ఏలాము ఓటమి, 653, 645

y. 633-629 అష్షూర్-ఎటిల్-ల్లాని.

z. 629- 612 సిన్-షార్-ఇష్కున్.

aa. 612- 609 అష్షూర్-ఉబాలిత్ II:

– 614 లో అష్షూరు మరియ 612 లోనెనేవే పతనమైన తరువాత హారానులో బహిష్కృతుడై ఉన్న రాజు సింహాసనమును అధిష్టించుట

B. క్రొత్త బబులోను యొక్క సామ్రాజ్యము:

1. 703- ? మెరోదొక్-బాలాదన్:

అష్షూరు శాసనాలకు విరోధంగా అనేక తిరుగుబాట్లను ప్రారంభించాడు.

2. 652 షమాష్-షమ్-ఉకిన్:

a. ఎస్సార్హదాన్ యొక్క కుమారుడు మరియు అష్షూర్బనిపాల్ యొక్క సహోదరుడు.

b. ఆయన అష్షూరుకు విరోధంగా తిరుగుబాటును లేవనెత్తాడు గాని ఓడిపోయాడు.

3. 626- 605 నబోపొలాసర్:

a. క్రొత్త బబులోనీయుల సామ్రాజ్యానికి ఈయనే మొదటి చక్రవర్తి.

b. ఈయన అష్షూరును దక్షిణ దిశగా దాడి చేయగా, మిద్యాను యొక్క సైయాక్సరస్ ఈశాన్యదిశనుండి దాడి చేశాడు.

c. 614 లో అష్షూరీయుల పాత ముఖ్య పట్టణము పతనముకాగా, 612 లో బలమైన క్రొత్త ముఖ్యపట్టణము నెనెవే పతనమైంది

d. మిగిలిన శేష అష్షూరు సైన్యము హారానుకు తిరోగమనం.  ఒక రాజును కూడా స్థాపించుకొన్నారు.

e. 608లో ఫరో నెకో II  (చూ. 2 రాజులు 23-29) మిగిలి శేషంగా ఉన్న అష్షూరు సైన్యానికి సహాయం చేయడానికి కావాతుగా వెళ్ళాడు ఎందుకంటే పెరుగుతున్న బబులోను బలానికి విరోధంగా ఒక తటస్థ ప్రాంతం నిర్మించుకొనే ఉద్దేశంతో యోషీయా, దైవభక్తిగల యూదా రాజు (చూ. 2 రాజులు 23), పాలస్తీనా ద్వారా ఐగుప్తు సైన్యము వెళ్ళడానికి అభ్యంతరపరచాడు.  అక్కడ ఒక మెగిదోలో ఒక చిన్న దొమ్మిలాంటి పోరాటం జరిగింది.  యోషీయాకు దెబ్బతగిలి, మరణించాడు (2 రాజులు 23:29-30).  ఆయన కుమారుడు, యెహోహాజు రాజు అయ్యాడు.  ఫరో నెకో II హారానులో అష్షూరు బలగాల నాశనాన్ని ఆపడానికి అక్కడకు ఆలస్యంగా వచ్చాడు.  ఆయన పట్టాభిషక్తుడైన నెబుకద్నేజరు II ఆదేశము మేరకు బబులోనీయుల బలగాలను నిర్వహిస్తూ ఉండినాడు.  అలాగే ఆయర 605లో యూఫ్రటీసు మీద ఉన్న కార్కెమిష్ లో ఘోరంగా ఓడింపబడ్డాడు.

ఆయన ఐగుప్తుకు తిరిగి వెళ్ళుతున్నప్పుడు యెరూషలేములో ఆగి పట్టణాన్ని కొల్లగొట్టికొని వెళ్ళాడు. ఆయన యెహోహాజును కేవలం మూడు నెలల తరువాత మార్చి, బహిష్కరించాడు. ఆయన యోషీయా మరొక కుమారుడు, యెహూయాకీను సింహాసనమెక్కించాడు (చూ. 2 రాజులు 23:31-35).

f. నెబుకద్నేజరు II ఐగుప్తీయుల సైన్యాన్ని దక్షణాన పాలస్తీన వరకు తరిమాడు అయితే ఆయన తన తండ్రి మారణ వార్త విని, బబులోనుకు తిరిగి వెళ్ళాడు.

ఆ తరువాత అదే సంవత్సరము ఆయన పాలస్తీనాకు తిరిగి వచ్చాడు. ఆయన యెహూయాకీనును యూదా సింహాసము కూర్చొండబెట్టాడు కాని అనేకమంది నాయకులైన పౌరులను మరియు అనేకమంది రాజకుటుంబ సభ్యులను బహిష్కరించాడు. దానియేలు మరియు తన స్నేహితులు ఈ బహిష్కరణలోని భాగమే.

4. 605-562 నెబుకద్నేజరు II:

a. 597-538 లో బబులోను పూర్తిగా పాలస్తీన ఆధీనంలో ఉండినది.

b. 597లో యెహూయాకీను యొక్క ఐగుప్తు పొత్తు వలన యెరూషలేము నుండి మరో దేశబహిష్కరణ జరిగింది (2 రాజులు 24). నెబుకద్నేజరు II యొక్క రాకడకు ముందే ఆయన మరణించాడు. ఆయన కుమారుడు యెహూయాకీను, తాను బబులోనుకు బహిష్కారణ అయ్యేంతవరకు మూడు నెలలు మాత్రమే రాజుగా ఉండినాడు. యెహిజ్కేలుతో పాటు పదివేలమంది పౌరులు Canal Kebar చేత బబులోనుకు సమీపములో పునర్నివాసులైనారు.

c. 586లో, ఐగుప్తుతో ఎత్తిపోతల కొనసాగింపు తరువాత, యెరూషలేము పట్టణము పూర్తిగా నాశనం చేయబడింది (2 రాజులు 25) అలాగే ఒక సామాన్యప్రజల సామూహిక బహిష్కరణ కూడా జరిగింది. యెహూకీను స్థానంలో వచ్చిన జెదేకియా బహిష్కరించబడి, గెదల్యాను గవర్నరుగా నియమించబడ్డాడు.

d. గెదల్యాను యూదావారి విద్రోహ సైనికబలగాలచేత చంపబడ్డాడు. ఈ బలగాలు ఐగుప్తుకు పారిపోయి, యిర్మియాను తమతో రమ్మని బలవంతము చేశారు. నెబుకద్నేజరు నాల్గవసారి దండెత్తి (605, 596, 586, 582) మిగిలి, కనబడిన ప్రతి యూదుని బహిష్కరించాడు.

5. 562-560 ఎవిల్-మెరోదాక్, ఇంకా ఎవీల్మెరోదకు అని కూడా పిలువబడ్డాడు

– ఆయన యెహూకీను చెరశాల నుండి విడుదల చేశాడు కాని అయితే అయన బబులోనులోనే ఉండిపోవలసి వచ్చింది (చూ. 2 రాజులు 25:27-30; యిర్మియా 52:31).

6. 560-556 నెరిగ్లిసార్.

– ఈయన యెరూషలేమును ధ్వంశం చేసిన నెబుకద్నేజరు యొక్క సైన్యాధిపతి

7. 556- లబాస్కీ-మార్డూ

– ఈయన Neriglissa యొక్క కుమారుడు కాని కేవలం తొమ్మిది నెలలలోనే హత్యచేయబడ్డాడు

8. 556-539 నబోనిదస్:

a. నబోనిదస్ ఒక రాజకుటుంబానికి సంబంధించిన వాడు కాడు కాబట్టి ఈయన నెబుకద్నేజరు II యొక్క కుమార్తెను వివాహమాడాడు.

b. అతని కాలంలో ఎక్కవ భాగం తేమా లోని చంద్ర దేవుడు *Sin* నకు దేవాలయము కట్టించడానికే ఖర్చుచేశాడు. ఆయన ఈ దేవత యొక్క ప్రధాన యాజకురాలు యొక్క కుమారుడు. ఇదే ఆయనను బబులోను ప్రధాన దేవుడు, మార్దక్ యొక్క యాజకులకు శత్రువుగా చేసింది.

c. ఎక్కువకాలం ఆయన తిరుగుబాట్లను అణచివేయడానికి మరియు రాజ్యాన్ని సుస్థిరంచేయడానికే ఖర్చుచేశాడు

d. ఆయన తేమాకు కదలి వెళ్ళి, ముఖ్యపట్టణము బబులోనులో తన కుమారుడు బెల్షాజరుకు రాజ్యభారాన్ని అప్పజెప్పాడు (చూ.దాని. 5)

9. ? – బెల్షేజరు (సహ-పరిపాలకుడు)

- బబులోను పట్టణము గుటియమ్ యొక్క గిబ్రియాస్ ఆధ్వర్యంలో మెదో-పర్షియా సైన్యానానికి అతి సుళువుగా చేజిక్కింది. ఆయన యూఫ్రటీసు జలాలను దారి మార్చి, పట్టణాన్ని నిరభ్యంతరముగా చేజిక్కించుకొన్నాడు. పట్టణము యొక్క యాజకులు మరియు ప్రజలు పర్షియన్లను మర్దూకు యొక్క విమోచకులు మరియు పునరుద్ధారకుల వలె భావించారు. గోబ్రియాస్ కోరెషు II చేత బబులోను యొక్క గవర్నరుగా నియమించబడ్డాడు. లేక దాని. 5:31 మరియు 6:1 లోని ‘‘దర్యావేషు’’ ఈ గోబ్రియాస్ కావచ్చు. దర్యావేషు అనగా ‘‘రాజసంబంధికుడు’’ అని అర్థము.

C. మిద్యా-పర్షియా సామ్రాజ్యము: కోరెషు II ఉదయించిన తీరు యొక్క అవలోకనము (యెషయా 44:28; 45:1-7):

1. 625-585 సైయాక్సరస్ మెదియాకు రాజుగా ఉండినాడు, బబులోనును ఓడించడానికి అష్షూరుకు సహాయం చేసింది ఈయనే.
2. 585-550 అష్టియాజస్ మెదియాకు రాజుగా ఉండినాడు. కోరషు మాన్డేనా చేత ఆయన మనుమడు.
3. 550-530 అన్షామ్ యొక్క కోరషు II తిరుగుబాటు చేసిన సామంతరాజు.
    a. నబానిదస్, బబులోనీయుల రాజు, కోరషుకు మద్దతునిచ్చాడు.
    b. కోరేషు II అష్టియాజస్ ను సింహాసనమును దింపాడు
    c. నిబోనిదస్, బాలాన్ని పుంజుకోవడం కొరకు ఈ క్రిందివారితో పొత్తు పెట్టుకొన్నాడు:
        (1) ఐగుప్తు
        (2) క్రొయెసస్, లిదియా యొక్క రాజు (చిన్న ఆసియా).
4. 547-కోరేషు II సార్దీసు మీద దండెత్తాడు (లిదియా ముఖ్యపట్టణము)
5. నవంబరు 2, 539, గుటియమ్ యొక్క గోబ్రియాస్, కోరేషు సైన్యముతో కలిసి, నిరభ్యంతరంగా బబులోనును చేపట్టాడు. గోబ్రియాస్ బబులోనుకు గవర్నరు అయ్యాడు.
6. 539-అక్టోబరులో, కోరేషు II ‘‘చక్రవర్తి’’ వ్యక్తిగతంగా ఒక విమోచకుడుగా ప్రవేశించాడు. జాతి సమూహాల పట్ల తన దయగత విధానం ఒక జాతి పద్ధతిగా ఉండిన బహిష్కరణను తల్లక్రిందుల చేసింది.
7. 538-యూదులు మరియు ఇతరులు తిరిగి స్వస్థాలానికి రావడానికి అనుమతింపబడ్డారు మరియు వారి సొంత దేవాలయాలను మళ్ళీ కట్టుకొన్నారు.
8. 530-కోరేషు కుమారుడు, కాంబిసస్ II, ఆయన వారసుడైయ్యాడు.
9. 530-522 కాంబిసస్ II యొక్క పరిపాలన.

– ఐగుప్తీయుల సామ్రాజ్యము 525 లో మెదో-పర్షియనుల సామ్రాజ్యానికి కలపబడింది.

– బహుశా ఆత్మహత్య చేసికొని ఉండచ్చు.

10. 522-486 డేరియస్ I పరిపాలించడానికి ప్రారంభించాడు

a. ఈయన రాజవంశస్థుడు కాడు, కానీ ఒక సైనికాధికారి.

b. ఈయన పర్షియా సామ్రాజ్యాన్ని సత్రాప్స్ కొరకు ఉండిన కోరేషు యొక్క ప్రణాళికలను ఉపయోగించి నిర్వహించాడు (చూ. ఎజ్రా 1-6; హగ్గయి; జకర్యా).

c. ఈయన లిదియా వలె నాణ్యములను ముద్రించాడు

11. 486-465 జెర్జెక్స్ I:

a. ఐగుప్తీయుల తిరుగుబాటును అణచివేశాడు

b. గ్రీసును ముట్టడించి పర్షియా కలను నెరవేర్చాలనుకొన్నాడు అయితే 480లో థెర్మోపోలీతో మరియు 479 లో సలామిస్ యుద్ధాలలో ఓడింపబడ్డాడు.

c. బైబిలులో ఆహాషురస్ అని పిలువబడిన ఎస్తేరు యొక్క భర్త 465లో హత్యచేయబడెను.

12. 465-424 అర్తహషస్త I పరిపాలించెను (చూ. ఎజ్రా 7-10; నెహెమ్యా; మలాకీ):

a. గ్రీకులు పోలోపయుసియను పౌర యుద్ధాలు ఎదుర్కొనేవరకు ముందుకు సాగారు.

b. గ్రీసు విభజింపబడింది (అతేనియన్లు – పోలోపనీసియనులు).

c. దాదాపు 20 సంవత్సరములు గ్రీకు పౌరయుద్ధాలు కొనసాగాయి.

d. ఈ కాలములో యూదా సమాజము బలం పుంజుకొంది.

13. 423-404 దర్యేషు II పరిపాలించెను.

14. 404-358 హర్తహషస్త II పరిపాలించెను

15. 358-338 హర్తహషస్త III పరిపాలించెను.

16. 338-336 ఆర్సెస్ పరిపాలించెను

17. 336-331 దర్యేషు III పరిపాలించెను.

D. ఐగుప్తు యొక్క అవలోకనము:

1. హిక్సోసస్ (కాపరుల రాజులు – సెమెటికు పరిపాలకులు)- క్రీ. పూ. 1720/10-1550

2. 18వ. రాజవంశము (క్రీ. పూ. 1570-1310)

a. 1570-1546 ఆమోసిస్

b. 1546-1525 అమోనిఫిస్ I (అమెన్హోటెప్ I).

c. 1525-1494 తుత్మోసిస్ I

d. ? తుత్మోసిస్ II

e. ? హాట్షెప్సుట్

f. 1490-1435 తుత్మోసిస్ III

g. 1435-1414 అమోనిఫిస్ II

h. 1414-1406 తుత్మోసిస్ IV

i. 1406-1370 అమోనిఫిస్ III

j. 1370-1353 అమోనిఫిస్ IV (అకేనాటెన్)

k. ? స్మెన్కారే

l. ? తుతాన్కమన్

m. ? అయి

n. 1340-1310 హరేమ్హాబ్

3. 19వ. రాజవంశము (క్రీ.పూ. 1310-1200)

a. ? రమేసేస్ I

b. 1309-1290 సేతి I

c. 1290-1224 రమేసేస్ (రమేసెస్ II)

d. 1224-1216 మర్నిప్తా (మరేన్ప్తా)

e. ? అమేన్మెసస్

f. ? సేతి II

g. ? సిప్తా

h. ? టెవోస్రెట్

4. 20వ. రాజవంశము (క్రీ. పూ. 1180-1065):

a. 1175-1144 రమేసస్ III

b. 1144-1065 రమేసస్ VI –XI

5. 21వ. రాజవంశము (క్రీ. పూ. 1065-935):

a. ? స్మెన్డెస్

b. ? హెరిహోర్

6. 22వ. రాజవంశము (క్రీ.పూ. 935-725 – లిబ్యాన్):

a. 935-914 షిషాక్ (షూసెన్క్ I లేక షెషాంగ్ I)

b. 914-874 ఒసోర్కోన్ I

c. ? ఒసోర్కోన్ II

d. ? షోష్నెక్ II

7. 23వ. రాజవంశము (క్రీ. పూ. 759-715 – లిబ్యాన్)

8. 24వ. రాజవంశము (క్రీ. పూ. 725-709)

9. 25వ. రాజవంశము (క్రీ. పూ. 716/15-663 – ఇథియోపీయుడు/నుబీయనుడు):

a. 710/09-685/84షెబాకో (షబాకు)

b. 696/95-685/84 షెబ్టెకో (షెబిట్కూ)

c. 690/89, 685/84 -664 తిర్హాకా (తహర్కా)

d. ? తంతామన్

10. 26వ. రాజవంశము (క్రీ. పూ. 663-525 – సైటిక్):

a. 663-609 సమెంటకస్ I (సమ్టిక్)

b. 609-593 నెకో II (నెఖో)

c. 593-588 సమెంటికస్ II (సమ్టిక్)

d. 588-569 అప్రీస్ (హోఫ్రా)

e. 569-525 అమాసిస్

f. ? సెమింటికస్ III (సమ్టిక్)

11. 27వ. రాజవంశము (క్రీ. పూ. 525-401 – పెర్షియను):

a. 530-522 కాంబిసస్ II (కోరేషు II యొక్క కుమారుడు)

b. 522-486 దర్వేషు I

c. 486-465 జెర్జెస్ I

d. 465-424 ఆర్టేజెర్జెస్ I

e. 423^404 దర్వేషు II

*వివిద వంశక్రామాల కొరకు *Zondervan's Pictorial Bible Encyclopedia* (జోన్డర్వాన్ యొక్క పిక్టోరియల్ బైబిల్ ఎన్సైక్లోపీడియా), వా. 2 పే. 231.

E. గ్రీసు యొక్క అవలోకనము:

1. 359-336 మెసెదోను యొక్కర ఫిలిప్పు II

a. గ్రీసును నిర్మించాడు.

b. 336లో హత్యచేయబడ్డాడు.

2. 336-323 అలెగ్జాండరు II ‘‘చక్రవర్తి’’ (ఫిలిప్పు యొక్క కుమారుడు):

a. ఇసూస్ యుద్ధములో పర్షియా రాజు, దర్వేషు II తరిమికొట్టబడ్డాడు.

b. 33/34 సంవత్సరముల వయస్సులో జ్వరముతో 323లో మరణించాడు.

c. ఆయన మరణంతో ఆయన సైనికాధికారులు సామ్రాజ్యాన్ని పంచుకొన్నారు:

(1) కాసెండర్ – మాసిదోనియా మరియు గ్రీసు

(2) లిసిమకస్ – త్రాస్

(3) సెలికస్ I – సిరియా మరియు పాలస్తీన

(4) టొలేమీ – ఐగుప్తు మరియు పాలస్తీన

(5) ఆంటిగోనస్ – చిన్న ఆసియా (ఆయన ఎంతో కాలము లేడు)

3. పాలస్తీనాను అధుపులో ఉంచుకోడానికి సెలిసిడ్స్ వర్సెస్ ప్టోలిమిస్

a. సిరియా (సెలిసిడ్ పరిపాలకులు):

(1) 312-280 సెలికస్ I

(2) 280-261 అంధియోకస్ I సోస్టర్

(3) 261-246 అంధియోకస్ II తియోస్

(4) 246-226 సెలికస్ II కలినకస్

(5) 226-223 సెలికస్ III సెరానస్

(6) 223-187 అంధియోకస్ III చక్రవర్తి

(7) 187-175 సెలికస్ IV ఫిలోపటర్

(8) 175-163 అంధియోకస్ IV ఎపిఫేనస్

(9) 163-162 అంధియోకస్ V

(10) 162-150 దెమెత్రియస్ I

b. ఐగుప్తీయ (టొలేమాయిక్) పరిపాలకులు:

(1) 327-285 టొలేమీ I సోటెర్

(2) 285-246 టొలేమీ II ఫిలదెల్ఫస్

(3) 246-221 టొలేమీ III ఎవెగేటస్

(4) 221-203 టొలేమీ IV ఫిలోపటర్

(5) 203-181 టొలేమీ V ఎఫిఫేనస్

(6) 181-146 టొలేమీ VI ఫిలోమెటార్

c. క్లుప్త అవలోకనము:

(1) 301 – టొలేమీ పరిపాలన క్రింద పాలస్తీన సంవత్సరాల కొద్దీ పరిపాలింపబడింది

(2) 175-163 అంథికస్ IV ఎఫిపేనస్, 8వ. సెలేసిడ్ పరిపాలకుడు, హెలెనైస్ యూదులను బలవంతముతో కోరుకొన్నాడు, అవసరమైతే:

a) వ్యాయామశాల కట్టించాడు.


దేవాలయములో జియస్ ఒలింపస్ యొక్క అన్య పీఠాన్ని కట్టించాడు

# అనుబంధం నాలుగు

## చార్టులు

### పాతనిబంధన కాలక్రమరేఖ

(తదుపరి పేజీలో)



యెరూషలేము ప్రాకారములు - నెహెమ్యా
మూడవ తిరుగు ప్రయాణం - ఎజ్రా
రెండవ తిరుగు ప్రయాణం - జెరుబ్బాబెలు
మొదటి తిరుగు ప్రయాణం- షెష్బజరు
మలాకీ
దర్యావేషు I (P)
కాంబీసు II (P)
కోరేషు II (P)
బెల్షజరు (B)
నెబోనిడసు (B)
నెబుకద్నెజరు (B)
నెబోపొలాజరు (B)
అష్షూర్బనిపాలు (A)
ఎస్సార్హద్దోను (A)
సన్హెరీబు (A)
సర్గోను II (A)
షల్మనజారు V (A)
తిగ్లత్పిలెసెరు III (A)
యోనా
ఆమోసు
హోషేయ
యెషయా
మీకా
యిర్మీయా
యెహెజ్కేలు
దానియేలు
ఇశ్రాయేలు
యూదా
1 & 2 రాజులు
2 దినవృత్తాంతములు
1 & 2 సమూయేలు
1 దినవృత్తాంతములు
p - గెదల్యాను (P)
o - సిద్కియా (J)
n - యెహోయాకీము (J)
m - యెహోయాకీము (J)
l - యెహోయాహాజు (J)
k - యోషీయా (P)
j - మనష్షే (J)
i - హిజ్కియా (J)
h - ఉజ్జియా (J)
g - యరోబాము II (I)
f - అహాబు (I)
e - యరోబాము I (I)
d - రెహబాము (J)
c - సొలొమోను (UM)
b - దావీదు (UM)
a - సౌలు (UM)
యోబు
ఆదికాండము 1-11
ఆది. 12-50
బాబెలు గోపురము (4)
నోవహు జలప్రళయము (3)
మానవ పతనము (2)
సృష్టి (1)

# బబులోనీయుల, పారసీకుల, మరియు గ్రీకు సామ్రాజ్య రాజులు మరియు సంఘటనలు

| | |
|---|---|
| క్రీ. పూ. 612 | నీనెవె క్రొత్త బబులోను సైన్యానికి చిక్కుట (నెబుకద్నేజరు) |
| 608 | ఫరో నెకో II విస్తరిస్తున్న క్రొత్త బబులోను బలాన్ని ఆపడానికి కార్చెమేషుకు దండయాత్ర |
| | యూదా రాజు హోషియా ఆయనను ఆపడానికి ప్రయత్నించుట |
| | హోషియా మరణము మరియు తన కుమారుడు యెహోహాజు సింహాసాన్ని అధిష్టించాడనే ఊహాభావం |
| | యెహూయాకీము, హోషియా మరొక కుమారుడు, మూడు నెలలలోపే ఫరో నెకొ II అధికారం మీద ఆయనను తొలిగించుట |
| | పాలస్తీన మరియు సిరియా ఐగుప్తీయుల పరిపాలన క్రిందకు వెళ్ళుట |
| | హోషియా చెల్లాచెదురును పునర్నిర్మించుట |
| 605 | నెబోపొలాసరు మిగిలిన అష్షూరు సైన్యంతో యుద్ధము చేయడానికి సైన్యాన్ని పంపుట మరియు ఐగుప్తీయులు కార్చెమెషులో ఉండుట |
| | నెబుకద్నేజరు పాలస్తీనా మైదానము వరకు వారిని తరుముట |
| | నెబుకద్నేజరు తన తండ్రి మరణ వార్తను విని (నెబోపొలాజరు) కిరీటాన్ని పొందటానికి బబులోనుకు తిరిగి వెళ్ళుట |
| | దారిలో దానియేలు మరియు ఇతర రాజ సభ్యులను బహిష్కారములోనికి తీసికొని వెళ్ళుట |
| 605 – 538 | బబులోను పాలస్తీన ఆధీనములోనికి వచ్చుట, 597; 10,000 మంది బబులోనికి బహిష్కరించబడుట |
| 586 | యెరూషలేము మరియు దేవాలయము నాశనము చేయబడుట మరియు అతి పెద్ద ముట్టడి |
| 582 | యూదా గెరిల్లా యోధులు గెదెలియాను చంపుటచేత మరొక పెద్ద ముట్టడి జరుగుట |

## నెబుకద్నేజరు వారసులు

| | |
|---|---|
| 562 – 560 | ఎవిల్-మెరోదక్ యెహూకీమును చెరశాల నుండి విడుదల చేయుట (నిజమైన మెస్సయ వంశము) |
| 560 – 556 | నెరిగ్లిస్సారు |
| 556 | లబాస్కి-మార్దుకు పరిపాలన |
| 556 – 539 | నెబోనిదస్: |
| | ఎక్కువకాలం చంద్ర దేవుడు, *Sin* కొరకు దేవాలయాన్ని కట్టించుట. ఇది మార్దూకు యొక్క యాజకుల శత్రుత్వాన్ని పెంచింది |
| | ఆయన తేమాకు కదలిపోయి, రాష్ట్ర బాధ్యతలను తన కుమారుడు, బెల్షాజరుకు అప్పగించుట |
| | బెల్షాజరు: |
| | తన కాలంలో ఎక్కువ భాగం పునరుద్ధరించే క్రమము |
| | బబులోనీయుల గొప్ప బెదిరింపు మిద్యాగా ఉండుట |

### కోరేషు యొక్క ప్రభలత

| | |
|---|---|
| 585 – 550 | అస్తియాజసు మిద్యాకు రాజుగా ఉండుట (కోరేషు II మాందేను ద్వారా తన మనమడు అగుట) |
| 550 | కోరేషు II, ఒక సామంతరాజు, తిరుగుబడుట |
| | నిబోనిదసు, శక్తిని సమతౌల్యముచేయడానికి పునరుద్ధరించుట, వీరితో పొత్తు పెట్టుకొనుట: |
| | 1. ఐగుప్తు |
| | 2. క్రెకస్, లూదియా యొక్క రాజు |
| 547 | కోరుషు సార్దీసు మీదికి దండెత్తుట (లిదియా ముఖ్యపట్టణము) మరియు చిన్ని ఆసియాను స్వాధీనపరచుకొనుట |
| 539 | నిరాటంకంగా బబులోనును గోబియాసు స్వాధీనము చేసికొనుట (దాని. 5; బల్షేజరు నిబోనిదసు యొక్క తోటి పాలకుడు) |
| అక్టోబరు 11, 539 | కోరేషు సెబోనిదసు చంద్ర దేవత, *Zin* దగ్గర నుండి ఒక విమోచకుడుగా ప్రవేశించుట |

### కోరేషు వారసులు

| | |
|---|---|
| 530 | కోరేషు కుమారుడు వారసత్వము పుచ్చుకొనుట (కాంబిసస్ II) |
| 530 – 522 | కాంబిసస్ యొక్క పరిపాలన (ఎలిఫంటైన్ పపైరీ) |
| | 525లో మిద్యా-పర్షియా సామ్రాజ్యానికి ఐగుప్తును కలుపుట |
| 522 – 486 | దర్వేషు I పరిపాలనలోనికి వచ్చుట |
| | కోరేషు సాంమతరాజు యొక్క ప్రణాళికలను అనుసరించి పర్షియా సామ్రాజ్యాన్ని నెలకొల్పుట |
| | లిదియా వలె నాణెములను ఆయన ముద్రించే పద్దతిని ప్రారంభించుట |
| 486 -465 | జెర్జెస్ I (ఎస్తేరు) |
| | ఐగుప్తీయుల తిరుగుబాటును అణచివేయుట |
| | గ్రీసును ముట్టడించాలని ఉద్దేశించి ఉండుట కాని 480లో తెర్మోపోలీ యుద్ధములో ఓడింపబడుట |
| | జెర్జెస్ I 465లో హత్యచేయబడుట |
| 480 | థర్మపోలీ యొక్క యుద్ధము |
| 465 – 424 | అర్టాజెర్జెస్ I లాంజిమెనస్ (ఎజ్రా 7 -10, నెహెమ్యా, మరియు మలాకీ) |
| | పెలోపనిసీయుల యుద్ధాలు అడ్డుకొనేంతవరకు గ్రీకులు ముందుకుసాగడం కొనసాగించారు |
| | యుద్ధాలు దాదాపు 20 సంవత్సరాలు కొనసాగాయి |
| | ఈ కాలములోని యూదా సమాజము మళ్ళీ పునర్నించబడింది |
| 423 – 404 | దర్వేషు II |
| | ఎలిఫాంటిను దేవాలయములో పులియని రొట్టెల విందును అధికారికం చేశాడు |
| 404 – 358 | ఆర్టేజెర్జెస్ II |
| 358 – 338 | ఆర్టేజెర్జెస్ III |
| 338 – 336 | ఆర్సేస్ |
| 336 – 331 | దర్వేషు III |

# గ్రీసు

| | |
|---|---|
| 359 -336 | మాసిదోను వాడైన ఫిలిప్పు II గ్రీసును నిర్మించాడు |
| | 336 లో ఆయన హత్యచేయబడ్డాడు |
| 336 – 323 | అలెగ్జాండరు చక్రవర్తి (ఫిలిప్పు కుమారుడు) |
| | ISUS యుద్ధములో దర్వేషు II ను సమూలంగా నాశనం చేశాడు |
| | ఆయన మధ్యదరా మరియు తూర్పు సమీపప్రాంతాలను జయించిన తరువాత బబులోనులో జ్వరంతో మరణించాడు |
| | అలెగ్జాండరు యొక్క సైనాధికారులు ఆయన సామ్రాజ్యాన్ని పంచుకొన్నారు |
| | 1. కాసెండర్ – మాసిదోనియా మరియు గ్రీసు |
| | 2. లిసిమకస్ – త్రాస్ |
| | 3. సెలికస్ I – సిరియా మరియు బబులోను |
| | 4. టొలేమి – ఐగుప్తు మరియు పాలస్తీన |
| | 5. చిన్న ఆసియాలోని కొంతభాగము |

## సెలేసిద్దీయులు వర్సెస్ టొలేమీయులు

| | |
|---|---|
| 301 | పాలస్తీన 100 సంవత్సరముల వరకు టోలేమీ యొక్క పరిపాలన క్రింద ఉండినది |
| 175 -163 | అంతియోకసు ఎఫిపానస్ |
| | హెలేనీయ యూదులు కావలను కొని, వ్యాయామశాల కట్టించాడు |
| | అన్య పీఠాలను నిర్మించాడు; యాజకులు తక్కువచేయబడ్డారు |
| డిసంబరు 13, 168 | అంతియోకసు ఎఫిపానస్ చేత పంది రక్తము పీఠము మీద పోయబడింది. కొంతమంది దీనిని దిక్కుమాలిన హేయమైనదిగా పరిగణించారు. |
| 167 | మత్తాతియ మరియు ఆయన కుమారులు తిరుగుబాటు చేశారు. మత్తాతియసు చంపబడ్డాడు. యూదాస్ అధికారాన్ని చేపట్టాడు. |
| | యూదాస్ మెక్కాబియాస్ గొర్రెల్లా యుద్ధాల ద్వారా ఆర్జించాడు |
| డిసంబరు 25, 165 | దేవాలయము పునరాంకితం చేయబడింది |

## పరిపాలకులు

| బబులోను | మిద్యాను |
|---|---|
| 626 – 605 | నెబోపోలాసరు మరణించాడు (''నెబు, సూర్యుని కాపాడుట'')<br>625 – 585<br>సిర్జారస్ |
| 605 – 562 | నెబుకద్నెజరు II<br>(''నెబో, సరిహద్దు నుండి కాపాడువాడు'')<br>585 – 550<br>అష్ట్యాజస్ |
| 562 – 560 | ఎవిల్ మెరోదక్ 550<br>కోరేషు II |
| 556 | అబాస్కి మార్డక్ |
| 556 – 539 | నబోనిదస్<br>బెల్షాజరు |
| 539 - | గొబియాస్ |

## మెదో-పర్షియనులు

550 – 530 కోరేషు II (538 మెదో-పర్షియనుల శాసించు అధికారం అచేమినియను సామ్రాజ్యము అని పిలువబడింది

530 – 522 కాంబిసస్ II (కలపబడిన ఐగుప్తు మరియు కుప్ర)

522 గమాటా లేక సూడో, స్మెర్డిస్ (6 నెలల పరిపాలన)

522 – 486 దర్వేషు I (హైస్టాస్పెస్)

486 – 465 జెర్జాస్ I (ఎస్తేరు యొక్క భర్త)

465 – 424 ఆర్టీజెర్జాస్ I (పాలస్తీనలో ఎజ్రా మరియు నెహెమ్యా)

423 - జెర్జాస్ II

424 – 404 దర్వేషు II నోతస్

359 – 338 అర్టేజెర్జాస్ III ఓకస్

338 – 336 ఆర్సెస్

336 – 331 దర్వేషు III కొడోమానస్

## గ్రీకు

359 – 336 మాసిదోను యొక్క ఫిలిప్పు II

336 – 323 అలెగ్జాండరు చక్రవర్తి

323 - సైన్యాధికారులు రాజ్యాన్ని పంచుకొన్నారు

1. కాసెండర్ – మాసిదోనియా
2. లిసిమకస్ – సిరియా:
3. సెలికస్ – సిరియా మరియు బబులోను
4. టొలేమి – ఐగుప్తు
5. యాంటిగోనస్ – చిన్న ఆసియా (క్రీ. పూ. 301 లో చంపబడ్డాడు)

టొలేమీస్ పాలస్తీనాను ఆదీనంలో ఉంచుకొన్నాడు కాని 175 – 163 లో అధికారం సెలెసిదస్ కు ఇవ్వబడింది

175 – 163 అంతకస్ IV ఎపిఫేనస్, సెలిసెద్ యొక్క ఎనిమిదవ పాలకుడు

*కాలాలు మరియు పేర్లు ఎక్కువుగా John Bright యొక్క *A History of Israel* (ఎ హిస్టరీ ఆఫ్ ఇశ్రాయేల్) 461-471 పేజీల నుండి తీసికొనబడ్డాయి

# విభజింపబడ్డ రాజ్యంలోని రాజులు

| యూదా రాజులు (I దిన. 3:1-16; మత్తయి 1:6-11) | | | | | ఇశ్రాయేలు రాజులు | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హరిసన్)** | **బైబిలు వాక్యాలు** | **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హరిసన్)** | **బైబిలు వాక్యాలు** |
| **రెహబాము** | 922-915 | 933-917 | 931/30-913 | 1 రా. 11:43-12:27; 14:21-31<br>2 దిన. 9:31-12:16 | **యెరొబాము I** | 922-901 | 933-912 | 931/30-910/09 | 1 రా. 11:26-40; 12:12-14:20 |
| **అబిజా (అబియాము)** | 915-914 | 916-914 | 913-911/10 | 1 రా. 14:31-15:8<br>2 దిన. 11:20,22 | | | | | |
| **ఆసా** | 913-873 | 913-873 | 911/10-870/69 | 1 రా. 15:8-30; 16:8,10, 23,29; 22:41,43,46<br>యిర్మీయా. 41:9 | **నాదాబు** | 901-900 | 912-911 | 910/09-909/08 | 1 రా. 14:20; 15:25-31 |
| | | | | | **బయెషా** | 900-877 | 911-888 | 909/08-886/85 | 1 రా.15:16-16:7; 2 రా 9:9<br>2 దిన. 16:1-6<br>యిర్మీయా. 41:9 |
| **యెహోషాపాతు** | 873-849 | 873-849 | 870/69-848 | 1 రా. 15:24; 22:1-51<br>2 రా. 3:1-12; 8:16-19<br>1 దిన. 3:10<br>2 దిన. 17:1-21:1 | **ఏలా** | 877-876 | 888-887 | 886/85-885/84 | 1 రా. 16:8-14 |
| | | | | | **జిమ్రీ (సైన్యాధిపతి)** | 876 | 887 | 885/84 | 1 రా. 16:9-20<br>2 రా. 9:31 |
| **(యెహోరాము రాజప్రతినిధి)** | ------------ | ----------- | 853-848 | 1 రా. 22:50<br>2 రా. 1:17; 8:16; 12:18 | **ఒమ్రీ (సైన్యాధిపతి)** | 876-869 | 887-877 | 885/84-874/73 | 1 రా. 16:15-28<br>2 రా. 8:26<br>మీకా 6:16 |
| **యోహోరాము (యోరాము)** | 849-842 | 849-842 | 848-841 | 1 దిన. 221:1-20<br>మత్తయి 1:8 | | | | | |
| **అహజ్యా** | 842 | 842 | ------------- | 2 రా. 8:24-9:29<br>2 దిన. 22:1-9 | **ఆహాబు** | 869-850 | 876-854 | 874/73-853 | 1 రా. 16:29-22:40 |
| | | | | | **అహజ్యా** | 850-849 | 854-853 | 853-852 | 1 రా. 22:40,41,49,51-53<br>2 దిన. 18:1-3,19 |

| యూదా రాజులు (I దిన. 3:1-16; మత్తయి 1:6-11) [కొనసాగింపు] | | | | | ఇశ్రాయేలు రాజులు [కొనసాగింపు] | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హారిసన్)** | **బైబిలు వాక్యాలు** | **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హారిసన్)** | **బైబిలు వాక్యాలు** |
| **అతల్యా (రాణి)** | 842-337 | 842-836 | 841-835 | 2 రా. 8:26; 11:20<br>2 దిన. 22:2-23:21 | **యెహోరాము (యెరాము)** | 849-842 | 853-842 | 852-841 | 2 రా. 1:17; 3:1-27; 8:16- 9:29 |
| **యెషబ (యెహోషెబ)** | 837-800 | 836-797 | 835-796 | 2 రా. 11:2-3; 12:1-21<br>2 దిన. 22:11-12; 24:1-27 | **యెహూ (సైన్యాధిపతి)** | 842-815 | 842-815 | 841-814/13 | 1 రా. 19:16-17<br>2 రా. 9:1-10:36; 15:12<br>2 దిన. 22:7-9<br>హోషియా 1:4 |
| **అహజ్యా** | 800-783 | 797-779 | 796-767 | 2 రా. 12:21; 14:1-22<br>2 దిన. 25:1-28 | | | | | |
| **(ఉజ్జియా సహ-ప్రతినిధి)** | ----------- | ---------- | 791/90-767 | 2 రా. 14:21; 15:1-7 | **యెహోయాహాజ** | 815-801 | 814-798 | 814/13-798 | 2 రా. 10:35; 13:1-9 |
| **ఉజ్జియా (అజారియా)** | 783-742 | 779-740 | 767-740/39 | 2 దిన. 26:1-23<br>హోషియా 1:1;<br>ఆమోసు 1:1<br>జకర్యా 14:5 | **యోవాషు** | 801-786 | 798-783 | 798-782/81 | 2 రా. 13:9-13,25<br>2 దిన. 25:17-25<br>హోషయా 1:1; ఆమోసు 1:1 |
| **(యోతాము సహ-ప్రతినిది)** | 750-742 | ---------- | 750-740/39 | 2 రా.15:7,32-38 | **(యెరొబాముII సహ- ప్రతినిధి)** | --------- | ----------- | 793/92-782/81 | 2 రా. 13:13; 14:16,23-29<br>హోషియా 1:1 |
| **యోతాము** | 742-735 | 740-736 | 740/39-732/31 | 1 దిన. 5:17<br>2 దిన. 26:23-27:9<br>యెషయా. 1:1; 7:1<br>హోషియా 1:1; మీకా 1:1 | **యెరొబాముII** | 786-746 | 783-743 | 782/81-753 | ఆమోసు 1:1; 7:9-11 |
| | | | | | **జకర్యా** | 746-745 | 743 | 753-752 | 2 రా. 15:8-12 |
| **(ఆహాజు సహ-ప్రతినిధి)** | ----------- | ---------- | 744/43-732/31 | 2 రా. 15:30-16:20<br>2 దిన. 27:9-28:27 | **షల్లూము** | 745 | 743 | 752 | 2 రా. 15:10,13-15 |
| **ఆహాజు** | 735-715 | 736-728 | 732/31-716/15 | యెషయా. 1:1; 7:1ff; 14:28; 38:8<br>హోషయా 1:1; మీకా 1:1 | **మెనహేము** | 745-738 | 743-737 | 752-742/41 | 2 రా. 15:14,16-22 |
| **(హిజ్కియా సహ-ప్రతినిధి)** | ----------- | ---------- | 729-716/15 | 2 రా. 16:20; 18:1-20,21<br>2 దిన. 28:27-32:33 | **పెకహ్యా** | 738-737 | 737-736 | 742/41-740/39 | 2 రా. 15:23-26 |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | సామె. 25:1 | | | | | |
| **యూదా రాజులు [కొనసాగింపు]** | | | | | **ఇశ్రాయేలు రాజులు [కొనసాగింపు]** | | | | |
| **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హరిసన్)** | **బైబిలు వాక్యాలు** | **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హరిసన్)** | **బైబిలు వాక్యాలు** |
| **హిజ్కియా** | 715-687 | 727-699 | 716/15-687/86 | యెషయా. 1:1; 36:1-39:8 హోషియా 1:1; మీకా 1:1 మత్తయి. 1:9-10 | **పెకహు** | 737-732 | 736-730 | 740/39-732/31 | 2 రా. 15:27-31; 16:5 2 దిన. 28:6; యెషయా 7:1 |
| **(మనష్షే సహ-ప్రతినిధి)** | ----------- | ---------- | 696/95-687/86 | 2 రా. 20:21-21:18; 23:12,26; 24:2 | **హోషియా** | 732-724 | 730-722 | 732/31-723/22 | 2 రా. 17:1-18 |
| **మనష్షే** | 687/86-642 | 698-643 | 687/86-642/41 | 2 దిన. 32:33-33:20 యిర్మీయా. 15:4ff; II రా. 21:18-26 | **సమరయ నుండు అష్షూరు వరకు పతనము** | క్రీ.పూ. 724 | క్రీ.పూ. 722 | క్రీ.పూ.722 | |
| **ఆమోను** | 642-640 | 643-641 | 642/41-640/39 | 2 దిన. 33:20-25 యిర్మీయా. 1:2; జఫన్యా 1:1 1 రా. 13:2-3 | | | | | |
| **యోషీయా** | 610-609 | 640-609 | 640/39-609 | 2 రా. 21:24; 22:1-23:30 2 దిన. 33:25-35:27 యిర్మీయా 1:2; జఫన్యా 1:1 మత్తయి 1:10-11 | | | | | |
| **యెహోయాహాజ** | 609 (3 నెలలు) | 609 | 609 | 2 రా. 23:30-34 2 దిన. 36:1-4 | | | | | |
| **ఎల్యాకీము** | 609-598 | 609-598 | 609-597 | 2 రా. 23:34-24:6,19 2 దిన. 36:4-8 యిర్మీయా 1:3; 22:18-23; 25:1సగం; 26:1సగం; 27:1సగం; 35:1సగం; 36:1సగం దాని. 1:1-2 | | | | | |

| యూదా రాజులు [కొనసాగింపు] | | | | | ఇశ్రాయేలు రాజులు [కొనసాగింపు] | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హారిసన్)** | **బైబిలు వాక్యాలు** | **పేర్లు & కాలాలు** | **BRIGHT (బ్రైట్)** | **YOUNG (యంగ్)** | **HARRISON (హారిసన్)** | **బైబిలు వాక్యాలు** |
| **ఎల్యాకీము** | 598/97 (3 నెలలు) | 598 | 597 | 2 రా. 24:6,8-17; 25:27-30 2 దిన. 36:8-9 యిర్మీయా. 52:31; యెహె. 1:2 | | | | | |
| **సిద్కియా** | 597-586 | 598-587 | 597-587 | 2 రా. 24:17-25:7 2 దిన. 36:10-11 యిర్మీయా. 1:3; 21:1-7; 24:8-10; 27:1సగం; 32:4-5; 34:1-22; 37:1-39:7; 52:1-11 | | | | | |
| **యెరూషలేము నుండి బబులోను వరకు పతనము** | క్రీ.పూ. 586 | క్రీ.పూ. 587 | క్రీ.పూ. 587 | విలాపవాక్యములు | | | | | |

కాలముల మీద ఉన్న సమస్యల మీద మంచి తర్కణ కొరకు E. R. Thiele, *The Mysterious Numbers of the Hebrew Kings* (ది మిస్టీరియస్ నంబర్స్ ఆఫ్ ది హెబ్రూస్ కింగ్స్) చూడుము.

# అనుబంధము ఐదు - సిద్ధాంతపరమైన వాఙ్మూలము

నేను విశ్వాసము లేక మతమునకు సంబంధించి చెప్పిన మాటలను గురించి ప్రత్యేకించి పట్టించుకోను. బైబిలునే దృఢపరచుకోవడానికి నేను ఇష్టపడుతాను. విశ్వాసము యొక్క వాఙ్మూలము వలన, ఎవరైతే నన్ను ఎరుగరో వారు నా సిద్ధాంత దృష్టిని అంచనా వేయడానికి ఒక మార్గమవవుతుంది. ఎన్నో మతపరమైన తప్పులు, మోసాలు ఉన్న ఈ మన రోజులలో, క్రింద సంక్షిప్తమైన నా దైవిక జ్ఞాన శాస్త్రాన్ని ఇచ్చాను.

1. బైబిలు, పాత క్రొత్త నిబంధనలు రెండూ కూడా, దైవాపేశితాలు, భ్రమ కాని, ప్రామాణికమైన దేవుని నిత్య వాక్యము. ఇది అమానుషమైన నాయకత్వము క్రింద మనుష్యుల ద్వారా నమోదు చేయబడిన దేవుని స్వ-బయలుపాటు చూడుము. దేవుని స్పష్టమైన సత్యాన్ని, ఆయన ఉద్దేశాలను గురించి మనకున్న ఒకే ఒక ఆధారము ఇది. విశ్వాసానికి, తన సంఘు అనుభవాలకు కూడా ఆధారము ఇది ఒక్కటే.
2. ఒకే ఒక నిత్యుడు, సృష్టికర్త, విమోచకుడైన దేవుడు ఉన్నాడు. ఆయనే దృశ్యమైన వాటికి కాని, అదృశ్యమైన వాటికి కాని సృష్టికర్త. ఆయన యదార్థవంతుడు, న్యాయవంతుడు అయినప్పటికి ఆయన తనను తాను ప్రేమ, శ్రద్ధలు కలిగిన వానికిగా బయులుపరచుకొన్నాడు. మూడు విభిన్న వ్యక్తులుగా తనను తాను బయలుపరచుకొన్నాడు: తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు: నిజానికి వీరు వ్వేర్వేరు అయినప్పటికి, భావము ఒక్కటే.
3. దేవుడు తన ప్రపంచాన్ని క్రియాశీలంగా నిర్వహిస్తున్నాడు. ఆయన తన సృష్టి కొరకు మార్చబడని నిత్యత్వ మరియు మానవ స్వేచ్ఛ కేంద్రీయమైన వ్యక్తిగత ప్రణాళికలను కలిగి ఉన్నాడు. ఏదైనా దేవుని యొక్క తెలివి, అనుమతి లేకుండా జరగదు, అయినా ఆయన దైవదూతల, మానవుల వ్యక్తిగత ఎన్నికలను అంగీకరిస్తున్నాడు. యేసు తండ్రి యొక్క ఎన్నిక మనిషి, ఆయనలో అందరూ సంభావనీయముగా ఎన్నుకొబడుతారు. సంఘటనలను గురించిన దేవుని భవిష్యద్జానము మానవులను ముందే వ్రాసిన లేఖనములను బట్టి నిర్ణయింపబడరు. మనమందరమూ మన ఆలోచనలకు, కార్యాలకు బాధ్యత వహించాలి.
4. మానవాళి దేవుని స్వరూపములో, పాపరహితముగా సృష్టింపబడినప్పటికి, దేవుని మీద తిరుగబడటానికి ఇష్టపడ్డారు. మానవాతీత ఏజెంటు ద్వారా శోధింపబడినప్పటికి, ఆదాము, హవ్వ వారి ఇచ్చపూర్వక స్వార్థపరత్వానికి బాధ్యత వహించవలసి వచ్చింది. వారు చేసిన తిరుగబాటు, మానవులకు, సృష్టికి ప్రభావితమైంది. ఆదాములో మన సహవాస పరిస్థితి, మన వ్యక్తిగత స్వసంకల్ప తిరుగుబాటు, రెంటిని బట్టి దేవుని యొక్క కనికరము, కృప మనకందరికి అవసరమై ఉంది.
5. పతనమైన మానవాళికి దేవుడు క్షమాపణ, పునరుద్ధరణ అనే విధానాలను అనుగ్రహించాడు. యేసు క్రీస్తు, దేవుని ఏకైక కుమారుడు, మానవుడైనాడు, పాపము లేని జీవితము జీవించాడు, ఆయన ప్రత్యమ్నాయ మరణము ద్వారా, మానవాళి పాపాలకు ప్రాయశ్చిత్తము చెల్లించాడు. పునరుద్ధరణకు, దేవునితో సహవాసానికి ఆయన ఒక్కడే మార్గము. ఆయన పూర్తిగావించిన పనిలో విశ్వాసము కలిగి ఉండటము తప్ప వేరొక రక్షణ విధానము లేదు.
6. మనలో ప్రతిఒక్కరు యేసులో దేవుడనుగ్రహించిన క్షమాఫణ, పునరుద్ధారణలను అందుకోవాలి. యేసు ద్వారా దేవుడిచ్చిన వాగ్ధానాలను ఇచ్చపూర్వకంగా నమ్మడము, మనఃపూర్తిగా తెలిసిన పాపాలనుండి తిరగడము అనే విధానముల వలన వీటిని మనము పూర్తిగావించగలము.
7. క్రీస్తులో మనకున్న నమ్మకము, పాపము నుండి పశ్చాత్తాపముల ఆధారముగా మనమందరము పూర్తిగా క్షమించబడి, పునరుద్ధరించబడుతాము. అయినా, మారుతున్న, మారిన జీవితాలలో ఈ క్రొత్త సంబంధ ఋజువులు కనిపిస్తాయి. మానవాళి పట్ల దేవునికి ఉన్న గురి ఒకనాటికి పరలోకము కాదు కాని ఇప్పటికి క్రీస్తు సారూప్యము. ఎవరైతే విమోచించబడ్డారో, అప్పుడప్పుడు పాపము చేసినప్పటికి, వారి జీవితమంతా విశ్వాసము, పశ్చాత్తాపములో కొనసాగాలి.

8. పరిశుద్ధాత్మ ''మరొక యేసు.'' తప్పిపోయిన వారిని క్రీస్తులోనికి నడిపించుటకు, రక్షింపబడిన వారిని క్రీస్తు సారూప్యతలోనికి పెంపొందించడానికి ఆయన ప్రత్యక్ష్యమయ్యాడు. రక్షణలో ఆత్మ బహుమానాలు ఇవ్వబడుతాయి. వారు తన శరీరములో విభాగింపబడిన యేసు యొక్క జీవము మరియు పరిచర్య, సంఘము. బహుమానాలు ప్రాముఖ్యముగా యేసు యొక్క ప్రవర్తనలు, ప్రోత్సహకాలు. ఇవి ఆత్మ యొక్క ఫలాల ద్వారా ప్రోత్సహింపబడవలసి ఉంది. బైబిలు కాలములో ఆయన పని చేసినట్లే, ఈ రోజుల్లో మన జీవితాలలో కూడా పరిశుద్ధాత్మ పనిచేస్తున్నాడు.
9. పునరుత్థానుడైన యేసు క్రీస్తును, తండ్రి అన్నిటి మీద న్యాయాధిపతిగా చేశాడు. మానవాళి కంతటికి తీర్పు తీర్చడానికి ఆయన తిరిగి భూమి మీదకి వస్తాడు. ఆయన తిరిగి వచ్చినప్పుడు ఎవరైతే యేసును నమ్మి ఉంటారో, ఎవరిపేర్లైతే గొర్రెపిల్ల యొక్క గ్రంధములో వ్రాయబడి ఉంటాయో వారు నిత్య మహిమాన్విత శరీరాలను పొందుతారు. వారు ఆయనతో నిత్యము ఉంటారు. అయినా, ఎవరైతే దేవుని యొక్క సత్యానికి స్పందించకుండా త్రోసిపుచ్చి ఉంటారో వారు త్రియేక దేవుని సహవాస సంతోషాల నుండి నిత్యము వేరుపరచబడుతారు. దెయ్యము, దాని దూతలతో పాటు వారును నాశనము చేయబడుతారు.

మొత్తము లేక పరిపూర్ణము ఇదే ఖచ్చితము అని కాదు కాని ఇది నా హృదయములోని మత సిద్ధాంత వాసనను మీకు ఇస్తుందని నా నిరీక్షణ. నాకు ఈ వాఙ్మూలము నచ్చింది:

''అవసరతలో – ఐక్యత, పరిచర్యలో – స్వాతంత్ర్యము, అన్నిటిలో – ప్రేమ''